ముందుమాట

డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ రచించిన భారతీయ తత్త్వశాస్త్ర చరిత్ర విశ్వవిఖ్యాతి పొందిన గ్రంథం ఆంగ్లభాషలో ఉన్న ఆ ఉద్గ్రంథాన్ని పాశ్చాత్యులూ, పలువురు ప్రాచ్యవిద్వాంసులూ, ప్రాచీన భారతీయ వేదాంత దర్శనాలకూ, ఆర్షసంస్కృతికీ సంబంధించిన ప్రామాణిక రచనగా ప్రశంసించారు

భారతీయ వేదాంత దర్శనాలను పాశ్చాత్యులకు అర్థమయ్యే శైలిలో నుడికారాలతో, పలుకుబడులతో సుకుమార సుందరంగా అందించడమే ఆంగ్ల విద్యాకోవిదుడైన రాధాకృష్ణ మనీష ప్రత్యేకత రామాలయ నిర్ఝరిణిలాంటి ఆంగ్ల పద గుంఫనాలతో నయాగరా జలపాత సదృశమైన వక్తృత్వంతో ఆయన ప్రతీచీ సాంస్కృతిక జగత్తుకు సనాతన భారతీయ వేదాంత తత్త్వచరిత్ర వినిపించాడు పులకాంకుర ప్రకరాలతో ప్రాచ్యప్రతీచీ విద్వాంసులు రాధాకృష్ణ పండితుని ప్రతిభకు కర్పూర నీరాజనాలు సమర్పించారు హృదయంగమమైన ఆయన కృతులకు ప్రపంచమంతటా స్వాగత సత్కారాలూ, గౌరవ గ్రపత్తులూ లభించాయి

ఆంగ్లభాషలో రాధాకృష్ణ పండితుడు వ్రాసిన ఆ మహోత్తమ గ్రంథాన్ని తెలుగులోకి అనువదించడానికి భగీరథ తపస్సు అవసరం అనువాదకుడికి ఆంగ్ల భాషావై దుష్యమూ, తెలుగులో ప్రతిభావ్యుత్పత్తులూ, సనాతన భారతీయ వేదాంతదర్శనాలకు సంబంధించిన సాంగోపాంగమూ, సర్వతోముఖమూ అయిన ఉపజ్ఞా ఉండాలి పై మూడు ప్రజ్ఞలతో పాటు ఆ గ్రంథాన్ని ఆంధ్రసోదరులకు అందించాలనే ఆదర్శప్రేరణ ఉండాలి అదృష్టవశాత్తు అన్ని అధికారాలూ వున్న శ్రీ బులుసు వేంకటేశ్వర్లుగారు ఈ గ్రంథాన్ని రెండు దశాబ్దాలకు పూర్వమే ఆర్షతపోదీక్షతో అనువదించారు

ఈ ఆంధ్రానువాదానికి కేంద్ర సాహిత్య అకాడమీవారి జాతీయ బహుమతి లభించింది ఇలాంటి గ్రంథాన్ని మళ్ళీ ప్రచురించే సదవకాశం తిరుమల తిరుపతి దేవస్థానంవారికి కలగడం ముదావహం సనాతన సాంస్కృతిక పునర్వికాసానికి ఈ గ్రంథం దోహదం చేస్తుందని ఆశిస్తున్నాము

తిరుపతి,
28-1-1985

ఎస్ లక్ష్మీనారాయణ,
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

ముందుమాట

డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ రచించిన భారతీయ తత్త్వశాస్త్ర చరిత్ర విశ్వవిఖ్యాతి పొందిన గ్రంథం ఆంగ్లభాషలో ఉన్న ఆ ఉద్గ్రంథాన్ని పాశ్చాత్యులూ, పలువురు ప్రాచ్యవిద్వాంసులూ, ప్రాచీన భారతీయ వేదాంత దర్శనాలకూ, ఆర్షసంస్కృతికీ సంబంధించిన ప్రామాణిక రచనగా ప్రశంసించారు

భారతీయ వేదాంత దర్శనాలను పాశ్చాత్యులకు అర్థమయ్యే శైలిలో నుడికారాలతో, పలుకుబడులతో సుకుమార సుందరంగా అందించడమే ఆంగ్ల విద్యాకోవిదుడైన రాధాకృష్ణ మనీష ప్రత్యేకత హిమాలయ నిర్ఝరిణిలాంటి ఆంగ్ల పద గుంఫనాలతో నయాగరా జలపాత సదృశమైన వక్తృత్వంతో ఆయన ప్రతీచీ సాంస్కృతిక జగత్తుకు సనాతన భారతీయ వేదాంత తత్త్వచరిత్ర వినిపించాడు పులకాంకుర ప్రకరాలతో ప్రాచ్యప్రతీచీ విద్వాంసులు రాధాకృష్ణ పండితుని ప్రతిభకు కర్పూర నీరాజనాలు సమర్పించారు హృదయంగమమైన ఆయన కృతులకు ప్రపంచమంతటా స్వాగత సత్కారాలూ, గౌరవ ప్రపత్తులూ లభించాయి

ఆంగ్లభాషలో రాధాకృష్ణ పండితుడు వ్రాసిన ఆ మహోత్తమ గ్రంథాన్ని తెలుగులోకి అనువదించడానికి భగీరథ తపస్సు అవసరం అనువాదకుడికి ఆంగ్లభాషావైదుష్యమూ, తెలుగులో ప్రతిభావ్యుత్పత్తులూ, సనాతన భారతీయ వేదాంతదర్శనాలకు సంబంధించిన సాంగోపాంగమూ, సర్వతోముఖమూ అయిన ఉపజ్ఞా ఉండాలి పై మూడు ప్రజ్ఞలతో పాటు ఆ గ్రంథాన్ని ఆంధ్రసోదరులకు అందించాలనే ఆదర్శప్రేరణ ఉండాలి అదృష్టవశాత్తు అన్ని అధికారాలూ వున్న శ్రీ బులుసు వేంకటేశ్వర్లుగారు ఈ గ్రంథాన్ని రెండు దశాబ్దాలకు పూర్వమే ఆర్షతపోదీక్షతో అనువదించారు

ఈ ఆంధ్రానువాదానికి కేంద్ర సాహిత్య అకాడమీవారి జాతీయ బహుమతి లభించింది ఇలాంటి గ్రంథాన్ని మళ్ళీ ప్రచురించే సదవకాశం తిరుమల తిరుపతి దేవస్థానంవారికి కలగడం ముదావహం సనాతన సాంస్కృతిక పునర్వికాసానికి ఈ గ్రంథం దోహదం చేస్తుందని ఆశిస్తున్నాము

తిరుపతి,
28–1–1985

ఎస్ లక్ష్మీనారాయణ,
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

విషయసూచిక

పంచమాధ్యాయము — పురాణేతిహాసయుగము
నాస్తికవాదము

షష్ఠాధ్యాయము — జైనుల బహుజీవసిద్ధాంతము

సప్తమాధ్యాయము — ప్రాచీన బౌద్ధమతధర్మతత్త్వము

అష్టమాధ్యాయము — పౌరాణికతత్త్వశాస్త్రము

నవమాధ్యాయము — భగవద్గీత ఆస్తికమతము

దశమాధ్యాయము — బౌద్ధమతస్వరూపము

ఓం

భారతీయ తత్త్వశాస్త్రము

ద్వితీయ భాగము

పురాణేతిహాసయుగము

పంచమాధ్యాయము

నాస్తిక వాదము

౧

పురాణయుగము

శ్రీమద్రామాయణ మహాభారతములలోని విషయములు వేద కాలమునకుఁ జెందినవే వేదకాలమున నార్యులు వలసవచ్చి గంగానదీతీర ప్రాంతములందు స్థిరనివాస మేర్పఱచు కొన్నప్పుడు కురుకులము హస్తినాపురమందును, పాంచాలురు కనూజునందును, కోసలు లయోధ్య యందును కాశ్యజాతులు కాశీక్షేత్రమందును నివసించిరి ఈ పురాణములు క్రీస్తుపూర్వ మాఱవశతాబ్దికంటెఁ బూర్వము రచింపఁ బడినట్లు తెలుపు నాధారము లేమియును లేవు గంగాతీరమున నార్యులు వ్యాపించి, దేశము నాక్రమించిన కాలముననే వారు వేదవిభాగ సంకలనముల నొనర్చి యుండిరి మహాభారత విషయమైన కురు పాండవయుద్ధ మాకాలముననే జరిగి యుండవచ్చును భారతీయ సంప్రదాయము ననుసరించియుఁ, బురాణాంతర్గత విషయము ననుసరించియు, వేదసంకలనకర్తయగు వ్యాసుఁడు మహాభారత యుద్ధ సమకాలికుఁడని తెలియుచున్నది రామాయణము ఆర్యులకును, ఆర్యమతమును స్వీకరించిననాఁటి దేశీయానార్య జాతులకును జరిగిన యుద్ధమును వర్ణించును వేదమంత్రములు వనచెడి,

కర్మమతము ప్రజాదరణ పొందినదై, వర్ణవిభాగ ముచ్ఛృంఖలస్థితిలో నున్న కాల మది కావున బురాణారంభయుగము నించు మించుగా మనము క్రీ పూ షష్ఠశతాబ్ది మధ్యభాగముగా నెంచి, అనంతర కాలోచితములైన మార్పు లెప్పటికప్పుడు జరిగి పురాణయుగము పూర్తియగునప్పటికి క్రీ పూ రెండవశతాబ్ది యారంభించిన దని నిర్ణయింపవచ్చును

విజ్ఞానకాంక్ష, తత్త్వజిజ్ఞాస బహుముఖవికాసముల కాలవాలమైన దీ యుగమని చెప్పుట కనేకాధారములు గలవు నాటి క్లిష్టతరములైన ఆరంభోత్సాహములనుగూర్చి సంపూర్ణ వర్ణన మొసగుట సులభమైన పని కాదు బాహ్యప్రపంచమునందుగల వైరుధ్యములు, మనోగలములైన వికల్పములు ప్రజాజీవితమునం బ్రతిఫలించినవి విచిత్ర విరుద్ధభావ సంపుటమైనది ఈ యుగము బుద్ధివికాసోద్వేగము, ధర్మదీక్షలతోపాటు మన శ్చాంచల్యము, నుద్రేకములు కలిసినవి చార్వాకులయొక్కయు బౌద్ధులయొక్కయు యుగమది నీచమంత్రోపాసనము, శాస్త్రము, సంశయము విశ్వాసము, స్వైరవృత్తి, తపోనిరతి మిశ్రమమైన యుగ మది ఉద్రిక్తములైన మానవశక్తులు తమ స్వత్వముల నుద్ఘాటించినప్పుడు కళ్లెములు లేని యూహాప్రచారము లసహజములుకావు అయినను భావ క్లిష్టత, కల్పనాశక్తి జీవితవైశాల్యమును పెంపొందించినవి జిజ్ఞాసాధి కార మందఱకుఁగలదను భావోద్రేకపూరితమైన ప్రకటనము, సంప్రదాయ దాస్యశృంఖలములను గొంత సడలించి, ప్రజాజీవితమును సత్యోన్ముఖ మొనర్చెను సంశయించుట ఘోరదోషము కాదని తెలిపెను

అంతర్దృష్టి పరిశీలనమునకును, మతవిశ్వాసము తత్త్వజిజ్ఞాసకును స్థానమిచ్చెను జీవితముయొక్క అగమ్యము, అద్భుతసంశయావహము నైన సమస్యయుఁ బ్రపంచమును గూర్చిన భిన్నాభిప్రాయసమన్వయ ప్రయత్నమును, దుఃఖమగ్నమైయున్న మానవకోటి, తాత్కాలిక చిత్త శాంతి నాశించి, కల్పించుకొనిన మధ్యేమార్గములు, ప్రక్కసందులు, విశ్రాంతిస్థానములతోఁ గీకారణ్యాకృతి దాల్చిన భావప్రపంచము అవి శ్వాసపు టెడారి, అలసత, మాంద్యములతోఁగూడిన యౌవనసాహసశక్తి సమంచితపరిస్థితి, భారతీయ విజ్ఞానచరిత్రములో నొక సుప్రసిద్ధమైన శకా రంభమునకు వాతావరణమును నిర్మించినవి రోగగ్రస్తమైన మానసిక

ప్రవృత్తి, పటుత్వముసడలి, నీరసించిన నరములు గలిగిన ప్రజలెచ్చటి వారైనను దమరోగనివారణోపాయమునకై, శాంతిని, ముక్తిని, నిర్వాణమును, కళావిజ్ఞానధర్మములందైనఁగాంతురు లేదా, ప్రమత్తత తన్మయత, ఉన్మాదము ఒప్పనగువానికి వశులైనఁగింతురు తత్త్వపరిశోధనమునకు నిలయమైన యీ యుగమున నూత్నశిత్యములెన్నియో తలయెత్తినవి ఒకరిభావము నింకొకరు విమర్శించుట, పరస్పరనిర్ణయములు డీకొనుట జరిగినది సమాలోచన విధానములలో మార్పునకొకటికాక యనేకములగు కారణములున్నవి ఋగ్వేదమునందు స్వతంత్రాలోచనమునకును సంశయించుటకును నధికారమున్నదను సూచనలు కలవుగ బ్రాహ్మణముల కాలమందైనను, నుపాసనవిధానములోని బాహ్య విధిజాలమునకమితగౌరవ మిచ్చియున్నను తత్త్వజిజ్ఞాసను గూర్చి సమీక్షచేయు కాంక్ష తొంగిచూచుచునే యున్నది ప్రజాసామాన్యము యొక్క విజ్ఞానాన్వేషణశీల మణఁచివేయుటకుఁ బ్రయత్నించినపుడు, మానవమానసము తీవ్రప్రతిఘటనముచేసె, తత్ఫలితముగాఁ గ్రతు కలాప మతిలక్షణముచేఁ జిరకాలము త్రొక్కివేయఁబడిన భావోద్వేగము బాహ్య శాసనాదిహారముల నన్నిటిని శీఘ్రముగాఁద్రునీకరించి, యుద్రేకవశమై, సరిహద్దులఁ బెరికివేసె, స్వేచ్ఛావిహారమును సల్పును తామెంత వేద విశ్వాసముపై నాధారపడి యుంటిమని చెప్పుకొన్నను, నుపనిషత్తులు సత్యపరిశోధనమును వృద్ధి యొనర్చినవి సమాలోచనస్వత్వముల నుద్ఘాటించినపుడు హద్దులు నిలువవు నూతనాన్వేషణవిధానములను, నవ్య మనోగమన పద్ధతిని, ఉపనిషత్తు లభివృద్ధిచేసె నూతనయుగ జీవప్రవాహమునకు జీవములిచ్చినవి ఉపనిషత్తులు తాము నెఱుఁగకుండ జరిపిన తత్త్వచర్చా ప్రదర్శనములు గంభీరార్థమార్గ సంయుతమైన మన పరివర్తనమునకుఁ గారణములైనవి ఉపనిషద్విజ్ఞానము గంగాతీరము నకుఁ బశ్చిమదేశమున నుదయించి పెంపొందినను, ప్రాగ్దిశావాసులు దాని నార్జించిరే కాని యుపయోగించుటకుఁ దేలేక పోయిరి

రాజ్యాంగమునఁగూడ నరాజక పరిస్థితులు ప్రజాదృష్టిని సంచలింపఁజేసినవి చిన్న సామంతరాజ్యముల మధ్యఁ గలఁత లేర్పడినవి

విదేశీయులైన దాడులు దేశశాంతిని గొంత చెడగొట్టినవి ఎగ్రిఖుల భోగలాలసత్వము ప్రజల దురాశా దౌర్బల్యముచే యుగము క్షీణదశలో నున్నదను నినాదములు ఘోషింపఁడినవి ఒక బౌద్ధసూక్తమిట్లు పలికినది, "లోకములో ధనికులను జూచుచున్నాను అన్యాయార్జితమైన తమ విత్తము నెవరికి దానము చేయరు ధనాతురులై, ధనరాసుల నార్జించి అద్యంతములు లేని భోగముల ననుభవింప యత్నించుచున్నారు చక్రవర్తి, భూమండలములోని రాజ్యములనన్నిటి జయించి యుండ సమ్ముద్రపర్యంత భూమండలము నాతఁడు పరిపాలించుచుండ వచ్చును కాని యాతని కింకను తృప్తికలేదు, ఇంకను సాగరముల కవ్వలి భాగమునను న్న వానిని గూడ నార్జింపఁగోరుచున్నాఁడు రాజు సతనితో నెనేకులు, తృప్తిగనని కాంక్షలతో యమునికి కతిథులు గాఁబోవు చున్నారు—బంధువులు కాని, మిత్రులు కాని, పరిచయులు కాని మృత్యుముఖమునఁబడిన వానిని గాపాడలేరు. కొంపులు వాని యాస్తిని గ్రసింతురు కాని వాఁడు తనకర్మఫలమును పొందును, భార్యాసుత ధన రాజ్యాదు లెవ్వియును వాని ననుగమింపవు"[౧] సంఘము, రాజ్యము స్థిరమైనవను అలంపు, ఇష్టమైన యాశ, ఉపాయాంతరమును గోచరింపని మనోదైన్యము నివి మానవుని వ్యక్తియాత్మావేశములపై నిలువుమని యుద్బోధించినవి ఏదోయొక స్థిరమైన స్వర్గప్రపంచము, పాపములు దుఃఖములు లేనిది త్రికాలాబాధ్యమైనది కనుఁగొని, యందు సుఖింతమను కాంక్షతో, వైరాగ్య తప స్సాధనముల నెడతెగక యాచరించుచు, నసంగతమైన యీ లోకమును, నశాశ్వతమైన యీ జీవితసమస్యలను నుదాసీన భావముతో నిర్లక్ష్య మొనర్చినవారు కొలఁదిమంది కలరు పరిజలందరును జీవితరంగమునుండి, మాంద్యజుగుప్సానిరాశోపహతులై తొలగిరి సంశయాస్పదమైన స్వర్గమునకు బదులు ప్రత్యక్షముగానున్న యాకర్షణములు వారిని వశమొనర్చుకొనెను మోక్షమునకు సూక్ష్మోపాయములపై నాత్రత జూప నారంభించిరి లోకమును నిగూఢమైన యొక అపజయావమానము దున్సహమై నూతనావేశబీజమైనది ప్రపంచము ధర్మబద్ధమై పాలింపఁబడు చున్నదను భావముతోఁ గల్యాణగుణపూర్ణుఁడైన దేవుఁడు న్నాఁడను భావమున్నయించును ఇహలోక జీవితస్వభావమును గూర్చి

౧ ఓల్డెన్ బెర్గ్ : బుద్ధ పుట ౬౫

ఎంతయ ముదయించినపుడు, దైవవిశ్వాసము నశించును ప్రతివ్యక్తియు జీవితమును దుఖమయమని తలచుచుండగా, లేక సుఖము సంశయాస్పదమని భావించుచుండగా, పూర్వమతము నందు విశ్వాసము నిలిచి యుండుట సులభసాధ్యము కాదు. అనేక శతాబ్దు లవిచ్ఛిన్నముగా వచ్చిన మతవిశ్వాస మొక స్వప్నదృశ్యమువలె హరించి పోవుచున్నది వేద ప్రమాణము, సంప్రదాయబంధము తెగిపోయినది. మతవిశ్వాసము నీరసించుటతో ఎయులుదేరిన ప్రబలభావాందోళనమునందు, మానవుని స్వాతంత్ర్యము ప్రకటింపబడినప్పుడు, విచిత్రములైన తత్త్వనిర్ణయములు, వ్యర్థములైన పరమార్థప్రసంగములు రేకెత్తినవి నైతిక దౌర్బల్యముచే హతమైన యుగము దొరికిన యే తత్త్వమునకైన స్వాగిత మిచ్చును ప్రత్యక్షప్రమాణముపై నాధారపడిన నాస్తికవాదులు, సమున్నత ధర్మప్రచారము, నమూల్య మనస్తత్త్వనిర్ణయముల నిచ్చిన బౌద్ధులు ఎయులుదేరిరి నీటమునిగి పోవుచున్న వాని యాత్రముతో వేదముల నంటిపట్టుకొనియున్న వారు కొందరు కలరు, సంస్కర్తలు స్వచ్ఛమైన ధర్మానుష్ఠాన జీవనము ప్రధానమని నమ్మి, సత్కార్యాచరణమునకుగడగిరి వారు మరణానంతరసమస్యలను గూర్చి యాలోచించుట నిరర్థక మని తలంచ మానివేసిరి సన్న్యాసులు, తీర్థంకరులు నూతన మతశాఖాస్థాపకులమని చెప్పుకొనిరి గౌతముఁడు, వర్ధమానుఁడు ప్రముఖ సంస్కర్తలు బౌద్ధగ్రంథముల పై దికొ దేశికులను గొందరను పేర్కొనెను సంశయవాదియైన సంజయుఁడు ఆత్మజ్ఞానావకాశమును ఖండించి, శాంతిసాధన మార్గాన్వేషణమునకే తనశక్తినంతను వినియోగించెను అజిత కేశకంబళి యను నాస్తికుడు తపస్సాధ్యమైన జ్ఞాన మసత్యమని నిరసించి మానవుఁడు చతుర్భూతకల్పితుఁడనియు మరణమున నా భూతములు విడిపోవుననియు వాదించెను, పురాణకాశ్యపుఁడనువాఁడు 'బౌదాసీన్య మతస్థుఁడు ధర్మభేదముల నంగీకరింపక ఆత్మ క్రియాహీనమైనదనియు, నది కారణము లేని ఎన్మము కలదనియు నిశ్చయించెను మస్కరి గోగోశాలియను వాఁడు విధివాది (Fatalist) జీవితము, మరణము మానవుని యధీనములో లేవనియు, వస్తువులన్నియు బంధములో నివాతమై యున్న శక్తిచే నిత్యపరివర్తనమానములగుచు మోక్షము పొందు వరకు

౧ అహేతువాదము సామఞ్ఞఫలసుత్త దీఘనికాయ ౧

జీవించుచుండుననియు, నాతని వాదము ౧ కణాదకాత్యాయనుఁడను వాఁడు పంచభూతములైన జల వాయు భూమ్యాకాశములకు, ఆత్మకు నున్న భేదము గుణాత్మకమనియు, భిన్నరూపములను గల్పించుచు, నశింపఁజేయుచున్న శక్తులు వేద భేదములనియు నిర్ణయించినాఁడు. ఈ దేశమున వివిధప్రాంతములలో ననంఖ్యాకులైన ఋషిబోధకులు బయలుదేరి తామొక ముక్తిమార్గమును జూపఁగలమని ప్రజలకు శుభలేఖల నంపు చుండిరి

అనంతరయుగమున జ్ఞానసంపన్న మొనర్చిన పునర్నిర్మాణోద్యమముల ప్రారంభదశ లీ యుగముననే గోచరించును. ఇది యీ యుగముననే యారంభించెనను, పురాణ యుగాంతమువఱకును పూర్ణపరిణతి నందియుండలేదు. దైవసృష్టి మహాత్వమెట్టిదనగా, రోగము, రోగనివారణోపాయము కొకేసారి ప్రత్యక్షమగును. దోష విషజల ప్రవాహము లెచటఁ బ్రవహించునో, యచటనే యీ రోగనిర్మూలన మొనర్పఁగల యోషధియు నుద్భవించి పెంపొందుచుండును. వేద ద్రష్టల యొక్కయు నుపనిషత్తులయొక్కయు నుపదేశము, సూత్రములుగా రచింపఁబడెను. స్వచ్ఛ తర్కప్రతిష్ఠితములు, మహోన్నతభక్తి నిధానములునైన విజ్ఞానశాస్త్రములు ప్రచురింపఁబడెను. చార్వాకులు, బౌద్ధులు, జైనులు మొదటివారు వెనువెంటనే, తత్ప్రతిఫలముగా నుపనిష దుపదేశమందలి ఆస్తికతత్త్వ ముద్ఘాటింపఁబడెను. బౌద్ధ జైన మతములు, తమ ప్రత్యేక ధర్మాభిమానముతోఁ బ్రజల నిగూఢతాత్త్విక జిజ్ఞాసాదాహమును దీర్చజాలవయ్యెను. ఉపనిషత్తులయొక్క ఊహాకందని తత్త్వభావములును, వేదములయొక్క జాజ్వల్యమాన బహుదేవతా వర్గమును, జైనబౌద్ధుల సంశయాస్పద నైతికతత్త్వప్రచారములును, జనసామాన్యమునకుఁ గలిగిన పరమార్థ జిజ్ఞాసను దృప్తిపఱుపలేనప్పుడు, నాటి ప్రజల కర్థమగురీతి నుపనిషన్మతముకంటెఁ గొంచె మూహాకారిత్వము తగ్గినదియు నెక్కువ తృప్తి గొనఁగునదియుఁ దెలియుట కశక్యమైన

---

౧ షష్టిపరితాయ ౧ చూడు సూత్రకృతాంగ ౧. ౨

౨ పోల్చి ఎండదోర్యుత్పత్తిపు ఉత్పర్యాల ములు ఎరిపత్తి వాఙ్ ద్వయము "సంయోగకారిణము ప్రేమ వియోగకారిణము ద్వేషము

అస్పష్ట నిర్గుణ నిరాకార బ్రహ్మముకంటెం దేలికగా బోధపడు సగుణ సాకార దైవమును బ్రకటించు తత్త్వవిధానములు పునర్నిర్మితములై నవి ఒక్కండే విష్ణ్వవతారమనియు నిర్గుణబ్రహ్మమనియుం బ్రదర్శింపంబడిన కృష్ణుండు గల్గిన భగవద్గీతయుం, పాంచరాత్రసిద్ధాంతమును, శ్వేతాశ్వతరము తదనంతరోపనిషత్తులనుండి పెంపుచేయంబడిన శైవమతమును, బుద్ధుండు శాశ్వతదైవమని నమ్మిన మహాయాన బౌద్ధశాఖయు నీ యుగాందోళన ఫలితముగా నుదయించినవి ఈ యుగమునం దింకను గొందరు తీవ్రజిజ్ఞాసువులు నూత్నజ్ఞానకాంతి నిచ్చు తాత్త్విక మార్గములం గనుంగొనంజొచ్చిరి తర్కసుప్రతిష్ఠితమైన తత్త్వమున కవసరమగు బీజములు మొలకెత్త నారంభించినవి తమ పూర్వరూపము లలోనున్న సాంఖ్యయోగవిధానములు, స్వతంత్రభావోల్లసితములై న్యాయమై శేషికములు బయలుదేరి తమ యధికారమును స్థిరము చేయు కొనుటకై, వేదముల ప్రమాణము నంగీకరించిన మీమాంసాద్వయము నితరములకంటె వేదగ్రంథములకుం బ్రత్యక్షబింబములై యున్నవి ఈ భిన్నమత శాఖలన్నియుం బురాణయుగాంత్యదశలోం బూర్ణప్రకటన మందినవి నాటి పరస్పర విరుద్ధ్యము లన్నియు నీ మతశాఖలలోం బ్రతిబింబించినవి, ఒక్కొక్క మతశాఖ యొక్కొక్క తత్త్వమును బోషించి ప్రతిపాదించినది ఈ యుగమున నెలకొల్పబడిన తత్త్వములను, చారిత్రికముగాను, తార్కికముగాను చూడుచు విభాగింపవచ్చును (౧) ప్రతిఘటన తత్త్వములైన చార్వాక జైనబౌద్ధములు (క్రీ పూ 600), (౨) ఆస్తికవాద నిర్మాణ మొనర్చిన భగవద్గీత, అనంతరోపనిషత్తులు (క్రీ పూ 500) (౩) ఇంచుమించుగా (క్రీ పె 200) కాలమునకు సుస్థిరములై నిలిచిన షడ్దర్శనములు (క్రీ పూ 300)

౨

యుగసామాన్యభావములు

చార్వాక జైన బౌద్ధ తత్త్వములను బరిశీలించుటకు ముందు, యుగసామాన్యభావములను క్లుప్తముగా పరిశీలింతము జీవిత మశాశ్వతమనియుం, బునర్జన్మ తప్పదనియుం దలవం బడెను జీవితము

దుఃఖమయము, వస్తువాహనములు మొదలగునవి దుఃఖజనకములేకాని సత్యములు కావనియెడి యుపనిషద్భావములు గలవు. నచికేతుఁడు యముని నడిగిన ప్రశ్నచూడుఁడు, "ఓ యమా, అప్సరసలు, హయములు, ధనము, రాజ్యము నీ దర్శనమైన తరువాత నుండునా?"౧ జీవితము దుఃఖాత్మకమను సిద్ధాంతమునుండియే, పునర్జన్మచక్రసిద్ధాంత ముదయించినది. పుట్టుట, తిరిగి పుట్టుట— యీ విధముగా ననంతజన్మములు పొంది పున్యముగా నడచుట, జీవితము నర్థరహితముగను, సంతోషహీనముగను జేసివేసెను. "జీవి, అనఁగా దటస్థించఁబోవు పరిస్థితినిఁగూర్చి యొకసారి శాశ్వతముగా నిర్ణయింపఁబడినచో నట్టి నిర్ణయమును భరించుట సులభము. ఒక్కసారి నిర్ణయమైన వెనుక నిఁక బాధ లేదు కాని, ఒక లోకమునుండి యింకొక లోకమునకును, నొక జన్మమునుండి యింకొక జన్మమునకు ననంతముగా యాత్రలు చేయుచుండుట, నిత్యము తిరిగి తిరిగి సంభవించుచుండు మృత్యువును జయించు ప్రయత్నములన్నియు నిష్ప్రయోజనము లగుట, యీ భావము, దురంతశ్రమాన్వితమైన యీ అశాంతి, యెంతటి ధీరునైనను దీనుని జేయగలదు."౨ ఈ యుగమున బయల్వెడలిన మతము లన్నిటికిని జీవితము క్షణికమను భావము సామాన్యమై యున్నది. అశాశ్వత జీవితమునకు జగద్వ్యాపారమనియు, సంసారమనియు, వ్యవహారమనియుఁ, ప్రపంచమనియు నామము లీయఁబడెను. దీని కంగమైనదే కర్మసిద్ధాంతము. ఈ సంసారచక్రము నుండి, యీ మృత్యువునుండి బయటపడు నుపాయ మేదైన నున్నదా యను ప్రశ్న బయలుదేరక తప్పదు. ఆశ్రమములలో నధర్వవేదమునఁ జెప్పిన మంత్రవిధానములు, నుపాసనలు, ప్రకృత్యతీత శక్తిసంపాదనమునకై చేయఁబడుచున్నవి. తపస్సువలన బాహ్యాభ్యంతరశుద్ధి లభించు నను దృఢమైన విశ్వాసమున్నది. ఉపనిషత్తులలోఁ జెప్పిన ధ్యానసమాధులకు బదులు తపమున కాధిక్య మీయఁబడెను. యోగసిద్ధిలో నీశ్వర సాక్షాత్కారము సిద్ధించుటకే, మనస్సును శిక్షించి, నిశ్చలమొనర్పవలెనని నమ్మఁబడెను. దేహక్లేశ

౧ కఠోపనిషత్తు

౨ ఓల్డెన్‌బెర్గ్ బుద్ధుఁడు పుట ౪౫

సాధనములు చేయు సాధు సమూహములు దేశములో నాయీ ప్రాంత ముల సంచరించుచునే యున్నారు వర్ణవిభాగము క్రమక్రమముగా గుర్తింపబడెను

నాస్తికవాదము — చార్వాకవాదము

తత్త్వశాస్త్రముతోబాటు నాస్తికవాదమును సనాతనమైనదే ఇది విశేషముగా బుద్ధపూర్వదశయందుం బ్రబలియున్నది దీనికి బీజములు ఋగ్వేదమునందుం గలవు "బుద్ధుని పూర్వకాలమునందుం, గొన్ని సాక్ష్యములవలనం, కేవల నాస్తిక సిద్ధాంతములను బ్రకటించినవారు గలరని చెప్పవచ్చును ఆ తరువాత, నన్నికాలములందును, నేటివలెనే, నాస్తికవాదము ననుసరించు రహస్యానుచరులు మన్నారు[1] ప్రాచీన బౌద్ధగ్రంథములు నాస్తికవాదము నుదాహరించినవి 'చతుర్భూతములచే మానవుడు కల్పింపబడెను మానవుడు మరణించునపుడు, భూమిభాగము భూమియందును, జలభాగము జలమందును, అగ్నిభాగ మగ్నియందును వాయుభాగము వాయువునందును ప్రవేశించి కలిసిపోవును ఇంద్రియము లవకాశమునందుం గలియును జ్ఞానియు, మూర్ఖుడు దేహము చెడిపోవునప్పుడు సమానముగానే నశించి పోవుదురు అపై నేమియు మిగులదు"[2] ఈ వాదమును పురాతన బౌద్ధగ్రంథము లుదాహరించినవి గనుక, నిది బుద్ధుని పూర్వమందే యున్నదని చెప్పనగును[3] ఈ వాదమును బురాణము లుదాహరించి నవి[4] మనువు నాస్తికులను పాషండులనుగార్చి ప్రసంగించి యున్నాడు[5] ఈ నాస్తికవాదమునకు మూలగ్రంథము బృహస్పతి

౧ గార్బే ది ఫిలాసఫి అఫ్ ఏన్షెంట్ ఇండియా పుట ౨౫

౨ రైస్‌డేవిడ్సు డయలాగ్స అఫ్ బుద్ధ ౨అ పుట ౪౮

౩ రైస్‌డేవిడ్సు అమెరికన్ లెక్చర్సు పుట ౨౪

౪ చూడు శాంతిపర్వము శ్లోకములు ౧౪౧౪ ౧౪౩౦ ౪౨ శల్యపర్వము ౩౪౧౭ చూడు విష్ణుపురాణము ౩అ ౧౮ ౧౪ ౨౬

౫ మనువు ౨అ ౧౧ ౩అ ౧౫౦ ౧౬౧ ౪అ ౩౦ ౬౧ ౧౬౩ ౫అ ౮౯ అ౹ ౨౨ ౩౦౫ ౯౪ ౯౫ ౯౬ ౧౨౪ ౩౩ ౯౫ ౯౬

విరచిత మాత్రములు అవి నశించినవి వీనిని నిరసించిన ఇతర మత
గ్రంథములే మన కాధారములు సర్వదర్శన సంగ్రహము మొదటి
అధ్యాయమున నీ వాదముయొక్క ఉపదేశము వర్ణింపబడినది

౪ సిద్ధాంతములు

పురోహితవర్గాధికారమును నిర్మూలించుటకును, మత విశ్వాస
విషయమునం బూర్ణవిశృంఖల స్వాతంత్ర్యమును ప్రకటించుటకును గల్గి
గిన అభినివేశములో నీ నాస్తికవాదు లింకొక ప్రమాదకరమార్గమును
ఎట్టిరి వారు పరికటించిన భావముల వలన విశృంఖల భావవిహారి మెచ్చ
టికిఁ దొడ్కొని పోవునో మనము చెప్పవచ్చును ప్రబోధచంద్రోదయ
నాటక మందొక పాత్రచె నీ సిద్ధాంతమిట్లు చెప్పఁబడెను "లోకాయత
శాస్త్ర మొక్కటే నిజమైన శాస్త్రము ఇందుఁ బ్రత్యక్ష మొక్కటే ప్రమా
ణము భూమి జలాగ్నివాయువులు నాలుగుభూతములు మానవజీవిత
మునకు ధనము భోగము రెండే వస్తువులు జడ పదార్థమున కాలోచన
శక్తి కలదు ఇంకొక లోకము లేదు చావుతోనన్నియుఁ బోవును "[1]
లోకాయత శాస్త్రమనుటకు గారణమిది యీ లోకమొక్కటేయున్నదని
చెప్పను. వారినిఁ జార్వాకులనియుఁ బిలుతురు చార్వాకుఁడు సుర
స్థా పకుడు

ప్రత్యక్షము నా గోచరించున దొక్కటే సత్యము అది యెంక్కటే
యున్నది పరిత్యక్షముకానిది లేనిదే వలన నుండినఁ గనబడెడిది అను
మాన మనలే లేదు మనము పొగను జూచి నప్పుడు నిప్పు జ్ఞానవశము
లచ్చును కారణము రెండును గలిసి యుండునని మన మిదివరకె రుగు
దుము అందుచే ననుమాన మనుమానింపదగినదే వలన నది
యొకప్పుడు నిజమగును మఱొకప్పుడు కాదు తరువాత వచ్చిన
చార్వాకులు దీని కితర కారణముల నిచ్చిరి సర్వవస్తుసంబంధ జ్ఞానము లన్న
కాని మన కనుమానము లేదు ప్రత్యక్షప్రమాణ మట్టి జ్ఞానమును మం

---

[1] ప్ర ప్రబోధచంద్రోదయము ద్వితీయాంకము

[2] శ్లోకములన్నియు త్రిప్పిన వృత్తి

కీ-ఁదు అనుమానము నీయదు ఏలన నొక యనుమాన మింకొకయిను మానమును గోరును, దాని కంత ముండదు ఇతరుల సాక్ష్యమంగీకార యోగ్యము కాదు సామ్యము అనుమానమును ఋజువు చేయదు అందుచే ననుమానము ప్రమాణము కాజాలదు అనుమానము కేవల వ్యక్తి గత భావముల పొందిక అందుచే చెప్పడైన నది నిజమై ఎట స్థంబ వచ్చును

ఇంద్రియానుభవ మొకటే జ్ఞానము కావున జడపదార్థ మొకటే పరమసత్యము ఇంద్రియములు తెలియున దదొక్కటే భూమిజలాగ్ని వాయువులే మిసకుఁగల భూతములు ఇవి శాశ్వతమైనవి జీవాణువు మొదలు తత్త్వవేత్తవఱకుఁగల సర్వప్రాణికోటియు జడపదార్థకల్పిత ములు నాలుగు భూతముల సమ్మేళనముచే నుదయించునదే బుద్ధి బుద్ధి వేనినుండి వచ్చినదో ఆ భూతములువిడిపోయినపుడదృశ్యమగును బుద్ధి జడపదార్థములైన భూతములనుండి వచ్చిన భూతరూపమే తమలపాకులు, సున్నము పోకముక్క కలిసిన నెఱుపురంగు వచ్చునట్లే భూతముల కలయికచే బుద్ధివచ్చును "౧ కొన్ని వస్తువుల కలయికచే మత్తు కలిగించుశక్తి యెట్లు పుట్టునో నాలుగు భూతముల కలయికచే జైతన్య ముదయించును నాలుగు భూతముల సమ్మేళనముచే నట్లే జ్ఞాన ముదయించును జడపదార్థమును కాలోచనశక్తి యొక లక్షణము కెబినీస్ యొక్క సుప్రసిద్ధవాక్యము ననుసరించి, కాలేయము (Liver) నుండి "ఆమ్లం" రసమెట్లు ద్రవించునో అట్లే మేధనుండి ఆలోచన ద్రవించును ఆత్మ దేహమునుండి వేరని తలప నవసరము లేదు ఆత్మ చైతన్యముతోఁగూడిన దేహమే "బుద్ధితోఁగూడిన దేహమే ఆత్మ" "నేను లావుగానున్నాను, "నేను యువకుడను" నేను వృద్ధుఁడను నేను, పెద్దవాఁడను మున్నగు వాక్యములలో స్ఫురించునదే ఆత్మ"౨ ఆత్మయు దేహమును విడిగా నున్నట్లు మనకు సాక్ష్యము లేదు "దేహములేక ఆత్మయే లేదు "దేహమునుండి విడిగా నున్న యాత్మ నెవరు చూచినారు ప్రాణము పదార్థముయొక్క రూపాంతరముకాదా ౩ చైతన్యము

౧ సిద్ధాంతసారసంగ్రహము

౨ సిద్ధాంతసారసంగ్రహము

౩ ప్రబోధచంద్రోదయ మంకము ౨

శరీరముతో సంబంధించి యుండునదే అందుచే నదియు శరీరమై పోనపుడేది తినునో అట్టిరూపమే నాస్తికవాదములు నాలుగుంతములని సదానందుఁడు చెప్పినాఁడు వారికిఁ బరస్పరభేదము ఆత్మను గూర్చిన భావములలో భేదమె ఒకవర్గము స్థూలదేహమె ఆత్మయనును, ఇంకొక టింద్రియ వర్గ మాత్మ యనును మఱొకటి శ్వాసయే ఆత్మ యనియు, వేఱొకటి బుద్ధియే ఆత్మ యనియుఁ జెప్పును౧ అందరు ఆత్మ జడపదార్థరూపాంతరమే యని యంగీకరింతురు తమ సిద్ధాంత మును సమర్థించుట కీ వార్వాకు లుపనిషత్తు నుదాహరింతురు, “ఈ భూతములనుండి యుదయించి అది నశించును, వారు నశించిన వెనుక అనగా మరణానంతరము బుద్ధియు మిగులదు”౨ దీని ననుసరించి యింకొక జన్మములోఁ దనకర్మల ఫలితము ననుభవించు ఆత్మ యొక టున్న దని యూహించుట మౌర్ఖ్యము ౹ంకొక లోక మున్నదనుటయే వివెక శూన్యప్రసంగము దీనికంటె వేఱైన స్వర్గము కాని నరకము కాని లేదు స్వర్గ నరకములు దుర్బుద్ధులచేఁ గల్పితములు మతిమొక మాన సికదోషము లేక రోగము లోకమునకుఁ గర్తగా నొకదేవుఁ డవసరము లేదు మతమం దవితర్క్యాదరణముచే మానవులు వేఱొక లోకము దేవుఁడు నుండెనని నమ్మి, అట్టి విశ్వాసము నిర్మూలింపఁబడినపుడు వారిదో లోపము తటస్థించినదని భావించి దానివలన నష్ట మున్నదనియుఁ గష్టము గలుగుననియు నూహింతురు మనుష్యులు కల్పించుకొనిన విలు వలు ప్రకృతి విరుద్ధములు మంచిచెడ్డలు ప్రకృతిలో లేవు సూర్యుఁడు మంచివానికిని, చెడ్డవానికిని సమానముగాఁ బ్రకాశించుచున్నాఁడు ప్రకృతి కొక గుణమున్నది అదియే అతీతమైన శాశ్వతత్వము మానవు లలో బహుసంఖ్యాకులు, దుర్బలహృదయు లగుటచేఁ దమ్ము స్తోత్రము చేయు సమాయికులను గాపాడుచు, నిరసించు వారిని నాశమొనర్చుచు నుండు దేవత లున్నారని నమ్ముదురు ఇట్టి నమ్మకమునకుఁ గారణ మవి వేకమె ప్రపంచమున నెచటఁ గాని దేవతలు వచ్చి దర్శన మిచ్చిన సందర్భ మేమియును లేదు ప్రకృతిశక్తులను జూచి, దేవత లనియు, సత్యము లనియు మన మూహకల్పన మొనర్చుచున్నారము దేవతలు

౧ వేదాంతసారము

౨ బృహదారణ్యకము ౨౪ ౧౩

లేరని నమ్మువారు, దయాసముద్రుఁడగు దేవుఁడున్నాఁడని ప్రకృతిసాక్ష్య మిచ్చుచున్నదనికాని, లోకచరిత్రము దేవుని ప్రతిభను జూపుచున్నదని కాని మనవ్యక్తిగతానుభవములు దేవుని సంకల్ప సూచనములని కాని విశ్వసించువారలరు చరిత్రమందు ధర్మము జయము గాంచుట దేవుని యుద్దేశమును సూచించుననియుఁగాలగతి ననుసరించి లోకమునఁ దట స్థించిన వివిధసందర్భములు నాత్మమోక్షమునకై, దైవముచే నేర్పాటు చేయఁబడిన పనియుఁ దలచుట కేవల మాత్మవంచనమే యగును ఏ దేవతల ప్రమేయము లేకుండఁగనే ప్రకృతి తనకార్యములను నెఱవేర్చు చున్నది ప్రపంచములోని నానాత్వము ప్రకృతి సంజాతము అగ్ని వేడిగా నుండుట, జలము చల్లగానుండుటయుఁ బ్రకృతి స్వభావలక్షణ ములు "నెమలి యీకములలోని రంగుల నద్భుతముగా నెవఁడు చేసినాఁడు కోకిల కంఠములో మాధుర్యము నెవఁడు కల్పించెను? దీనికిఁ బ్రకృతి తప్ప వేఱొక కారణము లేదు"౧ సాహసాంచితమైన యీ ఏదివాదము, లోకములోని విలువలన్నిటినిఁ ౨ దుడిచిపెట్టినది, దేవునియందుఁ బరలోక మునందు విశ్వాసము బిఱికితనము, దౌర్బల్యము పురుషకారహీనత్వము, మోసము మున్నగులక్షణములను సూచించునని వాదించినది

ఈ సిద్ధాంతము ననుసరించి కష్టసుఖములే జీవిత కేంద్ర సత్యములు విశృంఖల భోగానుభవమే నాస్తికవాదుల నీతికిఁ బరమ లక్ష్యము తిని, త్రాగి, సుఖింపుము,ఏలనఁ జావుతో నన్నియుఁ బోవును

"బ్రతికియున్నంతకాలము హాయిగా సుఖింపుము,
యముని చూపునుండి తప్పించుకొనువాఁడు లేఁడు,
మన శరీరము కాల్చివేయఁబడిన వెనుక
అది తిరిగి యెట్లు రాఁగలదు? ౩

౧ సర్వదర్శనసారసంగ్రహము ౨౮ ౫

౨ జెనర్జీపండితు నభిప్రాయములో న్యాయవైశేషకములు మొదట నాస్తికములుగా నుండి తరువాత ననుచరుల హస్తములలో ఆస్తికములుగా మారినవి కుమారిలభట్టు పూర్వమీమాంసావాదులందఱకు నాస్తికభావములు గలవని చెప్పెను

౩ సర్వదర్శన సంగ్రహము పుట ౨

ధర్మ మనునది కేవల శాన్తి, భోగమే నిజమైనది జీవితమనంగా జీవించుచో ఈశ్వరుడు, పవిత్రము, యోగ్యము, యానిత్తమైనదెల్ల సవిశ్వాసమునకు పాత్రమైనది నాస్తిక వాదమునకు పరిధానసిద్ధాంత ... ఇంద్రియసుఖము స్వార్థసంతుష్టి, స్వేచ్ఛావిహారము నై యుణ్ణవి కామములను కోశకాంక్షలను నిగ్రహించ నవసరము లేదు, ఏలన ... మానవునకు ప్రకృతి యిచ్చిన వరప్రసాదములు ఉప నిషత్తులు నిస్సంగత్వము, నిగ్రహనిష్ఠ, సర్వజీవదయాళుత్వము ప్రేమ, ముఖ్యములని చెప్పగా, నాస్తికులు విశృంఖల వశుల సంపాదనము, అహంభావవృద్ధి, లజ్జాహీనముగా ప్రమాణములను నిరంకుశ మున్నగువాని నుపదేశించిరి మనుష్యు లందఱును సమానులే గాన, నొకఁడు ప్రభువు నొకఁడు దాసుఁడు శా నవసరము లేదు రీతి నియమములు మానవుని కట్టుబాట్లు తరోపహాన విధానముల నంగీకరించుటచే జీవితమునకు ప్రధానా యమైన భోగమును మఱచి పోవుచున్నాము ' జీవమాంసయి, నింద్రియసుఖము ల నుభవించు టయు ఎరధనమును రక్కరించుటయు న్యాయ్యమా, అన్యాయ్యమా యని విచారణ చేయువారు జీవితముఖ్యమైన సుఖానుభవమునకు విరుద్ధముగా ప్రవర్తించుచున్నారు ౧ సుఖములు దుఃఖ సమ్మి శ్రితములని చెప్పిన బౌద్ధసిద్ధాంతమునకు చార్వాకు లిట్లు జవాబు చెప్పుదురు, "దుఃఖములతోఁగూడియున్న కారణమున సుఖములను వారు విడిచి పెట్టుమందురు కాని దంపు బియ్యము చేయుని ధాన్యమును యుద్ధమంటడేనైన బారబోయుదురా? దంపు, ఊకవేఱుచేసినచో ఎరి శుద్ధమైన బియ్యము లభించును గదా ౨ "ఎల్లప్పుడు నేదోయొక బాధతో గూడినవి కనుక నింద్రియసుఖములు విడిచిపెట్టవలెనని చెప్పం గలవా? సాధ్యమైనంతగా బాధలను త్రోసివేసి సుఖమును జేపట్టి యనుభవింపవలెను అందుచే బాధలు కలుగునని భయపడక, మానవ ప్రకృతికి సుఖముగాఁ దోచినవాని నన్నిటి ననుభవింప వలెను౩

౧ ౨ ప్రబోధచంద్రోదయము ౧౮౪ ౨

౩ స ద స స్త్ర హము ౫౪

వేద పురాణములు శ్రీరామనిరసనములను గురియయ్యెను అన్నంతగా [illegible] సిద్ధాంతము పునరుక్తి దోషములను [illegible] పట్టినవి

[illegible] గ్రంథములుగాని, ఆర్యకాని, ఎరుకల [illegible] గాని చేవు [illegible] వర్ణధర్మతీర్మానములు నియమముగా ఘటము [illegible] అగ్రహారములు, [illegible] అన్నాకని [illegible] గొండిలాయిలు, [illegible] ధారణము నిపి [illegible] లన్నియు, [illegible] కారము కాని, [illegible] కాని లేని అం [illegible] ర్థుల [illegible] కోపము [illegible] ప్రవృత్తి కల్పించి

కోటి [illegible] భాగవతపు స్వర్గలోకమును చూపుచు, [illegible] ము ని, [illegible] తండ్రి సేల [illegible] చేయరాదు; [illegible] వారికి [illegible] సంపూర్ణ [illegible] నిషమైనచో, [illegible] [illegible] ప్రకారము [illegible] మట చేయగూడ [illegible] [illegible] నిర్ణయము లేదు

"[illegible] ధర్మకార్యము [illegible] శ్రద్ధతో [illegible] [illegible] వారికి [illegible] [illegible] రాదు;

"[illegible] సమర్పించుట [illegible] ను తెచ్చును, ఏని [illegible] [illegible] మైన [illegible] [illegible] మెట్లు [illegible];

"[illegible] మెడకట్టి నింటారు [illegible] పుడు, నీ [illegible] చెప్పుచున్న [illegible] [illegible] లరాదు;"

"[illegible] సన్నిధిని గల్పించిరి అంతే— [illegible] లేదు [illegible] గర్తలు [illegible] లు, చోరులు, రాక్షసులుకు 'ఒప్పరి, ఒర్పరి' [illegible] [illegible] [illegible] నంతరమునను, [illegible] అపా [illegible] ర్మలన్నియు, పురోహితబృందము [illegible] [illegible] ధర్మ [illegible] మంతయు, స్వార్థాగ్రేసరుల అద్భుతకల్పనలు

'నిశాచరు లిట్లే మాంసభక్షణమును బోధించిరి (సర్వదర్శనసంగ్రహము) చార్వాకుల పద్ధతి యెట్టిదో దీనివలనఁ గొంత స్పష్టమైనది. అనేకయుగములం దంగీకరింపఁబడిన తత్త్వశాస్త్రమీ నాస్తికులు ఖండించి నిరూపింపఁ గాఁజాలదు ౧

౫

సామాన్యపరిశీలనములు

పూర్వమతాచారములు, ఐంద్రజాలికవిద్యలు, నాస్తికవాద ప్రచారమునకుఁ గొంతకారణము లైనవి. చార్వాకసిద్ధాంతమువంటి విప్లవాందోళన మనేక శాబ్దివ్యాప్తమై యున్న మూఢవిశ్వాస మాంద్యముల నొక్కసారి కదల్చివైచినఁగాని, నాఁటికి సజీవములై కాలము, ఒక నాదరించిన యభ్యాసములను సాంఘికవ్యవస్థలను విశాలభావముతోఁ బునర్నిర్మాణమొనర్చు ప్రయత్నమంతగా ఫలప్రదము కాఁజాలదు. మానవవ్యక్తిగతమైన ఆధ్యాత్మికస్వాతంత్ర్యమును, బాహ్యప్రమాణశాసనతిరస్కారమును నాస్తికవాదము ప్రకటించిన ముఖ్యభాగములు. సహేతుకముగాని దాని రెండును ప్రమాణముగా నంగీకరింప నవసరము లేదు. మానవుఁ డాత్మశక్తియందలి విశ్వాసమునకు మరలఁ దిరిగివచ్చి, పరాధారబాహ్యశాసనములను తిరస్కరించుటయే జరిగినది. యుగమునకు దుర్భరమైన గత సంప్రదాయాచారమునుండి లోకమును గాపాడుటకై చేయఁబడిన యుగ్రప్రయత్నమే చార్వాకప్రవాదము. మూఢసిద్ధాంతవిశ్వాసముల నున్మూలింపనిదే విజ్ఞానవికాసముతోఁగూడిన పునర్నిర్మాణకార్యక్రమమునకు అవకాశము లేకుండెడిది.

అనంతర భారతీయవిజ్ఞానమందు, చార్వాకవాదము తీవ్రమైన నిందకు నిరసనమునకుఁ బాత్రమైనది. మొదట దృష్టి లేనిదే దృశ్యము లేదు కావున, దృశ్యమునుండియే దృష్టి జనించె ననుట యసంగతమను సుప్రసిద్ధ శాస్త్రీయ వాదము తరచుగాఁ బ్రకటింపఁబడెను. జడప్రకృతి శక్తులనుండి, జీవ ముదయింపఁ జాలదు. దేహసంబంధము లేని ఆత్మ యుండఁజాల దను వాదమున కీ విధముగా సమాధాన మొసఁగఁబడెను.

---

౧ చూడు రైస్ డేవిడ్సు డయలాగ్సు ఆఫ్ బుద్ధ ౧ అ పుటలు ([illegible])

(౧) దేహాసంబంధములేని జీవమును మనము చూడలేనంతమాత్రమున, జీవము దేహారహితమై యుండఁజాలదని చెప్పుటకు మన కధికారము లేదు, ఏలన జీవవికాసమునకు శరీర మొక సాధనమై యుండవచ్చును కాంతిని కాంతి లేనిది చూడఁజాలము అంతమాత్రముచే మనచూపే కంతి యని వాని చూపునకుఁ గాంతి లక్షణమని కాని నిర్ణయించుట తగదు (౨) జీవము శరీరలక్షణమైనచో జీవముండఁజాలదు ఏలన, దృష్టి దేనినిఁ దెలియుచున్నదో దాని లక్షణము కాఁజాలదు అనగా దృష్టి, దృశ్యము కాని, దృశ్యలక్షణము గాని కాదు (౩) జీవము దేహ గుణమైనచో, జడపదార్థగుణము లితరులకు గోచరించునట్లే, ఒకని జీవ మింకొకనికి గోచరింపవలెను కాని మన యనుభవములో నెవని జీవము వానికి స్వగతానుభవమే కాని, యితరులకు విలోకింప సాధ్యమగుట లేదు (౪) ఒక యుపకరణస్వభావముగల శరీరవాహన మొక వాహనాధిపతి యధీనము నున్నదని సూచించుచున్నది జీవ మా వాహనాధిపతికిఁ జెందినది నాస్తికవాద మాత్మవిచ్ఛేదకము జడప్రకృతి సంభూతుఁడు మాత్రమే మానవుఁడైనచో, ధర్మసిద్ధాంతనిర్మాణము నాతఁడు చేయుట కవకాశమే లేదు ప్రత్యక్ష మొకటే ప్రమాణమను విషయము నన్నిమత శాఖలు ఖండించినవి సాంఖ్యతత్త్వకౌముదినుండి యొక శ్లోకము నిట నుదాహరింతుము "చార్వాకుఁడు జ్ఞానసాధనముగా ననుమాన ప్రమాణము పనికిరాదని చెప్పినప్పుడు, ఒకవ్యక్తి అజ్ఞాని యనికాని, సంశయాత్మకుఁ డనికాని, దోషి యనికాని యెట్లు నిర్ణయింపవచ్చును అన్యులలో నున్న అజ్ఞానసంశయ దోషములను ప్రత్యక్షప్రమాణము చూపఁజాలదు కావున, చార్వాకుఁడైనను తనకంటె నితరులగు వారిలోని యజ్ఞానాదికమును, వారి ప్రవర్తనమునుండి సంభాషణమునుండి అను మానించి గ్రహింపవలసియున్నది అందుచే నతని కిష్టములేకున్నను, చార్వాకుఁడనుమాన ప్రమాణము నంగీకరించియున్నాఁడు ప్రత్యక్ష ప్రమాణాంగీకారమునుండి వచ్చిన ఫలితములే నాస్తికసంశయవాదములు మానవప్రపంచమును కదలించు భావము లీ సిద్ధాంతమునకు వ్యతి రేకములు, ఏలన నవి బాహ్యముగాఁ బరిగణించుటకు సాధ్యములు గావు ఇన్ని లోపములున్నను, నవి యధికముగా నుపరిభాగముననే యున్నవి ఈ వాదము గతమును గూర్చిన మితిమీఱు గౌరవభావమును బెకలించి

యాచరణములోని విశ్వాసములపై నఖండప్రభావము చూపినది. మూఢ మతవిశ్వాసములను, నవితర్క్యముగా నంగీకరించిన సిద్ధాంతములను మనిమునఁ బౌరనీని స్వాతంత్ర్యముతో నాలోచించుటకుఁ బ్రేఁ బ్రారంభించు నప్పుడు నాస్తికవాదసీమకే చేరుదురు. కాని యింతను సమ్యగాలోచన మట్టి ప్రమాదమునుండి రక్షించును. తత్త్వసమస్యలలోని క్లిష్టతలను దీర్చుటకుఁ, గేవలతర్క శక్తి యెంతవఱకుఁ, బ్రయోజనకారి? యను ప్రశ్నకు మొదటి సమాధానము నాస్తికవాదము.

ఉపయోగించిన గ్రంథములు

౧ సర్వదర్శనసంగ్రహము మాధవాచార్యకృతము కావెల్ అండు గఫ్ ౧౮

౨ సర్వసిద్ధాంతసారసంగ్రహము శంకరకృతము మో యమ్ రంగాచార్యులచే నాంగ్లీకృతము ౨౮

౩ ప్రబోధచంద్రోదయము ద్వితీయాంకము

౪ కోల్‌బ్రూక్ మిసెల్లేనియస్ ఎస్సేస్ ౧౮ పుటలు ౪౦౨

౫ జర్నల్ ఆఫ్ ది రాయల్ ఏషియాటిక్ సొసైటీ ౧౮౬౨ వాల్యూము ౧౫ పుట ౨౪౫

~~~~~~
~~~~~~

భారతీయ తత్త్వశాస్త్రము

షష్ఠాధ్యాయము

జైనుల బహుజీవసిద్ధాంతము

౧

జైనమతము

బౌద్ధులు బుద్ధుని (మేల్కొన్నవాఁడు) కె ట్లనుచరులో, జైనులు జినుని (జయించినవాఁడు) కనుచరులు జైనులకుఁ దుది ప్రవక్తయైన వర్ధమానునే జినుఁడని పిలిచిరి ఇంద్రియ ప్రకృతిని జయించి, ఉన్నత జీవితమునుగాంచిన వాండందఱకీ నామము చెల్లును జైనమతనామము ధర్మమార్గమున కత్యధిక ప్రాముఖ్య మిచ్చిన మతమని సూచించును

౨

వర్ధమానుఁడు

నేఁటి బీహారైన మగధరాజ్యమునకుఁ బ్రభువైన యొక క్షత్రియుని ద్వితీయకుమారుఁడైన వర్ధమానుఁడు బుద్ధుని సమకాలికుఁడు, వయస్సున బుద్ధునికంటెఁ బెద్దవాఁడు సంప్రదాయము ననుసరించి, యాతఁడు క్రీ పూ ౫౯౯ లో జన్మించి క్రీ పూ ౫౨౭ లో దివంగతుఁడయ్యెను వర్ధమానుఁడు తండ్రివలెనే కాశ్యపుఁడు ఈతడు తల్లిదండ్రు లున్నంతకాల మింటనుండెను అనంతర మన్నయగు నందివర్ధనుఁడు రాజయ్యెను కుటుంబములోని పెద్దల యనుమతితో నిరువదియెనిమిద వయేఁట నాధ్యాత్మిక జీవితానుష్ఠానమునకుఁ బ్రారంభించెను పదిరెండు సంవత్సరము లాతఁడు తపోపవాసాదికము లొనర్చెను ఆ సమయమున రాఢ దేశస్థులైన యనాగరిక జాతులనుగూడఁ జూచెను ఒక యేఁడైన

గనుక నాతఁడు దిగంబరుఁ డయ్యెను ఈ ద్వాదశవర్షముల ఆత్మ నిగ్రహ నిష్ఠానంతర మాతఁడు "కేవలి" యయ్యెను అనంతర మాతఁడు సర్వజ్ఞుఁ డనియు, జైనపవిత్ర్రుఁ డనియు (తీర్థంకరుఁడనియు) నంగీకరింపఁ బడి, జిన, మహావీర గౌరవనామములచే సుప్రసిద్ధుఁడయ్యెను, ఈ బిరుదు నామములు బుద్ధునికిఁ గలవు తన యవసానదశకుఁ బూర్వము ముప్పది సంవత్సరముల కాల మాతఁడు తన మిత్ర పరివారమునందును, సన్న్యాస వర్గ నిర్మాణమందును గాలముఁ గడపెను అతని మతమును, ప్రచార మును నంగీకరించి, పోషించిన వా రాతని మాతృసంబంధులగు సామంతరాజులు వర్ధమానుఁడు తాను బోధించుచున్న మతము వరుసగా నిరువది ముగ్గురు తీర్థంకరుల ద్వారమున నవిచ్ఛిన్నముగా వచ్చినదని చెప్పుకొనెను ఆ తీర్థంకరుల చరిత్ర కాధారములు సరియైనవి లేవు తానొక నూతన మతస్థాపకుఁడు కాననియు, క్రీ పూ ౭౭౬లో మరణిం చిన పార్శ్వనాథుని మతమునే తాను బోధించుచున్నాననియు నాతఁడు చెప్పెను అనేక శతాబ్దుల పూర్వము జీవించిన ఋషభుఁడను నాతఁడీ మతజనకుఁడని జైనసంప్రదాయము క్రీ పూ జైనులు ఒకటవ శతాబ్ది యందు ప్రథమతీర్థంకరుఁడైన ఋషభదేవు నారాధించిరని చెప్పు నాధా రము లున్నవి జైనమతము వర్ధమానునికిఁ బార్శ్వనాథునికిఁగూడఁ బూర్వముండెననియె చెప్పవచ్చును యజుర్వేదము, ఋషభుఁడు, అజితనాథుఁడు, అరిష్టనేమి యను మువ్వురు తీర్థంకరులను బేర్కొని యున్నది ఋషభుఁడే జైనమతజనకుఁడని భాగవత పురాణ మంగీక రించుచున్నది ఏదియెంత నిజమైనను దమ మతము యుగయుగ ములనుండియు గురుపరంపరాగతమైనదని జైనులు విశ్వసింతురు

వర్ధమానుని యనుచరులందఱు చాలవఱకు రాజకుటుంబముల నుండియే వచ్చిరి వారిలో స్త్రీ పురుషులకు వేఱుగా గృహస్థ సన్న్యాసి వర్గముల నేర్పాటు చేసి, జైనసంఘము నాతఁడు నిర్మించినాఁడు వర్ధమానుని ప్రభావముచే నాకృష్టులై, భిన్నమతశాఖల వారిందుఁ జేరిరి ఒక వర్గమువారు వర్ధమానునివలె సర్వత్యాగముతోఁ బాటుఁ బూర్ణదిగంబ రత్వము నంగీకరించినవారు రెండవ వర్గమువారు పార్శ్వనాథు ననుస రించి వస్త్రధారణ మవసరమని యంతటితో నాగినవారు కేశిగౌతముల

మతైక్యవర్ధన మొనర్చిన 'ఉత్తరాధ్యయన' గ్రంథ మీ విషయమును తెల్పుచున్నది. ఈ సవస్త్ర వివస్త్రవిభాగములవలన జైనులు శ్వేతాంబరు లనియు దిగంబరులనియు రెండుశాఖలుగా క్రీ. వె. ౭౯ లేక ౮౨ వ సంవత్సరమున నేర్పడినవి.

ఈ శాఖాద్వయమునకు భేదము తత్త్వసిద్ధాంతములలోఁ గాక, నీతిసూత్రములందే కలదు. కేవలులు లేక పూర్ణసిద్ధులు భుక్తి యుపసరము లేకుండ జీవింపఁగలరనియు లేశమాత్రమైనను 'నాది' యను నాస్తి, (వస్త్రముతోఁగూడ) యున్నచో నిర్వాణము లభింపదనియు, స్త్రీలకు మోక్షము లేదనియు దిగంబరుల విశ్వాసము. వస్త్రహీనుఁడు, నిరలంకృతుఁడు, అధోముఖుఁడుగా నుండుటే తీర్థంకరుని లక్షణమనియు, వర్ధమానుఁ డవివాహితుఁ డనియు వారు చెప్పుదురు. వారే పవిత్ర గ్రంథముల నంగీకరింపరు. శ్వేతాంబరుల మతధర్మగ్రంథములనువారు గౌరవింపరు.

సారస్వతము

ప్రజల మన ఫలకము లపై మతవిశ్వాసము యథాప్రకారమే ముద్రితమైయున్నది. మతగ్రంథవిజ్ఞానము క్రమముగా క్షీణింపఁ జొచ్చెను. క్రీ. పూ. నాల్గవశతాబ్ది నాఁటికే మతగ్రంథనిర్ణయము చేయ వలసివచ్చెను. ఈ యుద్దేశముతో నొక సభసమ నాల్గవశతాబ్ద్యంతమునఁ బాటలీపుత్రమున నేర్పాటైనది. ఈ యుద్దేశము క్రీ. వె. ౪౫౪ వ సంవత్సరమున వలభి నగరమున జరిగిన సభలో నెఱవేఱినది. సభాధిపతి దేవార్థి, ఎనుబదినాలుగు మతగ్రంథములుగా నంగీకరింపఁబడెను. వానిలో ౪౫ సూత్రగ్రంథములు, పెక్కు ప్రకీర్ణకములు, ౧౨ నిర్యుక్తులు లేక వ్యాఖ్యానములు, ఒక మహాభాష్యము ౪౫ సూత్రగ్రంథములలో ౧౧ అంగములు ౧౨ ఉపాంగములు, ౧౦ భేదములు, ౧౦ మూలములు, ప్రకీర్ణ కములు గలవు. ప్రకీర్ణకములలో ఎదిరిబాహాని కల్పసూత్రమొకటి. ౧ ఈగ్రంథభాగ అర్థమాగధి, క్రీస్తుశకారంభమునుండి

సంస్కృతభాష నెక్కువగా నాదరించెను. పవిత్ర మతగ్రంథరచనము క్రీ పూ ౫౨౭వ సంవత్సరమున జరిగినదనియు, మతవిద్యాంసుల సంఖ్య క్షీణించినదనియు నందుచే వర్ధమానుఁడు నితర కేవలులు చేసిన యుప దేశము లెవ రెట్లు జ్ఞాపకముంచుకొనిరో, రట్లే లిఖించిరనియు దిగంబరులు చెప్పుదురు. వీని నాధారముగాఁ జేసికొనియే ౭ తత్త్వములు, ౯ పదార్థములు, ౬ ద్రవ్యములు ౫ అస్తికాయములు గల ప్రమాణగ్రంథములు రచింపఁబడె నని చెప్పుదురు.

౪

ఇతరమత సంబంధము

బౌద్ధజైనములు సృష్టి ప్రథమకారణమైన సగుణమూర్తి యొకఁడు లేఁడనును, యుక్తిశేఖరులనే దైవసమానులని పూజించును, బ్రహ్మచర్యా నుష్ఠానము గల సన్న్యాసిబృందము నంగీకరించును, ఏ కారణముచే నైన జీవహింస నంగీకరింపవు మతస్థాపకులు స్వయంకృషివలనఁ బరి పూర్ణులగుటకు యత్నించిరి. ఎల్లప్పుడుమాత్ర మట్లుండఁ జాలకపోయిరి. ఉభయమతములు కూడ వేదప్రమాణమునెడ నౌదాసీన్యమునో వ్యతి రేకభావమునో కలిగియుండెను. బుద్ధ వర్ధమానుల జీవితములలోని తుల్యతచేతను, వారి యుపదేశము లించుమించుగా సమానములగుట చేతను, రెండునొకటే యనియు జైనమతము బౌద్ధమతశాఖయే యనియుఁ దలంపఁబడెను. బార్తుపండితుఁ డిట్లు వ్రాసెను "వర్ధమా నుఁడు లేక మహావీరుఁడనియు, నీ యుగమునకు జినుఁడనియుఁ బ్రఖ్యాతి గాంచిన యాతని జీవితగాథ, గౌతమబుద్ధుని జీవితగాథతో ననేకవిషయములలోఁ బోలికగలిగి యుండుటచే రెండు నామములు నొకేవ్యక్తికిఁ జెందిన వను భావము సహజముగా మనకుఁ గలుగును. ఇరువురు రాజకుమారులే. వారియిరువుర బంధువులకు, అనుచరులకు సమాననామములే యున్నవి. ఒకే దేశమున నొకే కాలములో వారిరువు రును జన్మించి, దివంగతులైరి. అందఱిచే నంగీకరింపఁబడిన యాధార ముల ననుసరించి, జినుఁడు క్రీ పూ ౫౨౭ యందును బుద్ధుఁడు క్రీ పూ ౪౮౩ యందును నిర్వాణమును బొందిరి. ఈతేదీలలోని భేదమునకుఁ గార

ణము నిర్ణయ విధానములోని లోపమనుట కవకాశమున్నది కావున నిర్వాణకాల మొకటే యని నిర్ణయింపవచ్చును రెండు సంప్రదాయముల లోను తుల్యవిషయములే తటస్థించినవి బౌద్ధులవలెనే, జైనులును మౌర్యులు తమ మత పోషకులని చెప్పుకొనియుండిరి ఏ మండలము పవిత్రపుణ్యభూమి యని యొకరు తలంచిరో దానినే రెండవవారు నట్లే తలంచిరి, బీహారునందును, గుజరాతు ప్రాంతమందును, రాజస్థాన మందలి ఆబూపర్వత శిఖరముననును, వారి పుణ్యతీర్థములు సమానములో లేక, ఒకదానికొకటి సమీపముగనో యున్నవి ఈ విధముగా సిద్ధాంత, నిర్మాణ, మతాచార సంప్రదాయములందలి తుల్యవిషయముల నొకచో మేళవించి చూచినయెడల రెంటిలో నేదో యొకటి మతశాఖ యనియు రెండవదాని ప్రతిబింబ మనియు నిస్సందేహముగాఁ దెలియఁగలదు కాని బుద్ధజీవితగాథలకు, బ్రాహ్మణముల మతసంప్రదాయములతో నున్నంత విశేషసంబంధసామ్యము మహావీరుని జీవితగాథలతో లేదు మఱియు బౌద్ధమతమునకు, అశోకశిలాశాసన సాక్ష్యమున్నది, క్రీ పూ మూఁడవశతాబ్ది నాఁటికే, బౌద్ధసారస్వతము సుస్థిరమైనది జైన మతమునకు సాక్ష్యమిచ్చు నత్యంత ప్రాచీనవిషయములైనను క్రీ పె ఐదవశతాబ్దికిఁ బూర్వమునకుఁబోవు, ఇంకను బౌద్ధుల పూజ్యభాష పాళీ భాష, అది అశోకశాసనముల నాఁటిదని స్పష్టముగాఁ జెప్పవచ్చును జైనులభాష అర్ధమాగధి, యిది ప్రాకృతజన్యము, నిస్సందేహముగా ననంతర కాలమునకుఁ జెందినదియు నై యున్నది, మఱియు మనకు నేఁడు తెలిసిన చరిత్రమంతయు నింకను సందేహావస్థను దాటిపోకయు న్నను, జైనగ్రంథాంతర్గత విషయములు అనగా, నెక్కువ పరిణతిగల సంకలన విధానము, నందలి తర్కాభిరుచి అన ప్రాచీనతను ఋజువు చేసికొనవలె నను నిరంతర ప్రయత్నము, మున్నగు లక్షణములు, పైపకలవిషయములతోఁ గలిపి పరామర్శించినచో నిస్సందేహముగా నొక్క నిర్ణయమును మనము చేయువచ్చును బౌద్ధ జైనముల రెంటిలో బౌద్ధమతమే స్వతంత్రవ్యక్తముగల మూలమతమని నిర్ణయింపవచ్చును"[1] ప్రతివస్తువున కొక యాత్మ గలదను సిద్ధాంతము నంగీకరించిన కారణమున

౧ బార్తు ది రెలిజన్సు ఆఫ్ ఇండియా పుటలు ౧౪౮ ౧౫౦

జైనమే ప్రాచీనతరమైనదని కోల్‌బ్రూక్ పండితుఁడు వ్రాసినాఁడుగ రెండును వేఱు వేఱు మతములని చెప్పి భారతీయసంప్రదాయమున కీ యిరువురు పండితుల యభిప్రాయములను వ్యతిరేకములై యున్నవి హిందూశాస్త్రములు వీని ప్రత్యేకత్వము నెన్నఁడును సంశయించి యుండలేదు గూరినాట్, జాకోబీ, బూలర్ పండితుల పరిశోధనములు దానినే బలపఱచియున్నవి నేఁడు వర్ధమానుఁడొక చరిత్రాత్మకవ్యక్తి యనియు, జైనమతము బౌద్ధముతో సంబంధము లేని యొక స్వతంత్ర మతమనియు నిశ్చయమైనది వర్ధమాన గౌతమబుద్ధుల జన్మము, వారి మాతృమరణము వారి సన్న్యాసము, వారి సిద్ధి, నిర్వాణములైన పంచ విషయములలో భేదములున్నవని గోరినాడ్ నిరూపించినాఁడు వర్ధమానుఁడు వైశాలీనగరమున క్రీ పూ ౫౯౯ లోఁ బుట్టినాఁడు గౌతముఁడు కపిలవస్తునగరమున క్రీ పూ ౫౫౭లో జన్మించెను వర్ధమానుని తల్లిదండ్రులు చిరకాలము జీవించిరి, గౌతముని జనని గౌతముడు జన్మించిన వెంటనే మరణించినది వర్ధమానుఁడు బంధువుల యనుజ్ఞ పొంది సన్న్యసింపఁగా, గౌతముడు జనకుని కోరికకు వ్యతిరేకముగాఁబోయి సన్న్యసించెను ద్వాదశవర్షదీక్షానంతరమున వర్ధమానునికిని, షడ్వర్షానంతరముననే గౌతమునికి జ్ఞానసిద్ధి గలిగెను వర్ధమానుఁడు పావా పట్టణమున క్రీ పూ ౫౨౭నందును, గౌతమబుద్ధుఁడు కుశినగరమున క్రీ పూ ౪౭౭ యందును నిర్వాణముపొందిరి జైనమతమే బౌద్ధమునకుఁ బూర్వమతమనియు, స్వతంత్రమైనదనియు, ననేక ప్రబల సాక్ష్యములను జూపినాఁడు ఆతని వాదములలోని సారాంశమిటఁ బొందుపఱచుచున్నాము[2] బౌద్ధగ్రంథములలోఁ బేర్కొనిన నిగ్గంథములు (నిర్గ్రంథులు) బంధరహితులు వర్ధమానానుచరులు వీరు క్రీ పూ నాల్గవశతాబ్ది కైనను జెందుదురు బౌద్ధపాళీవాఙ్మయములోని నాటపుత్తుఁడు వర్ధమానుఁడే బౌద్ధమతగ్రంథములలోఁగల నిగ్గంథ సిద్ధాంత వివరణమును బట్టి నిగంథు లనగా జైనులేయని స్పష్టమగుచున్నది "నిగ్గంథనాటపుత్రుఁడు సర్వము నెఱుఁగును, సర్వమును జూచును, తనకుఁ బూర్వజ్ఞాన విశ్వాసము

౧ కోల్‌బ్రూక్ మిసిలేనియస్ ఎస్సేసు ౨ ౨ పుట ౧౭

౨ చూడు సెక్రెడ్ బుక్సు ఆఫ్ ది ఈస్టు వాల్యుములు ౨౨ ౪౫ లకు ఉపోద్ఘాతము (జాకోబి)

ఉన్నవని చెప్పును తపోవిధానముచేఁ బ్రారబ్ధకర్మ నాశనమును, నిష్క్రియత్వముచే నూత్నకర్మనిరతిని జేయునగునని యాతఁడు బోధించెను కర్మలేనిదే దుఃఖమును లేదు,"[1] అశోకుని శాసనములు జైనమతశాఖను స్మరించి యున్నవి.[2] బౌద్ధగ్రంథములు, జైనులు తమ విరోధులనుగాఁ బేర్కొన్నవి గ్రంథవిషయు సాక్ష్యము జైనమతము స్వతంత్రమైనదని చెప్పుచున్నది జ్ఞానము, ఆత్మనుగూర్చిన జైనసిద్ధాంతములు బౌద్ధసిద్ధాంతములకుఁ జాల భిన్నములైనవి అందుచే నవి బౌద్ధమతమునుండి గ్రహింపఁబడియుండుట కవకాశములేదు కర్మ పునర్జన్మమును గూర్చిన భావముల రెంటికిని సమానములైనంత మాత్రమున నేమియు ఋజువు కాదు, ఏలన నీ భావములు భారతమతములన్నిటికిని సర్వసామాన్యములైనవి ఈ కారణముల వలన జైనమతమె బౌద్ధమతముకంటెఁ బురాతనమైనదని మేము భావించుచున్నాము సుమ్ పోసిజా పండితుఁడు శాక్యమునికిఁ గొన్ని సంవత్సరములకుఁ బూర్వమె బలసంయుతమైన జైనసన్న్యాస వర్గ ముదయించెను, లేదా నిర్మింపఁబడెనని చెప్పినాఁడు[3] జైనమతమునకు సాంఖ్యతత్త్వమునకుఁ గొన్ని సామ్యములు గలవని కోల్‌బ్రూక్ భావము జడపదార్థము, ప్రపంచము శాశ్వతమని రెండును జెప్పును ద్వైతము రెంటికి సమానమె సాంఖ్యమునందుఁ బ్రపంచము జీవరాశియును పురుషుఁడు, ప్రకృతియను రెంటివలన నుదయించెనని చెప్పఁగా జైనులు మూల కారణమన్నిటికి నవ్యక్త ప్రకృతియందురుట సామ్యము స్పష్టముగ లేదు ఆత్మక్రియాలక్షణమును గూర్చిన జైనభావము న్యాయవైశేషిక సిద్ధాంతములతో సామ్యమును గలిగియున్నది ఆత్మ లేక పురుషుఁడు సాంఖ్యమందు నిశ్చలుఁడు, నిష్క్రియుఁడు నై యున్నాఁడు నిమిత్తము వంటి యే ప్రధానవిషయమందును జైనసాంఖ్యములకుఁ బోలిక లేదు

సన్న్యాసాశ్రమ తమకే కాని యే యితర కులములకు లేదనియు యజ్ఞాదికర్మలన్నింటిని నడపు నధికారము తమదే యనియు నున్నతి

1 సేక్రెడ్ బుక్స్ ఆఫ్ ది ఈస్ట్ వాల్యూ ౨౨ పుట ౧౫

2 బూలరు ఎన్సైక్లో అశోక పుటలు ౧౯౨—౧౯౩

3 ఇది ... పురాణ ... ౨

4 ఆర్యుల మతముల వ్యాఖ్య ౧౩౮ ౨

కొందియున్న బ్రాహ్మణుల యౌద్ధత్యమును బ్రతిఘటించుటకే, సమగ్రృష్టి, విమర్శజ్ఞానమును గలిగిన క్షత్రియకులాలంకారుఁడగు మహావీరుఁడు జైనమతమును స్థాపించెననియుఁ గొందఱు జైనమతవిద్వాంసులు సమర్థింప యత్నించిరి ఇది నిరాధారమైన వాదమని స్పష్టముగాఁ దెలియును బ్రాహ్మణకుల మొక్కదానికే కాక, ద్విజకులములన్నిటికి నీ యధికారమున్నది బ్రాహ్మణుని స్వార్థమె యిట్టి ప్రతిఘటనమునకుఁ గారణమైనచో, నట్టి ప్రతిఘటనము క్షత్రియులనుండి రాదు కారణ మీ విషయమున బ్రాహ్మణ క్షత్రియుల కిరువురకును సమానదోషములే గట్టినవి అట్టి ప్రతిఘటనము ద్విజేతరులనుండి వచ్చియుండిన యెడల నప్పుడు పై కారణము నిజమైయుండెడిది ప్రజలనుభవించిన దుఃస్థితి జైనమత జన్మమునకుఁ గారణమను వాదమును మేము సమర్థింపఁజాలము పురాణయుగారంభమున విజ్ఞానరంగమునఁ గలిగిన అశాంతి జైనమత రూపమునఁ బ్రత్యక్షమైనది దీనికి బ్రాహ్మణద్వేషాది కారణములను మనము కల్పింప నవసరములేదు భిన్నసిద్ధాంతములను విశ్వసించు భిన్న ప్రవాసమూహములు సాహచర్యము బొందినపుడు, సహజముగా నద్భుత నూతన సిద్ధాంత విశ్వాసములు తలలెత్తుట జరుగుచుండును నాఁటి యశాంతి సంభూతమైన తత్త్వములలో జైనమత మొకటై యున్నదని చెప్పనొప్పును

ఉపనిషత్తులలోఁ బునర్జన్మసిద్ధాంతమును గొన్ని తావులం దధిక ప్రసంగముగాఁ జెప్పియుండుటచే లోకములోని సర్వవస్తువుల "కాత్మ" యున్నదను నమ్మకము ప్రబలెను సహజముగా జైనమతస్థులు జడపదార్థములైన అగ్ని, వాయువు, వృక్షలతాదుల కొక యాత్మకూడ నున్నదని తలఁచిరి అట్టి భావము, యజ్ఞములచే సుఖముగాఁ గాలము గడపిన పూర్వులు పొందిన సంతృప్తి నొసఁగఁ జాలదు కాలగర్భము నందుఁ బ్రతిఘటన మగ్నివలె నివురు గప్పియున్నది అన్ని వస్తువులు పశుపక్ష్యాదులు, క్రిమికీటకములు, లతాపత్రములు "ఆత్మ"లను గలిగియుండి, పునర్జన్మమును బొందుదను భావమువలన నెట్టి జీవహింస చేయుటకును ప్రజలు ఘోరభయోపహతులైరి యజ్ఞములందుఁగాని వినోదమునకైనను జీవహింస చేయరాదని వర్ధమానుఁ డుపదేశించెను తమ

ఎప్రితిఘటనమునకు ఏలము చేకూర్చుకొనుటకై, యే దేవత నుద్దేశించి బాౖిణులను బలి యొసంగు చున్నారో యా దేవతియే లే దనుచాఁను నుగూడఁ బ్రికటించిరి జీవితదుఃఖములకు దేవుఁడు బాధ్యుఁడు కాఁడు బాహ్యాత్యంతం తపోదీక్షచే దుఃఖనివారణోపాయమును జైనమతము చూపునది మనము పరిపూర్ణులమై, నిర్వాణము పొందునపుడు – నిర్వాణమనగా శూన్యావస్థ గాదు నిర్గుణము సంబంధశూన్యము, పునరావృత్తి రిహాతమునై న జీవస్వరూపమును బొందుదుము

వేదప్రిమాణము ఎంగీకరింపదు గావున, జైనమత ుపై దికమని ఏరిగిణింఁబడెను అందుచేఁ ఆత్మత్వము జినదేవప్రిసాద మని చెప్ప కొనుటకు వీలై నదికాదు తినల్పత్వము సత్యమునే బోదించునది కావున ఎంగీకారార్హ మైనదని జైనులము చెప్పనది తాము నిర్మించిన జగత్సిద్ధాంతము, తర్కానుభవములపై నాధారపడినదని జైనులు చెప్పుదురు ఎవిలత్త్వనిర్ణయములలో జైనులు పేఁటములు చెప్పిా గిల్పిస్తే వ్య ుంగీకరించిరి, కాని యి పరిస్తితులవలె వారు దానికొక సమ్యగ్రూపము నీయఁజాలక పోయిరి ప్రకృతి గుణములచేఁ గల్పిపఁబడిన దనిరి పురుషులు నిష్క్రియులు గాక క్రియాదక్షులైరి జైనసిద్ధాంతములోని ముఖ్యవిష యములు– బహుపురుషత్వము, జ్ఞానసిద్ధాంతము, స్యాద్వాదము, సప్తభంగి, సన్యాసనియమ సంపుటియునై యున్నవి ఇచట నితరి హైందవతత్త్వములందు వలెనే, ధర్మసూత్రము లాధ్యాత్మిక సత్యముపై నాధారపడినవి జగత్సత్యతత్త్వమును, సన్యాసనియమావళియు వర్ధమానునికిఁ బూర్వగురుపరంపరాగతమై యుండవచ్చును గాని, జ్ఞానసిద్ధాంతమును కాతఁడే కర్తయని తోఁచును, ఇది తత్త్వ శాస్త్ర చరిత్రియందభిరుచిగల విద్వాంసునికిఁ గొంత కుతూహలమును గల్పింప వచ్చును



జ్ఞాన సిద్ధాంతము

జ్ఞానము ఎంచవిధమని జైనులంగీకరింతురు (౧) మతి, శ్రుతి, అవధి మనఃపర్యాయము, కేవలము (౧) ఇంద్రియములచేఁ దెలియు సామాన్య

(౧) ఊ సెక్ ఆత్మస్వరూపోత్రముల ఆ ఎన్నసం 9 రా ము ౨

జ్ఞానము మతి. దీనిలో స్మృతి లేక జ్ఞాపకము సంజ్ఞ లేక ప్రత్యభిజ్ఞ లేక గుర్తించుట; పరిశీలనమువలన లభించు తర్కము, అభినిబోధము లేక అనుమానము.౧. మతిజ్ఞానమొకచో మూడు విధముల భాగింపఁబడెను. ఉపలబ్ధి, భావన, ఉపయోగము.౨. ఇంద్రియ మనస్సులవలనఁ దెలియునదే మతిజ్ఞానము, మనస్సునకు అనింద్రియ మని పేరిడిరి. మతిజ్ఞానమునకు ముందు దర్శనమున్నది. (౨)శ్రుతి, అనగా సాక్ష్యము సంజ్ఞ, శబ్దములనుండి గ్రహింపఁబడునది. మతిజ్ఞానము దర్శనముచేతను, శ్రుతిజ్ఞానము వర్ణనముచేతను లభించును. ఇది చతుర్విధము; లబ్ధి లేక సహవాసము, భావన లేక శ్రద్ధ, ఉపయోగము లేక విషయగ్రహణము, నయము లేక వస్తుజ్ఞానవిశేషార్థములు.౩. మతగ్రంథముల భావములకు నానార్థ నిర్ణయములుండును గాన నయముకూడఁ జేర్పఁబడినది. (౩)దేశకాలములందు దూరము గానున్నను వస్తువుల, ప్రత్యక్షజ్ఞానము 'అవధి' అనగా దూరదర్శన శ్రవణాదికశక్తివలని జ్ఞానము. (౪) అన్యుల భావములను దెలిసికొనుట మనఃపర్యాయము. (౫) సర్వవస్తు గుణ రూప జ్ఞానము, పూర్ణమైనది. కేవలము౪. ఇది దేశకాలవస్తు పరిచ్ఛిన్నము కాని సర్వజ్ఞత్వము; సర్వజ్ఞుని కంతయుఁ గరతలామలకము. ఇంద్రియాతీతము ననుభవైకవేద్యమునైన యీ సర్వజ్ఞానము బంధరహితులై, పూర్ణశుద్ధాత్ములైన వారికిఁగాని లభింపదు.

మొదటి మూడు రకముల జ్ఞానము దోషసహితము గావచ్చును, తుది రెండును నిర్దోషములే.౫. జ్ఞానముయొక్క సత్యాసత్యములు దాని యాచరణార్హతపై నాధారపడును; మంచి నెఱిఁగి, చెడుగును విసర్జించునట్లు చేయు శక్తి దానికుండవలెను. వస్తువుల యథాస్థితిని దెలుపునది సరియైన జ్ఞానము గనుక నది యనుష్ఠానమునకుఁ బనికివచ్చును. వస్తువులకు లేని సంబంధజ్ఞానము నిచ్చునది దోషసహితమైన జ్ఞానము. మన

---

౧. పుట ౪౧ జైనతర్కసూత్రమునకు న్యాయశాస్త్రము ౨వ వాల్యూము చూడు.

౨. పుట ౪౨

౩. పుట ౪౩

౪ ఉ త. సూ. ౧. అ. ౨౫.

౫. త. అ. సూ ౧౫, ౩౧, పుట ౪౨.

మొక త్రాడును పాముగాఁ జూచునప్పుడు, లేని పామును జూచిన దోషము పట్టినది సరియైన జ్ఞానమున వైరుద్ధ్యము లుండవు, దోషపూరితమగు జ్ఞాన మాత్మ విరుద్ధమయియు దోషజ్ఞానము గదు, మతి శ్రుతుల నపార్థమొనరించు సంశయము విపర్యయము లేక అసత్యము అనధ్యవసాయము లేక ఔదాసీన్యాశ్రద్ధలచేఁ గలుగు దోషము నిందుఁజేరును అయిదుయోగ్యములు మూఁడయోగ్యములునై యెనిమిది విధముల జ్ఞానమున్నది ఒకేసారి యొకే విధమైన జ్ఞానమె యుండును ౧

జ్ఞానము ప్రత్యక్ష పరోక్షములని రెండువిధములు పంచవిధ జ్ఞానములలో మతి, శ్రుతి, పరోక్షములు మిగిలినవి ప్రత్యక్షములు ౨ ఇంద్రియములపై నాధారపడవలసి యున్నది కావున నింద్రియ మనస్సులవలన లభించు మతిజ్ఞానము పరోక్షము ౩ ఇంద్రియజ్ఞానము ప్రత్యక్షజ్ఞానమని పలుకువారు కొందఱు గలరు "దర్శనము నాలుగు విధములు ఇంద్రియగోచరము, ఇంద్రియాగోచరము, దూరదర్శనాదిఁ మైన అవధిజ్ఞానము సర్వము నెఱిఁగిన అనంతజ్ఞానమైన కేవలజ్ఞానము ౪ "

---

౧ ఉ త సూ ౧ ౯ ౧౧ ౧౨ ౨ ఉ 6 సూ ౧ అ ౧౪ ౩ పుట ౪౦ చూడు సిద్ధసేనదివాకరుని న్యాయావతారము ౪ ప్రత్యక్షముగా సాంవ్యవహారికము పారమార్థికమనుచు రెండువిధములఁజెప్పిరి రెండవదానిలో అవధి మనఃపర్యాయము కేవలమును గలవి మొదటిదానిలో ఇంద్రియకృతమనగా నింద్రియ నిబంధనము రెండు అనింద్రియ నిబంధనముగాను మన్నని మన ప్రత్యక్షానుభవములో దర్శనజ్ఞానములపై నాధారపడునదంతయు సాంవ్యవహారిక ప్రత్యక్షము ఒకవస్తు వెఱుఁగు కోరిక గలుగఁ జేయుని దానిని ప్రమాణ మీమాంసవృత్తి నిర్ణయించెను [సమీచీనః ప్రవృత్తినివృత్తి రూపో వ్యవహారః సంవ్యవహారః కేవలానికి ప్రత్యక్షము సకలజ్ఞానము ఇతరుల విషయములో వికలజ్ఞానము] పరోక్షము ఐదువిధములు (౧) స్మృతము (౨) ప్రత్యభిజ్ఞము—సామ్యములచే లభించినజ్ఞానము (౩) తర్కము (౪) అనుమానము (౫) ఆగమము లేక ఆప్తవాక్యము ప్రమాణనయతత్త్వాలోకాలంకార గ్రంథములో ప్రత్యక్ష పరోక్షజ్ఞానములకు స్పష్టతలో మాత్రము భేదము గలదని చెప్పఁబడెను చూడు ౨ ౩ల దీనికిఁ గారణము ప్రత్యక్షజ్ఞానము నింద్రియవ్యాపారము పరోక్షజ్ఞానమునకు సాయపడునను జైనుల వాదమే ౪ పర్య సం౹ హా ౪

కేవలము బ్రహ్మలక్షణము కై అన్వయవ్యతిరేక జ్ఞానములు రెండును
నై అన్యరూపమైనవి దర్శనమునందలగు వివరములు తెలిసికొని
జ్ఞానమును సిద్ధములు తెలియున మొదటిది అయుజ్ఞానము రెండవది
బుద్ధిపరిపాకము "వస్తువుల విశేషగుణములతో సంబంధము లేని
సామాన్య లక్షణము తెలియుట జ్ఞానము" అని యొక నిర్వచనము
కలదు (౧) వ్యంజనావగ్రహము ఇందు వస్తురూప మిందియము
మునకు రాగా, ఇంద్రియ వ్యాపారములో నొకవిధమైన సంబంధ
మేర్పడును (౨) అర్థావగ్రహము ఇందు బుద్ధియొక్క చైతన్యము
స్పందింపబడును ఇది గ్రాహ్య గ్రాహ్యము సరుదుగా తెలుగున
(౩) ఈహా వస్తువిశేష వివరములను, నిశ్చయవస్తువులతో పొందు
చెదపడును మనస్సు తెలియుకోయును (౪) అపాయము అనగా
... ర్తవహానిజ్ఞానము మెరపించి, వస్తుస్వరూపమిది అది కాదను
... త్త తెలియును (౫) ధారణము అనగా నింద్రియములను
... వస్తుగుణములను తెలియుట. దీనివలన మనస్సులో
వస్తువుల యొక్క యొకటేర్పడి, దాని వలన నట్టి వస్తువును మనము జ్ఞాపక
ముంచుకొని తిరిగి గుర్తింపగలుగుచున్నాము ఇట్టి విశ్వ
విభాగములవలన దర్శనము పరోక్షమనియు వస్తువుల నిజము గా
మానసాతీత సత్యములనియు దెలుపుచున్నది చైతన్యము నలు వేఱుగాను,
అతీతముగను, కొన్ని సత్యవస్తుజాలమున్నవనియు, ఇది దర్శనమునందే
జూచి జ్ఞానమునే దెలియుచున్నారనియు జైనులు చెప్పుచుందురు
వస్తుగుణసంబంధములు మన అనుభవముతో ప్రత్యక్ష ప్రకాశము
లగుచున్నవే కాని, మానసికాలోచనాదికములనుండి జనింపుటలేదు
ప్రకృతి యొక్క స్వభావము, ద్రష్ట దర్శనవిధానముచే మార్పు
నొందదు భౌతికవస్తువుల విషయములో, జ్ఞానమునకు జ్ఞేయమునకు
గల సంబంధము బాహ్యమైనది ఆత్మజ్ఞానవిషయము వేఱు జీవుని
చైతన్యము నిత్యక్రియాత్మకము, దాని వలన, జీవస్వభావమును, జీవి
మాయ వస్తుస్వభావమును, రెండును గోచరించును జ్ఞేయమునం
దాత్మయు ననాత్మయును గలవు దీపము తన స్వరూపమును వస్తు
స్వరూపమునుగూడ దెలియజేయునట్లు జ్ఞానము తన రూపము

౧ దర్శ ... ౪౩
౨ ... ౩౦

జ్ఞేయవస్తురూపమునుగూడఁ జూపును జ్ఞానము బాహ్యసంబంధములనే కాని, తన స్వరూపమును దెలుపదను న్యాయవైశేషిక సిద్ధాంతమును జైను లంగీకరింపరు ఒకవస్తువును దెలియునప్పు డాత్మ తన్నుఁగూడ నేకకాలమునే తెలిసికొనుచున్నది అట్లు తన్నుఁదాను దెలిసికొనకున్నచో నీ జ్ఞాన మాత్మ కెన్నఁడును గలుగదు ప్రతి దర్శన కార్యము, ప్రతి జ్ఞాన కార్యమును, "దానిని నే నీ విధముగ నెఱుగుదు"నను భావమును గలిగి యుండును జీవము, జ్ఞానము నెల్లప్పుడాత్మవికాసమున కుపయోగించుచుండును చైతన్యము జడపదార్థస్వభావము నెట్లెఱుఁగునను ప్రశ్న మర్థశూన్య మని తిరస్కరింపఁబడెను ఏలన వస్తువులఁ దెలుపుటే జ్ఞానలక్షణము

ఆత్మజ్ఞాన (self-consciousness) విషయములో జ్ఞాన జ్ఞేయ సంబంధ మాత్యంతికమైనది జ్ఞాని, జ్ఞానములను విడిగాఁ దెలియనగును గాని రెండును విడదీయరానివి ఆత్మజ్ఞానమునందు జ్ఞాని, జ్ఞానము, జ్ఞేయము నొకే వ్యక్తిత్వముయొక్క రూపములు జ్ఞానము లేని జీవులు లేవు ఎలన జ్ఞానము లేని జీవి అచేతనమగును అచేతనము లజీవద్రవ్యములు, జీవము లేని జ్ఞానము పునాది లేని గగనసౌధ నిర్మాణమగును

ఆత్మ, పరిపూర్ణస్థితిలో, శుద్ధజ్ఞాన, దర్శనస్వరూపము[౧] ఇవి రెండు నేక కాలికములు అజ్ఞానజీవులందు ముందు దర్శనము తరువాత జ్ఞానము నుండును[౨] పూర్ణజ్ఞానమునందు సంశయము, విమోహము, విభ్రమము నుండవు[౩] వివిధములైన దర్శనముల కాటంకము కల్గించు కర్మలు దర్శనావరణీయ కర్మలని పిలువఁబడెను జ్ఞానాటంకములైన కర్మలు జ్ఞానావరణీయకర్మలు[౪] జ్ఞానమంతయు నాత్మయందున్నది అవరోధములన్నిటిని దొలఁగించినచో జ్ఞానము బహిర్ముఖమగును కామమోహాదికము లవరోధములు అవి జడపదార్థము నాత్మలోనికిఁ

౧ ద్రవ్య సంగ్రహము ౬
౨ ౪౪
౩ ౫౨
౪ వీనిని గూర్చి వివరముగా జైన కొస్మాలజీ ఆఫ్ జైనిజమ్ పుటలు ౩౦-౩౧

ప్రసరింపఁజేసి, ఆత్మ శక్తిపూర్ణముగాఁ దన ధర్మమును నెఱవేర్ప నీయవు తాత్కాలిక ప్రయోజనములందు వ్యవహరించు మోహమును గల్గించును అందుచే, వివేకమువలన నేర్పడు మన కనర్థములో వాని కాత్మలోఁ బ్రవేశము లేకుండ నెట్టివేయవచ్చును జ్ఞానావరణ కారణములగు నవరోధము లడ్డులేనియెడల, నప్పు డాత్మ స్వేచ్ఛగలిగి, త్రికాల పూర్ణజ్ఞానము నొందుట కవకాశము గలదు మన అజ్ఞాన స్థితియందు జడపదార్థసంస్పర్శచే నాత్మ కలుషితమగుచున్నది ఈ యన్యపదార్థమును త్రోల్చి దూళి యొనర్చినయెడల, మన జ్ఞానము పరిణతి నందును అవరోధశక్తులను పూర్తిగా మనము నిర్జించినపుడు, ఆత్మ స్వీయశక్తి విజృంభణముగలిగి, అనంతజ్ఞాన వికాసమందును జ్ఞానసహిత పదార్థరూపములే ఆత్మలు, జడపదార్థమునకు నాత్మకు నే యాత్మకుఁగల జడపదార్థ సంబంధముపై నాధారపడియుండును

జ్ఞానము రెండు రూపములు ప్రమాణమనగా వస్తుస్వస్వరూప జ్ఞానము నయమనగా వస్తుసంబంధజ్ఞానము నయసిద్ధాంతము జైన తర్కమున నొక యపూర్వ విశేషము ఒకవస్తువును గూర్చి, మనము తెలుపు నభిప్రాయ దృక్పథము నయము మన దృక్పథములను మనము నిర్వచనముచేసి, భావనాశక్తిచే వేఱుచేయుదుము మన కోరికల ననుసరించి, మన భావము లాయా దృక్పథములకుఁ జెందినవై, సాక్షికములగును ఈ విధముగా మనము గొన్ని సాక్షిక భాగములను గ్రహించి, కొన్ని కాంక్షలపై లగ్న మొనర్చుటచే మనకు సంబంధ జ్ఞానమే కలుగుచున్నది ఒకసారి యొక దృక్పథమున నుండుటవలన నితర దృక్పథముల నిరసించుట కూడాలదు కొన్ని సందర్భములయందు, సూర్యుఁడు భూమిచుట్టును దిరుగుచున్నాఁడను భావము, భూమి సూర్యుని చుట్టును దిరుగుచున్న దను భావమంత ప్రయోజనకరమైనదే మనమున్న జ్ఞానదశల ననుసరించి యొకే సత్యము భిన్నరూపములలో గోచరించు నను భావబీజము లుపనిషత్తులందే కలవు తాత్కాలిక సత్యమైన పరిణామప్రవాహమును నిత్యసత్యవస్తులక్షణముగా భావించుట చేతనే బౌద్ధమతములోని భావసాంకర్యమునకు ముఖ్యకారణమైనది ఒకయవస్థలో సత్యముగాఁ

దోఁచిన దింకొక యవస్థలోఁ గాకపోవచ్చును ప్రత్యేకదృక్పథములు పూర్ణసత్య సంగ్రహణ సమర్థములుగావు మన తాత్కాలికావస్థలలోని నిర్ణయములు సత్యసంబంధములే కావచ్చును గాని, సత్యమును స్వస్వరూపములఁ బ్రదర్శింపఁ జాలవు మన దృక్పథముల ననుసరించి సత్యస్వరూపముండునను విషయమును జైనమతము మూల సిద్ధాంతముగాఁ జేసినది సత్యముయొక్క సామాన్య స్వరూపము భిన్నపాక్షిక దృశ్యములుగా లభించును

నయముల ననేకవిధములుగా విభజించిరి అందు ముఖ్యమైన వానినిఁ బరిశీలింతము ఒకపద్ధతి ననుసరించి సప్తనయము లున్నవి అందు నాలుగు వస్తువులకు లేక అర్థములకు సంబంధించినవి, మూడు శబ్దములకు సంబంధించినవి వీనిని ప్రమాణములుగా భావించినచో నాభాసహేతువు లగును అర్థనయములు ఈ విధముగాఁ జెప్పఁబడినవి —

(౧) నైగమనయము దీని భావము ద్వివిధము ఇది ఒక కార్యముయొక్క లక్ష్యము లేక ఉద్దేశము ఈ లక్ష్యము కార్యారంభమునుండి యంతమువఱకు నవిచ్ఛిన్నముగాఁ గార్యమందుండును జలాగ్ని పాత్రాదికమును దీసికొని పోవుచున్న యొక మానవుని, ‘నీ వేమి చేయుచున్నా వని యడిగినచో “నేను వంటచేసి కొనుచున్నా” నని యాతఁడు బదులు చెప్పును ఇది నైగమనయమున కుదాహరణము కార్యపరంపరలోని ప్రధానోద్దేశము నిది చెప్పును, మఱియు నుద్దేశపూరితమైనదే జీవితమని వక్కాణించును ౧ పూజ్యపాదుఁ డీ భావము నంగీకరించినాఁడు సిద్ధసేనుఁ డింకొక విధమునఁ జెప్పినాఁడు ఒకవస్తువును మనము ప్రత్యేకసామాన్యలక్షణములను విడఁదీయకుండ గ్రహించినపుడు మనకు నైగమనయ మున్నదని చెప్పెను (౨) సంగ్రహనయము ఇది సామాన్య గుణములను జెప్పును ఇది వర్గభావము, వర్గములోని ప్రత్యేక వ్యక్తుల భావములు ముఖ్యములే యైనను నొకప్పుడు వర్గసామాన్య గుణముల నెఱుఁగు టవసరమే సంగ్రహనయము రెండు తెఱఁగులు అన్ని వస్తువులు సత్యస్వరూప

౧ తత్త్వార్థసూత్రములు ౧ అ ౩౩ పై వ్యాఖ్య చూ ।

సంబంధములని చెప్పు నున్నత వర్గదృష్టి పరసంగ్రహనయము నిచవర్గదృష్టి అపరసంగ్రహనయము, పూర్ణనిర్గుణ దృక్పథము ఆభాస రూపమైన సంగ్రహనయము వస్తుసామాన్య విశేష గుణభేదము నుపైనవాని నంగీకరించును గాని యీ భేదము సాంబంధిక మని తలంచును సాంఖ్యము నద్వైతము విశేషముల నంగికరింపవు బౌద్ధము సామాన్యముల నంగీకరింపదు బౌద్ధము న్యాయవైశేషికములు రెంటి నంగీకరించి వస్తువు విశేషసామాన్య గుణసంకీర్ణ రూపమని తలంచును గాని విశేషసామాన్య గుణభేదము తాత్కాలికమని జైనమతము, శాశ్వతమని న్యాయవైశేషికమతము భావించినవి (३) వ్యవహారనయము అనగా, వ్యవహారజ్ఞానముపై నాధారపడిన ప్రజాసామాన్యాభిప్రాయము వస్తుస్వరూపమును మనము పూర్తిగా నెఱింగియుండి, స్పష్టముగా గోచరించు ప్రత్యేకలక్షణముల నుగ్గడింతుము ఈ ప్రత్యేక విశిష్ట లక్షణములు మన దృష్టి నరికట్టును నాస్తికమతము యొక్క లెక అనేకల్పముల యొక్క మూలతత్త్వములగు ఆభాసములు ఈ నయమునకుం జెందినవి (४) ఋజుసూత్రనయము ఇది వ్యవహారనయముకంటె సంకుచితమైనది ఒకానొక ముహూర్తమున నున్న వస్తుస్థితి నిది గ్రహించును ఏకత్వము నవిచ్ఛిన్నత్వము నిది గర్హించును దీనిలో క్షణికమైనదే సత్యమైనది వర్తమానక్షణములో నున్న రూపమే యొక వస్తువు ఇది బౌద్ధవాద సారాంశమని జైనులు తలంచిరి సత్పదార్థమును గూర్చిన కేవల కల్పనములను ఖండించుటకీ సిద్ధాంతము పనికివచ్చును గాని, దాని పరమసత్య స్వరూప నిర్ణయమున కిది పనికిరాదు మిగిలిన మూడును శబ్దనయములు (५) ఒక నామముచే నొక వస్తువు గుణము సంబంధము, లేక క్రియ మన మనస్సునకు దాని స్వరూపమును ప్రదర్శించును ప్రతి నామమునకొక నిశ్చితార్థమున్నది, ఒకే యర్థమునకు వివిధ నామము లున్నవి నామములకు నర్థములకుం గల సంబంధము నిత్యమైనది కాదు దీనిని మఱచుటచే దోషములు సంభవించుచున్నవి (६) సమభిరూఢనయము శబ్దభేదములను ధాతుమూలములవలనం దెలియంజేయును, ఇదియే శబ్దవ్యుత్పత్తిప్రయోగము (७) ఏవంభూతనయము ఇది ఆయా ని

ప్రత్యేకరూపము ఒక శబ్దార్థమునకుఁ గల వివిధ దశారూపములలో ధాతుకొకే ప్రత్యేకార్థమును సూచించును అదియే వాడుకలోని నిశ్చితార్థము అదే యర్థ మింకొక సందర్భములో నింకొక శబ్దమును గోరును ఈ సప్తనయములు, నారంభనయమునుండి వరుసగా నధిక వైశాల్యమును గలిగియున్నవి నైగమనయ మగ్రస్థానమును, ఏవంభూతము తుది పదవిని నాక్రమించును ప్రతి నయ మనేక దృక్పథములనుండి జూచుట కవకాశముగల వస్తువు నొక దృష్టితోఁ జూచును ఒకే దృక్పథమునుండి చూచిన వస్తుస్వరూపమే పూర్ణమైనదని తలచినచో నయాభాసము సిద్ధించును న్యాయవైశేషికములు, సాంఖ్యము, అద్వైతవేదాంతము, బౌద్ధమతశాఖలును మొదటి నాలుగు నయములను వరుసగా నంగీకరించి, పూర్ణవస్తుస్వరూపము తెలిసినదని భ్రాంతి పొందినవని జైనులు చెప్పుదురు

నయములు తిరిగి ద్వివిధముగాఁ జెప్పఁబడినవి ద్రవ్యార్థికములు పర్యాయార్థికములు మొదటిది వస్తుసంబంధము రెండవది గుణసంబంధము ఇవి మఱలఁ బెక్కు విభాగములు చేయఁబడినవి వస్తుస్థిరస్వభావమునుగూర్చి ద్రవ్యార్థికనయమును అస్థిరస్వరూపమును గూర్చి పర్యాయార్థికమును జెప్పును

ఇవన్నియు ననిత్యములైన దృక్పథములగుటచేఁ బూర్ణదృక్పథమును నయ నిశ్చయ మనిరి ఇది ద్వివిధము, శుద్ధనిశ్చయము, అశుద్ధనిశ్చయము మొదటిది నిర్గుణశుద్ధవస్తుస్వరూపమును, రెండవది గుణాన్విత వస్తులక్షణమును దెలుపును

ప్రమాణవిమర్శనపూర్వకమైన తత్త్వపద్ధతి నెఱిఁగిన వారికీ నయసిద్ధాంతము సహేతుకమని తెలియఁగలదు

ఒకే యేనుఁగు నలుగురు గ్రుడ్డివారు వర్ణింపఁ బూనిన పూర్వగాథను జైను లభిమానముతో నుదాహరింతురు ఒక్కొక్కఁడే యేనుఁగును స్పృశించి, దాని పూర్ణస్వరూపమును వర్ణింపఁ బూనెను ఏనుఁగుచెవిని పట్టుకొనిన వాఁడేనుఁగు చేటవలె నున్న దనియుఁ,

బాదమును ప్రారంభించిన వాఁ డది యొక స్తంభము వలె నున్నదనియు, నిట్లే యితరులు వర్ణించిరి గజము నంతను జూచినవాఁడు వారితో నొక్కొక్కరు చూచిన దంశమాత్రమే యని యెఱుఁగును దృక్పథము లందలి భేదములను గ్రహింపలేకపోవుటచేతనే, తాత్త్వికస్పర్ధలన్నియుఁ గలుగుచున్నవి కార్యము కారణము నొకటియా, లేక రెంటికి భేద మున్నదా యను ప్రశ్న గలదు కారణము కార్యపూర్వమునవే యున్నదనియుఁ గార్యపరిణామముతోఁ బరిణామ మందుచున్న దనియుఁ జెప్పు నీ సత్కార్యవాదమును వేదాంతసాంఖ్యతత్త్వములు గ్రహించినవి కార్యము కారణేతరమైన నూత్నరూప మను నసత్కార్య వాదమును వైశేషికులు చెప్పిరి రెండును బిన్న దృక్పథములనుండి చెప్పిన భావములని జైనతత్త్వము సమన్వయించినది కార్యమైన యొక స్వర్ణహారము, సువర్ణమే యని తలఁచినచో రెంటికి భేదము లేదు, కారణమైన సువర్ణమునందుకంటె స్వర్ణహారమున నొక నూత్న కార్యసృష్టియున్నదని తలఁచినచో రెంటికిని భేదమున్నది రెండు దృక్పథములనుండి చెప్పిన యీ రెండు భావములు భావనముచేఁ గల్పితము లగుటచే నసంపూర్ణములే యగును

ఈ దృక్పథ వైవిధ్యము, స్యాద్వాదము లేక సప్తభంగి యం దత్యధిక ప్రయోజనము కలదైనది విడిగాను, గలసియు నొక వస్తువుయొక్క భిన్నగుణముల నవిరోధముగా నిర్ణయించు నేడు విధముల యుపయోగ మిందుఁ గలదు ఏస్తుదృక్పథము నుండి, కర్తయుఁ గ్రియయు నొకటే యనియు, వస్తుగుణము యొక్క దృక్పథమునుండి, యీ రెండును వేఱగు నని చెప్పి, జైనవాదము వస్తుగుణనిర్ణయ కష్టమును నిర్మూలించెను

అనుభవజ్ఞానమంతయు సంశయాస్పదమని తలఁచిన యీ దృష్టిని స్యాద్వాద మనిరి ప్రతినిర్ణయము మనకొక సంశయాత్మక మైన 'బహుశః' 'కావచ్చును అను స్యాత్ నిచ్చును ఒక వస్తువును గూర్చి, నిస్సందేహము గాను నిత్యము గాను నిదమిత్థమని చెప్పఁ జాలము వస్తువులయొక్క అనంత సాంకర్యముచే నేదియు నిశ్చయ ముగాఁ జెప్పనొప్పదు సత్త్వభావ మత్యంతక్లిష్టము నస్పష్టము

పైనదని యీ సిద్ధాంతము చెప్పును వస్తుస్వభావమును మనకు నిర్ణయించుట కసలే యధికారము లేదని చెప్పదు కాని, స్థిరమైన నిర్ణయమున కధికారము లేదనును పరిణామ స్వభావము గల సత్పదార్థము, తాత్కాలికము నసంపూర్ణము నగు నిర్ణయమునకే యవకాశ మున్నదని చెప్పును ప్రతినిర్ణయమును సత్యమే, అనగాఁ గొన్ని పరిస్థితులలోనే సత్యము అనగాఁ దాత్కాలిక సత్యము

ఒక వస్తువునుగూర్చి కాని, వస్తులక్షణమునుగూర్చి కాని నిర్వచించు విధానము లేదు గలవు వస్తువుకాని, వస్తుగుణము కాని యొక్క దృక్పథమునుండి (౧) ఉన్నది (౨) లేదు (౩) ఉండను నున్నది లేను లేదు (౪) అనిర్వచనీయము (౫) ఉన్నది కాని యనిర్వచనీయము (౬) నిర్వచనీయము ననిర్వచనీయమును (౭) ఉన్నది, నిర్వచనీయము ననిర్వచనీయమును

౧ స్యాదస్తి — దానియందలి పదార్థము స్థలము, కాలము, స్వభావము వీని దృక్పథములో వస్తు వున్నది స్వస్థితిలో నున్నది ఒకపాత్రము మృణ్మయము నా గదిలో నిప్పు డొక రూపము కొలత గలిగియున్నది

౨ స్యాత్ నాస్తి — ఇంకొక వస్తుపదార్థ దేశ కాల స్వభావ దృక్పథమునుండి ఒక వస్తువు లేదు అనగా నది లేని వస్తువు కాదు, నా గదిలోని పాత్ర లోహమయము కాదు, వేఱొక చోట లేదు, మఱొక కాలమున లెదు ఇంకొక రూపము కొలతను గలిగి యుండలేదు

౩ స్యాదస్తినాస్తి — పై చతుర్విధలక్షణదృక్పథమునుండి, యింకొకవస్తు దృక్పథమునుండియు న కవస్తువున్నదనియు లేదనియుఁ గూడఁ జెప్పవచ్చును ఒకవిధముగా నొకదృష్టిలోఁ బాత్ర మున్నది, మఱొక దృష్టిలో లెదు ఒక వస్తు వేదియో యేది కాదో చెప్పఁబడినది

౪ స్యాదవక్తవ్యా — మూఁడవదానిలో మనమొక వస్తువు నొకఁదా నున్నదనియు నింకొక రీతిని లేదనియుఁ జెప్పియున్నాము

కాని ఈ విధముగా నేక కాలముననే చెప్పుట సాధ్యము కాదు అనగా నవక్తవ్యము ప్రాత్రమునందు, తన స్వభావము, తన స్వభావ విరుద్ధాభావము నొకే కాలమునందున్నను, నట్లు చెప్పుట సాధ్యము కాదు

౫ స్యాదస్తి అవక్తవ్యా — ఒక వస్తువుయొక్క చతుర్విధ లక్షణ దృక్పథమునుండియు, నా కాలముననే, ఆ వస్తువు యొక్కయు, ఆ వస్తువుకాని దానియొక్కయు సమ్మిళిత దృక్పథములనుండియు, ఒక వస్తు వున్నది, కాని అవక్తవ్యము ఇచట వస్తువుయొక్క స్థితి అనిర్వచనీయత్వము రెండు నున్నవి

౬ స్యాన్నాస్త్యవక్తవ్యా — తానుగాని వస్తుచతుర్విధ లక్షణ దృక్పథమునుండియు, నాకాలముననే, తనయొక్కయుఁ దాను గాని దానియొక్కయు నుభయదృక్పథములనుండియు నొక వస్తువు లేదు అవక్తవ్యము ఇచట వస్తువుయొక్క అభావము తదవక్తవ్యము చెప్పఁబడినవి

౭ స్యాదస్తి నాస్తి అవక్తవ్యా — ఒకవస్తువు చతుర్విధగుణ దృక్పథమునుండియు, నదికాని దాని దృక్పథమునుండియు, నొకె క్షణమందు, ఉభయదృక్పథములనుండియు నొకే వస్తు వున్నదనియు, లేదనియు, నవక్తవ్య మనియుఁ జెప్పఁబడినది ఇచట నొక వస్తుస్వరూపమవక్తవ్యమనియుఁ, దాని స్వరూపము, అది కానిది ౧ చెప్పఁబడెను

ఒకవస్తువునుగాని, వస్తుగుణములనుగానిగూర్చి చెప్పు నీ సప్త విధానములలో మొదటిరెండును ముఖ్యములై యవి ఒకటి అక్లిష్టమైన నిర్ణయము ఒకవస్తువు తనస్వరూపవ నందు స్వద్రవ్య స్వక్షేత్ర స్వకాలములందున్నదని చెప్పును రెండవ దక్లిష్టమగు నభావనిర్ణయము ఒకవస్తువు, పరరూప ద్రవ్య క్షేత్ర కాలము లందు లేదని చెప్పును భావాభావ పరస్పరసంబంధము నీ సిద్ధాంతము ప్రకటించుచున్నది, నిర్ణయములన్నియు ద్విముఖములు అన్నివస్తువులు నున్నవి లేకున్నవి అనగా సదసదాత్మకములు ౨ ఒకవస్తువు తానైనదియుఁ దాను గానిది

౧ తత్త్వార్థసూత్రములు ౧౩ ౧౬

౨ [illegible]

కానిదియు ై యున్నది దీని ననుసరించి అభావము భావా(త)మై యున్నది ఊహ కల్పనమైన గగనకుసుమమునకుం కూడ, గగనము, కుసుమము నను భావము లా(త)ములై యున్నవి, గగనము ఆయిమము సత్యములే, రెండును గలిసిన నసత్య మగును దీనివలన జ్ఞానమునకు భి న్నత్వ మహము గును గాలసత్య ముద్ఘాటింపబడినది అన్యపస్తువులనుండి వేఱుగాం జూచుట కుపయోగించు లక్షణములేని వస్తువు లేనిదే పైని, లోపల నెట్టి, భిన్నత్వమునకుం దావు లేని పూర్ణ వ్యక్తిత్వము నిజముగా జ్ఞానమే జ్ఞేయములగు వస్తువు లన్నియు నొక భాగములో నున్నవి యింకొక భాగముగో లేవు

శంకరరామానుజులు ఁ సప్తభంగిత్వమును నిరసించిరి ఎరస్పర విరుద్ధగుణము లొకే వస్తువుంం దుండుట దుస్సాధ్యమని వారు అలంచిరి రామానుజుం డిట్లు వ్రాసెను 'భావము, అభావము మున్నగు పరస్పరవిరుద్ధధర్మము లొకే వస్తువునందొకే కాలమున నుండం జాలవు వెలుతురు చీకటి కలసి యుండవు" ఒకే విధమ గా ఒకే కాలమునం బరస్పర విరుద్ధధర్మము లొకే వస్తువునం దుండునని జైనులు నంగీకరింతురు వారు చెప్పున దేమనం (ప్రతివస్తువు స్వభావ వైవిధ్యము లదలియు, ననేకత్వములో నేకత్వమనియు మాత్రమే సత్స్వరూపము భిన్నత్వములనుగలిగి వానినిం దనలో సమన్వ యించును విజ్ఞానము ఎరస్పరవిరుద్ధములుగా గోచరించు వస్తు గుణములు, జీవితము నందు ననుభవమునందు నిజముగాం గలిసి యున్నవి చెట్టుకొమ్మలు కదలుచున్నవి కనుక చెట్టును గిదలుచున్నట్లే చెప్పవచ్చును, కాని స్థావరమైన కారణమున నది కదలుట లేదు ఒక వస్తువుయొక్క స్వతఃస్థితిని, దాని కన్య వస్తుసంబంధస్థితిని స్పష్టముగాను వేఱుగాను దెలిపకొనవలెను సప్తభంగి సిద్ధాంతము జీవితములో నిరుపయోగమైనదని వేదాంతవాదులు చెప్పిన విషయము వ్యక్తిభావము గనుక మన మిపుడు దానిని విమర్శింప నవసరము లేదు సప్తభంగిసిద్ధాంత మితర జైనసిద్ధాంతములకు విరోధమని చెప్పుటకును వీలు లేదు ఎది అనేకాంతవాదమును కుపాంగము వంటిది సత్స్వరూపము

[illegible]

బహుముఖములు గలది, నిత్యపరివర్తమానము నగుటచే నే వస్తువు నెల్లప్పు డన్నిచోటులందు నన్నివిధములుగా నుండునని చెప్పుటకు సాధ్యము కాదు మఱియు నట్టి భిన్నత్వము లేని స్థాణురూప సిద్ధాంతమును మేమును సమర్థింపఁజాలము

౬

జైనతర్కము విలువ

మన మనంతరాధ్యాయమునకుఁ బోవుటకుముందు జైన తర్కమువలనఁ గలిగిన కొన్ని పరిశీలనముల నిచట వివరించు టవసరము జైనజ్ఞానసిద్ధాంతమునందలి పుష్టిగల విషయములను బ్రదర్శించి, వేదాంతుల విమర్శనములనుండి పోషించితిమి యైనను, జైనతర్క మద్వైతమును సూచించునని మా యభిప్రాయము, జైను లద్వైత నిర్ణయమునకు వచ్చుటకు భయపడునెడల నంతవఱకు వారి తర్కమును వారే యనుసరింపనివా రగుదురు ఇంకొక సందర్భములో నీ వాదము నాధ్యాత్మికముగా మేము ప్రదర్శింతుము ఇచట జైనతర్కములోని యర్థమును నిర్ణయింతము

అనిత్యసంబంధ సత్యసిద్ధాంతము, తదతీతమైన పరమ సత్యము నొకదాని నంగీకరింపనిదే, పోషించుట సాధ్యము కాదు జైనతర్కము లోని పరస్పర వైరుధ్యసూత్రము జ్ఞానమున కవసరమేకాని, ఒకవస్తు వితరములనుండి సంపూర్ణముగా భేదించినచో నది, యితరములతో సంపూర్ణసమత్వము గలిగిన వస్తువు వలెనే అసత్యమైనదగును జ్ఞానము కేవలము భిన్నత్వమేకాక సంబంధలక్షణము కలది ప్రతివస్తు వితరముల నుండి వేఱైనను సంబంధశూన్యము గాదు పరస్పర వైరుధ్యసూత్రము పరస్పరైకత్వసూత్రమునకు వేఱురూపమె భిన్నత్వమేకత్వమూలము జైనులకు సత్యమును జ్ఞానము సూచించును గావున, సర్వవస్తుస్థితి కారణభూతమైన పరమసత్యస్వరూప మొక సగుణాద్వైతము కావలసి యున్నది అది యనేకమునకు సంబంధము లేని ఏకపదార్థముకాని, ఏకత్వము లేని యనేకపదార్థసముచ్చయము కాని గాదు. సత్యస్థితి లేని

కల్పనములన్నియు, నిది కాని యిది కాని ఒకటి గాని, యనేకము గాని అనబడు భావములయెడ జైనతర్కము సుముఖత చూపదు జాతి లేక కారణము ననుసరించి, వస్తువు లన్నియు నొకటే యనియు, వ్యక్తి లేక కార్యము ననుసరించి, యనేకమనియు జైను లంగీకరింతురు రెండును వారిదృష్టిలో సాక్షికదృక్పథములు సత్య మనేకరూపమైయుండుట, నిత్యసత్యము కాదు మనము సంపూర్ణదృక్పథమున నిలిచి సర్వగుణ సంపత్పూర్ణమైన సత్యమును సందర్శింపవలెను తాత్కాలిక సాక్షిక సత్యమైన యనేకత్వసిద్ధాంతముతో జైనులు తృప్తి పొంది పరస్పరము సన్నిహితము, దృఢతరము, సహజములైన నరీతి సంబంధముగలిగి తన యేకత్వము ననేకముగా ప్రదర్శించుచున్న యొక అద్వైతవస్తు భావము సమున్నతమైయుండుట కవకాశమున్నదా యను ప్రశ్నము నడుగ సాహసింపకున్నచో, దిమతర్కమును దామే నిర్మూలించి, ఒక సామాన్య సత్యమును పూర్ణసత్యముగా విశ్వసించు దోషమునకు పాల్పడుదురు

స్థిరములు నవిభాజ్యము లును గాని సంబంధములు గల జైన సిద్ధాంతము మద్వైతసిద్ధాంతముతో సామ్యముగలిగి యున్నది సత్యమిర్థ వంతమై ద్రష్టకు దృశ్యమునకు నత్యంత సన్నిహిత సంబంధముండును మానసికసీమయందు, మనస్సు బాహ్యంగత్తు నను ద్వైతిభావమును కెంత సత్యమున్నను తార్కికజ్ఞానసిద్ధాంత దృక్పథమున౦డి చూచినచో నది యదృశ్యమగును ద్రష్ట, దృశ్యము ననగా వ్యక్తి యొక్క మానసము, దానితో నే సంబంధము లేని స్వతంత్రజగత్తు నుండుదే నిజమైనచో జ్ఞానమునకు యవకాశమును లేదు, జ్ఞానము సంశయాస్పదము, నిరాధారము నైనం గావలెను లేదా, ద్వైతమే యసత్యము గావలెను ద్రష్టయు దృశ్యమును, బాహ్యానుబంధము మాత్రమె గల వేర్వేరు స్థితిగల విషయములు కావు అవి ద్వైతములో నేకత్వము, నేకత్వమునల ద్వైతమును, ఈ రెంటిలో నేది తొలగించినను రెండును లేవు ద్రష్ట, దృశ్యమును రెండు స్వతంత్రస్థితి గలవి కావు జ్ఞానావసరనిమిత్తమై వానిని రెండుగా విభజించి చెప్పుకొను చున్నాము జైనతర్క మీ సిద్ధాంతముయొక్క అవసరమును గుర్తింపకున్నచో, ననగా నద్వైతము

యందే ద్రష్ట, దృశ్యము నున్నవని గ్రహింపనిచో, పూర్ణసత్యమునగా నసంపూర్ణసత్య మని తలంచిన దోషమే కారణము

మనము జైనసిద్ధాంతము నంగీకరించినచో వివిధదృక్పథములలో సంచరించుచుండు జీవి, మన మనుకొనిన వ్యావహారిక జీవి కాక, యింకను గంభీరమైన యర్థము కలవాఁడగును జ్ఞానము కేవలము వ్యక్తిగతము కాదు సత్యపరిశీలనము కేవలము వ్యక్తిగతము కాకున్నచో మనము వ్యవహారప్రపంచమునఁ జూచుచున్న జీవులందఱిలోఁ బనిచేయుచున్న యేకైకాత్మ యొకటున్నదని గ్రహింపవలసియున్నది జ్ఞానవిషయము నిర్ణయించుటకుముందు, సర్వవస్తువులలో నుండి బాహ్యభిన్నత్వమునకుఁ గారణభూతమైన యేకాత్మ యొకటున్నదని మన మూహింపక తీరదు అట్టి యేకాత్మ అనిత్యజీవికాని తాత్కాలికమైన అస్వస్వరూపము కాని కాఁజాలదు

మన మనిత్యవస్తు సంబంధమును, జూచుచుంటిమేని నిత్యపూర్ణమైన దొకటున్నదని గుర్తింపవలసి యున్నది అట్టి నిత్యపూర్ణైక పదార్థమునుండియే మనము చూచు తాత్కాలికవస్తుసంబంధములన్నియు నేర్పడునని చెప్పవచ్చును సంపూర్ణమునుండి యసంపూర్ణమునకే మన విచారణ గమనము చేయవలెను

ఈ నిత్యపూర్ణ పదార్థమునుండియే, అనిత్యవస్తు సంబంధముల విలువను నిర్ణయించు కొలతబద్ద మనకు లభించును పరమసత్యముతోఁ బోల్చినచో లోకసంబంధ సత్యములన్నియుఁ దాత్కాలికములు మన జ్ఞానమంతయు నతీతమైన సత్యమును సూచించుచున్నది దృశ్యముయొక్క జ్ఞానము క్రమముగా వృద్ధినొంది పరిపూర్ణమగుచుండఁగా దృశ్యము యొక్క స్వరూపమే మాఱిపోవును మనజ్ఞానము పరిపూర్ణమైనతోడనే, ద్రష్టకును దృశ్యమునకును భేద మంతరించును ఈ విధముగా నేకమైన పరమ సత్యభావమువలననే మన అజ్ఞానసంబంధములలోని లోపము లన్నిటిని సవరణచేయఁ గల్గుదుము అప్పుడు మాత్రమే మన సాక్షికానుభవసంబంధము లన్నియు, ఆత్మపరిపూర్ణ స్వాతంత్ర్యమును సాధించు మార్గములోని సోపానములని మనకుఁ దెలియఁగలదు

ఌని మానినక జ్ఞానకల్పిత సంబంధములన్నియుం బాక్షికములనియు నసంపూర్ణములనియు గుర్తించినచో వీని కన్నిటికినర్థ మిచ్చి, పూర్ణ పంతములగుట కవకాశమును గల్పించు నొక్క నిత్యసత్పదార్థస్థితిని మన మంగీకరించి తీరవలనయుండును

కాని యీ పరమసత్పదార్థస్వరూపమును దెలియు మార్గమెద్దైన మున్నదా యను విషయము నిర్ణయింపవల యున్నది మం సంపూర్ణ సత్యభావము అన్నిటి నొకచోఁ జేర్చుటవలన నా పరమ సత్యాకృతి లభింపదు భిన్నభిన్నపథముల నుండి చూచిన సృత్యముల న్నిటి నొకచోఁ గ్రోగిడుటవలన సంపూర్ణ సత్యము స్వస్థితిలో నిర్మింపఁబడదు మనము బై నతర్కము ననుసరించినచో జ్ఞానమంతయు నినిత్యసంబంధ కల్పితమగుటచే నతీతమైన పూర్ణసత్యము కొనఁగొ జాలదు ూని మానినక జ్ఞానము సత్యమును బర్చింఁబాలనిచో నింకొకరిక్త యేదైన నాపని చేయఁగలదా? ఈ ప్రశ్న ప్రత్యక్షముగా వా రడుగకున్నను, దానికి సమాధానమును పరోక్షముగా వా రిచ్చి యుండిరి జైనుల కేవల జ్ఞానార్థ మిదియే ముక్తసంగులై నవారి కట్టి జ్ఞానముండు ననగా నదియే ధ్యానసిద్ధి యనియు నందే యద్వైత బ్రహ్మసాక్షాత్కారము లభించుననియు స్పష్టమగుచున్నది

జైనసిద్ధాంతము ననుసరించి, ముక్తపురుషుఁడై న కేవలుఁడు మన యనుభవములోని సర్వవిషయములను తన యెఱుకన్నత పూర్ణ జ్ఞానమందు సమన్వయము చేసకొన్నవాఁడని తెలియుచున్నది ఆత్మ, తన పరిశుద్ధమైన స్వచ్ఛదశలోఁ బరిపూర్ణమైన జ్ఞానమును గలిగియుండును ఈ పూర్ణజ్ఞాన మాత్మయొక్క స్వతస్సిద్ధమైన స్థితి జడపదార్థసా హచర్యముచే నాత్మజ్ఞానప్రకాశము నుఱుగుపడి భిన్న జీవులలో భిన్న రూపములుగా నసంపూర్ణ ప్రదర్శనము చేసకొనుచున్నది ఈ జడపదార్థ మాత్మయందుఁ బ్రవేశించి, ఆత్మయందుఁ దా నాక్ర మించిన స్థానము ననుసరించి అల్పత్వ న్నల నధికముగానో అల్పముగానో యాచ్ఛాదించుచున్నది బ్రహ్మవర్యంతముగల జీవులలో నీ యాత్మశక్తికిని జడపదార్థమునకును పోరాటము జరుగుచున్నది పది

పదార్థము లత్యధికబల సముపేతములై నప్పు డాత్మశక్తియొక్క స్పర్శేంద్రియవ్యాపారమునే ప్రదర్శించు లోహశిలాదిరూపమును, సంపూర్ణజ్ఞానాగ్ని, ప్రబలతమ విజృంభణరూప సిద్ధావస్థ గలిగిన పుణ్యమూర్తియందు జడపదార్థశక్తు లంతరించి నశించుటయు జరుగుచున్నది మధ్యమదశలలోని యనేకవర్గములకు జెందిన జీవులలో నేశక్తి యెంత విస్తృతిగలిగియున్నదో దానినిబట్టి వారిజ్ఞానదశ నిర్ణయమగుచున్నది జ్ఞానముప్రకాశించుటో మఱుగుపడుటో జీవుల యాత్మశక్తి నాచ్ఛాదించు జడపదార్థ ప్రమాణమునుబట్టి యుండును ఆత్మయందు జ్ఞానమంతర్నిహితమైయున్నది దాని ప్రకాశమున కడ్డు నిలచిన కారణములను దొలగించిన, దాని కాంతి నలుదెసల ప్రసరించును అవరోధములు పూర్తిగా దొలగింపబడినపుడు, ఆత్మయే, దేశకాలానవచ్ఛిన్నమైన పూర్ణజ్ఞానరాశి యగును అపుడు శుద్ధచైతన్య స్వరూపమూర్తియైన ఆత్మయొక్క దివ్యకాంతి నణచివేయు కాంక్షలు కాని యావేశములు కాని దరికిజేరవు అట్టి పూర్ణావస్థలో భేదస్వరూపదర్శనమున కవకాశ ముండదు జ్ఞేయము పూర్ణసత్యము జ్ఞాత, భిన్నత్వము లేని పూర్ణవివేకము అందుచే నచట వ్యవహారప్రపంచమునందలి అనిత్యభేదములకు దావు లేదు భేదకారణమైన దేదో నమసిపోయినది ఉన్నది భేదరహితమైన శుద్ధాత్మచైతన్యము అందుచే ననేకజీవత్వము పరమసత్యమని జైనులు సమర్థింపజాలరు

౭

మనస్తత్త్వము

మనము జైనుల తత్త్వభావములను బరిశీలించుటకు బూర్వము వారి మనస్తత్త్వభావముల పరిచయము గలిగియుండు టవసరము మనశ్శరీరముల ద్వైతమును వా రంగీకరించిరి వారు పంచేంద్రియములను రెండువర్గములుగా విభజించిరి (౧) ద్రవ్యేంద్రియములు (౨) భావేంద్రియములు ౧ వస్తురూపమునకు నేత్రమునకు

౧ తత్త్వసూత్రములు ౨-౮ ౧౫ లద్లో మనస్సునకు గూడ నా నకభాగము ప్రత్యక్షము న్నదనియు ఆత్మ దేహము నంతట నిండియున్నద గా రెం ౨ ములు కలిసియు న్నవని చెప్పిరి డీసాల నమస్కారము ...

సందానిక ర్త రంగు రంగు వస్తుగుణముల ని కటి దానిని గ్రహించురీతిని నేత్రనిర్మాణము చేయబడినది ఇంద్రియము లీ విధముగా జీవుని మొక్క ఈ కరణములు వాని ద్వారమున నాత్మ వస్తురూపము నెఱిగి యనుభవించుచున్నది ఈ యనుభవ శక్తి ఆత్మకు జెందినదై యున్నది బాహ్యమైన నున్న వస్తుగుణములు భోగ్యములు, ఇంద్రియము లాత్మయొక్క భోగోపకరణ శక్తులు స్పర్శ యొక్కటే యెనిమిది విధములుగా విభజింపఁబడుటఁ జూచినచో విశేషమైన మన స్తత్వజ్ఞానము వీరికిఁ గలదని బోధపడును ఇతము ఉష్ణము, కఠినము, మార్దవము వలుచనిది, గట్టిది తేలికయైనది, ఎరువైనది, రుచి పంచాత్మకము కారము పులుపు, చేదు తీపు, ఉప్పు, వాసన రెండురకములు సువాసన దుర్వాసన, పంచవర్ణములు నలుపు, నీలిను, పసుపు, తెలుపు, ఎఱుపు, ధ్వనులేడు విధములు షడ్జము ఋషభము గాంధారము, మధ్యమము, పంచమము ధైవతము, నిషాదము ఇంద్రియములకు వస్తువునకు గలుగు సంపర్కముచే నింద్రియ దర్శనము గలుగును మానసిక దర్శన మింతమాత్రముచే లభింపదు ఇది కేవల మాత్మజ్ఞానప్రకాశమున కడ్డువచ్చు తెరను దొలఁగించును కర్త, భోక్త, జ్ఞానియు నొండే, అనుభవము మూడు విధములు తెలియుట, భావించుట లేక కర్మఫలముల ననుభవించుట ౧ సంకల్పించుట ౨ సంకల్పమునకు భావనకు దగ్గఱ సంబంధ మున్నది సాధారణముగా మొదట భావన, తరువాత సంకల్పము, తరువాత జ్ఞానము ౩ కలుగును జీవికిని పుద్గలమునకు సంబంధము, దృష్టకు దృశ్యమునకుఁగల సంబంధమే వానిని రెంటినిఁ గలుపు శక్తి జ్ఞానము కాదు ఏలన నొక విశ్వమును మన మెఱుఁగ వచ్చును గాని, దాని ననుసరించి మనము నడువక పోవచ్చును సృష్టియంతయును జ్ఞానమున ప్రతిబింబించుటచే సిద్ధాత్ముని పూర్ణప్రజ్ఞారూపమై యున్నది వానియం దాత్మబంధముతే తేకపోవచ్చును జీవుని కోరికల ననుసరించి లోకానుబంధ ముండును వాంఛాదాసత్వముచే బంధమునఁ బడియుండుట జీవుని కవసరము లేదు ఎలన వాంఛ నున్మూలింప వచ్చును

౧ కర్మఫలచేతనా ౨ పంచాస్తికాయ సమయసారము పుట ౫౮

౩ పంచాస్తికాయ సమయసారము పుట ౭౫

ప్రతిజీవియు దేహాత్మకల్పితము అంతరాత్మ కర్తృత్వముగల భాగస్వామి దేహము నిష్క్రియాత్మకమైన భాగము, కేవల మనస్సత్యత్వ సిద్ధాంతమునకు, దేహమే సత్యమను సిద్ధాంతమునకుఁ గల లోపములను రెంటి కన్యోన్య సంబంధ సహకారము లున్నవని గుర్తించి జైనతత్త్వము పరిహరించెను కాని ఆత్మానాత్మభేదము కేవల మనఃకల్పిత మను విషయమును జైనతత్త్వము గ్రహింపలేదు శాశ్వతములైన రెండువస్తువులున్న వనియు, వాని మధ్యమందు జరుగు వ్యాపారాచే వానినుండి వేఱైన జ్ఞానమనియు జైనతత్త్వము మఱియు దేహము, పరిణామమొందిన యున్నత దశాస్వరూపములలో నూతన గుణములను ప్రదర్శించునను విషయమును జైనతత్త్వము గుర్తింపలేదు ఈశ్వరీరద్వైతసిద్ధాంతమును నమ్మి మానసిక దశాజ్ఞానముతో జైనసిద్ధాంత మాగిపోయినది రెంటికిఁగల పరస్పర సంబంధబాంధవ్యము నది యంగీకరింపక, అనేక లోపములతోఁగూడిన సంబంధశూన్యమైన ద్వైతము నంగీకరించినది 'కర్మపదార్థము, దానియొక్క సహజ స్వభావము ననుసరించి, కావలసినమార్పులను దానే చేసికొనును జీవుఁడునట్లే, కర్మనియతి ననుసరించి, వచ్చు అపరిశుద్ధ జ్ఞాన దశలనుండి, తన జ్ఞానమునందలి మార్పులను దానే కల్పించుకొనుచుండును"[1] రెండును సర్వస్వతంత్రములైన రెండు శక్తులై యున్నవి రెండు సంపూర్ణ స్వతంత్రశక్తులై యుండఁగా జీవుఁ డేల కర్మానుభవము ననుభవింప వలెనను ప్రశ్నమునకు సమాధానముగాఁ దత్పూర్వ స్థాపితమైన సామరస్యమే[2] కారణమని చెప్పఁబడెను ప్రపంచములో భౌతిక పదార్థములు, పెద్దవి చిన్నవి గలవు ఇందుఁ గొన్ని కర్మపదార్థము లగుటచే జీవుల నాకర్షించును వాని సాహచర్యముచే జీవి, కర్మపదార్థాణువులు కలియును ఈ యేకస్థల సాహచర్యమే కర్మపదార్థము జీవు నందుఁ బ్రవేశించుటకుఁ గారణము, మనస్సున కిందు క్రియాసంబంధము లేదు పంచాస్తికాయ సమయసారగ్రంథ భాష్యకారుఁడు కాటుకబొడికి సమీపముననున్న పాత్రము నలుపెక్కు ననుదాహరణముచే నీ సంబంధమును దెల్పెను స్వతంత్రములైన యీ రెండు శక్తులలో

౧ పంచాస్తికాయ సమయసారము పుట ౬౭

౨ ౦ ౬

సమన్వయము పొందినవి రెంటికిని ప్రత్యక్షకారణసంబంధము లే ని చెప్పఁబడెను గాని, వీని సంబంధము మిక్కిలిగోప్యమైన దని చెప్పుటకు మాత్రమే వీలగును

దీనినిబట్టి జ్ఞానముకూడ గోప్యమయిన వస్తువే దాని యంతరమునకుఁ బోయి మనము చూడఁ జాలని పరమసత్యమది గాదు మనమొక సంకుచితభావమునకుఁ దెలిసి కట్టుపడి మనస్సను దొకటియు దని కెదురై స్వతంత్రమైన జగమును పరస్పరము సంబంధములేనివై యున్నవని యూహించుచుంటిమి మనము మనయెదుటనున్న వస్తువులను జూచుటలేదు వస్తువుల ప్రతిమలను ప్రతిబింబములను మాత్రమే చూచి నిజప్రపంచము నవి తెల్పునని తలఁచుచుంటిమి మనస్సునకు జగత్తునకు సమానధర్మ మొకటియున్నఁ గాని మనోభావమునకు, జగత్తునకు సామ్యమున్నదని చెప్పఁజాలము అందుచే మనస్సు తమ మందిరమునఁ గూర్చుండి అనఁట బాహ్యముగానున్న ప్రపంచమును దిలకించుచున్నదను సిద్ధాంత మెద్దురిహిఅ మగును

ఆత్మకుఁ గొలత లున్నవనియుఁ, వెరుగుటయుఁ దరుగుటయుఁ గల కొలము లున్నవనియుఁ జెప్పఁబడెను ఆత్మ స్థూలదేహమున కంటెఁ జిన్నది కాఁజాలము, ఏలనఁ జిన్నదైనచో శరీరానుభవముల నది ఆనరిగా గ్రహింపలేకుండును అది గర్భమునఁ బ్రవేశించినపుడు చిన్నదై, శరీరముతోఁబాటు క్రమాభివృద్ధినంది తుదకు ఉన్నర రూపమును బొందును ప్రతిజీవితాంతమున నది మఱల సూక్ష్మమై యింకొక జన్మమును బొందుచుండును శరీరమునం దాత్మ వ్యాపించిన పద్ధతి యింకొక ప్రకృతివస్తువు వ్యాపించు పద్ధతి కాదు ఏలన నాత్మ భాగములు లేనిది, "పద్మరాగమణి క్షీరపాత్రములో నుంచినపుడు, మణికాంతి క్షీరమునకుఁగూడఁ గల్గినట్లే ఆత్మ తన శరీరములోఁ నుండి శరీరమునకుఁ గూడఁ జైతన్యము నిచ్చుచున్నది" అనంత

[illegible]

సంఖ్యగల యాత్మలు మధ్యమాకృతిగల్గి లోకాకాశమునంతను నిండి యున్నవని. శంకరాచార్యుల౨ (రుభిప్రాయములో దేహముతో సమానవ్యాప్తిగల యాత్మ యుండుట, సాధ్యముగా దేలన, దేహముచే నాత్మ పరిమితమై, దేహమువలెనే అనిత్యమ్మునగుటయు ననిత్యవస్తువ గుటచే మోక్షము లేనిదియు నగును మఱియు నాత్మ ఒక కొలతగల శరీరమును విడిచిపోవునపుడు, మఱల నింకొక పెద్దదేహములో పునర్జన్మ మందుc బ్రవేశింపవచ్చు నెడc గష్టపడవలసి వచ్చును ఆత్మ అవసరో చితవంగాc బెద్దదిగాc బెరుగుటయుc జిన్నదిగా కృశించుటయు, ఒకుగునని స్థూలముగాc జెప్పవచ్చును కర్మపదార్థాణుజాల మాత్మ యందుc గొన్ని ప్రవేశించుచు, నదివఱ కున్నవి గొన్ని బయటికిc బోవుచు నుండుటచే నాత్మరూపము మార్పులేకుండ నుండునని చెప్పుటకు వీలులేదు కాని కొన్ని యణువులు నిత్యములై మార్పు లేకుండ నుండు నని చెప్పెనచో, మార్పు చెందు నణువు లేవో మార్పు చెందని వేవో నిర్ణయించుట తిరిగి యింకొక కష్టమును దెచ్చి పెట్టినని ఉపమానము లచే జైనులి (ప్రశ్నలకు సమాధానము లీయc జూతురు ఒక దీపమును జిన్నపాత్రలో నుంచినను, పెద్దగదిలో నుంచినను నవటcగల (ప్రదేశ మును సమానముగానే కాంతిమంత మొనర్చును అట్లే జీవి తాను ప్రవేశించు శరీరముల విస్తృతినిబట్టి పెరుగుటో, కృశించుటో జరుగును

౮

తత్త్వశాస్త్రము

నైతికబాధ్యత నంగీకరింపని తత్త్వము లన్నిటికి జైనతత్త్వము వ్యతిరేకమైయున్నది మానవుని నైతికప్రవర్తనమునc గర్మ స్వాతంత్ర్యము ముఖ్యమైన భావముగా (గ్రహింపcబడెను దేవుcడు జగమును సృజించెనను సిద్ధాంతముగాని లేక జగము (ప్రకృతినుండి జనించినదను భావముకాని, లేక జగన్మిథ్యావాదముకాని జైన తత్త్వమునకు రుచింపవు ఏలన, నవి దుఃఖకారణమునుగాని, దుఃఖనివార

౧ మధ్యమపరిమాణము

౨ శంకరభాష్యము ౨౨ ౩౩ ౩౬

ణోపాయమునుగాని చెప్పఁజాలవు [౧] జ్ఞానముగల జీవి పంచభూతకల్పితుఁడనుట, నైతికదృక్పథమునుండి యెంత నిరర్థకవాదమో, జగములోని భిన్నత్వ మొకే శక్తియొక్క రూపమై మిథ్యమనుటయు నట్టిదే [౨] ఆత్మ కర్త గాదను సిద్ధాంతమువలన నైతిక నియమావళియు నిరర్థకమగును [౩] తన పూర్ణత్వమునం దాత్మ సురక్షితముగా నున్నదనియు, జగద్వ్యాపారము లన్నియు వస్తుగుణ సంయోగ వియోగములచే నేర్పడుచున్నవనియుఁ జెప్పుటవలన నాత్మయొక్క కర్తృత్వము నిర్మూలించి, నైతికబాధ్యత సర్వశూన్య మొనరించుచున్నాము [౪] స్వభావముచే వస్తుజాలమంతయు యథాస్థానముల నాక్రమించి యున్నదను విధివాదము, వ్యక్తిస్వయంకృష కవకాశమును లేకుండఁ జేయుచున్నది [౫] వ్యక్తులు తమ భావిదశను బాగుచేసికొనుటకుఁ బాడుచేసికొనుటకును స్వతంత్రులైనంగాని నీతినియమములకు విలువ యుండదు అదే విధముగా నాత్మ తన పూర్ణత్వము నేకత్వము నుత్తమస్థితియందైనఁ గలిగియుండు టవసరము [౬] ద్రవ్యస్వభావమును, పర్యాయలక్షణమును మొదట మనము వర్ణించి, జగత్తత్త్వసిద్ధాంతమును నాపెనుక పరిశీలింపవలసియున్నది

పరిణామము, పొందవలసిన లక్ష్యము లేని శాశ్వతస్వభావము గల సత్పదార్థమున్నదని జైను లంగీకరింపరు ప్రతివస్తువు, జన్మస్థితిలయములు గలిగియున్నది వస్తునిర్వచనము మన దృక్పథము ననుసరించియుండును జగద్రూపమున నున్నదే ఆద్యంతములు లేకుండ నెల్లప్పు డున్నది దానికి గుణములు మార్పులు గలవు జన్మస్థితిలయములు గల దేదియైనను ద్రవ్యమే దానికిఁ గొన్ని క్రియాశక్తులున్నవి స్థితిగలపదార్థములలో నున్న మూలద్రవ్యము స్థిరమైనదనియుఁ బ్రతిద్రవ్యమునందు మార్పుగల గుణము లున్నవనియుఁ

౧ సూత్రకృతాంగము ౧౫ ౧ ౩-౫౮
౨ ౧౫ ౧ ౧ -౧౦ ౨౫ ౧ ౧౭ ౧౮
౧౫ ౧ ౧౩
౪ ౧ ౧ ౧ ౧౭ ౨౫ ౨-౨౪
౫ ౧ ౫ ౧ ౨౧ ౫ ౧౫ ౧ ౪ ౮-౯ ౨౫ ౧ ౩౨
౬ ౧౫ ౧ ౩ ౧౧
౭

గూడఁ జెప్పఁబడెను భౌతికరూపములు యథాస్థితిలో జడాత్మకములై యుండును ప్రత్యేకద్రవ్యములు మారుచుండును జీవి మార్పు లేని స్వభావముగలదికాదు జైనుల దృష్టిలో మన యనుభవములోనున్న జీవియేయున్నది, తదతీత జీవలక్షణ ప్రశంస వారు పెట్టుకొనలేదు లోకములోని ద్రవ్యములు కొన్ని క్రొత్త గుణముల నార్జించుచు నది వరకున్న కొన్నిటిని విడుచుచు, నిత్యము మార్పు పొందుచుండును మార్పు లేని కొన్నిసామాన్యలక్షణములుగలవ్యక్తి యున్నచో గత లక్షణములు, నవీన లక్షణములు నా వ్యక్తికిఁ జెందినవని చెప్పుటకు వీలుండును భిన్నత్వములోనున్న యేకత్వమె వారి సత్యజగత్తు తదతీతమైన దేదియును లేదు వారు చెప్పునది భేదాభేదవాదము తన భిన్నగుణపరివర్తనములం దవిచ్ఛిన్నమై యున్నదే వారిదృష్టిలో వస్తుస్వరూపము వస్తువు, గుణము విడఁదీయరానివి అనేకగుణములు గలది వస్తువని వారు నిర్వచించిరి ౧ అది నిత్యపరిణామశీలముగల యేక వస్తువు ౨ "సర్వవస్తుసారరూపమగు ద్రవ్య మొకటే అది అనేక రూపములను ప్రదర్శించును జన్మస్థితిలయములు దాని స్వభావములు, ద్వంద్వవైరుధ్యములచే దానిని వర్ణింపవచ్చును ౩"

ద్రవ్య మణువులలోనున్నట్లు గుణములు వస్తువులకుఁ జెంది యుండునే కాని యే యాశ్రయములేకుండ నుండఁజాలవు ముఖ్యము లగు గుణము లివి, (౧) స్థితి, (౨) అనుభవయోగ్యము (౩) ద్రవ్యత్వము గలది (౪) జ్ఞానయోగ్యము (౫)విశేషశీలము గలది (౬) ఏదోయొక రూపమును గలిగియుండు లక్షణముగలది ఇవి ద్రవ్యములకు సామాన్యగుణములు, స్వతంత్రములైన ప్రత్యేక గుణములు కూడ వీనికిఁ గొన్ని కలవు ఇందేదె నొక గుణమును దీసికొని వానినే వస్తువనుటకు వీలులేదు "కాని వస్తువు లేని గుణము కాని, గుణము లేని వస్తువు కాని లేదు "౪ వస్తువునకు గుణమునకు నేమియు

౧ పంచాస్తికాయ సమయసారము ౮ ౯ ౧౧

౨ ౬

౩ అనంతధర్మాత్మకం వస్తు హరిభద్రుని షడ్దర్శన సముచ్చయము౫౫

౪ ఎం న పా ౧౩

సంబంధముతే దను న్యాయసిద్ధాంతము వీరిచే దిరస్కృతమైనది ఒక వస్తువు తన గుణములందే యున్నది, గుణములే వస్తువునకు రూపము నిచ్చుచున్నవి ఇది బాంధవ్యమే కాని స్థితికాదు "వస్తువు తన గుణముల నుండి పూర్తిగా వేరైనదైనచో, నప్పు డొక వస్తువే అనంతవస్తువులుగా మారవచ్చును, లేదా గుణములు తమ వస్తువునకుఁ బూర్తిగా వేరైన వైనచో, నొక వస్తువుండుట కవసరమే లేదు"౧ నిర్గుణ బ్రహ్మవాదమును, క్షణికవాదమును రెంటినిగూడ జైనులు తృణీకరించిరి ౨ వస్తువు, గుణమును దేవదత్తుని గోవు వలె బాహ్యసంబంధమును గలిగి యుండ వచ్చును, లేక ఉన్నతమైన గోవువలె నాంతర్యసంబంధమును గలిగి యుండనగును "ధనము, జ్ఞానము, కలిగియున్నవారు, ధనికుఁడు, జ్ఞానియు నెట్లగుచున్నారో అట్లే, ఏకత్వము ననేకత్వము సంబంధించి యున్నవి రెండు రూపము లొకే వస్తువున కున్నవి "౩ "వస్తుగుణసంబంధము, ఏకకాలమందున్న సమానత్వము, నేకత్వము విభజింపశక్యము గానిది, సహజమైన యేక రూపముగలది, వస్తుగుణైక్యభావము, ఏకత్వమువలనఁగాని సంయోగమువలనఁగాని జనించినది కాదు "౪

గుణసహితమైన ద్రివ్య మొక రూపమునుగాని, యొక యవస్థను గాని కలిగియుండవలెను దీనినే మార్పునకులోనైన పర్యాయమందురు సాగఁగొట్టఁబడు గుణము, వనమి బంగారము గుణములు ఇవి మారవు, పర్యాయములు లేక రూపములు మారును పర్యాయములు రెండు రకములు (౧)ఒకవస్తువుయొక్క ముఖ్యగుణముల రూపములు రంగు నిత్యగుణమైనను, నీటిరంగు మారవచ్చును ౫ తాత్కాలికగుణములైన కాలుష్యము (బురదమున్నగునవి) మారవచ్చును జలమెల్లప్పుడు బురదతోనుండదు ౬ అజములు, సహచరులు, స్వతంత్రములునైన

౧ ౧౦ స సా ౫౦ ౨ విశేషము లేని సామాన్యము సామాన్యము లేని విశేషమును లేదు హరిభద్రుని షడ్దర్శనసముచ్చయము ౫౭ పైఁ దక్ష [illegible] ణిభద్రుఁ డొక శ్లోకము నుదాహరించినాఁడు ద్రివ్యం పర్యాయవి[illegible] పర్యాయా ద్రవ్యవర్జితాః క్వ కదా కే కిం రూపా దృష్టమానేన కేనచేతి [illegible] స సా ౫౭ ౪ం ౫ సా ౫౬ ౫ సహభా పర్యాయా ౬ క్రమభావినః పర్యాయాః

జీవము' అజీవము నను రెండునుండి విశ్వమంతయుఁ బుట్టినది జీవము భోక్త అజీవము లేక జడము భుక్తి, సచైతన్యము జీవము, జడ 'సుచేతనము, కాని జడమును మనము, దర్శన స్పర్శనాఘ్రాణాదిక ముచే నెఱుఁగవచ్చును జడమునకు త్రివిధాత్మకమైన చైతన్యము లేదు అందుచే నది దృశ్యము ౧ "ఏది వివిధ పదార్థములను జూచునో, తెలియునో, సుఖమును గోరి దుఃఖమునకు భయపడునో, పరోపకారాపకా రాదికర్మఫలముల ననుభవించునో అదియే జీవము" ౨ జీవము, అజీవము— నేను 'నేను-కానిది తోఁబోల్చరాదు దృశ్యమునందలి భేదకల్పనముచేఁ జేసిన వర్గీకరణమే యిది చేతనములైన జీవులు శరీరాత్మలను గలిగియుండి, ఆత్మలు పదార్థమునుండి వేరైనవి కావున నిత్యములు అజీవములు రెండు రకములు ధర్మము, అధర్మము, ఆకాశ కాలములు మున్నగునవి రూపములు లేనివి, సరూపములు పుద్గలను లేక పదార్థమునంటివి

మొదటి అజీవద్రవ్యము ఆకాశము దానిని, లోకవస్తుజాల మంతయు నున్న లోకాకాశ మనియు, నూర్ధ్వమున శూన్యమైయున్న అలోకాకాశ మనియు రెండుగా విభజించిరి ౩ ప్రదేశమిట్లు నిర్వచింపఁ బడెను "పుద్గలముయొక్క ఒక అవిభాజ్యమైన అణువుచే నిండుకొనఁ బడినదై, సర్వపదార్థాంశములకు స్థలమిచ్చునదే ప్రదేశము" ౪ అట్టి ప్రదేశములో, ఒక ధర్మాంశము, ఒక అధర్మాంశము, ఒక కాలాంశము, పెక్కు పదార్థాణువులు సూక్ష్మరూపమున నుండవచ్చును ప్రదేశము చలనమునకుఁగాని, నైశ్చల్యమునకుఁగాని యవస్థారూపము కాదు ౫ చలననియమము ధర్మము "రుచి, వర్ణ, పరిమిత, శబ్దస్పర్శములు ధర్మమునకు లేవు అది లోకమునంతను వ్యాపించి యుండి, అవినాభావ సంబంధముచే నవిచ్ఛిన్నమై యున్నది ఆకాశమంతయు వ్యాపించి యున్నది కావున దానికి వ్యాప్తియు నున్నది నిజమున కేక ప్రదేశము నందున్నను, వ్యవహారములోఁ బెక్కుప్రదేశముల నాక్రమించి

౧ షం న సా ౧౩౨ (౨) ౨౦ న సా ౧౨౬ (౩) ౨౦ న సా ౫౨ చూడు దర్శనసంగ్రహము ౧౯ ౧౦ (౪) దర్శనసంగ్రహము ౨౩ (౫) ౨౦ ౨ సా ౯౯ ౧౦౦

యుండును "౧ అది అమూర్తము, అవిచ్ఛిన్నము, నిరవధికము. అది రూపములేని స్వభావముచే ననంతరూపములు గలిగి, అగురులఘు రూపమై దృశ్యాదృశ్యములందుండు శక్తికలది కావున, నిత్యమై యున్నది చలనముచే నది చలించదు కావునఁ జలించు స్వభావముగల జీవములకు, పదార్థములకు నవకాశమిచ్చుచున్నది" ౨ "ఎట్లన నీరు తాను గదలకున్నను, చలించుచున్న చేఁపల కవకాశమిచ్చుచున్నది "౩ ద్రవ్యమునకుఁ గల ప్రత్యేకగుణము లెవ్వియు ధర్మమునకు లేకున్నను నది స్వయంసమర్థమైన యునికి గలది అది చలనమునకుఁ గారణము కాకున్నను, చలనమునకవకాశమిచ్చుచున్నది అధర్మము నైశ్చల్య నియతి దాని కింద్రియ గుణములు లేవు, రూపము లేదు, లోకాకాశమంతము నది నిండియున్నది ౪ ధర్మాధర్మములు రెండును క్రియారహితములు, రూపరహితములు, అణురహితములు, అవిభాజ్యములు చాంచల్య నైశ్చల్యముల కవి ఉదాసీనహేతువులు నిజహేతువులు వేరుగానున్నవి లేకున్నచో వస్తువులు నిత్యచలనములో నిత్యస్థాణువులో యగును ఇవి చాంచల్యనైశ్చల్యముల ననుసరించి యుండునవికాక, చలించు నట్టియుఁ జలింపనట్టియు సర్వవస్తుజాలములయొక్క ఆధారభూతములై యున్న శక్తులు, చెల్లాచెదరై, సాంకర్యము నొందియున్న వస్తుజాల మున కొక క్రమమును స్థానమును జేకూర్చునవే ధర్మాధర్మములు జైనతత్త్వమున ధర్మాధర్మము లనఁగా పుణ్యపాపములు గావని తెలియవలెను చలన విశ్రాంతులను గలుగఁజేయు శక్తు లవి ఆకాశము ధర్మాధర్మములతోఁగూడి, జీవులు, ద్రవ్యములు స్థితికలిగియుండుట కవకాశమిచ్చుచున్నది ఉండుట కాకాశము స్థానమీయఁగా, ధర్మముచే నవి చలించుట లేక చలింపఁబడుటయు నధర్మముచే నిశ్చలము లగుటయు జరుగుచున్నది ఉనికి, చలనము విరతి యివి యాకాశ లక్షణములని నవీనతత్త్వశాస్త్రము చెప్పుచున్నది ఈ మూడును పరస్పరము గొండొరులలోఁ బ్రవేశింపఁగలవు ఏకదేశస్థ లయినచో,

---

౧ పం స సా ౫౦ ౨ పం స నా ౫౧

౩ పం స సా ౮౫ ౮౬ చూడు సర్వదర్శనసంగ్రహము ౧౬ వర్ధమాన పురాణము ౧౬౮ ౨౯

౪ పం స సా ౫౪

నవి సమానపరిమాణరూపములు గలిగి అవిభాజ్యమైన యేకత్వమును గలిగి యున్నవి వానికి వేరువేరు వ్యాపారము లుండుటచే వానిని వేరుగాఁ జెప్పుకొనుచున్నాము

కాల మొకవిధమైన ద్రవ్యముగా నిప్పుడపుడు చెప్పఁబడెను ప్రపంచమంతయు నిండియున్న యీ కాలసూత్రమునందు విశ్వగతి పరంపర లన్నియుఁ గూర్పఁబడినవి అప్పుడప్పుడు తటస్థించు మార్పుల మొత్తముయొక్క రూపము మాత్రమే కాదు కాలము, అదియొక నిరవధికమైన గమనము భూతమునుండి భవిష్యత్తులోనికిఁ బోవు నవిచ్ఛిన్న స్వరూపము కాలమున కస్తిత్వమున్నదికాని కాయత్వ మనగాఁ బరిణతి లేదు దానికి వ్యాప్తి లేదేలన నది యేకప్రముఖమైనది ౧ ఆద్యంత, రూపములు లేని శాశ్వతకాలమునకును, ఆద్యంతములును, గంటలు, నిమేషములు మున్నగు వైవిధ్యములును గల తాత్కాలిక కాలమునకు భేదము చెప్పఁబడినది మొదటి దానినిఁ గాలమనియు, రెండవదానిని సమయమనియుఁ బిలిచిరి కాలము సమయమునకుఁ బ్రధానకారణము పరిణామమువలన వర్తనము లేక మార్పులలో నునికియు గ్రహింపఁబడెను ౨ "అనిత్యకాలము మార్పులవలనఁ గాని, వస్తువులలోని చలనమువలనఁ గాని తెలియుచున్నది "౩ కాలమును జక్రమనియుఁ జెప్పిరి కొంతకాలమునకు రూపములన్నియు నశించును గాన నాశనరూప మనియుఁ జెప్పఁబడెను ౪

పదార్థము లేక పుద్గలమును ప్రమాణమునుగూర్చి మన మిపుడు చర్చింపవలెను "ఏవి ఇంద్రియములచేఁ జూడఁబడుచున్నవో, యిట్టి దేహములు మనస్సు, కర్మలు, మున్నగునవి మూర్తములు లేక మూర్తిగలవి ఇవన్నియుఁ బుద్గలము ౫ "శబ్దము, సంయోగము, సూక్ష్మత్వము, స్థూలత్వము, ఆకారము, విభాగము, అంధకారము, ప్రతిమ, కాంతి, ఉష్ణములతోఁ గూడిన యీగుణము లన్నియును పుద్గలమునకుఁ జెందినవి "౬ పరిమాణము, గుణము గణించుటకు

౧ చూడు దర్శనసంగ్రహము ౨౪ ౨ ఎం ఎ సా ౨౩ ౨౭

౩ ఎం ఎ సా ౧౦౩ ౧౮ ౪ సోల్బ్ కాలోఽస్మి భగవద్గీతా

౧౧౫ ౩౨ ౫ పం ఎ సా ౮౯ ౬ ద్రవ్యసంగ్రహము ౧౭

శక్యముకాని, నిత్యమైన వస్తువే పదార్థము అణువుల సంఖ్య తగ్గుట కాని పెరుగుట కాని లేకుండc, బదార్థము పెరుగుట తరుగుట గిలదు అది యే రూపమునైనను బొంది యే గుణములనైనను కలిగియుండc గలదు పదార్థము చలనస్వభావముగల శక్తియొక్క వాహన మది పుద్గలమునకి చలనశక్తి యున్నది ఇది రెండు విధములు ఒకటి పరిస్పందము, రెండవది పరిణామము, పుద్గలము ప్రపంచమునకు భౌతికమైన మూలాధారము పదార్థ మారు విధములు ఇవి స్పష్టత, స్వచ్ఛతలపై నాధారపడియుండుట, శబ్దస్పర్శరూపరసగంధములు పుద్గల లక్షణములు ఆకాశము, ఆత్మలు తప్ప, తక్కిన సర్వము పదార్థ జన్యములు మనము చూచు వస్తువులు స్థూలపదార్థరూపములు. ఇంద్రియగోచరము కాని సూక్ష్మపదార్థముకూడ నున్నది అదియే భిన్న వర్గములకుc జెందిన కర్మరూపములుగా మారును

జైనద్రవ్యశాస్త్రమునకుc బ్రధానసిద్ధాంతము, ప్రపంచ మణు కల్పిత మనియెడు భావము ఇంద్రియగోచరములగుచున్న వస్తువులు పరమాణుకల్పితములు, సంపూర్ణసమానలక్షణములు గల పుద్గలము భిన్నమై, గుణభేదములుగల అణువులుగా మారుచున్నది అణువున కాదిమధ్యాంతములు లేవు అణువు సూక్ష్మము, నిత్యము, అతీతము అది దేనినుండి ఒనింపలేదు, నాశనము కాదు సర్వమూర్తముల కాధార మైనను నది యమూర్తము కేవలుcడొక్కడే తన దివ్యదృష్టిలోc జూచు నొక రూపము దాని కున్నదని యొకప్పుడు చెప్పcబడెను అణువులకు బరువు గలదు ఎక్కువ బరువైన పదార్థములు క్రిందకును, తేలికయైనవి పైన నుండును అణువొక్క ప్రదేశము నాక్రమించును ౧ ఒకస్థూలమైన అణుస్థానమును సూక్ష్మములైన గణనాతీతసంఖ్యలు గల అణువు లాక్రమించును ప్రత్యణువు నొకవిధమైన రుచి రంగు, వాసన, స్పర్శయుc గలిగియుండును ౨ ఈ గుణములు స్థిరములు, నిత్యములును గావు పరస్పరాకర్షణములుగల యణువుల సంయోగముచే ద్రవ్యము లుదయించును ద్రవ్యమైనదొకటి, అనార్ద్రమైన దొకటి

౧ ఎం స ా లా

౨ ౯ం ౨ ా ౫

రెండణువులు గలిసినపుడు సంయుక్తాణు వొకటేర్పడును ఈ యార్ద్రా శానార్ద్రతలు పెక్కుదశలలో నుండవచ్చును వ్యతిరేకస్వభావములు గల యణువులే మేళవించుచుండును అణువుల పరస్ప రాకర్షణాపకర్షణ ములను జైను లంగీకరింతురు అణువుల చలనము, నాకాశము, ధర్మా ధర్మములను గలిగించును సంయుక్తాణువులు లేక స్కంధము లితర స్కంధములతోఁ గలియుచుండును పుద్గలము అణువులందును, స్కంధములందును నుండును స్కంధములు రెండు మొదలుగా ననంతసంఖ్యలలోఁ గలియుచుండును దృశ్యమానమగు ప్రతివస్తు వొక స్కంధము విశ్వమంతయు నొక మహాస్కంధము భౌతికప్రపంచపరి వర్తనము లన్నియు నణుసంయోగవియోగములచే జరుగుచున్నవి అణువులు స్థిరస్వభావములుగలవి కావనియుఁ, బరిణామమును బొంది నూతనలక్షణముల నావిష్కరించుచుండుననియు నిదివఱకే చెప్పి యుంటిమి భూమి జలాగ్ని వాయువుల కనుగుణముగా భిన్నలక్షణములు గల యణువులు లేవనియుఁ దెలియుచున్నది భిన్నభూతముల కనుగుణములైన లక్షణముల నుదయింపఁజేసి వానివలన నణువులు భూతరూపములఁ గల్పించుచున్నవి భూతము లెన్నియున్నవో అన్ని విధముల యణువులున్నవని న్యాయవైశేషికసిద్ధాంతము ఒకే లక్షణములుగల యణువులు వివిధరూపసంయోగములచే వివిధభూతము లను గల్పించుచున్నవని జైనవాదము మూలాణువులలో గుణభేదము లను జైను లంగీకరింపరు (౧) ఈ విషయములో జైనులు లెస్సిప్పస్, డెమాక్రిటస్సులతో నేకీభవించుచున్నారు అణువర్గీకరణముచే గలిగిన రూపము లనేకములు ఒక యణు వొకప్పు డతివేగమైన చలనమును బొంది క్షణమాత్రములో విశ్వమంతయును జుట్టివచ్చు శక్తి గలిగి యున్నదని చెప్పఁబడెను

జైనుల మతములోఁగర్మ ద్రవ్యరూపమైనది ఈ భావము నను సరించియే, భావములు, నూహలు మన శీలముపైఁబ్రభావమును గలిగి

(౧) ఎం స పా ౧౦౦౩౦౧

గుని ఆత్మ సంస్కారములను గల్పించి, మార్చుచుండునని చెప్పవీలైనది కర్మ ద్రవ్యాత్మకశక్తి పదార్థము సూక్ష్మరూపము కర్మరూపమును బొంద నర్హమగు సూక్ష్మపదార్థము జగమంతయు నిండియున్నది పుణ్యపాపఫలములను గల్పించు విశిష్టమైన శక్తి యీ సూక్ష్మపదార్థము నకుఁ గలదు బాహ్యప్రపంచసాంగత్యమువలన, నాత్మయందీ సూక్ష్మ పదార్థము ప్రవేశము గాంచును దీనివలన కర్మశరీర మేర్పడును ఈ కర్మశరీర మాత్మ మోక్షము బొందువరకు విడువదు ఈ కర్మపదార్థ మాత్మయొక్క తేజస్సున కవరోధమై యుండును జీవుల కాత్యంతిక మైనది భావకర్మయును, దేహముల కాత్యంతికమైనది ద్రవ్యకర్మయునని చెప్పఁబడినది ఈ రెండు నొకటియైనను, చేతనాచేతనముల సంబంధము ననుసరించి యీ భేద మేర్పడినది ప్రతికర్మయుఁ దన సంస్కారమును జీవునియందు ముద్రించి, భావికర్మకుఁ బునాదిగా నుండునట్లు చేయును జీవులలోనుండి పనిచేయుచున్న సహజమైన శక్తి, కర్మావస్థలైదు రకములుగా నుండిఁ ప్రతికర్మయు మానసికసంస్కార హేతువగును "ఉదయ, ఉపశమ, క్షయ, క్షయోపశమ పరిణామము లను నైదవ స్థలలో జీవిభావములు నడచుచుండును "౧ పరిణామము మాత్రము కర్మబద్ధముకాదు మిగిలిన నాలుగును భౌతికావస్థల ననుసరించి మార్పులు బొందుచుండును సాధారణముగాఁ, గర్మలన్నియుఁ దమ కుచితములైన ఫలితముల నిచ్చుచుండును ఆత్మ ఔదయికావస్థలో నున్నట్లు చెప్పఁబడెను తగిన ప్రయత్నముచేఁ, గర్మఫలితావస్థకు రాకుండఁ గొంతకాల మాపు చేయవచ్చును కర్మ నణఁచియుంచినను, నివురుగప్పిన నిప్పువలె నది పనిచేయకయుండును అప్పుడాత్మ ఔపశమిక స్థితిలో నున్నదందురు కర్మ నణఁచిపెట్టుటేకాక నశింపఁజేసినప్పు డాత్మ క్షాయికావస్థ యందుండి, తరువాత మోక్షమును బొందును నాల్గవయవస్థ క్షయోపశమికావస్థ ఇందు మిగిలిన యవస్థలలోని యనుభవము లన్నియు నుండును ఈ స్థితిలోఁ గొంతకర్మ నాశనమై కొంత

౧ ఎం ఎ స న ఓ

యణఁగిపోయి, కొంత పనిచేయుచుండును ఈ యవస్థ యోగ్యులకు జెందినది, క్షాయికావస్థయు, నౌపశమికావస్థయు యోగులకుఁ జెందినవి ౧

జీవి కీ విధముగాఁ బంచకోశము లున్నవి మొదటి నాలుగు నాకాశకాలములు, ధర్మాధర్మములు నమూర్తములు ఐదవది పుద్గలము మూర్తమైనది ఈ యైదు కోశములును లోకనిర్మాణము చేసెనని, వీని పైనున్నది అనంతము నపరిమేయమునైన "అలోకము"

పదార్థమునకుఁ బదార్థవస్తురూపమునకు వేరై జీవు లున్నవి జైనులు జీవశబ్దమును నానార్థములలో నుపయోగించిరి జీవ మనగాఁ బ్రాణము, శక్తి, ఆత్మచైతన్యము బాహ్యప్రపంచమునకుఁ బూర్తిగా వేరు రూపమైన చేతనానుభవమే జీవము జీవులసంఖ్య అనంతము అందనేక జాతు లున్నవి (౧) నిత్యసిద్ధజీవులు (౨) ముక్తులు (౩) బద్ధజీవులు ముక్తజీవులకు దేహములుండవు ప్రపంచవ్యాపారము

---

౧ కర్మ లపువిలోఁ జేరునపు డది యెనిమిది కనులు ప్రకృతిని సృజించి కర్మణ శరీరమును నిర్మించును జ్ఞానావరణీయకర్మలు ఇవి అజ్ఞానాసంపూర్ణజ్ఞానదశలను గలుగఁ జేయును రెండు దర్శనావరణీయములు ఇవి సమ్యగ్దృష్టిని మఱుగుపఱచును మూడవ రకము వేదనీయములు ఇవి జీవికి సహజానంద సుఖములను మఱపింపఁజేసి దుఃఖమును బాధను గలిగించును నాలుగవ రకము మోహనీయములు దైవవిశ్వాస ప్రవర్తన భావావేశములను సక్రమమార్గమునఁ జూడనీయక సందేహ దోషాదులను గలుగఁ జేయును మిగిలిన నాలుగు వ్యక్తిగతములు

(౧) ఆయుష్కములు ఒక జీవితాయుర్దాయమును నిర్ణయించును

(౨) నామములు ఒకవ్యక్తియొక్క స్థితికిఁ గారణభూతములైన పరిస్థితులను దశలను గల్పించి దేహ సామాన్యవిశేష లక్షణములను కలిగించును (౩) గోత్రములు వ్యక్తికి సంఘములోఁ గల స్థానమునిచ్చిన జాతి కుల వంశములను నిర్ణయించును (౪) అంతరాయములు ఇవి జీవియొక్క సత్స్వరూపమైన శక్తి కవరోధములై సత్కార్యాచరణ కాంక్షలను నెరవేరకుండఁ జేయును

కర్మసిద్ధాంతములో సంబంధించిన లేశ్యా సిద్ధాంతమొకటి యున్నది అది యారు విధములు జీవియొక్క కర్మల మొత్తమంతయుఁ గలసి మానవచక్షువుల కగోచరమైన యొక దైవసంబంధమైన తేజస్సు లేక వర్ణమును గలిగించును ఈ లేశ్యములు నైతిక నియమాధారములైనవి జీవునియొక్క స్వరూపము జన్మస్వభావము చేయు కర్మయు గలిసి నిర్ణయించును ప్రతికర్మయు నొక పరిమిత కాలనియతిని గలిగియుండును అవధి లోనే దానికి నాశ మొసర్పవలెను

లతో నే సం ంధమును లేకుండ సర్వబంధములనుండి విడివడి పాటు లోకాతీతమైన స్థితిగలిగి సుఖించుచుందురు బద్ధజీవులు కాలా ంబకుం బలియై పదార్థపాశబద్ధులై అంతము లేని పునర్జన్మపరంపరలలో ంగు లోనైయుందురు నిత్యబద్ధులు పూర్ణపావనమూర్తులై, దార్శదా మీషణ్మాత్రి మంటక యుందురు వీరియందు ఆత్మ పదార్థసంబంధ పాశము తెగిపోయినది వీరు నిరుపాధికజీవులు అనంతశైతన్యము, పూర్ణపావనస్థితియుం గలిగి, అనంతజ్ఞాని, అనంతదర్శని అనంతవీర అనంతసుఖములు పొందుదురు సంసారచక్రమునందుం బరిభ్రమించు చున్న సోపాధికజీవులను తుచ్ఛ దార్థము తరిమి బాధించుచుండును అజ్ఞానమువలన జీవుఁడు తాను పదార్థమని భ్రాంతిచెందును మ వి యనగా దోషాతీతుఁడై న వివిత్ర్యఁడగు వ్రిష్ట ని స్పష్ట ఈ జీవియే ఈ వనిషత్తులు చెప్పిన 'ఆత్మ ఆత్మ స్వయంజ్యోతి, మేయిత్వముఁ గలిగి, సర్వసంకల్పభావవికల్పవ ఱకుఁ టూర్పమై యాథార్థ మైనదని జెప్పఁబడెను సంసారబద్ధమైన జీవి లోకాను భవపరిమాణ నిశ్చితమైన జీవి ఈ రెంటి స్వరూ స్వభావముల నిశ్చ యించుటలోనే జైనమతత్వము వ్యాకులతఁ బొందినది బుద్ధి నద్ధా వస్థలోఁ దప్ప, నాత్మ యెల్లప్పుడు పదార్థసంబంధమును గిలిగియున్నది కర్మ యీ సంబంధకారణము ఆత్మ సర్వావస్థలలో నివిచ్ఛిన్నమై యుండుటే కాక, దేహమునుండి జనించినది కాక యున్నది ఒక నవీ పదార్థ ముద్భవించుట కాని, ఉన్న పదార్థము నాశనము కాని లేదని జైను లంగీకరింతురు అణువుల సంయోగమే నూత్న రూపములకుఁ గారణము జీవు లనేకములే కాక సమానముగా నెన్నియు నిత్యము లే బాహ్యకారణము లెన్ని యద్దు దగినను, జీవుల నిత్యత్వము చే నత్వము నశింపదు జీవులకుఁ బరిమాణము గలదు అది పై విధ్య గలది నాఁటి కే దేహములందుండ వలెనో యా దేహపరిమాణముల ననుస రించి జీవపరిమాణములు పెరుగుట తరుగుట జరుగుచుండును జీవులలోని భేదవాదము జైనుల అహింసాసిద్ధాంతమున కవసరమైనది ఇంద్రియము ల సంఖ్యను ట్టి జీవ జాతి విభాగ మేర్పడెను త్వక్చక్షుశ్శ్రోత్ర జి ఘ్రాణము లను పంచేంద్రియములు గల జీవు లుత్తములు త్వగింద్రియము మాత్రమే గల జీవు లధములు మిగిలినవి మధ్య

ములు ఉత్తమజీవులైన మనుష్యులకు, దేవతలకును షష్ఠేంద్రియ మొకటి మనస్సను నదున్నది దానిచే వారు వివేకజీవులు ౧ ఇంద్రియములు దేహములు కలిసి జీవుఁడు కాఁడు వీని కంతర్భూతా ధారమైయున్న చేతనత్వము జీవుని ప్రధాన లక్షణము ౨ జీవలక్షణ మైన జ్ఞానము జీవునికి వేఱు కాదు జ్ఞానమార్గము లనేకములు గావున లోకము లనేకములై యున్నవని జ్ఞానులు చెప్పుచున్నారు ౩ జీవము, జ్ఞానము నభిన్నములు బద్ధజీవులలో జ్ఞానము అనంతము మఱుఁగుపడి యున్నవి తృణాగ్రజలబిందువు మొదలు గ్రహమండలమువఱకుఁ గల సర్వము, మనుష్యులు, జంతువులే కాక, జీవములను గలిగియున్నవి భూతాత్మలుగూడ నున్నవి భూమిజీవులు, అగ్నిజీవులు మున్నగునవి పుట్టి మరణించి, తిరిగి పుట్టుచు నా యా సమానభూతశరీరములనో అన్య భూతశరీరములనో పొందుచుండును ఇవియు స్థూలములు కొన్నియుఁ, గొన్ని సూక్ష్మములును సూక్ష్మము లగోచరములు ఏకేంద్రియములు లతాదులు ప్రతిలతయు నొక జీవిదేహము కావచ్చును, లేక అనేక దేహములుగల జీవులను గలిగియుండనగును భారతీయతత్త్వజ్ఞులు కొందఱు లతాదులు జీవులని చెప్పియున్నను జైనులీ సిద్ధాంతము నద్భుతముగా నభివృద్ధి చేసిరి ఒకే జీవము గల లతాదులు స్థూల రూపము గలిగి, జననివాసయోగ్యప్రదేశములందుండును అనేకజీ వర్గములు గల లతాదులు, సూక్ష్మములు నదృశ్యములునై, ప్రపంచములో నన్ని ప్రదేశములందు వ్యాపించియుండును ఇట్టి లతలు నిగోదములని యెలువఁబడును అనంతజీవవర్గదేహములై యీ లతలు గుల్మములుగా పెరిగి, అన్నిటి కేక శ్వాసజీర్ణకోశములు గలిగియుండును అనంతసంఖ్య గల నిగోదములు కలిసి యొక గోళ రూపమగును ప్రపంచమిట్టి గోళ కోటితోఁ గ్రిక్కిరిసియున్నది నిర్వాణము చెందిన జీవుల స్థానములకు గోళములందలి జీవులు వచ్చి చేరుచుండును ఒక్క నిగోదములోని యత్యల్పాంశమునందలి జీవులు మొదలు లేని కాలమునుండి నేఁటి వఱకు మోక్షము పొందిన జీవుల ఖాళీస్థలముల నాక్రమించుటకు స

౧ పం స సా ౧౧౮-౧౨౭ ౨ పం స సా ౧౨౮
౩ ఎం స సా౪౫ ౫౮

పోయినవి అందుచేఁ బ్రపంచ మెప్పుడైన జీవులు లేనిదగునని యెంచవలసిన యవసరము లేదు ౧. లోహ శిలాది జడపదార్థములందుఁగూడ జీవు లున్నవనెడు జైనసిద్ధాంత మతి విచిత్రమైనది.

జీవిదశ దేహదశ ననుసరించి యుండును. జడపదార్థమందు జీవ చైతన్యము నిగూఢమైయున్నది. చేతనదేహమందది చలించుట కారంభించినది. చేతనత్వము మనుష్యదేహములలోఁ బ్రవృత్తి గలిగి యున్నది. "అన్ని మాంసము లొకరకమునకుఁ జెందవు. మనుష్యుల లోని మాంస మొక రకము, జంతు మాంస మింకొక రకము, మత్స్య మాంసము వేఱొక రకము, పక్షిమాంస మింకొక రకము" అను వాక్యార్థముతో నీ భావమును బోల్చిచూడదగును.

జీవమునకు రూపము లేకున్నను, జ్ఞానలక్షణము గలిగి, కర్మ ఫలభోక్త యగుచు, దేహపరిమాణము కలిగియుండును ౨. జీవి మార్పులను నిజముగాఁ బొందుచుండును, లేకున్నచో నది కారణకర్త కాఁజాలదు ౩. జీవి భావముల కుపాదాన కర్త. కర్మ పదార్థము నిమిత్త మాత్రకారణము ౪. కుమ్మరి జీవములోఁ గుంభ భావ మున్నది. తరువాత నది మృణ్మయకుంభముగా బహిర్ముఖమై తయారగుచున్నది. అయినను, అనంత రూపపరిణామ మున్నను, జీవి తన సహజస్వభావము నవిచ్ఛిన్నముగా నిలుపుకొనును. జన్మమరణములు జీవికిఁ బర్యాయములు మాత్రమే. ముక్తజీవి సంసారబద్ధ జీవితో నేకమైయుండును ౫. జీవి పరిణామజాలగ్రంథులలోఁ దగుల్కొని యెల్లప్పు డుండనవసరము లేదు. అనఁగా, శరీరముతో నిమిత్తము లేకుండ నది యుండఁగలదు. చైతన్యము పదార్థముతో సంబంధము లేని స్వతంత్రశక్తి. అది యాద్యంతములు లేని శాశ్వతశక్తి. అణుసముదాయములు చిద్రమై నాశన మగుచుండును.

అజీవద్రవ్యము లైదింటిని, షష్ఠజీవమును గూర్చి క్లుప్తముగాఁ బ్రసంగించియున్నాము. ఈ యాఱింటిలోఁ, గాలము తప్ప మిగిలిన

౧. చూ. లోక ప్రకాశము ౬-౭ ౩౧. ౨. దర్శనసంగ్రహము ౨.
౩. ౨౦ స ౭ ౬-౬ ౪. ౧౦ స ౭ ౬-౪ ౫. ౯౦ స ౭ ౨౦.

అస్తికాయములు ౧ రూపసంబంధములు కలవనికూడ నూహించవచ్చును కాలము సత్యమైనదే కాని దానికి రూపము లేదు కావునఁ గాలమొక స్వతంత్రస్థితిగల ద్రవ్యము కాని దీని కస్తికాయము లేదు అనేక ద్రవ్యము లొకే స్థలమందుండి తమ స్వభావమున మార్పులేకుండఁ బరస్పర ప్రవేశశక్తి గలిగియు నున్నవి జైనుల షడ్ద్రవ్యములు, వైశేషికుల నవభూతములనుండి వేఱైనవి వైశేషికసిద్ధాంతము ననుసరించి, భూజలాగ్ని వాయ్వాకాశములు, కాలము, దిక్కు, మనస్సు, ఆత్మలు తొమ్మిది యున్నవి మొదటి నాలుగు పదార్థము లని జైనుల మతము ఇంద్రియముల కనురూపములైన పదార్థలక్షణము లవి అంశములు కలియుట నొకదానిలో నొకటి ప్రవేశించి మాఱుటవలనఁ బదార్థ మొక ద్రవ్యమైనది శబ్దమాకాశ సంభవమని వైశేషికులుచెప్పఁగా జైనులు పదార్థాంశ సంబంధగుణముచే శబ్దముత్పన్నమని చెప్పుదురు ౨

జీవాజీవములు రెండును ప్రపంచమున కంతకును సరిపడు పరిమాణములు ఆఱు ద్రవ్యములలో జీవము, పుద్గలము ముఖ్యము లైనవి మిగిలినవి ఆ రెంటి ప్రవృత్తి ఫలితములు జీవి పదార్థబద్ధుఁడగుటే సంసారము జీవ పుద్గలములు సక్రియాద్రవ్యములు లేక యొక చోట నుండి యింకొక చోటికిఁ జలించుచుండు ముఖ్యకారణములు ధర్మాధర్మములు చలనముల కవకాశమిచ్చును గాని, మార్పులకుఁ బ్రత్యక్ష పరోక్ష కారణములు గావు అందుచే వానిని సక్రియానిష్క్రియా ద్రవ్యములనిరి జీవాజీవానుబంధ హేతువు కర్మ కర్మోత్పత్తి ఫలితము, నాశనము, జీవాజీవములు జైనతత్త్వసిద్ధాంతములు ౩ జీవాజీవములు ముఖ్యనియమములు, రెండును గలసియుండును అజీవబంధవిముక్తియే జీవునికి మోక్షము మోక్షమే సర్వకర్మలక్ష్యము కర్మ చేయుట మాని కర్మనాశనముచే నీ లక్ష్యసిద్ధి చేకూరును సంవర మవరోధము దీనివలననే కర్మ జీవియందుఁ బ్రవేశింపకుండ నడ్డుపెట్టఁగలము పూర్వ

౧ అస్తి=స్థితి కాయము=స్థలము నాక్రమించునది ౨ ఎం స సా ౭
౩ జీవ అజీవ ఆశ్రవ బంధ సంవర నిర్జర మోక్షములు సప్తతత్త్వములు (తత్త్వసూత్రములు ౪) పాపపుణ్యములను జేర్చి యొకప్పుడు నవ పదార్థము లనిరి (ఎం స సా ౧౧౭ ద్రవ్యసూత్రము ౨౮)

కృతపాపముల నన్నింటిని సమూలనాశన మొనర్చునది నిర్జరము ఆశ్రవము అనఁగా లోనికిఁ బ్రవహించుట బంధముల మూలమున సంవర నిర్జరము లవసరములైనవి అన్యపదార్థము జీవునిలోనికిఁ బ్రవహించుటే ఆశ్రవము దేహమునకు జీవుని బంధించునది బంధము బంధకారణములు మిథ్యాదర్శనము అవిరతి, ప్రమాదము, కషాయము (కల్మషము), వాఙ్మనోదేహములచే జీవిలో నుత్పన్నములగు పరిభ్రమణములు లేక యోగములు 1 ఒకవస్తు వేది కాదో యదే యని భ్రమించుట మిథ్యాత్వము 2 ఆశ్రవబంధములు దుష్కర్మఫలితము లగుచుండఁగా సత్ప్రవర్తనముచేఁ గర్మ నిర్మూల మగును తత్త్వమంతటిలో యిన ఖావద్రవ్యపరివర్తనభేదములు చూపఁబడినవి భావము కర్మను నిర్ణయించును 3

జీవములోఁగల కర్మపదార్థమే జీవి జన్మకారణము జీవికి సహజముగాఁ గల జ్ఞానము, దివ్యదృష్టి కలుషితములగుట కిదియే కారణము మోక్షసిద్ధి చేకూరునంతకు జీవి యెన్నఁడు పూర్తిగాఁ బదార్థమునుండి బయటపడదు జీవికాలుష్య మిట్లేర్పడును సూక్ష్మపదార్థము కర్మగా మారుటకు ముందు జీవిలోనికిఁ బ్రవాహమై ప్రసరించును సపసదూర్వ ములైన కర్మ సుఖదుఃఖఫలితముల నిచ్చుచుండును ఒక కర్మ తన ఫలితము నిచ్చునపుడు, జీవమునుండి దానిని తుడిచివేయుచు నెన్నఁడు కర్మఫలప్రవేశమునకు జీవునియందుఁ జోటులేకుండఁ జేసి, బదార్థకలుష మంతయు బూర్తిగాఁ దుడిచివేయఁబడి జీవి శుద్ధమగును దురదృష్ట వశముచేఁ గలుషప్రవేశక్షాళనము లేకకాలమందు జరుగుచునే యుండుటచే సంసారచక్రమునందు జీవి బంధింపఁబడియే యుండును మరణ కాలమున, జీవి తన కర్మశరీరము ధరించి, పునర్జన్మ మెత్తవలసినచోటి కచిరకాలమునఁ బోయి తాను నూత్న దేహమునందుఁ జేరి, దాని పరిమాణము ననుసరించి వృద్ధిక్షీణతల నొందుచుండును జన్మస్థానముల ననుసరించి బద్ధజీవులు నాలుగు వర్గములుగా విభజింపఁబడినవి

---

1 ఉమాస్వాతి తత్త్వార్థసూత్రములు 8 1 2 అసతీంద్రియబుద్ధి ద్వైత ములో అపరిణ పక్షేప ములను లిఖిత 5 3 దర్శనం 9హ ము ఎ

(౧) నరకములోఁ బుట్టినవి (౨) జంతువులలోఁ బుట్టినవి (౩) మనుజసంభవములు (౪) స్వర్గమున జనించినవి ౧

౯

ధర్మశాస్త్రము

ముక్తి గోరువారు, [1]సంపదార్థము నున్నతమైన యాత్మశక్తి కధీనము చేయవలెను అణఁచియుంచుభారము దొలఁగిన ఆత్మ మహోన్నతపదవిఁబొంది, సిద్ధాత్ములు చరించు పదవికిఁ బోవును అంతరాత్మ శుద్ధమగుటే మోక్షసంపాదనమార్గము మానవజీవితమును సంస్కరించి, కర్మపాశములు అగుల్కొనకుండఁ జేయుటకు ధర్మనియమాచరణమే మార్గము త్రిరత్న రూపమైన జినునియందు విశ్వాసము, ఆతఁడుపదేశించిన జ్ఞానసముపార్జనము, పూర్ణశుద్ధప్రవర్తనము నిర్వాణమార్గము నిజస్థితియం దనఁగాఁ దత్త్వములందు విశ్వాసము సక్రమమైనది, సత్యస్వభావమునుగూర్చి నిస్సంశయము నిర్దుష్టమునగు జ్ఞానము సక్రమజ్ఞానము, బాహ్యప్రపంచవస్తువులయెడ రాగద్వేషరహితమైన యుదాసీనభావము సక్రమప్రవర్తనము" [2] పై మూఁడునుగలిసి యొకటే మార్గమగును గాని, మూఁటి నేకకాలమందే సంపాదింపవలెను జ్ఞానభక్తులుగలవాఁడు పంచవిధ ప్రవర్తనమునుగలిగియుండుటే ధర్మము (౧) అహింస, అనఁగా హింసమానుటేకాక సర్వభూతములయెడ దయఁజూపుట (౨) దానము, సత్యవచనము (౩) చౌర్యాదులు లేని మర్యాదజీవనము (౪) మనోవాక్కాయములందు శౌచము (౫) ప్రపంచవిషయాభిమానత్యాగము ఈ లక్షణములుగల వ్యక్తి యోగ్యుఁడనఁబడును పంచములక్షణమైన త్యాగమనఁగా దిగంబరుఁడై పోవు సన్న్యాసమని కొందఱర్థము చెప్పిరి కాని దానిభావము, మనము భేదములను జూచుచు, లజ్జాదికములకు వశులమై యున్నంతకాలము మోక్షార్హులము కామనియే జైన ధర్మశాస్త్రములు భక్తికర్మలకు రెంటికిఁ బ్రాధాన్యమిచ్చినవి సంసారులకు సన్న్యాసులకును వేఱుధర్మనియమములు

౧ పం స పా ౧౬

౨ ఎం స హా ౧౧౫ చూడు తత్త్వార్థసూత్రములు ౧ అ ౧

కల్పింపఁ బడెను ౧. మనశ్శాంతినిగూర్చు కర్మలన్నియుఁ బుణ్యకర్మలే. అర్హులైనవారి కన్నము, దాహబాధితుల కుదకము, దరిద్రులకు వస్త్రాదికము, యతులకు వసతి మున్నగు నవవిధదానము లిచ్చుటచేఁ బుణ్యము లభించును. హింస మొదలగు పాపకర్మ అనృతము, మోసము, జారత్వము, పరద్రవ్యకాంక్ష మున్నగు నిట్టిపాపము లున్నవి. క్రోధ గర్వదురాశాదికము వనల నీ లోకమునకు బంధించును. వినయము, అదాంభికత్వము, సహనశీలము, తృప్తి మున్నగునవి ఆత్మాభ్యున్నతికిఁ గారణములు. ద్వేషము వైరము దూషణము, పరద్రోహము, నిగ్రహము లేకుండుట, కృత్రిమము దోషపూరితవక్తి మున్నగునవి కూడఁ జెప్పఁబడెను. పాపము దైవము నెరఁగాక మానవు నెడ నపరాధము.

"ఎవఁడు మనుజ పశుపక్ష్యాదులను బాగుగాఁ బ్రేమించునో వాఁడే బాగుగాఁ బ్రార్థించినవాఁడు, ఎవఁడు క్రిమి బ్రహ్మపర్యంత జీవరాశి నత్యంత ప్రేమతోఁ జూచునో యాతఁడె ఉత్తమప్రార్థనము చేసినవాఁడగును "–కోల్‌రిడ్జి కవి. వేద్దుల ధర్మనియమావళికంటె జైనుల ధర్మసూత్ర సముచ్చయము కఠినతరమైనది. వారిదృష్టిలో క్షమాశీలమత్యుత్తమమైన ధర్మము భోగాభిలాష పాపహేతువు ౨. మోదవేదము లయెడ మానవుఁ డుదాసీనుఁడు కావలెను. బాహ్యవస్తువుల యాకర్షణము లకు లోఁబడకుండుటయే నిజమగు స్వాతంత్ర్యము. "బాహ్యవస్తువ్యామోహముచే నే జీవి సంతోషక్లేశముల ననుభవించుచుండునో, యా జీవి స్వేచ్ఛను గోల్పోయి, విభ్రాంత చేతస్కుఁడై బాహ్యవస్తువులకు వశుఁడై పరాధీనుఁడగును ౩. ఏ జీవి అన్యసంబంధశూన్యుఁడై, యితర భావములకు వశుఁడుకాక, తనకు సహజములైన ధర్మజ్ఞానములవలనఁ దన శాశ్వత స్వభావములను జూచి, తెలిసికొనునో, యట్టి జీవి పూర్ణ స్వాధీననిశ్చయుఁడగును ". "మానవుఁడా, నీకు నీవే మిత్రుఁడవు

౧ ఆత్మార్థసూత్రములు ౭౮ ౨౦

౨ ఆచారాంగసూత్రము ౨ లు యస్ బి ఇ ౨౨ ఆ పుటలు చూడు పం స నా ౭౬

౩ ఎం స సా ౧౭౩ ౪ ఎం ఎ సా ౧౭౫

5

నీకంటె వేఱైన మిత్రుని కౌఁగిలి కోరెదవు?"౧. ఇచటఁ బూర్తిర్వై
విధివాదము లేదు. కర్మయే అన్నిటికిని గారణమైనను, వర్తమా
జీవితము మనచేత నున్నది, కనుక గత కర్మఫలమును మార్చుక
వచ్చును. బ్రహ్మాండమైన కృషిచే గత కర్మఫలమునుండి మనః
తప్పించుకొనవచ్చును. దేవుని జోక్య మిందుండదు. యతివరేణ్యు
ధన్యాత్ములగుటకుఁ గారణము, దేవుని నిర్హేతుక సందిగ్ధకటాక్షము గా
ప్రపంచముయొక్క క్రమగతిలోఁ దాము భాగస్వాములగుటరె
మనము చేయు వ్రతనిర్వహణము నిర్విఘ్నముగాఁ గొనసాగుఃఅ
బలము చేకూర్చును గాన ధ్యానము ముఖ్యమైనది.* గృహస్థ జీవితః
నకుఁ బదునొకండుదశలు, ఆత్మవికాసమునకుఁ బదునాలుగుదశలు
యింపఁబడుటచే జైనని.యమ కఠోరత్వము తెలి.యఁగలదు.
యుగ్రశిక్షా నియమముల ననేక వక్త్తపుంగవు లభ్యసించి, తన్నిర్వ
ణమునం దసువులు గోల్పోయిరి.

జైనధర్మమునకుఁ బ్రధాన మహింస యునఁగా జీవముగల ప
దానియెడ గౌరవము చూపుట, అపచారమునకు వెఱచుట. ఈ నియ
మతిదీక్షతో శాసించుటవలన బ.యలుదేరిన కొన్ని యాచారములు
నభిమానాదరములతోఁ దిలకింపని కొందఱచే నపహాస్యమున
బాలైనవి. ఏ జీవికైనఁ గష్టము కలుగునేమో యని, కొందఱు జైన
తాము నడచు త్రోవను దుడుచుచుఁబోవుట, ఊపిరి పీల్చునపుడేదైన
యా-ఘాణింపఁబడి మరణించు నను భయముచే ముఖావరణములు గ
కొనినడచుట, నీటిని వడి.యఁగట్టుట, తేనెను విసర్జించుట మున్న
నభ్యాసములను జేసిరి. అహింస పూర్తిర్యైన భావములో నాశ
సాధ్యముగానిమాట నిజమే. మహాభారతమిట్లు నుడివెను; "జ్ఞాన
వలననే కాని, నేత్రములకు గోచరింపని జీవకోటిచే లోకమంత
నిండియున్నది. మనము మనకంటిఱెప్ప లల్లార్చునప్పుడు వాని
యవయములు నలిగి నశించును."౨. భాగవతపురాణమిట్లు చెప్పి

* తత్త్వార్థసూత్రములు ౭అ. ౪-౧౦
౧ యస్. బి. ఇ. ౨౨అ. పుట ౩౩
౨. శాంతిపర్వము, ౧౫. ౨౬

"జీవులకు జీవములే యాహారములు"[1] — ఈ సూక్ష్మసత్యము లను మఱచినయెడల జీవించుటే కష్టమగును తెలియక, పాప [illegible] ముగ నే జీవిని బాధింతుమో యను నొక విధమైన అమాయక [illegible] క్షత్రియులగు జైనులు జీవింతురు

ఆత్మహత్య దోషమని బౌద్ధమతము నిరసించును కాని జైన మతము దానివలన జీవిత మున్నత మగు నని తలంచును [illegible] క్లేశకరమనియుఁ, గామనిరోధము దుస్సాధ్యమనియుఁ దలఁచు [illegible] ఆత్మహత్యచేసికొనుట పదికాలమీయుఁ బడెను [illegible] సంతరము నిర్వాణము లభించునని [illegible] హత్య చేసికొన్నట్లే యని భావింపఁబడెను నాఁటి ఆత్మ [illegible] ముగానున్న పద్ధతి ననుసరించి, [illegible] మోహాకారణములని [illegible] బడెను [illegible] ఇతర భారతీయ మతములు తలఁచిన రీతిని, జైనమతము అజైనమతస్థులకు ధర్మనియమములను [illegible] దని చెప్పెను, తన సంబోధసప్తతి గ్రంథమున [illegible] రత్నశేఖరుఁడిట్లు వ్రాసెను "వాఁడు శ్వేతాంబరుఁడైనను, దిగంబరుఁడైనను, బౌద్ధుడైనను మఱే యితరమతశాఖకుఁ జెందినవాడైనను, సర్వజీవరాశియుఁ దన యాత్మస్వరూపమె యని నమ్మినచో మోక్షము నొందును"

వర్ణవిభాగమును జైనులు నిరసింతురు [illegible] ప్రకటింతురు "తాను చేయు కర్మలవలన నొకఁడు బ్రాహ్మణుఁడో, క్షత్రియుఁడో, వైశ్యుఁడో, శూద్రుఁడో యగును ఎవ్వని నే కర్మ లంటవో వానిని మేము బ్రాహ్మణుఁడందుము"[3] జైనులు బౌద్ధులను బ్రాహ్మణశబ్దము నొక గౌరవ శబ్దముగా నుపయోగింతురు అందుచే బ్రాహ్మణవర్ణమునకుఁ జెందినవారికి నది యుపయోగింపఁబడును"[4] కులగర్వము, ప్రత్యేకత్వము జైనులు గర్హింతురు మనుష్యుఁడు

---

1 [illegible]

2 యస్ బి ఇ 22 పుట 48

3 యస్ బి ఇ 45 పుట 140

4 యస్ బి ఇ 22 పుట 30

పాపములు చేయుటకుఁ గారణములైన అష్టగర్వములలోఁ గులగర్వ మొకటియని సూత్రకృతాంగగ్రంథము నిరసించినది ౧

జైనసంఘము నాలుగువర్గములు గలది సన్న్యాసులు, సన్న్యాసినులు, గృహస్థులు గృహిణులు బౌద్ధమతమున గృహస్థులకు సన్న్యాసవర్గముతో నంత సన్నిహిత సంబంధము లేదు బౌద్ధజనసంఖ్య కంటెఁ దక్కువ సంఖ్యగల్గియు, బౌద్ధమునకువలెఁ బ్రచారకమతము గాకున్నను, జైనమతము నేఁటికిని జీవించియున్నది, బౌద్ధ మతము దేశమం దదృశ్యమైనది శ్రీమతి స్టివెన్సన్ దీనికిఁ గారణ మిట్లు చెప్పి యున్నది, అవసరోచితసందర్భములలో జైనమతము తనపదవిని నిల్పుకొను నుపాయములను గలిగియున్నది బౌద్ధమతమువలెఁ బరిసరసంఘసంబంధము నది తెగఁద్రెంపుకొనలేదు, జైనులు తమ శుభాశుభకర్మలన్నిటికిని, దేవాలయార్చనాదికమునకును బ్రాహ్మణులనే పురోహితులుగాఁ బెట్టుకొనిరి తమపూజ్యములైన వీరంగణములో హిందువు లారాధించు రామకృష్ణాదినామములఁ జేర్చిరి మహావీరుని సంఘనిర్మాణకౌశలముకూడ జైనమత స్థైర్యమునకుఁ గారణమైనది

అతఁడు గృహస్థులనుగూడ సంఘములోఁ జేర్చి, వారి కుచితస్థానముల నిచ్చి నిలఁబెట్టెను బౌద్ధమత సంఘమున సన్న్యాసులకేకాని గృహస్థు లకుఁ దావు లేక పోయెను దేశమున నవైదికమత నిర్మూలన ప్రచారము తుపానువలె వీచినపుడు, జైనులు హిందూసంఘమునఁ గలిసిపోయి హైందవసహజౌదార్యరక్షణములఁ బడయఁగల్గిరి జైనతత్త్వము కూడ హిందూమతమున నే కొత్తదనము లేని యొక ముఖ్యతత్త్వాంశముగాఁ బరిగణింపఁబడినది ”౨

కర్మ పదార్థజనితమగుటచే జైనులక్ప్రవృత్తి ననుసరించి, బాహ్యకర్మకు బౌద్ధులు ప్రాముఖ్యమిచ్చిన కర్మోద్దేశమున కంటె నధికప్రాముఖ్య మొసఁగఁబడినది బౌద్ధ జైనములు రెండును జీవిత, వ్యక్తిత్వము లనర్థము లనియే తలఁచినవి జన్మ మొక ఘోరవిపద్దశయనియు దాని

౧ జైనులు కొన్ని ప్రత్యేకకుటుంబము లుండియే తమ మతసన్న్యాస వర్గ సభ్యులనేరి తీసికొందురు తమ సంఘములోఁ దాము వర్ణవిభాగమును బాటింతురు

౨ ది హార్ట్ ఆఫ్ జైనిజమ్ పుటలు ౧౮ ౧౯

నెట్టైన నిర్మూలింప వలెననియు నిశ్చయించినవి ప్రకృతికి మనలను బంధించి, సర్వదుఃఖములకుఁ గారణములైన బంధముల నన్నిటిని ఛేదించి మనము స్వతంత్రులము కావలెనని రెండును బోధించినవి దారిద్ర్యశౌచములు, శాంతిసహనములు నుత్కృష్టగుణవిశేషములని కొనియాడినవి హోప్కిన్సుపండితుఁ డిట్లు జైనవాదమును, జమత్కారముగఁ జిత్రించినాఁడు జైనమతముఖ్యభావము లేవనఁగా, దేవుఁడు నాస్తియని నమ్ముట, మానవునారాధించుట, క్రిమికులమును బోషించుట యునై యున్నవి "౧ బౌద్ధజైనములకుఁగల విశేషసామ్యము ధర్మనియములందే గలదు, కారణము రెండును తమభావములను బ్రాహ్మణముల నుండియే గ్రహించినవి " బ్రాహ్మణ సన్న్యాసియొక్క విశిష్టమూర్తి, వాని నాచర్యముగాఁగొని, బౌద్ధజైనులు తమ యత్యాశ్రమాచారములను విశేషముగాఁ గల్పించుకొనిరి ౨

౧౦

ఆస్తికదృష్టివైఖరి

జీవముయొక్క అనిశ్చస్థితిచేతను, పదార్థముల పరస్పర సంరక్షణమువలనను జగదుత్పత్తి జరుగుట కవకాశము గలిగినది సృష్టలయముల కొక దేవుని యవసరము లేదు, "స్థితి గల వస్తువులకు నాశనము లేదు శూన్యమునుండి ఎదార్థసృష్టి జరుగనేరదు వానికి సహజముగానున్న గుణరీతుల చేతనే వస్తువు లుద్భవించి, అదృశ్యము లగుచున్నవి "౩ పదార్థములు పరస్పర సంయోగములచే నూతన గుణకల్పనము చేయుచున్నవి శూన్యమునుండి కాని, తాటస్థ్యంతం పరలమునుండికాని సృష్టియుదయించెనను సిద్ధాంతమును జైను లంగీకరింపరు సక్రమపద్ధతి ననుసరించు ప్రకృతిసూత్రములు విచిత్రతాటస్థ్యములచేఁ గలుగవు ఆస్తికుఁడు తలఁచునట్లొక ఏర్పాటుకారణము నూహింప నవసరము లేదు సృష్టిక్రియాహీనుఁడగు నొక దేవుఁ డెట్లు తటాలున సృష్టిక్రియ నారంభించునో యూహించుట సాధ్యము కాదు

౧ దిరిలిజియన్సు ఆఫ్ ఇండియా పుట ౨౯౭

౨ యస్ బి ఇ ౨౨—పుట ౨౪

౩ ౪౦ ౧ " ౧౧

అట్లీ దేవుఁడు సృజించెనని యంగీకరించినచో నాతఁడే పదార్థము నూతనముగా సృజించెనను క్లిష్టసమస్య యేర్పడును ఆ పదార్థము సృష్టికిఁ బూర్వమేదో యొక రూపమున నుండెనా? లేదా అది దేవుని యవిచ్ఛేద్యసంకల్ప మన్నచో మన మన్నియు శాస్త్రచర్చలన్నిటిని గట్టిపెట్టుటే మంచిదగును దేవునిసంకల్పమునకనుకూలముగానే సృష్టిలోని పదార్థములన్నియు వర్తించుచున్నవన్నచో, వానికి దేవుఁడు భిన్నగుణముల నేల యిచ్చెను? మార్చుకొనుటకు వీలులేని ప్రత్యేకలక్షణముల నేల భిన్నపదార్థములు కలిగియున్నవి? దేవుని సంకల్పమైనచో జలమే కాల్చి, అగ్నియే చల్లదనము నీయరాదా? నిజముగా, భిన్నపదార్థములు తమ స్వభావముల కనుగుణముగాఁ గొన్ని ప్రత్యేకలక్షణములనుగలిగి, యీ లక్షణములు నశించినచో, నా పదార్థములును, నాశముగురికి నున్నవి లోకమందున్న ప్రతివస్తువున కొక కారకుఁ డుండు టవసరమని చెప్పుచో కారకున కింకొక కారకుఁడు నాతనికి వ తొక కారకుఁడు నిట్లనంతకారకత్వము వ్యర్థవాదమునకుఁ దీసికొని పోవును ఈ వ్యర్థవాదమునుండి బయల్పడు మార్గమొక స్వయంస్థితి గల దేవుఁడున్నాఁడనియు, సర్వము నాతనివలననే వచ్చెననియు నమ్ముటే నిత్యమై స్వయంప్రకాశముగల యొక సత్పదార్థ మున్నదను టకు వీలైనచో, నట్టి సత్పదార్థము లనేకము లున్నవనుట కేమి యభ్యంతరమున్నదని జైనతత్త్వవేత్త ప్రశ్నించును నిత్యవస్తు లనేకము లను సిద్ధాంతముతో నాతఁడు బయలుదేఱి, యా వస్తువుల యాత్మ ప్రకర్షావసరముచే లోకప్రదర్శన మేర్పడినది మానసికములు, పదార్థజాతములునయిన రెండువస్తువులతో జగమంతయు తన స్వభావము చేతనే అనంతసంఖ్యాకములైన పరిణామగుణములతో నిత్యమై అద్యంతరహితమై వర్తించుచున్నదని చెప్పెను, ఇట్టి ప్రపంచ వ్యాపారమున కే భగవంతుని సహాయసంపత్తియు జోక్యము నవసరము లేదు కాల, స్వభావనియతి, కర్మ, ఉద్యమములను పంచావస్థల సహకారముచే విశ్వమందలి వైవిధ్యములు, భేదములు నేర్పడినవి విత్తులో మహావృక్షమగుటకు వలయు శక్తులన్నియు నుండునుగాని, యట్టి వృక్షము గాఁ బెరుగుట కనుకూల ఋతుసాహాయ్యము, ప్రకృతి వాతావరణము,

సుక్షేత్రమందు నాటుట మున్నగునవి ముఖ్యావసరములు ఎట్టివృక్ష మునియించి పెరుగవలెనో వి త్తే నిర్ణయించును

ప్రపంచమునుండి వేఱై న యొక ఈశ్వరుఁడు లేఁడు గాని, లోకములోని కొన్ని పదార్థములే సక్రమాభివృద్ధిగాంచినచో దైవత్వ మందఁగలవు వారే అర్హతులు అనఁగా సర్వదోషములను బరిహరించి, సర్వజ్ఞులై న జ్ఞానచక్రవర్తులు సృష్టికర్తగల దేవుఁ డొకఁడు లేకున్నను, ప్రతిజీవియుఁ బరిపూర్ణ జ్ఞానసిద్ధుఁడై నప్పుడు పరమాత్మ యగును ౧ మానవాత్మయందు నిగూఢమైయున్న పూర్ణశక్తియొక్క యుత్కృష్ట మము, మున్నతము పూర్ణమునై న ప్రదర్శనమే భగవంతుఁడు పరిపూర్ణ సిద్ధులందఱు దైవతులయ్యెదరు, సములే వారిలో భేదములు లేవు

సరిగా నాలోచించినచో జైనమతమునలో భక్తికి స్థానము లేదు సర్వులలో నిష్పక్షత్వమే ఎలయినది ఆపోగ్నిలో నిబికారమోహము దిబాంపఁబడవలెను తర్కమునంగీకరింపకున్నను, దుర్బలమానసులు, తీర్థంకరులను దైవభావముతో నారాధింపవలసి వచ్చినది గృహస్థులై న వారు, వారి వైతికముతావసరముల కనుగుణమైన తత్త్వమును, మతా మస్థాపనపద్ధతినిఁ గోరిరి జైనమతము ఒక్కదేశమును దాటి, యితర ప్రదేశములకు వ్యాపించినపుడచటి గ్రాజనీకముయొక్క మతాభిరుచుల కనుగుణమైన సంర్పత్కిక విశ్వాసముల నిర్మింపవలసిన యవసర మతి త్వరితముగా వచ్చినది లేకున్న నితర దేవతోపాసకులను జైనమతము లోనికిఁ జేర్చుటకు సాధ్యముకాదు కృష్ణుని దైవముగా నమ్మిన శాఖవారు జైనమతావలంబకులై నప్పుడు దిరుపది రెండవ తీర్థంకరుఁడగు "అరిష్ట నేమి" కిని కృష్ణునికిని సంబంధము కలిపిరి హాండువుల దేవతలు పెక్కుమంది జైనమతమునఁ బ్రవేశమును గాంచినారు నేఁడు జైన మతము శాఖలుగాఁ జీలిపోయి, జైనవైష్ణవులు జైనశైవులు మున్నగు వర్గము లేర్పడియున్నవి

ఆర్జించిన పుణ్యరాశి విశేషముచే స్వర్గలోకమున మానవాత్మ యొక దేవతాస్వరూపమును దాల్చియుండు టొక ఫలితము పుణ్యక్షీణమైన

---

౧ బోమ్బ అబ్జొండరు ఒ డిటుఎ దేఁవబాఁద్ధాంతము దేశ ప కాలఱ దేఎం వాల్యుము ౨ గుటలు ౩౬౬ ౩౬౭

వెంటనే ఆ రూపముబోవును దేవతలును మనుష్యులు, పశువులవలెనే సదేహులు తారతమ్య మవస్థామాత్రభేదమె, దేవతాశరీరము విశేష లావణ్యము, శక్తిగలిగి యుండుటకుఁ గారణ మా యాత్మ పూర్వజన్మమున నొనర్చిన సుకృతఫలమె ముక్తజీవులు దేవతల కతీతులు వారికిఁ బునరావృత్తి లేదు వారికి లోకముతో నెట్టి సంబంధమును లేదు, లోకము వారి నాకర్షింపఁజాలదు తాము బహుప్రయాసలకోర్చి నిర్వాణ శిఖరమున కెక్కివచ్చిన క్లేశతమము దుర్గమమునైన మార్గమునఁ బయ నింపలేక చీకాకుపడుచున్న యాత్రికులను వారు చూడరు, వారి కే సాయమును నొసఁగరు సుప్రసిద్ధులైన జైన తీర్థంకరులకుఁ బ్రార్థన లర్పించినచో, వారు దుఃఖపరివర్తనములతోఁ గూడిన ప్రపంచమును విసర్జించి, పూర్ణసిద్ధిపొంది యుండుటచేతను, లోకములో జరుగు విషయములయెడ వారు పూర్ణౌదాసీన్యమును వహించి, లేశమాత్రము వికారము పొందనివారగుట చేతను, మన ప్రార్థనములకు వారినుండి సమాధానము లెన్నఁడును రావు కాని మనకు వలయు శిక్షణమును గల్పించి, కాపాడుటకు దేవతలున్నారు [1] వారు మన మొఱలాలకించి, వరములు ప్రసాదింతురు జినులైనవారికి మనము చేయవలసిన ఉత్తమ ప్రార్థనము వారు చెప్పనరీతిని నడచుకొనుటే, తీర్థంకరులయెడ భక్తి కాదు వలయునది, ఆత్మజ్ఞానసంపాదనముచే మోక్షమును బొంద వలెను [2] జినునిగూర్చి చేయు ధ్యానస్తోత్రములవలన మన యాత్మను జారవిడిచిన భారమగుదుము జైనులమత మతి ప్రసన్నమైనదగుటచే నందు దేవుని అవ్యాజకటాక్షమునకుఁ గాని, తప్పులను మన్నించు విధానమునకుఁ గాని తావులేనిదగుటచేఁ బ్రజాసామాన్యమున కీమతమం దాదరణ కలుగలేదు అందుచే ననేక విషయములలో జనాభిరుచి ననుసరించి నియమములు మార్పు చేయవలసివచ్చెను

౧౧

నిర్వాణము

నిర్వాణ మనగా నాత్మ శూన్యప్రవేశముచే నాశమగుట కాదు తుది లేని యానందరాజ్య ప్రవేశముచే నిత్యత్వముగాంచుట అది విదేహస్థితి

౧ శాసనాధిష్ఠానదేవతాః ౨ ఎం సా స ౧౪౬

గాని, స్థితిరాహిత్యముగాదు ముక్తజీవి, వికారశూన్యుఁడై నిర్లిప్తుఁడై, లోకమునఁ బరిభ్రమించుచున్న తోడిజీవులయెడ దయచూపుట కాని వారికి సాయమొనర్చుటకాని చేయుట కిచ్చగింపఁడని యిదివఱకే చెప్పియున్నాము "ముక్తజీవి, పొడుగుకాదు, పొట్టికాదు, నలుపు, నీలము కాదు, చేదు కాదు, కారము కాదు శీతము నుష్ణము కాదు అశరీరియై, జన్మరహితుఁడై అతఁడు చూచును, తెలియును — ఆ స్థితిని వర్ణించుట కుపమానములు లేవు అట్టిజీవికి రూపము లేదు, సర్వావస్థాతీతుని యవస్థ నేమని చెప్పవచ్చును "1 సిద్ధావస్థ, సంసార పరంపరల కారణము కాని ఫలితము గాని కాదు అది సర్వకారణా తీతము 2 కారణనియమమున కాతఁడు వశుఁడుగాఁడు "సామాన్య దృష్టిలోఁ బూర్ణవిశ్వాసజ్ఞానప్రవర్తనములు మోక్షకారణములని తోఁచుఁ గుము, కాని నిజముగా నీ మూఁడు గుణములు గల యాత్మయే మోక్ష కారణము "3 ముక్తజీవినిగూర్చి మనమేమియు నిశ్చయముగాఁ జెప్పఁజాలము మఱియు సరిగాఁజెప్పవలయుచో, ముక్తజీవు లనేకము లనియు మన మెఱుఁగఁజాలము సిద్ధావస్థ నిష్క్రియాత్మకముగా వర్ణింపఁబడినది ముక్తజీవికిఁ గర్మలు కాంక్షలును లేనియు, నచట శుద్ధ నైశ్చల్యముండుననియు అది పరివర్తనముకాని అంతముకాని లేని విశ్రాంతియనియు వచింపఁబడినది గతకర్మశక్తియంతయు నశించినది, జీవి యున్నదికాని, పునర్జన్మము మాత్రము లేదు, అనుచితమైనను, ముక్తస్థితి అనంతచైతన్యమనియు, శుద్ధజ్ఞానమనియు, పూర్ణస్వాతంత్ర్య మనియు, శాశ్వతానందమనియుఁ గూడ వర్ణింపఁబడినది 4 దర్శన జ్ఞానము లింద్రియలక్షణములు గాక, జీవలక్షణములగుటచే సిద్ధావస్థలో జీవి దర్శించుట, తెలియుటఁ గలిగియుండును ముక్తజీవి కారంభ మున్నది కాని యంతము లేదు, బద్ధజీవి కారంభము లేదు, కాని యంతమున్నది సిద్ధావస్థ ముక్తజీవులందఱకు సమానపదవి యగుటచే వారన్యోన్య ప్రవేశసంబంధములచే నానందింతురు ముక్తజీవియాత్మ పదార్థమున కొక వైలక్షణ్యమున్నది, దాని శక్తిచే నొకే యాత్మ యందు ననంత జీవకోటి స్థలాభావము లేకుండ నుండ వచ్చును కాని ముక్త జీవి

1 యస్ బి ఇ 22 పుట 212 2 ఎం స హి 36 3 ద్రవ్య సంగ్రహము 39 40 4 ఎం స హి 37

కొనవాలుగా రెండు లక్షణములున్నవి, తుదిజన్మ రూపవ సనయుఁ బూర్వజ్ఞానమును ఇరువదినల్గురు తీర్థంకరులలో నీ సిద్ధలక్షణములు పూర్ణతమపరిమాణములో గోచరించును

లోకములోక మధ్యభాగమున మానవుని యుదరమువలె నున్నది ఊర్ధ్వమున సిద్ధశీలమున్నది, అనగా శీర్షముండుచోటు ఈ సిద్ధశీలము సిద్ధుల నివాసము ఇది విశ్వజ్ఞానచక్షువు అందుచే మోక్షమనఁగా ననంతమగు నూర్ధ్వగమనము ౧ ముక్తి లభింపఁ గానే జీవి, యూర్ధ్వముఖమై పయనించుటకుఁ గారణము పూర్వకర్మఫలవేగము ౨ లోకమునకు బంధించియుంచిన విషయ ౩ పాశములు తెగిపోవుటయు,౪ నూర్ధ్వగమనమే సహజాత్మ లక్షణ మగుటయునై యున్నవి ౫

౧౨

తుది నుడువు

ప్రపంచవస్తువుల వ్యావహారిక వర్గీకరణమునుండి, జీవుల యనేకత్వమును జైనతత్త్వము నిర్ణయింపఁజూచును తర్కమునందు, మనమిదివఱలోఁ జూచినట్లుగా, జ్ఞానముయొక్క సంబంధావస్థపై నాధారపడినది కాని, లోకవస్తుసంబంధములు స్థిరములు, స్వతంత్రములు కావు ఎలన, నవి మన భావముల ఫలితములు మఱియు, సత్యము జ్ఞానము నొకటే యగుటవలన లభించునది అద్వైతము కాని ద్వైతము కాని యనేకత్వము కాని కాదు నిజమునకు జైనతత్త్వము నిర్ణయించిన

౧ నిత్యోర్ధ్వ మనమ్ ముక్తిః
పూర్వప్రయోగాత్
౨ అసంగత్వాత్
౩ బంధచ్ఛేదాత్

* తథా గతిపరిణామాత్ చూ ఉమాస్వాతి తత్త్వార్థ సూత్రములు ౧౦ అ ౬ సిద్ధజీవు లైదు రకములు (౧) శరీరులైయుండి జైనమతము బోధించిన తీర్థంకరులు (౨) సిద్ధులు మోక్షము పొందుటకుఁ బ్రదేహపతనమున కెదురు చూచుచుండువారు (౩) ఆచార్యులు లేక మఠాధిపతులు (౪) ఉపాధ్యాయులు లేక బ్రాహ్మణులు (౫) మిగిలిన వారు సాధువులు (ద్రవ్య సంగ్రహము ౪౦ ౫౪)

యనేకత్వముతోఁగూడిన లోకమొక్క బాహ్యాలిక దృక్పథదర్శనమే కాని, సత్యజగత్తు కాఁజాలదు

లైబ్నిజ్ తత్త్వవేత్త లోకమంతయును మోనాడ్లతో నిండియున్నదని చెప్పనరీతినే, జైనులు లోకమంతయు జీవులతోఁ గిక్కిరిసియున్నదని చెప్పుదురు "అతిసూక్ష్మాణువునందు ననంత జీవకోటి యిమిడియున్నది ప్రత్యణువును జీవసమూహముతో నిండియున్నదనియో,, మీనకోటితో నిండియున్న కాసారమనియో చెప్పవచ్చును అంతే కాదు ప్రతివృక్షశాఖయుఁ బ్రతిజంతువర్గములోని ప్రాణియుఁ, బ్రతిద్రవపదార్థబిందువును, తిరిగి జీవపూర్ణమైన హ్రదమనియో వనమనియో చెప్పవచ్చును వనమునకు వృక్షములకును మధ్యభాగమందును మీనములకు నీటికిని మధ్యమందును గల భూమి, వాయువులలో వృక్షములు కాని మీనములు కాని లేకున్నను నిజముగాఁ గంటికి గోచరింపనంత సూక్ష్మాకారములలో వృక్షమత్స్యము లంతట నిండియున్నవి ఈ విధముగా లోకములలో నిస్సారమైనది, నిరుపయోగమైనది, మృతప్రాయమైనది అప్రకమమైనదియు నేదియు లేదు, దూరమునుండి మనమొక మత్స్యములతో నుండిన వాపమును జూచినచో నందస్పష్టమైన నీటికదలికయే కని యంచి మీనముల స్పష్టాకృతులు గోచరింపని విధమునసే లోకమంతయు బాహ్యదృష్టికి స్పష్టముగా గాన్పించునే కాని నిజముగా లేశమాత్రమైన జీవరహిత ప్రదేశముండులేదు " జైనతత్త్వమునకు లైబ్నిజ్ మోనాడ్సిద్ధాంతమునకు, బెర్గ్సన్ సృజనాత్మక పరిణామ సిద్ధాంతములతో నధిక సామ్యములున్నవి ౧

చైతన్యము గల ప్రతివస్తువు జీవమే బెర్గ్సన్ యొక్క చేతన పదార్థమున కిది సరిపోవును అది అనుభవముతోఁ గూడిన యొక కర్తయైన కారణమున లైబ్నిజు మోనాడు వంటిదే ఏ జడ పదార్థవాదము జీవకారణమును నిరూపింపఁజాలదు జైనమతము పరిణతి లేని తాత్త్వికనిర్ణయములు చేయు యుగమునకుఁ జెందినదగుటచే, జీవునికి

---

౧ అదిలో జైనమత మొక [illegible] స్వమై ప్రాతికశాస్త్రముగా నుండినను తరువాతి జైనతత్త్వజ్ఞులు దానిని సమర్థింప వీలైన ప్రమాణములతోఁ గూడి తత్త్వముగా వృద్ధిచేసిరి

ఆత్మకును ఆ జీవునికి జడపదార్థమునకును గల భేదమువలన స్పష్టమగు చును గలిగియుండలేదు స్థితిగల వస్తువులలో జీవ మొక విధమైన వస్తువు పదార్థసాంగత్యము నుండి విడిపడిన జీవాత్మ యని చెప్పబడెను పదార్థభోగరహితమైన శుద్ధచైతన్యమే ఆత్మ దానికి బాహ్య రూపము లేదు అత్యుత్తమాత్మ పరిపూర్ణతనాశ్రయించిన పరిశుద్ధజీవము రూపరహితమై యున్నది పుద్గలము ప్రకృతిస్వరూపమేగాని కేవల జడపదార్థముగాదు అదియు సచైతన్యమే ఆత్మ చేతనాత్మక జీవము పదార్థము చేతనాగు ననాత్మ ఇది బెర్గ్సన్ చెప్పు అవకాశము, లైబ్నిజ్ చెప్పిన ప్రకృతిపదిక పదార్థము అమిశ్రితమైన పుద్గలము శుద్ధాత్మభావ వ్యతిరేక వస్తువు అది కేవల భిన్న రూపమే, అందుచే జైనతత్వము ననుసరించి, యసత్యమైనది జీవము, రెంటియొక్క మిశ్రమరూపము అది అద్వంద్వము కాదని ౧ పదార్థముతో నిండిన యాత్మచే బద్ధమైయుండు జీవి సంసారమునబడియున్న జీవులన్నియు నీ వ్యతిరేకపదార్థాంశమును గలిగియున్నవి ఆత్మ లేక శుద్ధచైతన్యము, కేవల జడపదార్థము నీరెండి మిశ్రమమైన జీవము నీ మూడును మూలపదార్థములని నమ్మెను. మొదటి రెండును ద్వంద్వగోచరములౌవు పుద్గల స్కంధమునకుగూడ చేతనాంశ కలదు కావున నిరంజీవులవలె నదియు నొక జీవము జైనుల జీవాజీవములు ఆత్మయొక్కయు పదార్థముయొక్కయు వ్యావహారికరూపములు కావు రెంటియొక్క సంయోగముచే జనించినవి పుద్గలమందు ఆత్మస్పర్శ యున్నది, జీవమందు దర్శనము ప్రముఖమై యున్నది జీవాజీవములు ఆత్మానాత్మలని చెప్పుటకు పదముల సమర్థముగా నుపయోగించిరి విశ్రాంతియే కారణము నిర్మలమైన శాత్మానాత్మలు పరిణామములు అవి పరస్పరసంబంధము లేనివి జీవములో ననాత్మ ప్రబలముగా నున్నది, అజీవము ననాత్మ యధికముగా నున్నది పూర్ణసత్పదార్థములో నీ రెండును చెందుకొనియుండు గల భావములు

బాహ్యదృష్టికి ప్రపంచము జీవసముదాయము ప్రతిజీవియు రూపముగల వ్యక్తిత్వం, సమ్మిశ్రమమునై యున్నది

౧ చూడు అవుట్లైన్సు ఆఫ్ జైనిజము పుట ౭౭

అనేకములో నేకము నొకటిలో ననేకము నైనది రెంటి సంబంధమనాది యైనది సంసారజగమున నీ రెండు విడిగా నుండవు ఒకటి నంటి పట్టుకొనియున్న యదార్థవిధానమే సర్వజీవులకుఁ బరమ లక్ష్యము చైతన్యము గల కేంద్రము లన్నియు జీవములే ప్రపంచమునందాత్మయుఁ, బదార్థమును, ద్రష్టయు దృశ్యము, నెల్లప్పుడు కలిసియే యుండునని చెప్పఁబడెను మానవానుభవమంతయు నీ రెంటిలో నొకదాని నొకటి లోఁబఱచుకొనవలెనని చేయుచున్న పోరాటముతో నిండియున్నది జీవునందుఁగల ఆత్మాంశ కూర్ధ్వగతియుఁ బదార్థాంశకధోగతియు సహజములని చెప్పుట విచిత్రమైన భావము మనుష్యదేహములో నున్న జీవి, పదార్థభావ మధికమగుటచే నీ భూలోక జన్మమునే పొందుచుండును

అనాత్మపదార్థ మాత్మపదార్థముపైఁ బొందు నధికార తారతమ్యముల ననుసరించి, జీవతారతమ్యము లేర్పడినవి అత్యుత్తమములైన దైవదశలలో, దేవతలనుండి, సిద్ధాత్ములనబడును గలవారిలో ననాత్మపై నాత్మపొందిన అధికారశక్తి యధికతరమై యుండుటయు, ననాత్మప్రభావ మధఃస్థితిలో నుండుటయు గుర్తింపఁదగినవి అత్యంతాధమదశలలో ననాత్మప్రభావ మత్యధికమై యుండుటచే వస్తుసంబంధములు కేవలబాహ్యములై యుండును జడపదార్థదశనుండి వృక్షపశ్వాదులవఱకున్నతిచెందిన దశలో నాత్మశక్తి యధికముగాను, అనాత్మశక్తి యల్పముగాను బ్రదర్శితమగుచుండును ఈ జీవుల కొక యేకత్వము, నసాంకర్యస్థితి యుండుటచే వ్యక్తిత్వములను గలిగియున్నవి గణమును వర్తమానవర్తనములోఁ గలుపుకొని జీవులు వర్తించును దేవతాస్థితి మనకు లభించునపుడు మనలో ననాత్మశక్తి యత్యల్పమైపోవును జీవితానందప దేవతాసకృతౌన్నత్యము గలిగియుండును లోహములకు దేవతలకు మధ్యమందుండు జీవదశలన్నిటిలో నాత్మానాత్మసంఘర్షణము తప్పదు శుద్ధాత్మయందును, శుద్ధపదార్థమందును, ఆత్మయు ననాత్మయు నిస్పంకరముగ నుండును మన వ్యవహారములా నట్టి దదృశ్యము ఈ పద్ధతి ననుసరించి జీవానేకత్వము, తత్త్వము నిర్ణయింపఁగల పరమసత్య మని యంగీకరింపఁగలమా? జీవులలో రెండు వేఱైన లక్షణములు పనిచేయు

చున్నదని చెప్పఁబడెను మనము చూచుచున్న జగము ఆత్మానాత్మల యొక్కయు, సదసత్తులయొక్కయు స్వరూపము. సత్, సత్యమైనది, అదియే యాత్మ, సర్వజ్ఞత్వము గలది. ఈ సర్వజ్ఞత్వమును మఱుఁగుపఱచి జీవుని బద్ధునిగాఁజేయుచున్నది అసత్తు. స్వస్వభావముచే, ననంతజ్ఞానప్రవాహముచే నాత్మ లోకమంతయు వ్యాపించియున్నది. కాని, జీవి యొకదేశమునకే బద్ధుఁడై, లోక మొక కేంద్రమునఁ బ్రతిఫలించునట్లందుఁ బ్రతిబింబించుచున్నది. ప్రత్యేకవ్యక్తిత్వమునకు నాధారభూతమైన దసత్తు. మమకార కాంక్షలు గల యొక ప్రత్యేకవ్యక్తినని జీవి తలపోయునట్లు చేయు నొక అనాత్మశక్తి. జ్ఞానసమృద్ధమైన ఆత్మయొక్క బాహ్యరూపము, మూలక ప్రపంచమునందొకస్థితి, అసద్రూపము. శరీరము జీవియొక్క అసంపూర్ణతను నిర్ణయించి ఆత్మనొకదృశ్యరథములో నుంచును. వివిధజీవులైన లోహ, వృక్ష, పశు, మనుజ, దేవతలలో భేదములు వాని వాని శరీరభేదములచేతనే కలిగినవి. అనగా నీ శరీరములలోని యాత్మ యొకటియైనను, వ్యతిరేకరూపమైన పదార్థము భిన్నవ్యక్తిత్వభ్రాంతినిఁ గలుగఁజేయుచున్నది. "జీవునియొక్క ప్రత్యేకత్వము వ్యక్తిత్వము మన వ్యవహారదృష్టిమాత్రస్థితి గలవి. నిజమునకు సర్వజీవరూప మేకైక చైతన్యమే"[1]. వ్యావహారికానుభవములో మన మింద్రియార్థములకు, జ్ఞానమునకు, ప్రాముఖ్యమిచ్చుటచే, ఏకమైన సత్పదార్థ మనేకత్వముగా గోచరించి యదియే సత్యమని భ్రాంతిని జనింపఁజేయును. జైనసిద్ధాంతమునందు మనము వ్యవహారదశాతీతమైన తార్కికదృష్టి యొసఁగు దృష్టిస్థితికిఁ బోవలెను. దృష్టి అవిచ్ఛిన్నమైన స్థితిగలది. విశ్వమంతయు దాని కొఱకే యున్నది[2]. అట్టి దృష్టినే మనము మన సమాలోచనముచే నొక మానసిక జీవిగాఁ దలఁచి దాని కొక దేహము,

---

[1] ద్రవ్యసంగ్రహము 3 ౮

[2] పోల్సు బొసాంకే జ్ఞానవ్యాపారములలో నాత్మ సర్వవ్యాప యని ... యగా ... కరింపఁబడెను. ఆత్మ ... వ్యవహారపరిమితిని దాటి లోకమంతయు వ్యాపించి యితరాత్మానుభవములను గ్రహించి తన ప్రత్యేకతను పరిమిత శక్తిని మనము వ్యర్థించును (గిఫర్డు లెక్చరు, సెకండ్ సీరీస్ అ... ౨)

దేశము, కాలమును గల్పించి, మనవ్యవహారజ్ఞానము ననుసరించి యిది వేఱై న ప్రత్యేకజీవియనియు, నట్టి వనేకము లనియుఁ దలఁచు చున్నాము. దీనినే సుప్రసిద్ధములైన శంకరునిమాటలలోఁ జెప్పుకొన్న చో, జీవానేకత్వ మెంతవఱకు సత్యముగా గోచరించు ననఁగా, మనము ద్రష్ట నొక దృశ్యముగాఁ జేసి దాని లక్షణములను మనము వితర్కించుటకు వీలగునని తలఁచినంతసేపు నని చెప్పవచ్చును సత్ప్రజ్ఞానమార్గము ననుసరించు ద్రష్టకు మనవ్యవహారానుభవములోని భావములు, నూహ లచేఁ గల్పించిన దేహాదిరూపములను దొలఁగించి, దృశ్యముతోడి సర్వ సంబంధమును నిర్మూలించి, చూచినచో నిజముగా నొకే ద్రష్ట యుండె నని తెలియఁగలదు అట్టి భావశిఖరమున కధిరోహింప జైనమత మిచ్చ గింపలేదు అట్టి యాదర్శము వంక నది చూడలేదు ఈ మహోన్నత భావతత్త్వము సామాన్యదృష్టికి లభించుట కష్టమైన మాట నిజమని చెప్పవచ్చును మానవవిజ్ఞానమున వ్యావహారిక పారమార్థికసత్యముల మధ్యమం దొక యడ్డుగోడ నిలిచియున్నది మన సహజాల్పత్వముచే సత్యము నెఱుఁగుటకై ప్రత్యేకవిశ్వ మములు పరిశీలనముతో ఎయలుదేఱి వానియందలి మమకార పాశములనుండి విడిపడఁ బ అని వారమగు చున్నాము

జైనమతమైనను బూర్ణసత్పదార్థమొకటి యను సిద్ధాంతమును గూర్చి యాలోచించి దానికి వ్యతిరేకముగా వాదించెను "అందఱకు నొకటే యాత్మ యుండుటయే సత్యమైనచో నొకరికొకరినుండి బేదము తెలియకుండఁ బోవలసివచ్చుటయేకాక భిన్నానువవములను గలిగి యుండుట కవకాశమె లేకుండును బ్రాహ్మణ, క్షత్త్రియ వైశ్య, శూద్ర బేదము కాని, క్రిములకుఁ బక్షులకు సర్పములకు బేదముకాని లేకుండెడిది అందఱును మానవులు, దేవతలునై యుందురు, లోకములో దుర్మార్గులు, సదాచారపరులు నొక్కటే యగుదురు "౧ మానసిక దశలోఁగాని, వ్యవ హారరంగమునఁగాని యనేకత్వమును దిరస్కరింప నవసరము లేదు, వ్యవహారప్రపంచముననే కర్మఫలానుభవము సంభవించును మనస్సు

౧ సూత్రకృతాంగము ౨ అ ౬ ౪౮ ౫౧ చూడు ౧౪ ౧౧

దేహాద్యుపాధిబద్ధమైనప్పుడు జీవానేకత్వవాదమున కర్థమున్నది కాని మా ప్రశ్నయేమనగా, నీ యుపాధిబద్ధమైన యల్పజీవియే పరమసత్య స్వరూపమా యని? జీవియొక్క పరిమితత్వమే శాశ్వతసత్యమై, నిర్మూలింపరానిదైనచో, నప్పుడు జీవనానాత్వము సత్యమే కాని జైనులు బాహ్యబంధనములు జీవముయొక్క మూలతత్త్వమున లేని కారణమునం దాత్కాలికము లనియు సిద్ధాత్మనియందవి పూర్ణముగా నశించుననియు నంగీకరింతురు అట్టి సందర్భములోం దాత్కాలిక జీవానేకత్వము సత్యమనుట హేతువిరుద్ధము తత్త్వవిచారణమునందు ఏకగ్రీవముగా నంగీకరించిన ప్రమాణ మేమనగా, మొదటం జివర నేది లేదో యది వర్తమానము నందుండుటయు నబద్ధమనునది ౧ అనేకత్వము తాత్కాలికమును, వ్యావహారికస్థితిగలదే కాని పరము సత్యము కాదు

ఇంద్రియాతీతమైన సిద్ధావస్థయందు భేద మున్నదో లేదో తెలియుటకు మన కవకాశము లేని కారణమున, వ్యవహారదశయందు మనకు గోచరించు జీవానేకత్వ సిద్ధాంతమును సమర్థించుటకు మేము సుముఖులము గాము ప్రత్యేకవ్యక్తిత్వము గలిగి, దేహాద్యుపాధుల చేతను ప్రకృతిగుణములచేతను బద్ధమైయున్న జీవమునకు మోక్షానంతర కాలముండుట సమర్థింపం దగిన విషయము గాదు జీవ ప్రత్యేక వ్యక్తిత్వము పాపమునకు దోషమునకు దారిచూపును ఈ ప్రత్యేకత్వము నశించుటే మోక్షము

లోకమునం బ్రవర్తించుచున్న రెండు శక్తులయొక్క సంబంధ స్వభావముపైం దాత్త్వికముగా నద్వైతమో ద్వైతమో యాధారపడి యుండును జైనులు పదార్థముల కారణనిర్ణయమునకు యత్నింపరు ప్రమాణనిర్ణయమునకుంగాని వాని పరమసత్యలక్షణములను ఋజువు చేయుటకుంగాని వారు పూనుకొనలేదు తన విలాసము ననుసరించి ప్రవర్తించు విశృంఖలనేతగా లోకాతీతుండైన దేవుం డొకం డున్నాండని జైను లంగీకరింపరు ప్రకృతి, ఆత్మ, దేవుండు నాకే వస్తువుయొక్క

౧ ఆదావంతే చ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా

భిన్నరూపములని జైనుల యభిప్రాయముగాఁ జెప్పుకొన్నచో వారి సిద్ధాంతము సపార్థము చేసిన వారము కాము పరిపూర్ణసిద్ధి పొందిన యాత్మ గాక వేఱు దేవుఁడు లేఁడు ఇంకొక విధముగా దేవుఁడున్నాఁడని యూహించు టాతని నొక పరిమితవ్యక్తి నొనర్చుటే యగును మానవుని మానస మితరులనుండి తన్ను వేఱుగాఁ జూచుకొని, పరిమితమైనదగును! పరిమితులు లేని మానస మొకదానిని మనము చేకూర్చుకొనిఁ గలిగినచోఁ దనస్వరూపమును సమగ్రముగాఁ దానే దర్శింపఁగల మానస మదియైనప్పుడు, ను నవానుభవములోని లోపము లన్నియు నప్పుడు తొలఁగిపోవును బాహ్యజ్ఞానము మానవుని యను భవము లోపలనే యున్నది పరిమితాకృతుల కతీతమైన స్థితికిఁ బొమ్మని చెప్పునదే యీ శక్తి సర్వమానసములకు నేకత్వమును ఘటించు జ్ఞానము మనల నతిమితములైన పరిస్థితులలో నున్న జీవమున కతీతమైన స్థితికిఁ దోడ్కొని పోఁగలదు దేశకాలములచే సంకుచితమైన మానసము నుండి, దేశకాలములకుఁ గారణభూతమైన యున్నత మానసము నొద్దకు మనము గమనింతుము నిత్యత్వము సొంత పదార్థమున గర్భితమైయున్నది అందుచేతనే, పరిమితజీవి అపరిమితత్వము నందుకొనుటకు నిత్యము పోరాటము సలుపుచు నట్టి స్థితి నెప్పు డందుకొనునో యప్పు డాపోరాటమును ముగించును అట్టి యాత్మశక్తికి వేరై యే జీవములు నుండుట కవకాశము లేదు

మన యనుభవములో నున్న వ్యవహారప్రపంచమున నిత్యము పరస్పరసంఘర్షణము కలిగియున్న పదార్థద్వయమునకుఁ గల సంబంధ మెట్టిది? అవి యొకే పూర్ణత్వములోని భేదములా? అవి పరస్పరమైత్రి గలిగి, పూర్ణత్వము యొక్క యభ్యుదయమునకే కృషిచేయుచున్నట్లు తోఁచుచున్నవి బాహ్యదృష్టి కవి పైరుద్ధము కలవానివలెే గోచరించు చున్నను, నిజముగా నవి స్వచ్ఛమైన యొక పూర్ణైకత్వమునందలి యంశములుగా సమన్వయమును జూపుచున్నవి ఇట్టి సత్యముల నుద్ఘాటించుటచే జైనతత్త్వమొకేముహూర్తములో సత్యము నానాత్వము కలదనియు నేకత్వము గలదనియుఁ గూడఁ జెప్పుచున్నది అట్టి దృష్టికిఁ గేవలాత్మ గాని, కేవలపదార్థము గాని లేదు ఈ రెండును

మన కల్పిత తర్కరూపములే సత్య మేకమైన యొక పూర్ణత్వము శుద్ధాత్మయు, శుద్ధపదార్థము దానినిగూర్చిన భావసంకల్పనములు అవి సత్పదార్థము యొక్క ద్వివిదరూపములు వ్యావహారికముగా వ్యతిరేకములు నిజముగా విడదీయరాని పూర్ణత్వాంశములు, సర్వ స్వరూపమైన యేకాత్మకశక్తి, అనేకమైన భిన్నరూపముల గోచరించు చున్నది ద్వంద్వములయొక్క పోరాటము భిన్నదశలలో బ్రవర్తించుచుఁ, పూర్ణత్వదర్శనముతో నది యుపశాంతమై పోవుచున్నది జైన తర్కము, మనోవ్యాపారమునే పరమప్రమాణముగా సంగీకరించినచో నట్టి మనస్సునకు దృశ్యమైన ప్రపంచస్వరూపమే పరమసత్యమని నిర్ణయించిన యెడల నప్పుడు సగుణ ప్రపంచికతత్త్వము దాని ఫలితముగా లభించును ఒక శుద్ధచైతన్యము పూర్ణత్వము, తనకు వ్యతిరేకి మెదియును లేని నిష్క్రియాత్మకమైన శక్తిస్వరూపము స్థాణురూపమైన యీశ్వరత్వము శూన్యత్వతుల్యమైనదే అద్వైతముగా జైనమత మాత్మ తన పదార్థబంధముల నన్నిటిని దెగద్రెంచుకొని పూర్ణస్వాతంత్ర్యముతో నూర్ధ్వగమనము చేయుశక్తి కలిగియున్నదని చెప్పుచున్నది సిద్ధాత్ముల పూర్ణావస్థ తర్కబుద్ధికగోచరమని కుమారిలుఁడు ఖండించి యున్నాఁడు 'పూర్ణజ్ఞానమూర్తి మన యింద్రియదృష్టికి గోచరము గాని పుడు అతని సత్యస్వరూప మనుమానముచేనైనఁ దెలియశక్యము గాదు"1 జైనులు 'ఆత్మ యొక్క సహజపూర్ణత్వము సంగీకరించి, అవరోధములను దొలఁగించినచో నది గర్పింపఁబడునని చెప్పిరి ఆత్మకు స్వతస్సిద్ధమైన సర్వమును గ్రహింపఁగల శక్తి యున్నదనియు నట్టి శక్తి నావిష్కరించు సాధనోపాయము లున్నవనియుఁ గుమారిలుఁడు సంగీకరించును జైనమతమందలి యీ భాగమును మన ముద్ఘాటించి, మఱియు "కేవలి" యొక్క అతీంద్రియజ్ఞానమున్న దను మాట మఱి పర యట్టి జ్ఞానము మానవక జ్ఞానమున కతీతమైనదని యొఱిఁగినచో, నప్పుడు పూర్ణమై అపరిమేయమైన అద్వైతతత్త్వము మనకు లభించుట యేకాక సత్యమునకు శూన్యమునకును మధ్యేమార్గము నంగీకారము చేయుచున్న తాత్కాలిక వస్తుప్రపంచనమంతయు నసత్యమని భావింపవలసివచ్చును ఆత్మయొక్క పరమసత్యస్వరూపస్థితిని మనము విడిచి

1 సర్వదర్శన సంగ్రహము పుట ౦౯

పెట్టినయెడల, నప్పుడు ప్రపంచమే సత్యమని చెప్పుకొనవచ్చును లేదా ఆత్మస్వస్వరూపమును మనము గుర్తింతుమా అప్పు డనాత్మరూపమైన దంతయుం బూర్ణసత్యము గాదనియు, నది సత్స్వరూపము యొక్క చాయామాత్రమే యనియు నది జ్ఞానదృష్టితోఁ జూచి దెలిసికొనఁ దగినదనియు మనకు బోధపడును అప్పుడు ప్రపంచ మనాత్మశక్తిచే దృశ్యమానమగుచున్న తాత్కాలిక స్వరూపమని తెలియును ఈ పద్ధతిలో శంకరుఁడు చెప్పిన స్వచ్ఛాద్వైతము మనకు సిద్ధించును తత్త్వధ్యానమున మధ్యేమార్గమున నాగిపోవుటవలననే జైనుల జీవ నానాత్వ సత్యత్వ సిద్ధాంతమునకు కవకాశము కలిగినదని మాత్రము చెప్పవచ్చును

పరిశీలిత గ్రంథములు

౧ యస్ బి ఇ వాల్యుములు ౨౨ ౫౫

౨ జాకోబి-ఇ ఆర్ ఇ వాల్యుము ౭ నందు జైనమతమును గూర్చియు, జైనుల అనువాదమును గూర్చియు రచించిన వ్యాసములు

౩ ఉమాస్వాతి తత్త్వార్థసూత్రములు (జైనుల పవిత్రగ్రంథములు)

౪ నేమిచంద్రుఁడు -ద్రవ్యసంగ్రహము (జైనుల పవిత్రగ్రంథములు)

౫ కుందకుందాచార్యుఁడు - పంచాస్తికాయ సమయసారము

(జైనుల పవిత్రగ్రంథములు)

౬ జైని —ఔట్లైన్సు ఆఫ్ జైనిజమ్

౭ స్టీవెన్సన్ సతి -ది హార్టు ఆఫ్ జైనిజమ్

౮ బరోడియా -జైనసారస్వత చరిత్ర

౯ యస్ డి యన్ అధ్యాయము ౩

—

భారతీయ తత్త్వశాస్త్రము

సప్తమాధ్యాయము

ప్రాచీనబౌద్ధమత ధర్మతత్త్వము

౧

ప్రాచీన బౌద్ధమతము

తత్త్వచరిత్రమందు, ప్రాచీనబౌద్ధమతము ప్రదర్శించినతత్త్వము పూర్ణస్వతంత్రములైన తత్త్వములలో నొకటై యున్నదని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును మూలభావములందుఁ, బ్రధానదృష్టియందు నీ బౌద్ధతత్త్వము పందొమ్మిదవ శతాబ్దియం దుచ్ఛదశనందిన ప్రకృతిశాస్త్రీయ విజ్ఞానముతోఁ జెప్పుకొనఁదగిన సామ్యములను గలిగియున్నది జర్మనీలోని షోపెన్హోయర్, హార్ట్మనుల అభినవనిరాశావాదము (Pessimism) ప్రాచీన బౌద్ధమతముయొక్క సంస్కరింపఁబడిన నూత్న రూపమే కొన్ని సమయములందు, జర్మనుల నిరాశాతత్త్వము, కలుషితమైన బౌద్ధమతమే యని చెప్పఁబడెను సత్పదార్థముయొక్క అనవరత క్రియాశీలసిద్ధాంతమును దీసికొన్నచో బెర్గ్సన్ తత్త్వజ్ఞుని 'సృజనాత్మక పరిణామతత్త్వము (Creative Evolutionism) యొక్క ఉదయమున కత్యద్భుతమైన యరుణోదయ మని చెప్పవలెను నేఁటి కాలమునఁ గర్మరంగమునఁ గల యవసరములకు సముచితమును, విశ్వాసమునకు శాస్త్రమునకుఁ గల పరస్పరవిరుద్ధ్యములఁ దొలగింప సమర్థమును నైన తత్త్వశాస్త్రమును పురాతన బౌద్ధమతము మన కిచ్చియున్నది అనంతరకాలమున భిన్నదశలలో బౌద్ధమతము పెంపొందిన భిన్నరూపములను, బౌద్ధమతస్థాపకాచార్యుఁడైన బుద్ధునిగూర్చి బయలుదేరిన పుక్కిటి పురాణములను గాథలను విడిచిపెట్టి ప్రాచీనబౌద్ధతత్త్వ ప్రధానసూత్రములనే మనము పరికించినచోఁ బై భావము స్పష్టమగును

౨

బౌద్ధ విజ్ఞానవికాసము

భరతభూమియందే బౌద్ధమతమునకు సహస్రాబ్దపరిణామము గలదు రైస్ డేవిడ్సు చెప్పినట్లు, "బౌద్ధమతమునకుఁ జెందిన ప్రతి గ్రంథమునందును శతాబ్దులు గడచినకొలఁదియు, బౌద్ధతత్త్వము కొలఁది భేదముల నెల్లప్పుడును బొందుచునే యున్నది" బుద్ధనిర్యాణానంతరము రెండవ శతాబ్ది నాఁటికే పందొమ్మిది రకముల బౌద్ధసిద్ధాంతములు లభించినవి[౧] భావముల సీమలో, జీవితమునఁగాఁ బరివర్తనము వికాసమంతయు నీ యొక్క శకమునకే చెందినదని వక్కాణించుట సాధ్యము కాదు ప్రాచీనబౌద్ధము హీనయాన మహాయానములు నీ యుగమునకుఁ జెందినవైనను, బౌద్ధచతుశ్శాఖలు మనలను యుగాంతరమునకుఁ దోడ్కొనిపోవును ఈ యుగమునాఁటి బౌద్ధమునుగూర్చి మేము రచించునప్పుడు వివిధశాఖలనుగూర్చియు స్మరింతుము ఏలన నీ యుగాంతమునాఁటి కీ శాఖలును బూర్ణపరిణతి నందినవి

౩

సారస్వతము

ప్రాచీనబౌద్ధమతాంశములకు మనము పిటకములపై నాధారపడవలసియున్నది పిటకములలోని భావములు పూర్తిగా బుద్ధుఁడుపదేశించినవైనను గాకున్నను, మనకు లభించిన సారస్వతములో నవియే బుద్ధోపదేశమున కత్యంత సన్నిహితములు భారతీయ ప్రాచీనబౌద్ధులు తమ మూలాచార్యుని యుపదేశములు, చేతలు నందు రచింపఁబడినవని నమ్ముదురు పిటకముల సంకలనము, రచనము జరిగిన నాఁటికి వ్యవహారమునందున్న బుద్ధోపదేశములు, బుద్ధునిఁగూర్చిన విశ్వాసములు నందుఁ గలవు మూఁడవ బౌద్ధసంఘ మహాసభ జరిగిన క్రీ పూ ౨౪౧ సంవత్సరము నాఁటి కీ గ్రంథ సంకలనము పూర్తియై యుండవచ్చును ప్రస్తుతము మనకు లభించిన బుద్ధోపదేశములో నివియే నిస్సంశయముగా నత్యంతప్రాచీన ప్రమాణగ్రంథములు

---

౧ రైస్ డేవిడ్సు జె ఆర్ ఎ యస్ ౧౮౯౧ బౌద్ధమతశాఖలు

అనంతరబౌద్ధసంప్రదాయముల ననుసరించి గౌతముని నిర్యాణా నంతరము కొలఁదికాలమునకే, అనఁగా జ్ఞానదీప మనిత్యత్వ మను మారుతాఘాతముచే నారిపోయినపుడు బుద్ధుని యుపదేశ సిద్ధాంతము లనుగూర్చి, అనుచరులలో భిన్నభావము లేర్పడినవి ఇట్టి భిన్నవాద ములను సమన్వయ మొనర్చుటకై, మగధకు సమీపముననున్న రాజ గృహ మందొక మహాసభ జరిగినది అనుచరవర్గ మంతయు సభలో నాసీనమై యుండఁగా సందఱలో నుత్తమపండితుఁడగు కాశ్యపుని, అభిధమ్మ పిటకములోని తత్త్వభావము చదువు మని కోరిరి నాఁటికిని బుద్ధుని శిష్యులలో నగ్రగణ్యుఁడు సజీవుఁడునైన "ఉపాలి"ని వినయ పిటకములోఁగల శిక్షాసూత్రములను శాసనములను జదువు మనిరి బుద్ధుఁడు తన ప్రచారనిమిత్తము సంచారము చేసిన దినములలోఁ జెప్పిన కథలు, నుపాఖ్యానములు గల సుత్తపిటకమును బుద్ధుని ప్రియశిష్యుఁడైన ఆనందుని జదువు మని కోరిరి చిరకాలమువఱకు బుద్ధుని యుపదేశము గురుశిష్య పారంపర్యముగా వచ్చినది సిలోను లోని వట్టగామణి రాజ్యకాలమున క్రీ పూ ౮౦ వ సంవత్సరము నాఁటికే అవి రచింపఁబడెను "త్రిపిటకమూలగ్రంథము దానిపై భాష్యము, పూర్వము జ్ఞానశేఖరులగు బౌద్ధభిక్షువులు జిహ్వామూలముననే అంగఁ జేయుచువచ్చిరి కాని తరువాతఁ బ్రజలు పరిశుద్ధ మతమునుండి పతితు లగుచున్నారని తెలిసి, బుద్ధుని పరిశుద్ధోపదేశములు నిలిచి యుండవలె నను నుద్దేశముతో భిక్షువులు గలిసి గ్రంథరూపమున లిఖించిరి "౧

---

౧ మహావంశము అ ౩౩

౨ (439) పంచపటా ములు నట్లు వ్రాసె —

(అ) దీఘనికాయము ౩౪ సుత్తములు గల దీర్ఘోపన్యాసములు ప్రత్యేక సూత్ర మొక్కొక్క సిద్ధాంతమును దెల్పును మొదటిది బ్రహ్మజాల సుత్తము రెండవది సామఞ్ఞఫలసుత్తము (తపస్సఫలితములు చెప్పును) అంబట్టసుత్తము వర్ణవిభాగ మును గూర్చి బుద్ధుని భావమును దెల్పును కూటదంతసుత్తము బ్రాహ్మణ బౌద్ధమత ముల భేదములను దెల్పును తేవిజ్జసుత్తము గ్రిదే మహానిదాన సుత్తము కార్య కారణ ధర్మమును నిర్వచించును బౌద్ధగృహస్థుల ధర్మములను దెల్పునది సిగాలోవాద సుత్తము బుద్ధుని యవసానదశా విశేషములను మహాపరినిబ్బాణసుత్తము దెల్పును

(ఆ) మజ్ఝిమనికాయము మధ్యమపరిమాణము ౧౫౨ ప్రసంగములు నుపన్యాసములు బౌద్ధమత విషయము ల న్నిటి గూర్చియుఁ దెల్పును

పాళిభాషలో పరిమాణగ్రంథములు మూడు వర్గములుగా నున్నవి (౧) సుత్త లేక కథలు (౨) వినయములు లేక శిక్షణములు (౩) అభిధమ్మ లేక సిద్ధాంతములు మొదట సుత్తపిటక మైదు భాగములుగా నికాయములని చెప్పబడును మొదట నాలుగు ప్రధానముగా బుద్ధుఁడు చెప్పిన యుపన్యాసములు, లేక ప్రసంగములు లేక సంభాషణములు అవి ప్రకటించు సిద్ధాంతములలో భేదములు లేవు (౧) ఈ సుత్తపిటకము సంతనుగూర్చి రైస్ డేవిడ్సు ఇట్లు వ్రాసినాఁడు సూక్ష్మమైన తాత్త్వికదృష్టియందు సోక్రెటీసు చేసినట్టి సంభాషణవిధానమునందు, దీక్షతోఁ గూడిన సమున్నత భావమునందు, నాటకమహోన్నత విజ్ఞానప్రదర్శన సాక్ష్యమునిచ్చు లక్షణమునందు నీ యుపదేశములు ప్లేటోతత్త్వవేత్త సంభాషణగ్రంథముల నెల్లప్పుడు జ్ఞాపకము చేయుచుండును ఈ గ్రంథము లాంగ్లములోని కనువాదమై బోధపడినవెనుక మనచరిత్ర తత్త్వశాస్త్రపారశాలలో గౌతమబుద్ధుని సంభాషణములు ప్లేటో సంభాషణములకిచ్చిన సమానస్థానమును పొందఁగలవని నిరాఘాటముగాఁ జెప్పవచ్చును " మరిసంస్థావిషయములను గూర్చియు నందలి సన్న్యాసివర్గమునకు గలయు లక్షణసూత్రములను గూర్చియుఁజెప్పు వినయ

---

(౧) సంయుత్తనికాయము సంస్కృతములు ప్రసిద్ధమైన ధమ్మచక్క పవత్తసుత్త మందున్నది [illegible] సూత్రమందుడు ఇది [illegible] నందున్నది

(౨) అంగుత్తరనికాయము ౧౧ ఆశ్వాసములలో ౨౩౦౦ సూత్రములు

(౩) ఖుద్దకనికాయము లఘుగ్రంథసంపుటి ౧౫ గ్రంథములు గలది

(౧) ఖుద్దకపాఠము (౨) ధమ్మపదము (౩) ఉదానము (౪) ఇతివుత్తకము (౫) సుత్తనిపాతము (౬) విమానవత్థు (౭) పెతవత్థు (౮) థేరగాథ (౯) థేరీగాథ (౧౦) జాతకము (౧౧) నిద్దేసము (౧౨) పటిసంభిదామగ్గము (౧౩) అవదానము (౧౪) బుద్ధవంశము (౧౫) చరియాపిటకము థేరగాథ థేరీగాథలు కవితామాధుర్యము [illegible] బుద్ధులు తాము పొందిన [illegible] పాడిన [illegible] బుద్ధుని పూర్వజన్మములు గాథలే జాతకములు ధమ్మపదము (దస్ [illegible] ౧౦) బౌద్ధమతప్రధానసిద్ధాంతములను గలిగియున్నది [illegible] లేని వారు ధమ్మపదము [illegible] తృప్తిపొందుదురు

పిఠకము మూఁడు ముఖ్య భాగములై నది అందు రెంటికిఁ బునర్వి భాగము జరిగినది (౧) సుత్తవిభంగము (అ) పారాజికము (అ) పాచిత్తియమునని రెండుగా విభజింపఁబడెను (౨) ఖండకము (అ) మహావగ్గము (అ) చుల్లవగ్గమునని రెండయ్యెను (౩) పరివారము మూఁడవది అభిధమ్మ పిఠకము, నీతిధర్మములను, సమయోచితముగా తత్త్వవిషయములనుగూర్చియు చెప్పును ఇది యేడు భాగములై నది (౧) ధమ్మసంగణి, క్రీ పూ నాల్గవశతాబ్ది యందు మొదటి యర్ధమునకో, మధ్యభాగమునకో చెందినదని చెప్పుదురు (౨) విభంగము (౩) కథా వత్తు (౪) పుగ్గలపణ్ణత్తి (౫) ధాతు (౬) యమకము (౭) పట్టానము ఇది పాళీభాషలోని ధర్మగ్రంథవిధానము అందలి సిద్ధాంతములను థేరవాదము లందురు కారణము మొదటి బౌద్ధసభలో దేరులు లేక పెద్దలచే నివి సంకలనము చేయఁబడినవి ౩

మిళింద పఞ్హా అనఁగా మిళిందరాజు ప్రశ్నములు ౪ పయా ము దేశమునందువలె నీ పాళీ ధర్మగ్రంథములఁ జేర్పఁబడెను ఒక బౌద్ధ దే కుఁడు, నిశిత తార్కికుఁడునై న నాగసేనునకును, నించుమించుగా క్రీ పూ ౧౨౫-౯౫ సంవత్సరములలో సింధుతీరము నేలిన, గ్రీకు రాజగు మిలాందరునకును జరిగిన సంభాషణము లివియై యున్నవి ఇది సిలోనుదేశములోఁ బరమ ప్రమాణగ్రంథముగా సువయోగింపఁబడు చున్నది క్రీస్తు శకారంభ కాలమున నొకప్పు డిది లిఖితమైనది ఈ గ్రంథమే బుద్ధోపదేశమునకు సరియైన సంగ్రహరూపమని నిశ్చయింప నక్కఱలేదు ఈ సంభాషణము బుద్ధ నిర్యాణానంతరము 800 సంవత్సర ములకు జరిగి, యనంతరకాలమున నెప్పుడో బౌద్ధమతశాఖగాఁ బ్రవర్తిల్లి నది రైస్ డేవిడ్సు ననుసరించి మిళిందరాజు ప్రశ్నములు "భారతీయ సాహిత్యమున నుత్తమ గద్యరచన యనియు, భాషాసౌష్ఠవము ననుస రించి యే దేశమందైనను నట్టి జాతిగ్రంథములలో నుత్తమమైన

౧ (చూడు పుట438) (౨) అభిధమ్మనగా సిద్ధాంతము

౩ చూడు ఓల్డెన్‌బెర్గు దీపవంశము పుట ౩౫

౪ యస్ బి ఇ వాల్యూము ౩౫ ౩౬

దనియుఁ జెప్పవచ్చును పాలీపిటకముల తరువాత నిదియే పూర్ణ
ప్రమాణ గ్రంథరాజమని బుద్ధఘోషు నభిప్రాయమై యున్నది ౧
పాలీపిటకముల భావములన్నియు బుద్ధుని యుపదేశములతో సరిపడి
నను, మిళిందరాజ ప్రశ్నములందు బౌద్ధధర్మ భావము కొంత విషయాం
తరత్వమును బొందినట్లు తోచును నాగసేనుఁడు, బుద్ధుఁడొక నాస్తిక
తత్త్వము నుపదేశించినట్లుగా, నాత్మ యీశ్వరుఁడు, ముక్తులకు భావి
దశయు లేవని వాదించినాఁడు నాగసేనుఁడు పూర్తిగా నుగ్రహేతు
వాదియై తార్కిక శాస్త్రవిధానము ననుసరించి, సత్యస్వరూపము మఱుఁ
గుఁబడేరి విశ్వాసపరులచే గల్పితములై యున్న కొన్ని దోషముల
నాతఁడు చీల్చి తుత్తునియ లొనర్చినాఁడు సత్యాన్వేషకుఁడైన వాఁ
డధమము సత్యవాదియైనఁ గావలయునని ఆలోచి, మానవకోటి యను
భవించుచున్న కష్ట దుఃఖ సాగరమును తరించుట కంథమత విశ్వాసము
నిరర్థకమని నిరసంచినాఁడు మనకుఁ గల సాక్ష్యము లసంపూర్ణము
లగుటచే ద్వైవాది విషయములనుగూర్చి బుద్ధుఁడు తీర్పులు చెప్ప
యుండఁడనియే యూహింపఁబగును బుద్ధుని మౌనము నపార్థము చేసి
నాగసేనుఁడు పూర్ణనాస్తికతను బట్టినాఁడు అతని దృష్టిలో నొక యభి
ప్రాయమునకు సాక్ష్యము చూపట్టకున్నచో నందు విశ్వాసమును, గౌరవ
మును విడిచిపెట్టుట కది తగిన హేతువే అసంపూర్ణ సాక్ష్యమువలన
నొక విషయమును నమ్ముట దోషమేకాక దండింపదగిన యపరాధము
బుద్ధుని దృష్టి నిశ్చయింప సాధ్యము కాని దానినిఁగూర్చి యే నిర్ణ
యము చేయకుండుటే అవివేకసాహసముతో ఖండించుట నాగసేనుని
తత్త్వము బుద్ధుని భావములను నిరంకుశ తర్కవాదముచే బెంపొం
దించి బోధింప యత్నించిన నాగసేనుఁ డందలి లోపముల నప్రయత్న
ముగాఁ బ్రదర్శించిన ఫలితమును బొందెను

బుద్ధఘోషుని విశుద్ధిమగ్గము బౌద్ధమతమునఁ జేరిన యొక
బ్రాహ్మణునిచే క్రీ పె ౪౦౦ సంవత్సరమున రచింపఁబడిన యనంతర
గ్రంథము ఇది పూర్వ బౌద్ధసిద్ధాంతమును వర్ణించి, హీనయాన మందలి
అర్హతాదర్శనమునుగూర్చి చెప్పను బుద్ధఘోషుఁడు మొదటి బౌద్ధ

౧ యస్ బి ఇ ౩౫ వా పుట ౧౬

భాష్యకారుఁడు ఈతని అట్ఠసాలిని ధమ్మసంగణిపై సమహాల్యమైన భాష్యము. బుద్ధఘోషు ననంతరము థేరవాదము విశేషముగా వ్యాప్తి నొందలేదు. తాత్త్వికముగాఁ గాకున్నను చారిత్రకముగా సుప్రసిద్ధి గాంచిన యితర పాళీగ్రంథములలో ముఖ్యములైనవి దీపవంశము (క్రీ వె ౪ వ శతాబ్దము) మహావంశము (క్రీ వె ౫ వ శతాబ్దము). ఈ గ్రంథావళి ప్రాచీన బౌద్ధమతవిషయమునకు, ముఖ్యముగాఁ థేరకథలు వానిపై సంపన్నదారు భాష్యములకుఁ జెందినది. మిళిందరాజ ప్రశ్నము గ్రంథము కొంతవఱకు నుపయోగింపఁబడును గాని పూర్ణ ప్రమాణముగాఁ గాదు. అనంతర గ్రంథభాగముల నుదాహరించినను పూర్వ బౌద్ధభావముల కనుగుణములైనట్టివే గ్రహింపఁబడినవి.

౪

బుద్ధుని జీవితవ్యక్తిత్వములు

ఉపనిషత్తులనుండి పూర్వబౌద్ధమునకుఁ బోవుట యనఁగా అనేకుల నూహలనుండి యేకైకవ్యక్తియొక్క భావముల కడకుఁ బోవుచుంటిమి. మన మాట ఉపనిషత్తులలో మన మొక వాతావరణమునుగూర్చి ఉద్బుద్ధులమై చింతనము నభ్యసించితిమి. బౌద్ధమతములో మనము సర్వవిజ్ఞాన మొక వ్యక్తిలో మూర్తీభవించుటఁ జూతుము. జ్ఞానము జీవితము కలిసి యీ వ్యక్తిపై మా నాఁటిప్రపంచముపై సద్భుత ప్రభావమును జూపినది. బుద్ధుని అపూర్వమహత్తరమైన జీవితము వ్యక్తిత్వము పూర్వ బౌద్ధవిజ్ఞానమునకుఁ బ్రధానకారణములైనవి. క్రీస్తునకాఱుశతాబ్దుల పూర్వము భారతవర్షములో, నాధ్యాత్మిక నిస్సంగత్వమునందును మహోన్నతలక్ష్యమునందును, మహోదార జీవితమునందును మానవకోటియెడ నఖండప్రేమయుందును, తనకుఁ బూర్వోత్తరచక్రవర్తులలో నెవ్వనికిని దీసిపోనట్టి శీలసంపదఁ గలిగి, జీవించిన రాజొకఁ డుండెనని తెలిసినచో నెవ్వఁడైనను ననల్పాశ్చర్యచకితుఁడు గాకుండ నుండఁజాలఁడు. బుద్ధుఁడు, అనఁగా జ్ఞానవంతుఁ డను నామమున సుప్రచారముఁడైన గౌతముఁడు తన శిష్యులకును దమ్మాలమున లోకమునకును సువిదితుఁడైనాఁడు[1]. అతఁడు క్రీ పూ ౫౬౭ న జన్మించెను

[1] బుద్ధుఁడన కర్తృ జ్ఞానమూర్తియను గౌరవపదము క్రీస్తువంటిది

అతని పేరు సిద్ధార్థుడనఁగా, లక్ష్యమును సాధించినవాఁడు అంత నామమున గౌతముఁడు తండ్రి శుద్ధోదనుఁడు తల్లి మాయాదేవి శాక్యరాజ్యమున కలఁ దొరసుఁడు, గౌతముఁడు పుట్టిన సప్తమదివసము ననే తల్లి మరణించుటచే నాతనిని, శుద్ధోదనుని రెండవ భార్య యగు మాయావతీదేవి, రాజధానినగరమైన కపిలవస్తునందుఁ బెంచినది అతఁడు సన్నిహితబంధువైన యశోధరను వివాహమాడె, రాహులుఁడను కుమారుని గనెను కుమారుఁడు తరువాత యంత్రికి శిష్యుఁ డయ్యెను బాల్య మలోనే లోకములోని తెలియుటకు సాధ్యము కాని, రహస్యము భారము నాతనిపైఁ మ ప్రభావమును జూపెవి జీవితముయొక్క క్షణభంగురత్వము అనిత్యత్వము నాతని నదికముగా బాధించినవి లజ్జానవశులై, పాపకర్మపరులై, మ భాంధకూపములఁ గుమిలిపోవు చున్న మానవుల దుర్ది నాతఁడు గ్రహించినాఁడు గౌతముఁడు బాటఁ జూచిన నాలుగు దృశ్యముల గాద-నరము వంగిపోయిన ముదుసలి వ్యాధార్తుఁడైన రోగి శిరోజములు పీకుకొని యేడ్చుచు జనులు బాయి చున్న శవము విచ్చు మెత్తు కొనుచున్న సాధువు-ఈ నాలుగు దృశ్య ములు నాతని కోమలహృదయమును గ్రుచ్చుకొనిపోయి లోకము దుఃఖ మయము మను సారమును సుపదేశించినవి అనూయింపరైన వారికి శైశవ కరోరతనుజూపి, ఉత్తమసాధకులైన వారికైనను, విఫలప్రయత్నుల నొనర్చునెట్టి, సృష్ట్యారంభమునుండి ప్రాణుల బాధించుచున్న ఎన్ని సమస్యాభారమూలని మృదుహృదయముపై హత్తుకొని మేల్కొల్పు టకుఁ దాను జూచిన దు ఖమయ ప్రదర్శనములు సరిపోయెను అతనిలో నే యినుమానమును లేని భావము అన్నియు గాఢములలోనికిఁ గదలి పోయి, యాతఁడు దిగ్భ్రాంతిచెందెను

౧ మరి ధరిగాక ర్నాశిలాం తుగ్గాత లోకదుః ఖములను గార్చి ఋషాదము జనించి ధ్యానించజేసినది మానవజాతి యనుభవించుచున్న దుఃఖము నిరాశ దుర్దశ న్ను నెల్ల ఎఱిఁగె నా యాత్మోద్ధరణ కర్తవ్యమును మరచుట జేసిన లోకము తో చూచినచో నా జీవితమంతయు మహా నిరర్థక లోక మరో దాదాత్మ్యము పొంది దుర్బలమై నా వకోమయొక్క బుద్ధిలాంద్ధిమియొక్క ఆ పల్లకొనిపోయిన మూచాంచి సద్ధుఁడనై వివేకమును గోల్పోయితి

డబ్లియు యస్ లిల్లీ పెస్ వ్యాప్తు లో ఆ దావారించెను చూ బహిదా ఋత్త్వాంతము లైన్ డేవిడ్స్ బుద్ధ-ంభాషణ ములు నా౨

ఇంద్రియవిషయముల వ్యర్థత్వమును స్పష్టముగా నెఱిఁగి, దేహాభిమానముతోఁగూడిన జీవితముయొక్క నైచ్యమునుండి మనవకోటికిఁ దరణోపాయమును జూపు కరుణాంతరంగముతో నాతఁడు తనరాజప్రాసాదసుఖమును పదవిని, భోగభాగ్యములను తృణప్రాయముగా విసర్జించి నిత్యవస్తుతత్త్వమును దెలియుటకై తపోనిరతుఁడయ్యెను. ఆ దినములలో, సత్యాన్వేషణపరాయణులైన వారశాంత్యసంతృప్తులకు గుఱియై, నిత్యసంచారము చేయు సన్న్యాసులై యుండెడివారు. జ్ఞానకాంక్షగలవాఁడు, తన యన్వేషణమున కారంభసూచకముగాఁ బ్రపంచభోగభాగ్యములను మొదట విడిచిపెట్టవలెను. పురాతన సంప్రదాయాభ్యాసము ననుసరించి గౌతముఁడు నిజగృహమును విడిచి సన్న్యాసులజీవితమును స్వీకరించెను. తన రాజపదవి నవలఁద్రోసి కాషాయవస్త్రమును ధరించి, శాంతిసౌఖ్యములకై యెదురుచూచుచున్న ప్రపంచములో వీధుల వెంబడి నుదరపోషణమునకై బిచ్చమెత్తుచుఁ దిరుగాడెను. బుద్ధుఁ డిట్టి సంసారత్యాగము నిరువదితొమ్మిదవయేటఁ జేసెను[1]. కొంతకాలమేకాంతవాసమున, నతివిచిత్రములైన భావప్రపంచముల విశృంఖలవిహార మొనర్చి, కొన్ని స్వయముగాఁ గల్పించుకొనిన తత్త్వనిర్ణయములచే నాత్మశాంతి బొంద యత్నించెను. కాని యెట్టి శాంతియు లభింపలేదు. నిశితతర్కవితర్కములు చిత్తశాంతి నొసఁగఁ జాలవు. శరీరమును కృశింపఁజేయు నుగ్రతపోపవాసములు రెండవ పద్ధతి. ఉరువేలపర్వతములలోనికి గౌతముఁ డేవురు సన్నిహితమిత్రులతోఁ బోయి, యేకాంతమున నచట నుపవాసాదికముతో గూడిన ఘోరాంతపశ్చర్యలఁ బూనుకొనెను. కాని యెట్టి శాంతిలేశము నాతఁడు చవిచూడఁజాలఁ డయ్యెను. తానుజూడఁబోయిన సత్యము పూర్వ మెంతదూరమున నుండెనో యిప్పుడు నంతే దూరమున నుండెను. ఉపవాసక్లేశమథితమై, నిరాశ తీవ్రమై, నిరసము ప్రశమించి, యొక రాత్రమున నాతఁడు

౧ బుద్ధుని సంసారత్యాగము నతివిచిత్రముగాఁ జెప్పుకొందురు. ఒకరాత్రి యాతఁడు భార్యయుండిన మందిరమునకుఁ బోయెను. అచట నామె కుమారుని తలపైఁ జేయివైచుకొని నిద్రించుచుండెను. బాలునొకసారి యెత్తుకొనవలెనని తలచెను గాని తల్లి మేలుకొనునేమో యను భయముచే మానెను. తుదిసారి వారి నవలోకించి రహస్యముగా నరణ్యసీమకుఁ బారిపోయెను.

మరణోన్ముఖుఁడయ్యెను సత్యసమస్య యెప్పటి యట్లే యున్నది జీవితరహస్యము ప్రశ్నరూపముననే మిగిలియున్నది

ఆఱు సంవత్సరముల ఘోరతపోనిరతివలన, నీ పద్ధతి నిరర్థకమైనదని బుద్ధుఁడు నిశ్చయించెను ఐశ్వర్యముయొక్క వ్యర్థత్వము, మతగ్రంథము లిచ్చు ననుభవశూన్య జ్ఞానము, యతి జీవితములోని దుర్భరదీక్ష వీని నన్నిటి నొక త్రాసునఁ దూఁచి నిరర్థకములని నిశ్చయించుకొనెను భోగవిసర్జనముచేఁ బవిత్రమైన దేహముతో, వినయముచే శుద్ధమైన మానసముతో ఏకాంతమున కలవడిన హృదయముతో, ననగుహాంతరమున నాతఁడు శాంతి నార్జింపఁ జూచెను ఈశ్వరసృష్టిలోని ప్రకృతి సౌందర్యములఁ దిలకించుచో నదృష్టవశమున సత్యము స్ఫురించునేమో యని, అరుణకాంతిలోని లావణ్యమును, బాలసూర్యుని తేజశ్సౌందర్యమును, ప్రకృతియొక్కయు జీవరాశియొక్కయు ననంతవైవిధ్యసంపదను దిలకించెను ధ్యానప్రార్థనములను జేసెను ఆతనిని దీక్షనుండి విరమింపఁజేయు నుద్దేశముతో మన్మథుఁ డొకొక్కసారి, యాతనిపై బాణ విడిచెడలుట, మోహదృశ్యములఁ జూపుట మున్నగు నాటంకములఁ గల్పించెనని బుద్ధగాథలు తెల్పుచున్నవి మన్మథుఁడే అపజయ మందెను తృణకల్పితాసనముపై నొక వటవృక్షచ్ఛాయఁ గూర్చుండి, ప్రాఙ్ముఖుఁడై అచంచల నిష్ఠాగరిష్ఠుఁడై, తనపరమ లక్ష్యమునకు మానసమును బంధించి, "పరిపూర్ణ జ్ఞానజ్యోతి నా యెదుటఁ బ్రకాశించువఱకు నీయాసనమునుండి చలింప"నని ఘోరప్రతిజ్ఞఁబూనెను ఏడువారము లట్లాతఁడా చెట్టుక్రింద నుండెను "ఒక గొప్ప క్లిష్టమైన సమస్య నెదుర్కొన్నప్పుడు మానవమానసము ముందుకుఁ బోవుచు, నూతనస్థానముల నొక్కొక్క పదముగా గెల్చుచు, గెల్చిన పదములను గణింపక హఠాత్తుగా నొక్క ముహూర్తమున గోచరించిన జ్ఞానకాంతిచే జయమును సాధించును గౌతముని కట్టి విజయమే తటస్థించినది"[1] వటవృక్షచ్ఛాయనున్న యాసనమునందు—దానికి బోధినంద మని శిష్యులు పేరిడిరి బోధినందమనఁగా జ్ఞానపీఠము నిగూఢసమాధ్యవస్థలో విశ్రాంతుఁడై యున్నతతి నొక దివ్య జ్ఞానజ్యోతి యాతని మానసాగారమునఁ బ్రకాశించెను వెదకిన సత్యమాతనికిఁ గరతలామలకమైనది

౧ వెల్సు ఔట్లైన్ ఆఫ్ హిస్టరీ, పుట ౨౦౮

పెక్కేండ్లు అనవరతాన్వేషణము వలనను, ధ్యానము వలనను గలిగిన జ్ఞానముచే నాతఁడు దుఃఖపంకమగ్నమైయున్న మానవకోటికి నిత్యానందప్రదమగు మార్గమును చూపుటకై యొక దివ్యకర్తవ్య మున్నదని తెలిసికొనెను చతుస్సత్యకలితమైన ఆర్యధర్మమును అష్టవిధ మోక్షపద్ధతి నాతఁడు పతితలోకమునకు చక్కగా బోధించెను ఉత్తమసిద్ధాంతప్రజ్ఞాప్రగల్భ్యము లపొంతఁ బోక, పాపపరితాపమానకర జీవితములను గడపుచున్న ప్రజాసామాన్య ముద్ధరింపఁబడు నను నుద్దేశముతో నాతఁడు తన ధర్మసందేశమును వ్యాప్తి యొనర్చెను స్వచ్ఛప్రసన్నమైన యాతని వదనారవిందము, నిస్తులౌదార్యసౌందర్యము గల యాతని జీవితము, దీక్షాప్రోత్సాహములతోఁగూడిన యాతని ప్రేమ, శుద్ధ జ్ఞానప్రవచనముతో సమ్మిశ్రితమైన యాతని సందేశము స్త్రీపురుష హృదయముల నప్రయత్నముగ జయించెను తనతోఁగూడ నుండిన పంచమిత్రసన్న్యాసుల నాతఁడాదిశిష్యులనుగా నంగీకరించెను వారికే మొట్టమొదట నాతని ధర్మచక్రప్రవర్తనము నుపదేశించెను అనగా ధర్మమను చక్రమునకుఁ జలనశక్తి నిచ్చుట వారు దాని నంగీకరించి, బౌద్ధసంఘ ప్రథమ సభ్యులైరి శిష్యుల సంఖ్య క్రమముగాఁ బెరిగినది నాల్గుధర్మమును నలుదెసల బోధించుటకుఁ బ్రచారకులు పంపఁబడిరి మొదటి దశలో నీ మతస్వీకార మొనర్చి, విశ్వవిఖ్యాతి గాంచిన వారు, సారిపుత్త్రుఁడు మొగ్గల్లానుఁడు రాజగృహసన్న్యాసులు ప్రథమ పంచ శిష్యులలో నొకఁడైన అశ్వజిత్తువద్ద నుపదేశ మందిరి బుద్ధుఁడే స్వయముగా వారిని సంఘసభ్యుల నొనర్చెను ప్రాచీన బౌద్ధగ్రంథములయందు ప్రముఖస్థానముల నాక్రమించిన వారు, బుద్ధుని మరణానంతరము జరిగిన మొదటి బౌద్ధమహాసభాముఖమున వినయపిటకమును బఠించిన ఉపాలియుఁ, గాశ్యపుఁడు పరిషదధ్యక్షుఁడును నాఁటి బౌద్ధులలో నగ్రేసరుఁడును, మఱియు బుద్ధుని శవసంస్కారము వానిరాకకొఱకే ఆపుచేసిరని చెప్పఁబడినది, బుద్ధుని బంధువు ప్రియశిష్యుఁడునగు ఆనందుఁడును, ఇతఁడు బుద్ధు నతిజాగరూకతతోడను శ్రద్ధాభక్తుల తోడను సేవించినవాఁడును నతని నిర్వాణకాలమునఁ జెంతనున్న బంధువర్గములో నత్యంత సన్నిహితుఁడును, ముఖ్యులు, తరువాత వేలకొలఁది మంది శిష్యులైరి అనేక బ్రాహ్మణ పండితులును శిష్యులుగాఁ జేరిరి

తాను విసర్జించిన పండ్రెండేండ్లకుఁ దిరిగి బుద్ధుఁడు తండ్రి యాస్థానమునకుఁ బోయి, తల్లిదండ్రులను, భార్యాసుతులను దన మతమునఁ జేర్చుకొనెను గృహస్థు లనేకులుకూడ సామాన్యశిష్యులు కాఁగాఁ గొందఱు స్త్రీలును మతస్వీకార మొనర్చి ప్రత్యేక స్త్రీసంఘము నుస్థాపించుకొనుట కనుమతిని బొందిరి

నలుబది సంవత్సరముల ప్రచారక జీవితానంతరమునఁ దనకు దేహత్యాగముచేయు సమయ మాసన్నమైనదనియుఁ బరినిర్వాణముఁ బొందఁ దరుణ మేతెంచెననియుఁ దెలిసికొని బుద్ధుఁడు ఆసన్నమనంతరము చేయువలయు కార్యకలాపమునుగూర్చి, అనందునకు శిష్యకోటి యెదుట, ఉపదేశములు చేసినాఁడు అపానదశలో నాతని యుపదేశవాక్యము లను విని బౌద్ధుఁడైన సుభద్రుఁడను పరివ్రాజకుఁడు బుద్ధునిచే స్వయ ముగా నంగీకరింపఁబడిన తుది శిష్యుఁ డయ్యెను తమకుఁగల సంశయ ములనుగ్గడింపుఁ డని బుద్ధుఁడు శిష్యుల నడిగెను వారు మౌనము వహించిరి అప్పుడు బుద్ధుఁడు వారి కిట్లుపదేశించెను "ప్రియులారా, నేను మిమ్మిపుడు విడిచిపోవనైయున్నాను జీవియొక్క ఉపాధివర్గ మంతయు నశించునదే బుద్ధిమంతులై, మోక్షము నార్జించుకొనుఁడు" అని నుబడవయేట నాతఁడు మరణించెనని చెప్పుదురు పూర్వదిశయొక్క ప్రసన్నగాంభీర్యము లోకాతీత సౌందర్యము, కోమల నిశ్చలత్వము అగాధమయ అంతరంగములను బుద్ధునిమూర్తి లోకములకు శాశ్వత పరిదర్శనము శాక్యముని, తథాగత నామము లాతనికిఁ గలవు

... గాఁ ... కియుం ... బొంద ... దించు ... వై ... పరినిర్వాణము [... రిందన్బణ ... యిస్ ...]

... ... వ్యాప్తి ... ప్లేటో ... ... అం ... దుపసంగ్రహ ... దే ... ... ముగా ... ... మట్ల ... దుఃఖ ... ద్దం ... రాదు ... వర్తి ... వస్తువుల ... వివేకము ... బుద్ధిమంతుఁడై శ్వరవస్తువుల నా ... ుఁడు

పై విషయము లన్నియు ఋజువునకు నిలిచిన సత్యాంశ లలితవిస్తరము ౧ జాతకకథలలో నింకను విశేషములు పేర్కొనం౦ అవి కేవల జనకల్పితవాక్యములే ౨ బుద్ధుని నిర్యాణానంతరము సంవత్సరముల తరువాతనే గ్రంథసంకలనము చేయఁబడినదని మెఱుఁగియున్నప్పుడు, నిరాధారకల్పనములు సత్యాంశము గలిపి యుల్లఁబడినవని యూహించుటలో నాశ్చర్యము లేదు ౩ ఋ చరుల కల్పనాకౌశలము బుద్ధునిజీవితగాథల నతిచమత్కార మొన విచిత్రకథలతో సేళవించినది ఇవి బుద్ధుని జీవితవర్ణనము చేఁ మాని తమ కాలనిగూర్చి తెలిసిన గాథల నన్నిటిని వర్ణించినవి ౪

౫

కాలపరిస్థితులు

ప్రతి మతతత్త్వమును బయలుదేఱిన కాలమున లోకములో, భావములను లక్షణములను ప్రకటించు, ప్రతిఫలింపఁజేయును

౧ ఎడ్విన్ ఆర్నాల్డు లైట్ అఫ్ ఏషియా

౨ నిదానకథ జాతక మలి ౧ వ భాగము అశ్వఘోషుని బుద్ధచరితము

౩ దీఘనికాయములోని ౧౪ వ సంగము మహాపదాన సుత్తంతము బుద్ధునిగూర్చిన ప్రాచీనతమ చరిత్ర మిందున్నది ఇది బుద్ధుని ఆత్మకథ యందురు

౪ బుద్ధుని జీవితమునుగూర్చిన గాథలన్నియుఁ గాలవశమున ల్పిత మంగీకరింతుము గాని, అంతయుఁ బుక్కిటిపురాణ మని ఎవ్విధమున మంగీకరించుట సహజముగా నుదయించు సెంపొందిన యీ మతమునుగూర్చి జానులు చేసిన కేవల కల్పితగాథలే యీ బౌద్ధగాథలన్నియు సెనా మరికొందరు దలంచి ప్రచారము చేయుచున్నారు బుద్ధుని చరిత్రములో సూర్యునిగాథ సంబంధములేని యితర సంకరగాథలతోఁ గలయుండుటచే వసత్యమని సెనార్టు వాదించినాఁడు అతని వాదము సర్వాంగీకారము కాదు జీవితమును గూర్చి కథలు సహజములైనను నిజమైన సంప్రదాయము నుండి నవియు నై యున్నవి గ్రంథములు ప్రాచీనదశలో నున్నట్లు వాక్యములు బౌద్ధ బుద్ధుని వ్యక్తిత్వమువంటి యొక అలౌకిక ప్రజ్ఞానిధమై ఆధ్యాత్మికాభివృద్ధి కొనించు శక్తిగల వ్యక్తిత్వము లేనిదే సెంపొందియుండదు బుద్ధుఁడొక గొప్ప వ్యక్తియని సెనార్టు అంగీకరించునుగాని సూర్యగాథ యాతనిపై ఆరోపించు బుద్ధుని జీవితములోని ప్రధానాంశములు కల్పితములు గాఁ జాలవు

ప్రజల భావములు, వారినె ట్లాత త్త్వము గ్రహించినదో మున్నగు సందర్భములు తెలిసినఁగాని యే తత్త్వము నర్థము కాదు తరువాత రచనఁజేయఁబడినట్టియు, ఎంతకుఁ బూర్వ మలిఖితసంప్రదాయ పూర్వకముగా నున్నట్టియు సారస్వతమునుండి బుద్ధుఁడు ఒన్నించిన కాలపరిస్థితుల నూహింపవచ్చును దేశమంతయు నేకచ్ఛత్రాధిపత్యము క్రింద లేదు వివిధ వంశములకుఁ జెందిన రాజులు స్వతంత్రరాజ్యము లను స్థాపించుకొనుచుండిరి సంస్కృత మంతకును మాతృభాషయై నను, దేశభాష లనేకము వాడుకలో నున్నవి వేదములకు యతి లోకప్రమాణ గౌరవ మేర్పడియున్నది సంఘవిధి నిషేధాత్మకములైన మనుధర్మశాస్త్రము మున్నగు ధర్మశాస్త్రములు వాడుకలో నున్నవి, తరువాతఁ గొంపొందిన శాసన కారిత్వ మప్పుడంతగా లేకుండెను షడ్దర్శనము లింకను నిర్మితములు కాలేదు కాని వానిని నిర్మించుటకు వలయు తత్త్వవిచారము విశేషవ్యాప్తి నందియున్నది ప్రజలకు శాంతయుఁ తత్త్వగోష్ఠి చర్చలకొరకే వినియోగింపఁబడుటచే, నైతికదృష్టి క్షీణించినది

పరస్పరవిరుద్ధములైన యనేకసిద్ధాంతములు, కల్పనములు, కొంద ఱంగీకరించి, కొందఱు నిరసించుటయుఁ గలిగి, యభిప్రాయ ప్రకటన మొనర్చిన ప్రజలతాత్కాలిక భావోల్లాసవైఖరులఁ దెల్పుచు వాతావరణ మంతయు విచిత్రవాదసంకీర్ణమై యున్నది అంత ఱంగీక రించిన సత్యాంశములు లెవు దినదినము మాఱుచుండు వాదములు, విశ్వాసప్రకటనములు విశేషముగాఁ గలవు ప్రపంచము, ఆత్మ పరి మితములా నిత్యములా, రెండునా? రెండును గావా? సత్యమిథ్యాభేద సంబంధము, పరలోక మున్నదా లేదా? పునర్జన్మము, కర్మస్వా తంత్ర్యములు గలవా? లేవా? మున్నగు విషయములనుగూర్చి పరిణతప్రసంగములు విశృంఖలముగాఁ జెలరేగి సంచరించుచున్న దినము లవి కొందఱు మనస్సే ఆత్మ యనియుఁ, కాదు వేఱని కొందఱు, దేవుఁడే సర్వకర్త యని కొందఱు కాదు మానవుఁడే యని కొందఱు నిశ్చయముగాఁ దెలియుట సాధ్యము కాదని మఱికొందఱు, మా తత్త్వము నంగీకరించిన మోక్షము సులభసాధ్య మని ప్రచారముచేయువారు కొందఱు, అతిదీర్ఘ తత్త్వగ్రంథరచనా నిమగ్నులై కొందఱు, వారు

చేయుచున్న రచన ౨ల నప్పుడే విమర్శనాయి
చేయుచున్న వారు కొందరు గలిగి, కాల
నున్నది వేదసంప్రదాయవిరుద్ధ సిద్ధాంతములు
నిగ్గంధవ ౨ (బంధములు లేనివి) లున్నవి
వెందని శ్రమనులు యతీశ్వరులు కొందఱు
మోక్షము గోరువారు కొందరు, అల కొం
యత్నించువారు కొందఱు కేవల తాత్త్వికయు
మైతిమని తలచు తార్కికులు, నాభిషన్నులు
నాస్తికులు, సంశయాస్తికులు గలరు గర్వంబ
కొంద రుండి యిట్లు వలుకువారు, "నాతో వాదిం
బ్రాహ్మణుఁడు కాని, ఆచార్యుఁడు గాని, ద
తానొక పూర్ణజ్ఞాని నని దర్పములు చెప్పుకొను
ర్కొని వాదింపఁజాలఁడు నా వాదముతో నే
నెదుర్కొన్నను, అది చలించి, యూగిసలాగి
పజీవుఁడై న మానవుఁడే నన్నెదిర్చినచో, నా
గ్రమ్మి, నురువులు గ్రక్కి, పారిపోవలసిన
సిద్ధాంత విశ్వాసముల కొట్లాటలతో భావసాం
మాడిన కాల మది ౨

తత్త్వాభిమానుల విశృంఖలభావవిహారప
లనుగూర్చిన భావములను దేలికగాఁ జూచి,
కళను హీనపఱిచెను సాంకర్యమంది సంది
స్వచ్ఛాత్మసత్త్వ రవికిరణములు ఖణుఁగునఁబడి
లేనివారే కల్పనా చాతుర్యముఁ జూప తప్పుదా
ఉత్సాహవావాను లెదురై వర్ధిపాంచుచు, నవ
సిద్ధాంతములు, పాటుపోటుగల విశ్వాసవరం, ౧

౧ గొల్డెన్ బర్గ్, బుద్ధ ఫుట ఆల

౨ గౌతమబుద్ధుని కాలమున బ్రహ్మజాలసుత్తము
వని రైస్‌డేవిడ్సు బుద్ధునిమతమును గూర్చి అడెం
విశాగ మొర్చి చెప్పియున్నాఁడు

కేవలతత్త్వవిచారము యొక్క వ్యర్థత్వమును బుద్ధుఁడు గ్రహించి గుణపాఠమును నేర్చుకొనెను. యుక్తిప్రయుక్తులతోఁ గూడిన తత్త్వసిద్ధాంత వాదోపవాద గర్వములపైఁగాని, తుద మొదలు లేని వ్యర్థ ప్రశ్నాపరంపరల ప్రయోగములపైఁగాని, సునిశితమేధావిత్వము నార్జించు సిద్ధాంత రాద్ధాంత చర్చాప్రసంగములపైఁగాని ఆత్మయొక్క మోక్షమాధారపడి యుండలేదని బుద్ధుఁడు గ్రహించెను. సుస్థిరనిశ్చయము లేని విజ్ఞానము, బుద్ధికి శ్రమాన్వితము కాకపోవచ్చును గాని, నైతికప్రవర్తనమునకుఁ బ్రమాదకరమే. జ్ఞానములో సాంకర్యము నీతిసాంకర్యమునకుఁ దారిచూపినది. కాబట్టి బుద్ధుఁడు నిరర్థకతత్త్వవాదములను దూరముగా విడిచిపెట్ట నిశ్చయించుకొనెను. బౌద్ధమతమునను్న తత్త్వవిధానము మూలధర్మమునకుఁ జెందినదికాదు, తరువాతఁజేరిన అభిధమ్మములోనిదే.౧. బౌద్ధమతము ప్రధానముగాఁ మనస్తత్త్వము, తర్కము, ధర్మమేకాని తత్త్వోపదేశముకాదు.

విశాల భారతభూమిలో దేవతాగణమును సృజించు మానవునత్యద్భుతశక్తి, బహుదేవతారాధనసృష్టి, పూర్ణస్వాతంత్ర్యమును గలిగి యుండెను. దేవతాదులు శపించుటకు శాసించుటకును, గరుణించుటకుఁ గాపాడుటకుఁగూడ సమర్థులై ప్రజాజీవితమును స్వాధీనపఱచుకొనిరి. భిన్నశాఖలతోఁ గర్మకలాపముతోఁగూడిన వేదమతమే జనసామాన్యాదరణమును బొందియున్నది. దేవతలను సంతృప్తియొనర్చుటే ప్రజల నిత్యకర్మమైనది. ఏకేశ్వరవాదుల యేకైక దైవమైనను, విశేష మానవలక్షణములను గలిగి, కొంత ధీరత్వము ప్రదర్శించువాఁడై తన యిష్టప్రవర్తనమున కడ్డులేనపుడు దయాంతరంగుఁడై, అడ్డుకలిగినపు డాగ్రహపరవశుఁడై, క్రోధము చల్లారిన వెనుక కరుణామూర్తియై యుండెను. ఏకైకమూర్తి యగు దేవునకు, తన భక్తునకుఁ గల సంబంధము స్వామిభృత్యసంబంధము. పాముపగవంటి గుణముగల యుద్ధనాయకుఁడైన యా భగవంతుఁడు తన స్వేచ్ఛ ననుసరించి మన యదృష్టమును నిర్మించి, కోపగించి నప్పుడు శత్రువున కెదురుగా నిలువుమని మనలను శాసించును. అతఁడు లోకముతో ననుచితమైన

౧ అభి = అతీతము, ధమ్మము = భౌతికశాస్త్రము

సౌఖ్యము కల్పించుకొనును పాపమొనర్చిన లోకమును నాశమొనర్చుటకు సూచనగా నాతఁడు తోకచుక్కలను ప్రదర్శించువాఁడు ప్రజలు దానిని గ్రహించుకున్నచో, సమాయిక జనసమూహముల నశింపఁజేయు మహాజాడ్యములను బంపుచుండువాఁడు అహూతవైచిత్ర్యములు దినదినము జరుగుచుండెను విశ్వసమానమగు ధర్మము నుపనిషత్తులు బోధించినను నది జనవిశ్వాసపాత్రము కాలేదు నిరాఘాటమైన యేకేశ్వరవాదము మానవుని బాధ్యతను దేవునిపైఁబడవేయు మార్గముగాఁ బరిణమించెను అతఁడే యేకైకకర్త కనుక, మన మంచిచెడ్డలకు బాధ్యుఁ డతఁడే కేవల విలాసమునకుఁ గాని, మానవకుటుంబములోని యే పూర్వపురుష నపచారమును దండించు నుద్దేశముచేఁ గాని యాతఁడు లోకము నంతను దుఃఖనిరాకావ మొనర్చెను

ప్రతిపాపము దేవుని శాసనాతిక్రమణమే దానికిఁ బరిహారము పశ్చాత్తాపమంది దూళిలోఁ దలఁబొదుకొని, దేవుని సంతోషింపఁజేయుటే దేవుని ప్రీతియే పుణ్యము, అన్యమంతయు దైవద్రోహమైన పాపమె పాపఫలితములయెడ లోకు లుదాసీనులైరి కర్మసిద్ధాంతము మాత్రము వారి జిహ్వాగ్రమున నున్నది మానవవ్యాపారము లన్నిటికిఁ గ్రోధపరవశుఁడైన దేవుని వజ్రాయుధమె శరణ్యమైనది ఫలితముగా మతమునకు జీవితమునకు, దేవునకు లోకమునకు సామరస్యము లేకుండఁ బోయినది

కర్మకలాపమునందు జరుగుచున్న క్రూరచర్యలు బుద్ధుని హృదయమును కలఁకరపఱచెను దేవునియందలి మూఢ విశ్వాసము మానవనీతి ధర్మమును గలుషిత మొనర్చెను దైవప్రీతి గలుగునని యోగ్యులగు జనులు చాలమంది తుచ్ఛకార్యము లొనర్తురు మతము ధర్మముల మధ్యమందుఁ గల సంబంధవిషయములలో సంకరభావముల వలన లోకమునకుఁ గలిగిన హాని వర్ణనాతీతము తన కుమారుని బలి యొసఁగ నబ్రహామును దేవుఁడాజ్ఞాపించెను సాల్, తన కారాగారమున నున్న దోషులను జీవవధచేయుటకు దైవాజ్ఞఁబడసెను మతము పేర సంఘమున జరిగిన, జరుగుచున్న ఘోరములు బుద్ధుని హృదయకంపమునకుఁ గారణము లయ్యెను

దేవుఁడే సర్వము అను సిద్ధాంతమునకలన నాస్తికులు, సంశయాత్ములు సత్ప్రవర్తనమును గిలిగియుండ నవసరములేదు ఏలన ధర్మము దైవము రహస్యముగా నెవరికో తెల్పినదే కావున, నితరుల కది తెలియఁజాలదు నూతనసత్యములు, శాస్త్రములు నీతితో సంబంధములేనివి కావచ్చును విశ్వాసహీనులు, నైతిక విధులను నిరసింపవచ్చును

బుద్ధుఁడును, బ్రిక్షియున్‌కలెనే మానవాతీత ధర్మమున కంటె మానవధర్మమువలననే లోకము బాగుపడునని తలఁచినాఁడు పురోహితులతోఁ గాని దేవతలతోఁ గాని సంబంధము లేకుండఁగనే మానవుఁడు తన మోక్షమునకుఁ దానే కర్త, బాధ్యుఁడు నని చెప్పినచో మానవత్వమందు గౌరవము నీతి ధర్మమునం దాదరము కలుగునని యాతఁడూహించినాఁడు "ఇంకొకఁడు మన సుఖదుఃఖములకుఁ గారకుఁడున్నాఁడని తలఁచుటకంటె మూర్ఖత లేదు "౧ బుద్ధుఁడు తన యుపదేశమును బ్రచురించి, వెడలినవెనుక నసహజమైన నీతిధర్మము విశ్వజనీనమైనదని ఖ్యాతివ్యాప్యముమున నాఁటుకొని, జన్మసిద్ధమైన యభ్యాసముగా మాఱిపోయినది

వ్యవహారప్రపంచము యొక్క కారణమును దెలిసికొనుట కొక దేవుని యుస్తిత్వ మూహింప నక్కరలేదు బుద్ధుని యుపదేశమును దరువాతఁ జూచెదము కర్మనియమమే చాలును లోకాతీతమైన సత్పదార్థమొకటి యున్నదను సూచన నిగూఢమై యున్నది కాని యిది తర్కసిద్ధికిఁ గనఁబడునది కాదు ఉపనిషత్సిద్ధాంతమును బుద్ధుఁ డంగీకరించి, సెయింటుపాల్ నిర్ణయమును దానే చెప్పఁ గలిగినాఁడు, "దేవునిజ్ఞానసుజ్ఞానసంపదయొక్క అనంతత్వము నేమని చెప్పఁ గలను! దైవనిర్ణయవిధానములు, పద్ధతులు వాఙ్మనోఽతీతములు" ౨

ప్రజాసామాన్యమున కుపనిషత్తులు లభింపని గ్రంథములు వాని యుపదేశము మూర్ఖవిశ్వాస పంకమగ్నమై యదృశ్యమైనది ౩

౧ బోధిచర్యావతారము

౨ రోమన్సు ౧౧ అ ౩౩

౩ బుద్ధునికాలము దేశపరిస్థితిని లలితవిస్తరమిట్లు వర్ణించినది "ఉరు వేల గ్రామవాసులు కొందఱు దానములు మనోనిగ్రహమునకుఁ బ్రజలలో

తమ స్వాధీనములో దేవతల నుంచుకొనుటకై కొంద ఱుపాసకులు ముఖ్య మనిరి బుద్ధునికి నొక సన్యాసికిని జరిగిన సంభాషణమునందు, ఆహార నియమముచే శరీరశోషణము చేయుటయు అవధూతులును వస్త్రధారణ నియమములు ఎదుర్కొనుడును జేర్కొనఁబడి వి సర్వసంగ త్యాగ సౌందర్యము పశుప్రాయాంధ విశ్వాసముచే వికారాకృతిం బొందెను ఆత్మోద్ధరణము నొంద యత్నించువారు పత్వములోనికి జారిపోవు ప్రమాదము లుండెను సామాన్యప్రజాకోటి మూఢకర్మాభ్యాసముల కలవాటుపడెను బుద్ధుఁడు చెప్పుచొప్పున, 'ప్రజలసొమ్ము తిని వారికి కర్మ కలాపములను గల్పించి, శవములను పీకుకొని తిను గ్రద్దలు రాబందులవలె నెల్లప్పుడు లాభముపై లాభమును జేర్ప యత్నించు చుండు పురోహితబృందము మాయలోఁబడి లోకులు కూల్లుచుండిరి ౧ దైవశక్తి ప్రవహించుకాలువలే పురోహితులని అలంపఁబడియుండెను వారే మతప్రతినిధులు ఆత్మసందేశ ప్రాప్తియుగు బ్రాహ్మణుని యెడ బుద్ధునకు నిజమైన గౌరవము కలదు అట్టి బ్రాహ్మణుఁడు "వెండి బంగారములతో నాకు నిమిత్తములే దని" చెప్పెను అట్టి సందేశాధికారియగు బ్రాహ్మణుఁడు పురోహితుఁడై నిజజ్ఞానముచేఁ బొందిన గౌరవప్రతిష్ఠలను

న్యాయంబులయు ప్రాధమయు లన్ని [illegible] గు [illegible] అంటిడి ట్లాంటి చెను సేమ [illegible] లకు జ్ఞా [illegible] మో [illegible] లేరు [illegible] కొం [illegible] గూడిన తైర్థికులు [illegible] కొట్టుకొనుచున్నారు వీరితో దేశ [illegible] మూర్ఖబుద్ధులు [illegible] నాత్మబుద్ధి [illegible] కొందరు వారు [illegible] మంత్రము [illegible] కొందఱు [illegible] రాంగులు కొందఱు మంత్రములు లేవు [illegible] పెట్టుచోట్లకు [illegible] కొందరు గోప్యము [illegible] ఎందుంను [illegible] బూనించుచున్నారు కొం[illegible]రు విచిత్ర[illegible] మతికొ [illegible] నుండుట [illegible] నించుట [illegible] చేయి [illegible] నించుట లేక [illegible] పైనుండుట బ్రహ్మేంద్రరు[illegible] దేపిపూ[illegible] ద్రుట [illegible]

నవిగలవు

౧ రైస్ డేవిడ్సు బుద్ధిస్టు ఇండియా పుట

బోఁగొట్టుకొని, కుంటివానినిజూచి లేచి నడువు' మని దీవించలేని వాఁడయ్యెను ఆత్మజ్ఞు ఁబోధచే రోగి కుపశాంతిగూర్చుటకు బదులు, దేవతలు తనస్వాధీనములో నున్నారని డంబములు పలికి, విశేషధన సంగ్రహ మొనర్చి, దీనుల నిట్లు బోధింప మొదలిడెను "పుత్రా, దేవుని కొక బలి యొసఁగుము నాకు దక్షిణ నిమ్ము, నీ పాపములు బద్దలై పోవును" పాపపరిహారము రూప్యముల నిచ్చి కొనుచో మానవ హృదయముల బలములేకుండు నొకాంతి పోఁజాలదు ప్రశాంతిసామ్రాజ్యము నకు కుత మైనగాఁ గర్మ ప్రార్థన జపవాపమ, విధినిషేధాత్మకము లైన శుద్ధికర్మకలాపము, సర్వమానవ సంబంధములలో మండపలెను పట్టి రీతిని బాహ్యాచారములే పరమ ప్రమాణములని నమ్మిన ప్రజాజీవిత ముయొక్క వ్యర్థత్వమును బుద్ధుఁడు గ్రహించెను ప్రజలు స్వార్థపరుల కొఱ కాప్ట్రద్రోహము చేసికొనుట నాతఁడు సహింపఁజాలకుండెను మూర్ఖ విశ్వాసములయెడ హింసాత్మకాచారములయెడ బుద్ధుఁడు తన నిశిత ప్రతిభ టనా బాణపరంపరల గురియు ధనుష్టంకార మొనర్చెను తన యుగపు చెట్టి కృత్రిమముల బొంతంబోక ధర్మసూత్రాచరణ మొనర్పుఁ డని శాసించెను దేవతల దైవత్వమును, వేదముల ప్రామాణ్యము నాతఁ డొక్క దెబ్బతోఁ గొట్టివేసెను

ప్రాచీన సక్తివిశ్వాసములు సడలి, దైవభావములు స్వప్న ప్రపంచ దృశ్యములవలె నడుగంటిపోవుచు విమర్శా సత్యాంశ మిశ్రిత మైన యుగములోఁ దలచెత్తు లోపములను బుద్ధుఁ డెఱుఁగును మానవ హృదయము అశాంతి నిలయములై తీవ్రాసంతృప్తగలిగి, నూత్న సందేశమున కెదురుచూచుచున్నవి పూర్వబౌద్ధమతము, యుగాన్వేషణ ప్రతిబింబమై యున్నది మానవాత్మయొక్క నిజకాంక్షయైన సత్యము, శివము, సుందరము నైన సందేశమును బుద్ధుఁడు సరిగాఁ జేపట్టెను

మతశాఖా పతనము, తత్త్వముల క్షీణదశ, గలిగిన సందర్భములో బుద్ధుఁడొక ధర్మసంస్థాపనమునకు దృఢమైన పునాదిని గట్టవలసివచ్చెను గ్రీసుదేశములో సతివిశాలముగాలైన ప్లేటో, అరిస్టాటిలుల తత్త్వముల యనంతరమున, స్టోయిక్కులయు, ఎపిక్యూరియనుల యొక్కయు నీతి

ధర్మపరిపాలనము ప్రబలినట్లే, భారతదేశమునను బద్ధించెను తత్త్వశాస్త్రవిచారములు చెలించి జంకినపుడు విజ్ఞానవేత్తలు ధర్మప్రవర్తన సూత్రములపై దృష్టి కేంద్రీకరించిరి నిత్యము మారుచున్న తత్త్వములపైని, ఆస్తికభావములపైని ధర్మ మాధారపడినచోఁ జిరస్థాయిగా నుండుట కవకాశము లేదు బుద్ధుఁడు తన ధర్మమందిరమును సత్యాంశము లను దృఢశిలలపైఁ గట్ట నుంకించెను ప్రాచీనబౌద్ధము మానవుని దృష్టిని దేవునిసేవనుండి మానవసేవ కాకర్షింపఁదలంచి నిర్మాణోద్దేశ పూర్వకమైనది మానవుని యొక్క ఉత్కృష్టాంతమునుగాక, కర్తవ్య నిర్వహణమునెడ నూతనోత్సాహమును నిర్మింప నాతఁడు యత్నించె నాఁడు ప్రత్యేకసిద్ధాంతవిశ్వాసము పురోహితత్వము, యజ్ఞము, కర్మ కాండ, మున్నగున వేమియు లేనట్టియు, హృదయపరివర్తనము, సంతతశిక్షణనిగ్రహములను గోరునట్టి మతమును సృజించు నవ కాశము నదృష్టము బుద్ధునికి లభించినవి సంశయాస్పదములైన తత్త్వసిద్ధాంతములందలి విశ్వాసము కాని, ఆగ్రహపరవశుఁడైన దేవుని ప్రీతికొఱకుఁ గ్రూరకర్మ లొనర్చుట గాని, ఆత్మముక్తి కొసంగవలవని యాతఁడు ప్రకటించెను ఆత్మమోక్షము సంపూర్ణ సచ్ఛీలముపైని, సత్కర్మాచరణముపైని ఆధారపడియున్నదని యాతఁడు వచించెను ధర్మసూత్రమొక ప్రజ్ఞాధురంధరుని మానసికకల్పనము గాని సందేహా స్పదమగు దైవప్రోక్తలక్షణము గాని కాదు అది వస్తుసత్యసహ స్వరూపము సత్యము నెఱుగని అజ్ఞానమే సర్వదుఃఖములకుఁ గారణ మని బుద్ధు నభిప్రాయము పవిత్రమైన తపోదీక్షకు, విలువలేదనుట జనసామాన్యమాచరించుమతము కాదనుట వైదికకలాపమును దెగ నాడుట, ఒకమాటలోఁ దత్త్వమునే మత మొనర్చుటయు నీ పని, యెంతటి అసాధారణప్రజ్ఞాసాహసాంచితమో సరిగా నిర్ణయించుట సాధ్యము కాదు పూర్వబౌద్ధములో మూఁడు ప్రధానలక్షణములు గోచ రించును (౧) ధర్మదీక్షాపరత, (౨) దైవతత్త్వప్రశంస లేకపోవుట (౩) తత్త్వవిచారమునందు అరుచి

పరమార్థచింత, విశ్వాసభావములు సన్నగిల్లిన సందర్భమును బుద్ధుఁడు గణింపవలసివచ్చెను ఆత్మపరీక్షాత్మపరిశోధనములకు దినము

లైనవాఁడు పూర్వము తర్కింపబడని యంగీకరించిన సత్యములనిప్పుడు విమర్శించు నభ్యాసము గలిగిన ప్రజ లున్నప్పుడు, మతమును విమర్శాతీతమై నిలువఁజాలదు బుద్ధిమంతులైనవారే, ఆత్మ యసత్యమనియు, పరమాత్మ స్వప్నదృశ్యమనియు నిరూపించుచుండ వాని నిత్య సత్యత్వమును గూర్చి ప్రజలకు విశ్వాసము నుదయింపఁజేయుట సుసాధ్యముగాదు బుద్ధుఁడు విమర్శదృష్టి నంగీకరించెను గాని కొన్ని మినహాయింపుల చేసెను నాస్తికవాదుల లక్షణములైన సంశయము, ఔదాసీన్యము, అనాశ్రితమను అపబుద్ధి యథార్థముగా వ్యతిరేకవ్యక్తి కాని యుగయుగముల నివేదికరణము నాతఁడు సంగ్రహించి సంప్రదాయికాల స్వభావముల నతినిశిత విమర్శాస్త్రమునకు గురిచేసెను కాని నిజము వ్యక్తి, సిద్ధాంతములు, నావలంబవిధానములు, నొక విధముగా దాత్కాలికములై యొక్కొక్క యర్థము గడచినకొలఁది నూతన పరిసర వాతావరణసిద్ధాంతాచరణ విధానములను స్వీకరించి, తమ జిజ్ఞాసను తృప్తిపఱచుకొనఁజాలుటకు, మఱియుఁ గ్రమవికాసమందుచున్న జ్ఞానమును, పరిణతినందుచున్న అంతర్దృష్టిని పరిశీలించినవాని ఫలితములను సమన్వయము చేసికొనుచుండిరి వాతావరణము మాఱినది జ్ఞానము పురోభివృద్ధి పొందినది సంశయాసక్తి హెచ్చినది సంప్రదాయమతమునందలి విశ్వాసము బలిపఱిచినది విజ్ఞానవేత్తలు, అనుభవాంశములను, మానవునాంతర్యికజ్ఞానపు సమన్వయము మొనర్చి, నూత్నములైన విశాలతర తత్త్వ నిర్మాణమొనర్చి, జీవితమును తృప్తికరముగా నడుప గుత్తించుచుండిరి బుద్ధుఁడు యుగప్రతినిధియై నిలిచెను సంప్రదాయ విశ్వాసములయెడ రేకెత్తుచున్న సందేహవాతావరణ మాతనికి బోధపడినది కాలగర్భమునై యున్న విశ్వప్రమాణములు సహజముగా ముందున కుంకలిడుచునే యున్నవి, బుద్ధుఁడా ప్రమాణవేగమునకుఁ దోడ్పడెను యుగశక్తి నాతఁడు కేంద్రీకరించి, విజ్ఞానవేత్తలు రూపమీయఁజాలక బాధపడుచున్న భావములకు బుద్ధుఁడొక రూపమును కల్పించి ప్రాణప్రతిష్ఠ చేసెను యుగభావప్రకటనకర్తయు భావియుగరంభకుఁడు నొక్క ముహూర్తమున బుద్ధుఁడై ప్రకాశించెను యుగమునకుఁ బ్రతిభావంతునకుఁగల సంబంధమును జెప్పుచు హెగెల్ పండితుఁడు యుగములో నిర్మింపఁబడుచున్న స్వాగతకుడ్యములోఁ దుది రాయినే

ప్రతిభావంతుఁ డగునని చెప్పుచున్నాఁడు నూత్నయుగ ప్ర భవనమును జాలమంది కట్టుదురు, కాని తద్యుగపురుషుఁడు వచ్చి దానినిఁ బూర్తిచేయును కాని భవననిర్మాణము ముగియదు ఆ భవనము స్థిరముగా నిలువదు అట్టి మహాశిల్పహస్తము బుద్ధునిది భారతీయ మహోన్నత ప్రతిభామూర్తులలో నాతఁడొకఁడై యున్నాఁడు సోక్రటీసుకు సోఫిస్టులతోఁగల సంబంధమే బుద్ధునికిఁ దన పూర్వమహాపురుషులతోఁ గలదు ఒకవిధముగా నాతఁడు వాఁడి యగు సూక్ష్మదృష్టి మూర్తి మంతుఁడయ్యును నాస్తికవాదము పెచ్చు పెరుగకుండ నడ్డుకట్టయై ఆత్మధర్మమును గాపాడిన వాఁడాతఁడే మోక్షము లభించుట విశ్వసింపఁ గినది కాకపోవచ్చును భగవంతుఁడుండు టాలోకతీతము కావచ్చును కాని యిచటఁ గర్తృనిర్వహణ మొకావశ్యకమైనదే

బుద్ధుఁడు శుద్ధహేతువాది యని మెచ్చువారందరు హేతువాద నిర్వచన మిట్లు చేయఁబడెను "హేతువు నుపయోగించి, మూఢవిశ్వాస ముల నెట్టివేయు నభ్యాసమిది" యను లక్ష్యముతో బుద్ధుఁడు ప్రబలు దీరియుండలేదు నిష్పక్షపాతముగా సత్యమును దెలిసికొనవలెనని యెల్లలు దెలిసి యాతఁడు తన మనమున నే పాక్షికభావముల నమ్మకొనలేదు ఒకవిధముగా నాతఁడు హేతువాదియే ఏలన, దైవప్రోక్తములతో సంబంధము లేకుండ మానవసహజమైన పద్ధతిచే నాతడు సత్యమును బరిశీలింపఁ బూనుకొనెను ప్రకృతిపరిణామముల కర్థనిర్ణయము చేయుట లోఁ బ్రకృత్యతీతవిషయములను సాక్ష్యముగా దీసికొనరాదని చెప్పు ప్రకృతిశాస్త్రవేత్తల భావములలో నాతఁ డేకీభవించును తాను చెప్పఁ బోవు సందేశాంశముల వివరముల నాతఁడు విస్పష్టజ్ఞానము గలవాఁ డగుటచే నే దైవిక తాటస్థ్యములు కాని అద్భుతవైచిత్ర్యములు కాని తన కార్యక్రమమునుండి మార్గము తప్పుట కవకాశమును గల్పింపలేక పోయినవి

భక్తిమార్గమున విశ్వాస మడుగంటిన యుగమునందొకఁ దిరిగి దానినే పునరుద్ధరించుట నిరర్థకమని నిశ్చయించి, యాతఁడు తర్కము ననుసరించి నాధారపడి కేవలహేతువాదముచేఁ బ్రతిపక్షులను జయింపఁ

---

1 [illegible]

గోరెను. పరిశుద్ధ హేతుబలముపై నాధారింపని [illegible]
నిశ్చయించుటచే నాతఁడు మూఢవిశ్వాసములను [illegible]
నవకాశములేకుండఁ జేయగల్గెను. ఆతఁడెన్నఁడు [illegible]
భావమును జూపలేదు ఆతఁడొక హేతువాది, అట్టి [illegible]
మోక్షమార్గమునకుఁ దోడ్పడనిపోఁ జూచెను [illegible]
భవమును శిష్యులయెదుటఁబెట్టి, తననిర్ణ[illegible]
చేసి పరీక్షించుకొనుఁడని శిష్యులకుఁ జెప్పెను [illegible]
నుండి విన్నదికాక, "వచ్చిచూడు" మను [illegible]
మానవుల సముద్ధరింపఁడు, [illegible]
దమ్ములఁదామే యుద్ధరించుకొను [illegible]
లాతని యుపదేశము నంగీకరించుటకుఁ [illegible]
కాదు; అతఁడిచ్చిన ప్రోత్సాహముచే [illegible]
దతని యుపదేశజ్ఞానము సమానమై స్ఫురించెను." [illegible]
మనస్తత్త్వవిభాగము, అసమంజసమగు [illegible]
తాను స్వయముగా ననుభవములోఁ జూచి [illegible]
యించి, యథార్థములని తనకుఁ దోఁచిన నిర్ణయములచే [illegible]
లోకము నుద్ధరింపఁ బూనుకొనెను. "ప్రత్యక్షప్రమాణ[illegible]
నాతఁడు, మిథ్యాభావములను, వానియందు నమ్మకము మాని, [illegible]
మైన సత్యమును గ్రహించు" మని యాతని భావము [illegible] విధి
విధానములను విడిచి, [illegible]
జ్ఞాన మనుభవసిద్ధముల [illegible]
మనము పరీక్షింపవచ్చుననియు నాతని భావము.

—

బుద్ధుఁడు: ఉపనిషత్తులు

ఆత్మాన్వేషణానుభవముల ఫలితములను [illegible] బుద్ధుని
కుపనిషత్తులే మహానిధి[illegible] గోచరించెను [illegible]
స్వతంత్రసృష్టి కాదు బుద్ధుఁడు [illegible]

1 సంయుత్తనికాయము [illegible]

పూర్తిగా వేఱుపడిపోలేదు నాఁటి సంప్రదాయసిద్ధ మతసూత్రవిశ్వాస ముల నెదుర్కొని నిలుచుట వేఱు సంప్రదాయమునకు వెనుక సజీవమై యున్నశక్తిని గ్రహించుట వేఱు తా నాత్మగ్రహణకృషిచేఁ గాంచిన ధర్మము సనాతనమైన ఆర్యధర్మమే యని యాతఁ డంగీక రించెను బుద్ధుఁడు నూత్నధర్మమునే గాక పూర్వధర్మమునే పునర్దర్శ నము చేసెను పురాతనసంప్రదాయసిద్ధమైన ధర్మమునే యుగావసరో చితముగానే సన్వయించి యాతఁడు ప్రకటించెను బుద్ధుఁడు తన సిద్ధాంత నిర్మాణమున నుపనిషత్తులను గ్రహించి వైదిక బహుదేవతా రాధనముతో నవి చేసిన సంధిని దిగవిడుచుట, ఉపనిషత్తుల యింద్రియా తీతప్రమాణములు ఋజువుచేయుటకు వీలులేనివి, నీతిప్రవర్తనము కనవసరములైనవియు నగుటచేఁ దిరస్కరించుట ఉపనిషత్తు లుపదే శించిన విశ్వజనీన ధర్మము నంగీకరించుటయుఁ జేయవలసివచ్చెను ప్రాచీనబౌద్ధ ముపనిషదుపదేశమును నూత్నదృక్పథమునుండి పునః ప్రకటనము చేయుటయే యైయున్నదని సెఁ కూమారస్వామి సాహసంతుము రైస్‌డేవిడ్సు చెప్పినాఁడు 'గౌతముఁడు హిందువై పుట్టి పెరిగి, హిందువై జీవించి హిందువై మరణించెను గౌతముఁడు చెప్పిన తత్త్వము సిద్ధాంతములును, హిందువుల వైదికమతశాస్త్రములలో నెచటనో యొకచోట నున్నవే బుద్ధుని నీతి నియమములు నట్టివే ఇతరు లదివఱకే బాగుగా నిర్వచించిన విషయములనే సంస్కరించి, కుదించియుఁ బెంచియు గ్రహరూపమిచ్చియు నాతఁడు సమన్వ యించెను అదివఱకె సుప్రసిద్ధులైన భారతీయ వైజ్ఞానిక శిఖామణులు ప్రచురించిన ధర్మసూత్రములను బరిశీలించి వానినుండి విశాలనియమము లను నిర్ణయముల నాతఁడొక నూతన దృక్పథముతో నిర్మించినాఁడు ఇతర హిందూధర్మప్రవక్తలకు నితనికి భేదమంతయు, నితనికిఁ గల యపూర్వనిష్ఠ, విశ్వవిశాల కృపాంతరంగములోనే యున్నది"[1] "బౌద్ధ మతము బ్రాహ్మణమతములోని వివిధమతసిద్ధాంతములనే కుండ, చారిత్రకుని దృష్టిలోఁ ఒక్కొక విలువకాని ఆత్మస్పృష్టి, ఆస్తికవైఖరి తత్త్వమును ముఖ్యముగ గ్రహించెను ఈ యాత్మదృష్టి గ్రహింప వలసినదేకాని వర్ణింపసాధ్యమైనదికాదు"[2] కర్మకలాపమందసహ్యభావ

1 బుద్ధిస్ట్ ఇండియా పా ౨౪ 2 రీస్ డేవిడ్స్ బుద్ధ [illegible]

మపనిషత్తులకు బౌద్ధమునకు సమానమైనదే. ఇంత భారతీయార్య ప్రపంచముతోబాటు బౌద్ధమతమును కర్మసిద్ధాంతమును తన్మూలమున నిర్వాణమును లభించునని విశ్వసించెను. ఉపనిషత్తులలోగూడ నిఖిల వాంఛామూలశాఖలన్నియుగూడ దుఃఖము, క్లేశమయజీవితము నిహ లోకప్రధానసత్యము అని అంగీకరించియే యున్నవి. బుద్ధుడు తన ధర్మమునకు నుపనిషద్ధర్మమునకును భేదమున్నదని తలచి యుండలేదు. ఉపనిషత్తులయొక్కయు, తదనుచరులయొక్కయు సానుభూతి తనకుం గలదని యాతడు నమ్మెను. ఈ మతమునందుగల అర్హతులను, ఋషులను గూర్చి యెంత గౌరవ భావమాతని కుండెనో బ్రాహ్మణుల నంత గౌరవ భావముతో జూచెను. ఇన్నిచేసైన బుద్ధమతము వేదాంతమతశాఖయే. "బౌద్ధమతము, వైదికమతమునుండి పుట్టి, పెంపొంది, వ్యాపించెను"[1] మేము రచింపబోవు భాగములలో, మునిప్రవర్తన మెట్లు బౌద్ధమత జీవశక్తి యైనదో చూపుటకు ప్రయత్నింతుము.

దుఃఖము

తన యాత్మానుభవముచే బుద్ధుడు నాలుగు విషయములు సత్యములని నిశ్చయించెను. ఒకటి దుఃఖము,[2] రెండు దుఃఖకారణము,[3] మూడు దుఃఖము నివార్యము,[4] నాలుగు దుఃఖనివారణోపాయము.[5]

మొదటి మహత్తరవిషయము క్లేశక్రౌర్యము జీవితము దుఃఖానుభవము. "ఇది దుఃఖమునుగూర్చిన ఆర్యసత్యము. జన్మము దుఃఖము, జర దుఃఖము, రోగము దుఃఖము, మరణము దుఃఖము, అనిష్టప్రాప్తి దుఃఖము, ఇష్టవియోగము దుఃఖము, తృప్తిచెందని యే యిచ్ఛకామమైనను దుఃఖమే. ఒకమాటలో, మోహసంగములనుండి జనించిన పంచరాసులు దుఃఖమే"[6] బుద్ధనియుగమందు సునీత

---

౧ రైస్‌డేవిడ్స్ బుద్ధిజమ్ పుట ౮౩ ౨ దుఃఖము ౩ సముదయము ౪ నిరోధము ౫ మార్గము ౬ దేహధారణ దశ ౭ సంకల్పహేతువులు ౮ ధర్మ రాజ్యస్థాపనము పుట ౫

మేధావులు గంభీరభావసమన్వితులు, సత్యసంశోధనశీలమైన యీ జీవితమున కర్థమేమి యని యడుగుచుండఁగా దుర్మార్గులు బాధించుటకు శక్యముగానట్టిది, ఆయాస ముడిగి శాంతి నిచ్చునదియు నగు నిర్వాణము నెసఁగా, దుఃఖతరణోపాయమును గోరుచున్న జనులకు బుద్ధుఁడు తన సందేశమును వినిపించెను. జీవితము దుఃఖమయమను విషయములో బౌద్ధమతము ప్రత్యేకముగాఁ జెప్పిన దేదియుఁగాదు. బుద్ధుఁ డీ విషయము ననవసరముగా నతిశయోక్తితోఁ జెప్పెను. మానవ విజ్ఞాన పరిమితమైయుండు, జీవిత దుఃఖలక్షణమును బుద్ధుఁడు వర్ణించినంత మోహస్వరూపముగ, విపరీతపదజాలముతో నెవ్వఁడు వర్ణించియుండలేదు. ఉపనిషత్తులలో సూచింపఁబడిన యీ భావము బౌద్ధమతములోఁ గేంద్రస్థానము నాక్రమించినది. ఆ యశోధరాగౌరి పరించిన దారిద్ర్య జీవితాదర్శము ఆత్మార్పణమహత్త్వము సర్వసంగత్యాగము బుద్ధుని మానసమును మంత్రముగ్ధునిగా బంధించెను. ఈ లోకమునుండి తరణోపాయమునకై ప్రజలను బత్తింపఁజేయుటకై లోకదుఃఖమతిశయముగాఁ జిత్రింపఁబడెను. ఈలోకమునందుఁ బ్రజలసుఖమునకై సర్వయత్నములు చేయవచ్చును. సంఘము ధర్మమును నిర్మూలింపవచ్చును గాని మానవునికిఁ దృప్తి లభింపదు. బుద్ధుఁడు బ్రతుకే దుఃఖమనియు వ్యక్తిత్వమును పోషించుకొనుటకుఁజేయు కృషియే దుఃఖమనియు, చంచలలక్ష్మీకటాక్షము భయంకరమనియు నిర్ణయించెను.[1] ధర్మపదమిట్లు చెప్పుచున్నది "ఆకాశమందుఁగాని సాగరగర్భమునగాని, పర్వతగుహాంతర్గత మందుగాని మృత్యువు లేకుండనుండదు మృత్యువు ప్రవేశింపఁజాలని స్థలమేచటను లేదు" ఎంతటి మహోన్నత ధర్మధీరుఁడైనను, నెంతటి యత్యద్భుత శక్తిసంపన్నమైనను గాలవశమై, మృత్యుదంష్ట్రలకుఁజిక్కి చెడవలసినదే. సర్వము నంతమును బొంద యాశలు, వాంఛలు, మన భయములు, నూహలు నన్నియు మఱపను

[1] బుద్ధుఁడు చెప్పెను: జీవుల సంసారము నాది లేదు. అజ్ఞానాంధకారమునఁబడి తృష్ణాశృంఖలాబద్ధులైన జీవులు స్వేచ్ఛనొంది విహరించుటకు దారిలేదు. వత్సలారా! మీ పెక్కుయో ప్రేమతోఁ గోరినది లభింపదు; ఆయువు నేరసించినదే లభించును. ఆటంకమైన యీ యనంత దీర్ఘ జీవయాత్రలో మీరు విడిచిన దుఃఖజలసాగరములు పెద్దవా? చతుస్సాగర జలము పెదవా? అప్రియమైనదానిని పొందునప్పుడు తల్లిచావో సోదరమరణమో

సంగ్రహముగఁ జెడి నశించి యెన్నఁడు నవి పుట్టియుండుననియె వు
మహాయుగములు, కల్పములు క్షణములో గిఱ్ఱునఁ దిరిగి పోవును మృత్యు
శాసనము నతిక్రమించువారు లేరు మరణము సర్వజీవధర్మము మానవ
లోకవస్తువుల క్షణభంగురత పెక్కువ యని విచారగ్రస్తుల నొనర్చును
తాను గోరుచున్నవాని మానసము గ్రహింపఁ జాలఁడు మనము కలఁబోయు
దృశ్యములను మనము అలకింపఁ జాలము కామసంతృప్తి యంతయు
దుఃఖమయము సంపాదించి యనుభవించు శక్తికి మించిన కోరికలు
పెందుగనే యుదయించి అంతు లేని వాంఛచే నిండు దుస్సహా
దు స్థితిని జూచిన మానవజీవితము శాపగ్రస్తమని తోఁచును ఊహచే
బాధింపఁబడి, అదృష్టముచే మోసగింపఁబడి, ప్రకృతిశక్తులచేఁ బరా
జయమొంది అసంతుష్టమైన రక్తవ్యభిచారముచేఁ గ్రుంగి మరణవీథిచే
స్థైర్యము చెడి రాఁబోవు జన్మములలో నిట్టి దుఃఖకరం బగుయే తిరిగి
ప్రాప్తించ నను విషాదము చుట్టుకొట్టి యానపుఁడు, "ఇచటినుండి పారి
పోవుదును మరణమే శరణ్య"మని మొఱపెట్టును ఇహలోక దుఃఖ
జాలమునకు మందు దానినుండి తొలఁగిపోవుటయే

అనిత్యత్వమునుగూర్చి వర్ణింపనలవిగాని విచారము, సత్ప్రవర్తి
నముయొక్క విషాదకరమైన వ్యర్థత్వము బుద్ధిమంతులను లింపఁ
జేయు సత్యములు, థియోసాఫిస్టుపత్రికలో (౧౯౧౧) 'సత్ప్రవర్తనా
ప్రయత్న వైఫల్య" మను శీర్షికతో వ్రాసిన వ్యాసమందు క్యాంటు
తత్త్వవేత్త, లైప్నిజ్ ప్రకటించిన జీవితమునందలి ఆశోత్సాహవాద
మునకు సమాధానముగా నిట్లు వ్రాసినాఁడు, "సమ్యక్పరిశీలనము గలిగి
వయస్సు గడచిన వ్యక్తి యెవడైనను మానవజీవితముయొక్క విలు
వనుగూర్చి పరిశీలించినచోఁ దానిదివరకు జీవించిన పరిస్థితులలోనే కాక
యే యితరపరిస్థితులలోనైనను మరల నీఁ బ్రాయిమానవజీవిత నాటక

బంధురనిధమె సంపన్నామో కలిగి లెక్కలేని జన్మములనుండి మరను జంపున
పతితీర్థ్యము నివసించిన మహాత్ముని చేయునంగా చిన్ని కోరికలచే నా గోచగి
న కోరికలు లచేను మీరు దుఃఖము ననుభవించి విడిచి కన్నీటి సంద్రముతే
పెద్దో చతుస్సాగరములే పెద్దవో బాగుగా నాలోచించుకొనుఁడు

సంయుత్తనికాయము ఓల్డెన్ బెర్గు బుద్ధుఁడు పుటలు ౨౧౬-౨౧౭

దంబు లనం బ్రవేశింప నిచ్చుచున్నానా?" మహాతత్త్వవేత్తల విషాదదుఃఖములు పరిజ్ఞానముచే గలిగినవై యుండవచ్చునను ఊహయే కాని ఆలోచించెనని వారికి కొంత విషాద ముండదు.

బుద్ధుడు లోకజీవితముయొక్క దుఃఖపక్షము నెక్కువచేసి వర్ణించినమాట సత్యము. జీవితమును గూర్చిన బౌద్ధుల దృష్టిలో ధైర్య సాహసములు లోపించినవి. దుఃఖము నుద్ఘాటించుట, కేవల మసత్యమైనను గాకున్నను నిజము కాదు. సుఖముకంటె దుఃఖ మధికమయిన దనుట కల్పితభావము. బుద్ధుని మనమున నుంచుకొనియే నీట్షే యిట్లు నుడివినాడు "వారొక రోగినో, వృద్ధునో, శవమునో చూచి జీవితము వ్యర్థమని నిర్ణయింతురు" నిజముగా ననిశ్చర్యముచే జీవితపు విలువ హెచ్చునను యౌవనసౌందర్యము మనోవిజ్ఞానౌన్నత్య గరిమయును, నశ్వరములైనచో నట్టివే జన్మయాతన, మరణవేదన యున్నవై యున్నవి. అంతోకరమైన దానిని క్లేశకరముగాను, క్లేశకర మైనదాని నింకను క్లేశకరమైనదానిగాను వర్ణించిన లక్షణము బౌద్ధ మతలక్షణమై యున్నది. వారు శరీరములోనే మాలిన్యము క్లేశకరము, విషాదపూరితము దుఃఖజనకమైన దానినైన నట్లే యతిశయోక్తితో వర్ణించిరి. మతముయొక్క లక్ష్యము ప్రాణికోటిని పాపదుఃఖములనుండి రక్షించుటే కావున బ్రతిమతమును దుఃఖము నతి భయముగానే వర్ణించి యున్నదనియు నందుచే బౌద్ధమతమున కిది ప్రత్యేకదోషము గాదనియు బౌద్ధులు వాదింతురు. లోకము సుఖముగా నుండిన మతమే యవసరము లేదు. మరణశీలమైన యీ లోకమునుండి మన మెట్లు బయటపడుదుము? ఈ ప్రశ్న నుపనిషత్తు లడిగినదే. దానినే బుద్ధుడు ద్విగుణీకృతమగు నావేశముతో నడిగినాడు. బ్రాహ్మణుడైన నచికేతుడు కఠోపనిషత్తులో యముని నిట్లడిగినాడు "నీవు నాకీదలచిన మందిరములను నృత్యగానములను నీవే యుంచుకొనుము. నీ దర్శనమైనచో నివి మాకేమి సుఖము నిచ్చునా?"[1] బౌద్ధుడిట్లడుగును, "లోకము దుఃఖాగ్నిం బడి దహింపబడుచుండగా, నవ్వులాట సంతోషము నెట్లున్నవో! అంతయు జీకటియైయుండగాం, గాంతికొఱకేల యన్వేషింపరు? జరాదౌర్బల్యములచే నీ దేహము క్షీణించిపోవును. పాపరాశియైన శరీరము నష్టము కాక తప్పదు. పుట్టినవానికి జావు తప్పదు."[2]

---

౧ కఠ ౧ ౧ ౨౬. (౨) ధమ్మపదము ౧౪౬, ౧౪౭, ౧౪౮

పౌనఃపున్యము, వైరాగ్యము అని బుద్ధుని [illegible] యోగ్యము కానట్టి నిరాశావాదమైనదో [illegible] మునుసున్న యానందముకొఱ కిహలోకజీవి [illegible] మనుదీ నిరాశాతత్త్వమైనదో [illegible] మట్టదీ కాని [illegible] నిరాశాతత్త్వము కాదు [illegible] తేపిరి, " [illegible] మాయాసాస్య [illegible] కొన్ని బౌద్ధశాఖలిట్లే చెప్పుటచే నిరాశాతత్త్వ [illegible] కాని పూర్వబౌద్ధ ధర్మ మట్టిది గాదు జీవితవేగ [illegible] పరమని యిది చెప్పునుగాని, మానవస్వభావము [illegible] గలదనియు, నైతికశిక్షణము ముక్తి నియంగిల [illegible] వచించును బుద్ధుని మానవము సృష్టి [illegible], నది యొక మహోద్దేశ్య [illegible] కాదు [illegible] జయించశక్తిగలదై యున్నది [illegible] వహించవలసి యున్నారు, ప్రతిహృదయ [illegible] జనను, వీనిద్వారంయనగే శ్రేయోమభివృద్ధి [illegible] లభించు లోకము [illegible] మైనను, [illegible] కేవలము జీవితవ్యర్థతను, [illegible] మైన విదికి [illegible] తత్త్వమును, నిరాశాభావము నాతడు బోధించియుండలేదు [illegible] దు ఖములను ప్రతిఘటించి, శుద్ధసత్త్వపూర్ణమైన అద్వితీయ [illegible] మును [illegible] లుపు

౮

దుఃఖకారణములు

దుఃఖకారణములను నిర్ణయించు [illegible] విషయమున బౌద్ధమతము [illegible] దకావిభాగము, తత్త్వ [illegible] యున్నది "ఇప్పుడిది దుఃఖకారణమును దెల్పు మహ [illegible] కామదాహమే యితరకామములను [illegible] చేయుచున్నది దీని వలన నింద్రియవినోదములు పెరుగుచున్నవి [illegible] నింకొకసారి తృప్తికై చిత్తము విహరించుచున్నది ఇంద్రియసంతుష్టికై,

8

కాంచనాభిలాషయుం బెరుగుచున్నది"౧ దుఃఖకారణము [illegible] బుద్ధుని శిష్యులకు చెప్పినవి వానికి నిత్యమైనది సుఖము అనిత్యమైనది దుఃఖమును 'యోవై భూమా తదమృతమ్ అన్యదార్తమ్' నిత్యమై మార్పు లేనిది సత్యము, మోక్షము నానందము కాని [illegible] శీలమైన లోకము దుఃఖాత్మకము జననమరణముల [illegible] ఇందు సత్యము లేదు అవి లేనిచోటే నిర్వాణము దుఃఖ [illegible] కారణమన్నియు నశ్వరములే కనబడినంతనే అన్నియు నశించుచున్నవి నిత్య జనన మరణ ప్రవాహాత్మకమైన జీవి నిమిత్త [illegible] బద్ధమైనది "ఓరాజా, మూఁడువిషయములు లోకము [illegible] తెలిసికాని, తెలియకగాని, జరామరణములు [illegible] లేదు అశాశ్వతము కాని గుణముగల దేదియు నీలోకమున దొరకదు పరమసత్యస్వరూపమైన వస్తువిచట లేదు'౨ 'అనిత్యమైనది, [illegible] మునులారా సుఖమా, దుఃఖమా?" గురుపతా దుఃఖమే౩ అనిత్యత దుఃఖము నొసఁగుటే కోరిక దుఃఖకారణము, [illegible] మనిత్యము,పరివర్తనశీలము, నశ్వరము లైనవానినే కోరుదుము మనము కోరిన వస్తువుయొక్క అనిత్యతయే మనకాశాభంగము [illegible] గలుగఁ జేయుచున్నది సుఖము లన్నియు క్షణికములు జీవితము దుఃఖాత్మక మను మూలసిద్ధాంత [illegible] గ్రహింపఁ బడినది

బుద్ధుఁడు లోకములో సర్వ మశాశ్వతమని నిర్ణయించి, శాశ్వతమైన దొక్క ఆత్మయే [illegible] నది యీ లోక వస్తువు కాదని వాదించినాఁడు ప్రతివస్తువు అనాత్తా (అనాత్మ) "దేహము ఇంద్రియ వ్యాపారము దర్శనము, సంగములు, చేతస్సమ్మ నన్నియు నశ్వరములు, దుఃఖహేతువులు అన్నియు ననాత్మస్వరూపములే [illegible] దియు సత్యముగాదు, కేవలసత్యాభాసములు మనము జీవమనుకొను నది శుష్కక్రియాసంపుటి దానికొఱకు బాధపడవలసినంత వస్తువు గాదు

---

౧ ధర్మరాజ్యాధారములు పుట ౭

౨ మిళింద [illegible] ౧౨ చూడు [illegible] ధర్మ [illegible]

[illegible] ఓల్డెన్‌బెర్గు బుద్ధుఁడు పుటలు [illegible]

౩ మజ్ఝిమ నికాయము [illegible] బుద్ధఘోషుని అత్థసాలినీ

మానవులు కలవరించుటకుఁ గారణ మజ్ఞానము "జరామరణములు, దేని నుండి దేనిపై నాధారపడి వచ్చుచున్నవి? అవి జన్మముపై నాధారపడి జన్మించుటవలన వచ్చుచున్నవి. అజ్ఞాన మణఁగినచో, భావము లణఁగును భావములు తొలఁగినచో యీ భావసవము నశించును౧ తుచ్ఛ కాంక్ష లజ్ఞానములు జ్ఞానోదయముతో దుఃఖాంధకారము పటాపంచ లగును అజ్ఞానము, దుష్కాంక్షము నొకే సత్యముయొక్క భావకర్మములై యున్నవి నిరర్థక మూర్ఖసంకల్పము తుచ్ఛకామసంజాతము తుచ్ఛకామము వ్యర్థసంకల్పజాతము అనుభవములో రెండు నొకటే బౌద్ధులకు, గాంధూతిత్త్వవేత్తలకు జ్ఞానము, సంకల్పము నొకటే వానికి భేదము లేదు చేతన మను శబ్దములో నాలోచన సంకల్పము గూడఁ గలవు ఆలోచనా పరిశ్రమ, బుద్ధి సంకల్పశుద్ధి మార్గములు జీవితమున కజ్ఞానము సరాలకారణవ. స్పష్టమై, సునిశితమై, పరిశీలనాత్మకమైన యొక్క చూపునకే, లోకమందన్నియు-భార్యాసుతులు, కీర్తి గౌరవములు, సిరిభాగ్యములు క్షణికములని, వ్యర్థములని తెలియఁగలదు 'దేనిని యీనాడు నమ్మి బ్రతుకఁజూచిన నది మన కపం కృత్తినే యిచ్చును"–

౨౫,౦౦౦ సంవత్సరముల వెనుక బుద్ధుఁడు మనకొక అనుష్ఠాన తత్త్వమును నిర్మించి యిచ్చినాఁడు నేఁటి భౌతికశాస్త్రము, విజ్ఞానము నట్టి తత్త్వమునే నిర్మింప యత్నించుచున్నది భౌతికవస్తుస్వభావమునుగూర్చిన విద్యుదాకర్షణ సిద్ధాంతము (Electro-Magnetic theory) భావప్రపంచమున విప్లవము కలుగఁజేసినది పదార్థము జడము కాదు, నిత్యస్పందమైన యణుశక్తి గర్భితము యమ్ బెర్గ్సన్‌చే రచితమైన మనశ్శక్తి గ్రంథమువలన, మనస్తత్త్వమునఁగూడ నొక విప్లవము సంభవించినది వస్త్వనిత్యత్వము, తెంపు లేని పరివర్తనములనుండి, బుద్ధుఁ డొక పరిణామసిద్ధాంతమును నిర్మించెను ఆత్మలు, జీవనములు, నిత్యము మార్పుఁగొందుచున్న సంచలనశక్తులు, ప్రవాహరూపములు నని బుద్ధుఁడు నిరూపించెను దృశ్యాదృశ్యరూప పరంపరల సముచ్చయమే

౧ లలిత విస్తరము

౨ మజ్ఝిమ నికాయము ౧-౨

జీవితపు నియాతని భావము ౧ అదియొక పరుగిడుచున్న ప్రవాహము ౨ ఇంద్రియములకు, శాస్త్రమునకు గోచరించు లోకము క్షణక్షణము మారుచున్నది. పౌనఃపున్యముగా పరిణమించు జననమరణచక్ర పరిభ్రమణమే జీవితము. జీవితము విద్యుచ్చంచలమైనను శతవర్ష పరిమితమైనను, పరివర్తనాత్మకమే సర్వము. మార్పే మానవుడైన సంబంధము అన్నియు మార్పునకు లోనైనవే యని బౌద్ధులన్నియు నంగీకరించును. బుద్ధుడు మహత్తరలోదాహరణమిచ్చి, పెక్కు పరివర్తనముల సముచ్చయరూపమే లోకమని ఋజువుచేసినాడు ౩

> "లోకపరంపరలు, సృష్టులయములు మధ్యమందు
> నిత్యము పరిభ్రమించుచున్నవి నదీప్రవాహముపై
> నీటిబుడగలవలె నవి పుట్టుచుఁ బ్రకాశించుచుఁ
> పగిలిపోయి నీటఁగలిసి కొట్టుకొనిపోవుచున్నవి "౪

అగ్నిజ్వాల యొడ తెగనిదై కన్పట్టుచున్నను, ప్రతిక్షణము నది నూత్న జ్వాలయే. ప్రవాహము నిత్యము నూత్నజలముచేఁ బోషింపఁబడుచున్నది. సర్వ మొడ తెగని మార్పులోనున్న దనునదే బౌద్ధతత్త్వ కేంద్రసత్యము. లోకములో నున్న దేదియుఁ బరిపూర్ణ సత్యలక్షణమును గలిగియుండలేదు.

"జన్మించిన దేదియు మరణింపకుండ నుండనేరదు "౫

"పుట్టుక కేది వశమైనదో, అది నాశనమునకు వశి యగును "౬

జన్మించిన సర్వము మరణించుట దురతిక్రమణీయము. జీవించు కాల పరిమితిలోనే భేదము కలదు. కొందఱు కొన్ని సంవత్సరములు, మిగిలినవారు మిక్కిలి స్వల్పకాలముమాత్రమే జీవింతురు. పరివర్తనమే సత్యగర్భము. ప్రపంచమునకు నిత్యతగాని యేకత్వముగాని లేదు. అది యొక శక్తి ప్రసరణకే. ప్రకృతివస్తువులు ప్రదర్శించు మార్పులు

---

౧ పాదుభావోఽభావాదో ౨ పెట్టుపులన్నియు మారుచున్నవి. అన్నింటియందు సత్యము (హెరాక్లిటస్ ఫ్రాగ్మెంట్సు ౪౬ ౮౪) ౩ గోర్జ్ హెరాక్లిటస్ నిత్యము ప్రజ్వలించుచున్న అగ్నియే జగము. బుద్ధుడు హెరాక్లిటస్ ఇరువురు సమకాలికులు. అగ్నియే ప్రపంచమునకు సృష్టిమూలమని ఋజువుచేయఁ గూడదని కొందరి ౪ మహావగ్గము ౧ ౯ ౧ ౨౧ ౫ పెల్లి హెల్లాప్ ౬ అవిరమ్మతో వ్యాఖ్య ౭ మహావగ్గము ౧ ౨౩

నాశనములవలన నీ భావ ముదయించి యుండనగును మన మెఱిగిన జీవిత మవిచ్ఛిన్న పరివర్తనమే సజీవప్రపంచము మని మన ప్రతిబింబము ప్రతిస్వరూపము పరిణామదశలో నొక తాత్కాలికావస్థయై, యట్టి దశాపరంపరల సముచ్చయమే "ధర్మధాతువు" లేక లోకమగుచున్నది "ఓకచ్చానా! ఈ ప్రపంచము ద్వైతభావమునుండి జనించుచున్నది, 'అది ఉన్నది, అది లేదు అనునవి రెండు భావములు కాని సత్యము జ్ఞానము నెఱింగినవారు లోకములోని వస్తువులన్నియుఁ దమ కన్నుల యెదుటనే పుట్టుచున్నవని తెలిసి, "అది లేద" నుట కవకాశములేదని గ్రహింతురు సత్యజ్ఞానములు గలవారు వస్తువులెట్లు రూపరహితములై పోవుచున్నవో చూచినచో "అది యున్నది" అని చెప్పఁజాలరు "సర్వము నున్న" దను సిద్ధాంతము ఓ కచ్చానా, ఏదియును లేదను సిద్ధాంత విపరీతభావము సత్య మీరెంటికి మధ్యమస్థితి ౧ అనాద్యనంతమైన పరివర్తనమే యున్నది ఈ పరివర్తన మొక్క ముహూర్త కాల మాగి యొక వ్యక్తి యేర్పడు కాల మెన్నఁడును దటస్థింపదు నామరూపములచే నొక వస్తువును గుర్తించులోపుననే యది మాఱిపోయి, యింకొక వస్తువగుచున్నది ౨

ఇట్టి మహాపరివర్తన ప్రవాహములోఁ జలనములనుగూర్చి కాక వస్తువులఁగూర్చి యెట్లూహించుట ఒకదానివెనుక నొకటివచ్చు మార్పుల కంధులమై యీహాంపవచ్చును పరివర్తన ప్రవాహములోఁ గొన్ని చోటులందు గుర్తులు పెట్టుకొని, యా గుర్తులమధ్యమందున్నవి వస్తువులని తలఁచుచున్నాము వస్తుసమానత్వము నిజము కాదు వివిధదశా సంబంధములచే నిలకడగల లోకమును మనము నిర్మించుకొనుచున్నాము ప్రపంచమనఁగా బరస్పరసంబంధముగల, కారణకార్యములయొక్కయు పూర్ణత్వాంశముల యొక్కయు వస్తుగుణములయొక్కయు బాంధవ్యములు కావలయున్నది స్థిరములై నవని మనము తలఁచుని వెనిమిది సంబంధభావములు, సృష్టలయములు, ఆరంభవిఘ్నములు, ఏకత్వము నానేకత్వము రాకపోకలు, వస్తుస్థితిస్థితుల స్వభావములైన నన్యోన్య

౧ సంయుత్తనికాయము ఓల్డెన్‌బెర్గ బుద్ధుఁడు పుట ౨౪౯ ౨ చూ సంయుత్తనికాయము ౩౦ అ ౫౦ ౧౬

సంబంధములు లేనిది యుండఁజాలదు. ఈ సంబంధము లన్నియు ముఖ్యావసరములు గావు. అవి క్యాంటు పండితుఁడు చెప్పినట్లు, వస్తువుల స్వస్వరూపములైన సత్యములుగావు. అవి వ్యవహారప్రపంచమునందే వర్తించును. మన మెంతకాల మీ తాత్కాలికపరిమిత సంబంధములు సుస్థిరములని తలపోయుదుమో, అంతకాలము సర్వదుఃఖమూలకుఁ గారణమైన అజ్ఞానమున నుంటిమని యర్థము. జీవిత మొక వస్తువుగాని, వస్తుదశగాని కాదు; అదియొక అనవరతపరిణామము. బెర్గ్సన్ తత్త్వ మిందు బీజప్రాయముగ నున్నది.

పరివర్తనముయొక్క అవిచ్ఛిన్నత్వమును [illegible] వస్తునామకరణము చేయుచున్నాము. బిడ్డఁడు—చిన్నవాఁడు యువకుఁడు—మధ్యమవయస్కుఁడు—వృద్ధుఁడు నొకఁడే. బీజము వృక్షము నొకటే. వేయేండ్లు మనుగడగల వటవృక్షము, ఒక చిన్నబీజమునుండి [illegible]న్నమైన అంకురమే. ఎడతెఱిపిలేని చలనమే వస్తువులకు రూపము నిచ్చుచున్నది. మనదేహకారణమైన పదార్థము, అగ్నికారణమైన [illegible] క్షణక్షణము మాఱుచున్నను, దేహము, అగ్ని [illegible] భ్రమించుచున్నాము. కొన్ని [illegible] వస్తువని చెప్పుదుము; అందు మొదటిదశ రెండవదశకుఁ గారణమగుచు, ఏలన, మొదటిది రెండవది సమానముగానే యున్నట్లు గోచరించును. భ్రాంతిమూలమైన యీ వస్తుసమానత్వము అనేక క్షణికదృశ్యములను [illegible], దాని అవిచ్ఛిన్నత, నిత్యపరివర్తనశీలమైన ఏకద్రవ్యమని చెప్పబడును. అనేక తాటస్థ్యముల సంఖ్యయే ప్రవాహము. అనుక్షణము నవి దృశ్యములగుచు నదృశ్యమగుచు, నూతనదృశ్యము లేర్పడుచు నిట్లే [illegible] వేగముగాఁ దిరుగుచున్న యొక నిప్పు [illegible], పూర్ణమైన [illegible] మను భ్రాంతిని జనింపజేసినట్లే పరివర్తన వేగాతిశయము [illegible], వస్తు వొక స్థిరమైన రూప మను భ్రాంతి జనించుచున్నది. భ్రాంతికారణమైన యట్టి వస్తువున కొక రూపము, నామము [illegible] వ్యావహారికముగా నవసరమైన పని. నామరూపముల సమూహము నామరూపము[illegible]

* బౌద్ధమత[illegible] [illegible] ముఖ్యముగాఁ బెట్టబడి[illegible]

వెనుకనున్న వస్తుసమానత్వమును సూచింపదు మఱియు, ఏట్టి వస్తువున కొక నిత్యత్వ మాపాదింప యత్నించుట కేవల మానసికవ్యాపారము గను మది వర్జించుచున్నదందుము వర్షమున్న దికాని 'అది యేదియును లేదు చలనము తప్ప వేఱేమియును లేదు కర్త లేని కర్మవస్తువు లేని చలనము నున్నది

మార్పుల కన్నిటి కాధారభూతమైన యొక మార్పులేని వస్తువునకు బదులుగా బుద్ధుఁడు కారణధర్మమును బ్రకటించి, దానివలనఁ బరివర్తనము యొక్క అవిచ్ఛిన్నతను నిరూపించెను విశ్వవ్యాప్తమైన కారణధర్మము, తదంగమైన యనంతావిచ్ఛిన్నతాసూత్రము, నివియే బుద్ధమతము భారతీయ విజ్ఞాననిధికొసంగిన రత్నములు స్థితి మార్పే, అది మార్పుల పరంపర అన్నిటికి "ఉత్పాద, స్థితి, జరా నిరోధములు" గలవు "లోకములో నేది యున్నను నది కారణావస్థాసంజాతము, పూర్ణముగా ననిత్యము" కారణభవ మెల్ల నశించును "ఏదేది పుట్టి, రూపము కలిగి, గోచరించునో ఆ యా వస్తుగర్భమునందే దాని నాశనబీజము లున్నవి" "సముచ్చయపదార్థము వార్ధకము నొందితీరును" ప్రతి వస్తువు కల్పితము దాని స్థితి అవిచ్ఛిన్నపరివర్తనముల సంపుటి ప్రతి పరివర్తనమునకుఁ బూర్వపరివర్తనమే కారణము ఒక వస్తువనఁగా, నొక శక్తి, ఒక కారణము ఒక యవస్థ దానినే ధర్మమందురు బుద్ధుఁడు చెప్పినాఁడు, "నేనొక ధర్మమును జెప్పుచున్నాను ఉన్నది మాఱును దాని యుత్పత్తిచే నిదియు వచ్చినది అది లేకున్న నిదియు లేదు"౧ బుద్ధునికి నుపనిషత్తులకు వలెనే ప్రపంచమతయుఁ గారణబద్ధమైనది వస్తువులకు స్వయంస్థితి లేదనియు నవి కారణజాతమైన కార్యపరంపర యనియు నుపనిషత్తులు చెప్పగా వస్తువు లవస్థాసంజాతములని బుద్ధుఁడు చెప్పెను పూర్వబౌద్ధమువలెనే ఉపనిషత్తులును విరతి లేని మార్పు, అనవరత పరివర్తనక్రియయుఁ గల యీ లోకములో మానవునకు శాంతినిచ్చు స్థానము లేదని స్పష్టముగాఁ జెప్పెను

వ్యవహార ప్రపంచమునఁ బరస్పరాధారభూతమైన సంబంధముచే "ప్రతిత్యసముత్పాదము"చే వస్తుస్థితి యేర్పడును కారణవిధానము

౧ మజ్ఝిమ నికాయము ౨౫ ౩౨

స్వయముగాఁ బరివర్తనము గలది [illegible] వస్తువు యొక్క [illegible], లేక ధర్మ మా వస్తువునందు గర్భితమై యున్న [illegible] సంబంధిన్యాయమే మార్పు నొందు వ్యక్తి యొండు లేదు [illegible] పరివర్తనము గలది న్యాయసిద్ధాంతము చెప్పు [illegible] కర్తృత్వము [illegible] కారణమని చెప్పుటకు వీలులేదు [illegible] స్వశక్తిపై [illegible] యెట్లుచెప్పవచ్చునో యట్లే, కారణమునకును [illegible] గలదని చెప్పవచ్చును [illegible] కారణసంబంధము వర్తించును [illegible] ముందుగా [illegible] ములోఁ గొట్టుకొనిపోవుచుండును [illegible] సంబంధములే మనకుఁ దెలియుటచేఁ గారణ సంబంధము [illegible] కాని [illegible] కారణమని [illegible] మెఱుఁగుదుము కాని [illegible] నిసే నోపెక్షోయురు సంకల్పమనెడు [illegible] ములనన్యము, జగత్కారణము [illegible] సంబంధము స్పష్టము [illegible] కారణవాదము నింతకంటె [illegible] వయిర్పస్ [illegible] [illegible] వాదముగా మార్చుట [illegible] ఒకే [illegible] యొక్క [illegible] విషయములకు, కారణయోగ్యము [illegible] లద్దిలి యున్నవో [illegible] శాస్త్రములోనిది, [illegible] బౌద్ధమతాశ [illegible] తత్త్వము నిర్మించుట [illegible] వర్ణనము మార్పిస్తే [illegible] యుద్ధుఁడు ఆ [illegible] కరించినాఁడు

[illegible] కారణాత్మక [illegible] గాదు అల్లియైనచో, [illegible] దశావతరంగ [illegible] ఉదయించుచుండు [illegible] యుండును [illegible]

దశాపరంపర, స్వయంశక్తి గలిగి, యింకొక దశాపరంపరగా నదియే మాఱుచున్నది గతదశయే భావిదశారూప మగుచున్నది శక్తిని పరంపరానుగతముగా నొసగు పరిణామ తత్త్వమును బౌద్ధమతము నమ్మును ఒక దశ, నూతనదశాబీజమునకుఁ దన శక్తి నొసగుచుండును బౌద్ధ కారణవాదము బీజము వృక్షముగా మాఱు పద్ధతి ఇందు బీజవృక్షము లొక దానికొకటి యవసరము జీవితమంతయు నొక శక్తి అది మనకుఁ జూపట్టదు కాని, యున్నది, దాని శక్తి మన కాంతరంగికముగా ననుభూతము పరిణించు పరిణామము స్వయంవికాసశీలము గలది అది ఒక దాని వెనుక నొకటిగా నుదయించుచున్న యెడతెగని రూపపరంపరగా గోచరించును కాని యిదొక అవిచ్ఛిన్న వికాసము ఒక అవిభాజ్యమైన రాగము వంటిది గతము వర్తమానానుగతమై, బాహ్యదృష్టి కనేకములగు ముందువెనుకలు గల విషయపరంపరవలె గోచరించును అప్పుడు జీవితమనఁగా నొకదాని వెనుక నొంటిగా వచ్చు దృశ్యపరంపరయే కారణవాద మనఁగా నాగసేనుఁడు చెప్పినట్లుగా దశాపరంపరయే

పూర్వబౌద్ధము, ఉపనిషత్తులు ప్రకటించిన జగదనిత్యత్వ సిద్ధాంతమునే అనంతర బౌద్ధతత్త్వవేత్తలు క్షణికవాదముగాఁ బెంపొందించిరి వస్తువు అనిత్యము అని చెప్పుటకును, క్షణికము అని చెప్పుటకును భేదమున్నది వస్తువులు గాక వస్తుజ్ఞానమే క్షణికమని బుద్ధు నభిప్రాయము ఏలన నాతఁ డిట్లు చెప్పెను "శరీర మొక యేడు లేక నూఱేండ్లుండును, లేక అధికముగా నుండును కాని మనస్సు బుద్ధి చిత్తము ననబడున దహోరాత్రములందు నిత్యము మాఱుచు నొక క్షణములో నశించుచు నింకొక క్షణములో నుదయించుచున్నది"౧ శరీరము మనస్సు, చిత్తము మున్నగునవి "ఆత్మ" కాదని ఋజువు చేయుటే బుద్ధుని యాశయము ఇవి నిత్యములు గావు వస్తువుల అనిత్యతను జెప్పినప్పుడు క్షణికత్వమని భావము గాదు మనస్సును గూర్చి చెప్పినపుడే బుద్ధుఁ డనలమును ఉదాహరణముగా నిచ్చెను ఒక దీపజ్వాల, అనేక క్షణికజ్వాలల పరంపర ప్రతిజ్వాలయు నొక క్షణమే యుండును చిత్తపరిణామ మట్టిదే యని భావము చిత్త వికారముల

౧ సంయుత్తనికాయము ౨౨ ౯౬

క్షణికత్వమునకు వస్తువుల అనిత్యత్వమునకు భేదమును బుద్ధుఁడు స్పష్టముగా గుర్తించినాఁడు ఈ క్షణికత్వము అన్నిటికిఁ జెప్పినచో నదియే క్షణికవాదము అనంతర బౌద్ధవాదులు సర్వము క్షణికమని నమ్ముదురు నిత్యస్థితి ఆత్మవిరుద్ధభావమని వారు చెప్పుదురు సత్త్వమర్థక్రియాకారిత్వము అంకురముల నుదయింపఁజేయునదిగా బీజమున్నది నిత్యవస్తువు లట్టి క్రియాశక్తిని గలిగియుండవు మూఁడు కాలములలోను మార్పు లేనివస్తువు లున్నచో భిన్నకాలములలో భిన్నరూపముల నవి యేల ప్రదర్శించుచున్నవి వస్తువులప్రకృతి మార్పు లేనిదనియుఁ, గొన్ని యితరపరిస్థితులచే నదియు బహిర్గత మగు ననియుఁ జెప్పుచో, దానికి సమాధానముగా వారిట్లు చెప్పిరి ఒక పనిని చేయుట కొక వస్తువునకు శక్తి యున్నచో నా పని నది చేయును చేయకున్నచో నా శక్తి దానికి లేనట్లే కొన్ని పరిస్థితు లట్టి మార్పును గలిగియున్నచో, నా పరిస్థితులే యున్నవికాని నిత్యవస్తుశక్తి గాదు స్థితి యనఁగాఁ గారణసామర్థ్యమైనచో వస్తువులన్నియు ననిత్యములు "ఒకజీవియొక్క జీవితదశాకాలము, సరిగాఁ జెప్పుచో నతిస్వల్పము ఒకభావ ముండునంతకాలమే యుండునదియు ననిచెప్పవలెను ఒక రథచక్రము కదలుచున్నప్పుడొక చక్రభాగముపైఁ దిరుగును, ఒక చక్రభాగముపై నాగును అట్లే జీవిత మొక భావ కాలపరిమితి గలది ఆ భావము పూర్తి కాఁగానే, యా జీవితమును బూర్తియగును"[1] బౌద్ధమతము తరువాతయున్నసందే ప్రదర్శించిన యీ క్షణికవాదము ననుసరించినచో, చలనస్వభావము బోధపడుట కష్టము ఒక వస్తువు కదలుచున్నట్లు కనబడినచో దాని చలన మనుక్షణము నుదయించుచున్నది, ఒక అగ్నిజ్వాలవలె నది క్షణక్షణము పుట్టుచునే యున్నది, ఏ యొక క్షణములోను అది యొకే జ్వాల కాదు

ప్రకృతి యొక్క అవిచ్ఛిన్నపరిభ్రమణము కార్యకారణ బద్ధమైన యొక అనంతపరిణామము అది యెడతెగని యొక పూర్ణము అవిభాజ్యమైన ఏకత్వము ఏమి జరిగినను సర్వప్రకృతిచక్రమందు నొక చలనము బయలు దేఱి వ్యాపించును కేవల జడాత్మకప్రపంచ

1 విసుద్ధిమగ్గము 8 అ

ఎందైనను, బౌద్ధమత మొక విశ్వవిశాలనియమముండి, విశ్వక్రమ
కారణమైనదని చెప్పును "అదియొక బ్రహ్మాండస్వరూపమే కాని, దాని
కొక నిర్ణీతక్రమము లేదు" 1 విశ్వరూపచక్ర మొక కర్తగాని,
విదితమైన యారంభముగాని లేనిదై, కారణకార్యకేంద్రీకరణ
స్వభావముచే దొరలి పోవుచున్నది" 2

లోకక్రమమును పాళీభాషలో నియమ మందురు క్రీ పె 5-వ శతాబ్దికిఁ జెందిన బుద్ధఘోషునకుఁ గొంత పూర్వమును, పిటకముల రచనానంతరమునను, పంచక్రమములు పేర్కొనఁబడినవి కర్మనియమము లేక కారణకార్యక్రమము, ఋతు నియమము లేక జడపదార్థక్రమము బీజనియమము చిత్తనియమము ధర్మనియమము సదసత్కర్మలు శుభాశుభఫలితముల నిచ్చునని చెప్పునది కర్మనియమము ఒకవ్యక్తి చేయు శారీరిక హింసాదికర్మలు కొన్ని, ఆ వ్యక్తికిని, తత్సంబంధులకు దుఃఖమును గలుగఁజేసి, మఱికొన్ని సుఖముల నిచ్చును ఇది విశ్వవ్యాప్తమైన నియమము కర్మ, ఫలములపరుస నిది తెల్పును

జీవచలన పూరితమైన యీ విశ్వ మెడతెగని ప్రవాహమై, మాఱుచుఁ బెరుగుచు, యత్నించుచుఁ, బోవుచున్నను నిందొక నియమమున్నది పూర్వబౌద్ధునకు బెర్గసన్ తత్త్వమునకు నిదియే భేదము జీవితము నియమశూన్యమని, బెర్గ్సన్‌మతము, బుద్ధు నను సరించి జీవితమంతయు నొక సామాన్య నియమమున కుదాహరణము జీవితమునుగూర్చియు నియమమునుగూర్చియు బౌద్ధ తత్త్వ మొక దివ్యకాంతినిచ్చె, ప్రకృతిశాస్త్ర సిద్ధాంతములను బ్రకాశింపఁజేసి, వానికొక యర్థమిచ్చి, మానవుని యగూఢస్వభావలక్షణములను వ్యక్తపఱచును నియమమున్నదను విశ్వాసము, మానవజీవితముపై నున్న దుఃఖాంధమును దేలికపఱచి, ధైర్య మొసఁగి ప్రయత్నమువలన, నీ జీవిత లంపటము నతిక్రమించి పోవచ్చునని ప్రకటించినది

బౌద్ధమతమున కుపనిషత్తులకుఁ గల ప్రధానభేదము, తాత్త్విక సత్యమైన నాశరహితనిత్యసత్పదార్థము, మానవునాత్మ స్వరూపమై

పాదవాక్యములు

2 బుద్ధఘోష విశుద్ధిమగ్గ 1 7

యున్నదను విషయమునుగూర్చియే విశ్వక్రమగతినిగూర్చి బుద్ధుఁ డంగీకరించియున్నాఁడు అది శూన్యము నుండి జనించి, తిరిగి శూన్యమునకే పోవుచున్నదేమో చూడవలెను బుద్ధుఁడొక సర్వ మగు కేంద్రముగాని, ఒక నిత్యత్వనియమముగాని నిరంతరపరిభ్రమణాత్మకమైన లోకమున నున్నట్లు చెప్పియుండలేదుకాని, దాని యర్థము, చలనశక్తుల సంచారము తప్ప లోకమున నేదియు సత్యస్వరూపము లేదని కాఁజాలదు దొరలుచున్న యీ జగచ్చక్రమును మొదటఁ గదలించిన ప్రథమకారణ మేది యనునదే ముఖ్యమైన ప్రశ్న దానికిఁ గదలిక నెవఁడిచ్చెను? [illegible] చలనము, లోక మింకొ చలనమ నైనచో ఆ రెంటికి నేకస్థాన మేదైన నున్నదా? ఇంద్రియగోచరమైన ప్రపంచమునుగూర్చియే మనము తలఁచినచో ఏది దేనిపై నాధారపడి నదో మన [illegible] దెలియదు తాఁబేలుపై నేనుఁగున్నది యేనుగుపైఁ దాఁబేలున్నదా యనునట్లు, ప్రపంచకారణ మాత్రమునకుఁ గర్త యీశ్వరుఁడో లేక యొక పదార్థమో, లేక ప్రపంచమయి [illegible] శక్తిచే నిట్లు పరిణామము నందుచున్నదో చెప్పఁజాలము అను [illegible] ములనే బుద్ధుఁ డంగీకరించు వస్తువులు [illegible] మార్పు కాని, మార్పుల [illegible]మైన యొక వస్తువు లేదు అందుచే నిచటఁ ఒక సత్యమైనది పరివర్తనసూత్రము లేక, [illegible]సూత్రమే [illegible] కారణమునుగూర్చి బుద్ధుఁ డేమియుఁ జెప్పుట [illegible] యుపనిషత్తులవలె నడచుచున్నది [illegible] కాని, అట్టి [illegible]ము గాని లేదు బ్రాహ్మణబౌద్ధముల [illegible] నాఁడు "పరివర్తనము వెనుక నొక శక్తి యున్నదని బ్రాహ్మణమత [illegible] శక్తిగా [illegible] అని బౌద్ధుల వాదము [illegible] యున్నది [illegible] కారణ [illegible] కాని [illegible] పదార్థముగేని కారణ ధర్మ [illegible] సిద్ధాంతములకుఁగల ముఖ్యభావమునే [illegible] విడిచి పెట్టిన [illegible] బుద్ధునిపటలే, [illegible] నియు, [illegible]దోషభూయిష్ఠమైనను, [illegible] పదార్థముగా [illegible] యనిగాని", నియుఁ జెప్పియున్నాడు అదియొక [illegible]

భాజ్యమైన చలనము, మార్పుతో సంబంధము లేని కేవలపురుషునొక్కని నుపనిషత్తు లూహించియుండలేదు పరివర్తనాత్మకమైన జగము మిధ్యయని యవి చెప్పలేదు జగత్పరివర్తనములో నీశ్వరశక్తి యున్నదని యుపనిషత్తుల భావముగా ఓల్డెన్‌బెర్గు కూడఁ జెప్పియున్నాఁడు పరివర్తనాత్మకజగత్తు పరస్పరసంబంధము లేని భిన్న దశల సంపుటి యని యుపనిషత్తుల భావము కాదు అదియొక ప్రదర్శనమే కావచ్చుఁ గాని, సత్యముయొక్క ప్రదర్శనము పరివర్తనమే సత్యమని యుపనిషత్తు లంగీకరింపవు పరివర్తనముల వెనుక మార్పు లేని యొక సత్పదార్థమున్నదని యవి చెప్పును మార్పులన్నియు నొక నిత్యవస్తు ప్రత్యేకలక్షణములు ఈ లక్షణములే మార్పును బ్రదర్శించు చున్నవి మార్పులన్నిటికి వెనుక నొక వస్తువున్నదని కాని, అలని యనుచరులు భావించినరీతిని, పరివర్తనమే నిత్యమైనదనికాని బుద్ధుఁడు చెప్పియుండలేదు రూపముల వెనుక నున్న సద్వస్తువిషయ మాతఁడు స్మరింపక, మన యభ్యుదయమునకు నవసరమైన వ్యవహార ప్రపంచ స్వభావము నాతఁడు చెప్పెను కాని, నాగసేనుఁ డూహించి నట్లు లోకమనఁగా గారణసంతతియే యైనచోఁ, గారణబద్ధముగాని దేదైన నున్నదా లేదా యని యడుగవలసివచ్చును లేకున్నచోఁ గారణ ధర్మ మాత్మవిరుద్ధమగును ప్రతి ప్రశ్నమున కింకొక దృశ్యము కారణ మగుచో, దేనికిని సరియగు కారణమును మనము చెప్పఁజాలము మనము కారణధర్మము నెట్లో యతిక్రమించి, ఆత్మ కారణశక్తి గల యొక సత్పదార్థము కారణ ధర్మబద్ధమైన పరివర్తనమునకు మూల మైనది, స్వయముగా నది స్వతంత్రమైనదియు నని నిర్ణయింపవలెను ఒక అనిత్యమైన దనిత్యముగా గోచరించుచున్నదని మనము చెప్పునపు డది నిత్యమైనదానికి వ్యతిరేకమైనదని భావము అపుడా నిత్యమైన దేది యను ప్రశ్న ముదయించును అట్టి శాశ్వతవస్తు వింకను వికాస మందుచున్నదనికాని, లేక, సర్వపరివర్తన రూపముల నది ప్రదర్శించుచు, స్వయముగాఁ దన నిత్యతను, బూర్ణతను నిలుపుకొనుచున్నదనికాని చెప్పవలయున్నది ఎట్లైన నొక సత్పదార్థ మంగీకరింపఁబడక తప్పదు

అరిస్టోటలు ననుసరించి, మార్పుల కొక సమానవస్తు వుండవలెను మార్పులు దేనివో ఆ వస్తు వుండకతీరదు అట్టి నిత్యవస్తుహీనముగా

మార్పులు లేవు అది ద్వ్యణుకత్వజ్ఞాని 'రెనాలటీ ఆఫ్ సెకండు ఎక్సిస్టె
రియున్న పందలి సత్యాంశము నిత్యవస్తువు లేనిదే, సాంగికముద్రైన
సంబంధము ఉండదు ఈ పరివర్తనములకు, 'అ తరువాత 'ఉ' వచ్చిన
దనగా అ పూర్తియైనదెనుక, ఆ ప్రారంభించినవన్నమాట అ
అ లకు సంబంధమే లేదు ఈ రెంటిని గురుపులదొంది రెంటికి
సామాన్యమైయున్నదో నపుడు సంబంధ మేర్పడును అట్టి సంయోగిత
యింకొకటి లేనిచో "అ" అదృశ్యమైనగాని, "ఉ" ఆరంభించక
మిగిలినదిట్లే యియుండును పూర్వాపరసహసామాన్యలక్షణ మొకటి యుండి
తీరవలెను దాని నిత్యత్వము మూలము చనే పూర్వాపర సంతతులచే య
గతమై, పరంపరాదర్శిని యేర్పడును ఈ సంధానలక్షణము తాదాత్మ్యల
రూపగా నిత్యమైనదని వాస్తవ నిట్టి తాత్కాలికలక్షణములన్నా నిత్య
వస్తు వొకటి మూలరూపమై యుండవలసివచ్చును నిత్యమందుకు ఏక
సంబంధముల యున్నిక యని చెప్ప, యియారగున్నదో నీ సంబంధ
సం సాగిశక్తి లేని యల్లిక నియమము అదు అది యీ ఉని పరంపర
నగె యుండును పరస్పరసంబంధములవే, వస్తుత్వము సంబంధ సిద్ధియు
వ్యవహారింపరించయాపు దృష్టి భిన్నము చేయ సత్యదార్థ మవిచ్ఛిన్న
పరివర్తనపరంపరయే యునినాడు జగత్ప్రాగసత్యము, పరివర్తన
పరంపరలకు ముఖ్యమగు నేడు పరిచరించిన బెర్గ్సన్ తత్త్వమిదియే
అచలవస్తువుల మిథ్యారూపములే అజ్ఞానదృష్టికి గోచరించును జ్ఞాన మీ
మిథ్యాభావము అనిత్యములని తెలియఁజేసి, వీనియందు పరివర్తనము
యొక్క కాలికధర్మ మున్నదని బోధించును

క్షణము క్షణికవాదము నంగీకరించుచో నిత్యత్వము లేక
గూడిన కారణధర్మము సమానవృత్తిత్వముతోఁగూడి అనిత్యత్వము
నంగీకరింపవలెను లేదా, ప్రారంభము రెండు నిరంతర వృత్తుల
కార్యకారణవృత్త యని యొరిగి దాని యర్థము చెప్పవలెనని సిద్ధాంతిం
పరెను నిత్యత్వముతోఁగూడిన సంబంధసమానము, సంవాదమునకు
నేదమిట్లు సంతరము నిత్యతంచెను "బౌద్ధుల దృష్టిలో" ఒకయు
క్షణికము రెండవ క్షణము వచ్చునప్పటికి మొదటి క్షణముపోయున్న
వస్తువు లేదు! పూర్తిగా గతించిపోయిన దొకటి వస్తు వుదయించును

అందుచే మొదటిది రెండవదానికిఁ గారణమని నీవు చెప్పఁజాలవు, రెండవది మొదటిదాని కార్యమనియుఁ జెప్పవీలు లేదు క్షణికవాదము ననుసరించి, రెండవక్షణ మారంభించునప్పటికి మొదటిది పూర్తియైనది, అనగా ఉత్తరవస్తుజన్మమునకుఁ బూర్వమే పూర్వవస్తు వస్తిత్వమైనది అందువలన నుత్తరవస్తువు పూర్వవస్తుకారణముచే నుత్పన్నము కాలేదు శూన్యమునుండి స్థితి వచ్చిందని ఆ కాలపు బౌద్ధులు శంకరుని విమర్శ సరియైనదనిగ్రహించి, మార్పులన్నిటికి వెనుక నొక నిత్యవస్తు లక్షణ మున్నదని వాదించిరి సోజెన్ చెప్పినాడు, అన్నిటికి మూలాధారము నిత్యమైనది మాఱుచున్నది వస్తువుయొక్క గుణవిశేషము, అందుచే బౌద్ధము పెదటి క్షణములోని వస్తు వుత్తరక్షణముకో నుండి నిలిచియున్నదనుట తప్పు[3]

వ్యావహారికజగత్తుపై దృష్టి కేంద్రీకరించి బుద్ధుఁడు ఉపనిషత్తత్త్వవేత్తలవలె సృష్టి కేంద్రిమును సర్వజీవహృన్నివాసియునైన యొక నిత్యసర్వపోషకశక్తి యున్నదని నిర్ణయింపలేదు మనకు జ్ఞానగమ్యము కానంతమ భ్రమము, నిత్యపదార్థము లేదనుట పొసగదు ఉన్నదంతయు నవస్థాంతరపరయే యైనచో నిరవస్థాకాల మెంతెంచి నపుడు మిగులునది శూన్యావస్థయే ఓల్డెన్‌బెర్గు చెప్పినాడు 'ఒక యవస్థ యవస్థాంతరమును గోరును ఈ సిద్ధాంతమనుసరించి, తర్కించుట నారంభించినచో, కొక యవస్థాపరంపర, పూర్తియై, నశించునపుడింక మిగులునది శూన్యము కాక వేఱేమున్నదని చెప్పవీలగును "ళమను బుద్ధి గమ్యమైన జగద్భ్రమము కనిత్యస్థితియే గలదని బుద్ధుఁడుపనిషత్తులతో నేకీభవించుచున్నాఁడు వ్యవహారదృశ్యపరంపరకు వెనుక నొక శాశ్వతస్థితి యున్నదని మన బుద్ధి సూచించినను ఈ నిత్యపదార్థ మనిత్య పరంపరలోనిది కాదు కారణధర్మపాశములనుండి స్వతంత్రమైనదగుచో, నది యతీంద్రియస్థితి గలది కావలెను, కాని, దృశ్యమగు లోకముతో దాని కే సంబంధము లేదనుటయు దోషమే ఏలన అప్పు డీ దృశ్యప్రపంచ మాభాసమగును ప్రతివస్తువునున్నట్లు

[1] వేదాంతసూత్ర భాష్యము 2 2 2 సర్వజ్ఞవాదులు 3 ఎస్సేస్ ఆఫ్ బుద్ధిస్టిక్ థాట్ పు 128 4 ఓల్డెన్‌బెర్గు బుద్ధ పుట 288

గోచరించును గాని, నిజముగా నట్లు లేదు ఏకకాలమునఁ బ్రతివస్తువు నిత్యము ననిత్యమును గూడనై యున్నది ప్రతిదానినుండియు నుత్తర క్షణమునఁ బొడము నుత్తరక్షణము గారణమాత్రమైన పూర్వదశయొక్క బ్రధానవ్యక్తిత్వమును వెంటఁబెట్టుకొనిపోవును ఉన్న ప్రతివస్తువు నున్నది, లేదు నిత్యము ననిత్యము నను నీ సిద్ధాంతము పరిశుద్ధని పరమార్థమును జూచి, సత్పదార్థమే పరివర్తనము లన్నిటికి మూలభూత మని ప్రకటించును ఉద్దేశవేద్యస్వరూప మిది రెండు వ్యతిరేకంశల మధ్యవర్తిత్వమే స్థితి ద్రవ్యప్రపంచ పరిశీలనము వలన మనము వస్తువుయొక్క నిత్యానిత్యలక్షణ విభాగము చేయఁజాలము రెంటిని విడఁదీసి, ఒకొక్కదానినే విడిగాఁ బరిశీలించినచో ననశ్వరమకు శూన్యమే ఫలితమై మిగులును వ్యవహారస్థితియొక్క నిర్వచన తాత్కాలికరూపాను స్వరూ ము అది అనాత్మనుండి యాత్మకుఁ బయినము, అదియే పరిణామము ఇంద్రియ మనోగోచరమగు ప్రపంచవస్తువులు నిత్యము లను భావమును స్థాపించుటకై యుత్నించు తర్కము నిరర్థకమైన నియమ మని యెంచి లక్ష్యసిద్ధికై పయనించుచున్న యాత్రికస్వరూపము నవియు బుద్ధుడు నిశ్చయించెను సత్పదార్థవిషయమున నాతఁడు మౌనము ప్రవహింపు యుదాసీనుఁడగుటకుఁ గారణ మా సదూప్రమును, మనస్సున కతీతమగుట లోకమునకు దీర్థము చెప్పుటకుఁ దాను జూడని విషయము నుదాహరించుట కిచ్చగింపకయే యని తోఁచుచున్నది లోకానుభవమే మనకుఁగల సాధనము సద్వస్తువు అనుభవాతీతము మని కథితమైన విషయమ్ముభావ నిర్ణయమునకై వ్యర్థప్రయత్నములు చేయుట కాతఁ డిష్టపడలేదు నిష్పాక్షికముగాఁ జెప్పనచోఁ బరిమితమగు మానవజ్ఞానమును బట్టి పరమసత్యమైన సత్పదార్థముయొక్క అస్తిత్వ నాస్తిత్వములను నిశ్చయముగాఁ జెప్ప బుజువుచేయు నవకాశములు లేవని యొప్పుకొనక తప్పదు నిత్యపరివర్తమానశీలమైన జగత్తులో నిత్యవస్తువును దర్శించుట అసంభవమని బౌద్ధము, నుపనిషన్మతము సంగీకరించినను, నుపనిషత్తు లాసత్పదార్థ మున్నదని యుద్ఘాటించి యుండగా, బౌద్ధమత మా విషయమున మౌనము వహించెను ఇద మిత్థమని నిర్ణయింపని యీ మౌనభావమును నాస్తిక వాదముగాఁ

బరిగణించుట కవకాశము లేదు పరుగిడుచున్న యీ పరిణామప్రవాహములో నిత్యమైనది లేదని కని, అశాంతినిలయమైన లోకమునం గంపితమైన మానవహృదయమునకు శాంతి నొసంగు తావు కాని లేదను సవివేకమునకు బుద్ధుడు పాల్పడియుండలేదు పరమసత్యము, వాఙ్మనముల కతీతమునై యెం దేదై యున్నదా? యను ప్రశ్నమునకు సమాధానము చెప్పుట కెంత యనిష్టమును బుద్ధుడు ప్రదర్శించినను, నాటని కా విషయములో నే సందేహమును లేనట్లే తెలియుచున్నది "పుట్టనిది, ఆరంభములేనిది, చేయంబడనిది, అద్వితీయమునైనదున్నది భిక్షువులారా, అదియే లేకున్నచో, జన్మారంభ జర మరణాదిస్థితినుండి మనకు విముక్తియే యుండంజాలదు" (౧) అవితర్క్యమై, విశ్వసింపం దగిన యొక పరమసత్యమే స్పష్టముగర్భ్యమైయై యున్నదని బుద్ధుం డెఱుంగును

సంసారము

జగత్పరిణామము దృశ్యము, సత్యమునైనదా? జగత్తు నిరంతర ప్రవాహమనియు, నది నస్సత్త (సత్త్వశూన్యము) యనియు, నిర్జీవ (నిర్జీవ) మనియు నాటని ముఖ్యభావములు ఊన్నదంతయు ధర్మము లేక దశాసంపుటి అది అసత్యమే కాని స్థితి లేనిది కాదు బుద్ధుని ప్రారంభోపదేశములలోం గొన్ని వాక్యముల వలన జగత్తును గూర్చిన భావము కేవల వ్యక్తిగత మను నభిప్రాయము మున్నది, దృశ్యమైన జగము, ద్రష్టయొక్క అవస్థపై నాధారపడి యున్నది అట్టి జగము ప్రతిమనుజునిలో నున్నది "మర్త్యమైన యీ శరీరమున కొంత కొంతపైని చేరనత్వము, మానసములోం గూడిన ప్రపంచము నున్నది దానికి వృద్ధిక్షీణనాశనము లున్నవి" (౨) ముక్తి లభించిన వెనుక జీవ మేమగునని యడిగిన యొక సన్న్యాసి ప్రశ్నమునకు బదులుగా బుద్ధుం డిట్లు చెప్పెను "ప్రశ్న మిట్లుండవలెను "ఎచట భూజలాగ్ని వాయువులు లేవో, ఎచట స్థూలము సూక్ష్మము, దీర్ఘము హ్రస్వము,

---

(౧) ఉదానవర్గము ౮ ౩

(౨) రైస్ డేవిడ్స్ బుద్ధసంభాషణలు ౧౮౦ పుట జ్ఞానికి లోకము గోచరింపడనియుం జెప్పంబడెను

౬

సదసదాత్మకములైన వన్నియు నదృశ్యము లగునో, జ్ఞాపకము లేకుండ, నెచట ద్రష్ట దృశ్యము చూపట్టకుండ మాయ మగుదురో, అది యేది?" దానికి జవాబిది, "పూర్వస్మరణావకాశము లేకుండ, చైతన్యము నశించుటచే నన్నియుఁ బోయినవి"౧ ప్రపంచము ద్రష్టపై నాధార పడి యున్నది ఆ ద్రష్టతో నుదయించి, యాతఁడు, పోవుటతో, నదియుఁ బోవుచున్నది మనము చూచు ప్రపంచములన్నియు మన కల్పితములే లోకములో విస్పష్టసత్యములు మన యింద్రియానుభవములు మన భావములకు సరిపోయిన వస్తువు లున్నవో లేవో చెప్పఁజాలము అజ్ఞాన, కర్మలశక్తివలన లోకపరిణామము జరుగుచున్నది ప్రత్యేకత్వముగాని, వ్యక్తిత్వముగాని లేని యేకైక సత్పదార్థము, మనము చూచు భిన్న రూపము లన్నియు మనము కల్పించుకొన్నవే యను భావమును ప్రకటించిన వాక్యములు కొన్ని కలవు సత్పదార్థము నొక దృశ్యముగా నూహించుటచే మనకీ భిన్నరూపములు గోచరించినవి మొదటి భావము జగత్తంతయు స్వప్నవస్తుతుల్యమని తీసివేసినచో, నింక రెండవది జగత్తునొక కథావస్తువుగా మార్చి చెప్పునది ఆ కేవలించు సంకల్పమునుండియే సర్వవ్యక్తిరూపభావములు కల్పింపఁబడినవని చెప్పిన శోపెన్హోయరు తత్త్వమునకు రెండవ భావము సరిపోవును అచ్ఛేద్యమైన విశ్వపరిణామప్రసర్పణమును, మన యుల్లాసము చీల్చి, భిన్న వ్యక్తిరూపముల నూహించుకొనుచున్నదని కొన్ని సమయములఁ జెప్పఁబడెను జ్ఞానిదృష్టికి సముచ్చయద్రవ్యములు నశించి, యందు మూలద్రవ్యములు గోచరించు నను వాక్యములు కొన్ని యున్నవి సముచ్చయద్రవ్యములు శిథిలములై, ఏకాత్మకవస్తువులు నిత్యములై యుండు నను లైబ్నిజ్ సిద్ధాంతము ప్రారంభదశలోని బౌద్ధు లెఱుఁగుదురు కాని 'ఆత్మ రూప సముచ్చయద్రవ్యమే' యనియు నందుచే నశ్వరవస్తువనియు వారు చెప్పుదురు నాశము లేని యేకాత్మక వస్తువు లనగా, భూమి జలాగ్ని వాయువులు, వైశేషికు లాకాశమును గూడఁ జేర్చిరి భూతసంఘములకుఁ గరట నుడిగిన ఆనందుని ప్రశ్నమునకు సమాధానముగా బుద్ధుఁడు చెప్పిన వాక్యముల ననుసరించి,

౧ డాల్కె బౌద్ధ తత్త్వశాస్త్రము పుట ౬౧౦

౨ కథావత్తు

పూర్ణశూన్యస్థలముండు నని కూడ భావించినట్లు తెలియుచున్నది "ఆనందా, ఈ విశాలమైన భూమి జలము పైని, జలము వాయువు పైని, వాయు వాకాశమందును నిలిచియున్నవి "౧ "పూజ్యనాగసేనా, లోకములోనికిఁ గొన్ని జీవులు కర్మవలనను, గొన్ని కారణాంతరమునను, గొన్ని ఋతువుల వలనను వచ్చినవి ఈ మూడు కారణములనుండి కాక, యింకొక విధముగా వచ్చిన దేదైన నున్నయెడలఁ జెప్పుము" "ఉన్నవి ఆకాశము, నిర్వాణము రెండు నట్టివి కావు "౨ పరిణామ ప్రపంచమును గూర్చిన స్పష్టమైన భావములను బుద్ధుఁడు మన కిచ్చి యుండలేదు అనేకభావములు, సూచనలు నాతఁ డిచ్చిన వాని ననంతర బౌద్ధులు తమకుఁ దోఁచినట్లెల్ల పెంచి, సాక్షికార్థములఁ జెప్పిరి నాగసేనుఁడు వ్యక్తిగతకల్పనముగా లోకమున కర్థము చెప్పినాఁడు ఒక వస్తువా వస్తులక్షణముల సంపుటి యని యాతఁడు వచించెను మనుష్యదేహములో, క్షణికేంద్రియజ్ఞానస్పర్శపరంపరలు తప్ప నిత్య మైన దేదియును లేదు ఈ స్పర్శ పరంపరలనే, మనస్సు పోగిడి, వస్తు కల్పనము చేసికొనుచున్నది మన కల్పిత క్షణికదృశ్యముల సత్యమే పదార్థమని నాలుగు బౌద్ధశాఖలలో నొక శాఖ చెప్పినది మనస్సే సర్వమని యింకొక శాఖ భావము వేఱొక శాఖ శూన్యవాదము నంగీక రించి, ప్రపంచము నిజముకాదు, అసత్యమును గాదు, రెండును గాదు, రెండును గాక పోదని వాదించును బాహ్యజగత్సత్యనిర్ణయము చేయుట బుద్ధుని పని కాదు పరిణామదశాపరంపరాప్రవాహమునఁ బడి కొట్టుకొని పోవుచున్న మానవునకు రక్షణ లేక, యల్లాడుచున్న సంగతియే యాతనికి ముఖ్యమైనది జీవించుటకుఁ గాంక్ష యున్నంతకాలము, మానవుఁడీ యగాధ సంసారాంధువునఁ బడి, పతనోత్పతనముల నొందుచు నుండ వలసినదే ఈ అశాంతి కూపమున జీవికి శాంతి లేదని బుద్ధుఁడు గ్రహించినాఁడు "ప్రజ్వలించుచున్న అగ్నిమధ్యమునుండి దహింపఁ బడుచున్న వేళ, నగ్ని కారణ మరయు సమయము గాదు, మంటనుండి బయటపడు నుపాయమే చూచుకొనవలసియున్నది "౩

౧ దీఘనికాయము ౨౦౭ ౨ ఎ౦దము ౪౮

౩ మజ్ఝిమ నికాయము వాలు మ ౧ పుట ౨౮

౨౧

జీవము

మనశ్శరీరముల ద్వైతము పరిణామములో నొక భాగము, పూర్ణములోని యంశములు, వస్తువు లన్నియు నొకే యుపిచ్ఛిన్న పరిణామముయొక్క భిన్నదశల సంబంధములు జీవము నిత్యమైనదైనను, నది యెల్లప్పుడు చేతనత్వముతోఁ గలిసియుండదు ఏ యొక దశాంశ మైనను, పరిభ్రమించుచున్న సర్వలోకముతో సంబంధము గలిగి యుండును, అట్టి దశాంశము చేతన మైనచో, దానినే మనము జీవ మందుము వస్తుసత్యములను దర్శించుట సచేతనులకే సాధ్యము

జీవ మనగా మానవుని వ్యవహారజీవితము, అది మారుచుం డెంపొందుచుండును శరీరము కాని, పరిణామముగల మనస్సుగాని "ఆత్మ" గాదని యుపనిషత్తులు స్పష్టముగాఁ జెప్పుచున్నవి కాని, మానసిక భౌతికగుణసంయోగముచే వ్యక్తి యేర్పడుచున్నాఁడు ప్రతి వస్తువువలెనే ప్రతి వ్యక్తియు నొక సమన్వయము లేక సముచ్చయము బౌద్ధులు దీనిని సంస్కార మందురు ప్రతి వ్యక్తియందుఁ గల భిన్నాంశముల కొండొంటితోఁ గల సంబంధములు నిత్యము మారుచుండును వరుసగా వచ్చు నే రెండు క్షణములలో నది యొకటి కాదు మానవుఁడొక పరిణామ సముచ్చయ ద్రవ్యము, ఏ రెండు క్షణములలో నది సమానము గాదు కాని, యాత్మసమానత్వము పూర్తిగా నుండక, అనేకములు సంబంధముల నొందుచున్నది ౧ మనశ్శరీరములు రెండు వేఱువేఱుగని యొకదానిలో నున్నను, శరీరముకంటె మనస్సు పెద్దది చంచలమ్మయు, అనిత్యత గలవు అందుచే నీ రెంటిలో నేది నిత్యమో చెప్పవలసియున్నచో దేవా మనియే చెప్పవలసియున్నది "౨ వ్యక్తిత్వ మొక యుద్దేశ్యమైన పరిణామ

౧ చూడు మహావర్గ [illegible]
౨ [illegible]
[illegible]
[illegible]
[illegible]
చూడు యమకమి సోజెన్ సిస్టమ్స్ ఆఫ్ బుద్ధిస్టిక్ థాట్ పుట ౧౧

దశ రైస్ డేవిడ్సు చెప్పినాఁడు “సంయోగము లేనిదే వ్యక్తిత్వము లేదు, పరిణామము లేనిదే సంయోగము లేదు ఒక పదార్థ మింకొకటి కాకుండఁ బరిణామము లేదు పదార్థనాశనము లేకుండ నొక పదార్థ మింకొకటి యగుట జరుగదు, ఈ నాశన మెప్పుడో యొకప్పుడు పూర్తి యగును ”౧ అది నిత్యత్వ మెమియు లేని యొక అనవరతపరిణామము నామరూపములు ననిత్యములు ౨ కాశిలోని కొండన్న అధ్యక్షుఁడుగాఁ గల యతిపంచకమునకు, “ఆత్మ” లేదను రెండవ యుపదేశమును బుద్ధుఁడిట్లు చేసెను, “శరీరము శాశ్వతమైన యాత్మ గాదు, అది నశించును భావన, దర్శన జ్ఞానము లాత్మ గావు ఏలనఁ జేతనల్వమే నశించును ” “మన రూప భావ, దర్శన చిత్తవికారములన్నియు ననిత్యములు అందుచే దోషములె నిత్యములు, శ్రేయఃప్రదములు కావు అనిత్యము, దోషయుక్తము చపలముసైన దాత్మ కాఁజాలదు అందుచే నల్పాధికములు, దూరసమీపములు విషయావిషయములు కాలత్రియ మం దెప్పుడున్నను, అన్నియు ననిత్యరూపములే యగును గాని నిత్యమగు నాత్మ కాఁజాలవు ఇది నాది కాదు ఇది నేను గాను, ఇది నా నిత్యమైన ఆత్మ గాదు ” ౩ పెగ్గళ్ళసుత్తములో ధమ్మదిన్నుఁ డిట్లు చెప్పెను, “సంస్కారము లేని యజ్ఞానులు ఆత్మ నొక దేహరూపము గాను, లేక దేహమునందొక యాత్మయున్నట్లును, లేక దేహమువంటి రూపముగల యొక ఆత్మస్వరూపమున్నట్లును లేక ఆత్మ యొక భావరూప మనియు, లేక భావరూపమాత్మలో నున్నదనియు లేక భావమునం దాత్మ యున్నదనియుఁ దలతురు ” ఆత్మ గాని, పురుషుఁడు గాని, జీవము గాని, సత్త్వము గాని యేదియును లేదు మానవునిలో మార్పులేని నిత్యమైన లక్షణమేదియు మాకు గోచరింపలేదు,” ౪ పంచస్కంధముల కూర్పె యున్నది ఉపనిషత్తుల నామరూపములనుండి బౌద్ధులు స్కంధ వాదమును బెంపొందించిరి వ్యక్తిత్వమునకుఁ గారణములైన వస్తు సంబంధమైన రూపము, మనస్సంబంధమైన నామము తప్ప నిత్యమైన దేదియు మానవునియందు లేదు

౧ గ్రంథమతతత్త్వములు పు ౧౪౨ ౨ మహావగ్గము ౧౫ ౬ ౪౭ ౩ మహా వగ్గము ౧౭ ౨౭ ౪ సంయుక్తనికాయము ౪ ౫౪౪

సురంగమసుత్తమందు, దేహములోఁ గాని బాహ్యమునఁ గాని, మనశ్చిత్తాదుల వెనుక కాని, ఆత్మయుండు చోటున్నదని యానందుఁ డొనర్చిన వ్యర్థవాద ప్రయత్నము లిందుఁ జర్చింపఁబడెను [1] మేధః పదార్థమందుఁగాని, యింద్రియముల సూక్ష్మస్థానములందుఁ గాని, దేహములో నే యితర భాగమునందుఁ గాని నిత్యమైన యాత్మకు స్థానమున్నదని వెదకుట వ్యర్థప్రయత్నమని చెప్పఁబడెను శరీర సంబంధము లేని ఆత్మశక్తి యొకటున్నదని చెప్పుట, కర్మసిద్ధాంతము నకు వ్యతిరేకమని బౌద్ధులు తలచిరి, ఏలన, సర్వకర్మల కా యాత్మయే కారణమని తలంచి, మనుజులు కర్తవ్యముల నెఱవేర్చుటమానివేయుదురు రైస్ డేవిడ్సు సతి చెప్పినట్లు, "అనాత్మవాదము బౌద్ధులు చేయుటకు, గారణము, నిత్యమై, అతీతమై, అవిచ్ఛిన్నమై, ఆనందమయమైన ఆత్మయున్నదనుట కిష్టములేక కాదు, పరమసత్యస్వరూపమైన పర మాత్మయు జీవాత్మయందే యున్నదను సిద్ధాంతము నంగీకరించుట కిష్టములేక యట్లు వాదించిరనితోఁచెను"[2] ఉపనిషత్తులు చెప్పిన యాత్మ జన్మాంతరములు గలది కాదు ఉపనిషత్తుల ఆత్మను గూర్చిన యింకొక అపార్థమును, బుద్ధుఁడు ఖండించినాఁడు భేదములతో నిమిత్తము లేని శుష్కమైన యేకత్వ మాత్మ యను భావమది అదియే నిజమైనచో నది యిందులోఁ డిదివఱకే చెప్పినట్లొక శూన్యవ్యక్తిత్వ మగును

ఆత్మవిషయమున బుద్ధుఁడు మౌనము వహించుట కింకొక కారణ మున్నది జీవాత్మయే పూర్ణమైనదని నిశ్చయించు లక్షణము మానవునిలో నధికబలమైనది ఈ లక్షణమే విశేషమైన ఆత్మసాధన దోషముగాఁ బరిణమించినది 'అహం కారగర్వమును, మను కారదోషమును గర్హించుటకుఁ గూడ బుద్ధుఁడు సంశయింప లేదు ఆత్మనుగూర్చిన దురభిప్రాయముల నాతఁడు ఖండించెను మనము వేనిని యాత్మరూపము లనుకొనుచున్నామో, అవి యాత్మ కాదని యాతఁడు చెప్పినాఁడు "సోదరులారా, ఆత్మ కాని ఆత్మకుఁ జెందినదేది కాని, నిజమైనదిగా నంగీక రింపకునగా, మతద్రోహులగు వారి కిట్టివిధమునఁ జెప్పిన భావము

[1] ఎవ్వమఖండ మనస్తత్త్వజ్ఞులు దేహములో నిర్మాణములో నెద్దియో నొకచోటు నందాత్మ యున్నదని నిర్ణయింపఁ బూనిరి

[2] బౌద్ధమనస్తత్త్వము పు ౩౧

లోఁగాదు, "ఇది ప్రపంచము, ఇది యాత్మ నేనెల్లప్పుడు నుందును, నాకు నాశము లేదు, మార్పు లేదు నేను నిత్యుఁడ"నని యీ విధముగాఁ బలుకు వారు శుద్ధమూర్ఖులు గారా?"¹ మన పరిమితమైన జీవము తాను శాశ్వత మని పలుకు విధానమును బుద్ధుఁడు ఖండించినాఁడు రెండు లక్షణముల మనము నిత్యముగా మార్పు లేకుండ నుండఁజాలము ఇక నే యాత్మకొఱకు మనము శాశ్వతత్వమును గోరుచుండుట?"² చైతన్య మున్నదెల్ల నాత్మ యను తత్త్వమును బుద్ధుఁడు నిరసించెను కన్నులకు గోచరించు గుణముల కాధారమై యొక యాత్మయున్నదను వాదము నాతఁ డంగీకరింపఁడు, ఏలన నది మనకుఁ దెలియునది కాదు ఈగుప్తమైన యెఱుక కందని, యెఱుఁగ రాని, వస్తువును బుద్ధుఁడు న్యాయముగానే నిరసించినాఁడు ఆరంభదినములలో బుద్ధుఁడు సమాధి క్రమదశావిశేషములను సుప్రసిద్ధుఁడైన "ఆలారకాలముఁ డను యోగి యొద్ద శిష్యుఁడై నేర్చుకొనెను ఆ యోగి, జీవుఁ డాత్మత్యాగముచే ముక్తుఁడగు నని యుపదేశించినాఁడు, "తన్నుఁ దానే త్యజించి, శూన్యమును జూచును అట్టిఁడే నాస్తికుఁడు అప్పు డొక పక్షి పంజరము నుండి వెడలునట్లు, ఆత్మ శరీరమునుండి, యెగసిపోఁగా, ముక్తి పొందెనని యందురు ఇదియే నిత్యము, మరణాతీతము, భేదరహితము నైన బ్రహ్మపదార్థము, జ్ఞానులు దీనినే మోక్ష మందురు" బుద్ధుఁ డీ సిద్ధాంతము నంగీకరింపలేదు ముక్తి పొందిన యాత్మ, యెట్టి పదవిని పొందినను, నింకను తిరిగి జన్మించుననియు మనకుఁ బూర్ణత్వము సిద్ధించుటకు సంపూర్ణముగా నాత్మత్యాగి మవసర మనియు బుద్ధుఁడు నిశ్చయించినాఁడు

ఆత్మ యేది కాదో బుద్ధుఁడు మనకు స్పష్టముగఁ జెప్పినాఁడు 'ఆత్మ' యేదో మాత్ర మతఁడు నిశ్చయముగా నుడువలేదు, కాని బుద్ధుని దృష్టిలో నాత్మయే లేదనుటకు వీలు లేదు "అప్పుడు పరివ్రాజకుఁడైన వచ్ఛగొట్టఁడు బుద్ధుని కిట్లనెను "గౌతమ, ఏమి నిశ్చయించితివి?

¹ మజ్ఝిమ నికాయము ౧౪ ౧౩౮ పేల్స్ వ గీత ౩౪ ౨

² చూ ఇండి (ప్రొసీడింగ్స్ ఆఫ్ ది అరిస్టోటిలియన్ సొసైటీ వాల్యు ౧౯౮ పుట ౨౨౪

అహం అనున దున్నదా?" యని యడిగెను. బుద్ధుఁడు మౌనముతో నుండెను. అప్పుడా వచ్ఛగొట్టుఁడు లేచి తన దారిఁ బోయెను కాని పూజ్యుఁడగు నానందుఁడు బుద్ధునితో నిట్లు పలికెను "పరివ్రాజకుఁడగు వచ్ఛగొట్టుని ప్రశ్నమునకుఁ దా వేల సమాధాన మీయలేదు?" "ఆనందా, పరివ్రాజకుఁడు వచ్ఛగొట్టుఁ డడిగిన ప్రశ్నకు నేను "అహం అనున దున్నది" యని సమాధానము చెప్పినయెడల 'అహం' నిత్యమైనదని శ్రమణులు, బ్రాహ్మణులు నమ్ముచున్న తత్త్వమును సత్యమని నే నంగీకరించినవాఁడనై యుందును మఱియు, పరివ్రాజకుఁడైన వచ్ఛగొట్టుఁడు "అహం లేక ఆత్మ లేదా" యని యడిగినప్పుడు "ఆత్మ లే"దని సమాధానము నే నిచ్చినయెడల, ఆత్మ నాశన మగు నని నమ్మిన శ్రమణక బ్రాహ్మణుల తత్త్వమును సమర్థించినవాఁడనై యుందును" ఈ సంభాషణమును గూర్చి ఓల్డెన్‌బెర్గు వ్యాఖ్యానించినాఁడు, "ఆత్మ లేదను వాదమును బుద్ధుఁడంగీకరించకుండుటకుఁ గారణము, ఉన్నదని విశ్వసించు దుర్బలహృదయుల కది కఠోరమైన వార్త గావచ్చును ఉన్నదని కాని, లేదని కాని చెప్పని బుద్ధుని పద్ధతి చూడగా, నాతని యితరోపదేశసాక్ష్యములనుబట్టి ఆత్మ లేదనియే యాతని విశ్వాసముగాఁ జెప్పవచ్చును"౧ బుద్ధుఁడు నాస్తికవాదమును జ్ఞానపూర్వకముగా సమర్థించుట మానెనని మే మంగీకరింపము ఓల్డెన్‌బెర్గు భావము సత్యమైనచో, నిర్వాణమనగా నాశనమని తెలియు బుద్ధుఁ డది యంగీకరింపలేదు నిర్వాణమనగా, శూన్యప్రదేశము గాదు, పరిణామవిరమణము, ఆత్మ తన శుద్ధస్వరూపమును దెలిసికొనుట దీనినుండి సహేతుకముగాఁ దేలున దేమనగా, నిత్యమైన ఏదో యున్నది, అది అజ్ఞాని యాత్మ గాదు, అది స్కంధరూపము గాదు, పూర్తిగా వేఱను గాదని చెప్పిన బుద్ధుని భావము దీనితో సరిపోవుచున్నది ఆత్మ మనశ్శరీరముల కూర్పును గాదు, పరివర్తనములతో సంబంధములేని నిత్యవస్తువును గాదు౨ భారవాహ

౧ బుద్ధుఁడు పుట ౨౭౩

౨ పుద్గల ప్రజ్ఞప్తిగ్రంథము మూడు రకముల ఆత్మసిద్ధాంతములు పేర్కొనఁబడెను (౧) శాశ్వతవాదము ఈ యాత్మ ఇప్పుడు, ఇకపై యుండును (౨) ఉచ్ఛేదవాదము ఆత్మ యుండుండదను (౩) ఆత్మ యున్నదని లేదని యెుఁ జెప్పను

ుఁడు, భారములను గూర్చిన చర్చలో, స్కంధములు భారమనియు, పుద్గలము భారవాహకుఁడనియు, రెండును వేఱు పదార్థము లనియు స్పష్టమగును. అవి ఒకే పదార్థమైనచో భేదమే చూడ నవసరము లేదు. “ఓ స్వాములారా, నేను మీకు భారమును, భారవాహకుని జెప్పుచున్నాను. పంచస్కంధములు భారము. పుద్గలుఁడు భారవాహకుఁడు. ఆత్మ లేని వాఁడు మూఢుఁడు”[1] భ్రమించుటయే భారమును వేయుట. దానిని విడిచిపెట్టుటే ఆనందము లేక నిర్వాణము.

దృశ్యముల వెనుకనున్న నిత్యాత్మనుగూర్చి, మనము చింతింప మనపు డతీంద్రియస్థితికిఁబోవుచున్నారము అని బుద్ధుఁడు స్పష్టముగాఁ జెప్పెను. ఒక్కసారాదు భయము వహించి మాత్మకు సముచితమగు స్థానము గాదని యుపనిషత్తుల భావముతో నేకీభవించుచు, మునిపుంగవుఁడాత్మ సిద్ధాంతవిషయమున నాతఁడు మౌనధారి యయ్యెను. ఆత్మయొక్క అస్తిత్వనాస్తిత్వము లాతఁడు చెప్పలేదు. తార్కికశక్తిచే ఆత్మస్వ స్వరూపమును మనము నిర్ణయింపఁజాలము. జీవాత్మకాధారమై నిగూఢమైయున్న పరమాత్మ, మన జ్ఞానమున కగమ్యము, గుప్తమైన రహస్యము, కొంద అది యున్న దందురు. తెలియుట కితరుల కధికారమున్నది. తత్త్వపరిశీలనమునకు హద్దులున్న వని గుర్తింపఁగల తత్త్వజ్ఞులను కమ్మని బుద్ధుఁడు మనలను గోరినాఁడు. ఆత్మాస్తిత్వనాస్తిత్వ తత్త్వచర్చను మనము విసర్జించునప్పుడే నిజమగు మన స్తత్త్వము సాధ్యమగును. భౌతికశాస్త్రజ్ఞులు, జీవశాస్త్రజ్ఞులు, పదార్థజీవముల నిర్వచనము చేయకుండఁ దమ పరిశీలనములను సాగించినట్లే, బుద్ధుని పద్ధతి ననుసరించి, ౧౯-వ శతాబ్దిమధ్యస్థ మనస్తత్త్వపరిశీలనమును జేసిరి. మానసిక వికారరూపముల వర్ణించుటకే తృప్తిపొంది, ఆత్మసిద్ధాంతప్రకటనమున కాతఁడు సాహసింప లేదు. హేతువాదులైన మనస్తత్త్వజ్ఞులు ఆత్మస్వభావమును, పరిమితమా కాదా యను విషయమును నిర్ణయింప యత్నించిరి.[2] తాను చేయఁ దలఁచుకొన్న వర్ణనమునకు, ఆత్మను

౧ బర్లింగేము వి టి పుట ౧౬౧ సర్వాభిసమయ యాత్రసూత్రము ఉద్యోతకరుని న్యాయవార్తికమునం దుదాహరింపఁబడినది ౩ అ ౧౧

౨ ఈ రెండుభావములకు భేదము, మనకు బహులైయున్న ఉల్లమాన స్మృతిజ్ఞా నో పాకరణ పాటు ఎండియు డెట్లు ఎరికటించెను ఒకవ్యక్తియుల సో

గూర్చి ప్రసంగించుట అతిక్రమణమేయగును. వ్యవహారమునందున్న జీవాత్మయే మన మెఱిగినది. అదతీతమైన దింకొకటున్నదని బుద్ధిం దెలియగును. గుణసంపుటియే ఆత్మ యని గూడం గంగీకరించుట కెన్నండు దిష్టపడండు, అది యుండేదియో నిర్ణయించుట కాదండు తనుకొనండు.

జీవాత్మకుంగల బాహ్యకోశముల నన్నిటిని తొలగవేసి, సర్వాధారభూతమగు నాత్మవస్తువు నుపనిషత్తులు రమణగనినవి. బుద్ధుని భావమదియే కాని, దాని నాతండు ఎక్కుడిం లేదు. వ్యవహారమున ననిత్యమైన జీవరూపము నాతండాత్మగానంగీకరించండు. ఆత్మ అంగ్ను... పరిణామముగలదనియు, మరణకాలమున నది ... దేహమును విడిచి బయటికిం బోవుననియు శ్రుతి ... యున్నది.

> ... ఏకమైయున్న ... ఆత్మ ...
> గానో అంద కు దెలియ ...
> గతి ఆత్మయొక్కపరిణామ ...
> ...
> ... తేదే ...
> దైవ ... దియా ...
> ... పరలోక కోరి ...
> ... ఆత్మ ... సంపుటి ... వాదు ...
> ... పాటదు దెల్పు ...
> ... అదు ...
> భావముల సంపుటియే ఆత్మయను ...
> ... మునిపై ...
> యేక మునిసిం గారి ... దెప్పుదురు ...
> ... రెండువదానిం ... న్నారు ...
> భావముల సంపుటి ... లేదు (...
> ముఖ్యభావములు)

ఈ ఉపనిషద్భావము నాతఁ డంగీకరింపలేదు ఆత్మనిరూపించుటకు సాధ్యమైనది కాదని యాతఁ డంగీకరించును మన అంతర్విలోకమున కది లభింపదు కాని, అదియే మనలో నున్న సర్వసాక్షి యగు కర్త యని మనము గ్రహింపవలెను అది లేనిదే జీవాత్మయును లేదు భావపరంపర, వస్తువుల ప్రోవు మున్నగు నుపమానములలో సంయోగసూత్ర మొకటి యుండవలెను అంతర్వర్తియైన యీ సూత్రము లేనిదే మానవుని జీవిత మర్థవంతము కాదు అందుచే బుద్ధుఁడు పరిపూర్ణాత్మ తత్త్వమును నిరసించును పూర్వబౌద్ధవాదులు బుద్ధుఁడు కాలానుకూలమైన లౌక్యము ననుసరించి, ఆత్మ యున్నది, లేదని నిర్ధారణముగాఁ జెప్పుట మానుకొని మౌనము వహించినాఁడని చెప్పుచు నట్టి మౌనములో నపార్థముల కవకాశము లున్నవని యంగీకరించిరి

ప్రజ్ఞాపారమితసూత్రమునకు వ్యాఖ్య వ్రాయుచు నాగార్జునుఁ డిట్లు చెప్పెను, "కొన్నివేళల నాత్మ యున్నదనియుఁ, గొన్ని సమయముల లేదనియు, తథాగతుఁడు వచించినాఁడు ఆత్మ యున్నదని యాతఁ డుపదేశించినపుడు, నాస్తికుల నుచ్ఛేద వాదమునఁబడిపోయి, ప్రజలు భ్రష్టులగుదురనియు తాము చేసిన కర్మలను అనుసరించి జన్మజన్మాంతరముల ఫలితముల ననుభవించుట తప్పదనియుఁ జెప్పుటకే, ఆత్మ లేదని యాతఁడు చెప్పినపుడు, ప్రజలు తాము శాశ్వతాత్మస్వరూపుల మని తలఁచి, పంచకోశములతోఁగూడి, పరివర్తనములపాలై అనిత్యమైన సర్వలక్షణములు నిత్యాత్మస్వరూపములే యని దుర్మతావలంబులై చెడుదురను నుద్దేశమే, ఇపుడీ రెండు భావములలో నేది సత్యమైనది? ఆత్మ లేదననదే నిస్సంశయమైన సత్యము ఈ సిద్ధాంతము బోధపడుట కష్టము అపరిణతబుద్ధులకును, యోగ్యత లేని వారికొఱకు నీ ఆత్మోపదేశమును బుద్ధుఁ డుద్దేశించియుండలేదు ఎందుచేత మూర్ఖు లాత్మ లేదని చెప్పినచో నిజమని తలచి నాస్తికుల దుర్మత మవలంబింతురు బుద్ధుఁడు తన రెండు భావములను రెండు భిన్నములైన యుద్దేశములతోఁ జెప్పెను ఆత్మ యున్నదని చెప్పినపుడు

శ్రోతలకు సంప్రదాయధర్మము నుపదేశించెను, అట్లు కాని వెప్పించువుడు శ్రోత్రల కతీతధర్మము నుపదేశించెను".౧.

౮౨

నాగసేనుని అమృతత్వము

మనము బుద్ధుని పరినిర్వాణోపదేశమునుంగి, [illegible]దైన నాగసేన, [illegible] బోయి[illegible] బుద్ధుని మౌనమును లేక సంశయాస్తిత్వమును నాస్తికవాదముగా [illegible] చెప్పిన వాతావరణమును గోచరించును. [illegible] వృక్షమునుండి, బౌద్ధతత్త్వ మను శాఖను పెరిగి, [illegible] నాటిరి. పరిణామసూత్రమును [illegible]. హర్బ్యామ్ మున్నగువారిని జ్ఞాపకము [illegible] ధర్మముల నపూర్వమై పుటి, [illegible], [illegible]చిరి. మనుష్యునియొక్క నిర్వాణ[illegible] మునకు వలయు సుశిక్షణవిధాన[illegible]. [illegible] దృష్టి, తాత్త్వికమైన పూర్వ[illegible] మానవ మాంసిక[illegible] పడినాడు. మానవ మాంస [illegible] మేఘములు [illegible] ఖావముల యెడతెగని ఎంచలను [illegible],

౧. [illegible]
"[illegible]
[illegible]
[illegible]
[illegible]
"[illegible]
[illegible]
[illegible]
మేల [illegible]
[illegible]
[illegible]

మన పరిశీలనముయొక్క సుస్పష్టవిధానములనే నమ్మి నిత్యమగు నాత్మవస్తువు నిరాధారకల్పనమనియు నవిచ్ఛిన్నమైన చరిత్రము గల గుణపరంపరా సముచ్చయమే మానవునందున్న యాత్మ యనియు నాగసేనుఁడు నిర్ణయించినాఁడు ఆత్మ లేదను నాస్తికవాద మితనిలని సుస్థిరత గాంచినది తన నామమైన నాగసేన శబ్దమునకు నిత్యమైన దేదియు లేదని యర్థము చెప్పునంతటి యావేశమును ప్రదర్శించి నాఁడు [౧] వస్తువులు మన కల్పిత నామములు మాత్రమే నాగసేన నామమెట్టిదో, రథ మనునది యట్టిదే వస్తువు ప్రదర్శించు గుణముల వెనుక నిత్యమైన దింకొక దేమియును లేదు, మన మనస్సు చూపు గుణముల కంతర్వర్తియైయున్న ఏకత్వముగల పదార్థమున్నదని చెప్పుట కాధారములు దురూహ్యములు

మిళిందుఁ డడుగుట కారంభించెను "మహాత్మా, తమ నామధేయము నెఱుఁగఁ గోరుచున్నాను?"

"నాపేరు నాగసేనుఁడు, ఓ రాజా, ఈ మఠములోని సోదరు లీ పేరుతోడనే నన్నుఁ బిలుతురు కాని ఇది అందరుఁ దెలియుట కుపయోగించుచున్న యొక శబ్దము ఈ పేరుగల పదార్థములో నిత్యమైన దేదియును లేదు"

మిళిందుఁడప్పుడు యవనులను, నాగసేనుని శిష్యులను సాక్ష్యముగాఁ బిలిచి యిట్లనెను, "నామముగల యీ నాగసేనుని వ్యక్తిత్వమునందు నిత్యమైన (ఆత్మ) దేదియు లేదని చెప్పుచున్నాఁడు అతఁడిప్పుడు చెప్పునది మన మంగీకరింప వచ్చునా " నాగసేనునివైపు దిరిగి యాతఁ డిట్లనెను "నిత్యమైన ఆత్మ నీ రూపమందు లేని యెడల, ఎవరు నీకు, నీ సోదరులకు, నీ కాషాయవస్త్రముల నాహారవసతులను, ఇచ్చి, రోగులకు సౌకర్యములు చేయుచున్నది? అట్టి వస్తువు లిచ్చినపుడు వాని ననుభవించు వాఁ డెవ్వఁడు? ధర్మజీవనము చేయుచున్నవాఁ డెవఁడు? ధ్యానము చేయుచున్న దెవఁడు? ఉత్తమ పదమైన నిర్వాణమును బొందువాఁ డెవఁడు? జీవములను జంపుచున్న వాఁ డెవఁడు? ఇతరుల

౧ మిళింద ౨౫ ౧,౧

వస్తువులను దిక్కరించుచున్న వాఁ డెవఁడు? భోగలంపటుఁడై, అస్నృతము లాడుచుఁ దప్పఁదాగుచు, నీ జన్మమునసే ఫలితముల నిచ్చు పంచమహా పాతకములను జేయుచున్న వాఁ డెవ్వఁడు? ఆత్మయే లేకున్నచోఁ, బుణ్యపాపములు లేవు, మంచిచెడ్డలకుఁ గర్తయే లేఁడు, పుణ్యపాప ఫలితములును లేవు ఓ పూజ్యతముఁడవైన నాగసేనా? నిన్నొకఁడు వచ్చి చంపినచో హత్యాదోషము లేదా? అప్పుడు మీ సంఘమును లేదు, గురుశిష్యులును లేరు, నీ గుర్వాజ్ఞకు విలువయును లేదు నిన్ను నాగసేనుఁడని నీ సోదరులందరు పిలుతురని చెప్పితివి ఈ నాగసేనుఁ డెవరు నాగసేనుని వెండ్రుకలా?

"రాజోత్తమా నే నట్లు చెప్పలేదు"

"లేక శరీరముపై రోమములు నాగసేనుఁడా?"

"నిశ్చయముగాఁ గాదు"

"గోళ్ళు, దంతములు చర్మము, మాంసము నరములు మేధస్సు, నిందొకటికాని, అన్నియుఁగాని నాగసేనుఁడా?"

ఏదియును గాదని నాగసేనుఁడు చెప్పెను

"బాహ్యరూపమైన శరీరమా? వేదనలా? సంజ్ఞలా? సంస్కారములా? విజ్ఞానమా నాగసేనుఁడా?" ఇదియుఁ గాదని నాగసేనుఁడు బదులు చెప్పెను

"ఈ స్కంధ సమ్మేళనము నాగసేనుఁడా?"

"రాజోత్తమా, కాదు"

"పంచస్కంధములు కాక వేరేదైన నాగసేనుఁడా?"

"రాజోత్తమా, కా"దనియే నాగసేనుఁ డింకను బదులు చెప్పెను

ఇట్లెన్ని యడిగినను, నాగసేనుఁడు దొరకలేదు నాగసేనుఁడొక శుష్కశబ్దము అయినచో మా కెదుటనున్న నాగసేనుఁ డెవఁడు?'

పూజ్యుఁడగు నాగసేనుఁడు మిళిందు నడిగెను "తా మిచటికి నడచివచ్చితిరా? రథము నెక్కివచ్చితిరా?

"నేను నడచి రాలేదు రథ మెక్కియే వచ్చితిని

"నీవు రథము నెక్కివచ్చినచో, దయతో బదులిమ్మా నేను తెలియఁ జెప్పుము రథముయొక్క స్తంభము రథమా '

"నే నట్లు చెప్పలేదు "

"ఇరుసు రథమా " "కాదు' "చక్రములు, కూర్చుండు స్థలము త్రాళ్లు, చక్రపత్రములు రథమా?

"ఇవేవియును గాదు"

"ఇవిగాక వేరేమైన రథమా?"

"కా"దనియే బదులు చెప్పెను

"ఇట్లన్నియడిగినను, నాకు రథము తెలియలేదు రథమొక్క శుష్కశబ్దము అయినచో నీ వెక్కివచ్చిన రథ మేది? యవనులను, మర సోదరులను సాక్ష్యముగాఁ బిలిచి, నాగసేనుఁ డిట్లనెను, "మిళింద రాజు తానొక రథము నెక్కి వచ్చితినని చెప్పినాఁడు రథమన నేమిటో చెప్ప మనగా నాతఁడు చెప్పఁజాలఁ డయ్యెను ఈతఁడు చెప్పినది మన మంగీకరింపఁగలమా?

మఱియు మిళిందుఁడు చెప్పెను "నేనసత్యమాడలేదు, యోగివరా, స్తంభము, చక్రములు, త్రాళ్ళు, మున్నగునవన్నియుఁ గలిసి అందరకుఁ దెలియు నామమైన రథముగా నున్నది " "మంచిది నీవు 'రథము ను సరిగా గ్రహించితివి అదే విధముగా శరీరములోని ముప్పదిరెం డవయవములు, పంచస్కంధములు గలిసి, అందరకుఁ దెలియు నామమైన నాగసేనుఁ డయ్యెను బుద్ధునియెదుట మా సోదరి వజీరాదేవి యిట్లుచెప్పెను "భిన్న భాగము లేక కాలమున నొకే చోటఁ గూడియుండిన రథ నామమెట్లు వచ్చునో, అట్లే స్కంధములు గలియఁగా "ఆత్మ" నామము ప్రసిద్ధ మయ్యెనుం"

౧ మిళింద ౨ ౮ ౧౧

'ఆత్మను' గూర్చి బుద్ధుని మౌనమును, నాగసేనుఁడు వ్యతిరేకార్థముగాఁ దీసికొని ఆత్మ లేదని నిరూపించెను 'ఆత్మ' శబ్దమునే వాడుట మాని, అవస్థలను జెప్పెను భావపరంపరా ప్రవాహమే ఆత్మ¹. ఈ వివిధదశలకు నొకే సామాన్యలక్షణ ముండుటఁజూచి, దానికే ఆత్మయని నామకరణము చేసిరి ఆత్మ యున్నదను జ్ఞానము గాని స్ఫురణ గాని యున్నను నున్నచో, నది మానసికశక్తి కందుబాటులోని విషయము కాదని సమాధానము చెప్పెను వివిధభాగముల కలయికలో రథము నిజముగా నున్నదని తలఁచినట్లే, మానసికములకు వెనుక నిత్యమైన యాత్మ యున్నదని తలఁచుచున్నాము ఆత్మ భావమును శోధించినచోఁ, దేలునదేమనఁగా, కొన్ని గుణములు కలిసియున్నవి కొన్ని గుణముల సంపుటి శరీర మెట్లో, అట్లే కొన్ని మానసికావస్థల మొత్తమును "ఆత్మ" యను నామముతోఁ బిలుచుచున్నాము ౧ గుణములు లేనిదే యాత్మ లేదు, ఎట్లనఁగా రెండు గట్టులు నీరు యిసుక లేనిదే నది లేనట్లు² చక్రములు, స్తంభములు, ఇరుసు, మున్నగునవి లేనిదే రథము లేనట్లును ౨ భావములకు వస్తువులకు భేదమును నాగసేనుఁ డంగీకరించును ప్రతివ్యక్తిలోను, నామరూపములు, మనశ్శరీరము లున్నవి దేహము నిత్యపదార్థము కానట్లే, మనస్సును నిత్యమైనయాత్మకాదు భావములు దశలు, గుణములు, వచ్చుచుఁబోవుచుఁ గొంతసేపు మన దృష్టినాకర్షించి, యదృశ్యము లగును వీనినన్నిటినిఁగలుపు నిత్యమైన ఆత్మయొకటున్నదని మనము భావింతుము ఇది అనుభవమునకు విరుద్ధము హ్యూమువలెనే నాగసేనుఁడును, మన యనుభవములో నాత్మవస్తులక్షణములకు పరిపోవున దేదియు లేదని వాదించెను ఏకము నవిచ్ఛిన్నమునైన దేదియు గోచరింపదు ఏ భావము కాని తత్సమానమైన గుణపరిదర్శనము చేయుని దశత్యమే మనకెట్లు కనఁబడుచున్నవో అవే

---

౧ భావములే ఆత్మ యున్నదనుటకు ప్రత్యక్షమని పెద్దలే చెప్పినారు తరువాత భావములు మార్చుకొనెను పరుక్కన వాల్యుము ౪ పే ౧౩౪

౨ బోధిసత్త్వుఁ డొకబ్రాహ్మణునితో నిట్లనెను వనాయాతనమిర పరిమితమైన గంగోదకమును త్రాగుదువా? యాబ్రాహ్మణుఁడిట్లు బదులు చెప్పెను? గంగ యెది? యిసుక గంగా? నీరు గంగా? ఈ తటము గంగా? ఆ తట మా? బోధిసత్త్వుఁడెదురు ప్రశ్నించెను నీరు నిసుకను తటములును లేకున్న గంగ యెక్కడిది? జాతకకథలు నెం ౨౪౪

వస్తువులు "నామట్టుకు నేను, నాలో నత్యంత సన్నిహితముగాఁ బ్రవేశించినపుడెల్లఁ దప్పక నేనొక గుణమునే దర్శించుచున్నాను, ఉష్ణము కాని, శీతము కాని, వెలుగు కాని, చీకటి కాని, రాగము కాని, ద్వేషము కాని, సుఖము కాని దుఃఖము కాని గోచరించును నేనెప్పుడు ప్రయత్నించిన నేదో యొక దర్శనమే కాని వేఱే యేదియుఁ జూడఁజాల నైతిని గాఢనిద్రవంటి సమయమున నా దర్శనములన్నియు నదృశ్య ములైనపుడు, నే నాస్థితిలో నెంతసేపుంటినో అంతసేపు నేను లేనట్లే లెక్క మఱియు, మరణముచే నా దర్శనములన్నియుఁ దొలఁగింపబడి నపుడు, నే నాలోచించుట, చూచుట ప్రేమించుట, ద్వేషించుట, నా శరీరనాశనముతోఁ బోయినపుడు, నేను బూర్తిగా నాశనమైతిననియు నా సంపూర్ణనాశనమున కింతకంటె నేదియు నవసరములేదనియుఁ జెప్పఁ గలను ఎవడైనను దనలో నావలెనే ప్రవేశించి, తానింకొక పదార్థమును జూచితినని చెప్పునచో నాతనితో నిఁక నేను వాదింపను నాయనుభవము, వాని యనుభవము వాని కెంత నిజమో, నాకు నంతే నిజమనియు, నీ విషయమున మే మిరువురము భిన్నాభిప్రాయుల మనియు మాత్రమే నేను జెప్పఁగలుగునది వాఁడు తనలో నేకము నిత్యమునైన తన రూపమును జూచియుండవచ్చునుగాని నాకట్టిదేదియును గన్పట్టలేదు ఈ తత్త్వజ్ఞుల నటుంచి, మిగిలిన మానవకోటినిగూర్చి భిన్నదర్శనముల మొత్తములే మానవులని నేను నిశ్చయముగాఁ జెప్ప సాహసించు చున్నాను ఈ భిన్నదర్శనము లొకదాని వెనుక నొకటి వర్ణింపనలవి కాని మహావేగముతో నెడతెగకుండ జరిగిపోవుచున్నవి మన కనులలోని గ్రుడ్లు తిరుగులోపుననే భిన్నదశలు గడచిపోవుచున్నవి మనచూపుకంటె, మన యాలోచన మధికచపలమైనది మన యితరేంద్రియములన్నియు నిట్టి పరివర్తనమునకుఁ గారణములగుచున్నవి ఒక్కక్షణకాలమైనను నిశ్చలముగానుండు నాత్మ యను శక్తి యేమియును లేదు "౧ మఱియు హ్యూమ్ తరువాత నిట్లు వ్రాసెను "మనము మనస్సను కొనునది, పెక్కు సంబంధములుగల భిన్న భావముల మొత్తమే తెలియనివారు

౧ హ్యూమ్స్ వర్క్సు వాల్యూము ౧ పుట ౩

దానికే వేరే తత్త్వము, సమానత్వ మున్నదని భావించలేరు"[1] హ్యూమ్ వలనే, నాగసేనుడును పదము లన్నియు నర్థరహితములనియు, ఆత్మ యను పదము నట్టి శబ్దములలో నొకటనియు, అది విశేషసమ్మతమైన ప్రయోగమగుటచే జెప్పబడినదని బల్కి మనిషియు బాధించినాడు భావమున కందనిది నిముగా నేమ దుఃఖ మున్నదని నాగసేను మన మెఱుగుదుము కాని దుఃఖము ననుభవించు కర్త యెవరం డున్నాడని యెఱుగము 3 దేశాన్తర్ లాకేలు చెప్పిన గుణముల కాధారమైన యొక వస్తు వున్నదని తానెఱుగనని నాగసేనుడు స్పష్టముగానే చెప్పినాడు వాని భావము మారక నిలుగడేద వీ గుణము లాధా రాధారమైనదని చెప్పుచున్నాడో, యీ స్థితిని గూర్చి మేము చెప్ప జాలము ఆధునికమున తత్త్వశాస్త్రమాన్యరెని శాస్త్రమును నిర్మించినది భిన్న భావనముల సమూహములను మాత్రమే నని, అట్టి ఎన్ని మ ధర్మవేశకరని నిర్ధారించినది ఆధునిక దొరక అలంకారపద మనియు దానికి సమమైన సత్యవస్తువు మృగశృంగమనియు విలియమ్ జేమ్సు ప్రతిపాదించినాడు "ఆత్మయనునది దేనిని చెప్పదు దేనిని నిర్ణ యించదు దాని భావమునందు రేకతకు చెలియై "కాంటు అవ్యావహారిక తత్త్వవేత్తలు, ప్రకృతిశాస్త్ర తర్కవిధానముల ననుసరించి పూర్వ బౌద్ధులవలెనే, ఆత్మసిద్ధాంతమును నిరసించుచు బాహ్యవస్తుదర్శన ములతో నజ్ఞాత సంబంధము గలిగి, వానికి బాహ్యముగా నేకమైయున్న యొక నిత్యవస్తు వున్నదను మూఢవిశ్వాస మని వారి యభి ప్రాయము ఇంద్రియానుభవముల లక్షణము లన్నిటిని తోసిపుచ్చి వీరి యందుచే ఆత్మ భిన్నావస్థల సముచ్చయమును చెప్పి నాకువాదింతురు. అది

[1] యూమ్ తెలియక పలికినాడు ... అతని ... ఆత్మ ... దని చెప్పిన ... [illegible]
... [illegible] ... దిఅస్పష్టమైన
... [illegible] ... గారణమైన యొక్క ...
... [illegible] ... చెప్పినాడు

[2] పెలి ... [illegible]

చేతనానుభవముల సంపుటి ౧ నాగసేనుని తర్క మెహాభాము రథము మున్నగు వస్తువు లన్నిటికి వెనుక నొక గుప్తమైన సద్వస్తు వున్నదని ప్లేటోవలె నమ్మినయెడల కర్మసంపుటి యగు మానవునం దాత్మ యున్నదని మన మంగీకరింప నవసరము లేదు.

ఇంద్రియజ్ఞానమే లోకమునుగూర్చి చెప్పు నుపకరణమైనచో, ననుభవము మన అనుక్షణ భావన మగును ఒకక్షణములోని సంబంధము లేనిదర్శనమే ఆత్మ అట్టి క్షణికదర్శనమున మన మున్నంతసేపే మనము మనస్సు లేక ఆత్మ యని యెంచుదాని ఆయుర్దాయము, ఈ క్షణములో నున్న జీవస్పందనమే జీవిత మని విలియమ్ జేమ్సు చెప్పినాఁడు "చేతనత్వ మొక ప్రవాహము వివిధవస్తువులని మనము తలచునవి ఆ ప్రవాహ ములో వివిధ స్పందనములు" నిజమగు ద్రష్ట నిత్యుఁడుగాఁడు ఆతని జీవితము క్షణమాత్రమే, ఈ ఉత్తరక్షణములో నింకొకఁ డుదయించి పూర్వక్షణపురుషునితో సంబంధమును గలుపుకొని పనిచేయును ఆ క్షణమునకు ద్రష్టకు జ్ఞానమున్నది పూర్వద్రష్ట అనుభవమును గ్రహించి, తన వ్యాపారమును నడుపుకొనుచున్నాఁడు "౨ ఆత్మ యీ విధముగ క్షణికచేతనుఁడు మనము మనస్సని యెంచు దర్శనము, నిత్యమైన యింకొక మనస్సు లేక ఆత్మయొక్క లక్షణము కాదు, క్షణికానుభవముల విచిత్రసంపుటియై, యెడ తెగని మార్పు నొందుచున్నది దీని ననుస రించి,తాత్కాలికమైన అనుభవైకత్వమునైనను జూడఁజాలము రెండను భవములకు సంబంధమున్నదనియు, నీ రెండు నొకే వ్యక్తి యనుభవము లని చెప్పవచ్చుననియుఁ గాని ఆ యొకే వ్యక్తి యనగా వివిధానుభవ సంబంధసంపుటియని చెప్పుకొన్నచో నా వ్యక్తి యవసరము తొలఁగి పోవుననియు బెర్ట్రాండు రసెల్ వాదించినాఁడు అవిచ్ఛిన్నత్వమున్నది కాని, ఏకత్వము లేక సమానత్వము లేదని యాతని వాదము రెండు

౧ విశుద్ధిమగ్గమున నిట్లున్నది చక్రస్తంభాదికము లొకసంబంధములో నున్నపుడు రథమని మన మందుము ఒక్కొక్కభాగమునే పరిశీలించిన యెడల నిజముగా రథమను ది లేదు. ఇట్లు చెప్పనగునో అట్లే గృహము సైన్యము, పట్టణము మున్నగునవి భిన్నాంశముల సంపుటము లెట్లో అట్లే ఆత్మ జీవములు నను శబ్దములు మనశ్శరీరానుభవ పరంపరలే

౨ మనస్తత్త్వసిద్ధాంతములు

క్షణముల అనుభవములో సంపూర్ణ సమానత్వము లేదు పూర్వక్షణాను భవము నశించి, అదృశ్యమై పోయినది మన మాలోచించుచుండఁగనే మన యనుభవములు పరుగెత్తుచున్నవి ప్రతి క్షణ మొక సంబంధము లేని స్వతంత్రానుభవమే, ఒకటి పోయి, రెండవది వచ్చి, యట్లే మటు మాయమగుచున్నది ఒకే చక్రపరిధిలో అనేకములైన ఏకదేశము లున్నవి (Points in circumference) కాని అవి మిక్కిలి సమీపములై కలిసియుండుటచే నదియొక పరిధి యని యెట్లు తలఁచుచుంటిమో, యట్లే మన క్షణికానుభవము లత్యంత సన్నిహితములై యుండుటచే నేకత్వమున్నదను భ్రాంతిని బొందుచున్నాము ప్రతి మనుజుఁడు నిజముగా ననంతమనుజపరంపరయే, ఇందొక్కొక్కఁ డొక్కక్షణమే జీవించి మరణించుచున్నాఁడని రస్సెల్ చెప్పినాఁడు గతము వర్తమాన మెట్లగును ౧ క్షణికత్వము, ఏకత్వము, పరస్పరవిరుద్ధములు గత కర్మఫలము వర్తమానములో వచ్చునను కర్మసిద్ధాంతములో నీ యేకత్వ మెట్లువచ్చినదో నిరూపింపఁబడలేదు

విచిత్రమైన యీ యాత్మ సులభవాదములతోఁ బోవునది కాదు అది లేనిదే దర్శనము, స్మృతి సాధ్యములు కావు వివిధ దర్శనములే మనస్సైనచో దర్శించున దెవరు? ఒక దర్శన మింకొక దర్శనమును దర్శింపదు అధునాతన విజ్ఞానమునకు క్యాంటుతత్త్వజ్ఞఁ డిచ్చిన అమూల్యభావ మేమన, భిన్న మానసికానుభవముల కేకత్వమును ఘటించి నడుపు నొక యాత్మజ్ఞానముగల వ్యక్తి యున్నదనియే ప్రత్యేక వ్యక్తులముగానున్న మనజ్ఞానమునకు, భిన్నవస్తుసంబంధముగల ప్రపంచమునుగూర్చిన జ్ఞానమునకు నట్టి వ్యక్తిత్వమే యాధారము అనుభవపరంపరలో నొక యనుభవముకాని యొక వ్యక్తిత్వ మా యను భవముల కర్తయను భావము జ్ఞానమున కవసరము ఆత్మవ్యాపారమైన

౧ స్మృతిని (Memory) గూర్చి అనురుద్ధునిభావమును అనురుద్ధుని అభిధమ్మత్థసంగ్రహమునకుఁ దాను వ్రాసిన పరిచయవ్యాసమునందు ఆంగు చెప్పియున్నాఁడ ప్రతి స్పందనకు తరువాత దశలో నాల్గు విధముల సంబంధమును గల్గియున్నది అనంతరము సమనంతరము నాస్తి, అవిగతము ఒక్కొక్కటే పూర్వదశాజ్ఞానమును ముందు దానికందివచ్చును పుట ౧౪

సమన్వయము లేనిది, పరస్పరాన్వయశూన్యములైన వివిధభావపరం పరలుండి, జ్ఞానము లేకుండును వివిధభావములు మాత్రమేగల మన యనుభవములో, భావములే యున్నవి కాని, వస్తువులు లేవు నిజమైన తత్త్వముయొక్క కేంద్రసత్యమైన యీ విషయము, క్యాంటు తత్త్వజ్ఞుని కనేకశతాబ్దుల పూర్వము, భారతీయతత్త్వజ్ఞశిరోమణియగు శంకరా చార్యునిచే విస్పష్టసిద్ధాంతముగా నిర్వచింపఁబడినది తనవేదాంతసూత్ర భాష్యమున శంకరుఁడు క్షణికవాదమును ఖండించియున్నాఁడు ౧ మన అనుభవము క్షణికముగాదు ఏలన, నదియొక నిత్యమగు వ్యక్తికిఁ జెందినది వ్యక్తియే లేనిచో, గతస్మరణము, స్మృతి, సాధ్యములు గావు ఈ భిన్నానుభవము లొక వ్యక్తిని గోరవన్నచో, నొక క్షణములో జరిగిన విషయమింకొక క్షణమున స్మరింపఁబడుచున్నది, నిన్నటిది నేఁడు స్మరించినట్లే అందుచే మన నిర్ణయములు క్షణికములుగాక నిత్యములే యని శంకరుఁడు చెప్పినాఁడు "ఒకఁడు నిన్న చేసిన పనిని నేఁడు నేను స్మరించుచున్నాను" అది నిన్న పూర్తియైనదనియే "నిన్న నొకపని నేఁజేసియుంటినని స్మృతి కలుగుచున్నది" నిన్న జరిగినపని, నేటిదాని స్మృతియు సమానత్వము గల యొకవ్యక్తి అనుభవమనుట భ్రాంతికావచ్చును ఏలన, నారెంటికి వ్యక్తి లేకయే సమానత్వ ముండి యుండవచ్చును కాని యీ వాదము నిలువదు, రెండు వస్తువులు లేనిదే వాని సమానత్వమునుగూర్చిన నిర్ణయమును మనము చేయఁ జాలము, క్షణికవాదమును మన మొప్పుకొన్నచో రెండు సమాన వస్తువులు లేవు కావున నిత్యద్రష్ట యొకఁడున్నాఁ డనియు, నాతఁడు లేనిదే భూతవర్తమానానుభవముల నేకముఖమునకుఁదెచ్చి సమానత్వ నిర్వచనములు చేయ వీలుండదనియు స్పష్టమగుచున్నది గతమును వర్తమానములో దర్శించుట కొక ద్రష్ట యుండితీరవలెను రెండను భవముల సమానత్వముపై నట్టి స్మృతి లభించుచున్న దనుకొనినను, నాసమానత్వమునకైన నొక సమాన వ్యక్తిత్వ మవసరము మఱియు, ననుభవసమానత్వము సమాననిర్ణయములకుఁ జాలుననుటయుఁ బొసఁగదు ఎలన, నేను నిన్నఁ గలిసిన యొక వ్యక్తిని నేఁడు గుర్తించి నానని చెప్పినపుడు, నిన్నటి నేఁటి, నా నిర్ణయములు పూర్తిగా సమాన

౧ శంకర సూత్రభాష్యము ౨౮ ౨ ౧౮-౩౨

ములు కావు, నేఁ జూచిన నిన్నటివాఁడును నేఁడుచూచినవాఁడును సమానులగుటచే నిర్ణయిసమత్వ మేర్పడినది కేవల సమానత్వము స్మరణకుఁ జాలదు మఱియు మనలను మనమే యనుమానింప నవసరము లేదు నిన్న నేఁ జూచినదియే, నేఁడు నేఁజూచుచున్నదా యని సందేహముండవచ్చునుగాని, నిన్నఁజూచిన యీ "నేనే" నేఁడు చూచుచున్న 'నే నగునా కాదా యని సంశయింపఁబనిలేదు ఈ విధముగా శంకరుఁడు క్షణికవాదమును ఖండించి ద్రష్ట యొకఁడు లేనిదే, అనుభవసమన్వయము, జ్ఞానము, స్మృతి, సాధ్యములు కావని ఋజువు చేసినాఁడు ౧

నాగసేనుఁడు జ్ఞానసిద్ధాంతమును గూర్చి ప్రసంగింపని కారణమున నీ సమస్యలను విడిచి పెట్టను లేకున్నచో, జ్ఞానమున కవసరమగు విషయివిషయములు రెండు నొకటి కాఁజాలవని వాదింపవలసి యుండెడిది

౧౨

మనస్తత్త్వశాస్త్రము

ఆత్మనుగూర్చిన తాత్త్వికసిద్ధాంత మేదియైనను బౌద్ధులందరు మానవజీవిత విషయముల నొక నిత్యాత్మ సంబంధము లేకుండ గ్రహించి యర్థము చెప్పినారు మఱియు నాత్మ కొక వేళ నిత్యస్థితి నంగీకరించినను జీవితరంగములో నది క్రియాప్రయోజన రహితమైనది మన మిప్పుడు బౌద్ధు లాత్మ నెట్లు విభజించిరో చూతము "ఒకఁడు 'నే'నని పలికినప్పుడు, స్కంధసంపుటినిగాని, యేయొక స్కంధమునుగాని వచించి యది తానుగా నున్న నే నని భ్రమించుచున్నాఁడు"౨ లోక యాత్రచేయుచున్న జీవ మనఁగాఁ బంచస్కంధముల సమ్మేళనము మాత్రమే ఈ స్కంధములు లేక సముచ్ఛయ ద్రవ్యములు మానవులకైదును, నితరజీవులకుఁ దక్కువగాను నుండును మన స్వైక నిర్మాణ

౧ శంకరసూత్రభాష్య ౨ ౨౮ ౨ ౨౫

౨ సంయుత్తనికాయము ౩౮ ౧౩౦

మునకుఁ గల యేకత్వమును గలిగియున్నది ౧ మానసికశక్తుల సంపుటీకరణమే మనస్సు

వ్యక్తిత్వమునకుఁ ల ముఖ్యాధారములు నామరూపములను రెండు విభాగములు చేయఁబడినవి ఉపనిషత్తులందైనను, జీవాత్మ లక్షణములు నామరూపములే పరిశుద్ధమైన నిర్గుణబ్రహ్మ మీ నామ రూపముల ద్వారమున లోకమునఁ బ్రదర్శితమైనది నామము మానసికా వస్థలకును, రూపము భౌతికపదార్థాంశములకును జెందియున్నది ౨ మన శ్శరీరము లన్యోన్యాధారభూతములని తలఁపఁబడెను "స్థూల మెల్ల రూపము, సూక్ష్మ మెల్ల నామము రెండు నొకదానితో నొకటి కలిసి యున్నవి, అందుచే రెండును గలిసియే దృశ్యములగును కోడి తన గ్రుడ్డును వేఱుగాను, గ్రుడ్డుపై నున్న డొలకను వేఱుగాను, ప్రసవింప నట్లే రెండు నత్యంత సన్నిహితసంబంధము గలిగి కలసియున్నట్లే, నామము లేనిదే రూపము లేదు రూపము లేనిదే నామము లేదు ఇవి పరస్పరాధారములై యున్న సంగా ననంతకాలమునుండి పుట్టుచుట వాని స్వభావమైనది "౩ ఇతర భారతీయతత్త్వజ్ఞులవలెనే బౌద్ధులును మనస్సొక యవయవమని నమ్ముదురు బాహ్యాభ్యంతరముల భేదమును లేక విషయివిషయ భేదము నీ విధముగా నొక వాక్యము చెప్పుచున్నది "వ్యక్తిగతములైన, ఆంతర్యములైన దశలేవి? ఏ దశ లొక వ్యక్తియొక్క ఆత్మకు సంబంధించినవో అవి 'నావి' యని చెప్పుకొనునవి బాహ్యము లైన దశ లేవి? ఏ దశ లన్యవ్యక్తిగతములై అనఁగా నితరవ్యక్తుల అనుభవములై ఆ యితర వ్యక్తులు 'మావి' అని యనుకొనుచున్నారో "యవి" అన్నియు ధర్మములు లేక మనోభావములు, దర్శనస్థానములకు గోచరించు దృశ్యములు మానవవ్యక్తిత్వము నామరూపకల్పితమైన మనోభావసముచ్చయము ధర్మసంగణి ప్రధమగ్రంథములో, మనస్స్వ భావము లేక నామస్వరూపమును దెల్పు విషయములు చర్చింపఁబడినవి

౧ డాక్టర్ మక్డుగల్ వ్రాసెను " ఏకా స్థలమే క్క లేక సంకల్పముల సం యోగస్వరూపమే పేర అని నిర్ణయింపఁగను (మనస్తత్త్వశాస్త్రము)
౨ రూప అను ప్రదర్శించుచు రూ రూ పఁబడినది సంయుత్తనికాయము ౩౯ ౧౬ ౩ యిలిందము ౨౫౦

ద్వితీయగ్రంథమున, బాహ్యరూపస్వభావములైన విషయములను వర్ణించిరి ధర్మమనఁగా బాహ్యాంతరింద్రియ విషయములన్నిటికిఁ జెందిన పదము ప్రపంచదృశ్యములు రెండువర్గములుగా విభజింపఁ బడినవి (౧) రూపిణో అనఁగా రూపములు గలవి, నాలుగు భూతములు వాని రూపాంతరములు (౨) అరూపిణో-అనఁగా రూపము లేనివి, చేతన దశావిశేషములు-ఊహ, దర్శనము, సమన్వయము బుద్ధియను స్కంధములు, రూపమనఁగా బాహ్యమునఁ జూపట్టు ప్రపంచమనియు నది లోనున్న మానసికప్రపంచమునకు భిన్నమైనదనియు మొదట క్రమముగా, మనకుఁ బునర్జన్మముల నిచ్చు నితరలోకములని దీని కర్థము వ్యాపించెను పూర్వబౌద్ధులీవిషయమున నింతకంటె నధిక ముగాఁ బరిశోధింప నిచ్ఛగింపలేదని మనము గుర్తింపవలెను ఏలన, నాతని ప్రధానాశయము నైతికము అతఁడు తన బౌతిక స్వరూపము ననుసరించి, జగత్ప్రకృతిని నిర్ణయింపఁ దలపెట్టినాఁడు

నామమునకు సంబంధించినవి చిత్తము, విజ్ఞానము, మనస్సు నామరూపవిభాగ మైదు స్కంధములుగాఁ గూడ నున్నది (౧) భౌతిక లక్షణములు (౨) వేదనములు (౩) సంజ్ఞలు (౪) సంస్కారములు (౫) విజ్ఞానము లేక తర్కశక్తి ఈ పదములకుఁ బూర్తిగా నిశ్చితము లైన యర్థములు లేవు ఇవి సముచ్చయరూపమైన ఆత్మను దెలుపును చేతన మనేకాంశములను గలిగియున్నది 'సంస్కారమున నూహభావ తర్కరూపము లన్నియు సామరస్యమును బొందియున్నవి విజ్ఞాన మనఁగా, బుద్ధిసంబంధ విషయములను గ్రహించునది౧ దీని కింద్రియ సాహాయ్య మవసరము లేదు, మిగిలినవానికిఁ గావలెను

విశేషపరిణామోన్నతినందిన యీ యంతరంగ దశావిభాగ విజ్ఞానము ప్రధానవిషయములలో నవీన మనస్తత్త్వ సిద్ధాంతములకు సరిపోవును మానవవ్యక్తియొక్క బాహ్యాభ్యంతరములైన దేహ

౧ దీని కెనుబదియాఱు విభాగములున్నవి పంచేంద్రియములును మనస్సును వివేకమును బ్రదర్శించునది విజ్ఞానము ఈ యెనుబదియాఱును ౮౯౩ అంతర్వి భాగములుగలిగి మానవుని శరీర మనోగత నైతికాశయభావముల నెన్నటిని లెక్కచెప్పును చూడు రైస్ డేవిడ్సు బుద్ధిజమ్ పుటలు ౯౦ ౯౩

మానసముల భేదముల నిది స్థూలముగా నంగీకరించినది ఈ మనశ్శరీర మూర్తియందుఁ గొంత పరిమితిలో నిలకడగలది దేహము లేక రూప కాయము ఈ నిలకడ మనస్సునకుఁ దక్కువ మానసికరంగమున సంజ్ఞా, వేదన, విజ్ఞానము లున్నవి వేదన యనఁగా, నింద్రియవ్యాపారము ౧ సుఖము, దుఃఖము రెండును లేని మానసికానుభవముల నిది బాహ్యవస్తువులతో నింద్రియస్పర్శలచేఁ గల్పించును తృష్ణ లేక తృష్ణ కిదియే కారణము ఇంద్రియ, మానసిక దర్శనములు, తత్సంబంధములను గ్రహించుశక్తి, సంజ్ఞావిభాగము లోనివి ౨ ఇచట మనకు స్పష్టమైన గ్రహణశక్తి యున్నది భిన్నపరిణామదశలలో నీ చిత్త సంతానపరంపరలు జనించుచుండును సంజ్ఞావిషయ మింద్రియ విషయముగాని, మానసికవిషయముగాని కావచ్చును

బుద్ధఘోషు ననుసరించి, విజ్ఞానము మొదట వస్తువును స్పృశించిన వెనుక దర్శనము, భావన సంకల్పము జనించును కాని యివన్నియు నొకే విజ్ఞానానుభవములోని కల్పితభేదములు, నిజముగా విడదీయ రానివి "ఒకపూర్ణమైనవిజ్ఞానానుభవములో నిది మొదట నది తరువాత వచ్చునని చెప్పుటకు వీలులేదు "౩ వేదనమే పూర్ణముగా విజ్ఞానమనియు, వస్త్వనుభవమనియు బుద్ధఘోషుఁడు చెప్పునది విచిత్రమే ౪

౧ మిళిందము ౨అ ౩౧౦ ౨ మిళిందము ౨అ ౩౧౧

౩ అత్థశాలిని పుటలు ౧౪౩ ౧౪౪

౪ వేదనము (౧) అనుభవము గుణముగను (౨) భోక్తృత్వము క్రియగాను (౩) మానసికలక్షణముల రుచి రూపముగాను (౪) శాంతి సన్నిహితకారణము గను గలిగియున్నది (౧) చతుర్విధజీవదశలందు సుఖవములేని వేదన యే లేదు (౨) కేవలసుఖవేదనయొకనే యనుభవము కలదని మే మంగీకరింపము సుఖదుఃఖములు రెండును లేని యనుభవములన్నియు భోక్తృత్వమెందును ఒక వస్తువురుచి తెలియుట కితరములైన దశలు కొలఁదిగా గ్రహించును స్పర్శ కేవలము స్పృశించుచే దర్శనము కేవలము చూచుచే సంకల్పము కేవలము నిర్ధరించుటలను గలుపుచే విజ్ఞానము తెలియుచే వేదన యొక్కటె యధికారసామర్థ్యములచే వస్తురుచి ననుభవించును అందుచే అనుభవమే వేదన లక్షణము (౩) చేతసికము లేక మనోలక్షణమును రుచిచూచు స్వభావముగలదని వేదన చెప్పఁబడెను ప్రశాంతమైన శరీరము సుఖముగా నుండును కావున వేదన కట్టిది సన్నిహితహేతువని చెప్పఁబడెను అత్థ శాలిని ౩ ౭ పు ౧౪౩-౧౪౪

పూర్వబౌద్ధుల యింద్రియజ్ఞాన సిద్ధాంతము నిచట మనము చూడ వచ్చును నీలిరంగుగల వస్తుప్రతిమ నేత్రమునకుఁ దగిలినప్పుడు, వస్తువుయొక్క నీలిమ నేత్రేంద్రియమును, గలిసినవి కొన్ని వేళలఁ గారణప్రత్యయ భేదము చెప్పఁబడెను దర్శనము, నేత్రము వస్తువుల మీఁద నాధారపడినదనియు, నీలిరంగును జూచుట మాత్రము పూర్వాను భవముపై నాధారపడినదనియుఁ జెప్పిరి ఇంద్రియ విషయము లైదు రూప, శబ్ద, గంధ, రస, స్పర్శలు బుద్ధఘోషుఁడు వీనిని రెండువర్గ ములుగాఁ జెప్పెను అసంపత్త రూపములు సంపత్త రూపములు వస్తు రూపములతో దేహసాంగత్యము లేనివి మొదటివి, రూపశబ్దములు, మిగిలినవి దేహసంయోగము కలవి స్పర్శకు రూపాంతరములు సర్వేంద్రియానుభవములను స్పర్శనుండి జనించినవని డెమాక్రిటస్ చెప్పినాఁడు పంచేంద్రియవిషయములను పంచారమ్మణమని చెప్పిరి ఇంద్రియము నింద్రియవిషయము కలిసినప్పుడు వేదనము జనించును నిజమునకు, విజ్ఞాన మనఁగా, ' నవ్రియత్నముగా, నింద్రియము విషయముతోఁ గలియుఁగా బయల్వెడలిన మానసికదశల ఫలితము, ఇంద్రియ విషయ స్పర్శ, రెండు గొఱ్ఱెపోతులు కొట్లాటకుఁ గొమ్ములు కలిపినట్లే జరుగును, నేత్రము వేఱు, వస్తువు వేఱు సంపర్కము రెండిటి కలయికయే "౧ బాహ్యరూపము లింద్రియములపై నొత్తిడి గలుగఁజేసి, వ్యక్తిలోని రూపమును మార్చుటచేఁ గలిగెనని ధర్మ సంగణి చెప్పుచున్నది నేత్రము వస్తువు పరస్పరము నాధారపడియున్న వని చెప్ప నితరభావములను గలవు నేత్రము లేనిదే లోకము లేదు లోకము లేనిదే చూచు నేత్రమును లేదు ౨ మానసికవిషయములు పంచవర్గములు (౧) చిహ్నము (౨) వేతనకములు లేక చిత్తగుణములు

౧ మిళిందను ౨౫ ఔ చూడు మజ్ఘి మనికాయము ౧౫ ఔ

౨ ధర్మసంగణిలోని యింద్రియధర్శ ములు గూర్చి ౨ఘయమిట్లు రైస్‌డేవిడ్సు సతి వ్రాయించినది —

అ — ఇంద్రియములు

1 మొదట ప్రతి ఇంద్రియ ము ప్రకృతిలోని చతుర్భూతములకెట్లు సంబంధించి దో దేహ ౨ శరీర (బంధించి) దో చెప్పి దాని ఆగోచరత ముల నొత్తిడి లు (చేయుశక్తి) ని ఇయాఁ చినా న్నారు

(౩) పరిసాదరూపములు లేక స్థూలగుణములు, సుకుమారరూపములు లేక సూక్ష్మరూపములు, (౪) పణ్ణత్తి నామము అభిప్రాయము, భావము, ఆలోచనము, (౫) నిర్వాణము, ఇవి ధర్మారమ్మణము ధర్మమనఁగా మానసికదర్శనము, ఇంద్రియానుభవమెట్లు, అర్థభావములతోఁ గూడిన జ్ఞానముగా మాఱునో చెప్పఁబడ లేదు, భౌతికావయవ మాత్రమైన మనస్సు వేదనముల నుండి అర్థభావములను గల్పించుకొనునని చెప్పఁబడెను అదియెట్లు జరుగునో మనమెఱుఁగము వస్తువు, ఆలోచనము రెండిరూపమైన చిత్త మీ వేదనములను విజ్ఞానప్రవాహముగా మార్చుకొనునట అభిధమ్మములో నేడవ గ్రంథము పత్తానపకరణ మనఁబడును పట్టాణములనఁగా సంబంధములు, ద్రష్టకు దృశ్యమునకు సంబంధమే

---

౨ ఇంద్రియవ్యాపారము లక్షణమును

౧) ఒక వ్యక్తిత్వ ము ఒత్తిడి కను బడుముగాఁ బ్రవర్తన ము

౨) ఆ స్పష్టమైన ఒత్తిడి కలుగఁజేయు లక్షణరూపము

౩) (౨) (౧) లకు సంఘర్షణ ము

౪) ఫలితమైన గా నక ఘనాప్రవాహము మొదట స్పర్శ సుఖదుఃఖ ఫలము లేక భావఫలితము లేక రెండను ఈ లక్షణము రెండువార్లుచ్చరింపబడెను ఎరస్పఁపై యొత్తిడి వర్ణింపఁబడెను మొదట నీ కార్పు కార్యవలన జనించిన వస్తుదర్శనము

ఆ — ఇంద్రియ విషయములు

1 మొదట నొక్కొక్క యింద్రియ విషయమునకుఁ బ్రకృతితోడి సంబంధము ప్రకృతిలోని విషయములను గొన్ని వర్గములుగా విభజించుట దాని అగోచరములను గోచరింపు కొన్ని రూపములు ఒత్తిడి కలుగఁజేయు శక్తి వీనిని గూర్చి సామాన్యనిర్వచనము

౨ అ) లో వలెనే విషయదృక్పథమునుండి విషయవ్యాపార విభాగము —

ఆ) దేహములోని అల్పంబంధేంద్రియముపై నొత్తిడి లిగించు నేకవిధమగు లక్షణము

౧) ఇంద్రియముయొక్క యొత్తిడి

౨) దానికనుగుణమైన యింద్రియవిషయముయొక్క యొత్తిడి

౪) ఫలితమైనయానసిక దశాప్రవాహము మొదట స్పర్శ సుఖదుఃఖానుభూతి భావఫలము లేక రెండను పరివర్తనమును రెండువార్లుచ్చరించుట మొదట నీ కార్పు కార్యవలన జనించిన వస్తుదర్శనము

(బౌద్ధమనస్తత్త్వము పుటలు ౫౧—౫౪)

విజ్ఞానమని పొద్దు లంగీకరింతురు కేవల బుద్ధికార్యమైన స్మరణ (Recognition) యే ముఖ్యకర్తవ్యమైన విజ్ఞానవ్యాపారముగా సర్వదర్శ లందు నున్నది ౧

అభినవ మనశ్శాస్త్రమున గుర్తించిన సంకల్పము (will) నకు బౌద్ధపరిశీలనములో స్థాన మున్నట్లు తోఁచదు సంకల్పమును, వేదన స్మరణములవలె ముఖ్యమైనదే బౌద్ధసిద్ధాంతము ననుసరించి మానవ జీవితమునకుఁ బ్రధానోపకరణమైన విజ్ఞానమునకు సంకల్పము ముఖ్య భాగము పంచస్కంధముల సాంగత్యఫలితమైనదిగా బౌద్ధమనస్తత్త్వ మున సంకల్పము పరిగణింపఁబడినదని తలఁచుట కాధారము లేదు విజ్ఞాన మనఁగా జ్ఞానము వేదన మనఁగా అనుభవము (Feeling) సంస్కారమనఁగా సంకల్పమునని మనము నిర్ణయింపవచ్చును అభినవ శాస్త్రముచెప్పు సంకల్పమునకుఁ జెందిన లక్షణములన్నిటిని దనవిషయమువు సందు చైల్డర్సు సంస్కారమునకుఁ జెందినవనియే చెప్పినాఁడు వాంఛ, యత్నములు సంకల్పలక్షణములు యత్నమన్ని సంస్కారములకు సాధువడు శక్తి యని రైస్‌డేవిడ్సుసతి చెప్పినది అరిస్టోటలు నభి ప్రాయములో సంకల్పయత్నము, కామ, రాగములకు, నిర్ణయములకు సెవనరమని చెప్పెను నేఁటిశాస్త్రములోవలెఁ గామరాగనిర్ణయాది విభాగ ములు స్పష్టముగ లేకున్నను, బౌద్ధతత్త్వమునందు సంకల్పము, నైతిక రంగమునఁ దత్ఫలితములు పూర్తిగాఁ బేర్కొనఁబడిన వని రైస్‌డేవిడ్సు సతి యభిప్రాయము, పిరకములందు, సంకల్పనైతిక వ్యాపార సంబంధములు స్పష్టముగా నిర్వచించఁబడె" నని చెప్పుచున్నది ధర్మ సంగణియందు రెండు వాక్యములందు, సంకల్పమునకు సంబంధించిన సమానార్థకపదము లన్నియు వాని లక్షణములును బేర్కొనఁ బడెను ఆరంభము, యత్నము, ప్రయత్నము, కృషి, ఉత్సాహము, పట్టుదల, అటంకనిరోధము, దృఢపరిశ్రమ, తీవ్రముగాఁ గాంక్షించుట, మున్నగు వీర్యలక్షణ సంవద పేర్కొనఁబడెను నైతికములు, తద్విరుద్ధములునైన మానసికలక్షణములు సంకల్పజములే యని పలింపఁబడెను ఈ శబ్దములు మనస్తత్త్వపరిశీలనమున కుపయోగించినపుడు దోషము లేదని మనతోఁ

౧ మిళిందప్ర. ౧౪ & ౧౨

బాటు బౌద్ధులు నంగీకరించిరి కాని సంకల్పజములైన పవిత్రధర్మసమా చరణ ఫలితములను జెప్పవలసివచ్చినప్పు డా పదములకే ఉచిత విశేష ణముల నొసఁగి వాడియున్నారు అహంకారము తృష్ణ, నీచకాయము, కామరాగము, రూపరాగము మున్నగునవి చెప్పఁబడెను ౧ సర్వలక్షణ ములను సంకల్పవికారములనియే నిర్ణయింపఁబడెను మానసికజీవితము యొక్క సంకల్పలక్షణము లేక, సహేతుకక్రియాలక్షణము నభినవ మనస్తత్త్వశాస్త్ర ముద్ఘాటించినది సంకల్పమునకుఁ గొన్ని వేళల సిద్ధాంతప్రాముఖ్యమును, గొన్ని వేళల ననుష్ఠానప్రాముఖ్యమును బౌద్ధు లిచ్చిరి అలెగ్జాండరు పండితుని భాషలో మనస్సు సంకల్పించుకొన్న లక్ష్యమునందు భేదములు కలుగకుండ నుంచుకొనుట కుపయోగించున వంతరంగసంకల్ప క్రియలు లక్ష్యములను మార్చునవి బాహ్యవ్యాపార మునకుఁ బూనుకొనిన సంకల్పరూపములు " జ్ఞానము సంకల్పమును "ప్రతికార్యమునందు విడిగా నుండవు కాని, ప్రతిసంకల్పవ్యాపారము మానసికరంగ క్రియారంగములం దవసరోచితముగ రెండు రూపములను బ్రదర్శించును "౨ సాధారణముగా సంకల్పము మానసికమయ్యుఁ గ్రియారూపమునఁ బరిణమించును జ్ఞానవ్యాపారము లెక్కుడు క్రియాత్మకములు ప్రతీత్యసముత్పాదవాదమునందు, దర్శనములు కామములు నుదయింపఁజేయునని చెప్పిన బౌద్ధతత్త్వము సహేతుక మైనదే సంకల్పము దేనిపైఁ గేంద్రీకృతమైనదో యా వస్తువును మనము స్పృశించుట, చూచుట, ఊహించుట, జ్ఞాపకముంచుకొనుట మున్నగు నవి చేయనగును జ్ఞానము, సంకల్పము, సంకల్పముయొక్క బాహ్య భ్యంతరక్రియారూపములని చెప్పవచ్చును శరీరశాస్త్రమున వేదనాత్మక ములు, చలనహేతువులనగు నరముల నొకచుట్టు నేకాత్మకమైన వ్యాపార ముగా గణింతురు ఈ నరములలో నంతర్ముఖములైనవి జ్ఞానమునకు, బహిర్ముఖములైనవి సంకల్పమునకు సరిపోవును ఈ రెంటివ్యాపార మేకాత్మకముగానే గ్రహింపఁబడి, యం దివి భేదరూపములని గుర్తింపఁ బడినవి మానసికజీవితమంతయు సంకల్పాత్మకమైనప్పుడు, లక్ష్య సిద్ధికై చేయు ప్రయత్నమే సంకల్పమగును అప్పుడు సంకల్పములో

౧ జె ఆర్ ఎ యస్ ౧౯౩౦ పుట ౪౮

౨ బ్రిటిషు జర్నల్ అఫ్ సైకాలజీ ౧౯౧౧ పుట ౨౪౪

నున్న కార్యము, బాహ్యసిద్ధి నందును ఇచటనైనను సంకల్పము క్రియాత్మకమై క్రియావ్యాపారమున కాటంకమేదైనఁ గలిగినప్పుడు ఆలోచనాసంబంధమైన జ్ఞానము పనిచేయును ధ్యానగమ్యమైన యానందము, సంకల్పోదిక్తామే, ఇచట ధ్యానమె ఆనందప్రదమైన సంకల్పవ్యాపారము భావన సంకల్పమునుండి స్వతంత్రము గాదు అది నిర్విక్రియల ననుసరించును మానసికదశలను త్రివర్గమొనర్చిన పూర్వాఖ్యానములను విసర్జించి, స్టౌట పండితుఁడు ద్వివర్గిచేసి, జ్ఞానమునకు బదులుగాఁ గుతూహలమును దానిక్రింద నీ రెంటిని నసగా, వేదనాసంకల్పక్రియలను జేర్చినాఁడు జ్ఞానమునకుఁ బ్రత్యేకస్థితిని దొలగించి యది సంకల్పమున కాంతరంగిక రూపమేయని నిశ్చయించి నచో, మానసికజీవితమునకుఁ గేంద్రసత్యమైన బౌద్ధుల సంకల్పమె ప్రధానమను భావము నంగీకరించినవార మగుదుము

ఇంద్రియాతీతమైన "అత్మ లేకున్న నా స్థానమున యామ్ బోన్సిన్ చెప్పిన రీతిని, విజ్ఞానము ప్రవేశించినది ౧ ఒక జన్మమునుండి యింకొక జన్మమునకుఁ దొడవచ్చునది విజ్ఞానమ — మనకు విజ్ఞాన సంతానమున్నది ఈ విజ్ఞాన మొక నిత్యమైన, మార్పు లేని, జన్మాంతరయాత్ర చేయు వ్యక్తిత్వము గాదు, అనేక క్షణికవిజ్ఞానదశాపరంపరాప్రవాహము విజ్ఞానావస్థలు, వేదనములతో సంబంధము లేని స్వతంత్రావస్థలు, భౌతికావస్థల యాధారము వీని కవసరము లేదు

బౌద్ధమనస్తత్త్వశాస్త్రము సముచ్చయాత్మకమని చెప్పవచ్చును కొన్ని సూత్రముల ననుసరించి, పరిణిధర్మమునకుఁ బూర్వాధారము లైన లక్షణము లన్నిటి కవి ఎట్లు విజ్ఞాన కారణము లగుచున్నవో వర్ణించి, ఆ యుగమున కుచితములైన హేతువుల నుగ్గడించిరి కొన్ని దర్శన ములు తటస్థించినపుడు తత్తుల్యములగు భావములే యేల కలుగుచున్న వను ప్రశ్నమునకు, నాగసేనుఁ డిట్లు బదులుచెప్పెను "అవి వాని స్వభావము లగుటచేతను వాని ద్వారము లగుటచేతను, వాని యభ్యాసము లగుటచేతను, వాని సాహచర్యలక్షణముచేతను నెట్లు తటస్థము

౧ జర్నల్ ఎషియాటిక్ ౧౫౦౨ ఈ భావము పీఠికముల తరువాతిదై యుండ వచ్చును ౨ డల్లియు బి టి — పుట ౨౦౪

లగుచున్నవి ' న్యాయాలక్షణ సుఖిపనశరీరశాస్త్రమునఁ జెప్పిన సంపుల అభ్యాసధర్మ మని చెప్పవచ్చును పరిశీలించినపుడు వర్షజల మెచటికిఁ బోవును ? భూమి ఎటు వల్లమున్న నటు పోవును స్పష్టాదిని ఎల మెట్లు ఎల్లమునకుఁ బ్రవహించెనో, యిప్పుడు నట్లే ప్రవహించు చున్నది ౧ డాక్టర్ మెక్డుగల్ వ్రాసినాఁడు "ఏ సంపుల సమూహము నుండి యొక యుద్రేకము ప్రవహించునో, ఆ సరససమూహము దాని వలన తనపూర్వమును గొంతఁ గోల్పోవునని నమ్ముట కాధారము లున్నవి ' భావప్రసరణములచే నరముల దార్ఢ్యము నడలునని తెలియు చున్నది ౨ నాఁడు శరీరశాస్త్రములు లేవు గావున నీ విషయమును బౌద్ధులు తమ మనస్తత్త్వపరిశీలనము చేతనే తెలిసికొనిరి కాని, శరీర శాస్త్రము, మేథయొక్క భౌతికపరిశీలనముపలనను గాదు గతిస్మరణ శక్తి నిగూడ వారు పేర్కొనిరి

మానసికదశల పరిణామమునుగూర్చి, చెప్పచుఁ, బ్రతి మానసిక దశకు సూడవస్థలు గలవనిరి ఉత్పాదము స్థితి, భంగములు ౧౦దొక్కక్కటియు నత్యంతసూక్ష్మకాలమైన క్షణమే యుండును ఒక చిత్తదశ, యుదయించుట, నిలుచుట నశించుటయు నీ మూడును గలిసి యొక చిత్తక్షణ మగును ఒక క్షణకాలముకూడఁ బూర్తిగ నిద యుండదని కొందరు బౌద్ధులు పలుకుదురు ఒకదశ గోచరించి నశించునే కాని అతిసూక్ష్మాంశ పరిమితికాలమైనను నిలకడ దానికుండదు విశుద్ధి మగ్గము చెప్పునది "పూర్వక్షణమందలి దశ గతించినది, అది నిలుచునది కాదు, నిలువదు ఉత్తరక్షణదశయు నట్టిదే వర్తమానక్షణికదశ యున్నది, కాని యిది గతములో లేదు ముందుండదు "౩

ప్రతివిజ్ఞానదశయు, సనావిష్కృతమైన యాంతర్యచేతనము యొక్క చేతనప్రవాహమే స్మృతిహీనమైన దశను (Unconscious State) బౌద్ధమనస్తత్త్వ మంగీకరించినది అది విధిచిత్తములేక పరిణామము లేనిదనియు, విధిచిత్తమనగా జాగ్రదవస్థ యనియుఁ జెప్పఁబడెను

౧ ౨ ౩

౨ ఎథియలాజికల్ సైకాలజీ పుటలు ౧౨౧—౨౬

దల్లియు వి ట పేట ౧౫౦

మనోద్వారము నీ రెండును వేఱైన యవస్థలుగాఁ బరిణమించినవి భావాంగమును లేక జీవవ్యాపార మణఁగియున్నప్పుడే స్మృతి శూన్యత తటస్థించును జాగ్రద్విజ్ఞాన శూన్యదశయే భావాంగము ౨

ఇంద్రియక్షోభములను భావములుగాను, భిన్నత్వములో నేకత్వమును గలిగించు క్రియాసామర్థ్యము కేవల భౌతికసిద్ధాంతమునఁ జెప్పుటకు వీలులేదు మానసికదశావిభాగమునిచ్చిన బౌద్ధమనస్తత్వము సంకల్పము, శ్రద్ధ మున్నగువాని కొక దిష్టయుగనరమగునా కాదా యను సమస్య నూహించియుండలేదు ఊహలను, సంబంధముల నిచ్చినదే కాని, వానినిఁ గలిపి యర్థవంతముచేసికొను నొక చేతనవ్యక్తిత్వము సంగతి నాలోచించలేదు విజ్ఞానకర్త యనిగా భిన్న మానసికావస్థల మొత్తమని వారిభావము 'నామరూపములవలన వ్యాపారములు జరుగును " నామరూపములు నిత్యపరివర్తనాత్మకములు, స్పర్శ ననుభవించు వ్యక్తి యెవఁడని యడుగరాదు, స్పర్శావస్థ కాధార మేమి యని యాలోచింపవలెననియే చెప్పఁబడెను ౩ మనకు వ్యక్తిత్వ మున్న దనుకొనుట భ్రాంతి, కాని నేను ' పునర్జన్మ మందుచుంటిని, నిర్వాణము నార్జించితినని చెప్పుకొనుచున్నాము దీనినే బుద్ధఘోషుఁడిట్లు చెప్పెనాఁడు "ఏ భిన్నావస్థల సమూహ మొక వృక్షమని చెప్ప దానికి ఫలము లుదయించి నప్పుడా వృక్షము ఫలించెనని యెట్లు చెప్పుచున్నామో, అదే విధముగానే భిన్నావస్థల సముచ్చయములైన రూపములను మానవుఁడనియు దేవత యనియుఁ జెప్ప అవి సుఖదుఃఖములను బొందినచో

౧ భవము = స్థితి అంగము = భాగము భావాంగము స్మృతిలేని స్థితి అన్నియు నడవడులే కొన్ని దశలలో స్మృతి యున్నది కొన్నిట లేదు

౨ భావాంగములు ౧౯ విధములు అందు బది కామలోకమునను బదు రూపలోకమునను నాలుగు అరూపలోకమునను నుండును రైస్‌డేవిడ్సు సతి 'మనస రింపి ఒక నదీపునిర్మాణముయొక్క మానసిక స్పందనముల నముచ్చయము ఛ్యాయ అల్పకాల పరిమితమై జీవిత ములోవచ్చి తెలియుచుఁ డ వు చున్నవి

(బుద్ధిష్టు సైకాలజీ పుట ౧౮) భావాంగము వ్యక్తి నితముగాఁ జూచిన స్మృతి లేని స్థితి బాహ్యమునుండి చూచిన పరాణము

౩ చూడు సంయుక్తనికాయము ౨౪ ౧

మానవుఁడు లేక దేవత సుఖదుఃఖములను గాంచెనని చెప్పుకొను చున్నాము '౧ వర్తమానదశ గతదశ కాకున్నను, వర్తమానము గతమునుండి వచ్చినది కనుక దశాపరంపరాఫలితమే యైయున్నది ౨

నిత్యాత్మభావము లేదు కనుక పునర్జన్మవిషయము నిర్ధారణమైనది ఏకాత్మ లేనిదే, పాపపుణ్య ఫలానుభవరూపమైన శిక్ష యెవరికిఁ జెందు నను సమస్య యున్నది తప్పుచేసినవాఁడప్పుడే పోయి, శిక్షానుభవ మున వేఱొకఁడున్నాఁడని చెప్పుచో నెట్లు పొసగును కాని, శిక్షానుభవ మునకు వలయు జీవసమానత్వ మున్నదట ఈ సమానజీవి, కేవలము నియమరహితమై, పరస్పరసంబంధము లేని దశాపరంపర కాదు, అది యొక భౌతిక, మానసిక, నైతిక సజీవదశాసంపుటి మిళిందరాజు నాగ సేను నడిగినాఁడు "పుట్టిన మానవుఁడు, వాఁడే యున్నాఁడా! వాఁడు మారిపోయి యింకొకఁడు జీవించునా? ' పుట్టినవాఁడును గాఁడు, వేఱొకఁడును గాఁడు "ఉదాహరణపూర్వకముగాఁ జెప్పుము "ఓ రాజా నీవు చంటిబిడ్డగానున్నప్పుడు వీపుపైఁ బరుండిన యా బాలుఁడు, నిప్పుడు పెరిగి పెద్దవాఁడవైన నీవు గాకటేనా?" "కాదు ఆ బిడ్డను నేను గాను ' ఆ బిడ్డవు నీవు కానిచో, నీకుఁ దల్లియుఁ దండ్రియు గురువును లేఁడు ' చచ్చినవాఁడు పునర్జన్మ మెత్తినవాఁడు కాఁడు, కాని వీరిరువురకు విశేషభేదము లేదు, చచ్చినవానినుండియే మఱలఁ బుట్టినవాఁ డుదయించును ప్రతిదినము మనము నూతనపురుషులమే కాని, పూర్తిగా నూతనులము కాము ఎడతెగని మార్పులో, నెడతెగని యవిచ్ఛిన్నత్వమున్నది బుద్ధఘోషుఁడిట్లు పలికినాఁడు ఏ దశా పరంపరలనుండియైన నొక పూర్ణసమానవ్యక్తి లభించునేని, పులుపెక్కిన

౧ దల్లియు బిటి పుట ౨౪౨

౨ ఓ రాజా! ఒక దొర దీపమును వెలిగింపగా ది రాత్రియంతయు నుండుట లేదా? ఆజమే రాత్రి యంతయు వెలుగుచున్నది మొదటిజాములో నున్న దీపజ్వాల రెండవ జాములో నెట్లుండుచున్నది? కాదు అయిన రాత్రియంతయు నొకే పదార్థమువలనఁ గాలుచున్నది అదే విధముగా నో రాజా! విచ్ఛిన్న దశాపరంపర లు గలియుచున్నవి ఒకదశ వచ్చి పోవునంతలో రెండవది వచ్చుచున్నది అద్యంతము లేని యీ పరి వర్తనము నడచుచున్నది (మిళిందము)

పెరుగు, పాలనుండి జనించియుండలేదు అసలు సమాసత్వమే లేకుండి నచో పాలు లేకుండ బలుపుపెరుగును లభించియుండదు " పూర్ణ సమాసత్వము కాని, పూర్ణభిన్నత్వముకాని లేవు అంటయు నొక దశా ఎంతరి ఉత్తరక్షణసృష్టి, పూర్వసృష్టి కత్యంతసన్నిహితమగుటచే ప్రవాహమునకు రెండు నొకటే యని గ్రహింపవచ్చును ఇట్లే కర్మయు నవిచ్ఛిన్నము, పునర్జన్మము మాత్ర జన్మమే ఊనవిషత్తులలోనైనను నిత్యవికాసమందుచు ననిత్యమైన జీవరూపము సంసారచక్రమున సంచరించుచు, పుణ్యపాప కర్మఫలభోక్త యగుచున్నది పునర్జన్మము నకు జీవైకత్వ మవసరము అనిత్యత, కారణధర్మముల వలన నొక క్రియాత్మకమైన జీవభావము కనుగొనబడినది ఉదయించిన వెంటనే నశించు ప్రత్యనుభవము నుత్తరక్షణానుభవ జీవితములో గలిసిపోవుచు నుత్తరక్షణానుభవమున నీ విధముగా గతమంతయు సూక్ష్మరూపమున సంస్కృతమై ప్రవహించుచున్నది బెర్గ్సన్ జ్ఞాపకశక్తి సిద్ధాంతవాక్యము లను స్మరింపజేయుచు, బౌద్ధులు స్మృతి యనునదొకటి వేఱుగా లేద నియు, వర్తమానజీవదశలో గతానుభవమంతయు నవిచ్ఛిన్నముగా ప్రవహించుచుండుననియు నిర్వచించిరి "మనబాల్యదశలో మనము కోరినది, సంకల్పించినది అనుభవించినదియు నీ క్షణమున వర్తమాన మును దొంగిచూచుచు, నందుగలుగు విజ్ఞానద్వారమునొద్ద నిలిచి గెంటుచున్నది విజ్ఞానము దానిని గుమ్మమునొద్ద విడిచి ముందుకు బోవుచున్నది '౧ గతము వర్తమానమును గడచి తన కాటుయొక్క మానవాలు నిచట విడిచి యదృశ్య మగును

౧౮

ప్రతీత్యసముత్పాదవాదము

దుఃఖమయమైన జీవోత్పత్తి, తన్నాశమును, ప్రతీత్య సముత్పా దసిద్ధాంతము చెప్పును "అప్పుడు బుద్ధభగవానుడు రాత్రిప్రథమ యామమున కారణపరంపరపై దన దృష్టిని కేంద్రీకరించి, దాని ననులోమ విలోమక్రమమున బరిశీలించెను 'అజ్ఞానమునుండి సంస్కార ములు, సంస్కారములనుండి విజ్ఞానము, విజ్ఞానమునుండి నామ రూపములు, నామరూపములనుండి షడాయతనములు ననగా త్వక్చక్షుశ్శ్రోత్ర

౧ క్రియేటివ్ ఇవల్యూషన్ పుట ౫

జిహ్వాఘ్రాణ మనస్సులు, షడ్రాష్ట్రములనుండి, సంయోగము, నందుండి వేదనము, నందుండి కామము, నందుండి సంగము, నందుండి పరిణామము నందుండి జన్మము, నందు జరామరణములు, వియోగవిచారదుఃఖదైన్యాదులు జనించుచున్నవి దుఃఖపరంపరకంతకు మూలకారణము లిట్లున్నవి, తిరిగి, అజ్ఞాననాశముచే ననగాఁ గామము పూర్ణముగా నశించుటచే, సంస్కారములు నశించును దానితో విజ్ఞానము, దానితో నామరూపములు, నామరూపములతో షడ్రాష్ట్రములు, వాని నాశముతో సంగము, దానితో వేదనము, దానితోఁ దృష్ణ తృష్ణతో సంయోగము, దానితోఁ బరిణామము, దాని నాశముతో జన్మనాశనము జన్మనాశనముతో జరామరణ వియోగవిచారదుఃఖదైన్యాదులు నశించును ఈ దుఃఖపరంపరను నిర్మూలించు విధానమిది "౧ బుద్ధునికాలమున రెండుమూడు పదములతోఁగూడిన యీ సిద్ధాంతమునకు వివిధభావములను గలిపి, యీ దీర్ఘరూపమును తరువాతఁ గల్పించి"రని వారణ ౨ పండితు నభిప్రాయము మానవజీవితము సంసారచక్రమునఁ దగుల్కొని యున్నదనియు ప్రవాహరూపమున నున్న కారణధర్మబంధములనుండి విముక్తిఁ దగుటకు మానవున కవకాశమున్న దనియు దీని భావము ఇట్టి విధమైన సంసారచక్రము, దానినుండి బయల్పడు నుపాయము నుపనిషత్తులును వర్ణించినవి సంసారచక్రమునను న్న భిన్నాంశములే భూతవర్తమాన భవిష్యజ్జీవితములు ౩

౧ మహావగ్గము ౧-౩ (ఎస్. బి. ఇ. 13) మిళిందము ౨౫-౧౧

౨ అష్టబంధములకు ప్రాణవాయువు వత్తుక ఉష్ణ నేత్రము శ్రోత్రము మనస్సు కర్మేంద్రియములు ... ఇదియే బౌద్ధసిద్ధాంతము ... యుండవచ్చును ... తరమున నున్నది (౨-౫ ౧) పూర్వ ... దీనినే భావచక్రమనిరి బృహదారణ్యకము ౩-౨

౩ ఈ క్రింది పట్టిక యీ భేదములను ... చూడు పట్టిసమ్భిదాయము ౧౪౦ మహానిదానసుత్తాంతము ౨

౧ పూర్వజన్మమునకు జెందినవి అవిద్య సంస్కారములు

౨ వర్తమానజన్మమునకు జెందినవి { విజ్ఞానము నామరూపములు షడా / యతనములు స్పర్శము ప్రియములు / తృష్ణ వేదన ఉపాదానములు

౩ భావిజన్మమునకు జెందినవి భవ జాతి జరామరణములు

జీవనేచ్ఛయే మనజీవితములకు మూలము జీవనేచ్ఛానాశనమే నిర్వాణము కొల్రిడ్జ్ వాక్యము నభిమానముతో సోపెన్హార్ యుదాహరించిన రీతిని, జన్మమెత్తుటే మానవుఁడు చేసిన మహాదారుణపాపము ౧ చిన్న సత్యమే, అతివిస్తారమగు కారణధర్మముగాఁ బెంపొందింపఁ బడినది ఇది బుద్ధుఁ డుపదేశించిన ద్వితీయమహాసత్యము తృష్ణచే దుఃఖ ముదయించుననియుఁ దృష్టాంతయ జీవితావస్థలను నీ సత్యము ప్రకటించెను ఒకదాని కొకటి కారణమైన ద్వాదశనిదానము లిచటఁ బేర్కొనఁబడినవి మొదటిదైన అవిద్యయుఁ జివరిదైన జరామరణమును గాక మిగిలిన పదియు దశకర్మలని చెప్పఁబడెను పూర్వబౌద్ధములోనివి జీవదశలే కాని, వేఱు విషయములుగాఁ జూడఁబడలేదు నిదానసంఖ్య కాని, క్రమము గాని నిర్ణయింపఁబడలేదు ప్రతీత్య సముత్పాద, నిదాన సిద్ధాంతములందు, సర్వజీవముల స్థితియందును, బరస్పరాధారభూతము లైన ధర్మములు పేర్కొనఁబడినవి

ఈ దశాపరంపరలో మొదటిది అవిద్య, అసత్యమైన 'నేను అను భావమే స్వతంత్రజీవ వ్యక్తిత్వమునకు ముఖ్యాధారము అది కర్మహేతువు, కర్మసారథియుఁగూడను జ్వాల యొక్క నిప్పునెరసును, నిప్పును ప్రజ్వలింపఁజేయునదియు నెట్లో, జీవాత్మ అవిద్యాకర్మలకు సంతానమును, కారణమునుగూడ నైయున్నది జీవిత స్వభావమైన దుఃఖము నవిద్య మఱుఁగుపఱచును ౧ అవిద్య నుగ్గడించుట బౌద్ధ మతమునకే ప్రత్యేకలక్షణము గాదు బ్రిఘ్స్‌బల్లర్ చెప్పినట్లు,"వస్తువు లవి యేవో అవియే, వాని ఫలితములు నెట్టివో యట్టివే ఇంక మనమేల వానిచే మోసగింపఁబడుట కిష్టపడవలెను?" కాని నిజముగా మన మను దిన మాత్మవంచకుల మగు చున్నాము సత్యాంశముల నెఱిగి, వాని యర్థమును గ్రహింపుమని బుద్ధుఁ డుపదేశించుచున్నాఁడు అసత్యమైన వానిని వాంఛింపఁజేయు నవిద్యయే జీవితమం దాశ నుదయింపఁ జేయుచున్నది బ్రతికి, జీవితసుఖ మనుభవింపు మని యది మన కుత్సాహ మిచ్చుచున్నది జీవనాశక్తి చతుర్విధమానంకోన్మాద హేతు

౧ ఈ లోకమున వేదియు బాధ చేయఁదే దుఃఖమనుభవింపదు
(కార్లైల్ వార్ధకవ్యాసములు)

వులలో నొకటగు హేయము, నీచము, మూర్ఖమునైన తృష్ణయని బుద్ధుని భావము మానవుఁడు తన యిహలోకజీవితదుర్భర దుఃస్థితిని నిర్మూలించుకొనుట కుపాయ మసత్యకామమైన జీవనాసక్తిని వశింపఁ జేయవలెను అహంకారమున కజ్ఞానమే కారణమని పూర్వబౌద్ధముప దేశించినది ప్రపంచజీవపరంపరకు సంబంధములేని తానొక స్వతంత్ర వ్యక్తి నని అది భావింపఁజేయును మన యల్పజీవము నందాసక్తిచే, ననేకశ్రమల కోర్చి దానిని బోషించి శాశ్వతముగా రక్షింప యత్నింతుము ౧

ప్రత్యేకవ్యక్తిత్వ మొక దోషము దాని బాహ్యస్వరూపమే తృష్ణ మానవులు దు ఖాత్ములగుటకు వారు ఎత్రికి యుండుటే కారణము జీవనాసక్తి సర్వదు ఖమూలము అవిద్యాశక్తి యమోఘబలము కల దగుటచే జీవి దురంతదు ఖ మనుభవించియున్నను దానికి జీవనాసక్తి పెరుగుచునే యుండును

విషయపరంపరలోని రెండవది సంస్కారము సంస్కార శబ్దము సిద్ధ మొనర్చు, నేర్పాటుచేయు నను ధాత్వర్థమునుండి వచ్చినది అది చేయు పద్ధతికిఁజేసిన క్రియాఫలితమునకుఁగూడ వర్తించును వస్తువు లన్నియు నింకను బరిణామదశలోనే యున్న వనియు, జీవాత్మయు నొక పరిణామపరంపరయే యనియు నది సూచించును సంస్కార మనఁగా సమన్వయము లేక అన్వయము పుణ్యపా ఫలితములు గల కర్మ యనియు దాని కర్త మున్నది విశాలమైన యర్థములో సంస్కార మనగా నూతనజన్మమునకుఁ గారణభూతమైన సంకల్పశక్తి లేక జీవశక్తియని చెప్పవచ్చును మజ్ఝిమనికాయమిట్లు చెప్పనది "శిష్యులారా, భక్తి, ధర్మము సిద్ధాంతజ్ఞానమును గలిగిన యతివరేణ్యుఁడు, వివేకవిలసితుఁడై, ఆత్మార్పణబుద్ధితోఁడనలో దా నిట్లనుకొనును, 'నా శరీరము మృత్యువశమై పోయినపుడు, ప్రతాపము

---

౧ సముద్రతరంగముపైన ఫేన బుద్బుదము [illegible] వేరైనదో జీవశరీరముకొనున్న యొక [illegible] యెంత వేరైనదో "సుఖ్యలు పరిస్పరము [illegible] (రైస్‌డేవిడ్సు ప్రపంచ తత్త్వము [illegible] ౧౪౪)

గల యొక రాజకుటుంబమున నేను జన్మింపఁగలను " ఈ భావమునే యాతఁడు సంకల్పించి పారాయణము చేయుచుండును ఈ భావ సంస్కారము అంతరంగమునందుండి, యాతని కట్టి జన్మమునే లభింపఁ జేయును శిష్యులారా, పునర్జన్మ స్వభావమీరీతిగా నుండును " ఈ విధముగా మనుష్యదేవతా జన్మకాంక్షలను జెప్పి తుదకు నిర్వాణకాంక్ష వర్ణింపఁబడెను సర్వసంస్కార నాశనసంస్కారము కలుగవచ్చును అనగా జ్ఞానమోక్షప్రాప్తి

కారణ ధర్మపరంపరలలో నామరూపముల కాధారమైన మూడవది విజ్ఞానము "ఆనందా విజ్ఞానము గర్భమునఁ బ్రవేశింపకున్నచో గర్భములో నామరూపము ఉదయించునా?" "ఆర్యా, ఉదయింపవు " "విజ్ఞానము గర్భమునఁ బ్రవేశించి, తరువాతఁ దొలఁగిపోయినచో నీ జీవితములో నామరూపము ఉదయించునా?' "ఆర్యా ఉదయింపవు " 'బాలబాలికలకుఁ జిన్నానాఁడే విజ్ఞానము నశింపఁగా, నామరూపములు వికసించి విస్తరించి వృద్ధిబొందునా?" "ఆర్యా, అట్లు జరుగదు " ౧ మరణము వలన శరీరభేదనదిర్మనాదికములన్నియు నశించును గాని పూర్వోత్తరజన్మములకు సంధానహేతువగు విజ్ఞానము నశింపదు నిర్వాణము లేక మోక్షము గిలిగినప్పుడే అది పూర్తిగా నదృశ్యమగును పూర్వదేహా పోయినపు డుత్తరదేహాకి బీజప్రదానము చేయునదే విజ్ఞానము ఈ బీజము గర్భకోశమందుఁ గన నూతనదేహమునకు వలయు ఎరికరములను గ్రహించును అవసరసామగ్రి లభింపకున్నచో విజ్ఞానబీజము పెంపొంపఁజాలదు 'ఆనందా, విజ్ఞానమున కుచితములైన శరీరము, నామము నాశ్రయములుగా లభింపకపోయినచో, సర్వదుఃఖ హేతువులైన జన్మజరామరణము లొకదానివెంట నొకటి బయలుదేరునా?" "స్వామీ, అట్లు బయలుదేరవు '౨

వస్తుమయజగత్తు విజ్ఞానమ యొక్కబుని కెట్టయెదుట నున్నది ప్రత్య లేనిదే దృశ్యము లేదు ౧౦ద్రియములు విషయముల సంబంధముగలిగి

౧ మహానిదానసుత్తము

౨ మహానిదానసుత్తము సం ॥ ౨ ౨ ౨ ౧

యిచ్చిన విషయసంజ్ఞములే షడింద్రియవ్యాపారముల కాధారములు ఈ విషయసంజ్ఞోత్పత్తియే జన్మకారణము తన్నిరోధమే మరణము విజ్ఞానము, నామరూపజగత్తు పరస్పరాధారభూతములు వానినుండియే అక్షిశ్రోత్రములైన త్వక్చక్షుశ్రోత్రజిహ్వాఘ్రాణమానసములుదయించును తన్మూలముననే బాహ్యజగత్సంబంధము కవసరములగు నింద్రియ ములును, వానికి విషయరూపములైన శబ్ద స్పర్శ రూప రస గంధములును జనించును రూపములు నేత్రములకు గోచరించునట్లే, భావములు మనస్సున కెదుఁట బ్రత్యక్షము లగునని చెప్పఁబడెను చూపువలన నేత్రము వినుటవలనఁ జెవి, యీ రీతి నింద్రియము లుదయించెనని కొన్ని వేళలఁ జెప్పఁబడెను

వేదనమునుండి ఎన్నివరంపరలకుఁ గారణమైన తృష్ణ జనించును జీవితమునకు దుఃఖమునకు నిదియొక ప్రధాన కారణము మనమందుఁ టకుఁ గారణము మన జీవనాసక్తియే సుఖాసక్తిచే దుఃఖము ప్రాప్తించు చున్నది "జగమంతయు విషసక్తముగాఁ జేసిన తృష్ణ కెవరు వశులగుదురో వారి దుఃఖము వేగముగాఁ బచ్చిక పెరిగినట్లు పెరుగును ఎవరు తృష్ణను జయించిరో వారి దుఃఖము, పద్మపత్రములనుండి నీటి బిందువులు రాలిపోవునట్లు పోవును"[1] వేళ్ళు గట్టిగానున్న చెట్టు కొమ్మలు నఱికినను తిరిగి చిగిర్చి, పెద్దవృక్ష మెట్లగునో, అట్లే, తృష్ణ మూలఘాతనముకాని వారికిఁ దిరిగి తిరిగి, దుఃఖము లుదయించుచునే యుండును"[2] రూపత్రయముగల యీ తృష్ణయే దుఃఖకారణము[3]

తృష్ణనుండి యుపాదానము లేక మోహము జనించును జ్వాల యెటు వ్యాపించిన నట్లే దాని కింధనమును పోవుమంటను తృష్ణను నశింపఁజేయుటే మోక్షము వస్తువ్యామోహమె బంధము మోహ పాశములే జీవిని వస్తువులకు బంధించి యుంచునవి

1 ధర్మ 3
2 ధర్మ ... ...
3 మ ... ...

మోహమునుండి భావ ముదయించును చంద్రకీర్తి, భావమనగా౯ పునర్జన్మకారణమగు కర్మయని నిర్వచించినాడు (౧) భావమునుండి జన్మము జన్మమువలన జరామరణములు క్లేశదుఃఖములు హైన్య దైన్యములు నుదయించును

ఈ విధాన నుంతియును నిరాధార కల్పనమె విజ్ఞానము లేక "అహం కారము నిత్యమైన యెుక ఆత్మలోనున్నది కాదనియు౯ గారణ కార్య ధర్మమువలన నుత్పన్నమైన దశాపరంపరయనియు౯ జూపుట కిట్లు చెప్పబడినది దుఃఖకారణ దుఃఖనిరోధములైన ద్వితీయతృతీయ సత్యములను జీవితముయొక్క వ్యర్థత మొదట౯ దెలిసికొన్నచో నా వెనుక దుఃఖనివారణోపాయ మాలోచింప నగును మనము పట్టుకొని పాకులాడుచున్న 'అహం' కారము ప్రథమమూలకారణమైన అవిద్యా జన్యమగు నొక అనిత్యరూపమె అహంకార మెంతకాల ముండునో అవిద్య యంతకాల ముండును జీవి దుఃఖముల నుదయింపజేయు కర్మల నాచరించుటకాదు దుఃఖముయొక్క రూపమె జీవము భ్రాంతిని జనింపజేయు జీవమును భ్రాంతియే అహంకారము రోగిము, రోగి లక్షణమును గూడనై యున్నది ఉపనిషత్తుల ననుసరించి, ఆత్మను గూర్చిన యజ్ఞాన మెంతకాల ముండునో జీవరూప మంతకాలముండును ఫియులాజికా జెర్మానికా గ్రంథమున నిట్లున్నది "నరకములో శిక్షగ్ని త ప్తమగునది వ్య క్తియొక్క స్వయంకృత సంకల్పాపరాధమే" ఈ స్వయంకల్పితసంకల్ప మజ్ఞానరూపమున౯ బ్రసవించుచున్నది ఇది కారణము కార్యమును, వంచకుడు వంచితుడుగూడనై యున్నది అవిద్య, అహంభావము పరస్పరాశ్రయములు అజ్ఞానమున కవకాశ మిచ్చు అహం భావనాశముచే౯గాని యజ్ఞానము నశింపదు ప్రపంచ మంతయు నవిద్యకు వశమై దుఃఖించుచున్నది పృథ్వీశ్వరుఁడ మొదలు బిచ్చగానివఱకును, దివ్యతేజోరూపయగు దేవత మొదలు కీటకమువఱకు నందఱు నజ్ఞానమువలననే దుఃఖభాగులగుచున్నారు" శ్రీమఱుఁడై నను, బ్రాహ్మణుఁడై నను స్వర్గవాసియైనను, మారుడైనను, బ్రహ్మయైనను మఱవఁడైనను జేయలేని పైదు పనులున్నవి రోగశీల మైనదాని నెనామయముగను, మరణశీలమైన దాని నమర్త్యముగను

---

(౧) పూర్వాజ కర్మ ... వృత్తి

నశ్వరమైన దాని నవినాశిగను, పోవుదాని నుండునట్లుగను జేయుఁగల వాఁడు లేఁడు"౧ అవిద్యాజన్యమైన 'అహం భావమే, సర్వదుఃఖ కారణము మూలదోషము నైనది

జగమంతయు నవిద్యపై నాధారపడియున్నది కాని యీ యవిద్య యెట్లు వచ్చినదో చెప్పలేదు పరిణామచక్రమున కారంభము తెలియదు ఆదికారణ మంధకార పరివృతమై యున్నదని వివేచనము లేకుండ సంగీకరింపవలెను బుద్ధుననుసరించి, పుట్టి, పెరిగి, ప్రత్యేక వ్యక్తిత్వమును జూపు ప్రతివస్తువు నవిద్యాసంభవమనియే జీవనమే అవిద్యకు సాక్ష్యము ఈగుచున్న యొక్క ఈయెలనుజూచి, దానికెవఁడో చలన మిచ్చెనని గ్రహింతుము అట్లే, జీవపరిణామ ప్రవాహమునకుఁ గారణ మవిద్య అవిద్యకుఁ బూర్వ మేమియును లేదు ఏలన సృష్టి పరిణామమున కాది లేదు బుద్ధుఁ డజ్ఞానము శాశ్వతమని చెప్పినట్లు తోఁచును కారణ ధర్మపరంపర కిదిమొదట నుంచఁబడుటకుఁ గారణము సంకల్ప మవిద్యనుండి జనించి, సంకల్పమునుండి 'అహం కార ముదయించినది అజ్ఞానము దేనినిగూర్చి యని యడిగినప్పుడు, నేను యొక్క స్వభావమును చతుర్విధ తత్త్వజ్ఞానమును సరిగాఁ దెలియ కుండుటే యని పూర్వబౌద్ధము బదులు చెప్పునది ఈ జన్మమునకుఁ గారణము చతుర్విధ సత్యజ్ఞానరహితమైన యట్టి యింకొక పూర్వ జన్మమే జీవాత్మ పరమాత్మ స్వరూపమే యను విషయమును తెలియని అవిద్యయే, సర్వదుఃఖమూలమైన "అహం" కారణమని యుపనిషత్తులు చెప్పుచున్నవి రెంటికి నవిద్యయే జన్మకారణము రక్షణసమర్థమైన జ్ఞానశూన్యతయే సత్యమును మఱుఁగుపఱచుచున్నదని రెండును జెప్పుచున్నవి

అజ్ఞానము నిత్యమైనదని బుద్ధుని భావము కాదు. ఆత్మ నాశ మగుటకే యజ్ఞాన ముదయించుచున్నది అజ్ఞానోదయ కారణమైన తాత్త్వికసమస్య విడిచి పెట్టఁబడినది దానిని మనము పరిష్కరింపఁ జాలమ. అవిద్య సత్యము కాదు ఏలన నది నశించును, అది

౧ అం త్త నాయము ౩ ౨ ఓల్డెన్‌బెర్గ బుద్ధుఁ పుట ౨౧

అసత్యమును గాదు ఏలన సత్యమైనదైనచో నది దేనికిని గారణము కాజాలదు ఏదో యొక కారణమును జెప్పవలెనని బౌద్ధమత మవిద్యను బేర్కొనలేదు, అది నిజముగా జీవస్థితి కారణము బహూళ ఉపనిషద్భావ మెధికసత్యమని చెప్పనగును నానారూపమయ ప్రపంచము సత్యమును మొఱుగువఱచు శక్తికలదియు, సత్యము నావిష్కరించు శక్తికలదియుఁ గూడనై యున్నది అనాత్మరూపమైన యీ శక్తి సత్యమును బహిర్ముఖ మొనర్చును ఈ విధముగా సమర్థించుటకు నుసమొక కేంద్రసత్యస్థితి నంగీకరింపవలయుండును అట్టి కేంద్రసత్యస్థితి నంగీకరింపనంతసేపు, అవిద్య తత్కారణము దురూహ్యములై యుండును కాని బౌద్ధమతము చెప్పిన విషయము లన్నియు నుపనిషత్సిద్ధాంతమున కనుకూలములే అవిద్య పూర్తిగా నిరర్థకమైనది కాదు మోక్షము నార్జించు నుపాయ మెదియో చూపును నిర్వాణమనగా నాశము కాకున్నచో సత్యమనగా ననిత్యదృశ్యము కానున్నచో "అహం" వ్యక్తిత్వము కేవలమనాత్మగాదు అది యాత్మానాత్మల మిశ్రమము అవిద్య జ్ఞానము లేకుండుటే కాని, అసత్యము కాదు అవిద్య పోయినచో విద్య లేక సత్యమే గోచరించును అశ్వఘోషుఁడు మున్నగు ననంతర బౌద్ధులు కొంద అవిద్య హరాత్మం ప్రకృతినియు విశ్వరూపమునుండి జీవసంకల్పము తటాలున నుద్భవించె ననియుఁ జెప్పుచున్నారు ఏకైకవిశ్వమానసముయొక్క అసంపూర్ణ ప్రతిబింబములే భిన్నవ్యక్తులని వసుబంధుఁడు మున్నగువారు వాదించిరి విశ్వశక్తినుండి, వివిధవ్యక్తిత్వములను అవిద్య యను శక్తియుదయింపఁజేసెనని తలఁచిరి సత్యకేంద్రమునను యొక వ్యతిరేకలక్షణమే అవిద్య దానిలోపలనున్న సత్యమును మన పరిమిత బుద్ధి చూడఁజాలదు పరిపూర్ణసత్పదార్థ తత్త్వము నంగీకరించిన యెడల బౌద్ధతత్త్వము లుపనిషత్తులము నంగీకారయోగ్యము గును

౧౪

ధర్మశాస్త్రము

నిశారక్షకభటునకు రాత్రి దీర్ఘమై తోచును
అలసుఁడైన పథికునకు బాట కడు దీర్ఘమై కన్పట్టును
సత్యజ్యోతిని గ్రహింపని వానికి జన్మపరంపరా
క్లేశము తుది లేనిదై గోచరించును

ఒక బౌద్ధ సామెత యిట్లున్నది ౧ ఇహలోకజీవితము సందేశములో నౌకయాత్ర వివేకవంతుఁడీ యాత్రను త్వరగా ముగించుకొనును మానవ జీవితములోని వైరుద్ధ్యమునుండి బయటపడు మార్గమును బుద్ధుఁడు చూపినాఁడు దుఃఖవిమోచనమే బుద్ధుని యుపదేశసారము అతివ్యాప్తమైన జీవిత దుఃఖమునుండి విముక్తి నార్జించుటే నైతికవర్తనమునకు లక్ష్యము మన అహంవినాశమే మోక్షము పరమలక్ష్యము నిర్వాణమే గావున, తల్లక్ష్యసిద్ధికిఁ దోడ్కొనిపోవు కర్మలును, అనర్ఘిన్నము సరికట్టు పద్ధతులును గల జీవితమె యోగ్యమైనది తద్వ్యతిరేకము లన్నియు దోషములే వ్యవహార ప్రపంచప్రమాణములు సంస్కారము ను గోరును

బౌద్ధనీతి బౌద్ధమనస్తత్త్వముపై నాధారపడియున్నది ౨ నిశ్చయమైన తత్త్వమునకును, నిర్మలమైన నీతిధర్మమునకును నిర్వక్రమైన మానసికతత్త్వపరిశీలన మవసరము బౌద్ధమనస్తత్త్వము నీతిధర్మనిరూపణముకొఱకే విస్తరింపఁబడినది బౌద్ధశిక్షణమునకు, సుసంకల్పనిర్మాణములకు వేదనము లెట్లుపయోగించునో శ్రద్ధ యెట్లేర్పడునో చెప్పు సిద్ధాంత మవసరము బౌద్ధతత్త్వము మానవుని నైతికవ్యక్తిత్వమును బరిశోధించి, తత్పరిణామములో నైతిక నియమసూత్ర మెట్లువర్తించుచున్నదో నిర్ణయించును ఆత్మసిద్ధాంత నిరసనమునకుఁగూడ నొక నైతికోద్దేశము కలదు బౌద్ధమతము ననుసరించి, సంకల్పను మానవునికిఁగల విశిష్టలక్షణమై దాని మూలముననే యాతఁడు నైతిక వ్యక్తి యగుచున్నాఁడు కర్మసిద్ధాంతము లేక నైతికనియమధర్మము తృష్ణయే జన్మహేతువని చెప్పును క్యాంటుతత్త్వవేత్తవలెనే బుద్ధుఁడును లోకమునందెద్దైన విలువగలిగిన దున్నచో నది సుసంకల్పమె యనియు నైతికనియమముచే నది స్వతంత్రముగా నిర్ణయింపఁబడినదనియుఁ జెప్పును మానవులందఱు శ్రేయస్సంకల్పులు కావచ్చును సంకల్ప

౧ ఓల్డెన్‌బెర్గు ప్రాచీ భారతవర్షము పుట ౫౪.

౨ సత్తి వాతపై నీతిశాస్త్రము క్రైస్తవప్రపంచమునకుమాత్రమే చెందిన చెప్పు [illegible] (వైల్స్) అఫ్ [illegible] యం వాఙ్మయము ౧౨౨ పుట.

మలసి, కర్మాసక్తి నశించునపుడు 'అహంకారము నశించును ఇంద్రియ విషయ సుఖాసక్తి నశించినయెడల నిర్మయిం బోవును ప్రపంచ నశ్వరత్వము నెఱిగినచో సుఖాసక్తియు నశించును వివిధగుణాన్విత మైన జీవాత్మను ఛేదించి, యిందుం గొత్తగుణములు చేరకుండం జూడ వలెను భారతీయ విదేశీయతత్త్వములకుం బెక్కింటికి వలెనే, బౌద్ధతత్త్వమునకును జన్మపరంపరనుండి నిత్యానంద స్థితిని గాంచుటే, లక్ష్యమైయున్నది ఆర్ఫిక్కుసోదరసమితి పునర్జన్మనాశనమునకే పరితపించినది, సత్య శివ సుందరరూపములను ధ్యానించు నిత్యమైన జీవితమునే ప్లేటో పరమలక్ష్యమని వర్ణించినాఁడు

కర్మ బుద్ధిసంకల్పములు రెంటికిని జెందినది అదియొక మానసికోద్దేశము కార్యమై ఫలించుచుండుటచే ద్విలక్షణ సంపన్నమైనది మన సత్త్వము ననుసరించి ప్రతికార్యమునకు మూడు మూర్తులు గలవు (౧) సంకల్పోదయము (౨) కార్యము (౩) కార్యమువలన జనించిన అసంతృప్తి లేక విచారము మొదటిది మనోనిశ్చయము అది కార్యము కాకున్నను వ్యర్థము కాదు ప్రతినిశ్చయము, ప్రతికార్యము దాని కుచితమైన విలువను గలిగియున్నది కాలమును బట్టి అది అనిత్యమైనదైనను, శీలమునకు శాశ్వతమైనదే కొన్ని కర్మలకు సద్యఃఫలితములు, కొన్నిటి కనంతరజన్మమునందు నుండును కర్మలు రెండు విధములు (౧) పవిత్రములైనవి అనాశ్రవసములు (౨) అపవిత్రములు పవిత్ర కర్మలు రాగతృష్ణా జ్ఞానరహితములు గావున ఫలితములు లేనివై, అహంకారమును నశింపఁజేయుటకుఁ దోడ్పడును, నిర్వాణమార్గమును జూపును చతుర్విధసత్యములనుగూర్చి ధ్యానము, అర్హతపదవి నిచ్చు పవిత్రకర్మమై సదసత్ఫలితములు లేనిదగును ఈ దృష్టి ననుసరించి మిగిలిన కర్మ లన్నియు దోషములే ఇహపరసుఖదుఃఖకారణములైన యీ దోషకర్మములనే తిరిగి సదసత్కర్మలుగా విభజించిరి వివిధ ప్రమాణము లంగీకరింపఁబడినవి రాగ తృష్ణలను, 'అహంకార మోహమును నిర్జించు కర్మలు యోగ్యములు దుఃఖఫలితము లిచ్చునవి దోషకర్మలు లోకాంతర సుఖాభిలాషతోఁ జేయునవి మంచికర్మలు ఇహలోక సుఖకాంక్షతోఁజేయునవి దోషకర్మలు మంచికర్మలు కోరికలను

నశింపఁజేసి, యితరకర్మఫలములను రాకుండఁజేయును సత్కర్మలు క్రమముగా ముక్తి లేక నిర్వాణము నిచ్చును పరోపకారకములు సత్కర్మలు స్వార్థములు దుష్కర్మలు ఈ వివిధప్రమాణములకు వైరుధ్యము లేదు కామమును జయింపఁజేసి, సత్కర్మజీవితమునకు దారిచూపుకర్మలు లోకకల్యాణప్రదములే అట్టి సత్కర్మలు లోభ ద్వేష మోహరహితములు స్వార్థము కొఱకును, నిహలోకసుఖమునకును జేయు కర్మలు పవబంధ హేతువులు అవి మిథ్యాజ్ఞాన కామద్వేషములచే జనించినవి ౧ వస్తుస్వభావసత్యముల నెఱుఁగమియే నైతికదోషము

బుద్ధుఁ డుపదేశించిన తత్త్వము మితి లేని రాగము, శ్రుతి మించిన వైరాగ్యముల నిరసించును ఆఱుసంవత్సరముల తప కార్శ్య మనుభవించిన వెనుక, "దేహము నిరసించుటచే జ్ఞాన మార్గము గోచరింప"దను నిర్ణయమును కాతఁడు వచ్చినాఁడు "సత్యము నన్వేషింపబోపువాఁడు రెండు విపరీతపద్ధతుల నాశ్రయింపరాదు కామములకు, నింద్రియసుఖములకు లోఁబడగు నభ్యాస మొకటి రెండవది, భయంకరము నిరర్థకము, హేయమునైన తపోపవాసాది కఠినపద్ధతుల నభ్యసించుటయునై యున్నవి తథాగతుఁడు కనుఁగొనిన మధ్యే మార్గమున్నది ఈ మార్గము కన్నులు తెఱచి జ్ఞాన మిచ్చి, శాంతినిర్వాణముఁ జేకూర్చును ఇదియే ఆర్యుల అష్టాంగయోగము సక్రమ విశ్వాసములు, సక్రమాశయములు సక్రమవచనములు సక్రమప్రవర్తనము, సక్రమ జీవనప్రవృత్తి, సక్రమప్రయత్నము, సక్రమమనఃప్రవృత్తి, సక్రమసంతోషము ౨ ఇదియే బౌద్ధమతముయొక్క అష్టాంగనీతి ధర్మము

సక్రమవిశ్వాసము మొదటిది మన కార్యములు మనయాలోచనములఁ దెల్పును దోషకర్మలు దురాలోచనాఫలితములు జీవరూపమున నున్న భిన్నాంశములు చాలవఱకు మరణముచే శ్మశానభస్మరాశిలోఁ గలిసిపోవునని మన మెఱుఁగక 'అహం కారమునుఁ బట్టుకొని ప్రాకు

౧ చూడు పిల్లియు బి టి పుటలు ౨౧౬ ౧౯

౨ ధర్మచక్రప్రవర్తనములో ప్రథమోపదేశము

బాధపడుచున్నారము అతిప్రియ భావములు బోవుటకుఁ గ్రియమైన జ్ఞాన ప్రవసరము బౌద్ధమత తత్త్వమందు సంకల్పము జ్ఞానము నొకటిగాఁ బరిగణింపఁబడెను

సత్కర్మాతిశయము సత్కర్మదృష్టిఫలితము "అదియే సర్వసంగత్యాగాకాంక్ష సర్వమందుఁ బ్రేమగలిగి జీవించు తలఁపు నిజమైన మానవధర్మము"[1] తాను వేఱను భావమును విడిచి, సాధకుఁడు సర్వకల్యాణము నిమిత్తము పనిచేయును మహాయాన ధర్మము ననుసరించి, నిజమైన లోకకల్యాణదీక్ష యిట్లు పలుకును సర్వజీవుల భారమును నేను భరింతును"[2]

అతి సుగుణాలు శౌర్యరూపమును దాల్పవలెను మనోవాక్కాయములందు సమానశుద్ధి కావలెను "అనృతము పలుకకుండుట, మోసము లేకుండుట, పరుషవాక్యము లాడకుండుట, వ్యర్థప్రసంగము మానుట సత్ప్రభాషణ మగును"

నిష్కామకర్మ స్వార్థరహితకర్మ బుద్ధునకుఁ బూజాపునశ్చరణము లందును మంత్రతంత్రములందును, కర్మకలాపమందును విశ్వాసము లేదు. "నూఱు సంవత్సరము లగ్ని నుపాసించుటకంటె, ధర్మనిష్ఠాగరిష్ఠు నొకని సేవించుట మేలు" ఒకసారి బాహుదానదిలోఁ జేయు స్నానము సర్వపాపములను హరించు నని యొక బ్రాహ్మణుఁడు చెప్పినప్పుడు బుద్ధుఁ డిట్లు జవా బిచ్చెను "ఎన్నిమాఱులు స్నాన మొనర్చినను బాహుద మూర్ఖుని పాపములను బోఁగొట్టదు పాపద్వేషదోషకలితు నదియు శుద్ధు నొనర్పఁజాలదు పవిత్రుని కన్ని దినములు పవిత్రమైన ఫాల్గుణమే నిత్యోపవాసమె సత్కర్మనిరతుని కంతయు నిత్యదీక్షయే ఓ బ్రాహ్మణుఁడా, స్నాన మిచటనే చేయవచ్చును కాని అన్ని జీవులయెడ దయగలిగియుండుము అనృతమాడక, హింసచేయక, నా దను వస్తువు లేక, స్వార్థరహితుఁడ వైనచో గయాతీర్థమున కరిగి దేని

1 సుత్త భంగి 2 3 వజ్రధ్వజసుత్తము

నార్జింతువు? ఎచ్చటి యుదకమైనను గంగోదకమే యగును "౧ "మూర్ఖముగాఁ గర్మ లాచరించుట కాదు, నీ సేవకులకు ఆశ్రితులకు దయచూపుట, పూజ్యులను గౌరవించుట, జితేంద్రియుడవై, కృపాంతరంగుడవై సర్వజీవుల నాదర బుద్ధితోఁ జూచుట మున్నగు సత్కర్మములు సర్వస్థలము లందుఁ జేయఁదగును పవిత్రనియమములను బరించుటకంటె ధ్యానము పవిత్రమైనది '౨ ఇట్టి కర్మవిధానమును బుద్ధుఁడు ప్రత్యక్షముగా నిరసింపలేదు భిన్నకర్మరూపములకు ముఖ్యమగు నైతికవృత్తి నుగ్గడించి, పరోక్షముగఁ గర్మాసక్తి క్షీణింపఁ జేసెను "క్రోధము, సురాపానమత్తత మోహము, ద్వేషము - ఇవియే మలినములు, మాంసభక్షణమే కాదు "౩ 'ఉపవాసము, దిగంబరత్వము ముండనము జీర్ణవస్త్రధారణము, పురోహితులకు దానము, దేవతలకు హోమములు, భ్రాంతి కలుషితుఁడైన మానవుని శుద్ధుని జేయఁజాలవు" నీచరూపముల నుపాసించు మూర్ఖవిధానములను బుద్ధుఁడు ఖండించెను అసహజములైన దైవారాధన పద్ధతుల నాతఁడు మృదుమధురవచనములతో విమర్శించును

ఉద్దేశపవిత్రత, వినయప్రవర్తనము బౌద్ధమతమునకు ముఖ్యములు నిర్వాణసాధనములైన పారమితములలో శీలము ప్రధానమైనది నివృత్తిప్రవృత్తుల కెంత భేదమున్నదో, శీలదానముల కంత భేదమున్నది అహింసాది నియమాచరణమే శీలము దీనులకు, నిస్సహాయులకు సాహాయ్య మొనర్చు త్యాగము దానము సర్వజీవసౌఖ్యము నకై జీవించుటే దానము యూవాన్‌చ్వాంగ్ తన్ను దొంగిలించి, దుర్గకు బలి యొసఁగుచుండగాఁ జెప్పిన వాక్యము లుత్తమదానస్వరూపమును బ్రకటించుచున్నవి "నేను మరల నీ దేశమున నిచటనే జన్మించి, యీ హంతకుల హృదయములు మార్చి వారి దుర్వృత్తులను మాన్పి, పరోపకార పరతంత్రులనుగాఁ జేసి, సర్వలోకశాంతికొఱకు ధర్మవ్యాప్తి చేయఁ గోరుచున్నాను"

---

౧ లక్ష్మీనరసు బౌద్ధమతసారము పు. ౨౦

అశోక శిలాస్తంభ శాసనము

౩ మనుష్యుని దేహమునఁ బ్రవేశించునది కాదు నాలుకనుండి బయల్వెడలునదే యాతని కలుషము నొనర్చును

సక్రమకర్మ, వంచనానృతదాంభికాది ప్రవృత్తిరహితమైన సక్రమజీవితమును నిర్మించును ఇంతవఱకు ప్రవర్తన ముగ్గడింపఁబడినది అంతశ్శౌచమునకు మానవుఁడు వ్యక్తిగతముగా శుద్ధుఁడు గావలెను సర్వప్రయత్నములకు లక్ష్యము దుఃఖనివారణమే చివరివి మూఁడు ననగా, సక్రమప్రయత్నము సక్రమాలోచనము, సక్రమశాంతి అంతశ్శుద్ధి కి సంబంధించినవి

మానసికోద్రేకములను నిగ్రహించు నభ్యాసమె సక్రమయత్నము దీనివలన దుర్గుణము లుదయించుట మానును దురాలోచనముల బెంచివేయుట, సదాలోచనములఁ బోషించుటయు నని దీని భావము మన కిష్టము లేని యొక భావమును మనస్సునుండి పారఁదోలుటకు బుద్ధుఁ డుపాయపంచకము నుపదేశించినాఁడు (౧) ఒకమంచి భావమును స్మరింపుము (౨) దురాలోచనము కార్యరూపమునఁ బరిణమించి నప్పుడు దాని ఫలితమును ధైర్యముతో నెదుర్కొనుము (౩) దురాలోచనమునుండి మనమును దూరముచేయుము (౪) దురాలోచన కారణములను బరిశీలించి నిరోధింపుము (౫) శరీరబలముచే మనస్సును మార్చుము అశుభభావనము వలన నశుభవిషయములపై నాసక్తి క్షీణించును "పూజ్యపాదా ఒక కాంత యిటుబోవుటఁ జూచితిరా?" "ఇటుఁబోయిన వ్యక్తి యొక కాంతయో, పురుషుఁడో నేను జెప్పఁజాలను ఒక అస్థిపంజరము మార్గమునఁబోవుట మాత్రము నేనెఱుఁగుదును "[1] అదిపూజ్యపాదుని సమాధానము సక్రమకృష లేనిదే జ్ఞానోదయము కాదు తన్మూలముననే మనము క్రోధ ద్వేష గర్వసంగమముల నున్మూలింపఁగలము

సక్రమాలోచనమునుండి సక్రమయత్నమును విడఁదీయజాలము చిత్తచాపల్య నిగ్రహమునకు నిత్యపరిభ్రమణ శీలమగు

1 ఎమ్‌పోసిన్ యీ భావమునిట్లు స్పష్టీకరించినాఁడు చతుర్విధములైన దుఃఖము నెఱిఁగి అల్పభావముల అసత్యమును నిర్మూలించి ప్రపంచ వస్తుకాంతాధనాదిక ములవలనఁ గలుగు సుఖలేశము తృణప్రాయముగ గ్రహించుటకే యీ సాధన ముద్దేశింపఁబడినది

మనస్సును స్వాధీనమునం దుంచుకొనవలెను ౧ బౌద్ధమునందును, స్థాయిక్కమతము నందునుగూడ నావేశములు "అపజయములు, నైతికా రోగ్యభంగములు వానికి వశుల మైనచో ఆత్మ నంటుకొనియుండు దీర్ఘవ్యాధులు నగును" అవన్నియు సత్రమ ప్రయత్న నిరోధకములు ఆత్మజ్ఞాన గర్వమును ధర్మానుష్ఠానమున కాటంకమే "ఎవఁడు పవిత్రుఁడై, తాను పవిత్రుఁడ నని యెఱిఁగి, అట్లెఱిఁగినందుకు సంతోషించునో యాతఁడపవిత్రుఁడై, అపవిత్రభావముతో మరణించును ఎవఁడు తా నపవిత్రుఁడై, తా నపవిత్రుఁడ నని యెఱిఁగి పవిత్రుఁ డగు టకు యత్నించునో, యాతఁడు పవిత్రభావముతో మరణించును" "ధర్మము మానసముపై నాధారపడియున్నది జ్ఞానము ధర్మాచరణముపై నాధారపడియున్నది" ౨

ఒక జీవాత్మఁగాఁ దీసికొనినపుడు, పంచస్కంధములు మానవుని స్వరూపమును బూర్తిగా నిర్ణయించును ప్రజ్ఞ లేక, సిద్ధజ్ఞానమును గూర్చి బౌద్ధతత్త్వము చెప్పు భావముల ననుసరించి, మన కీ సిద్ధాంత మునఁ గొంత మార్పు గోచరించును స్కంధములపై నాధారపడిన జ్ఞానసిద్ధాంతము కేవల మింద్రియజ్ఞాన తత్త్వమే ప్రజ్ఞాభావమిందు మార్పును గోరును మానవమానసము యొక్క యత్యున్నత వ్యాపా రమే ప్రజ్ఞ, మతదృష్టిలో దీని కగ్రస్థాన మున్నది పాళీమత సిద్ధాంత ములందును, విశుద్ధిమగ్గము నందును, ప్రజ్ఞ స్కంధములలో నొకటని నిర్ణయింపఁ బ్రయత్నములు జరిగినవి సుత్తాపిటకములో దీనిని విజ్ఞానము వంటిదని చెప్పఁబడెను అభిధమ్మమందు దీనిని సంస్కార ములలోఁ జేర్చిరి ఈ ప్రజ్ఞ లేక దివ్యదృష్టిని రూపస్కంధములోఁ జేర్చి నందుకు ఖండించి, ప్రజ్ఞ యట్టిది కాదని కథావస్తువు నిర్ణయించెను బుద్ధఘోషుని కాలమునందు సంజ్ఞ, విజ్ఞానము, ప్రజ్ఞ మానసాలోచనము యొక్క భిన్నరూపము అని తలఁపఁబడెను ఇదియే మిక్కిలి సమంజస మైన భావము తాను వేటైన యొక్క జీవమునను భావముతో, వ్యక్తికిఁ గల జ్ఞానము నుగ్గడించి చెప్పునట్టి వ్యవహారదృష్టియే స్కంధభావము

౧ త్రి తత్త్రభిందిని

౨ చిత్తాదీనో ధమ్మో ధర్మాధీనో బో.

ప్రత్యేకజీవభావము, విశ్వజీవముతో నైక్యము పొందునపుడు వ్యవహార జ్ఞానము స్థానములో ప్రజ్ఞవచ్చి చేరవలసియున్నది అజ్ఞానులు విజ్ఞానమును, జ్ఞానులు ప్రజ్ఞను బెంపొందించుకొందురు ఇంద్రియ జ్ఞానమునుండి అతీంద్రియజ్ఞానము యొక్క గ్రామపరిణామము గలదు రెండును విడిగా లేవు రెండవది మొదటిదాని విస్తృతియే ప్రజ్ఞకు ఫలము బోధ లేక ఋద్ధి

ఇంద్రియముల నణచివేయుటకా, సత్యమును దర్శించు నభ్యాసము వానికిచేయుటే మనశ్శిక్షణోద్దేశము ఇంద్రియభావనాసు తమందు బారాశర్యుని శిష్యునొకని నాతని గురు వెట్లింద్రియ శిక్షణ మును బోధించెనని బుద్ధుడడిగినాడు తమ కార్యముల నింక నెణవేర్పు జాలని స్థితికి వచ్చువఱకు నింద్రియములను శిక్షించు విధానము తన గురు వుపదేశించెనని యాతడు బదులు చెప్పెను అప్పుడీక గన్ను దేనినిం జూడదు శ్రోత్రమే శబ్దమును వినదు అనిగా నంధులు, బధిరులు తమ యింద్రియములను బాగ్గా శిక్షించియుందురని బుద్ధుడు పలికెను ఇంద్రియములకు దర్శన మిచ్చిన సర్వవస్తువులను బరిశీలించి, సత్యనిర్ణయమును సేయుట కుపకరించునట్లు శిక్షించుటే నిజమైన యింద్రియశిక్షణము ఇంద్రియజ్ఞానము, బుద్ధిజ్ఞానముల విస్తరించి, సంస్కరించుటే నిజమగు నాత్మదృష్టి ప్రజ్ఞావస్థలో నొక పూర్ణ సత్పదార్థ మును మనము దర్శింతు మని బుద్ధుని యభిప్రాయముగా దోచుచున్నది "ప్రసన్న పవిత్ర తేజోమయుడవై నీవు గోచరించుచున్నావు, సారిపుత్రా, నీ వెక్కడనుండి వచ్చితివి?" 'ఆనందా, నే నేకాకినై, ప్రజ్ఞా సమాధిలో నుంటిని, ఆ స్థితిలో ప్రపంచవస్తుదర్శనమునుండి అనంత మైన ఆత్మదర్శన సీమకుబోయి—యచటనుండి శూన్యములోనికి బోయితిని అచట నాకు దివ్యదృష్టి లభించినది అట్టి దివ్యదృష్టిలో భూత వర్తమాన భవిష్యత్తులలో లోకములు, మనుజు లెట్లు వచ్చిపోవు చున్నారో చూడగల్గితిని ఇదంతయు "నేను", "నాది" యను భావము లేకుండనే జరిగినది" పరమార్థదర్శనము గిలిగిన యిట్టి దివ్యదృష్టి, ఈ పనిషత్తత్త్వ నిర్మాణమునకు సముచిత మైనది అ పనిచేయుటకు బుద్ధుడు జంకినాడు, అట్టి తత్త్వ నిర్మాణము ఫలించుటకు గొంత

కాలము పట్టినది దానికి బదులుగా నాతఁడు మనకుఁ గొన్ని దృశ్యపథములను, మానసికదశావిశేషములను యుక్తి చమత్కారముతో నొసఁగినాఁడు ప్రజ్ఞాదశానంతరము ధ్యానము, నిశ్చలసమాధియు నున్నవి ధ్యానము బౌద్ధ మతమందుఁ బ్రార్థనమునకు బదులుగా గ్రహింపఁబడినది ఈ పూర్వ బౌద్ధభావమును హీనయానశాఖ పెంపొందించినది ధ్యానమునకు నాలుగు దశ లున్నవి ఏకాంతవాసముచే జనించు నానందము మొదటిది, అందుఁ బరిశీలనము, అంతర్దృష్టి, యింద్రియ వ్యాపార విరతితోఁగూడిన అన్వేషణము నుండును రెండవదశలో నుత్సాహ, చిత్తశాంతు లుండును సర్వవాంఛోపరతి, అహంకారము లేకుండుట మూడవ దశ, నాలుగవ దశలోఁ బూర్ణశాంతి, పూర్ణనిగ్రహము నుండి, సుఖదుఃఖభావములు లేకుండును ౧ సమచిత్తత్వమును సాధించుటకు ధ్యానమే ఉత్తమమార్గము అహంభావమును నాశ మొనర్చి సత్యములో లయింపఁజేయు దృఢప్రయత్నమే ధ్యానము బౌద్ధసంఘ సభ్యుల దైనికసాధనములో ధ్యానమునకుఁ బ్రధాన స్థాన మున్నది మనస్సును, హృదయమును శిక్షించు విధానములు నాఁటి విశ్వాసముల నుండియే వారును గ్రహించిరి మైత్రి, కరుణ మోదము, ఉపేక్షాభావముల నభ్యసింపవలెను ఇవి బ్రహ్మవిహారుల పవిత్రములైన చతుర్విధావస్థలు వీని నభ్యసించుటచే, సాధకులకుఁ, గ్రమముగా విశ్వమేకాక ప్రాణిలోక మంతయుఁ బ్రేమింపఁ దగినదిగాఁ దెలియును నలుబది ధ్యానవిషయములు, నాలుగు సమాధిదశలు, మన కామములఁ దగ్గించి, యింద్రియ విషయలోకమునుండి దూరస్థుల నొనర్చును అత్యుత్తమ విషయ ధ్యానము సత్యమును దర్శింపఁజేయును కాని ధ్యానింపవలసిన ఆ యత్యుత్తమ విషయ మేది యని మనము ప్రశ్నింపకుండ నుండఁజాలము

---

౧ చైల్డర్సు దీని నిట్లు చెప్పెను సాధకుడు మొదట నొక్క భావముపై ధ్యాన మారంభించి శాంత్యానందములుగలిగి తాను ధ్యానించు భావమును గూర్చి వివేచించును రెండవ దశలో వివేచనము మాని శాంత్యానందములు గలిగి యుండును మూడవ దశలో ఆనందమును గూడ విడిచిపెట్టును నాల్గవ దశలో మనశ్శుద్ధి పూర్ణమై సర్వభావముల కతీతమై సుఖదుఃఖాతీత మగును ఇదియే ఉత్తమసమాధి (డిక్షనరీ పుట ౧౬౫)

నిర్హేతుకద్వేషపరిపాలస్మరణము బౌద్ధతత్త్వమున లేదు స్వయం శిక్షణమే సర్వకార్యములఁ జేయును స్వయంకృషి స్వయంవికాసము, సర్వవస్తువులనుండి సంపూర్ణమైన స్వాతంత్ర్యము మానవున కిచ్చును తన్నుఁదా జయించినవాని నెవ్వఁడును జయింపలేఁడు "తన అహంకార మును నాశన మొనర్చుకొన్నవానిని దేవతలైనను ఎయింపఁజాలరు" ౧ మతసంబంధములేని, సర్వమానవప్రేమ, చిత్తశిక్షణమును బుద్ధుఁ డుపదేశించియుండుటచే ఆగస్టు కాంప్టెకు 2,000 సంవత్సరములు మొందుగాఁ బుట్టెనని కొందఱు తలఁచుచున్నారు.

బౌద్ధధ్యానము, యోగసిద్ధాంతముసుగూడ, మానసిక శిక్షణము నకు, దేహారోగ్యనియమావసరము నుపదేశించును దేహమును నిగ్ర హించుట జ్ఞానసాధనము తప్పమనుట ఎదుఱ, జ్ఞానము నిచ్చు మానసిక చిత్తపరిశీలనమునకుఁ బ్రాధాన్య మీయఁబడినది ఇంద్రియములను, ఎప్రపంచవిషయములనుండి నిర్మూలించి, అంతరంగపరిశాంతి నార్జించు నభ్యాస మన్ని యోగతత్త్వములకు సామాన్యపద్ధతియే ధ్యానదశా చతుష్టయమునందు, లోకవిషయములనుండి క్రమనివృత్తి పద్ధతులు చెప్పఁబడెను ధ్యాన మనగా నిరర్థకమైన యేకాంతవాస విలాసము గాదు ఇంద్రియ ద్వారములను మూసివేసి, మనశ్శక్తులను వికసింపఁజేయు నిర్ణీతవిధానము యిద్ జోంజ్ చెప్పినాఁడు, 'ఒకవృత్త్యయచక్రముపైఁ గేంద్రీకరించు నభ్యాసముగాని అట్టి యే యితరాభ్యాసముగాని, మనస్సు తన గుణములను పద్ధతులను క్రమముగా విడిచిపెట్టుటకొఱకే సమాధిని గోరు వాతఁడు ధ్యానముతో నారంభించి, వివేకవిచారములు గలిగి, తరువాత, నాతఁడు తృష్ణ, పాపము, చాపల్యము, తర్కము, సుఖాసక్తి మున్నగువానిని విసర్జించును ద్రవ్యము, సంగము, భేదము మున్నగువాని కతీతుఁడై, దృశ్యము లేని ద్రష్టయై శూన్యమును ధ్యానించుచు, నాతఁడు నిర్వాణము పొందుదనిలో, విజ్ఞానము కాని విస్మృతికాని, లేక, తుదకు వేదనము, భావముకూడ నశించినవాఁడై, యొక్క మైమఱపులో నుండును ౨ ఇట్టి యింద్రియ వ్యాపారనిరోధము,

౧ ధమ్మపదము ౧౦౩

౨ నిర్వాణమార్గము పు ౧౬౪

నిందిరియ విషయునిగ్రాలనముల వలన, ధ్యానములోఁ జిత్తమున ఎధికమైన పరిసన్న త స్వాతంత్ర్యము లభించునో లేదో మనము నిశ్చయ ముగాఁ జెప్పఁజాలము అనిఎవ రికృతిశాస్త్ర మీ విషయమున నింకను బాల్యదశలో నున్నది, లభించునని యితరభారతీయ విజ్ఞానముతోఁ బాటు బౌద్ధతత్త్వమును విశ్వసించును అట్టి విశ్వాసము నేఁడును గలదు మానసిక వ్యాపారము నరికట్టి, యింద్రియచాపల్యము నణఁచి వేసి, అహంకారమును క్షీణపఱచినచోఁ, బరమాత్మయొక్క దివ్యకాంతి యధికముగాఁ బ్రకాశించునని నేటికిని భారతీయులందరును నమ్ముదురు భిన్నమతతత్త్వములలో యోగాభ్యాస పద్ధతులు భిన్నముగ నుండును ఉపనిషత్తులకు యోగి మనగా బ్రహ్మైక్యానుసంధానము పతంజలి యోగశాస్త్రము ననుసరించి సత్యదర్శనము బౌద్ధమతములో యోగ మనగా బోధిసత్త్వస్థితి, ఈ స్థితిలోఁ బ్రవంచము శూన్యమని తెలియును

స్మృతి లేని యవస్థ లన్నియు యోగ్యములైన సమాధ్యవస్థలని బుద్ధుఁడు చెప్పలేదు కామనిర్మూలనోద్దేశముతోఁ గాంచిన సమాధియే సక్రమమైనది అతీంద్రియశక్తుల నార్జించు నుద్దేశముతో యోగా భ్యాసములు చేయువారు పెక్కురు గలరని బుద్ధుఁ డెఱుఁగును నక్రమ నైతికానుష్ఠానమువలనను, జ్ఞానమువలనను గూడ నట్టి శక్తులు లభింపఁ గలవని చెప్పి, యీ యోగాభ్యాసపద్ధతుల నాతఁడు సంప్కరించుటకుఁ గారకుఁడయ్యెను ౧ ఎద్రిదర్శనార్థము, వైచిత్ర్యములను జేయుట బుద్ధుఁడు తన శిష్యులు నిషేధించెను అతీంద్రియశక్తి సంపాదనము నిజమగు నాత్మ వికాసమున కుపకరింపదు టిబెట్టులోని లామామతము నందు బౌద్ధయోగపద్ధతులు స్పష్టముగా గోచరించును

అష్టాంగమార్గమును నాలు గవస్థలుగా మార్చిరి మానవు నిహలోక మునకు బంధించు దశవిధ బంధనములను ఛేదించుట కీ యవస్థ లుపయో గించును ఇందు మొదటి బంధము సత్కాయదృష్టి లేక తా నాక వేఱైన యాత్మ నను భ్రాంతి ఈ భ్రాంతి అహంకారమునకు జనని నిత్యమైన యాత్మ యొకటి లేదనియు, మనము జీవాత్మ యని పిలచు

౧ అఙుత్తరనికాయము యస్ వి ఇ వాల్యూము ౧౧

నది స్కంధసముచ్చయము మాత్రమే యనియు, నమ్మినచో మనకు నాస్తిక దృష్టి కలిగి, భోగలంపటులమై చెడిపోవచ్చును ఇచట వివేకమవసరము రెండవబంధము విచికిత్స మాంద్యదోషముల కిది యొక తెర వంటిది ప్రాయశ్చిత్తాది కర్మకాండయందు మన విశ్వాసములను విడిచిపెట్టవలెను రాగద్వేషాజ్ఞానవశులనుండి శాస్త్రకర్మలు మనలను విముక్తులను జేయవు అహంభావదోషముఁ బరిత్యజించి, బుద్ధుని ఆతని సిద్ధాంతములను సంశయించుట మాని, కర్మకాండను నమ్ముకొనక, యెవ్వఁ డుండునో వాఁడు సన్మార్గమున మొదటి దశలోఁ బ్రవేశించి నాఁడు వానిని స్రోతాపన్నుఁడు లేక ప్రవాహజలమున నుఱికినవాఁడని చెప్పుదురు ఈ దశనుగూర్చి ధర్మపద మిట్లు చెప్పుచున్నది "పవిత్ర జీవితములో నీ మొదటి ఘట్టముఁ జేరుట సర్వవసుధాతల సార్వభౌమత్వముకంటె, స్వర్గమున కేగుటకంటె సర్వలోకాధిపత్యముకంటె నధికమైన ఫలము నిచ్చును "[1] కామ ద్వేషములు రెండును తరువాతి నాటంకములు వీనిని జయించినవాఁడు, యాత్రలో ద్వితీయఘట్టమును జేరినవాఁడు వాఁడు సకృదాగామి లేక యీ జగమున నొక మాఱే పుట్టువాఁడు లోపములు పూర్తిగాఁ బోకున్నను, చాలవఱకుఁ దొలగినవి, ప్రధాన విపర్యయములైన కామక్రోధదంభము లెవఁడు నిర్జించునో యాతఁ డొక్క జన్మమెత్తి తరువాత మోక్షమును, బొందును పై రెండాటంకములను బూర్తిగా నాశమొనర్చినవాఁడు, అనాగామి, యనఁగాఁ దిరిగి జన్మింపఁడు ఇతని కింకను గొంత దోషమున్నను, నింకఁ బతనము లేదు ఇతఁడింకను జయింపవలసిన దోషము లేవనగా, ఇహపరలోక సుఖకాంక్ష, గర్వము ఔద్ధత్యము, వస్తుసత్యస్వరూపాజ్ఞానమునై యున్నవి ఈ బంధములను ఛేదించినవాఁ డర్హతుఁడై[2] నిర్వాణమును బొందును అతని దుఃఖకారణములు నశించినవి దోషములు తుడిచివేయఁబడినవి ఆతనికిఁ బునర్జన్మములేదు అర్హతస్థితి శాంతమైనయానందము నిచ్చునది బౌద్ధమతమునకు నిర్వాణము లక్ష్యము, అర్హతున కిది ప్రాప్తించును అర్హత్వఫల ముపాధిశేషనిర్వాణము అర్హతుఁ డింకను మనుజుఁడే, మరణముతో నాతఁడును నశించును అప్పుడు జీవిత మను దీపములోని

1 ధమ్మపదము 178

2 బుద్ధుని పూర్వకాలము ముక్తపురుషుల నర్హతులనియుఁ బిలిచిరి

తైలము పూర్తిగాఁ గాలిపోయినది జీవితబీజము పొల్లుగా మాఱిపోయినది సృష్టినుండి యాతఁ డదృశ్యుఁడై, పరినిర్వాణమును బొందును, అనగా జీవనిర్మాణకారణములు నశించును ౧

బౌద్ధనీతి వ్యష్ట్యాత్మకము గాని సమష్ట్యాత్మకము గాదు మన జీవితములలో మనము బుద్ధు ననుకరింపవలెను నియమాధికార సంప్రదాయములు ముఖ్యములు గావు సంఘనియమములనుగూర్చి ఆనందుఁ డడుగగా బుద్ధుఁ డిట్లుచెప్పెను "మీకు మీరే జ్యోతులు కండు మీకు మీరే గతులు కండు మీ కితరమైనచోటులం దాధారమును గోరకుఁడు"

ప్రవర్తనము యోగ్యము నయోగ్యము ఎని రెండుగాఁ జెప్పఁ బడినది మొదటిది స్వార్థరాహిత్యమునుండి జనించి, కృపారసమును వెలిబుచ్చు కర్మరూపము నొందును రెండవది 'అహం' కారము నాశ్రయించి, దౌర్జన్యమును వెలిబుచ్చు కర్మరూపమును దాల్చును దశ నిషేధములను విసర్జించుటవలన జరిగిన కర్మలు మంచివి హత్యా చౌర్య వ్యభిచారములు మూడును దేహసంబంధపాపములు అనృత దూషణ ప్రలాప మూర్ఖప్రసంగములు నాలుగును వాగ్దోషములు, పరవస్తుకాంక్ష ద్వేషము, విపర్యయము మానసికదోషములు పాపప్రవర్తన విభాగము లింకొక రీతిగాఁగూడ నున్నవి కామము, పునర్జన్మకాంక్ష, అజ్ఞానము, తత్త్వవిచారము చతుర్విధ పాపప్రవర్తనము ఒక్కొక్కప్పుడన్నిటిని గలిపి, చిన్నసూత్రములుగాఁ జెప్పిరి ఏ ప్రాణిని హింసింపకుము, దొంగతనము వలదు, వ్యభిచరింపకుము, అనృతమాడవద్దు, మత్తు కలిగించు సురాపానము చేయకుము ఈ పద్దతులలోఁ బంచవిధ నిగ్రహ మున్నది అనగా క్రోధమును వస్తుసంపాదనకాంక్షను, శరీరసుఖాపేక్షను ఎఱికితనమును, ఈర్ష్యను నిగ్రహింపు మనియే దీని భావము దీని ఫలిత మేమనఁ దాను సుఖపడుట యితరులను సుఖింపఁజేయుటయు నగును, దీనివలన ధర్మశీలము వృద్ధిపొందును క్రోధమును నిగ్రహించుటచే విసమ్రభావమును, పరధనకాంక్ష నణఁచుటచే దానగుణమును, కామమును జయించుటచేఁ బరిశుద్ధ ప్రేమయుఁ బెంపొందును ఆదర్శము

౧ చూ॥ ప్రపంచ తత్త్వములు పుటలు ౧౪౭ ౪౮

లైన ధర్మములు పది యని కూడఁ జెప్పఁబడెను దానము, విశుద్ధవర్తనము, ఓర్పు, దీక్ష, ధ్యానము, వివేకము సక్రమసాధనసంపత్తి, పట్టుదల, బలము, జ్ఞానము, కొన్నివేళల నైతికశిక్ష యనిగా ధర్మము విజ్ఞానము, అంతర్దృష్టి యని చెప్పఁబడెను మిళిందమునందు సత్ప్రవర్తనము, ఓర్పు, శ్రద్ధ, ధ్యానము జ్ఞానము, ధర్మజీవిత లక్షణములుగాఁ జెప్పబడెను ౧ పూర్వబౌద్ధ ధర్మశాసనములయందు, నుపనిషన్నీతి సూత్రములకును ముఖ్యాంశములలో భేదము లేదు ౨

ధర్మజీవనమునకు మూలోద్దేశమును గూర్చి మన మాలోచింతము దుఃఖనిరోధము, సుఖప్రాప్తి మన ప్రవర్తనమున కంతకు మూలోద్దేశములు నిర్వాణ మత్యున్నతసుఖము అభినవచార్వాకులు జీవితము నెంత యధికముగా వృద్ధిచేసిన నంత సుఖ మతిశయించునని చెప్పుచున్నారు పునర్జన్మహేతువులైన అజ్ఞాన స్వార్థభావముల నాశనములోనే సుఖమున్నదని బౌద్ధులు చెప్పుచున్నారు తపోజ్ఞానధర్మములు తోడ్కొని పోవు మార్గము క్షుద్రములైన ధనము, నున్నతపదవి మున్నగువాని నిచ్చునది కాక, శాశ్వతమైన మోక్షము నిచ్చునని బుద్ధుఁ డుపదేశించి యున్నాఁడు అల్పాపేక్షల వైపు దృష్టిని మరల్చుటకుఁ గారణ మల్పజ్ఞానమే లోకులందఱిట్టి యల్పజ్ఞులే ముల్లోకములందు స్వార్థపరుఁడు కాని వానినిఁ జూచుట దుర్లభమైన విషయమే ౩ మన వ్యక్తిత్వపరిమితు లెఱుఁగని యజ్ఞానమే స్వార్థహేతువు సత్యముయొక్క సక్రమజ్ఞానము స్వార్థరాహిత్యమునకుఁ గారణము సంకుచితమగు మమకారమును నిర్జించి విశ్వజనీన విజ్ఞానహేతువైన విశాలభావములను బెంపొందించుటవలన నిజమైన శ్రేయఃప్రాప్తి చేకూరును పవిత్రమైన జ్ఞానముకొఱకు స్వార్థవిషయ వ్యామోహములను విసర్జింపవలెను దుఃఖిత మానవకోటి యెడ దయార్ద్రహృదయముఁ జూపుట ఔదార్యలక్షణము ఒకే అంతముగల జీవయాత్రలో సమానముగా దుఃఖించుచున్న మిత్రులము మనము సర్వలోకములందును, గల సర్వజీవులు నైతిక పరిపూర్ణతాసూత్రమునకు

---

౧ మిళిందము ౨౮ ౧ ౫ ౧౫

౨ ఆత్మహత్య దోషము అహంకార మాత్మహత్యచే సిద్ధ పదు

౩ సంయుత్తము ౧

బద్ధములై యున్నవి నైతికధర్మసూత్రము దేవమనుష్యతిర్యగ్జాతి జీవితము లన్నిటిని సమానముగా బంధించును ఇట్టి సర్వజీవసౌభ్రాత్రము బుద్ధుని తత్త్వము ఇది స్పష్టముగా విశదీకరింపఁబడనిమాట సత్యమే మానవస్వభావములోని గుణము లన్నియు స్వార్థపరములు గావు స్వార్థరహితప్రవర్తన మను సహజలక్షణము గాదు స్వార్థకర్మయే మనమెఱిఁగిన మానవవ్యాపార మంతయును గాదు ప్రతివ్యక్తియు నితరవ్యక్తులకు వేరై యుండెననుట పూర్ణసత్యము గాదు సర్వజీవములను సహచరుల నొనర్చు నేక సూత్ర మున్నది ఈ సూత్రము మన నిత్యానుభవములో సిద్ధి గాంచినపుడు జ్ఞానానంద శాంతినిలయమైన నిర్వాణము సమకూరును సర్వజీవములతో నైక్యభావము కలుగుటే మోక్షము "సాధకుఁడు ప్రేమతో లోక మన్ని దిశలను నింపవేయును" [1] బౌద్ధధర్మమున నీతికి లోకాంతరఫలము లేకున్నను, స్వర్గసుఖప్రాప్తిభావము సామాన్యులకొఱకుంచఁబడెను

ధర్మాచరణమునకు బాహ్యపరిస్థితులతో సంబంధము లేదు నీవు చక్రవర్తివైనను, దరిద్రుఁడవైనను జ్ఞానశూన్యత అందఱకొకటే ఋజుత్వము గలిగి సత్యారాధనముగల జీవితమె గణింపఁదగినది విధినిర్వహణముకంటె వ్యక్తిశీలపరివర్తనము ప్రధానమైనది సినసుదాన దయారహితమైన జీవనము జీవన్మరణతుల్యమే

బౌద్ధధర్మము శేముషీచాతుర్యప్రదర్శన మను విమర్శనమును పునరుక్తిగాఁ జెప్పఁబడినది సర్వదుఃఖమునకు మూలబీజ మజ్ఞానమగుటచే జ్ఞానావసరము నుద్ఘాటించినమాట నిజమె సత్యజ్ఞానము మనస్సును సంస్కరించును నిజమైన జ్ఞానముచే నిండిన హృదయమున స్వార్థవాంఛలు పెంపొందవు అందుచే జ్ఞాని లేక బుద్ధుఁడే ముక్తపురుషుఁడని చెప్పినారు [2] శ్రేయోజ్ఞానము సుజీవనము కర్మచేఁ గల్పితమైన

[1] మహాసుదర్శన సుత్తాంతము

[2] ఇచట బ్రాహ్మణ శబ్దమునకు, బౌద్ధధర్మ ప్రవచనములలో సూచింపగా నున్నది [illegible] బ్రాహ్మణమునం దత్మ నెఱిగిన వాని ప్రతిబుద్ధుడు [illegible] అట్టి [illegible] గూర్చుండి యోగానొ ముహూర్తమున జ్ఞానకాంతిని దర్శించి [illegible] బుద్ధు నిప్లే ప్రతిబుద్ధుఁడని చెప్పు [illegible] ప్రాప్తి కలవాడైనది [illegible] బుద్ధు [illegible] బడినది (ఓల్డెన్‌బర్గు బుద్ధుఁ [illegible])

శరీరమును జ్ఞానము కేవలము నశింపఁ జేయఁజాలదని బుద్ధుఁ డెఱుగును గాని యింకొక జన్మములో నింకొక శరీరమును నిర్మింపకుండఁ జేయఁ గలదు మఱియు జ్ఞాన మనఁగాఁ గేవల మానసికజ్ఞాన మని బుద్ధుని భావము గాదు కేవల శాస్త్రపాండిత్యము గాని రహస్యసూత్రి మంత్రి జ్ఞానము కాని కాదు నైతికానుష్ఠాన సహితమైన జీవితమె జ్ఞాన మని యాతని భావము కామావేశ పరవశములైన భావములనుండి మన హృదయమును గాపాడి, సత్యసందీప్త మొనర్చునదే జ్ఞానము మన బుద్ధిలో నొక మూల నొక మూలలో దాచుకొనునట్టిది జ్ఞానముగాదు మనలోఁ బ్రవేశించి, మన యావేశములను సంస్కరించి, మన యాత్మలో లీనమై, జీవితముతో నేకమై పోవునదే జ్ఞానము బుద్ధిపీఠముపై నిలిచి, సర్వభావాశయములపై నమోఘప్రభావమును జూపు ప్రజ్ఞాశక్తి రూపమై సంకల్పమును పవిత్ర మొనర్చునది సిద్ధాంతవిజ్ఞానము జ్ఞానము కాదని తేవిజ్జసుత్తము చెప్పుచున్నది ౧ నేనేమి చేయవలయు నను ప్రశ్నమునకు బుద్ధుఁ డుపనిషత్తుల పద్ధతిలో ఎదురుచెప్పెను మమకారనాశనముతో మోక్షము లభించును సత్యసముపార్జనోపాయములను బుద్ధుఁ డీ విధముగాఁ బెక్కుసారు లుపదేశించినాఁడు (౧) శ్రద్ధ ౨ (౨)దర్శనము కేవలశ్రద్ధ చాలదు ఇతరులనుండి మనము విన్నవిషయములను సత్యములని మనము చూడవలెను "ఓ యతులారా, మేము మా ఆచార్యుని నమ్ముచున్నాము, వారు చెప్పిన ధర్మములను విశ్వసింతు మని చెప్పుదురా మీరట్లు చెప్పరాదు మీరు స్వయముగాఁ జూచినది యెఱిఁగినది, గ్రహించినదే సత్యమని గ్రహింపుఁడు"౩ (౩) భావన లేక మననము అనగా సత్యముపై మనస్సు లగ్న మొనర్చి, అది మనతో నేకమగువఱకు దీక్షబూనుట సుశిక్షితబుద్ధి లేనివా రున్నత జీవిత పథమునకుఁ బోఁజాలరు కాని అజ్ఞానభావము లన్నిటిని దొలఁగించు సత్యదర్శనమే మానవజీవితపరమావధి అనేకనీతిసూత్రములను జెప్పి అరిస్టాటిల్ తన ధర్మశాస్త్రమును ధ్యాన ముత్తమమార్గమని జెప్పి ముగించెను ప్రజ్ఞయే అత్యుత్తమమైన ధనమని బుద్ధుఁడు చెప్పె,

౧ అ౧౨ (౨) మజ్ఝిమ నికాయము ౧౪ ౫౧ (౩) మజ్ఝిమ
౨౦ మయి ౨౪

ప్రేమయు దయయు లేక ప్రజ్ఞ లభింపదనియు, లభించినను నది నిస్సార మనియు నుపదేశించెను. సచ్ఛీలము, దానము లేని యోగ ధ్యానము నిరర్థకము ౧

బౌద్ధనీతి సన్న్యాసనియమ మని యింకొక నేరము నారోపించినారు. సన్న్యాస మనగా కామోన్మూలనమైనచో బౌద్ధధర్మ మట్టిదే. జీవగృహ నిర్మాణమునకుఁ గారణము కామము. నిత్యచంచలసంచారమే కామ లక్షణము. దానికి శాంతి లేదు. అజ్ఞానులలోఁ గామ మనగా భోగతృష్ణ విద్యావంతులలోఁ గామము వస్తువాంఛ. కామనాశముతోఁ గాని రెండును బోవు. దీనికి దృఢసంకల్ప మవసరము. బుద్ధుఁడు కేవలౌదాసీన్యము నుపదేశింప లేదు, దుష్కామములు ఔదాసీనతచేఁ బోవు. వజ్రసంకల్పముతోఁ గూడిన పరమలక్ష్య మవసరము.

బుద్ధుఁడు సంకల్పనాశనమును గాని, లోకమునుండి పలాయనమును గాని చెప్పలేదు. కామముతోఁ దీవ్రరణ మొనర్పు మనియుఁ బాపముతో ద్వంద్వయుద్ధము చేయు మనియు నాతఁ డుద్ఘాటించెను. "విమర్శకుఁడు బౌద్ధధర్మములోని నిర్మాణపక్ష భావములను పరిశీలించినచో బయటికి శాంతగంభీరమూర్తిగాఁ గోచరించుచున్న బౌద్ధసన్న్యాసినిఁ జూచి భ్రాంతిచెందక బౌద్ధమత ముదయింపఁజేసిన సారస్వతము కళ, అతిశయోత్సాహ సంకల్పముల నత్యద్భుతముగాఁ బ్రదర్శించుటయే కాక, మహత్తరంబగు శక్తిశ్రద్ధలను, క్రియాపాటవమును బోషించి వ్యాపింపఁజేసెనని తెలియఁగలడు. మఱియు, క్షుద్రములైన మానవ కామరాగములనుండి, పరమోత్కృష్టమైన పవిత్రప్రేమ భావము నుదయింపఁజేసిన మతము బౌద్ధమతముతో సమానమైన దింకొకటి లేదు. క్రైస్తవమతము నీ విషయమున బౌద్ధమునకు సరిపోఁజాలదు" ౨ కామరాగములను నశింపఁజేయు మని బుద్ధుఁ డుపదేశింపలేదు, సర్వప్రాణికోటియెడ నఖండప్రేమను జూపు జీవితము నభ్యసింపు మని కోరెను. దేదీప్యమానమగు నిట్టి శుద్ధప్రేమతో జగమంతయు నిండింప, సుహృదయితను వెదజల్లుమని యాతని ప్రబోధము 'మన మనస్సు

౧ ధమ్మపదము ౧౮౩

౨ రైస్ డెవిడ్స్ లెక్చర్ల్ ... [illegible]

చలింపరాదు మనము నికృష్టవచనముల నుచ్చరింపము హృదయ కోశమున లేశమైన ద్వేషము లేని విశుద్ధప్రేమదయారసపూర్ణులమై మృదువైన ప్రవర్తనమును జూపుదుము ఇట్టి పవిత్రశీలమును జూపు వానిపై మేము ప్రేమామృతధారలను గురిసి విశ్వమంతయు నట్టి విమలభావములతో నింపి, జగత్కల్యాణమును సాధింతుము ౧ జాతక కథలలోని యనేక గాథలు, పూర్వజన్మములలో బుద్ధుడు ప్రాణి కోటియెడ నమితకృపం జూపినాడని చెప్పుచున్నవి ౨ బుద్ధుని యుపదేశము రెండతివాదములకు మధ్యమార్గము, వశుభోగము, హద్దు మీరిన వైరాగ్యము రెండును దోషములనియాతని మతము కామమును నక్రమమార్గమున నడుపుకొమ్మనియే కాని నాశన మొనర్పుమని కాదు వేదనమునుగూర్చి బౌద్ధుల పరిశీలనములు నీ సిద్ధాంతమునే బల పఱచును ఒక విజ్ఞానభావము మంచిదో చెడ్డదో దాని ఫలితముపై నాధారపడును ఫలితము శ్రేయః ప్రదమైనచో నది సుఖహేతువు, కానిచో దుఃఖహేతువు రెండునుగానిచో దటస్థభావమె మిగులును సర్వజీవులు శ్రేయమునే యపేక్షించును కాని చాలవఱకు జను లిహలోక శ్రేయమును నపేక్షింతురు నిత్యశ్రేయోభిలాష కొలదిమందికే యుండును నీచదశలో జీవించు సంకల్పమును విసర్జించి, ఉత్తమ జీవసంకల్పమును వికసింపఁ జేసికొమ్మని బుద్ధుని భావము ఏకాంతవాస మౌనము లేకాగ్రతకుఁ దోడ్పడును కాన నవి స్తుతింపఁబడెను సంకల్పమును నిగ్రహించి పోషింపవలెనే కాని, యణఁచివేయరాదు సుశిక్షితసంకల్పము లేనిదే ఘనకార్య మేదియు జరుగదు ఒక రాజకుమారుఁడు బుద్ధుని, శిక్షణ

---

౧ మజ్ఝిమనికాయము ౨౧ (౧ పుట 531) —తారానాథుని భారతీయ బౌద్ధచరిత్రయందు ఆర్యసంఘుఁడను సన్యాసి గుహలందు ఆస దిగువభా గమందలి యొక క్రిమిదష్టమైయున్న యొక కుక్క పుండ్లను జూచి మిక్కిలి దు ఃఖించుచు [illegible] నా సన్యాసి చూచి కృపాంతరంగుఁడై [illegible] ఈ [illegible] క్రిములను కొంత [illegible] క్రిములను దీసి పారవేసి [illegible] ఇట్లాలోచించి తన శరీరమునుండి కొంతమాంసమును కోసి క్రిములను దీసి [illegible] నిచ్చెను

౨ [illegible] పుట (538)

మెంతకాలమునకుఁ బట్టపద్రుని జేయునని యడుగఁగా, నశ్వారోహణ శిక్షణమువలెనే యిదియు ధైర్యము, ఆరోగ్యము, తెలివి, శక్తి నేర్పునను గుణపంచకముపై నాధారపడియుండు ననె ఒదులు చెప్పెను ౧

మనము కామముల నన్నిటిని నిర్మూలింపఁబనిలేదు, దుష్కామ ములనే ప్రచండసంకల్పముతో నిగ్రహింపవలెను ౨ హృదయములోని మలినము లన్నిటిని భస్మ మొనర్చుటకే నేను తపస్సాధనము నుప దేశించినాను అట్లు చేయు నాతఁడే నిజమైన తపస్వి మఱియుఁ దపస్సనగా బుద్ధుని దృష్టిలో నంతరంగ ప్రపంచమే యున్నది గాని, కేవలము బాహ్యశరీర పరిస్థితుల నాతఁ డధికముగా లెక్కచేయ లేదు దేహమును శ్రద్ధతోఁ గాపాడవచ్చును గాని దేహాభిమానము పనికి రాదు "యుద్ధరంగమున నెప్పుడైన నీ దేహము శరాఘాతము నందినదా " "అట్టి యనుభవ మున్నది " "ఆ గాయమునకుఁ దైలము మర్దించి, మెత్తని గుడ్డకట్టి సంరక్షించితివా?" "అట్లుచేసితిని " "నీగాయ మును నీవు ప్రేమించితివా ?" "లేదు " "అదేవిధముగా తపస్వులు తమ దేహములను ప్రేమింపరు మమకారశూన్యులై తమ దేహములను జ్ఞానసాధనముగా నుపయోగింతురు " ౩ తన భిక్షువులకుఁ బరిశుభ్రవస్త్ర ములు, నియతాహారము, వసతి, ఔషధసేవ అంగీకరించెను తత్త్వ విషయముల నెఱుఁగుటకు వలయు మనోబలమును శరీరక్లేశములు క్షీణింపఁజేయునని యాతఁ డెఱుఁగును సదసద్వివేకముచే బుద్ధుఁడు తపస్సాధనమును సంస్కరించెను వివేకశూన్యములైన క్షుద్రపద్ధతుల నాతఁడు తృణీకరించెను కత్తిని పదునైన పంచను బట్టుకొనినచో హాని చేయును దంభతపస్సు సాధకు నధోగతిపాలు చేయును జీవిత పరిత్యాగము కాక, జీవితమమకార పరిత్యాగమే యాతఁ డుపదేశించినది తపస్వి శరీరమును కృశింపఁజేయువాఁడు కాఁడు చిత్తమును శుద్ధి చేసికొను నాతఁడు వస్తువాంఛాదాసత్వము నుండి, విముక్తికై, ధనదారపుత్రపశుమందిరాదులందు మమకారము నున్మూలించుటే తపో

౧ మజ్ఝిమనికాయము ౬౨

౨ మహాపరినిర్వాణసుత్తము ౭ అ. — మిళిందము పుట ౬౩

దీక్ష ఉపనిషత్తు చెప్పుచు నచికేతుఁడు హృత్పద్మపీఠముపై సదివసించి యున్న మరణాతీత బ్రహ్మసాక్షాత్కారసిద్ధికై, లోకభోగతృష్ణలన్నిటి నఖండజుగుప్సాభావముతోఁ బ్రతీకరించి విసర్జించెను సంగత్యాగము విశుద్ధ జీవనమున కతిముఖ్యము ధర్మసారమును దెల్పుమని సన్న్యాసిని గౌతమి యడుగగా బుద్ధుఁ డిట్లు బదులుచెప్పెను "ఏ యుపదేశము కామమును బ్రదీపింపఁజేసి, శాంతిని నశింపఁజేయునో గర్వమును హెచ్చించి, వినయమును కుదించునో కోరికలను తగ్గింపక, యతిశయింపఁజేయునో, జనసంగమాసక్తిని గలిగించి యేకాంతవాసముఁ గనిష్ఠ ముదయింపఁజేయునో, క్రియాపరత్వమును మందగింపఁజేసి సోమరితనమును పెంపొందించునో నిగ్రహించుటకు సాధ్యముకాని మనస్సును వృద్ధిచేయునో అట్టి యుపదేశ మంతయు నధర్మమే' ౧ చిత్తస్థైర్యము, శాంతి కలుగుటకు నిర్జనప్రదేశంతి, ధ్యానము సాధనములుగాఁ జెప్పబడును

బౌద్ధమతము తన జాతిపూర్వబంధములను బూర్తిగా తెగఁగొట్టుకొన జాలకపోయెను వేదయుగమునుండియు, సంసార పరిత్యాగమొనర్చి, సన్న్యాసులై లోకసంచారజీవితమును గడుపు నాచారము భారతీయులకుఁ గలదు కొందఱు బ్రహ్మసాక్షాత్కారసిద్ధినిగోరి 'సంతానకాంక్షను విడచి, ధనార్జన వాంఛను ద్రోసిపుచ్చి, ఇహలోకశ్రేయమును త్యజించి సన్న్యసించిపోయిన' సంగతి నుపనిషత్తులలోఁ జూచియుంటిమి విధి విహిత కర్మబాధ్యతను, నిర్వహణమును వీరి కవసరము లేదని ధర్మ శాస్త్రము లంగీకరించినవి చేత భిక్షాపాత్రమును గొని, ఎవరిని బలుకరించుటగాని, యాచించుటగాని లేని మౌనముద్ర వహించి, వీధుల వెంబడి నింటింటి కేగుచు సంచరించు సన్న్యాసియే సర్వజనుల కాదర్శ పురుషుఁడని, బిచ్చగాఁడు మొదలు చక్రవర్తి వఱకు నాతనికిఁ బ్రణామము చేసి గౌరవింతురు ఈ సన్న్యాసులనుగూర్చి జాకోబి వ్రాసినాఁడు "సన్న్యాసిధర్మములను గూర్చి వ్రాసిన నియమములనుబట్టి చూచినచో, నీ వర్గమున కదిక గౌరవస్థానము క్రీ పూ ఎనిమిదవ శతాబ్ది

౧ డాల్కే బౌద్ధవ్యాసములు పుట ౨౧౫

యుం డీయఁబడిన ని స్పష్టమగుచున్నది " బౌద్ధసన్న్యాసులు, దారిద్ర్య వ్రతబద్ధులై, భిక్షావృత్తిపై నాధారపడి, బౌద్ధధర్మవ్యాప్తకై దీక్షబూని నవారు లోకులందఱు సన్న్యసింతురని బుద్ధుఁడు తలఁచి యుండఁడు జనుల నాతఁడు రెండు వర్గములుగా విభజించి, సంసారబంధములు గలవారిని ఉపాసకు లనియు, సంసారబంధ విచ్ఛేదము చేసికొనిన వారిని శ్రమణు లనియు నిర్ణయించెను ౧ లోకసంబంధమైన విధి విధానము లనినఁ దన కెంత గౌరవ మున్ననులోకవిధి నిర్వహణ మొక్కటే మోక్ష మీయఁజాలదని యాతఁడు తలపోసెను "కామరాగపరివృత్తమై వై కల్యములతో నిండియున్నది సంసారజీవితము సర్వవస్తుసంగత్యాగ మొనర్చి స్వతంత్రుఁడై న వ్యక్తి జీవితము నిరాటంకవాయుప్రసారము వలె స్వచ్ఛందమైనది గృహస్థుఁడై యుండువాని కున్న ఆజీవితమును గడపుట- అనగా పూర్ణమై, పవిత్రమై, అకుంఠితమైన జీవితమును గడపుట యెంత దుష్కరమైనకార్యమిం నా శిరోజములను, గడ్డమును నిర్మూలించి, కాషాయవస్త్రధారినై గృహావరణమును వీడి, విశాల జగద్రాజ్యమునఁ బ్రవేశించి విహరింతునుగాక "౨ కానీ యీ భావము నంద అంగీకరింపలేదు సన్న్యాస మవసరము లేకుండనే, మోక్షము నార్జించవచ్చునని మజ్ఝిమనికాయము చెప్పుచున్నది బుద్ధుఁడు కఠినము లైన తపోపవాసాదులను నిరసించినను నిర్వాణమును బొందగోరు సాధకులకు బుద్ధుఁడిచ్చిన శిక్షణవిధానమును జూచినచో, బ్రాహ్మణ ములు చెప్పిన నియమములకంటె నెక్కుడు కఠోరముగ నున్నది సిద్ధాంతములో నాతడు తీవ్రవక్రకత్వముతోఁగూడిన విధానము నంగీక రింపలేదు గాని, ఆచరణములోమాత్రము కఠోరశిక్షణము అవ్వనిసరి యగుచున్నది

నిర్వాణసంపాదనముననే బౌద్ధు లంద తొక సోదర బృందముగాఁ జేరిన సమాజమునే సంఘ మనిరి ఇందు విశ్వాసము గలిగి, కొన్ని నియమముల నాదరించువా రి సంఘసభ్యులు కావచ్చును సర్వమాన వుల కిందుఁ దా వున్నది మొదట బుద్ధుఁడు స్త్రీలను జేర్చుకొనుటలో

౧ గోల్డు సెయింటీఫాద్రిమ్సన్ సన్న్యాసహజములు

౨ తేవిజ్జసు త్తము ౧౫ ౪౫

వ్యతిరేకభావములను ప్రదర్శించెను ఒక వనితయెడఁ బురుషుఁ డెట్లు సంచరింపవలెనని యానందుఁ డడుగఁగా, దానికి బుద్ధుఁడు బదులు చెప్పెను "ఆమె వైపు చూచుట మానుము చూచు టవసరమైన మాట లాడకుము మాటాడు టవసరమైనచో జాగరూకుఁడవై ప్రవర్తింపుము"[1] శుద్ధోదనుని మరణానంతర మాలని పట్టమహిషి, ఐదువందల రాజసతులను వెంటఁబెట్టుకొనివచ్చి, మతస్వీకారమున కనుమతి యడుగఁగా, మూఁడు మారులు బుద్ధుఁడు తిరస్కరించెను కారణము సంఘమునఁ జేరిన పురుషసభ్యులకు మనశ్చాపల్య ముదయింప వచ్చునని యాతఁడు తలఁచెను ఇంకొకసారి వారు నడకచే నరిగి రక్తము స్రవించుచున్న పాదములతో, ధూళిధూసరిత వస్త్రములతో నేతెంచినపుఁ డానందుఁడు, "లోకమునందు బుద్ధు లవతరించుటకుఁ గారణము మగవారి నుద్ధరించుట కేనా?' యని ప్రశ్నించెను "నిశ్చయముగా స్త్రీల నుద్ధరించుటకుఁ గూడ"నని జవాబు పలికెను అప్పుడా స్త్రీలందఱు సభ్యురాండ్రైరి,

ఈ జీవిత దుఃఖ మందఱకు నున్నది గావున, బౌద్ధ ధర్మ మందరు నంగీకరింపవలెను రోగగ్రస్తులు, నేరస్థులుగా నిశ్చయింపఁబడిన దుష్టులు, తమ సాన్నిధ్యముచేఁ గలఁతలు కలిగించు యుద్ధభటులు, ఋణగ్రస్తులు, సేవకావృత్తిలో నున్నవారు, తల్లిదండ్రుల యాజ్ఞలేని పుత్త్రులు, బాలురు నంగీకరింపఁ బడరు సంఘము, సన్న్యాసుల యొక్కయు సాధువులయొక్కయు సోదర సమాజము బ్రాహ్మణములు చెప్పిన సన్న్యాసు లట్టి సంఘనిర్మాణము నెఱుఁగరు ఎఱిఁగియుండి తమసంఘమొక ప్రచారకసమాజముగాను మతాంతరులను జేర్చుకొను సంస్థగాను బౌద్ధులు నిర్మించుకొనిరి బౌద్ధసన్న్యాసి ఆగ్రహానుగ్రహములఁ జూపు కోరికకలవాఁడు కాఁడు వైచిత్ర్యప్రదర్శకుఁడుగాఁగాని జీవదేవుల మధ్యవర్తిగాఁ గాని యాతఁడు వర్తింపలేదు ఆతఁడొక నాయకుఁడు సంఘమున సన్న్యాసులకు గృహస్థులకుఁ దావు గలదు గృహస్థుఁడు బౌద్ధధర్మము నామోదించును, సన్న్యాసి దానిని వ్యాపింపఁ జేయును బౌద్ధసంఘనియమములు, బ్రాహ్మణ గ్రంథములనుండి

---

౧ మహాపరినిర్వాణసుత్తము ౫ అ. ౨౩

గ్రహింపంబడి, ప్రచారక వ్యవస్థానుగుణముగా మార్పుకొనంబడినవి బుద్ధునికి శిష్యునకు సంబంధముగాని, సన్న్యాసులకు ననుచరులకు సంబంధముగాని, ఆచార్య శిష్య సంబంధమే

బుద్ధుని వర్ణధర్మాభిప్రాయమును గూర్చి విపరీతభావములు కొన్ని గలవు వర్ణధర్మమున కాతండు విరోధికాండు కాని యాతండుప నిషద్వర్ణ ధర్మము నంగీకరించెను సంఘనాయకుండైన బ్రాహ్మణుండు శీలముచే బ్రాహ్మణుండు గాని, జన్మమాత్రముచేం గాదు బుద్ధుని కాలమున జన్మముపై నాధారపడిన వర్ణవ్యవస్థ సంకరస్థితిలో నున్నది "అనఘుండైన బ్రాహ్మణుండు, మలిన గర్వనిర్ముక్తుండై, ఆత్మ నిగ్రహము కలిగి, జ్ఞానమూర్తియై ధర్మాచరణ దీక్షాబద్ధుండైనచో వానిని బ్రాహ్మణుండని ఎలుపవచ్చును క్రోధద్వేషములకు వశుండై కూరుండై, వంచకుడై మూర్ఖభావదాసుండై యుండువాండు నిజముగాం జండాలుండు అట్టివానికి జీవకారుణ్యముండదు" "పుట్టుకచే నెవ్వండును బ్రాహ్మణుండు గాండు, ఎప్పుడును చండాలుండును గాండు తాను చేయు కర్మలవలననే బ్రాహ్మణుండు గాని, చండాలుండు గాని యగును "[1] మానవు లందఱు పూర్ణజ్ఞాను లగుట కవకాశమున్నది ఒక మానవుండు పూర్ణజ్ఞానియైన మూర్తియే బుద్ధుండు ప్రతిమానవుండు జ్ఞానధ్యాన నిగ్రహముల నభ్యసించి బుద్ధుండు కావచ్చును కొందరు మానవులు జ్ఞానహీనులై నశించిపోవుటకును, గొందరు ధర్మతత్పరులై సిద్ధి బొందుటకును బుట్టి రనుట వ్యర్థప్రలాపము అందుచే నన్నివర్ణముల వారును సంఘములోఁ బ్రవేశమును గావించిరి ఈ విధముగా బుద్ధుండు వర్ణవ్యత్యాసము నున్మూలించెను కాని బ్రాహ్మణధర్మమునందుఁ గూడ సన్న్యాసికి వర్ణ వివక్ష లేదని యంగీకరింపంబడెను బుద్ధుండు వర్ణ భేదనాశన మొనర్చె ననుటకు వీలులేదు ఏలన నాతని ధర్మ మున్నతాధి కారులకే యేర్పడెను బౌద్ధధర్మములోని సూక్ష్మముల నర్థము చేసికొను సామర్థ్యము పండితులకే కలదు అందుచే బుద్ధుండు ఎఱచుగా శ్రమణు లను బ్రాహ్మణులను నాదరించెను మొదట బౌద్ధధర్మము నవలంబించిన వారు వారణాసిలోని బ్రాహ్మణులు, ధనికకుటుంబములకుఁ జెందిన

[1] చూ. వసలసుత్తము వాసెట్ఠసుత్తము ధమ్మపదము ౨౬అ

యువకులునై యున్నారు బుద్ధుఁడొక సాంఘికవిప్లవమును గల్పించె నని చెప్పఁజాలము పుణ్యపరిపాకముచేతనే బ్రాహ్మణకులమున జన్మము లభించుననియు బుద్ధుఁడంగీకరించినాఁడు ౧ బుద్ధుఁడు, దరిద్రులకు దీనులకును జ్ఞానరాజ్యమును దెరచియుంచెనని చెప్పిన యొక మత సంస్కర్త "వ్యాటికిని బౌద్ధ జైనమతములు సంస్కరణోద్యమము లనియు వర్ణభేదకాఠిన్యమును బ్రతిఘటించు నిమిత్తమవి యేర్పడె ననియుఁ దలఁచువారి భావములు నిరాధారములు బ్రాహ్మణ సన్న్యాస వర్గముయొక్క వర్ణభేదప్రతిబంధమును నవి ప్రతిఘటించెను సన్న్యాస సంబంధము లేని వర్ణవ్యవస్థను వా రంగీకరించియున్నారు వారి సంఘములందైనను, బ్రవేశించుట కందర కధికారమున్నదని చెప్పినను, నున్నతవర్ణముల వారినే విశేషముగా మొదటఁ జేర్చుకొనిరి ఇంకొక విచిత్రమే మనగా, జ్ఞానవిషయమున బౌద్ధగృహస్థశిష్యులు బౌద్ధ సన్న్యాసులనే గురువులుగా నంగీకరించినను, తమ గృహస్థకర్మ సంబంధములలోఁ బురోహితులను పూర్వబ్రాహ్మణులనే పెట్టుకొనుటకు బౌద్ధసంఘ మంగీకరించియున్నది" ౨ బుద్ధుఁడొక సంఘసంస్కర్త గాఁడు స్వార్థపరత్వమువలననే దుఃఖము కలుగుచున్నదని నిస్సంశయ ముగా నిశ్చయించుకొనినవాఁ డగుటచే, నహంకారస్వభావమును సమూలనాశన మొనర్చుటకై యాతఁడు నైతికమైన మానసికశిక్షణ ధర్మము నుపదేశించెను బుద్ధుని దృష్టి పరలోకదృష్టి ఇహలోక జీవితముపై నాతని కంతగా విశ్వాసము లేదు సంఘసంస్కర్తయు జాతీయనాయకుఁడు నగుటకు వలయు నైతికసంఘనిర్మాణోత్సాహ మాతనికి లేదు "బుద్ధునితత్త్వము, సంఘసంస్కర్త కుండవలయు నుత్సాహమునకు వ్యతిరేకమైనది అణఁచివేయఁబడిన జాతులకుఁ బ్రాతి నిధ్యమువహించి అగ్రజాతుల నెదిర్కొని యుద్యమనాయకత్వము వహించు నావేశము బుద్ధుని తత్త్వమందే లేదు రాజ్యము, సంఘము నట్లే యుండనిండు సంసారము త్యజించిన సన్న్యాసికి లోకవ్యాపార తంత్రములతో నిమిత్తము లేదు వర్ణవిభాగ మాతనిని బాధింపదెదు ఏలన, నిహలోకసంబంధవిషయము లన్నియు సమానముగా వ్యర్థము

---

౧ చూ. హార్డీ మాన్యుయల్ ఆఫ్ బుద్ధిజమ్ పుట ౬౨

౨ పొలిటికల్ కలకటా రివ్యూ ౧౯౨౦ పుట ౩౦

లైనచో తన పలుకుబడిని స్వవంశప్రపంచమున వెనుకంబడిపోయి క్షేముల ననుభవించువారి కుపకారము జరుగుటకై వర్ణవిభాగదోషములను ఖండించుట కుపయోగింపవలెనని యూతనికిఁ దోఁచలేదు"[1] విజ్ఞానప్రపంచమున నుపనిషన్మతము బౌద్ధముకూడ వర్ణవిభాగకాఠిన్యమును నిరసించినవి రెండునుగూడ దీనునికి హీనస్థితిలోనున్న వానికి నుత్కృష్టతత్త్వము నందధికారమున్నదని చెప్పియున్నవి కాని వేదములు నిర్మించిన వ్యవస్థలను, సభ్యాసములను, వినాశమొనర్ప రెండును బ్రయత్నించలేదు కాని వర్ణకాఠిన్యమును సడలించుటలో నుపనిషత్తులకంటెఁ గొంతగా నెక్కుడు ఫలితమును బౌద్ధమతము గాంచినది ఆ దినములలో సంఘసంస్కారము చేయవలయునను తీవ్రావేశము నాఁటి ప్రజ్ఞావంతుల కెవరికిని కలుగలేదు సంఘసంస్కారమున కవసరమైన ప్రజాహితనిధి పరిపాలనతత్త్వము నవీన ప్రపంచమునకుఁ జెందినది

వేదోక్తముగా జరుగుచున్న గార్హస్థ్యకర్మలవిషయములో బుద్ధుఁడు జోక్యము కల్పించుకొనలేదు. సిద్ధాంతవిషయములలో వేదమే పరమప్రమాణమను భావమును బుద్ధుఁడంగీకరింపలేదు బుద్ధుఁడు సామాన్యముగా బాహ్యాధికారమునుగాని, రహస్యతత్త్వమునుగాని గుర్తింపఁడు "ఓ శిష్యులారా, మువ్వురకు రహస్యము లున్నవి స్త్రీలకు, మంత్రోపదేశముచేయు పురోహితులకు, అసత్యసిద్ధాంతప్రచారకులకు"[3] "గుప్తములా, బహిరంగములా యను భేదము లేకుండ సత్యప్రబోధములను జేసియున్నాను ఆనందా, సత్యముల విషయములలోఁ గొన్నిటిని గుప్తము చేసి, యెవరికిఁ జెప్పకుండ గుప్పిటఁ బెట్టుకొను పద్ధతి నాది కాదు"[4] బుద్ధుఁడు వేదములను నిందించి యెఱుఁగఁడు జీవహింసను జెప్పినా వేదభాగమునుమాత్ర మాతఁడు నిరసించెను, గీతగోవింద గ్రంథకర్తయగు జయదేవమహాకవియు,

---

[1] ఓల్డెన్‌బెర్గు బుద్ధుఁడు పుటలు [illegible]
[2] హూ. ఒ. భండార్కరు ఎపీ. [illegible] ఎర్లీ హిస్టరీ ఆఫ్ ఇండియా
[3] అంగుత్తరనికాయ ౧
[4] మహాపరినిబ్బానసుత్త

బుద్ధశతక మని పేరొందిన భక్తిశతక గ్రంథకర్తయైన రామచంద్ర భారతియుఁ బై భావములతో నేకీభవించిరి

౧౪ ౧౩

కర్మ పునర్జన్మము

కర్మసూత్రము మానవస్వభావజమే కాని, బాహ్యశాసనము గాదు. మానసికాభ్యాసనిర్మాణము దౌష్ట్యము నెడఁ బెంపొందుచున్న యాదరభావము మన మెఱిఁగిన నెఱుఁగకున్నను మన యాత్మస్వాతంత్ర్యమును క్షీణింపఁజేయు క్రియావ్యాపారముల పౌనఃపున్యము నివన్నియుఁ గర్మసూత్రములో లీనమైయున్నవి. మనము చేసిన కర్మల ఫలితములనుండి మనము తప్పించుకొనఁజాలము. భూతకాలవర్తనము వర్తమానభావిదశలోఁ బ్రవహించుచున్నది. మానవసంబంధములలో న్యాయము నొసఁగునదియే కర్మసూత్రము. "తాము చేసిన కర్మలలోని భేదములవలననే, మనుజులందరొక రీతిగా లేరు. కొందరు చిరంజీవులు కొందరల్పాయుష్కులు, కొందరారోగ్యవంతులు, కొందరు రుజాగ్రస్తులు నున్నగునవి భేదములు"[౧] ఇట్టి సూత్రము లేనిచో మనుజులు తాము దారుణమైన అన్యాయమునకు గురియైతిమని తలఁచెదరు. దుఃఖితుఁడైనవాఁడు దుఃఖమనతిక్రమణీయమని గ్రహించును. ఏలనఁ దాను దుఃఖానుభవముచేఁ బూర్వఋణమును దీర్చివేయుచున్నానని భావింప వీలగును. సుఖము ననుభవించు నాతనికీ సూత్రము వినయమును బోధించును. ఏలనఁ దనసుఖము స్థిరమైయుండుట కాతఁడు పుణ్యకర్మ చేయుచునే యుండవలెను. తల పగిలి, గాయములనుండి యొడలెల్ల రక్తము కారుచు, మతాంతరుల క్రోధమునకు గురియైన యొక శిష్యుడు బుద్ధుని సమీపమునకు వచ్చినపుడు బుద్ధుఁడాతనితో నిట్లనెను, "ఓ అర్హతా! అట్లే యనుభవింపుము. ఇపుడు నీకుఁగలిగిన కర్మఫలమును నీవీ రూపమున ననుభవింపకున్నచో నరకమున ననేక శతసంవత్సరముల దుఃఖము నీకుఁ బ్రాప్తించియుండెడిది"[౨] ప్రతివ్యక్తికీ స్వకర్మబాధ్యత

౧ మిళిందపఞ్హ పరికాంయము ౩౫ ౨౮౩

౨ బుద్ధఘోషుఁడు అత్థసాలిని పు ౨౭౨

యును, భావికర్మ విశ్వాసమును గర్మసూత్రమునకు వలయును పాపఫలము, పాపము చేయువాని జీవితదశ ననుసరించి యుండును నీతిహీనుఁడు, దుర్బలుఁడునైన మానవుఁడొక పాపమొనర్చినచో నాతనికి నరకము ప్రాప్తింపవచ్చును యోగ్యుఁడైన వాఁడట్టి పాపమునే చేసినచో నల్పదు ఖముతో దానిఫలిత మీ జన్మమునందే వ్రాదియగును "ఒక లవణకణము నొక చిన్న జలపాత్రములోఁ గలిసినచో నందలి నీరంతయు నుప్పగానుండును ఆ కణమునే గంగానదిలోఁ గలిసినచోఁ దెలియువేలగుమార్పు గంగాజలము రుచిలో గోచరింపదు ౧

కర్మసిద్ధాంతము బౌద్ధమతమునకుఁ జాలపూర్వకాలమునకుఁ జెంది నదే కాని, బౌద్ధమత పరిణామవాదమున దీనికిఁ దార్కికమైన పోషణము లభించినది కారణకార్యాత్మకమైన దీర్ఘశృంఖలమునందు మానవులు పరస్పరసంబంధములు గలిగి తాత్కాలిక వ్యక్తిత్వముగల 'లింకులు' ఒకవ్యక్తియొక్క చరిత్ర మాతనిపుట్టుకతో నారంభించినది కాక మొదల లెఱుఁగని యనేక జన్మాంతరములనుండి వచ్చుచున్నది

దేవతలకు మానవులకుఁగూడఁ గర్మసూత్రి మనుల్లంఘనీయ మైనచో, మానవుని పురుషప్రయత్నమున కినుమంత యవకాశమును లేకుండఁబోవును ఏమి జరిగినను గర్మయే కారణమైనచో, జరిగిన దానిని దేనినిగూర్చియును నెవఁడు నాలోచింపఁ బనియే లేదు కర్మయే సర్వమును జయించును మోక్షము కర్మప్రవాహము లోనిదే ఇట్టి భావము విజ్ఞానచరిత్రమందుఁ దఱచుగాఁ దలయెత్తుచుండును దేవతలకు మానవులకు సమానముగా నమోఘము ననతిక్రమణీయము నైన యొక సూత్రమున్నది, మానవప్రయత్నము గాని ప్రార్థనము గాని దానిని మార్చలేదని గ్రీకులు భావించిరి ఇట్టి విశ్వాసమే కాల్విని ష్టులకు, ముస్లిము కిస్మెత్తునకుఁగూడఁ గలదు బుద్ధుఁడు తన బుద్ధత్వ సిద్ధి కీడివఱకే తన కర్మఫలము నిర్ణయించినదేమో చెప్పియుండలేదు బుద్ధుఁడు దీనికి స్పష్టమైన సమాధాన మీయక, విచారణీయమైన విషయ మనిచెప్ప యూరకుండెను కాని మానవునకుఁ గర్మస్వాతంత్ర్య మును, కర్మసూత్రమును దుదఁ ద్రెంచు శక్తిని బౌద్ధధర్మ మిచ్చి

౧ అంగుత్తరనికాయము ౧ ౮ ౨౪౯

యున్నది.[1] దోషమును దిద్దుటకుఁ బ్రతిఘటించుటకు శక్తితోఁ గూడిన కృషి కావలయునను నాతని యుపదేశము, కర్మ చేయుటకు స్వాతంత్ర్యము మనకు లేదను సిద్ధాంతమునకు వ్యతిరేకమైయున్నది. బుద్ధునుపదేశమునఁ బశ్చాత్తాపమునకు నవకాశ మున్నది. కర్మసూత్ర కర్మస్వాతంత్ర్య సామరస్యమును సూచించు నీదిగువ విషయములు గమనింపఁదగినవి. కారణధర్మమే నేఁటి విజ్ఞానము నందుఁగూడ కర్మసూత్రాధికారమును సమర్థించుటకుఁ గల కారణము. కర్మ, బౌద్ధతత్త్వము ననుసరించు నొక నిర్జీవసూత్రము గాదు. అది జీవుల శీలమునుండియే యుత్పన్నమైనది. జీవము వికసించు లక్షణము గలది. ఆత్మ యనున దొకటిలేదు. నిత్యపరిణామ మందుచు నభ్యుదయమందుచున్న దశ పరంపరలే యున్నవి. గతము వర్తమానమును బంధించినను, భావిని మన సంకల్పము ననుసరించి నిర్మించుకొనవచ్చును. వర్తమానము గతముచే నిర్ణయింపఁబడు నొక యంత్రవిధానము గాదు. భూతవర్తమానదశల మధ్యమందొక యవిచ్ఛిన్నసూత్ర మున్నదని కర్మసిద్ధాంతము చెప్పుచున్నది. అనగా వర్తమాన మొక్కటే గతకర్మ ఫలమని చెప్పరాదు. "ఓ పురోహితులారా, ఎవఁడైనను మానవుఁడు తన కర్మల ననుసరించి ఫల మనుభవింపవలెనని చెప్పినచో నపుడు మతజీవితమున కే యవకాశము నుండదు. దుఃఖమును బూర్తిగా నిర్మూలించు నుపాయమును లేదు. కాని తాను జేసిన కర్మల కనుగుణమైన ఫలసిద్ధి చేకూరునని యెవ్వఁడైనఁ జెప్పినచో, నప్పుడు మతానుష్ఠానావకాశము నున్నది, దుఃఖమును పూర్ణముగా నాశ మొనర్చు మార్గము నున్నది."[2] కర్మసూత్రమును నిర్జీవసూత్రముగా నర్థము చేసికొనుట వలన నీతిమతముల కవకాశము పోవును.

బుద్ధుఁడు మానసిక వ్యాపారమున కిచ్చిన ప్రాముఖ్యమే యీ సూత్రార్థమందలి క్లిష్టతకుఁ గారణమైనది. మనస్తత్త్వ శాస్త్రమునకు లక్ష్యము పరిమితమైనదగుటచే ఆత్మ యనగా వివిధ మానసిక దశా సముచ్చయమని చెప్పుటకు బుద్ధుని కధికార మున్నది. మనస్తత్త్వ

1 చూడు మిళిందప్రశ్న [illegible]

2 అంగుత్తరనికాయము [illegible]

శాస్త్రములనకు, వివిధ సామాజిక పరిణామముల సంబంధమును నిర్ణయించుటే ముఖ్యముగాని తన్నిర్ణయమాత్రము దారి దనుగుణముగా నడుచు. కాని యేకాంతమైన కర్మసూత్రము తృప్తికరముగా వెల్లడించలేదు. ఈ భిన్నతలన్నియు నొక వ్యక్తికి జెందినవని చెప్పకున్న నాత్మస్వభావమును కపాల్ధమును జేసినవార మగుదుము. మన యాత్మ యే జన్మాంతరమునందైనను, తాను చేసిన కర్మకు గర్తృత్వము యున్న కాలమునందు కర్మబంధమును ఛేదింప కోరగలదు. కర్మరహితమైన కర్త నిరర్థకవ్యక్తి యగును. ఆత్మ యొక్క వివిధదశలే సత్యము అని ప్రవచించినా, కర్మసూత్రము దానిని నిజముగా బంధించు నని చెప్పవచ్చును. కాని, వ్యక్తిత్వము సంగ్రహించినచో గర్మస్వాతంత్ర్య మంగీకరించి యర్థ్లము గును. నిష్కారణముగా వేదియును గుగనని ఆత్మయొక్క ప్రస్తుతావస్థ యొట్టి కారణము గావచ్చునని చెప్పుట విరుద్ధము కాదు. మనస్సుయొక్క క్రమవ్యాపారమునందు తోక్కమ లిగించుకొనుచుండు నొక స్వతంత్ర సంకల్పమున్నదను శాస్త్రము కాదనను ప్రతిఘటించుటకె బౌద్ధధర్మ మవ్యక్తమించినది. ప్రపంచమునందు జడధర్మానుసారంబు సదిశమైన ధర్మ మున్నది, వ్యక్తియొక్క వాంఛాభావముల ప్రార్థ సహాయ పరిశ్రమ మున్నది. ప్రకృతిలో మన్న యూ సహజ క్రమమును, నాత్మపరిణామవికాసమును గర్మసూత్రము తెలుపుచున్నది. బాధ్యతను గాని, ప్రయత్నావకాశమును గాని తొలగించు నంతకు గర్మసూత్రము మస్తిష్కము గాదేదా ప్రయత్నమునేనిదే యవకాశ మేదియు సాధింపబడదు.

మన మెట్టున్న స్థితిని సందిసపుడు కర్మకు మనపై నధికారము లేకపోవును. గతకర్మఫల మన్నియు హరించి పోవును. మోక్షావస్థ యబ్బుటచే మృతము కతీతమైనది. కర్మలపొందక ఫలిత మున్నంత కాలము పునర్జన్మాపసంయమం తీరునుగాని పునర్జన్మరాహిత్యమే మోక్షము గావున శక్తి పొందినవానికి నీతితో నిమిత్తము లేదని చెప్పబడెను. పుణ్యపాపములు రెంటికి నతీతమైన పదవియే యున్నదానియందు నైతిక వర్తన, మట్టి పదవి నార్జించు సాధనమే. అట్టి లక్ష్యము సిద్ధించుటతో గృషి కర్మ పూర్తి యగును. ఇంకొక న్యాయమున కపసంహారము ఫల కారణమైన

చేయు నవసరముండదు ముక్తుడగువాడే గాని చేసినను, నిష్కాముడై చేయుమని చెప్పిన యుపనిషద్భావమే యిది. కేవలము కర్మలు ఫలితముల నొసంగవు, కర్మల వెనుక నున్న కాంక్ష లిచ్చును కాబట్టి పరమగతియైన మోక్షావస్థ, ధర్మాతీతము, కర్మాతీతము నైనది, కాని ధర్మకర్మలకు మోక్షముతో సమన్వయము నున్నది.

కర్మనియమబద్ధమైన జన్మపరంపరల చిహ్నమే సంసార చక్రము. పూర్వజన్మకై ధిల్యము, నూతన్జన్మోత్పత్తియే మరణము. తిరిగి పుట్టబోవు బిడ్డకు శ్మశాన దహనజ్వాలయే ఊయెల సామగ్రి. జీవిత కాలము నకు లెక్కు మార్పులు గలవు. జనన మరణములు పెద్ద మార్పులగుటచే బెద్ద పేర్లు పెట్టితిమి. మన మీ జన్మమం దనుభవింపవలసిన కర్మ సముచ్చయ మయిపోవుట తోడనే మరణము తటస్థించును. కాలచక్రము మన కింకొక జన్మావకాశము నొసంగి, మనము కోరినచో, నుత్తరదశ నున్నత దశగాం జేసికొనుటకు వీలిచ్చినది. ఈ సంసార చక్రమునందు మనుజులే కాక, సర్వజీవులు ఎతనోత్పతనముల నందుచుందురు. బ్రాహ్మణముల సిద్ధాంతము ననుసరించి, బుద్ధుడును దుర్మార్గులకు నరకమును, సజ్జనులకు బునర్జన్మమును జెప్పినాడు. స్వర్గమునుగూడ నంగీకరించెను. "మరణముచే దేహము నశింపగా సుకృతాత్ముడు స్వర్గమున జన్మించి సుఖస్థితి నందును."[1] స్వర్గ నరకములు పునర్జన్మమునకు బూర్వము లభించు దాత్కాలికావస్థలని కొన్ని చోటుల దెలుపబడెను. బుద్ధుని పూర్వ జన్మగాథల నుగ్గడించి, పునర్జన్మ సిద్ధాంతమును బౌద్ధులు విశేష ప్రచార మొనర్చి, పూర్వజన్మాంతరములందు బుద్ధుడెట్లు త్యాగి పరాయణత్వముచే గ్రమోన్నతి నంది, తుద కత్యర్థ వృత్తచ్ఛాయ నాతడెట్లు దివ్యజ్ఞాన సిద్ధి నందెనో వర్ణించియున్నారు. మనము కొన్ని యింద్రియాతీత శక్తుల నార్జించినచో బూర్వా నేక జన్మముల విషయము లన్నియు గోచరించునని యొక సిద్ధాంతము గలదు.

ఆత్మ దేహాంతరయాత్ర చేయుట కాని, ఒకే వ్యక్తి పునర్జన్మ పరంపరల నందుట కాని బౌద్ధమతమున లేదు. ఒక మనుష్యుడు మరణించినపు డాతని దేహముతోబాటు దానిపై నాధారపడియున్న మానసిక

[1] మహాపరినిర్వాణము ౧౪ ౨౪

దశా సంపుటియును నశించును ఎచ్చినవాఁడు కాదు తిరిగి జన్మమెత్తుట యింకొకఁడు క్రొత్తగాఁ బుట్టును వివిధ దేహములలోఁ బయనించు నాత్మ లేదు దేహాంతరములలో యాత్ర చేయునది శీలము ౧ మరణముచే వేఱైన రెండు జీవితములను గర్మసూత్ర మెట్లు కలుపునో బౌద్ధ ధర్మము చెప్పలేదు, అది యెట్లు జరుగునని విశ్వసించెను భిన్న జన్మ పరంపర, సహజ కారణధర్మముచేఁ గలుపఁబడునందురు పూర్వజన్మ శీలము, నూత్నజన్మమునకు వలయు సామగ్రి నిచ్చుననియుఁ జెప్పఁ బడెను కర్మబలముచే మరణించుచున్న మానవుని విజ్ఞానము నూతన జీవదశల నుద్భవింపఁజేసి, యొక సూక్ష్మదేహమును గల్పించి, దాని యాధారమున నూత్న దేహపరిణామమును బొందును ౨ నూతన దేహమునకుఁ గారణభూతమైనది మరణించుచున్న మానవుని యంత్య భావ మనియు, నా భావమే యాతని జీవితముయొక్క ప్రవర్తనమున కంతటికి సారభూతమైనదనియుఁ దలఁపఁబడినది మరణకాలమున నిట్టి భావ శక్తియే నూతనజన్మ కాంక్షయై నిలుచునని చెప్పఁబడెను జీవిత వ్యాపార సంబంధమైన కర్మశక్తియే కాక, బ్రతుకవలెనను కాంక్ష లేక యుపాదానకారణముకూడఁ బునర్జన్మ కారణ మని తెలియుచున్నది జీవిత మనగా భిన్నదశల సంపుటి యగుటచే, నీ భిన్నములై పోయిన వివిధావ స్థలను దిరిగి కలియకున్నచో జీవితము లేదు అట్టి సంయోగశక్తియే యుపాదానము ఇది లేనిదే కర్మ చేయఁజాలదు కర్మ సామగ్రి కొఱకెదురు చూచుచుండు నియమ సూత్రమె

"ఏదో యొక జీవితమునందొక వ్యక్తి మరణశయ్యపై నున్న ప్పుడు, మరణము సహజమై వచ్చినను దౌర్జన్యముచే హఠాత్సంభవమై నను, మరణవేదనల యాఘాతములచే దేహమందలి అల్పాధికావయవ ములలోని శక్తు లన్నియుఁ జెదరి ఎచ్చి తాటియాకు సూర్యరశ్మివశమై యెట్లు క్రమముగా వెండిపోవునో, అట్లే, క్రమముగా శుష్కించి వాడి పోవును చూపు, ఊహాశక్తి, మున్నగు నింద్రియములు పనిచేయు టాగి పోవును ఆలోచనశక్తి చెడిపోయి, దేహపటుత్వము మున్నగునవి,

---

౧ అభిధమ్మకోశము ౩.౨ ౨౪

౨ శోసెన్ నిర్వాణమార్గము పుటలు ౮౩ ౮౪

కేంద్ర పీఠమైన హృదయమునఁ గొంతసేపు నిలఁబడుటకు యత్నించుచు కర్మబలముచే హృదయము కొంత సేపు కొట్టుకొనుచుండును పూర్వ మా వ్యక్తి చేసిన ఘనతర కార్యములును దృఢముగా నేర్పఁబడిన యభ్యాసములును, స్మృతిపథమునఁ నిలఁబడి, కర్మచేఁగల్పింపఁబడిన యొక రూపమును ధరించి, విజ్ఞానమై ముందు జన్మమున కవిచ్ఛిన్నమై పోవుచుండును "

"విజ్ఞాన మింకను నిలిచియుండఁగనే, జీవనతృష్ణ అజ్ఞానముకూడ నిలిచియుండుట కారణముచేఁ బునర్జన్మదోషమును జ్ఞానము తెలియకుండఁ జేయుచుండును విజ్ఞానమును బునర్జన్మకాంక్ష, కోరిన జన్మమువైపుకు గొంపోవును, విజ్ఞానమునకు భాసటమైయున్న కర్మయు నట్లే చేయును ఒక చిల్లకాలువను దాటునప్పుడు మనుజుఁడు మొదటి పట్టిపై నిలఁబడి పైని వ్రేలాడుచున్న చెట్టుకొమ్మకు గట్టిన త్రాడును గట్టిగాఁ బట్టుకొని, అడుగడుగునకు నూతము చూచుకొనుచు ముందుకు కరుగుచుండునట్లే కర్మ చేతను, తృష్ణచేతను ముందుకుఁ ద్రోయఁబడిన విజ్ఞాన మింకొక విశ్రాంతి స్థానమున నిలుపవచ్చును లేక ఇంకొక జన్మ ప్రారంభమగును ఇచట నంతరించు పూర్వ విజ్ఞానమునే మరణ మనియు నూతన విజ్ఞానము నూతన దేహమునందుఁ జరుటే పునర్జన్మ మనియు వ్యవహరించుచున్నాము కాని యీ ప్రస్తుత విజ్ఞానము పూర్వ జన్మ విజ్ఞానము నుండి జనించినది కాదు పూర్వజన్మమునకుఁ గారణములైన ధర్మములును, నూతనజన్మాపేక్షా రూపమైన తృష్ణయుఁగలిసి నూతన విజ్ఞాన మైనది "[1]

ఒకవంక మనుష్యులకుఁ బశువులకుఁ, పిశాచములకు భేదము చెప్పఁబడినది, వేరొకవంక నరకనివాసులైన దేవతలకు రాక్షసులకును భేదము తెల్పఁబడినది [2] దేవతలు, రాక్షసులు నగోచరరూపులై జన్మ కాంక్షచే నే దేహమునైన సంకల్ప మాత్రమునఁ బొందఁగలరు కాని, మనుజ పశాచముల కిట్టి సామర్థ్యము లేదు వానికిఁ బునర్జన్మములకు వలయు సామగ్రి సిద్ధమైయున్న నేగాని పునర్జన్మములు లభింపవు మరణ సమయమున నిట్టి సామగ్రి సిద్ధముగలేక యాలస్యమైనచోఁ గొంతకాలము

[1] బుద్ధఘోషుఁడు విశుద్ధమగ్గము ౧౭ అ చూడు ఖిల్లియు బి ఒ పుటలు ౨౨౨—౨౨౩

[2] చూ అంగు రైస్‌దేవిడ్సు సంపెండియమ్ ఆఫ్ లాసఫీ పుట ౨౨౪ ౩౫

గంధర్వరూపమున వీరుందురు. ఈ గంధర్వులు, అశరీరరూపములం దుండి, తమ భావములచే చిరకాలములో నూతన జన్మముల కవసరమగు పరిస్థితులను గల్పించుకొందురు.

అవిచ్ఛిన్న దశాలక్షణములకుఁ గారణమైన కారణ ధర్మమే పునర్జన్మమునకును సరియగును. పునర్జన్మ మెత్తిన మానవుఁడు చచ్చిపోయినవాని కర్మఫలభోక్త, కాని యాతఁడు నూతన పురుషుఁడే. ఇరువురు సమానులు కాకున్నను, నిరువురకు ననుబంధము పూర్తిగా విచ్ఛిన్నము కాలేదు. క్రొత్త వ్యక్తి తన కర్మల రూపమే. బృహదారణ్యకోపనిషత్తునందు, యాజ్ఞవల్క్యుని కార్తభాగునితో జరిగిన సంభాషణమున ఈ సిద్ధాంతము సూచింపఁబడినది.

కర్మయే స్థిరమైన గుణమని బౌద్ధతత్త్వ ముఖ్యభావమై యున్నను విజ్ఞానము నట్టిదే యని కొన్ని సమయములందు సూచింపఁబడెను. "మనము చూచున దంతయును మన విజ్ఞాన ఫలితమె. విజ్ఞానమే మన ఆత్మయొక్క నిర్మాణవస్తు సామగ్రి యనియుఁ జెప్పఁబడెను.[1] విజ్ఞానమునకుఁ గర్మకుఁగల సన్నిహిత సంబంధమును జూపుచున్నది. ఈ ఉన్నతమైన నిర్వాణావస్థలో, కర్మవిజ్ఞానములు రెండును బంధములు కావు, వ్యక్తిత్వమరణముతో సర్వదుఃఖ నాశన మగును. కర్మయే జన్మ పరంపర నన్నిటిని నడపుచుండును. కర్మనాశముతో జీవనాశనమును పూర్తి యగును.

౧౬ — నిర్వాణము

"ఇపు డీది దుఃఖనిర్మూలన సంబంధమైన పరమసత్యము నిజముగా నిరోధగామము నొందించును. జీవనతృష్ణయుఁ బూర్ణముగా విచ్ఛిన్నమైపోవును." నిర్వాణస్వరూపమును స్పష్టముగా బుద్ధుఁడు నిర్ణయించి యుండలేదు. నిర్వాణమార్గమునకుఁ బ్రజల నాకర్షించుట బుద్ధుఁడు కర్తవ్యముగాఁ బెట్టుకొనెను గాని నిర్వాణము నందుండు

౧ ఇహాత్మతత్త్వము గండను వ్యక్తిసమానతయు భిన్నభావ పరంపరలకు సంబంధముచే గలిగినదని చెప్పు టాశ్చర్యకరమైనది

సుఖసంపద్వైభవముల నాతఁడు గర్హించుటకుఁ బూనుకొనలేదు అతని పూర్ణదృష్టి నాకర్షించినది జీవితదుఃఖము నిర్వాణశబ్దమునకు, నిశ్వసించు టని కాని, చల్లార్చుటయనికాని యర్థము నిశ్వసించుటలో ప్రకంపఁజేయుట యను నర్థ మున్నది చల్లార్చుటలో నాశనములేదు గాని, కామోష్ణతయొక్క యుగ్రత్వము శాంతించుట యని స్ఫురించుచున్నది "ముక్తిపొందిన మనస్సు, ఆరిపోయిన దీపమువలెనున్నది "[౧] మాటలలోఁ జెప్పుటకు సాధ్యము కాని నిర్వాణావస్థయొక్క సదసద్రూపముల నీ భావములు వ్యక్తపఱచుచున్నవి బౌద్ధతత్త్వము ననుసరించి, నిర్వాణ మనగా దైవసామీప్యముచే లభించు నానంద మొసగు నవస్థ కాదు అట్టిదైనచో జీవనకాంక్ష పూర్తిగా నశింపక మిగిలియుండును నిర్వాణప్రాప్తివలన నశించునది నింద్యమగు తృష్ణ కాని జీవితమే నశింప దని చెప్పిన బుద్ధుని వాక్యము లనేకములు గలవు కామద్వేషాజ్ఞానాగ్నిజ్వాల లుపశాంతించుటే నిర్వాణము ఈ యర్థమునందే బుద్ధుఁడు తన ముప్పది యైదవయేట నిర్వాణమునుపొంది యుందు బోధిని గాంచె ననియు, మిగిలిన నలుబదియైదు సంవత్సరములు దాను దెలిసికొనిన బోధి సందేశమును లోకమునం దంతటను బ్రచురించి, మహోపకార మొనర్చె ననియు మనము గ్రహింపవలసియున్నది ఒకప్పుడు నిర్వాణము రెండు విధములని చెప్పఁబడినది (౧) ఉపాధిశేష నిర్వాణ మనగాఁ గామములు శాంతించుట (౨) అనుపాధి శేష నిర్వాణ మనగా జీవనాశనము చైల్డర్సు నభిప్రాయములో మొదటి నిర్వాణమందుఁ బూర్ణజ్ఞానియైన వానికిఁ బంచస్కంధములు మిగులునుగాని, జీవతృష్ణగాని, వస్తుకాంక్ష కాని యుండదనియు, రెండవరకపు నిర్వాణమునందు వ్యక్తిమరణముతో జీవనాశము పూర్తి యగుననియుఁ జెప్పఁబడినది అనగా మరణ కాలమువఱకు దేహముండు టొకటి, మరణముతో

౧ దీఘనికాయము ౨ అ ౧౫ చూడు మజ్ఝిమనికాయము ౭౨ ఇందు మంట కేమియు లేక కాష్ఠము వారిపోయినమంటతో నిర్వాణావస్థ అని బుద్ధుఁడు వర్ణించెను శ్వేతాశ్వతరోపనిషత్తు (౬అ—౧౯) ఇంధనములేని యగ్నివలె పరమాత్మయున్నదని వర్ణించెను చూడు నృసింహోత్తరతాపనీయోపనిషత్తు ౨

సర్వనాశ మగుటొకటి యని రెంటికి భేదము నిరూపింపఁబడెను అర్హతుఁడు పరినిర్వాణమునుబొంది, లోకమునుండి యదృశ్యుఁడగునని భావము

ఉపాధిశేషానుపాధిశేషనిర్వాణములకు భేదము, నిర్వాణమునకుఁ బరినిర్వాణములకుఁ గల భేదమే మరణము పూర్ణమరణముల కుండు భేదమే ౧ ఈ విషయమున నిశ్చితార్థము లేదు ౨ పరినిర్వాణమైనఁ బూర్ణజీవనాశము కాఁజాలదు జీవపరిపూర్ణావస్థాప్రాప్తి దీని యర్థము "బుద్ధయోగీశ్వరుఁడు పూర్ణమోక్ష మనగా నిర్దోషవిజ్ఞానపరంపరాప్రవాహ మని భావించినాఁడు"౩ విఘాతవైరుధ్యములు లేని చిత్తశాంతియే నిర్వాణము దుర్గుణబీజాంకుర నాశనము వలన నాత్మోన్నతి లభించును ఈ మహాజ్ఞానసాధనాఫలితమైన నిర్వాణ మఖండ ప్రమోదభరితమై యుండవలెను అది పరిపూర్ణతాసిద్ధి కాని, పూర్ణనాశనస్థితి కాఁజాలదు అహంకార సంబంధమైన గుణనాశముతో మనము విశ్వజీవముతోఁ దాదాత్మ్యమంది ఒగిజ్ఞవితోద్దేశ భాగస్వాముల మగుదుము అప్పుడు పరిపూర్ణత్వ మనగా మూడుకాలములయందు నిత్యమైయున్నదానితో నేకత్వము నందుట జీవపరిమాణము విశ్వజీవముగాఁ బెంపొందును అది అహంకారరహితమైన యొకస్థితి కాలాతీతమైన అస్తిత్వము, పూర్ణధైర్యశాంతి సుఖానందనిత్యాప్రసన్నతా పావనత్వముల దివ్య స్వరూపము"౪ పరినిర్వాణానంతరము బుద్ధుఁడు లేకుండఁబోయె నని చెప్పు వాక్యములు మిళిందమునఁ గలవు" బుద్ధుఁడు పునర్జన్మమున కవకాశ మిచ్చు మూలములు కూడ లేని రీతి నస్తంగతుఁడయ్యెను బుద్ధుఁడంతమును బొందినాఁడు, అతఁడిక నిచ్చట నున్నాఁడని కాని, యచ్చట నున్నాఁడని కాని చెప్పుటకు వీలులేదు ఇఁకనాతఁడు తన యుపదేశ మను దేహమున జీవించియున్నాఁడు ౫ బుద్ధుఁడిక లేఁడు కనుక మనము బుద్ధు నారాధింపఁజాలము కనుక నాతని చిహ్నములను సిద్ధాంతములను బూజింతుము ౬ నాగసేనుఁడు నిర్వాణమునఁ బూర్ణ

౧ మిళిందము ౨౫ ౨౪

౨ ఓల్డెన్ బెర్గు నిర్వాణచర్చ ౩౫
పస్ యస్ యస్ యస్ ౨౫ ౪౨౧

౩ మిళిందము ౨౫ ౨౭ ౩౫ ౪౮౭ ౨౫ ౧౬

౪ మిళిందము ౩౪ ౫౧౦

౫ మిళిందము ౪౫ ౨ సంయుక్తనికాయము ౧౫

నా న మని చెప్పుచు ఎది చిత్తవృత్తి నిరోధము, ప్రాణనిరోధము నని పలికెను గాని, పూర్వాచార్యులకు మాత్రము నిర్వాణ మనగా, జీవపూర్ణత్వ మనియు, ఎఖను భావిత మైన దివ్యానంద స్థితి యనియు చెప్పబడి యున్నది "ఓ వత్స! ఆధాగతుఁడు దేహబంధములనుండి విముక్తుడై నవుడు, సాగరగంభీరుడును, వైశాల్యమును, బొంది కనుఁగొన నశక్తుఁ డయ్యెను' శివమయను సన్న్యాసిని కోసల దేశస్థుఁడగు వసేనదితో, మరణము వలన బుద్ధుఁడు పంచస్కంధ నిర్ముక్తుఁడై నాఁడని చెప్పనది పాపనాశ ములో ముక్తుడును నాశమగునను మిథ్యాదోష భావమును ఖిరికటించిన యమకుని సారిపుత్రుఁడు దూషించినాఁడు నిర్వాణమనగాఁ బూర్ణనాశనమని యర్థము చెప్పవలసిన వాక్య మొక్కటియు లేదని, నిర్వాణమునుగూర్చి చెప్పిన వాక్యములను సమగ్ర పరిశీలన మొనర్చిన మ్యాక్సుమ్యుల్లరు, చైల్డర్సు పండితులు చెప్పినారు అనిత్యమగు నహం కారము న లచిన పనియు నిత్యమైన వ్యక్తిత్వము నిలిచియున్న దనియు దీని భావము ఇంద్రధనుస్సులోఁ గొంత సత్యము, కొంత కల్పనము నున్నట్లే జీవము నందుఁ గొంత యాత్మ కొంత యనాత్మపదార్థము గూడియున్నది కురియుచున్న వర్షబిందువులు బాలము, కాంతిరేఖ నామము రెంటి సంపర్కము లేఁ భావము ఇంద్రధనుస్సు కావున నింద్ర చాప మసత్యరూపము కాని నిత్యసత్యమైన దీ యసత్యరూపమున కాధారమై యున్నది 'జ్ఞేయము జ్ఞాతనైన నా కెదురై యున్నంతసేపు లోకము నాపై నాధారపడియున్నది జ్ఞేయము రూపమే కాని, రూప మును కాధారమైన జ్ఞేయముకాదు కావున జ్ఞానము, బాహ్యరూపమైన జ్ఞేయమును ప్రాతిపే నిర్మూలింపఁగలదు రూపమైనదంతయు వచ్చుచుఁ బోవుచుఁ, పరిణామమునందుచు నుండును కాని రూపము దేని నాశ్రయించియున్నదో అది నిత్యమైనది ఆత్మ అత్మ అనా త్మరూప మైన పరిణామ దశలలోని కెన్నఁడు నేవిధముగాను రాఁజాలదు ఎప్పుడు నెవిధముగాను నిత్యమైనది నాశమొందదు" ఆత్మయొక్క శాశ్వత స్థితియే నిర్వాణము లేని ఎది విడిపోవు లక్షణములగల గుణసముచ్చయము మైన సంస్కారాదికముగాదు అది నిత్యమైనది దాని రూపములు మారుచుండును జనన మరణములకు వశమైన స్కంధముల వెనుక నున్న సత్యమిది నిర్వాణ సత్యముపై నాధారపడి పరిణామమును

శాంతి నిండినది. అది సర్వమూలసారము, వచోతీతము నగుటచే బుద్ధుడు దాని స్వరూపము నిర్ణయింపఁ బూనుకొనలేదు. గాఢ నిద్రావస్థతోఁ బోల్పఁదగిన నిర్వాణమునందు, ఆత్మ తన వ్యక్తిత్వమును గోల్పోయి, సత్యస్వరూపముఁ గలసిపోవుచున్నదని చెప్పఁబడెను. అనంతర మహాయాన గ్రంథములలో నున్నది. భావాంగమనగా జీవ ప్రవాహమని చెప్పఁబడెను. అజ్ఞానమను మారుతము దానిపై వీచి ప్రవాహ సౌమ్యతను గదలించి జీవనగమమునఁ దరంగచలనముల నుటయింపఁ జేయును. నిద్రాణమైయున్న యాత్మ చలించి, తన ప్రసన్న విశృంఖల గమనమున కళంకమును బొందును. అది మేల్కాంచి, ఆలోచించి, యొక ప్రత్యేక భావమును నిర్మించుకొని, జీవసాగరమునందు తాను వేఱగును. గాఢనిద్రలో నీ బంధములు సడలును. తిరిగి ప్రసన్న ప్రవాహమునఁ బడి తన పూర్వగమనమును సంపాదించుటే నిర్వాణము. జీవ ప్రవాహము నిద్రలో నాలోచనాతరంగములు ప్రవాహప్రసన్నతను జెడగొట్ట నట్లే నిర్వాణమునందును నంతశాంతి లభించును. నిర్వాణమున నాశనము నగదు. జీవయథార్థస్థితియును గాదు, గర్భస్థ స్వరూపమైన సత్పదార్థమునఁ గలియుటయే దీనిని బుద్ధుఁడు స్పష్టముగఁ జెప్ప యుండలేదు. అది విజ్ఞానాతీత విషయ మగుటచే నేటి నేరి వాక్యములచేఁ జెప్పుట కీ పీఠికైనది. విషయమునకు సంబంధాతీతమైన స్థితి యది. అహంకారజ్ఞానము లేశమాత్రమైన నుండదు. నిమిత్తధర్మముల కతీత మైయున్న అవస్థ యగుటచే నది సర్వబంధవిముక్తమైనది. అది నిత్య మైనదియు సత్యమైనదియును, కాల, దేశకాలబద్ధమైన ప్రపంచగతము కాదు. వర్ణనాతీత మాధుర్యమైన గీతములలో దాని ననుభవించిన యోగి యోగినీ నులు తన్మహాసౌఖ్యానందమును వర్ణించియున్నారు. ప్రత్యేకవిధి ముక్తావస్థలోఁ బ్రవేశించి సర్వసంబంధ బంధములను విచ్ఛేదనమొనర్చి యుగ్రమైన ప్రశాంతిని గాంచును. ఏకమార్గములో నది జీవనాశము వేఱొకమార్గముతో నది పరిపూర్ణమోక్షము, బాహ్యాల్య మాన రవికాంతిలో నక్షత్రకాంతి యదృశ్యమగుట, గ్రీష్మకాలమందలి ధవళమేఘశకలము, వాయులీనమై పోవుచుండిది. నిర్వాణమునగా నాశనమని తలంచుట ప్రహరమైన నుత్రదోహము నిట్లు బుద్ధునభావము

నిర్వాణస్థితిలో నుత్తమ క్రియాపరత్వ ముండుననియు వచింపఁబడి నను సాధారణముగా నీయవస్థనిష్క్రియావస్థయని తలపఁబడెను మితి లేని యాందోళనము, విశ్రాంతి శూన్యకర్మబాహుళ్యముతో నిండి యుండిన యుగములో, నాయాసక్లేశ పరవశులైన మానవులకు, శాంతి సౌఖ్యముల నొసగు స్థితి యున్నదని వర్ణించుటెంతయు సమంజసమై యున్నది ఎడ తెగని జన్మ పరంపరలలో మగ్నులై విశ్రాంతి యెఱుఁగని మానవులకుఁ బునర్జన్మరహితమై పరమ సుఖదమైన స్థితి యగు నిర్వాణమును బొందవచ్చునని చెప్పిన సందేశ మెంతయు సంతోష జనకమై యామోదింపఁబడెను

అది జ్ఞానవిషయము కాదు కావున, నితరమత ప్రవక్తల వలెనే, నిర్వాణస్థితి స్వరూపమును నిర్ణయించుటకు బుద్ధుఁడంగీకరింపలేదు కాని ఉపనిషత్తులవలెనే బుద్ధుఁడును భావా భావవర్ణనము నిచ్చి యున్నాఁడు తేవిజ్జసుత్తమునందు నిర్వాణమనగా బ్రహ్మైక్య మనుటకుఁగూడ నాతఁ డామోదించినాఁడు బుద్ధుఁ డభావతత్త్వవాది యనుటకే బ్రహ్మైక్యా మోదము వ్యతిరేక మగును గాన, రైస్‌డేవిడ్సు దానిపై నిట్లు వ్యాఖ్యా నించినాఁడు "సర్వజీవకృపాభ్యాసము వలన బ్రహ్మతో నైక్యము సిద్ధించు నను నాశను గల్పించుటవలన బుద్ధుని యభిప్రాయములో బ్రహ్మ యనగా బౌద్ధబ్రహ్మ యని తలఁపవలెను అనగాఁ బూర్వజన్మ వ్యక్తిత్వముతో సంబంధము లేని యొక నూత్నపురుషుఁడు తాత్కాలిక ముగా బౌద్ధబ్రహ్మతోఁ గలిసి, సుఖానుభూతి నందునని యభిప్రాయమై యుండవలెను తేవిజ్జసుత్తమునందలి వాక్యార్థము, "సర్వజీవ దయాభావము ననుసరించి జీవించుటవలన, నీవు కోరిన నీ బ్రహ్మైక్య మును లభించు"నని తలఁపవలసియున్నది కాని తన మత విరుద్ధమైన భావమును, తన సత్యసందేశమునకుఁ దుదిభాగమున బుద్ధుఁడుప దేశించె ననుట యుక్తము గాఁజాలదు"[1] కాని బుద్ధుని దృష్టిలో నిందు మతద్రోహములేదని రైస్‌డేవిడ్సు గ్రహింపకుండుట శోచ నీయము నిర్వాణ మొక అభావస్థితి కాకున్నచో నొక నిత్యవస్తువును మన మంగీకరింపక తప్పదు తర్క మనుల్లంఘనీయము బుద్ధుఁడొక నిత్యతత్త్వము నంగీకరింపక తప్పని సరియయ్యెను "ఓ శిష్యులారా,

[1] తేవిజ్జసుత్తము తృతీయాధ్యాయము యస్ బి ఇ వాల్యూము ౯ పుట ౧౬౧

పుట్టుక లేనిది, చేయఁబడనిది కల్పితము కాని దేదో యొకటున్నది జన్మ రహితమైన యిట్టి వస్తువే లేకున్నచో జన్మమెత్తిన జీవికిఁ దర ణోపాయమే లేకుండెడిది "౧ జీవము స్కంధనిర్మిత మనునది పూర్ణ సత్యము గాదు ఆత్మ యనునది కేవల మనశ్శరీర గుణ క్రియాసము చ్చయమే యైనచో నది, వీడి విచ్ఛిన్నమై పోయినచో, మిగులున దిం కేదియు నుండదు మన కోరికలను జంప కర్మను భస్మ మొనర్చి, మనమును నశించిపోవుదుము మోక్షమనగా నాశన మగును కాని నిర్వాణ మనగాఁ గాలాతీతస్థితి, అందుచే బుద్ధుఁడు కాలాతీతస్థితి గల సత్పదార్థము నంగీకరింపవలెను ఈ జీవపరిణామ ప్రపంచమున కంతర్గతమై, వ్యవహారప్రమాణముల కతీతమై, కార్యము లేని కారణము, స్వయంభువము నైన యొక శక్తియున్నది "నిర్వాణమిపుడు వచ్చినదని కాని, రాలేదని కాని, రాఁగలదనికాని, కాలగతమైనదనికానిచెప్పఁజాలము ". కాలదశలన్నిటిలో నేకకాలమున నున్నదే నిర్వాణము కాలము కాలాతీత నిత్యత్వమునఁ గలిసిపోవును చలించుచున్న జగ మచలమైన సత్య స్వరూపమును మఱుఁగుపఱచుచున్నది బుద్ధుని నిర్వాణసూర్థవంత మగుట కిట్టి భావ మవసరము ఇట్టి యింద్రియాతీత విషయముల నిర్వచనము నిత్యజీవితానుష్ఠానాభ్యుదయముల కవసరము లేదు కాబట్టి, బుద్ధుఁ డా పనికిఁ బూనుకొనలేదు మాలుంక్యపుత్త్రుఁడడిగిన ప్రశ్నములకు బదులుచెప్పుచు, శాంతి, పావనత్వము, వివేకము జీవిత మున నెట్లు లభించు నను ప్రశ్నములకే సమాధానము నిత్తుననియు, మిగిలిన పరతత్త్వవిషయము లడుగ వలదనియు బుద్ధుఁడు వారించెను కాని యిట్టి తత్త్వ ప్రధానసమస్య నణఁచివేయుటవలనను, దిరస్క రించుటవలనను బోదు ఈ ప్రశ్న మానవత్వమునకు సహజమైన లక్షణము బుద్ధుఁడు దీనికి నిశ్చయమైనసమాధాన మీయనందున, భిన్నశాఖలవారు, భిన్నసిద్ధాంతములను గల్పించుకొనిరి కొందరు నిర్వాణము శూన్యత యనిరి బిషప్బిగెండిట్లు చెప్పినాడు "ఒకఅర్థ రహితమైన అవివేకమువలన, నైతికానుష్ఠాన జీవితమునకు ఫలము పూర్ణనాశనమని చెప్పినారు " రైసు డేవిడ్సు సతి, బౌద్ధనిర్వాణమనగా

---

౧ ఉదానవికాయము ౨ అ ౬ ఇలపృత్తకము ౪౩—౧౩ మిళింద ౫

నాశనమని చెప్పినది ఓల్డెన్ బెర్గు భావము నిట్టిదే[1] డాల్కే యిట్లే తఱచుగాఁ బల్కెను ఒకచోట నాతఁడిట్లు చెప్పెను 'దుఃఖవిముక్తి యనఁగా శూన్యభావముగా నొక్క బౌద్ధమతమే చెప్పెను అన్యులు దానికే ఆనంద భావము నాచ్ఛాదించిరి[2] వీరి ననుసరించి నిర్వాణ మనఁగా శూన్యరూపమైన నిశ కాంతి లేని అంధకారము బుద్ధుని భావమిట్లు పాక్షికముగా నన్వయించుట కిది మొదటిసారి కాదు ముక్తావస్థ భావాతీతమని ప్రకటించిన పెనుక బుద్ధుఁడే, ఇట్లుపదేశించుటవలన, సన్న్యాసముగా, నిరాధారముగాఁ గొందరిట్లు దూషించిరి, శ్రమణుఁడైన గౌతముఁ డొక నాస్తికుఁడు నిజమైన ఆత్మస్వరూపమే మరణించును, నశించునని బోధించి నాఁడనిరి నన్ను నేను కానివానిగను, నాది కాని సిద్ధాంతము గాదనియు వీరి నిరసనము[3]' కొందరు బౌద్ధనిర్వాణ మత్యంత సుఖప్రదమైనదనియు నందుచే బుద్ధుడు సుఖతత్త్వము నుపదేశించెననియుఁ జెప్పుట విచిత్రమైనది బుద్ధుని వాక్యముల ననుసరించి రెండు భిన్న సిద్ధాంతములఁ గల్పించుకొనిరి నిర్వాణమనగాఁ బూర్ణస్థితి యనియు నది యనిర్వచనీయమైనకారణముచే దానిని గూర్చి వ్యతిరేకభావములచే వర్ణింపఁబచ్చుననియు, యందలి మహత్తరసిద్ధి, అనుకూల భావములచే సూచింపనగు ననియుఁ గాని యీ వర్ణనములన్నియు ననిర్వచనీయస్థితిని నిర్వచించు యత్నములే యనియు బుద్ధుఁడు విశ్వసించె నని చెప్పవచ్చును

౧౪

దైవతత్త్వము

బుద్ధుని యుగములో వ్యవహారమునందున్న మతము నందలి ముఖ్యభావము, మనుజులకు దేవతలకు మధ్యమందేర్పడియున్న వర్తకతుల్యసంబంధము ఉపనిషత్తులు ప్రదర్శించిన బ్రహ్మభావము మహోన్నతమైనదైనను, బహుదేవతారాధనము, గ్రహమండలములను పంచభూతములను, వృక్షములను, జంతువులను, పర్వతములను

౧ చూడు బుద్ధుడు పుట ౨౩ ౨ బౌద్ధవ్యాసములు పుట ౪౮
౩ మజ్ఝిమనికాయము ౨౨

సదులను బూజించు పద్ధతి యంగీకరింపఁబడెను నిరంకుశభావ స్వైరవిహారము లోకములోని నానారూపములకు దైవత్వమంటఁగట్టి, అది చాలక విచిత్ర వికృతాకారములుగల నూత్న రూపములను గల్పించెను విజ్ఞాన ప్రపంచమున నీ దేవతల పదవి నుపనిషత్తులు దిగఁద్రొక్కినను, నిత్య జీవితాభ్యాస రంగమున నీ దేవతల ప్రభావము మామూలు గానే సాగిపోవుచున్నది సృష్టికర్తలు, నిర్వాహకులు, మనుష్యుల శుభాశుభములకుఁ గారకులు దేవతలే యని ప్రచారములు సాగించువారు లేకపోలేదు దేవతలవలని భయము, మఱి జన్మములో రాఁబోవు శిక్షవలని వెఱపు, స్తోత్రపారవశ్యమే నా దేవతల సదభిప్రాయము నార్జింపవచ్చుననెడి భావముతోఁ గూడిన హీనసత్వమును బానిసతనముగా మార్చిన దుఃస్థితి, యివన్నియుఁ దొలఁగవలెనన్నచో, దేవతాభావ నిర్మూలన మొక్కటే మార్గమని బుద్ధుఁడు నిశ్చయించెను సృష్టికిఁ బ్రథమ కారణ మేమి యను చర్చ నైతికాభ్యుదయమున కుపకరింపదు, అట్టి చర్చ నిష్ప్రయోజకమును, బాధ్యతారాహిత్యమునకును మార్గమును జూపును దేవుఁడున్నచో నాతఁడు లోకమున జరుగు మంచికిఁ జెడ్డకు నన్నిటికిఁ గర్త కావలెను, అప్పుడు మానవునకుఁ గర్తృత్వము లేదు దేవుఁడు లోకములోని దౌర్జన్యమును నిరసించి, దోషమునకుఁ దాను గర్తను గానన్నచో నాతఁడు సర్వశక్తినిధి కాఁజాలఁడు దేవుఁడు మన దోషములను మన్నింపఁగోరుదుము౧ దైవప్రసాదము సర్వసమర్థమైనచో నొక క్షణములో నొకని యోగిగానో నేరస్థునిగానో చేయఁగల దైనచో ధర్మజీవనము, పరిశుద్ధశీలనిర్మాణములయెడ మన మౌదాసీన్యము వహింతుము సత్ప్రవర్తనాభ్యాసము వ్యర్థశ్రమ యగును ధర్మాధర్మఫలితములు స్వర్గనరకములగుట కేవల తాటస్థ్యము లగును దోషపరివర్తనము నరకము నిచ్చుచో నరక మెచటనో యెప్పుడో అటస్థించునది, ఇహలోక సుఖ మెర చేత నున్నదని ప్రజ లూహింతురు ఈ భావములను నిర్మూలించి ధర్మము, సుఖము, అధర్మము, దుఃఖము నవినాభావసంబంధములు గలవని బుద్ధుఁడు వక్కాణింపవలసియున్నది ౨ భిన్నభావవిహార కల్పనములతోఁగూడిన తత్త్వజిజ్ఞా

---

౧ దేవుఁడ నన్ను క్షమింపుము అని ఏడి యాచింప (హీనీ)

౨ అంగుత్తరనికాయము ౬ ౧

సయు, దేవతలపైఁ దమ భారమును ఒడవేసి, స్వయంకృషిపై నాధార పడు ధైర్యసంపదను విడనాడు మూర్ఖాచరణపద్ధతియుంజూచి, బుద్ధుఁడు లని యుపదేశము నీ లోకవిషయములను గూర్చియే చేసిన చాలు నని పలికెను వివక్షితాన్వితమైన దృష్టి కిరణపాతమునందు దేవుఁడు గోచరింపఁడు ప్రకృతిరూపములను సహజవిధానముచే నర్థము చేసి కొనినచో మతమౌఢ్యములు సత్యము లను భ్రాంతి నశించును ఒక నగుణదై వముండెననుట విచక్షణ భావమునకు విరుద్ధము అను గ్రహము పంపాదము, నిర్హేతుక కటాక్షము మొన్నగు భావములను కర్మసిద్ధాంతము అంగీకరింపఁ జాలదు ఈ కర్మసిద్ధాంతము నెదుట, దేవుని అమోఘ శాసనాధిపత్యము నిలువఁజాలదు కర్మనియతి నిర్ణయింపకుండ, నొక శిరోజమును శిరమునుండి జారదు, ఒక శిలయుఁ బైనుండి పడదు ప్రకృతిలో జరుగు విషయములను మార్పు చేయు లేని దేవుఁడు దేవుఁ డెట్లగును? మఱియు దేవుఁడు దయా సింధువనుటయు లోకమున హృదయ విదారకములైన సందర్భములున్న వనుటయుఁ బొసఁగదు లోకమునన్ను దుఃఖ మొసెకుఁ గర్మయే కారణము కాఁగలదు సర్వజీవ రాసులలో ననఁగా దేవతలు, రాక్షసులు, నరకవాసులు, పశువులు, మనుజులు మున్నగు వానితో నిండియుండిన ప్రపంచమునకుఁ గర్మసిద్ధాంతమే సరియగు నర్థమును జెప్పఁగలదు తర్కక తీతమైనది లేదు ఇంద్రవరుణాది దేవతలున్నారని బుద్ధుఁడంగీకరించినను, గర్మసిద్ధాంతమునకు వీ రవ సరము లేదు వీరైనను, జన్మపరంపరాత్మకమైన కర్మసూత్రబద్ధులైన కారణముచే, నైతికధర్మశాసనము నే విధముగా మార్చుటకు నశక్తులు ౧ మని జీవకారణుఁడైన దేవుఁడొకఁడు లేఁడు స్వకర్మవశుఁడై మానవుఁడు జన్మించును ఎవరి కుమారుఁడై పుట్టవలెనో కర్మయే నిర్ణయించును "నా కర్మయే నా ధనము నా పౌరసత్వము నన్ను ముందుకుఁ గొనిపోవు శక్తి నేను ఎందు జాతి రూపము నాకు గతి సృష్టి కర్తయైన యీశ్వరుఁడొకఁడున్నాఁడను పూర్వాచారవరుల విశ్వాసమును, వస్తువులలో సహజమైయున్న శక్తిచేతనే ప్రపంచ ముదయించి, నడచు చున్నదను స్వభావవాదమునుగూడ బౌద్ధులు నిరసింతురు ప్రపంచ

౧ చూడు బుద్ధవంభాషణములు ౧౪ ౧౨ పుటలు ౨౦౦ ౩౦౨

నానాత్వమునకుఁ గారణము కర్మలే ౧ నిర్ణయాధికారముగలవే కర్మ ఫలములు కర్మలే తమ ఫలముల కవసరమగురీతిని లోకమును నిర్మించు చుండును ఒకవ్యక్తి, సూర్యుడై జన్మింపవలసి యున్నచో, వాఁ డట్లు పుట్టుటయేకాక, వానికి వలయు నిలయము, దివ్యభవనము, వేగముగల రథము మున్నగునవి యాతని కర్మఫలనిర్ణయాధికారముచే సమ కూరును ౨ ఇదే విధముగా సృష్ట్యారంభమునందుఁగూడఁ బూర్వసృష్టి లోని వ్యక్తులకర్మముల ననుసరించి, పునస్సృష్టిలోని జను లెట్టి ఫలితముల నందవలెనో తదను గుణమైన లోకము సృష్టినొందెను సర్వజీవుల కర్మ ఫలిత రూపమైనదే యీ ప్రస్తుత లోకము

దేవుని అస్తిత్వమును గూర్చిన సంప్రదాయ వాదములను పూర్వ బౌద్ధులు ఖండించిరి ఒక గడియారము గడియారము చేయువాఁ డున్నాఁడని యెట్లు సూచించునో, యట్లే జగము దేవుఁడున్నాఁడని సూచించునని చెప్పు తర్కమును బౌద్ధు లంగీకరింపరు మనకు జీవ రూపమైన యొక కారణ మవసరము లేదు బీజము వృక్షముగా మారు నట్లే ఒక దేవునితో నిమిత్తము లేకుండ సృష్టి ఒరుగవచ్చును వస్తువులు, నాలోచనములు, సుఖదుఃఖాత్మకములైన వేదనములెట్టివో, యట్లే కర్మల మూలమున ఒనించినవే గ్రుడ్డునుండి కోడి, కోడినుండి గ్రుడ్డును పరం పరగానే యితర సాహాయ్యము లేకుండ నెట్లుదయించుచుండెనో, అట్లే, కర్మబద్ధమైన జీవసంసారమొక తిరుగుచున్న చక్రమువంటిది ఆ చక్ర సంచలనశక్తి చక్రములోనే యున్నది నేత్రశోత్రములు, శరీర జీవములు, ప్రపంచముతో సాంగత్యముచే వేదన, కాంక్షా ప్రవృత్తుల నుదయింపఁజేయుచున్నవి, వీని ఫలితములుగాఁ దిరిగి నేత్రశ్రోత్రాది సృష్టి యగుచున్నది ఇదియే శాశ్వతమైన ధర్మచక్రప్రవర్తనము దాని గమనమును మనము మార్పు చేయఁజాలము, బుద్ధుఁడు విశేష ముగా దేశికుఁడుగాని, రక్షకుఁడుగాఁడు, ఆతఁడు సత్యమును దర్శించు టకు మనకు మార్గమును జూపినాఁడు సంసారమునకుఁ బ్రథమకారణుఁ డైన యొక సృష్టికర్త నాతఁడూహింపఁడు సంసార ప్రవాహమునకుఁ

౧ కర్మజమ్ వైచిత్ర్యమ్ అభిధర్మకోశము ౪ అ ౧

౨ అధి పతిఫలము

గారణము సంసారములోనే యున్నది సృష్టికర్త కారణము సృష్టి యాతని కార్యము అను వాదము నిస్సారమైనది వస్తువు లెట్లు పనిచేయుచున్నవో తెలియుటకు, వస్తువులను దాటి వేఱొకచోటికిఁ బోనవసరము లేదు కార్యమునకుఁ గారణము పూర్వమైనదని చెప్పు వాదము నిలుపక పోయినను మానవుని కింతకంటె నూహించు నవకాశము లేదు. నిష్కారణమైన ప్రథమకారణము స్వవిరుద్ధభావము కారణకార్యపరంపర లనాద్యనంతములై జరుగుచున్నవనుకొన్నచో మొదటి కారణ సమస్యయే పోవును అదేవిధముగాఁ గర్త లేని సృష్టి యెట్లుండు ననువాదమును వ్యర్థవాదమే లోకములోని దోషములకు కర్తయే కారకుఁడు గావలసి యుండును అట్టి కర్త జీవులను బాధించుటకు సృష్టిని, కుయుక్తి చాకచక్యముతోఁ గల్పించియుండవలెను సృష్టియందలి దుఃఖపరంపరకంటె సత్యమైన దేదియు లేదు పరిపూర్ణుఁడైన యీశ్వరుఁ డిట్టి అపరిపూర్ణ జగత్తును సృజించియుండఁడు అందుచే నొక దయాసముద్రుఁడైన దేవుఁడు కాని, యాతని లీల కాని జగత్కారణము కాదు నిష్కరుణగాఁ బనిచేయు నొక సూత్రనియతియే సర్వసృష్టిజాలమును నడపుచున్నది స్పైనోజా వలెనే బుద్ధుఁడును ప్రపంచము మంచిది కాదు చెడ్డది కాదు కృపాహీనమైనదియుఁ గాదు, అవివేకమునుగాదు, పూర్ణమైనది గాదు సౌందర్యనిలయమును గాదని నిర్ణయించును మనుజుని మానవత్వ సహజధోరణిచే లోకమంతయు నొక మానవత్వలక్షణముగల శక్తివలన నడచుచున్నదని తలంపఁజేయుచున్నది ప్రకృతి, విజాతీయ సూత్రముల ననుసరింపదు ప్రకృతిలో నవసరనియతియే యున్నది ౧

౧ ఈవిషయమై బుద్ధుఁ డనాథపిండికునితో సంభాషణము నీ దిగువరీతిగాఁ జర్చించెను ప్రపంచ మీశ్వరునిచే సృజింపఁబడినచో లోకముగాఁ బరివర్తనము గాని నాశనముగాని యుండరాదు అన్నియు నాతని నుండియే జనించును గాన దుఃఖములు ప్రమాదములు నుండరాదు ఏవస్తువుల నాతఁడే చేసెను గాన మంచిచెడుగు లను భేదము నుండఁగూడదు విజ్ఞానవంతుల సుఖదుఃఖములు రాగద్వేషములును జనించుచున్నవి కావున వీనికర్త యీశ్వరుఁడైనచో నీశ్వరునకును సుఖదుఃఖములు రాగద్వేషములు నుండవలెను ఇవి యీశ్వరునియం దున్నచో నాతఁడు పరిపూర్ణుఁ డెట్లగును? ఈశ్వరుఁడే సర్వకర్తయై సర్వజీవులాతనికి దాసులవలె చూపుచో ధర్మానుష్ఠానమున కవకాశ మెక్కడున్నది? సత్కర్మయు దుష్కర్మయు నొకటె

౧౮

కర్మసిద్ధాంతము—అందలిభాగములు

యింత్రిమువలెఁ దిరుగుచున్న సంసారచక్రమునుండి విము ల్పడుటకై మానవుఁడు తీవ్రముగా వాంఛించును సంసార స్వభావము ననుసరించి, యిట్టి నిరాశాతత్త్వ ముదయించక అప్పుడు మానవుని ఆత్మాభ్యున్నతికి సాయపడురీతి నీ సంసార కల్పనము దేవుని సంకల్ప మని ఉపనిషత్తు లుగ్గడించిన విధమున, బౌద్ధమతము చెప్పుటకు వీలులేదు, ఏలనఁ దార్కికముగా నొక నిత్యమైన పరమతత్త్వమును

యగుసు ఏలాగ ఎన్నియో నాఁటగే చేయించును దేవుఁడు నట్టి కర్మలను జేయువాఁడే యగును కష్టదుఃఖముల కింకొక కారణమున్నచో దేవుఁడు కారణము గాని దింకొకట యున్నదన్నమాట అయినచో నంటయు నింకొక కారణముఎనసే జను చెసని యేల చెప్పరాదు? ఈశ్వరుఁడే కర్తయైనచో నాఁడా యుద్దేశ ముండిమో లేకుండునో పనిచేయును అట్లు కొక యుద్దేశమున్నచో తఁ పరిపూర్ణుఁడు గా ఏలన యుద్దేశ మొక లేని దానఁగోరి దానిలోఁ దృప్తిఁ గొందఁజూచును ఆతఁ డుద్దేశ మలేని వాఁడైనచో నాతఁ డున్మాదియై ను లేక స్తన్యముచే జీవించు శిశువైనను గావలయును ఈశ్వరుఁడే కర్తయైనచో భక్తి గరిటలై యాతని ధ్యానింప వలెనే కాని తమ కవసరము వచ్చునప్పుడే ప్రతి వేళ వానికి మొఱపెట్టు కొందురు? అనేక దేవ ల నేల ప్రార్థింతురు ఈ విధముగా నీశ్వరా స్తిత్వ మసమంజసమని ఋజువు చేయఁబడినది న్యవిరుద్ధభావములన్నియు నట్లె పరిహరింపఁదగి వ (అ. ఘోషుని బుద్ధచరితము) ఆస్తికులు చెప్పి నట్లు, దేవుఁ గ్రహించుటకు శక్యము కా ంటటి గొప్పవాఁడై చో వాని గుణములు నట్లే మం ధా ముల క తెము గావలెను అందుచే నాతని పై చెప్పఁగిన వాలము స్పష్టకర్తృత్వ మను గుణమెనియు గ్రహింపఁ జాలము (బోధిచర్యావతారము) నగ మీశ రుల కార్యము గానిచో కి రి భూతముల వెనుక పూర్ణమై అవస్థాతీతమై ఆత్మాతీతమైయున్న పరమాత్మ ప్రదర్శన ం కారాదు? అనాథపిండికునితో బుద్ధుఁడనెను పరమాత్మ య గా లోకవస్తువులతో నెట్టి సంబంధమును లేనిదైనచో దానిని ఏ యి హేతువాదశాస్త్రముచే నెఱుఁగఁజాలము అను సంబంధము లేని వస్తువుపు మం మె ట్లెఱుఁగఁ లము? అది యున్నదను టెట్లు? ప్రపంచ మంతయు సంబంధబంధురమని మన మెఱుఁగుదుము సంబంధశూన్యమైన

బౌద్ధమత మంగీకరింపదు బౌద్ధుల కర్మసిద్ధాంతము, మనకుఁ జేసిన యుపదేశ మొకటే సృష్టివెనుక నొక మహోద్దేశము కాని, యొందొక పరమలక్ష్యము గాని లేదు కాని కర్మనియతియే నిజమైనదని చెప్పుటయు సృష్టివెనుక నొక పరమసత్య మున్నదని వచించుటయు, నొకే భావము యొక్క ద్వివిధరూపములు కర్మ ననుసరించి సృష్టిలో వైచిత్ర్యము ఉండుట కవకాశము లేదు గాని, సృష్టిలో నిత్యమై పనిచేయుచున్న యొక ఆత్మతత్త్వ మున్నదని చెప్పినచో నది కర్మసిద్ధాంతమునకు వ్యతిరేకము కాఁజాలదు సర్వత్రి, సర్వస్వరూపమై యుండక, తన చంచలవిలాసములచే నప్పుడప్పు డచ్చటచ్చట గోచరించు దేవుని

దేదియును లేదు యుందుండదు దేనిపై నాధారపడక దేనికి సంబంధింపక యున్నది పరస్పరసంబంధములుగల వస్తుజాలముల నెట్లుదయింపఁ జేయును పరమాత్మ యేకమా? అనేకమా? అది యేకమైనచో భిన్నకారణములచే జనించిన భిన్నవస్తువులు దానినుండి యెట్లుత్పన్నము లైనవి? పరమాత్మ అనేకములైనచో వాని పరస్పరసంబంధ మెట్టిది? పరమాత్మ సర్వవ్యాపమై సర్వమును నిండియున్నచో నది ద్రవ్యములను జేయలేదు ఏలన వానిని జేయుట కింకొక చోటియును లేదు పరమాత్మ నిర్గుణమైనచో నది సృజించిన వస్తువులు నిర్గుణములే కావలయును కాని సర్వవస్తువులు గుణములను గలిగి యున్నవి అందుచేఁ బరమాత్మ కారణము కాఁజాలదు పరమాత్మ గుణములకు వేరైనచో గుణగణములతో నిండిన వస్తువులలో నది యెట్లుండఁగలదు పరమాత్మ మార్పులేనిదైనచో నన్ని వస్తువులు మార్పులేనివే కావలెను కార్యము కారణస్వరూపమై యుండవలెను కాని లోకద్రవ్యములన్నియు మారి నశించుచున్నవి పరమాత్మ మార్పులేని దెట్లు కాఁగలదు? మఱియు, పరమాత్మ సర్వవ్యాపమైనచో సర్వస్వరూపము కాబట్టి మోక్షయత్న మెందుల కవసరము అప్పుడు మనము పరమాత్మలమే కనుక పరమాత్మ కల్పించిన దుఃఖముల నోర్పుతో ననుభవించుచు నుండవలెననదే (అశ్వఘోషుని బుద్ధచరితము) న్యాయ వైశేషికాస్తిక్యముగూర్చి అనంతర బౌద్ధమత మొసఁగిన వాదమును యస్ యస్ యస్ యస్ ఇచ్చియున్నది (౧) తర్కరీతిని దేవుని అస్తిత్వమును మనము నిరూపింపఁజాలము (౨) దేవుఁడు లోకాధిపతి యైనచో మానవుల నాతఁ డధర్మ కార్యములఁజేయునట్లు ప్రోత్సహించు చున్నాఁడు (౩) మతప్రమాణగ్రంథముల కాతఁడే కర్తయైనచో బరస్పర విరుద్ధభావముల నాతఁ డెట్లు ప్రకటించెను? (౪) అతఁడు ధర్మపరుల ప్రతి

భావమును నిరసించుటకే కర్మసిద్ధాంత మువయోగించును ఊహల తోడను భావములతోడను బనిచేయు బుద్ధి గుణరూపములు గల లోక మును గొన్ని భావములుగాఁ గల్పనము చేసికొనును విజ్ఞానము ఖైన జీవితముతో సంబంధము లేని యిట్టి బ్రహ్మపదార్థమును గూర్చిన భావము లుపనిషత్తులందు నచ్చటచ్చటఁ గలవు అనంతమైన బ్రహ్మము వాఙ్మనముల కతీతము సత్యమునుగూర్చిన యిట్టి అతీతభావము, అనిర్వచనీయము, ౧ ఆత్మరహితము ౨ ఆధారశూన్యము ౩ నైనఁ గావచ్చును లేదా శుద్ధశూన్యమనియైనఁ జెప్పవచ్చును, ఏలన దానికి జీవితముతో సంబంధము లేదు బుద్ధుఁడట్టి బ్రహ్మపదార్థము తత్త్వజ్ఞుని మానసికకల్పన మనెను, ౪, తత్త్వచింతలోఁబడి, నీతిదూరులగుచున్న ప్రజలకిట్టి భావప్రకటన మవసరమని బుద్ధుఁడు తలఁచెను అథమము, పరబ్రహ్మాస్తిత్వము ఋజువు చేయుటకు వీలులేనిదైనకారణమున, దాని అస్తిత్వ నాస్తిత్వ నిర్ణయమును, జేయుటకు మన కధికారము లేదు మన జ్ఞానాతీతవిషయమును గూర్చి మన మే నిర్ణయమును చేయు కుండుటే వివేకమని బుద్ధుఁ డభిప్రాయపడెను విజ్ఞానము పరిమితసత్య మైనచో, దైవమును గూర్చిన మన విజ్ఞానము నట్టిదే అందుచేఁ

నిధియైనచో నాతఁడు పరిపూర్ణుఁడు గాఁడు (౫) సృష్టిచేయుటలో నాతని కేదైన కాంక్ష స్వార్థము నున్నవా? ఉన్నచో నాతఁడు పరిపూర్ణుఁడే లేనిచో సృష్టి నేల పనిలేక చేసినాఁడు? నిరర్థకకార్య మాతఁడు చేయునా? అతని కార్య మొక విలాసమైనచో నాతఁ డొక బాధ్యత లేని బాలుఁడగును (౬) దేవుఁడు మానవుని నిస్సహాయునకుఁ గారణము ఎలన దేవుని ప్రచోదన యుచే మనుజులు స్వర్గనరకములకుఁ బోవుచున్నారు (౭) దేవుని విలాసము కొఱకు మనుజులు దురంతక్రౌర్యాగ్నిఁ గ్రాగుచున్నారని చెప్పుటలో నేమి స్వారస్యమున్నది? (౮) దేవుఁడు వరదాన సమర్థుఁడైనచో నాతఁడు వానిని దుష్టులకుఁ గ్రూరులకు నీయవచ్చును సత్పురుషులను నరకమునఁ ద్రోయవచ్చును (౯) వారు చేసిన కర్మల ననుసరించి ఫలితము నాతఁ డిచ్చుచో నందరు వానితో సమానులే యగుదురు వరప్రదానశక్తి లేనిచో సర్వాధిపతి నాను మెట్లు సార్థకము కాఁగలదు? (౪౮ ౨౩ ౩౮) ఇచట నుదహరించిన మూఁడుగ్రంథములు ననంతర బౌద్ధములకుఁ జెందినవి ౧ అనిర్దేశ్యము ౨ అనాఖ్యము ౩ అనిలయనము ౪ బ్రహ్మజాల సుత్తము ౧౫ ౨౬

...ఒక్షమైన ...శ్రహ్మ విచారణమును మాని, ప్రత్యక్షమైన లోకమును ... ప్రాణము నిర్ణయించుటకుఁ బూనుకొనుట సమంజసము ...రిణామి ...శ్రమము సనకుఁ బ్రత్యక్షము అనాద్యనంతము నిస్తట ... నానాంగాకల్పితమైన మహాసాగరము వంటి యీ జగద్వస్తు ... కారణకార్యసంబంధవశముచే నిత్యపరిణామమై యున్న ... నిత్యపరిణామవృత్తిగల యొక సృష్టికర్త దీనికిఁ ...రణమై నడిపించుచున్నాఁడని తలపోయ నవసరము లేదనియు బుద్ధుఁడు నిశ్చయించినాఁడు కాని బుద్ధుని యీ సిద్ధాంత మర్థవంత ...గుట కుపనిషత్తులు స్పష్టముగాఁ బ్రకటించిన పరమసత్వదార్థస్థితిని ...రించు టసరము ఉపనిషత్ప్రకటనమును బుద్ధుఁడెచ్చటను కాదనియుండలేదు ఉపనిషన్మత బౌద్ధమతములు రెండును, ...నావజీవితము శాంతిలేనిదనియు, నైశల్య దుఃఖ దూషితమనియుఁ జెప్పయున్నవి కాని జీవితములో దుఃఖమొక్కటే సత్యము గాదు ...విపమును ప్రక్కనైచు నీ దోషములు దుఃఖములు, నిర్దుష్టము, ... ఖరవాతము నైనదానిని సూచించును ఇవి మానవునందు నిద్రాణమై ... ఆత్మశక్తిని మెల్కొల్పి తద్వికాసముచే విజయము సాధింపు ...ని ...హించుచున్నవి రూపములలో నైరుద్ధ్యము, జగమాత్మ ...మని చెప్పుచున్నది పాపరూపములైన కామములను నిర్మూలించి, ఆత్మానందమును బొందవలెనని బుద్ధుని యుపదేశము క్షుద్రకామములే ...సత్యములనియు, జగత్కేంద్రము నిర్హేతుక చలన సంభ్రమణ మనియుఁ జెప్పుట సత్యదూరము సహిష్ణుతాశక్తియే ఆత్మసౌర మనియు, సాహసమే సత్యశక్తిరూపమనియు బుద్ధుఁ డుపదేశించినాఁడు దైవ... ...లోని యేకైకాంశమును దీసికొని మనము నిర్ణయించుట న్యాయమైనచో లోకమిప్పుడు నిరీశ్వరలోకమని చెప్ప వీలగును పూర్ణజగత్పరిశీలనము, ప్రకృతి ప్రగతిస్వనము వెనుక, నిత్యమై పరిపూర్ణమై యొక సత్పదార్థమున్నదనియు, నీ పరిణామ పరంపర

...మౌనమునే ...బ్రహ్మ ...లుపుటవిని వాక్యమై బౌద్ధ ... రూపమనియు ... పైన బ్రహ్మశబ్దమును మిత్ర శబ్దభావముచే నైనను ...దిలవాదించి యుండలేదు ...బ్రహ్మ నుదాహరించిరి (ఓల్డెన్ బర్గ్ బుద్ధుఁ)

అన్నియు నా యాత్మ శక్తి స్పందనములే యనియుఁ దెలుపును ఇట్టి భావము నంగీకరింపనిచో లోక ముద్దేశ శూన్యమైన యొక యెడారి యగును ప్రపంచ గమనము, క్రమమైతికాత్మ వికాసమును గాంచుచున్న దను లక్ష్యము నిరర్థకమగును ప్రపంచ ముద్దేశ శూన్యమైన నిర్హేతుక ప్రదర్శన మను భావమును బుద్ధుఁ డంగీకరింపఁడు లక్ష్యము, గమ్యము లేని కేవల పరిణామదశాపరంపర అర్థరహిత పెద్దాటోపము ప్రపంచము గాదు అట్టి భావము సర్వతత్త్వలక్ష్యవినాశమే యగును పరిణామదశల కొక లక్ష్యమున్నదని బుద్ధుఁ డెఱుఁగును మార్పులకు లోనగుచున్న దృశ్యముల వెనుక నొక నిత్యసత్య మున్నది, దాని నే పేరఁబిలిచినను నిబ్బందిలేదు అది కర్మ యనుఁడు, ధర్మ మనుఁడు, దాని సత్యమునకు భంగము వాటిల్లదు దీని శాసనము నతిక్రమించు వేఱు శాసనము లేదు వెనుక నిగూఢమై యొక నిత్యవస్తు తత్త్వమున్నదని యంగీకరింపకున్న యెడలఁ బరిణామప్రదర్శన మొక యింద్రజాల ప్రదర్శనమే యగును కర్మశిక్షణము చిత్తశుద్ధి నిచ్చి దోషనిర్మూలన మొనర్చునది కర్మసూత్రప్రవర్తనము, ఆత్మవికాసమునకుఁ గాంతి నిచ్చునది మానవుఁడాత్మ వికాసమున కనుగుణముగాఁ దన జీవన నియమములను గల్పించుకొనవలెను సర్వకాలములయందు ధర్మశాసనమే లోకమును బాలించును ఈశ్వరాస్తిత్వమును బుద్ధుఁడు సూచింపకున్నను నీశ్వరధర్మము నాతఁడు గుర్తించెను కర్మసూత్రము కేవల నిర్మానసిక శక్తి యని బుద్ధుఁడు చెప్పలేదు అణుసమూహములను గల్పించి వాని సమ్మేళనముచే విశ్వవస్తుజాలమును బ్రదర్శించు నా శక్తి కేవల జడశక్తి కాఁజాలదు ప్రపంచపరివర్తనమునకుఁ గారణమై, నిత్యమై, స్వయంపోషకమైన అనంతశక్తి, లేదని బుద్ధుఁడు చెప్పిన వాక్య మొక్కటియును లేదు ప్రపంచపరిశీలనము వలన నొక విశ్వ ధర్మమున్నదనియే మనము చెప్పగలిగిన సత్యమైనను అనిత్యమైన జగత్పరిణామ విధాన మొక్క నిత్యమైన ధర్మమునకు నిలయమైన బ్రహ్మపదార్థ మున్నదని సూచించుటకుఁ జాలును ఈ ధర్మము పరమధర్మస్వరూపుఁడైన యొక దివ్యపురుషుని మనస్సులో నుదయించినదే యని గ్రహింపవచ్చును

లోకధర్మ క్రిమమునఁ జవలచిత్తుఁడై, నిర్హేతుకముగా జోక్యము కల్పించుకొను దేవుఁడున్నాఁడను దైవతత్త్వమును కర్మసూత్రము నిషేధించును అట్టి జోక్యము, దేవుని కనర్హమైన కృత్యము అట్టి దైవము నందు విశ్వాసము, చంటిబిడ్డలకు, నిరక్షరకుక్షులకు నుండవచ్చును లోకధర్మవిరుద్ధ ప్రవర్తనశీలుఁడగు దేవుని యస్తిత్వమును నిరసించుట, పరిపూర్ణుఁడగు దేవుఁడు లేఁడని చెప్పుట కాఁజాలదు ధర్మక్రిమము ప్రకృతి క్రిమగానునము, దైవత్వవిరుద్ధములు గావు జగత్కారణము పోషకమునైన పరమాత్మస్థితి స్వరూపము మన జ్ఞానమున కతీతమై నంతమాత్రిమున, మనము నాస్తికవాదము ప్రకటింప నవసరము లేదు అమోఘమైన ధర్మసూత్రిమును బుద్ధుఁడంగీకరించినాఁడు అట్టి ధర్మమూర్తియైన పరమాత్మ నాతఁడు గుర్తింపవలసియున్నను, మౌనము వహించినాఁడు భావిదశలో నేదియు హేతువిరుద్ధముగాఁ దటస్థింప దను మన విశ్వాసము రాఁబోవు దశాపరంపరలు నిష్కాంటములై' విలయహేతువులు కాఁజాల వను మన నమ్మకము, లోకప్రివర్తన మొక పరిపూర్ణజ్ఞానమూర్తి యధీనమైయున్న దను నిశ్చయజ్ఞానము వలననే నిలఁబడఁగలవు దేవుని క్రోధమునెడ నీచమైనభయము, నాతని కటాక్షముచే దన స్వార్థమును బెంపొందించుకొను భక్తి మున్నగు క్షుద్రిభావములతోఁ గూడిన జనసామాన్యమతమును బుద్ధుఁడు నిర్మూలించి ధర్మము తప్పక రక్షించునను భావము నిచ్చి, స్వచ్ఛమత సారము నాతఁడు బోధించెనని, బౌద్ధమతము నెడ విముఖభావములు గలవారుగూడఁ జెప్ప కొనవచ్చును ప్రిపంచము జీవరహితమైన జడ పదార్థసముచ్చయము కాదనియు, సజీవమైన ధర్మకాయమనియు బుద్ధుఁడు నిర్ణయించెను చరాచరప్రికృతి నిర్మాణసూత్రిమే ధర్మ మని యాతని నిర్వచనము ప్రికృతిలోని ప్రితినిమిత్తము, లోపలఁబనిచేయు చున్న జీవస్పందనమే జగదాధారభూతమైన విశ్వజీవతత్త్వమునెడ సంశయభావము, నిష్కామ ప్రివర్తనమున కుచ్ఛేదకము ఇట్టి విరుద్ధ భావమును బుద్ధుఁడుపదేశించె నని మనము చెప్పకొనఁజాలము

౧౮

అనుష్ఠానమతము

మానవుని నైజమతస్వభావ మొక దేవుని కోరును బుద్ధుఁ డెంత జాగరూకతతో నుపదేశించినను, దైనికమత వ్యవహారములలో నాతనినే దేవుఁడని బౌద్ధు లారాధించిరి "ప్రభూ, తమకంటె నెక్కువ జ్ఞానమూర్తి ఘనతరుఁడునైన వాఁ డెవఁడు? గతములోఁ గాని, ముందుఁ గాని యుండఁడనియు సామాన్య సన్న్యాసి కాని, బ్రహ్మ కాని, తమకుఁ జాలఁడనియు నా విశ్వాస"మని సారిపుత్తుఁడు ఎలికినప్పుడు బుద్ధుఁ డిట్లు బదులు చెప్పెను "నీ మాటలు ధైర్యము నుత్కృష్టభావమును గలవి నీ వొక తన్మయావస్థలో గీతము నాలపించితివి గతములో నున్న బుద్ధు లందర నెఱిఁగియుంటివి కాఁబోలును?" "ఎఱుఁగను ప్రభూ," "నీవు నన్నైనఁ బూర్తిగా నెఱుఁగుదువు, నావర్తనము, శీలము, నా మనస్సు, జ్ఞానము, జీవితము, మోక్షము నెఱుఁగుదువు" "ఎఱుఁగను స్వామీ" భూత భావి బుద్ధుల నెఱుగవని నీవు గ్రహించితివి అయిన నేల నీ కట్టి సాహసవాక్యములు పల్కితివి?"౧ కాని మానవస్వభావము నణఁచివేయుట యెవ్వరితరము లోకచక్షుంపును లోకాదర్శప్రాయుఁడును, పరిపూర్ణతత్త్వమార్గదర్శియుఁ దాన క జ్ఞాని మాత్రుఁడ ననియుఁ దానుగాంచిన మార్గము నితరులకు బోధించిన వాఁడననియు నాతఁడే చెప్పుకొనినవాఁడునైన బుద్ధుఁ డొక్కఁడే శరణ్యుఁడని, ప్రజాసామాన్య మాతఁడే దేవుడని పూజించిరి ౨

జనసామాన్యుల మతభావముల నంగీకరించి, బ్రహ్మేంద్రాది దేవతలు, లోకాంతరములు బుద్ధుఁడు గలవని చెప్పెను ౩ దేవతలనుగూడ మర్త్యుల నొనర్చెను ప్రపంచప్రథమకారణమును, కర్మనియామకుఁడైన

౧ మహాపరినిర్వాణసుత్తము ౨ పోల్చు ఓ బ్రాహ్మణుఁడా అజ్ఞానమను గ్రుడ్డులో బంధితులై యలమటించుచున్న జీవుల యా గ్రుడ్డును జిటుకఁగొట్టి సర్వోత్కృష్టమానవ సౌభ్రాత్రమును మొదట ప్రకటించి సత్యమును దర్శించిన వాడను నేనే అందుచే మొదట బుద్ధుఁడను పురాణపురుషుఁడను పరమ పూజ్యుఁడను నేనే (ఓల్డెన్ బెర్గు బుద్ధుఁడు పుట ౩౭౫) బుద్ధుఁడొక మార్గదర్శకుడు మాత్రమే
౩ చూడు మహాగోవింద సుత్తము తేవిజ్జసుత్తము

సృష్టికర్తను నాతడు తిరస్కరించి అజ్ఞానులను లారాధించు దేవతల విష యమున వారితో నేకీభవించి దేవతలకు మనుజులకు సంపర్కమునుగూడ నంగీకరించెను సరియైన ఋ, రూపంవాతములునై న యధోలోకములను సంపాదించు తత్త్వసాధనముల నాతం డంగీకరించెను బౌద్ధ మతమున నధిక గౌరవమును జెతూర్చుటకొఱకు బ్రహ్మేంద్రాది దేవతలును బౌద్ధమత స్వీకారమొనర్చిరనికూడఁ జెప్పఁబడెను మోక్ష మిచ్చు జ్ఞానము మను జుల కెంత యావసరమో, దేవతలకు నంతే యవసరము ఇదంతయు బ్రాహ్మణ సంప్రదాయములోనిదే పుణ్యకర్మాచరణము, యజ్ఞనిర్వహ ణము, తపోదీక్షలవలన దేవతలు తమ పదవులను సంపాదించి నిలుపు కొందురని బ్రాహ్మణమత సంప్రదాయమె చెప్పుచున్నది పుణ్యధనము స్వర్గభోగములచే క్షీణించినంతనే దేవతలి ఆరదూపమును ధరింతురనియు నున్నది పదవులకొఱకు, నధికారములకొఱకుఁ, గీర్తికొఱకు దేవతలు పలు పాట్లుపడిన గాధ లనేకము లున్నవి దేవతల యున్నతపదవుల కొఱకు యాగ తపములచే నధిక పుణ్య ధన మార్జింపయత్నించు వారికి దేవత లాటంకిములుగూడఁ గల్పించియున్నారు ౧ వైదికమత దేవతలనే స్వీక రించి వారిని మోక్షజ్ఞాన మిచ్చుబౌద్ధసన్న్యాసికి శిష్యులనుగాఁజేసి బౌద్ధ మతము ప్రదర్శించినది "బ్రహ్మ అవిద్యావశుఁ డయ్యెను విష్ణువు వివే కింపరాని మాయామగ్నుఁ డయ్యెను, శంకరుడు స్త్రీకాంక్షచేఁ బార్వతిని దన దేహమందే ధరించెను, కాని యీ లోకమున మునిశ్రేష్ఠుడైన బుద్ధుఁడొక్కడే అవిద్యామాయామోహములు లేనివాడు "౨

౨౦

జ్ఞానసిద్ధాంతము

చార్వాకులవలెఁగాకుండ బౌద్ధులు ప్రత్యక్షమునే కాక, అనుమాన ప్రమాణమునుగూడ నంగీకరింతురు ౩ కాని నైయాయికుల అనుమాన

౧ ... పౌలశ్వామిల ౹౹౦ పురాణగాథ ... బుణావు చేయుచున్నది

౨ రామచంద్రరి భక్తిశతకము

౩ యస్ యస్ ... పూల బౌద్ధయి ... శబ్దప్రమాణమునుగూడ అంగీకరించినట్లు తెలియుచున్నది మైత్రేయుఁ డుపమా నమును దిజ్ఞాగుఁడు శబ్దప్రమాణమును ఖండించినారు చూడు జె ఎ యస్ బెంగాల్, ౧౯౦౫ పుట ౧౯౯

మునకు బౌద్ధుల యనుమానమునకుఁ గొంత భేదమున్నది కారణకార్యములకు సంబంధమును గల్పింపచ్చునని బౌద్ధులు చెప్పఁగా, నైయాయికులితర సంబంధరూపములనుగూడ నంగీకరింతురు బౌద్ధుల ననుసరించి కార్యములనుండి కారణముల నూహింపవచ్చును, నైయాయికుల ననుసరించి, కార్యములనుండి కారణములనేగాకుండ, సంజ్ఞలవలన, సంజ్ఞలుగల వస్తువులనుగూడఁ దెలియవచ్చును ఈ భేదమునకుఁ గారణము బౌద్ధ పరిణామవాదము ప్రత్యేకవిషయములకు సామాన్యసత్యములకు నవినాభావసంబంధ ముండుటచే నెట్టి సామాన్యసత్యము లెల్లప్పుడు నిలుపు కాఁ బోవచ్చునుగాని, కారణపరంపరకెట్టి దోషము పట్టలేదు కొమ్ములుగల జంతువు లన్నియు, చీలన గిట్టలుగలవను సత్యము, మనకుఁగల యనుభవములో సామాన్య ధర్మమై యున్నదికాని యది శాశ్వత సత్యముగా నేరదు పొగనుండి నిప్పును దెలియు ననుమానమును ద్రోసిపుచ్చఁజాలము, అట్లు త్రోసిపుచ్చినచో జీవితమే దుర్ఘట మగును

రెండు దృశ్యములకుఁ గారణసంబంధముల నేట్లేర్పఱుపఁగలమ పూర్వబౌద్ధము ననుసరించి, అ కు ఆ పూర్వమైనచో ఆ అదృశ్యముతో అ అదృశ్యమైనప్పుడు, నితర విషయములు మార్పుచెందక యున్నప్పుడు, అ కు ఆ కారణమైనదని చెప్పవచ్చును ఇది భేదపద్ధతి అనంతర బౌద్ధులు, కారణమునకు వెనుక సన్నిహితకారణములను గూడ పరిగణించి, సిద్ధాంతమును బెంపొందించిరి ఇతర విషయములలో మార్పు లేకుండఁ జూడవలెననియుఁ జెప్పిరి కారణానుమానము నివిధములుగాఁ బంచపదములుగల దానినిగా నొనర్చి, దానినే, పంచకారణి యనిరి (౧) మొదటఁ గారణము లేదు, కార్యమును లేదు (౨) కారణము గోచరించును (౩) కార్యము గోచరించును (౪) కారణ మదృశ్యమగును (౫) కార్య మదృశ్యమగును ఒక వర్గము వర్గ విభాగములు, పరస్పరసంబంధములు, నింకొక విధముగా నిర్మింపవచ్చును ఒక వర్గ మింకొక వర్గముతోఁ గలిగియున్న సంపర్కము ననేక సందర్భములలోఁ జూచినప్పుడు, నా వర్గములను విడిగావెన్నఁడు మనము చూడనప్పుడు, రెంటికి మూలసమానత్వముండవలెనని మన మనుమానింతుము అనుమానము స్థిరమై, సామ్యమును నిర్ణయించనపుడు, సామాన్యమాత్ర ముపు

డుదయించును ఒకదృశ్యమొక త్రిభుజమని మన మెఱిఁగినపుడు, దాని నొకమూర్తి యని ఎలుపవచ్చును, ఏలన మూర్తి కుండు లక్షణములు ప్రత్యేక రూపమునకు నుండవలెను అదియొక మూర్తియుఁ గాకున్నచోఁ త్రిభుజమును గాఁజాలదు కావున, దళలలోఁ గారణదశలును, నేకకాలమున నుండు వానిలో సామాన్య ప్రత్యేక వస్తువులును, సామాన్య సూత్రకారణము అని బౌద్ధులు చెప్పిరి

బుద్ధుఁ డీ సత్య ప్రమాణములను మన్నించెనని తలఁచుట కాధారములు లేవు జీవిత నిరాశాత త్త్వము, సంసారమునందు నిమ్మకము, స్వర్గనరకములు, తన కాలమునందు వాడుకలోనున్న విజ్ఞానశాస్త్రముల నుండి బుద్ధుఁడు యథాతథముగా స్వీకరించెను జగిత్తును గూర్చిన యెంత స్వతంత్రమైన విజ్ఞానమును, గతసంప్రదాయమునుండి పూర్తిగా విడివడఁజాలదని తెలియుచున్నది పూర్వసంప్రదాయమును విచక్షణము చేయకుండ స్వీకరించిన యీ విషయమును విడిచి పెట్టినచో, మిగిలిన త త్త్వమంతయు సహజ సమన్వయము గలదనియుఁ జెప్పవచ్చును ప్రథమకారణములను గూర్చియుఁ బ్రిధానకారణములను గూర్చియు బుద్ధుడు విచారణచేయుట మానినైచెను ఎదుటనున్న ప్రిపంచమును గూర్చియే కాని, నిత్యనిత్యమైన త త్త్వమును గూర్చిన చింత యాతడు పెట్టుకొనలేదు ప్రపంచ నిత్యత్వానిత్యత్వ తాత్త్వికవిచారణమున సంశయాకులచిత్తుఁడై న యొకబ్రాహ్మణునితో నిట్టి సిద్ధాంతములతోఁ దనకు సంబంధము లేదని బుద్ధుఁడు చెప్పెను బౌద్ధధర్మ మొక దర్శనము కాని, యొక త త్త్వము గాని కాదు అది యొక యానము, అనగా మోక్ష సాధనమైన వాహనము ౧ అనుభవము నాతఁడు పరిశీలించి, దాని సత్యస్వరూపమును నిర్ణయించును విభాగవిధానమును బౌద్ధు లనుసరింతురు గావున వారిని విభాజ్యవాదులని చెప్పటకలదు దృశ్యమానప్రపంచమే తన పరిశీలనమున కవధిగా నిడుకొని, దేవతల విషయము నాతఁడు విడిచిపుచ్చి తన్ను దేవతలును విస్మరింతురు గాక యని కోరెను ఇంద్రియాశ్రిత సత్యమును గూర్చి, బుద్ధుని దృష్టి ప్రయోజనశీలమైన ఔదాసీన్యము

౧ మజ్ఝిమనికాయము

ఇట్టి దృష్టియే, అనుభవాంశములకు, హేతునిర్ణయములకు నైతిక సూత్రములకును సరిపోవు దృష్టి ఏదియు నిషేధింపబడలేదు పునర్నిర్మాణావకాశము గల స్థితిలోఁ దన దృష్టినుంచుకొనెను దీనివలన బుద్ధుఁడు సంశయవాది యని కాని, శూన్యవాది యని కాని తలఁపరాదు అతఁడు చెప్పిన దేమన, మనము ముందర పూర్ణజ్ఞానుల మగుటకు యత్నింతము తరువాతఁ బరతత్త్వ నిర్ణయములు చేయవచ్చును, అప్పుడే వానినిఁ గూర్చి, మనము కలహించు టవసరము లేదు తాత్త్వికసిద్ధాంతముల యెడ నాతని యౌదాసీన్య మెంత దృఢమైన దన, నతని ప్రథమశిష్యులు కొందఱు బ్రాహ్మణముల తత్త్వసిద్ధాంతములను నమ్మినను నాతఁడేమియు మాటాడలేదు బుద్ధుని భావములకు వ్యతిరేకముగా బహిరంగముగాఁ బ్రసంగించిన శిష్యులనుగూర్చి, బ్రాహ్మణులసుత్తము చెప్పుచున్నది బుద్ధుఁడు తన యనుచరులకు, బ్రాహ్మణులకుఁ దన యుపదేశములను జెప్పెను మన మైహిక వాతావరణములో నున్నంతకాలము నిర్వహించుటకు శక్యము కాని తత్త్వవిషయములను చర్చించు యత్నములను మానుట మంచిదని యాతఁడు చెప్పెను విశ్వాసము లేని వారికిఁ గలిగించుటకై, బలవంతముగ చేయుటకుఁ గాని, వైచిత్ర్యప్రదర్శనములఁ జూపుటకుఁ గాని బుద్ధుఁ దనుమతింపఁడు తత్త్వజిజ్ఞాస లోపలనుండి రావలసినదే కావునఁ బ్రేమ, దానముల నాచరణలోఁ జూపుడని యాతఁడు శిష్యుల కుపదేశించెను ఆత్మ శుద్ధి, తత్త్వచర్చచేఁగాక, చిత్తశాంతిచే లభించునని యాతఁడు పల్కెను ధర్మానుష్ఠానజీవితముచే జ్ఞానజ్యోతి హృదయమందుఁ బ్రకాశించినపుడు, మనకుఁ దత్త్వ మదే బోధపడును, అప్పు డజ్ఞానదశలనుండి దానినిగూర్చి తెలియఁగోరు టెందులకు ?

ధర్మానుష్ఠానమునకుఁ దత్త్వసమస్యాపరిష్కారం మనసపరమని బుద్ధుఁడు చెప్పినదే సుప్రసిద్ధవిషయము బుద్ధుని మౌనమునకు పరియైన యర్థమేమి అతనికి నిజముగా సత్యము తెలిసియుఁ జెప్పుట కిష్టపడ లేదా ? ఆత్మ కాని, దేవుఁడు కాని లేఁడను నాస్తికవాదియా ? లేక, తత్త్వసమస్యాచర్చ నిరర్థకమని యాతఁడు భావించెనా ? లేక, తత్త్వవిచారణ దొరణి, నిరుత్సాహపఱుపవలెను లోపమని యాతఁ డూహించెనా ? బుద్ధుని ప్రియశిష్యులలోఁ గాలకుంది, బుద్ధుఁడు దేవుని, ఆత్మను పరిహరించె

ననియు, నాతని తత్త్వము స్పష్టముగా నాస్తిక వాదమనియుఁ దలఁచిరి. నాగసేనుఁడు, బుద్ధఘోషుఁడు, బౌద్ధమతమును విమర్శించిన పాండూతత్త్వజ్ఞులును, బుద్ధుని తత్త్వము నాస్తికమని భావించిరని ఒగద్విదితమైన విషయమే. మిక్కిలి తరుణవయస్సునందే, బౌద్ధతత్త్వమునకు నాస్తికతకు నేకత్వము సుప్రసిద్ధమైనది. ఈ నాస్తిక భావమును బుద్ధుఁడైనను సరిగా నుపదేశించి యుండలేదని, మేము వినయముతో మనవి చేయుచున్నాము, బుద్ధుని మౌనము నాతని ప్రథమశిష్యులు కొందరు నాస్తికముగా నన్వయించియున్నారు. బుద్ధుని మౌనమునకుఁ బరమార్థము నాతఁ డెఱుఁగకయైన నుండవలెను. లేదా, తత్త్వసిద్ధాంత జ్ఞానమున్నను లేకున్నను నందరకుఁ దరణోపాయము చూపవలెనను నభిప్రాయమైన నైయుండవలెను. కావున బుద్ధుని మౌనము నాస్తిక భావమును గాని, సంశయభావమును గాని గాక మానవజాతియెడ నపారమైన ప్రేమ, ధర్మావేశములను గాని, ప్రకటించును. బౌద్ధతత్త్వమును మేము ప్రదర్శించుటలో, నాత్మ లేదను భావము నాతఁడు నిరసించెననియు, బుద్ధుని నిర్వాణ మనఁగా నాశనమను టపార్థకల్పన మనియు, నియమబద్ధమైన స్థితినుండి మనము విముక్తులమై పూర్ణమోక్షావస్థను గాంచుటే నిర్వాణమనియు, నీ తత్త్వ మొక నాస్తిక భావముచే సమన్వయించుట దుస్తరమనియుఁ బ్రసంగించియున్నారము. తాను సత్యమును దర్శించితిననియు, దాని ననుసరించి, ప్రజలను మోక్షస్థితికిఁ దోడ్కొని పోఁగలననియుఁ బుద్ధుఁడు చెప్పిన వాక్యములే యాతఁడు సంశయాత్మకుఁడు గాఁడని నిరూపించును. ఆతఁడు సత్యము నెఱుఁగనిచోఁ, దాను బుద్ధుఁడనని యాతఁ డంగీకరింపక యుండెడివాఁడే. ౧ఁక మిగులునది మూఁడవది. పరమార్థ రహస్యము లన్నియు నాతఁ డెఱుఁగుననియుఁ, దనయొద్ద కేతెంచిన జనసామాన్యమున కెఱిఁగించినచో వారి విశ్వాస నిశ్చయములు వికలములగునని యెంచి, యట్లు చేయలేదనియుఁ దెలియుచున్నది ౧. ఇదియే మాకు సంతృప్తికరమైన యభిప్రాయము. ఒక సమయమున బుద్ధుఁడు కొన్ని యెండుటాకులు తీసికొని కరతలమున నుంచి హస్తమున నున్న యెండుటాకులు గాక యింకను నున్నవా యని యడుగ నానందుఁడు “హేమంతమునఁ జెట్లయాకు లన్నియు నన్ని

౧ చూడు బి బి ౩౪ ౨౬

వైపుల రాలుచున్నవి అవి గణనాతీతములుగా నున్నవి” అని బదులు చెప్పెను అప్పుడు బుద్ధుఁడు చెప్పెను “అదేవిధముగా నేను మీకొరకు గుప్పెడు సత్యములను చెప్పితిని ఇవిగాక, గణనాతీతసంఖ్యగల సత్యము లింకను నున్నవి ’ ౧ తాను జెప్పిన పరిణామప్రపంచ విషయమే కాక, యింక నెన్నో సత్యములున్నవని యాతని భావము మానవుఁడు ధర్మానుష్ఠాన పరుఁడైనచో నా యితరసత్యము లన్నియు గోచరించును తాను బొందిన పరమజ్ఞానావస్థ యితరులకు లభించుటకు పలయు నీతిప్రవర్తనమే ప్రధానమైనదని బుద్ధుఁడు వక్కాణించెను ఇట్టి బుద్ధునిభావము తాత్త్వికముగా సమర్థింపఁదగినది మానవ జ్ఞానమునకుఁగల పరిమితి నాతఁడు గుర్తించి హేతువిచారణముచేఁ దెలియఁదగినది తెలియరానిది స్పష్టముగాఁ బ్రకటించెను మన యింద్రియములు పరిణామదృశ్యములనే యెఱుఁగఁ గలవు, పరిణామవశములైన వస్తువులు సత్యములు గావు ఉపనిషత్తులవలెనే, పరమార్థము నిగూఢరహస్య మని యాతఁడు గుర్తించెను పరిమితమైన బుద్ధి అపరిమితమైన సత్పదార్థమును, దేశకాలసంబంధము లందు బంధింపయత్నించుచో భావవైరుధ్యము లేర్పడును మన యూహాతీతమైనదాని నూహింపఁజాలము సత్పదార్థమును దెలియుటకై చేయు ప్రతిప్రయత్నమును, పరిణామము లేని సత్పదార్థమును పరిణామశీలమైన దృశ్యముగా మార్చివేయును సత్యము మానవమానసముచే గ్రహింపఁబడరాదు ఏలన, మానవమానసముగూడ నవిద్యాజాతమే నేను నీవను భేదములతోఁ గూడిన జ్ఞానము సంపూర్ణమైనది కాదు మానవునకు సత్యమునకును మధ్యమందొక దృష్టినిరోధకమైన తెఱ యున్నది మనము దానిని చూడఁజాలనంత మాత్రమున నసత్యము గాదు జ్ఞానమెచట నున్నది నాగసేనా?” “ఓరాజా, ఎచటను లేదు ” “అయినచో జ్ఞానమే లేదు ” “వాయు వెచటనున్నది రాజా,” “అంతటను లేదు” “స్వామీ అయినచో వాయువే లేదు ” పరమాత్మాస్తిత్వము బుద్ధిశక్తి కందనిదని బుద్ధుఁడు చెప్పెనే కాని, అది లేనే లేదని యాతఁ డెచటను జెప్పియుండలేదు ఆతనిభావము గోథేకవి, ఫౌస్టు మాటలలో నిట్లు చెప్పనగును,

---

౧ ఆనందాచార్యుని బ్రహ్మదర్శనమం దుదాహృతము పుట౧౦

"దేవుని కెవఁడు నామకరణము చేయఁగలఁడు ?
ఆతని నేను నమ్మినానని యెవఁడు వచింపఁగలఁడు ?
"దేవుని నేను నమ్ముటలేదని హృదయముగల
వాఁడెవ్వఁడు పలుకసాహసింపఁగలఁడు ?"

బుద్ధుఁడు వేదప్రమాణములపై నాధారపడి, బ్రహ్మతత్త్వమును స్థాపించుట కిచ్ఛగింపలేదు. ఏలన శబ్దప్రమాణము నంగీకరించినచో నింక ంటితో నా విషయము మాగదు అసలు ఉన్నదో లేదో తెలియక, ఉన్నచో నెచట నున్నదో, యెట్లున్నదో, దేనితో నిర్మింపఁబడినదో యెఱుఁగక, ఒక భవనము పై కెక్కుటకై, నాలుగు బాటలు కలియు నొకచోట మెట్లు కట్టించుచున్నవారితో శ్రుతిప్రమాణము ననుసరించి, బ్రహ్మ సత్యమని నమ్మి బ్రహ్మైక్యముకొఱకై యత్నించువారిని బుద్ధుఁడు పోల్చెను. జ్ఞానాతీతమైన సత్యమునుగూర్చి లోతుగాఁదఱచు పద్ధతినిగూడ బుద్ధుఁడు నిరుత్సాహపఱచెను ౧ మనోబుద్ధ్యతీతములగు విషయములనుగూర్చి చర్చించి కాలమును వ్యయించుట కాతఁ డిష్టపడలేదు లోకాస్తిత్వమును, నీతి ప్రవర్తనావసరమునుగూడ తత్త్వచర్చావాదములవలన విఘాతములు పాలగునని తన కాలమున దేశమందుఁ జెలరేగుచున్న శాస్త్ర వాదోపవాదములవలన నాతఁడు గ్రహించి యున్నాఁడు అందుచే బుద్ధుఁడు తత్త్వచర్చా విహారయానపథములు మాని, నిత్యజీవితమును శుద్ధిగొనర్చుకొను నైతిక నియమముల నభ్యసింపుఁడని పలికినాఁడు తత్త్వజిజ్ఞాసలో లోతునకుఁ బోవుటయం దిష్టము గల జనుల భావముల నాతఁడు వారి ప్రశ్నములవలననే గ్రహించి, తత్త్వసిద్ధాంతచర్చాభిలాష పంచమతద్రోహములలో నొకటి యని యాతఁడు ప్రకటించెను ౨ నైతికానుష్ఠానమందలి శ్రుతిమించిన గౌరవభావమె తత్త్వసిద్ధాంతముల యెడ నింత నిరసన భావము బుద్ధునికిఁ గలుగుటకుఁ గారణము తన యుగమునందుఁ బ్రజాహృదయములో నిదివఱకే యేర్పడియున్న తత్త్వసంశయాంధకారమునకుఁ దాను నింకొక తత్త్వము నుపదేశించి మఱికొంత సంశయమును గలుప నిచ్ఛగింపక తెలిసిన విషయము లను గూర్చియే పరిశీలనము సాగించుట మంచిదని చెప్పెను

౧ ఫ్రాన్సిస్ బేకను కూడ నిట్లే చెప్పెను
౨ చుల్లవగ్గము ౬ ౫ ౧ ౪

అతత్త్వవిషయమున క్యాంటు బౌద్ధులకుఁ గొంత సామ్యమున్నట్లు తోఁచుచున్నది హేతువరిశీలనముతో సంబంధములేని తత్త్వవిశ్వాస ప్రకటనమునకును నాస్తికవాదమునకును సంఘర్షణము జరుగుచున్న యుగమందే యిరువురు న్మించుట తటస్థించినది తత్త్వవిశ్వాసముల కాధారములైన హేతువుల సరయుటకై నిగూఢాలోచన మవసర మనియు ధర్మనియమానుష్ఠానములను గాపాడవలయు ననియు నిరువురు నిశ్చయించిరి ఇంద్రియాతీతవస్తు సత్యముల నింద్రియ సాధనములచే నెఱుఁగఁ గోరు యత్నములను విడిచిపెట్టుఁడని యిరువురు బోధించిరి బాహ్యవస్తు స్వభావములు మఱుఁగుపఱచిన సత్యమును గూర్చి హేతువు లేవనెత్తు ప్రశ్నములకుఁ దత్త్వశాస్త్రము తృప్తికరములగు సమాధానము లిచ్చి, పరిష్కరింపఁజాలదని యిరువురు నమ్మిరి ఇంద్రియాతీత విషయములను బుద్ధిశక్తిచే నర్థము చెప్పుటయత్నించుటచే వైరుధ్యములు, నసంగతనిర్ణయములు నుదయించునని వారు తలఁచిరి దేవతలను మనుజులను నందఱను శాసించు ధర్మసూత్రమే పరమపూజ్య మని వారు నిశ్చయించిరి ధర్మసూత్రమును గూర్చిన విచికిత్స లేక సంశయము, మోక్షమున కవిరోధమగు మహాపాపమని యిరువురు బోధించిరి

పరతత్త్వసిద్ధాంతపరిశీలనమును బూర్తిగా నిరసించు ధోరణి శోచ్యమైనది మానవుఁడు తత్త్వజిజ్ఞాసను మానుకొనఁజాలఁడు మనకుఁ దెలిసినది పరిమితమైనదని బుద్ధుఁడు చెప్పినపుడపరిమితమైన దేదియను ప్రశ్న రాకమానదు ఇది పరిమితమైనదా యపరిమితమునందున్నదా? లేక, దీని కది కారణమా? ప్రపంచమున కాది యున్నదా? ఆత్మశాశ్వత మైనదా? మానవుఁడు స్వతంత్రకర్తయా? ప్రపంచమునకొక యుక్తసృష్టి కారణ మున్నదా? మున్నగు ప్రశ్నలు మానవుని మహోన్నతాశయములతో నవినాభావసంబంధమును గలిగియుండుటచే నణఁచివేయఁ బడునవి కావు ఈ సమస్యలను బరిష్కరించుటకు మనకు శక్తి లేక పోవచ్చును గాని, మనము వీని నడుగుట మానఁజాలము పరమార్థము నెఱుఁగఁజాల పరిమాణం మానవుని సహజగౌరవోన్నతి చెడదు, కాని పరమార్థము నెడ నుదాసీనభావము వహించుట మానవుని గౌర

వోన్నతికి లోపమే పరమార్థవిషయముల లోతులకుఁబోయి యటు విలో కించు కాంక్ష యుదయించుటే దోషమని బుద్ధుఁడు పలికినాఁడు కాని అతీంద్రియవిషయపరిశీలనము నాతఁ డనుచితముగా ఖండించిన ఫలిత మాతని కనుకూలముగా జరుగలేదు ౧ బౌద్ధమతచరిత్రయే తత్త్వజ్ఞానావసరమును నిరూపించినది తత్త్వజ్ఞానముతోఁ గలవాంచుట అందుఁ బ్రవేశించుటే యను పరమసత్యమునకు బౌద్ధమతచరిత్రయే తార్కాణము

అస్పష్టభావ ప్రకటన మెల్లప్పుడు ప్రయోజనకారి కాదు బుద్ధుని యస్పష్టతనుండియే, అతని యనుచరు లనేకతత్త్వ సిద్ధాంతములను కల్పించిరి అతని జాగరూకతతోఁ గూడిన యుపదేశము నాస్తికవాదముగాఁ బ్రబలి, పాక్షికతత్త్వవాదము పనికిరాదను బుద్ధుని కోరికను నిష్ఫలమొనరించెను నాగసేనుఁడు పరమార్థము నిరాధారమైన కల్పనమని తృణీకరించుట మనము చూచియున్నాము వేద్యావేద్యవిషయభేదమునే యాతఁడు నిరసించినాడు ప్రకృతిదృశ్యజ్ఞానము సంపూర్ణమైనది కా దను సత్యమునే యాతఁడు విడిచిపెట్టినాఁడు ఇంద్రియజ్ఞానమే సత్యము స్థిరము నైనది మన యింద్రియానుభవమునకతీతమైన దేదియును లేదు

౧ అతిదూరగమ్యమగు జ్ఞానమును సంపాదించుట సాధ్యమని తలఁచి అంతకాలమట్టి జ్ఞానముతో నిమిత్తము లేకుండ జీవింపవలెనని వివేకముతోఁ గూడిన నిర్మలిన చిత్తముతోఁ బ్రతిఘటించుటయు నసాధ్యమే జ్ఞానప్రచారము చేయుటొక కర్తవ్య మని తోఁచుటయు హేతువాద పణఁచియుండుటయు నిరాడంబరమైన జ్ఞానమును జూపుటకు బదులు మానవస్వభావము నుద్ధరించుట కాటంకమైన మౌర్ఖ్యమునే చూపును ఆత్మస్వభావము జీవస్వాతంత్ర్యము తల్లోపము జన్మాంతరము మున్నగు సమస్యలు మానవుల ధీశక్తినంతను నాకర్షించి తమ యల్పానుభవముల నాధారముగాఁ జేసికొని వాదప్రతివాదములు, సూక్ష్మ యుక్తి ప్రయుక్తులు ప్రదర్శింతురు అట్టి చర్చాసముదాయమునుండి వస్తులక్షణములను వాని మానవ సంబంధములను నిర్ణయించి నిర్ణయవిధానములను బరిశీలించు తత్త్వశాస్త్ర నిర్మాణకృషి యారంభమగుటతో నూహాప్రపంచమునకు సరిహద్దులేర్పడి బాటలు కల్పింపఁబడును సంస్కారశూన్యులకు సులభసత్యములుగా గోచరించు విషయములలో ననేక కఠినసమస్యలిమిడి యున్నవని తత్త్వశాస్త్రకృషిద్వారను, మనకు జ్ఞానము లభించినదను భ్రాంతిని నిర్మూలించి వస్తువుల సత్యము మానవబుద్ధి కతీతమై యున్నదని స్పష్టపరచును క్రెయిర్డు కాంటుతత్త్వశాస్త్రము వాల్యూము ౧ పుట ౧౪౨

ఇంద్రియానుభవము సత్యము గాకటి అనుభవమున కతీతమై అగోచరమై యున్నదానిని గూర్చిన భావకల్పనము కాక, మన యనుభవముతో సరిపోవునదే నిజమైన తత్త్వజ్ఞానము ప్రపంచము దేశకాల పరిమితు లచే బరిమితమైనది కాదను సత్యమును మనము గ్రహింపవలెను ప్రపంచకారణము,ప్రపంచమునకు వేఱై యున్నదను భావముతో మనము వాదింప నవసరములేదు బుద్ధుని యితరానుచరులు ప్రపంచమును గూర్చి బుద్ధుఁడు చెప్పిన యుపదేశములనుండి వారికిఁ దోఁచిన తత్త్వ సిద్ధాంతములను గల్పించిరి

౨౧

బౌద్ధతత్త్వము—ఉపనిషత్తులు

యుగముల వెనుకటి విజ్ఞాన ప్రవాహరూపముల సంబంధ స్వరూపములను నిర్ణయించి పునర్నిర్మాణ మొనర్చుటకుఁ గోరికగల వారి కొకదానివెంబడి నొకటివచ్చు పరిణామధర్మము కాని, యొకదాని నుండి యింకొకటి యుదయించు తార్కికపద్ధతిగాని, స్పష్టమైన దేదియు లభింపదు అజ్ఞానాంధకారము నెడ గాఢమైన ద్వేషము, జ్ఞాన జ్యోతియెడ నఖండాదరభావము కలిగిన బుద్ధుఁడు రహస్యమైన దాని నెల్ల విడిచిపెట్టెను ఈ పద్ధతి సుస్పష్టమైన, సరళమైన విజ్ఞానమున కవ కాశ మిచ్చినది కాని కొన్నిలోపములు కూడ లేకపోలేదు బుద్ధుని యుపదేశము గాంభీర్యమును, సమన్వయలక్షణమును గోల్పోయినది అన్యోన్యసంబంధము లేక వెని కవి వేఱైయాతని భావములు నిలిచి నవి ఏకవస్తులక్షణములైన పరస్పరసంబంధములు స్పష్టముగ లేవు భిన్నభావముల నొక సంపూర్ణసమన్వయస్వరూపములో మేళవించు సావ కాశము, దృష్టి దూరమైనది మానవుని తార్కికశక్తి, శిల్పనిర్మాణము వంటి దగుటచేఁ దన భావము లను సూత్రముల నొక నిర్మాణమునకుఁ జెందినవానినిగాఁ జూడఁగోరును బుద్ధుని యుపదేశము లందంత ర్యామియై యట్టి భిన్నభావసమన్వయసూత్రమున్నదని మనము చూప వలసియున్నది బుద్ధుని ధర్మశిక్షణ కనుగుణమై పోషకమైనదనుట కుపనిషత్తత్త్వ మొక్కటే యున్నది ఒక సామాన్య విజ్ఞాన ప్రవాహ

ములో నుపనిషత్తుల తత్త్వము పూర్వాపర, బౌద్ధతత్త్వము నందుప్రై యున్నవి "ఉపనిషత్తులలోని యనేకసిద్ధాంతములు శుద్ధబౌద్ధతత్త్వ భావములే లేక, ఈ యుపనిషద్భావములే బౌద్ధధర్మరూపమున వికసించి యభ్యున్నతి నందినవి"[1] బుద్ధుఁడొక నూతనధర్మ ప్రవక్త యని తలఁపలేదు, పూర్వధర్మమునే యాతఁడు పునరుద్ధారణమొనర్చ యత్నించెను తత్త్వనిర్ణయవిషయమున బుద్ధుఁడు నుపనిషత్తులుగూడ వేదప్రామాణమును గణించియుండలేదు అనుష్ఠానములో రెండునుగూడఁ దిమకు వ్యతిరేకమలైన పద్ధతులలో నభ్యసింపఁబడినవి అందు బౌద్ధము నుపనిషన్మతమును సిద్ధాంతములో నంగీకరించినవారు నిత్యాచరణ ములో వైదిక దేవతారాధకులై యుండిరి ఈవిషయములో నుప నిషత్తులు దేవతారాధన విధానమునెడఁ జూపినంత సఖ్యతను బౌద్ధుల చూపలేదు రెండును, హేతుసహితములు, బాహ్యములు నగు క్రతు కర్మకలాపమును నిరసించినవి యజ్ఞకర్మ నిర్వాణములవలనఁ గాని తపోధ్యానములచేఁ గాని మోక్షము లభింపదని రెండును స్పష్టపఱిచినవి పరమసత్యస్వరూపజ్ఞానమే బంధవిముక్తి నొసఁగునని రెండును జెప్పి నవి ప్రత్యేక జీవసత్యము స్థిరమైనది గాదని యుపనిషన్నిశ్చయమై యున్నది ఇహలోక జీవితము దుఃఖమయము, పరలోకసుఖప్రాప్తికే ప్రయత్నము చేయవలెనను భావము రెండికి సమానమే జీవితపునరాకార జ్వరవిముక్తి ముఖ్యమని రెండు నుద్ఘోషించెను ఉపనిషత్తుల ప్రధాన సందేశమైన సర్వజీవైకత్వమునుగూడ బుద్ధుఁడంగీకరించెను రెండును జీవితమొక యాత్రయనియు నందు మన కిచ్చు నీచదశాప్రాప్తియ కాశము లున్నదనియుఁ జెప్పెను ధర్మము సర్వలోకము నొక్కరీతి శాసించు నను విశ్వజనీన సూత్రము నూత్నమైనది కాదు యదార్థ సత్యము బుద్ధి కగ్రాహ్యమని రెండు నంగీకరించినవి పరమతత్త్వ దార్థము, శూన్యమును గాదు, శూన్యవిరోధమును గాదు, రెండును గాదు, రెండును గాకపోదను విషయ ముపనిషత్తులలోని కొన్ని వాక్య ములను మన దృష్టికిఁ గొనివచ్చుచున్నది సత్యమైన దేదియు లేక, మనము శాశ్వతముగా నజ్ఞానవశులమై యుండవలసివచ్చినయెడల, తీరని జిజ్ఞాసాదాహము మన కెన్నఁడును గలుగదు అర్థ, ప్రపంచము

[1] రాత్సుముల్లర్ యస్ బి ఇ గ్ర ౧ ఉపోద్ఘాతము పుట ౭

యున్నగు సమస్యలకు సమాధానము లిచ్చు సందర్భమలో నుండి చుత్తు ఉపయోగించిన శబ్దములు, నామరూపములు, కర్మవిపాకము అవిద్య, ఉపాదానము, అర్హంతుడు, శ్రమణుడు, బుద్ధుడు, నిర్వాణము, ప్రకృతి, ఆత్మ, నివృత్తి, మున్నగు వానినే బుద్ధుడు నుప యోగించెను కొలదిమందికి మాత్రమే పరిచయాదికారము గల యుం నిగూఢధర్మమును బౌద్ధమతము ప్రజాబాహుళ్యము నెదుట బెట్టినది ఈ ప్రచురణావసరమునకై జనసామాన్యమునకు దురవగాహములైన నిగూఢ సత్యములను బౌద్ధమతము త్యజించినది ఉపనిషదున్న తసందేశమును, మానవకోటి నిత్యజీవితాచరణములో జొప్పింపవలెనని బుద్ధుని వ్రతమై యున్నది ఉపనిషత్తత్త్వములను సామాన్యప్రజాస్వాధీన మొన ర్చుటయే బౌద్ధచరిత్ర కర్తవ్యమైనది ఈ విధముగా బౌద్ధమత మొక సంప్రదాయమును సృజించి, దానిని నేటికిని సజీవముగా నుండునట్లు చేసినది హిందువుల చరిత్రమం దట్టి ప్రజాపరములగు మహోద్యమము లుదయించుట సామాన్యలక్షణమైయున్నది మహర్షిముఖ చ్యుత మహోప దేశరత్ననిధి, కొలదిమంది సొంతమైన భాగ్యమైయుండగా, వైష్ణవా చార్యుడైన సుప్రసిద్ధరామానుజుడు గుప్తమంత్రార్థరహస్యములను ఎంచముఖకుగూడ నుపదేశించెను బ్రాహ్మణధర్మము, స్త్రీ రుపాలు ఎదిక సూత్రాచరణమునకు దిరిగివచ్చుటే బౌద్ధమతమని చెప్పవచ్చును ఉపనిషన్మతమునకు విరోధముగా బయలుదేరిన ప్రతిఘటనా తరంగ శిఖరముపై నిలిచి,దిగ్విజయయాత్రచేసిన విప్లవకారుడు బుద్ధుడు కాడు ఎపిజలు మఱచి నిర్లక్ష్య మొనర్చిన యుపనిషద్ధర్మములను దిరిగి బహిరంగప్రచారి మొనర్చిన సంస్కర్తగా నాతడు పనిచేసెను బుద్ధుడొనర్చిన దోష మేమనగా, నుపనిషద్ధర్మములో నొక భాగమును దీసకొని, పూర్ణసత్య మదియేయని, దానిని బెంచి అతిశయోక్తిగా బ్రిద ర్శించెను ఆత్మవిచారమనిన నాలనికిగల యిరుచిచే నాలుడర్థసర్వ మునే గ్రహించి,తాను గ్రహించిన సత్య మనేకములైన యితర సూత్ర ములపై నాధారపడియున్నదని కాని, తాను జూచిన దృష్టి రరీతముగు పృష్టియున్నదని కాని యాతడు దెలిసికొనలేక పోయెను

చూడు ఓల్డెన్ బర్గ్

౨౨

బౌద్ధమతము—సాంఖ్యతత్త్వము

బౌద్ధ జైనమతములు రెండును సాంఖ్యసిద్ధాంతముపై నాధార పడియున్నవని కొందరు విద్వాంసులు తలంచినారు సాంఖ్యసిద్ధాంత ముల విస్తృతియే బౌద్ధమతమని బర్నూఫ్ తలంచెను సాంఖ్యకర్త యగు కపిలుఁడు బుద్ధుఁడు నొక వ్యక్తియై యుండవచ్చుననియు, దీనికి సాక్ష్యముగా బుద్ధుఁడు కపిలవస్తు పురమున జన్మించెననియు వీబరుపండితుఁడు పలికెను, జీవితము దుఃఖమయ మని వీరి సామాన్య నిశ్చయము బ్రాహ్మణమత మందలి దేవతల యారాధనము నుభ యులు నామోదించి బ్రహ్మతత్త్వమునుగూర్చి మౌనము వహించిరి పదార్థ నిత్యత్వమునుగూర్చియు, వస్తుస్వభావమునుగూర్చియుఁ బ్రళయమునుగూర్చియుఁ గొన్నిసిద్ధాంతములు రెంటికి సమానములే సాంఖ్యుల ద్వైతసిద్ధాంతము, తత్త్వముల గణనము బౌద్ధమునకుఁ బ్రాచీ నము లని జాకొబి, గార్బేలు తలంచుచున్నారు సాంఖ్యుల సృష్టి సిద్ధాంతమునకు, బౌద్ధభావములకుఁ గొన్ని పోలికలు కలవు ౧ బౌద్ధ మతము చెప్పిన చతుర్విధసత్యములును, సాంఖ్యప్రవచన భాష్యములోఁ జెప్పిన నాలుగుసత్యములకు సరిపోవును (౧) మనము దేనిబంధము నుండి విముక్తులగుచున్నామో అది దుఃఖము (౨) మోక్షమనగా దుఃఖనాశ నము (౩) దుఃఖకారణము ప్రకృతిపురుషసంబంధ జ్ఞానవివేకము లోపించుటే (౪) మోక్షసాధనము జ్ఞానదర్శనమే కపిలుఁడు బుద్ధుని వలెనే, యజ్ఞ ములను, ప్రార్థనము లను, విధికర్మలను నిరసించెను సాంఖ్య గ్రంథ ములు తమ కర్తయని చెప్పుకొనిన కపిలుఁ డనేకశతాబ్దులు బుద్ధునకుఁ బూర్వుఁడనియు, బుద్ధునికాలమున సాంఖ్యభావములు ప్రజలలో వ్యాప్త ములై యున్నవనియు బౌద్ధు లంగీకరింతురు వస్తుస్థితినిగూర్చి అరువది

---

౧ అవిద్యకుఁ బ్రధానమునకు సంస్కారమునకు బుద్ధికి విజ్ఞానమునకు నహంకారమునకు నామరూపములకుఁ దన్మాత్రలకు షడాయతనమునకు నింద్రియములకుఁ బోలికలున్నవి (చూ॥ కెరన్ బౌద్ధమతలక్షణములు పుట ౪౭) సాంఖ్యుల ప్రత్యయసంఘము బౌద్ధుల ప్రతీత్యసముత్పాదము చాలా పోలిక గలిగియున్నవి

రెండు సిద్ధాంతములుగల దీఘనికాయమునందలి మొదటి సుత్తాంతములో సాంఖ్యసిద్ధాంతమునకు సరిపడుని దొకటికూడఁ గలదు దేనిపై నాధారపడి యే కారణములవలన, సన్న్యాసులును బ్రాహ్మణులును శాశ్వతపదార్థాస్తిత్వమును విశ్వసించి, ఆత్మయు, జగత్తును శాశ్వతములని ప్రకటించుచున్నారు? సాంఖ్యతత్త్వమూలభావములను బుద్ధుఁ డెఱిఁగి యుండనగును లోకము దుఃఖమయము, మోక్షమనగా ప్రకృతినుండి వేరగుట యను భావములు బుద్ధుని కనుకూలముగాఁ గన్పట్టియుండవచ్చును బౌద్ధస్కంధసిద్ధాంతమునకు సాంఖ్య మానసికదశా వరికల్పము ముఖ్యాధారమై యుండవచ్చును కాని అనేకతత్త్వముల యనుభవముల సంపుటీకరణమైన సాంఖ్యతత్త్వ మనంతరకాలమునకుఁ జెందినదను విషయ మసత్యము గాదు నిరంతర పరివర్తమానమహాప్రవాహమున నొకటి వెంబడి నింకొకటి వచ్చుచుండు క్షణికస్థితిగలవే వస్తువులను బౌద్ధుల క్షణికవాదమును, వస్తుస్థితి దర్శనముపై నాధారపడియున్నదను సిద్ధాంతమును, శూన్యమే పరమసత్యమను భావమును సాంఖ్యసూత్రములు (౧౮-౨౨ ౪౭) ఖండించి యున్నవి మఱియు బౌద్ధమతశాఖాతత్త్వముల జ్ఞానముతోఁ దమకుఁ బరిచయమున్నట్లును, వాని కనంతరకాలమునకే యవి చెందియున్నట్లును సాంఖ్యసూత్రములు దెల్పుచున్నవి

౨౩

బౌద్ధమత విజయము

సుమారు పంచుమించుగా నొక వేయి సంవత్సరముల కాలము బ్రాహ్మణమతము జాతీయమతమై విలసిల్లియుండగా బౌద్ధమతము దానిని క్షీణింపఁజేసి, రెండుశతాబ్దులలో, భారత రాజధర్మమై ప్రకాశించినది ప్రపంచచరిత్రమున నెచటను, ప్రచారక మతములైన మున్లముః కైస్తవమతములు గూడ నిట్టి యపూర్వవిజయమును బొంది యుండలేదు బుద్ధుఁడైనను, ప్రజాసామాన్యముయొక్క కోరికలను, నభిప్రాయములకు ననుగుణముగాఁ దన యుపదేశములను మార్చి బోధించి యుండలేదు పాపపరిహారమునకు నాతఁడెట్టి జనాకర్షణములైన తేలిక

బద్ధులను జాపుటకాని, మోక్షమును దాను బంచిపెట్టుచున్నాననుటకు ప్రకటనమునుగాని యాతఁడు చేసియుండలేదు మానవులు సహజముగా వాంచించు సుఖాభిలాషలన్నిటిని నిశ్చయదీక్షతో నిగ్రహించు పద్ధతిని బోధించిన బుద్ధుఁడు ప్రజాస్వార్థమున కనుగుణమగు నుపదేశము నెన్నఁడును జేసియుండలేదు బౌద్ధమత విజయకారణములు ముఖ్యముగా త్రిరత్నములు, (౧) బుద్ధుఁడు (౨) ధర్మము (౩) సంఘము, బుద్ధుని యప్రతిమానమూర్తి, యతని మహనీయజీవిత క్రమము మానవకోటియెడ నాలని సోదరభావము, యోగిపుంగవుల కౌతని చరిత్రౌత్కృత్యము, నివన్నియుఁ ప్రజామానసము నద్భుతముగా నాకర్షించినవి బౌద్ధమత స్థాపకాచార్యునిఁ గూర్చి బార్తుపండితుఁ డిట్లు వ్రాసెను, ' ఆ విశ్వవంద్యమూర్తిని మనము సరిగా గ్రహింపవలెను పరిపూర్ణశాంతి మాధుర్యములు రూపొందిన యీతని లోకోత్తరసౌజన్యము, సర్వజీవరాసులయెడ నాతని యనంతకారుణ్యము, ధర్మస్వాతంత్ర్యము, నిర్దుష్ట పూర్ణభావ సమన్వితము నైనవాఁడా దివ్యమూర్తి ౧ 'జ్ఞానప్రదములు, శ్రేయోదాయకములుకాని మాటల నాతఁ డెన్నఁడును మాటలాడలేదు అతఁడు విశ్వజ్యోతి ' ౨ ఆతని యపారౌదార్యము, ధర్మదీక్షాభినివేశము, మానవకోటి నాకర్షించియుండ కున్నచో నాశ్చర్యము కలిగి యుండెడిది అతఁడు పదేశించిన మానవ సౌభ్రాత్రము పెంపొందుచున్న వర్ణకాఠిన్యము నుపశమింపజేసెను సంఘము నందలి పక్షపాతము కూడ ననేకుల నాకర్షించినది బుద్ధునివలెనే, యనుచర సన్న్యాసులును సత్యప్రబోధము నిమిత్తము సర్వసంగములను త్యజించిరి పవిత్రులీ మోక్షమున కర్హులను నాతని మహోన్నతనైతికోపదేశమే, సర్వప్రవక్తల ధర్మసారమై యున్నది దేవుఁడున్నాఁడని

౧ భారతీయమతములు పుట ౧౧౮

౨ మధ్యయుగములందుఁ గూడ మార్కోపోలో బుద్ధునిగూర్చి యని యిట్లు వ్రాసెను బుద్ధుఁడు క్రైస్తవుఁడుగాఁబుట్టి యున్నచో నేసు క్రీస్తునకుఁ బరివారభక్తుఁడై యుండెడివాఁడు ఎలన నాతఁడు పవిత్రము శుద్ధమునైన జీవితమును గడిపెను రెండు మతముల స్థాపకులకు నుపదేశములలోఁ గల సామ్యములున్నవి ఇరువురు సహానుభూతిమర్మకశక్తిని నఖండజ్ఞానమును గలిగియున్నారు అన్నిటికన్న ముఖ్యముగా నిరువురు మానవజాతికి ముక్తినే వాంచించిరి ఉభయులును ప్రేమరాజ్య

సమ్మనివారికిఁగూడ బుద్ధుఁడు సత్కర్మాచరణ మార్గము నుపదేశించెను సర్వజీవకృపాపరత్వమును బౌద్ధధర్మము ప్రకటించిన హృదయపరికంపన మొనర్చు ధోరణిలో స్వతంత్రమైన యే యితర ధర్మతత్త్వమును బోధించియుండలేదు రక్తపాతముతోఁగూడిన పశువధ యజ్ఞములలో నింకను నడచుచున్న దినములలో సర్వజీవదయా ప్రకటనము నిచ్చిన బౌద్ధసందేశ ముత్కృష్ట ఫలితము నొసంగెను వైదిక కర్మకలాపమున కాతఁడు చూపిన ప్రతిఘటనము వలన నాతని సిద్ధాంతములు జనసామాన్యమునకు రుచించెను "ఈ లోకమున ద్వేషమెన్నఁడును ద్వేషముచే శాంతింపదు, ద్వేషము లేమి చేతనే శాంతించును" 'యుద్ధవిజయము ద్వేషమును పోషించును, ఏలనఁ పరాజితుఁడు దుఃఖించును," "రణరంగమున నొక్కఁడే వేయిమందిని జయింపవచ్చును, గాని, ఆత్మజయమును గాంచినవాఁడే ఉత్తమ విజయుఁడు" "క్రోధమును దయచేతను, చెడును మంచిచేతను నిగ్రహింపవలెను" "జన్మముచేతఁ గాక, శీలముచేతనే యెవ్వఁడైనను బ్రాహ్మణుఁడుగాని, నీచకులజుఁడుగాని యగును" నీవు చేసిన సత్కర్మలను మఱుఁగుపఱచి, నీవు చేసిన పాపములను లోకము నెదుటఁ జెప్పుకొనుము' "పుండుపై నుప్పును మర్దించినట్లు, పాపకర్మ యొనర్చినవానిఁగూర్చి దూషణవాక్యముల నెవ్వఁ డుపయోగించును?" మున్నగు

మైత్రినే ప్రకటించిరి మన సోదరులయెడ మనయెడఁ బ్రేమనేకాక బుద్ధుఁడు ల ప్రేమరాజ్యంలో పశుజాతినిగూడఁ జేర్చినాఁడు ఏప్రాణిని హింసింపరాదు సర్వమును త్యజించి శిష్యులు తమ్మనుసరింపవలెననియే యిరువురును బోధించిరి ఇహలోక సుఖ పరిత్యాగమును ఆత్మత్యాగమును జీవితమున నుత్కృష్టమైన భూతదయాధర్మము నిరువురు సమానముగా నుపదేశించిరి సంకల్పశుద్ధియొక్క అప్రతిహత ప్రాధాన్యము నిరువురు నుపదేశించిరి దోషమునకు ప్రతీకారము ద్వేషమును ప్రేమచే జయింపవలెననియు నిరువురు చెప్పిరి శిశువులు, దరిద్రులు దీనులు పతితులు వనిన నిరువురకు సహకారుణ్యము కలదు మనకుఁ దెలిసినవారి జీవితగాథలలో నద్భుత సామాన్యములున్నవి అన్నిటికంటెఁ బ్రధానము విలక్షణమునైన దేమనగా నాకర్షక శీలసదృశమైన వారి జగన్మోహనవ్యక్తిత్వ ప్రభావములు మహామతశక్తులై ప్రజాహృదయముల నాకర్షించినవి క్రైస్తవేతరులలో మోక్షమార్గము సత్యము ప్రాణము నైన క్రీస్తునకుఁ బూర్వపురుషుఁడు బుద్ధుఁడని నేను అంగీకరింతును బిషప్ మిల్మన్ మెమాయర్సు పుట ౨౦౩ (డబ్లియు యస్ విల్లీ ఆసేతుభవనములు పుట ౬౦౦)

నుపదేశము లనుండి బుద్ధుని బోధామృతముయొక్క అతిలోకరామణీయకము నెఱింగినగును సౌజన్యముయొక్క ఘనతనుగూర్చి బుద్ధుని మేఘగంభీర నినాదము వంటి దింకొకటెన్నఁడును మన చెవులఁబడి యుండలేదు జాజ్వల్యమానమైన ధర్మశీలప్రబోధమే బౌద్ధమతవిజయమునకుఁ గారణభూతమైనది బౌద్ధమతప్రచారక తత్త్వముకూడ బుద్ధుని యుపదేశవ్యాప్తికిఁ గొంత హేతువైనది బుద్ధుఁడు తన శిష్యుల నిట్లాజ్ఞాపించెను "నానాదేశములకుఁబోయి యీ సందేశము నుపదేశింపుఁడు దరిద్రులు, దీనులు, ధనికులు, నధికులు సమానులని బోధింపుఁడు, సాగరమున నదు లన్నియుఁ గలియు రీతిని, యీ మతములో సర్వవర్ణములు గలిసిపోవును అది ప్రేమ ప్రధానమత మగుటచేతను, చిరస్థాయిత సంప్రదాయమునకును, వైదికకర్మకలాపమునకును వ్యతిరేకముగాఁ బనిచేయుచున్న శక్తులకు రూపమిచ్చి ప్రకటించుటవలనను దీనులు, దరిద్రులు, దిక్కులేనివారు రక్షణార్థులను కారుణ్యసందేశము నిచ్చుట చేతను బౌద్ధమత మఖండవిజయము నందినది

ఉపయోగించిన గ్రంథములు

౧ బౌద్ధసూత్రములు యస్ బి ఇ వాల్యూము ౧౧
౨ ధమ్మపదము సుత్తనిపాతము యస్ బి ఇ వాల్యూము ౧౦
౩ మిళిందరాజప్రశ్నములు యస్ బి ఇ వాల్యూములు ౩౫ ౩౬
౪ వారెన్ అనువాదములలో బౌద్ధమతము
౫ రైస్ డేవిడ్సు బౌద్ధమతము
౬ రైస్ డేవిడ్సు బౌద్ధభారతవర్షము
౭ రైస్ డేవిడ్సు బుద్ధసంభాషణములు
౮ రైస్ డేవిడ్సు సతి బౌద్ధమతము
౯ రైస్ డేవిడ్సు సతి, బౌద్ధమనస్తత్త్వశాస్త్రము
౧౦ రైస్ డేవిడ్సు సతి—ఆంగు అనిరుద్ధుని తత్త్వసంపుటి
౧౧ రైస్ డేవిడ్సు సతి—మాంగ్‌టిన్ ది ఎక్స్‌పొజిటర్
౧౨ పోసన్, నిర్వాణమార్గము

౧౩ కెరన్ భారతీయ బౌద్ధధర్మపట్టిక
౧౪ హాప్కిన్సు భారతీయమతములు ౧౩ అ
౧౫ హోయిమ్సు బౌద్ధతత్త్వము
౧౬ కుమారస్వామి బుద్ధుఁడు, బౌద్ధధర్మము

భారతీయ తత్త్వశాస్త్రము

అష్టమాధ్యాయము

పౌరాణిక తత్త్వశాస్త్రము

౧

బ్రాహ్మణమత పునర్నిర్మాణము

దేశములోఁ దూర్పుభాగమునఁ బ్రతిఘటనోద్యమములు ప్రచారము చేయుచున్నను, బ్రాహ్మణుల స్వస్థానమైన పశ్చిమభాగమున సప్రయత్నముగానే పెక్కుమార్పులు జరుగుచున్నవి. విచిత్ర విశ్వాసములను బ్రకటించుచున్న నూతనజాతుల నార్యసంఘములోనికిఁ జేర్చు కొనుచున్న సమయములో, దేశమున విచ్చలవిడిగా సంచరించుచున్న నూతనజాతుల మనోభావముల కనుగుణముగాఁ బ్రాచీన వైదిక విజ్ఞానము ప్రచండపరివర్తన మందవలసివచ్చెను; లేకున్న, వారి నార్య జాతులఁగా నొనర్చు కార్యక్రమము కొనసాగదు. అది విస్తరించి, నూత్నరూపములఁ దాల్పవలెను. లేదా, నశించి, యదృశ్యము కావలెను. ఆర్యుల యాభిజాత్యగర్వము, నూత్నజాతులకు యాగకర్మాధి కార మొసగుట కిచ్చగింపలేదు; కాని, వారిని విడిచిపెట్టుటకు నిష్టపడ లేదు. అవిచ్ఛిన్నముగాఁ దమ యభ్యున్నతి కొనసాగవలెనన్నచో, నూత్నవిశ్వాసములను దమ విజ్ఞానమునందు జీర్ణించు కొని, నవ్యజాతుల నైతికావసరముల కనుగుణముగాఁ బ్రదర్శింపవలసియున్నది. అనార్యుల

నార్యులనుగా మార్చుపద్ధతి కేవలము మతసంబంధమైనది నూత్న జాతుల విశ్వాసములు, చిహ్నములు, కథలు, గాథలు దీసికొని బ్రాహ్మణుఁడు భావాంతరముల నందుఁ గల్పించి, వారి నానందింపఁజేసెను వారి దేవతల నాతఁ డంగీకరించి, వైదికవిజ్ఞానముతో సమన్వయింప బ్రయత్నించెను కొన్ని అధునాతనములైన యుపనిషత్తులు, అనార్యమత విధానముల పునాదిపై వైదమతపునర్నిర్మాణమునకుఁ బూనుకొనిన యత్నములే బౌద్ధయుగపూర్వదశలో ననార్యజాతి జనసమూహముల కార్యత్వ మిచ్చు మహోద్యమము చెలరేగిన కాలమున జనించినవే పాశుపత, భాగవత, తాంత్రికవిధానము లన్నియునై యున్నవి ఆర్యప్రభావముచే నీ పద్ధతు లన్నియు నెట్లు కల్పితములై పోషింపఁబడిన వనఁగా, నేఁ డవి వేదముల నుండియు, నుపనిషత్తులనుండియు నుదయించినవి కావని నమ్ముట కసాధ్యముగా నున్నవి భారతవర్షమున నార్యుల వ్యాప్తిదశలో వైదికమతము వికసించి వ్యాపించిన పద్ధతి నీ రామాయణ మహాభారతేతిహాసములు ప్రదర్శించుచున్నవి

౨

మహాభారతము

ఒకే భారతకుటుంబమునకు జెందిన రెండు శాఖల మధ్యమందుఁ జరిగిన ప్రాచీనమహాయుద్ధమును మహాభారతము వర్ణించును శతపథబ్రాహ్మణము[౧] "భారతవంశీయులు పొందిన యౌన్నత్యమును బూర్వులు కాని, యనంతరకాలజులు కాని పొందియుండలే"దని పల్కుచున్నది ఆర్ సి దత్తు, ప్రాట్టు[౨] పండితుల ననుసరించి, క్రీ పూ పదిరెండు లేక పదుమూఁడవ శతాబ్ది ప్రాంతమున జరిగిన యుద్ధములోఁ బ్రదర్శింపఁబడిన వీరవిహారములను మహాభారతము వర్ణించినది దీనిని కోల్‌బ్రూక్ ౧౪-వ శతాబ్దికి జెందినదనెను, విల్సన్, ఎల్ఫిన్‌స్టోన్, విల్ఫర్డు అదే సత్యమనిరి మెక్డొనెల్ యిట్లు వ్రాసినాఁడు "భారత మూలసారము, చరిత్రమున కాధారరూపమైనది ప్రాచీన సమీప

౧ ౮ ౫ ౪

౨ దత్తు ప్రాచీన హిందూనాగరికత

16

నివాసులకు నిరువురు రాజకుటుంబముల వారికనగా, కురుపాంచాల వంశీయుల కీ యుద్ధము జరిగియున్నదనుటలో సందేహము లేదు, తరువాత నీ రెండు కుటుంబములును గలిసినవి యజుర్వేదమున నీ రెండు తెగలు కలిసియున్నవి, భారతవీరులలో ముఖ్యుఁడగు వైచిత్ర్య వీర్యుఁడైన ధృతరాష్ట్రుడు విఖ్యాతపురుషుఁడుగాఁ గారకమునఁ బేర్కొనఁ బడెను అందుచే నీ యితిహాసమునకుఁ జారిత్రబీజములు చాలాపూర్వ కాలమునందే, అథమము క్రీ పూ ౧౦ వ శతాబ్దికైనఁ జెందునని చెప్ప వలెను '౧ భీముని రక్తాస్వాదనకాంక్షయు, ద్రౌపది బహుభర్తృత్వమును తదితరములనుబట్టి, విషయమున కాదిరూప మనార్యమని తెలియు చున్నది కాని యుచిరకాలములో నీగాథ నార్యగాథగాఁ జేసి వైచిరని తోఁచును దేశమునందలి వివిధరాష్ట్రవతుల గాథలలో నొక మహా కావ్యమై, మహాభారతము జాతీయమైన యితిహాసమైనది సర్వప్రజ లకు, వంగదేశమువారికిని, దక్షిణాపథమువారికిని, పంజాబుదేశస్థుల కును, దక్కనుప్రాంతీయులకు నీయితిహాసము సమానముగా నాదరణ పాత్రమైనది ఈ యితిహాస కల్పనము ప్రజాసామాన్యము నాకర్షించి నది, అందుచేఁ బ్రజలు చెప్పుకొను కథాప్రపంచమునంతను స్వీకరించి నది జాతియొక్క పూర్వవిశ్వాసములను, సంప్రదాయముల నీ యితి హాసము సంకలన మొనర్చి పోషించినది సర్వభావసంపుటియై విస్త రించిన యీ మహాభారతమునుగూర్చి యిందు లేనిది భారతీయ భూమిలో నేదియు లేదని చెప్పుదురు భారతభూమి నాశ్రయించిన భిన్నజాతుల మతసాంఘికభావముల నిది క్రోడీకరించి, తన్మూలమున భారతవర్షజాతుల కందర కేకత్వమున్నదను భావము నుద్ఘాటించినది సోదరి నివేదిత యిట్లు వ్రాసినది "ఒక పండితుఁడు గాక, ఒక యభి మాన పాఠకుఁడుగా నొక విదేశీయుఁ డీ గ్రంథమును జదివినచో నాతని దృష్టిని రెండు లక్షణము లాకర్షించును మొదటిది భిన్నత్వములో నేకత్వము, రెండవది నిర్మాణాత్మకమై యేకమైన వీరసంప్రదాయ మును గలిగి, యేక కేంద్రముగల భారతజాతి భావము శ్రోతల శ్రోత్ర కుహరములలో నిరంతరము ధ్వనించును"

౧ సంస్కృతసారస్వతము పుటలు ౨౩౮-౯

౩

కాలము—కర్తృత్వము

పూర్వభారతగ్రంథ విస్తరణమే ప్రస్తుతము మనకున్న మహాభారతమని యంగీకరింపఁబడెను. వ్యాసుఁడు మొదట ౨౪,౦౦౦ శ్లోకములు గల గ్రంథముగా మహాభారతమును రచించెననియు, దానినే వ్యాసుఁడే ౬,౦౦౦,౦౦౦ శ్లోకములుగాఁ బెంచెననియు మహాభారత ప్రథమాధ్యాయము చెప్పుచున్నది. అం దిప్పుడొక్క లక్షశ్లోకములే మిగిలియున్నవి. ఈ భారతమైనను, యుద్ధ విషయములనుగూర్చి సంప్రదాయసిద్ధములైన పద్యములు, పాటలు, గీతములు మున్నగు వానిపై నాధారపడి యుండనగును. మహావీరులు ప్రదర్శించిన ప్రతాపములను, యుద్ధలాఘవమునుజూపిన యోధాగ్రేసరుల గూర్చిన స్తోత్రములను, రాణుల సౌందర్యమును, రాజాస్థానముల మహత్తరశోభను ప్రశంసించు కీర్తనములు, గీతములు, యుద్ధనినాదము లింకను ప్రజల శ్రోత్రములలోఁ బ్రతిధ్వనించు కాలముననే రచింపఁబడియుండనోపును. అతిప్రాచీనకాలము నుండియుఁ బశ్చిమమునఁ గురుపాంచాల దేశము లందును దూర్పునఁగోసల సీమయందును, వారివారిజాతుల నాయకుల వీరవిజృంభణములను గూర్చి, గీతాపారములు సంకీర్తనములుచేయుచునే యుండిరి. ఈ గీతములు పరంపరాగతములైన కారణమున, లిఖింపఁబడియుండలేదు, అందుచే ననేకపరివర్తనములకులోనై యుండవచ్చును. తమకు సంబంధింపకున్నను, బ్రాహ్మణమతము వీనినన్నిటిని విడిచిపెట్టుటకు వీలులేదు, ఆర్యవిజ్ఞానమునకును, నార్యులకును ప్రజాసముదాయములో గోచరించిన కథలు, గాథలు, గీతికలు, చారిత్రికోపాఖ్యానములు, నూహాకల్పనములు మున్నగువానికిని సామరస్యము కల్పించి రచించిన గ్రంథమే మహాభారతము. యుద్ధమునకు సమీపకాలముననే రచింపఁబడియుండుటచేఁ గావ్యనిర్మాణోద్దేశము కాని, తత్త్వనిర్ణయభావము కాని లేని, వీరగీతమే మొదట భారతమై యుండనగును. దీని రచనాకాలము క్రీ పూ ౧౧౦౦ ప్రాంతమై[౧] యుండును. నూత్న

[౧] వైద్యపండితుఁడు పూర్వభారతరచనము రమారమి క్రీ పూ ౩౧౦౦ గా, దలచెను

విషయపరంపర చేరుచుండుటచే, దానిని సందు జీర్ణించుట కష్టకార్యమై పోయినది, కాని యీ పని దిగ్విజయముగాఁ గొనసాగి, మహాభారత రూపమున ఫలించినది. పామరజనగీతములకు, నూతనజాతుల మూఢ విశ్వాసములకు నొకవంకను, నార్యుల మతానుష్ఠానదీక్ష కింకొకవంకను జరిగిన అసంతృప్తికరమైన సాంకర్యము గ్రంథముఖమున ముద్రితమై గోచరించును. వ్యాసుఁడు తన శక్తిసంతను వినియోగించి గ్రంథ రచనము చేసెను. నాఁటివాతావరణమున సంచారములో నున్న గాథా సంప్రదాయములను, వీరపూజలను, యుద్ధసంఘటనములను, హృత్కంపము కలిగించు శౌర్యప్రకటనములను, నీతినియమములు లేని భిన్న దేవతలకు వైదికనామకరణ మొనర్చి వానికి సమన్వయ మొనర్చి విశ్వవిస్తృతిగల మహాకావ్యముగా వ్యాసుఁడు నిర్మింపఁగలిగెను. గీతా రూపము మొదటిది, ఉత్తరరూపము భారతము. బహుదేవతారాధనము కర్మకలాపము వ్యవహారములో నున్న దినములలో నిది రచింపఁబడి యుండవచ్చును. వైదికదేవతలైన యింద్రాగ్నుల యారాధనము గల భాగము శ్లోకాలమునకుఁ జెందినవి. ఆ దినములలో స్త్రీల కధికమైన స్వాతంత్ర్యమున్నది, వర్ణకాఠిన్యము లేదు. మతశాఖాతత్త్వము గాని ఆత్మతత్త్వము గాని, అవతారవాదము గాని, నాఁడు లేదు. కృష్ణుఁ డొక చారిత్రిక పురుషుఁడుగా సుప్రసిద్ధుఁ డయ్యెను. యవనులు, పహ్లవులు, శాకజాతివారు దేశమునందుఁ బ్రవేశించినది రెండవ దశ. సృష్టిస్థితిలయ కారకులైన బ్రహ్మ, విష్ణువు, శివుఁడు నొకే బ్రహ్మమునకు రూపములైన త్రిమూర్తిభావము వ్యాప్తిలో నున్నది. మొదట నింద్రుఁడు చూపిన ప్రతాపశౌర్యములిపుడు విష్ణువునకు నొకప్పుడు శివునకుఁ గల్పింపఁబడెను. మొదట వీరగాథగా నారంభమైన భారత మిపుడు బ్రాహ్మణ మతగ్రంథమై శివుఁడు, విష్ణువు, వరుసగాఁ బరమేశ్వరత్వపదవిని గాంచినవారై, యొక ఆస్తిక గ్రంథముగాఁ దయారైనది. భగవద్గీత యీ కాలమునకుఁ జెందినది, కాని యందలి తత్త్వవిషయములన్నియు మహాభారతము చివరికాలమునకుఁ జెందియుండవలెను. ఏడెనిమిది భాగములలోఁ దత్త్వము, మతము, రాజతంత్రము, ధర్మశాస్త్రము మున్నగునవి చర్చింపఁబడెను, బ్రాహ్మణమతము కొలదిమంది కుద్దేశింప

౧ ఒకే వ్యక్తి యీ గ్రంథకర్త యగునని చెప్పుట సందేహాస్పదమైనది

ము గతించి, నూత్నవిశ్వాసములను, మతాచరణ విధానము లీనమొనర్చుకొనిన సందర్భములో పూర్వవిజ్ఞానములోని రుములను నూత్నదశావసరముల కనుగుణముగాఁ బునః చేయవలెనవచ్చెను ఉపనిషత్తుల అద్వైతమునకును ప్రజల సములకును సమన్వయము నిర్మించు యత్నములు జరిగి మైన సామరస్యవిధానము నిర్ణయింపఁబడలేదు భగవద్గీతా నిష్కలంకమైన యంతర్విలోకనశక్తితోడను, సమన్వయ ంతోడను, నూతనమతతత్త్వములన్నిటి కాధారమయ్యెను ములకుఁ జెందిన భిన్నకర్తల కృతుల కాకరమై, చరిత్రము ల్పనికగాథలకు, రాజధర్మములకు నీతిధర్మతత్త్వశాస్త్రములకు న సర్వవిజ్ఞానస్వరూపమై ప్రకాశించినది ౧

మహాభారత రచనాకాలము మనకు సరిగాఁ దెలియదు బౌద్ధమత ముద కాలమున మహాభారతమున్నదని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును దీని పమించుచుంచు క్రీ పూ ౫ వ శతాబ్దమునాటికి రచింపఁబడియుండె మెక్డొనల్ భావమైయున్నది ఇందు బుద్ధుని స్మరణయే లేని కారణమునఁ ఈ బలము కలుగుచున్నది పాణినికి భారతమందలి పాత్రలసంగతి తెలియును భాష్యమ్ సూత్ర: ౮ ౩ ౯ వాసుదేవార్జునాభ్యామ్ వుణ్ ౪ ౩ ౯ ౮ అశ్వ త్రిముల భారతమును మహాభారతమును స్మరించియున్నవి (గృహ్యసూత్ర ౪) గుప్తచక్రవర్తుల కాలములోని యొకశాసనము మహాభారతమా కాలమున చెప్పుచున్నది అశ్వఘోషుడు తన బుద్ధచరితమునందును సౌందరనందము భారతమును పేర్కొనెను బోధాయనుఁడు తన ధర్మసూత్రములలో రెండుశ్లోక ము దాహరించెను అందొకటి భారతములోని యయాతి చరిత్రములోనిది) రెండవది భగవద్గీతలోనిది (౨ ౨౨ ౯?) ఇతఁడు క్రీ పూ ౪౦౦ వాఁడు ములన్నిటిని బట్టిచూడ మహాభారతము బుద్ధుని కాలమునాటికి సుస్థాపితమై స్పష్టము కాని మహాభారతభాగము లేయే భిన్నచరిత్రల కాలములకుఁ జెంది రిగా నిశ్చయించి చెప్పఁజాలము క్రీ పూ ౫వ శతాబ్ది సంతరమైనను, చాల చయితలు తమ వికాసమొందిన నూత్ననైతికమతభావములనందుఁ జొప్పించుట దనుగుణముగాఁ గొన్ని మార్పులుచేయుటకాని జరుగలేదని నిశ్చయింపఁజాలము గములు పురాణకాలమునకుఁ జెందినవనియు క్రీ వె ౨వ శతాబ్దివరకు గ్రంథము మునేయున్నదనియుఁ గొందరభిప్రాయపడినారు క్రీ వె ౫౦౦ నాటికి మహా ం నిశ్చయముగా గుర్తింపఁబడెననియు క్రీ వె ౫౦౦ నాటికిది నేటిరూపమునే యుండెననియుఁ జెప్పవచ్చును (బూలర్ క్రిస్టే మహాభారతపరిసమునకు ర్జము) ఏది యెట్లున్నను గ్రంథము క్రీ పూ ౫౦౦ నాటి కేస్థితిలో నున్నదో యిప్పటి స్థితిలో నవివృద్ధమై యున్నది

విషయపరంపర చేరుచుండుటచే, దానిని నందు జీర్ణించుట కష్టకార్యమై పోయినది, కాని యీ పని దిగ్విజయముగాఁ గొనసాగి, మహాభారత రూపమున ఫలించినది పామఁజనగీతములకు, నూతనజాతుల మూఢ విశ్వాసములకు నొకవంకను, నార్యుల మతానుష్ఠానదీక్ష కింకొకవంకను జరిగిన అనంతప్తకరమైన సామరస్యము గ్రంథముఖమున ముద్రితమై గోచరించును వ్యాసుఁడు తన శక్తినంతను వినియోగించి గ్రంథ రచనము చేసెను నాఁటివాతావరణమున సంచారములో నున్న గాథా సంప్రదాయములను, వీరపూజలను, యుద్ధసంఘటనములను, హృత్కంపము కలిగించు శౌర్యప్రకటనములను, నీతినియమములు లేని భిన్న దేవతలకు వైదికనామకరణ మొనర్చి వానికి సమన్వయమొనర్చి విశ్వవిస్తృతిగల మహాకావ్యముగా వ్యాసుఁడుఁ నిర్మింపఁగలిగెను గీతా రూపము మొదటిది, ఉత్తరరూపము భారతము బహుదేవతారాధనము కర్మకలాపము వ్యవహారములోనున్న దినములలో నిది రచింపఁబడి యుండవచ్చును వైదికదేవతలైన యిందాగ్నుల యారాధనము గల భాగము లీక్షకాలమునకుఁ జెందినవి ఆ దినములలో స్త్రీల కధికమైన స్వాతంత్ర్యమున్నది, వర్ణకాఠిన్యము లేదు ఉతశాభారతత్త్వము గాని ఆత్మతత్త్వము గాని, అవతారవాదము గాని, నాఁడు లేదు కృష్ణుఁ డొక చారిత్రక పురుషుఁడుగా సుప్రసిద్ధుఁ డయ్యెను యవనులు, పహ్లవులు, శాకజాతివారు దేశమునందుఁ బ్రవేశించినది రెండవ దశ సృష్టిస్థితిలయ కారకులైన బ్రహ్మ, విష్ణువు, శివుఁడు నొకే బ్రహ్మమునకు రూపములైన త్రిమూర్తిభావము వ్యాప్తిలో నున్నది మొదట నింద్రుఁడు చూపిన పరాక్రమశౌర్యములిపుడు విష్ణువునకు నొకప్పుడు శివునకుఁ గల్పింపఁబడెను మొదట వీరగాథగా నారంభమైన భారత మిపుడు బ్రాహ్మణ మతగ్రంథమై శివుఁడు, విష్ణువు, వరుసగాఁ బరమేశ్వరత్వపదవిని గాంచినవారై, యొక ఆస్తిక గ్రంథముగాఁ దయారైనది భగవద్గీత యీ కాలమునకుఁ జెందినది, కాని యందలి తత్త్వవిషయములన్నియు మహాభారతము చివరికాలమునకుఁ జెందియుండవలెను ఏడెనిమిది భాగములలోఁ దత్త్వము, మతము, రాజతంత్రము, ధర్మశాస్త్రము మున్నగునవి చర్చింపఁబడెను, బ్రాహ్మణమతము కొలదిమంది ఉద్దేశింప

౧ ఒకే వ్యక్తి యీ గ్రంథకర్త యగునని చెప్పుట సందేహాస్పదమైనది

ర్చుటకొఱ కనాగరకజాతుల నాశ్రయించినవి యుఁ జెప్ప వచ్చునేకాని, విష్ణ్వవతారము కాదని స్పష్టమగును రామాయణము ప్రకటించు మతము బహుదేవతారాధనము, బాహ్యము ఇంద్రాదివత్యము గల వైదిక దేవత లిందుఁ గలరు నూత్నదేవతలైన, కామ, కుబేర, కార్తికేయులును, ఉమాగంగా లక్ష్మీదేవులును, దేవతాస్థానము లోనఁగఁ బడిన సర్పరాజైన శేషఫణి, మర్కటమైన హనుమంతుఁడును, నెలుగుబంటియైన జాంబవంతుఁడును, గరుడపక్షియు, జటాయువును, శివునివాహనమైన వృషభమును ముఖ్యస్థానమును బడసినవి యాగమే పూజావిధానము విష్ణువునకు, శివునకు నగ్రస్థానము లున్నను, పర్వవృక్ష నదీపూజలున్నవి కర్మయుఁ బునర్జన్మవిశ్వాస మున్నవి మతశాఖలు లేవు రెండవదశలో యవనులు, పార్థియనులు, సిథియనులు పేర్కొనఁ బడిరి రాముఁడు విష్ణ్వవతారమని స్థాపించుయత్నము లున్నవి

తత్కాలాచార విశ్వాసములను రామాయణమే విశేషముగాఁ బ్రదర్శించినను, మతతత్త్వదృక్పథములో మహాభారతమునకుఁ గల ప్రాముఖ్యము రామాయణమునకు లేదు గృహస్థధర్మము నది పోషించి మోక్షసంపాదనమునకు సంసారపరిత్యాగ మవసరములేదని చెప్పినది గావున, రామాయణము బౌద్ధసన్యాసిమతమునకుఁ బ్రతిఘటన రూపముగా నుద్భవించినదని కొందరు తలఁచుచున్నారు

రామాయణము బుద్ధుఁడు నాస్తికుఁడనిఁ స్మరించియుండుటచే, మహాభారత కాలమునకుఁ తరువాతనే రామాయణ రచనము జరిగియుండుననియు, నందలి కథమాత్రము మహాభారత పూర్వగాథయే యైయుండవచ్చుననియుఁ దోఁచుచున్నది

భారతీయ తత్త్వశాస్త్రాభిమానియైన సత్యప్రియునకుఁ గౌతుకము గలిగించు మహాభారతభాగములు, సనత్సుజాతీయము, భగవద్గీతా మోక్షధర్మము, అనుగీతయు నైయున్నవి యుద్ధపరిసమాప్తికాలమున నర్జునుఁడు యుద్ధారంభవేళ శ్రీకృష్ణుఁడు తన కుపదేశించిన గీత నుపదేశింపుమని కోరగా, దత్తమానసమైన యోగదృష్టి తిరిగి లభించుట

౧ అయోధ్యాకాండము

విషయపరంపర చేరుచుండుటచే, దానిని నందు జీర్ణించుట కష్టకార్యమై పోయినది, కాని యీ పని దిగ్విజయముగాఁ గొనసాగి, మహాభారత రూపమున ఫలించినది పాపుంజనిగీతములకు, నూతనజాతుల మూఢ విశ్వాసములకు నొకవంకను, నార్యుల మతానుష్ఠానదీక్ష కింకొకవంకను జరిగిన అనంతప్రకరమైన సాంగత్యము గ్రంధముఖమున ముద్రితమై గోచరించును వ్యాసుఁడు తన శక్తినంతను వినియోగించి గ్రంధ రచనము చేసెను నాఁటివాతావరణమున సంచారములో నున్న గాధా సంప్రదాయములను, వీరపూజలను, యుద్ధసంఘటనములను, హృత్కం పము కలిగించు శౌర్యప్రకటనములను, నీతినియమములు లేని భిన్న దేవతలకు వైదికనామకరణ మొనర్చి వానికి సమన్వయమొనర్చి విశ్వ విస్తృతిగల మహాకావ్యముగా వ్యాసుఁడు నిర్మింపఁగలిగెను గీతా రూపము మొదటిది, ఉత్తరరూపము భారతము బహుదేవతారాధనము కర్మకలాపము వ్యవహారములోనున్న దినములలో నిది రచింపఁబడి యుండవచ్చును వైదికదేవతలైన యింద్రాగ్నుల యారాధనము గల భాగము లీక్షకాలమునకుఁ జెందినవి ఆ దినములలో స్త్రీల కధికమైన స్వాతంత్ర్యమున్నది, వర్ణకాఠిన్యము లేదు మతశాఖాతత్త్వము గాని ఆత్మతత్త్వము గాని, అవతారవాదము గాని, నాఁడు లేదు కృష్ణుఁ డొక చారిత్రిక పురుషుఁడుగా సుప్రసిద్ధుఁ డయ్యెను యవనులు, పహ్లవులు, శాకజాతివారు దేశమునందుఁ బ్రవేశించినది రెండవ దశ సృష్టిస్థితిలయ కారకులైన బ్రహ్మ, విష్ణువు, శివుఁడు నొకే బ్రహ్మమునకు రూపము లైన త్రిమూర్తిభావము వ్యాప్తిలో నున్నది మొదట నింద్రుఁడు చూపిన పరాక్రమశౌర్యములిపుడు విష్ణువునకు నొకప్పుడు శివునకుఁ గల్పింపఁబడెను మొదట వీరగాధగా నారంభమైన భారత మిపుడు బ్రాహ్మణ మతగ్రంథమై శివుఁడు, విష్ణువు, వరుసగాఁ బరమేశ్వరత్వపదవిని గాంచినవారై, యొక ఆస్తిక గ్రంధముగాఁ దయారైనది భగవద్గీత యీ కాలమునకుఁ జెందినది, కాని యందలి తత్త్వవిషయములన్నియు మహాభారతము చివరికాలమునకుఁ జెందియుండవలెను ఏడెనిమిది భాగములలోఁ దత్త్వము, మతము, రాజతంత్రము, ధర్మశాస్త్రము మున్నగునవి చర్చింపఁబడెను, బ్రాహ్మణమతము కొలదిమంది ఉద్దేశింప

౧ ఒకే వ్యక్తి యీ గ్రంథకర్త యగునని చెప్పుట సందేహాస్పదమైనది

ప్రమాణములను గుర్తించెను. కొన్ని చోటులందు న్యాయశాస్త్రమునకుఁ జెందిన నాలుగు ప్రమాణములిందుఁ బేర్కొనఁబడెను.౧ వేద ప్రమాణ విరోధులు౨ నది తప్పక ఖండించును. వేదనిందకులైన నాస్తికుల వాదమును సాంఖ్యతత్త్వాభిమానియైన పంచశిఖుఁడు౩ నిరసించెనుఁ లోకాయతులును౪ పేర్కొన బడిరి. హేతుమంతులైన పండితులు, ఆత్మ, సత్యమును, నిత్యత్వమును దృఢీకరించుచు, "భూమండల మంతయు సంచరించుచుండిరి"౫ "దిగంబరుఁడై యున్మాదునివలె నొకఁడు కాశీ క్షేత్రమున గంతులిడి, ప్రజల నాశ్చర్య చకితుల నొనర్చె" నను వాక్యములు జైనుల నుదాహరించినవి౬ బౌద్ధమత ప్రతిఘటనము కన్పట్టును. "నీ వంతి కాంతిగల దానవగుటకుఁ గారణ మేమి?" యని యొక కాంత యింకొకకాంత నడుగగా, నామె కిట్లు బదులు చెప్పెను "నేను కాషాయి వస్త్రములనుగాని నారచీరలనుగాని ధరించలేదు, ముండిత శిరముగాని, జటాభారము కాని నాకు లేదు"౭ మతద్రోహము వేదనింద నరకహేతువులనియు క్షుద్రజన్మములకుఁ గారణములనియుఁ జెప్పఁబడెను. మహాభారతములో నొక పాత్రయిట్లు చెప్పుచున్నది "నేను నక్కనై పుట్టుటకుఁ గారణము, పూర్వజన్మములో నే నొక కృత్రిమ పండితుఁడను, దర్కవాదిని, వేదనిందకుఁడను, కుతర్కము, నడివాదము చేయుచు, సభాముఖముల నుపన్యసించుచుఁ, బురోహితుల నిందించుచు బ్రహ్మాస్తిత్వవాదములను నిరసించుచు, నాస్తికుఁడనై, సంశయాత్మకుఁడనై, నేను నొక పండితుఁడ నను నహంకారముతో నుంటిని"౮ పురాణేతిహాసములును బ్రమాణములే యని చెప్పఁబడెను౯ వేదప్రమాణమును గూర్చి యుచితచిత సంశయము కూడ

౧ ౧౨౦ ౫౬ ౪౧
౨ ౨౦ ౭౧ ౧
౩ శాంతిపర్వమ్ ౨౧౮
౪ ౧౦ ౭౦ ౫౬
౧౨౦ ౧౯ ౨౬
౫ ౧౪౦ ౬౧౮
౬ ౧౬౦ ౧-౩౮ చూ. ౧౨౦ ౧
౭ ౧౨ ౮౦ ౬ ౪౮
౮ ౧౨ ౦ ౩౬౯ ౨

వ్యక్తమయ్యెను "వేదము బోధించునది"[1] విధినిషేధాతీతులకు వేదమును ప్రమాణము కాదని చెప్పిన యుపనిషదభిప్రాయ మిచట సూచింపఁబడెనని తోఁచును

మహాభారతము వేదమతము నంగీకరించి, దానిని విశేషముగ వికసింపఁజేయునది పూర్వధర్మమును బోషించి, నూతనదేవతల ప్రవేశమును కనుకూలమొనర్చినది ఇంద్రుఁడు దుర్బలుఁడయ్యెను, సూర్యకుటుంబ దేవతయైన విష్ణువు గుణములు శక్తులు అగ్నిసూర్యులకు సంక్రమించి నవి యముఁడు తనఘనతను నిలుపుకొనును గాని, ధర్మరాజగును "కొందరు తలచునట్లు యముఁడు మృత్యువు కాదు సుకృతుల కానంద మును, పాపులకు దుఃఖమును నొసఁగువాఁడు యముఁడు"[2] వాయు వరుణులు తమ గౌరవములను గోల్పోయిరి ప్రజాపతి యథాస్థానము నలంకరించెను విష్ణువు, శివుఁడు ప్రాముఖ్యము పొందకపూర్వము సుప్రసిద్ధుడై యుండెను ప్రథమ బౌద్ధపాలీ సారస్వతమున నిట్టి దశ యున్నది రెండవఘట్టములోఁ త్రిమూర్తిభావముదయించెను బ్రహ్మ విష్ణు, శివులు, పరమేశ్వరుని భిన్నరూపములే, పదవిలోఁ బరస్పర సహ కారబంధము గలవారు ఈ విషయము మెగస్తనీసుకుఁ దెలియును స్పష్టములైన భేదలక్షణములు దెలియకున్నను, విష్ణు శివు లిరువురు దేవతాశ్రేష్ఠులై రిరువురుసులభముగా నొండొరులతోఁగలిసిపోయిరి[3] ఒకగీతము విష్ణుపరముగా శివునికి, శివపరముగా విష్ణువునకుఁ జెప్పఁ బడెను ఈ మూఁడవదశలో నితిహాస వీరుఁడగు కృష్ణునకు విష్ణువుతో నైక్యము కల్పింపఁబడినది కృష్ణతత్త్వము ప్రకృతివస్త్వారాధన యందలి మూఢవిశ్వాసములను, గిర్యకలాపమును దిగఁద్రొక్కినది కృష్ణుని కాళీ రు శిరోనాట్యమున కర్థము, కృష్ణుఁడు నాగపూజను నిర సించుటయే కృష్ణునివలన నింద్రుని పరాజయము వైదికసంప్రదాయము నకు బరాజయము, విష్ణుతత్త్వమునకు విజయము

[illegible]

[illegible]

[illegible]

దేవతలందరిలో శ్రేష్ఠుఁడొకఁ డున్నాఁడను తత్త్వమింకను బ్రచారములోనున్నది నేను నారాయణుఁడను, సృష్టికర్తను, నాశకారకుఁడను, నేనే విష్ణువును, బ్రహ్మను, దేవతాధిపతియైన యింద్రుఁడను నేనే నేను గుబేరుఁడను, యముఁడను, శివుఁడను, సోముఁడను, గాశ్యపుఁడను, ప్రజాపతిని ''౧ ఉపనిషత్తుల యేకేశ్వరతత్త్వము ప్రబలమై, దేవతలందరు నొక బ్రహ్మరూపములని వ్యక్తీకరించును దేవుని అంతర్యామిత్వ మంగీకరింపఁబడెను ఉపనిషత్తుల నిర్గుణబ్రహ్మము సగుణబ్రహ్మమై, యీశ్వరుఁడనియు, శివ, విష్ణు, కృష్ణ౨ నామములను బొందెను నిష్కామభక్తియే మహాభారతమత సారము నిర్గుణబ్రహ్మము పూజావిధానమున కనుకూలము కాదు అందుచే సకల కల్యాణగుణమూర్తియగు నీశ్వరుఁడు మహాభారతమునకు దేవుఁడయ్యెను, సగుణ నిర్గుణమూర్తులలో నిర్గుణబ్రహ్మమే పరమ సత్యమను నమ్మకమున్నది ౩ వ్యక్తమైన వాసుదేవునికంటె సవ్యక్తబ్రహ్మనుభికుఁడు అవ్యక్తబ్రహ్మమే పరమసత్యము, నిత్యము, అవినాశము, అది కారమునైనది ' ౪ కాని ప్రాధాన్యము సగుణమూర్తియైన వాసుదేవుని కీయఁబడెను మతానుష్ఠానదృక్పథములో నీభావము నుపనిషత్తులును బోషించినవి ౫

భిన్నమార్గములొకే సత్యమునకుఁ దీసికొనిపోవు నను నొక విధమైననిశ్చయజ్ఞానముచేఁ బ్రజాసమూహములోనున్న భిన్నవిశ్వాసములను మహాభారత మంగీకరించినది పంచజ్ఞానతత్త్వములు, నారాయణ తత్త్వమునే బోధించి, భిన్నభావములతో సర్చించినవి జ్ఞానహీను లీ రహస్యము నెఱుఁగరు '' పూర్వమై దికమతముఁ క్రమముగా నితిహాసములలో నవ్య హిందూమతముగా మారినది అవైదికములై ఆగమవర్గము నకుఁ జెందిన శాక్త, పాశుపత, శైవ, పాంచరాత్రతత్త్వములు హిందూమతములో మిళితములైనవి దేవాలయ విగ్రహారాధనము,

---

౧ ౩౪ ౧౮౫ ౫

౨ ఏతఁజలి శివభాగవతులగూర్చి ఎత్తిసంగించెను చూడు మహాభాష్యము ౨౪ ౬ ౩ శాంతిపర్వము ౩౩౫ ౨౧ ౨౮ (౪) శాంతిపర్వము ౧౬౨ ౧౦ ౫ చూడు కఠోపనిషత్తు ౧౪ ౭౭౦ శ్వేతాశ్వతరము ౪ ౨౦ ౬౪ ౨౧ ముండకము ౩౪౨ ౩

పుణ్యతీర్థయాత్రలు క్రమముగా వచ్చిచేరినవి. మహాభారతమునఁ బ్రసంగింపఁబడిన భిన్నతత్త్వముల జ్ఞానమును, శాస్త్రనిర్మాణ యుగమున బ్రహ్మసూత్రార్థ నిర్ణయప్రయత్నముల నర్థముచేసికొనుటకవసరమై యుండును గాన, వానిని సంగ్రహముగా మనమిచటఁ దెలిసికొనుట మంచిది.

౬

దుర్గాపూజ

మహాభారత భీష్మపర్వారంభమున దుర్గాపూజ పేర్కొనఁబడినది. యుద్ధారంభమునకు ముందుగా దుర్గాదేవికిఁ బ్రణామమాచరించి, విజయమిమ్మని ప్రార్థింపు మని కృష్ణుఁ డర్జునునికిఁ జెప్పినాఁడు.౧. మొదటి దశలో నీమె వింధ్యాద్రియందలి జాతులచే, పూజింపఁబడిన కన్యాదేవి. త్వరలోనే యీమె శివుని భార్యయై ఉమాదేవి యైనది. మార్కండేయపురాణమునందును, హరివంశములోని రెండుశ్లోకములందును,౨. నొక గొప్పమతశాఖకు నీ దుర్గాంబ మూలాధారమైనది. ౭-వ శతాబ్ది పూర్వభాగమున బాణకవి చండీశతకమును రచించెను.

శక్తిపూజ మొదట ననార్యజాతులలోనుండి, తరువాతఁ గ్రమముగా నార్యులచే నంగీకరింపఁబడినది. ఈమె భయంకరరూపిణియై, విలయశక్తుల కాధారమైన కారణమున, రుద్రుని భార్యగాఁ జేయఁబడినది. ఋగ్వేదమునందలి దేవస్వరూపములతో నీమెను గలుపుటకు రుద్రాణి, భవాని-యను నామకరణములచేఁ బ్రయత్నములు చేయఁబడెను. సర్వదేవతాశక్తిరూపమును స్తుతించుటకు రచితమైనదని చెప్పఁబడిన దేవీ

౧. వీరల యామెకు దివ్యనామము లీయఁబడెను కుమారి, కాళి, కపాలి, మహాకాళి, చండి, కాంతారవాసిని, యున్నవి. విరాటపర్వమున యుధిష్ఠిరుఁడు దుర్గాప్రార్థన చేసెను. యొక శ్లోకమునందు (౬-౮) [illegible]లలో సురాపానము, మాంసభక్షణము, బలిహింసలు చేయుచు మహిషాసురుని చంపినదానిగా స్తోత్రమున్నది [illegible] నీలవర్ణముగా వర్ణింపఁబడినది కావున నామె కృష్ణుని చెలియ లనియుఁ బలుకఁబడెను.

౨. డా, [illegible] మాక్నికల్ (దేవీస్తోత్రములు)

సూక్తము ౧ శాక్తేయమతమున కాధారమైనది అందలి యారవశ్లోక మిట్లున్నది "బ్రహ్మద్వేషియైన దుర్మార్గుని ఖండించుటకు రుద్రుని కొఱకు నేను ధనుస్సు నెక్కుపెట్టుచున్నాను మానవునికొఱకు నేను రణ మొనర్తును ద్యావాపృథివులు నేనావరించియున్నాను" ఆకాశముతో నారంభించిన యీ జగమంతటిని బరమాత్మనుండి యావిష్కరించునట్టి శక్తి యీమె 'నేను వాయువువలె సంచరించి సర్వమును గల్పింతును' ౨ అసురుల నోడించి కాంచిన జయగర్వాంధులైన దేవతలకు బుద్ధిచెప్పిన దేవిగాఁ గేనోపనిషత్తునం దీమె వర్ణింపఁబడినది తుదకామె దేవేంద్రునెదుట నొక సుందరాంగిరూపమునఁ బ్రత్యక్షమై ఉమాహైమవతి యను పేరుతో నాఁతనికి జ్ఞానోపదేశమొనర్చును తరు వాత నామె బ్రహ్మయొక్క మాయాశక్తియైనది ఈ దేవియొక్క శక్తి సాహాయ్యము లేకుండ సృష్టిస్థితి లయకార్యములను బరమేశ్వరుఁడు చేయఁజాలఁడని యొకతత్త్వవ్యాఖ్య బయలుదేరినది ఈశ్వరుఁడు సృజించునపు డాతఁడు వాక్ఛక్తిచేతను, రక్షించునపు డాతఁడు శ్రీ లేక లక్ష్మీశక్తిచేతను, లయముచేయునపుడు దుర్గాశక్తిచేతను నావహింపఁ బడునని చెప్పుదురు సర్వజీవస్థితికాధారము, పోషకము, నాశకమునైన శక్తి యీశ్వరి శక్తిమతశాఖ నార్యవంత మొనర్చుటకు యత్నములు చేయఁబడినను, నేటివఱకుఁగూడ వాడుకలోనున్న కొన్ని శాక్తేయుల యాచారములవలన లోపభూయిష్ఠమైనదని తెలియఁగలదు

౯

పాశుపతతత్త్వము

మహాభారతమునందు శివునకు సంబంధించిన పాశుపతద్వైతతత్త్వము చెప్పఁబడినది ౩ ప్రకృతినాశనశక్తుల మూర్తియైన ఋగ్వేదమందలి

౧ ఆర్ వి ౧౦ అ ౧౨౫ ౨ ౧౦ ఆ ౧౩ ౮

౩ (శాంతిపర్వమ్ ౩ ౪౯ ౮౬౪) నారాయణీయ ప్రకరణము నందుఁ బంచ మత తత్త్వములలోనిది యొకటిగాఁ జెప్పఁబడెను వనపర్వమునందర్జునుఁడు నామాద్రి సింహానాథుఁడై, దేవగణపరివృతుఁడై యున్న పశుపతియొద్దఁ బాశుపతాస్త్రమును బడసె నని యున్నది ఇతఁడీ ఋగ్వేదమునందలి మరుద్గణాధిపతియైన రుద్రుఁడని తలంపవచ్చును

(మం ౧౧౪,౮) రుద్రుడు, శతరుద్రీయమునందుఁ బశుపతియై నాఁడు బ్రాహ్మణములందు రుద్రునకుఁ బర్యాయపదముగా శివశబ్దము వాడఁబడెను పాశుపతతత్త్వము రుద్ర-శివ సంప్రదాయమైనది

సర్వదర్శనసంగ్రహమందును, ౧ అద్వైతానందుని బ్రహ్మవిద్యాభరణమందును, పాశుపతతత్త్వ వివరణమున్నది తన వేదాంతసూత్రభాష్యమున శంకరుఁ డీ ద్వైతతత్త్వమును విమర్శించినాఁడు ౨ దీని ముఖ్యములైన పంచప్రమాణములు నిట్లున్నవి (౧) కారణము జగమునకు సృష్టిస్థితిలయకారకుఁడు, శాశ్వత పరిపాలకుఁడు, పతి లేక ప్రభువైనవాఁడు కారణము (౨) కార్యము ఇది కారణముపై నాధారపడినది కార్యమున విద్య, కళలు లేక నింద్రియములు, జీవులు లేక పశువులు నున్నవి సర్వస్థితిజ్ఞానములు, పంచభూతములు, పంచగుణములు, పంచేంద్రియములు, పంచకర్మేంద్రియములు, బుద్ధిచిత్తాహంకారములు పతిపై నాధారపడియున్నవి (౩) యోగము లేక శిక్షణము మానవుఁడు మానసికశిక్షచే దేవుని జేరు విధానము (౪)విధి లేక నియమములు, అనగా ధర్మానుష్ఠానమార్గములు (౫)దుఃఖాంతము దుఃఖనిర్మూలనమగు మోక్షము, పూర్ణజ్ఞాన క్రియాశక్తులు గల స్థితి, మోక్షావస్థయందైనను, జీవి తన ప్రత్యేక వ్యక్తిత్వమును గలిగియే యుండి, స్వేచ్ఛారూపములను బొందుచు నే పనినైనను సంకల్పమాత్రమునఁ జేయఁగలిగి యుండును వైశేషికసూత్రములకు మొదటి వ్యాఖ్యాతయైన ప్రశస్తపాదుఁడును, న్యాయభాష్యమునకు టీక వ్రాసిన ఉద్యోతకారుఁడును, పాశుపతతత్త్వవాదులు

౮

వాసుదేవుఁడగు కృష్ణుఁడు

ఇపుడు మనము చర్చించునది మహాభారతమున సుప్రసిద్ధమైన వాసుదేవ కృష్ణతత్త్వము ఇది భగవద్గీతకును, నభినవ వైష్ణవమతము

౧ ౧౬ ౮ అధ్యాయము

౨ శంకరభాష్యము ౨౪ ౨ ౩౮ ౪౯

నకు నాధారమైనది భాగవతమతాభివృద్ధిలో నాలుగు దశ లున్నవని గార్బే చూపినాఁడు మొదటిదశలో నిది బ్రాహ్మణతత్త్వమునకు వేరైనది గార్బేభావములో క్రీ పూ ౩౦౦ వఱకు వ్యాపించిన ప్రథమదశా లక్షణము లేవనగా, కృష్ణ వాసుదేవాత్మకమైన యేకేశ్వరవాదము, సాంఖ్యయోగములతోడి సఖ్యభావము, మతస్థాపకుని దైవముగా నొనర్చిన విషయము, భక్తిభావముచే నతిశయమైన మతతత్త్వము నై యున్నవి వేదాంతసూత్రభాష్యకారులచే విమర్శింపఁబడిన అవైదిక లక్షణములుగల యీ మత మీ దశకుఁ జెందినది ఈ మతము బ్రాహ్మణభావపూరితమగుట కృష్ణుఁడే విష్ణువనుట, విష్ణువునకత్యంత ప్రాముఖ్యము నిచ్చుట, విష్ణువు గొప్ప దేవుఁడనుటయే కాక, సర్వదేవతలకు నగ్రగణ్యుఁడనుటయు నీరెండవదశకు (క్రీ పూ ౩౦౦) జెందినవి విష్ణువు నారాధించువారు వైష్ణవు లను శబ్దప్రయోగము మహాభారతమునఁ గలదు ౧ వేదము నందలి విష్ణ్వారాధనమున నిర్వ్యాజ కృపాసిద్ధాంతము లేదు మూఁడవదశ భాగవతము వైష్ణవమతముగా మారుట వేదాంత సాంఖ్యయోగతత్త్వభావము లిందుఁ గూర్పఁబడినవి క్రీ వె ఒకటిమొదలు పదిరెండవశతాబ్దివఱకు నిట్టి పరివర్తనము జరిగినదని గార్బే యభిప్రాయపడినాఁడు రామానుజుఁడు వైష్ణవతత్త్వనిర్మాణము చేయుట తుదిదశ ఇచట మనకు మొదటి రెండు దశలతోడనే సంబంధము

హరిగితా ౨ భగవద్గీత ౩ లలోఁ జెప్పఁబడిన సిద్ధాంతము శ్వేతద్వీపమునందుఁ బరమేశ్వరుఁడు, నారదునకుఁజేసిన వాసుదేవనాయకమైన భాగవతమతోపదేశమే

మహాభారతమందలి నారాయణీయుప్రకరణములో నరనారాయణులను జూచుటకు, నారదుఁడు బదరికాశ్రమమునకుఁబోయిన కథ గలదు

---

౧ ౧౮౩ ౬౯౩

౨ ౩౪౮ ౪౩ ఇదియొక ఏకాంతికమతము నారాయణీయము సాత్వతము, ఏకాంతికము భాగవతము పాంచరాత్రము సమానార్థకపదములుగా వాడబడినవి ఈ శాఖకు, ముఖ్యాధారగ్రంథములు మహాభారత నారాయణీయ ప్రకరణము, శాండిల్యసూత్రములు భాగవత పురాణము పాంచరాత్రాగమములు రామానుజుని యొక్కయు

(మం ౧౧౪, ౮) రుద్రుడు, శతరుద్రీయమునందుఁ బశుపతియై నాఁడు బ్రాహ్మణములందు రుద్రునకుఁ బర్యాయపదముగా శివశబ్దము వాడఁబడెను పాశుపతతత్త్వము రుద్ర-శివ సంప్రదాయమైనది

సర్వదర్శనసంగ్రహమందును, ౧ అద్వైతానందుని బ్రహ్మవిద్యాభరణమందును, పాశుపతతత్త్వ వివరణమున్నది తన వేదాంతసూత్రభాష్యమున శంకరుఁ డీ ద్వైవతత్త్వమును విమర్శించినాఁడు ౨ దీని ముఖ్యములైన పంచప్రమాణములు నిట్లున్నవి (౧) కారణము జగమునకు సృష్టిస్థితిలయకారకుఁడు, శాశ్వత పరిపాలకుఁడు, పతి లేక ప్రభువైనవాఁడు కారణము (౨) కార్యము ఇది కారణముపై నాధారపడినది కార్యమున విద్య, కళలు లేక నింద్రియములు, జీవులు లేక పశువులు నున్నవి సర్వస్థితిజ్ఞానములు, పంచభూతములు, పంచగుణములు, పంచేంద్రియములు, పంచకర్మేంద్రియములు, బుద్ధిచిత్తాహంకారములు పతిపై నాధారపడియున్నవి (౩) యోగము లేక శిక్షణము మానవుఁడు మానసికశిక్షచే దేవుని జేరు విధానము (౪)విధి లేక నియమములు, అనగా ధర్మానుష్ఠానమార్గములు (౫)దుఃఖాంతము దుఃఖనిర్మూలనమగు మోక్షము, పూర్ణజ్ఞాన క్రియాశక్తులు గల స్థితి, మోక్షావస్థయందైనను, జీవి తన ప్రత్యేక వ్యక్తిత్వమును గలిగియే యుండి, స్వేచ్ఛారూపములను బొందుచు నే పనినైనను సంకల్పమాత్రమునఁ జేయఁగలిగి యుండును వైశేషికసూత్రములకు మొదటి వ్యాఖ్యాతయైన ప్రశస్తపాదుఁడును, న్యాయభాష్యమునకు టీక వ్రాసిన ఉద్యోతకారుఁడును, పాశుపతతత్త్వవాదులు

౮

వాసుదేవుఁడగు కృష్ణుఁడు

ఇపుడు మనము చర్చించునది మహాభారతమున సుప్రసిద్ధమైన వాసుదేవ కృష్ణతత్త్వము ఇది భగవద్గీతకును, నభినవ వైష్ణవమతము

౧ ౧౬ ౮ అధ్యాయము

౨ శంకరభాష్యము ౨౪ ౨ ౩౮ ౪౯

రచింపఁబడియున్నది బుద్ధుఁడవతారముగాఁ జెప్పఁబడలేదు భీష్ముఁడు యుధిష్ఠిరునకుఁ జెప్పిన ఉపరిచరవసుచరిత్రము వ్యూహములను పేర్కొనలేదు ౧ దీనివలన రెండు విషయములు స్పష్టములగుచున్నవి భాగవతమత మేకేశ్వరమతమనియు, నందలి మోక్షసాధనము భక్తి మార్గమనియుఁ దెలియుచున్నది పశువధ నిరసింపఁబడెను పశుహింస చేయరాదని చెప్పిన కారణముననే బుద్ధుఁడు విష్ణ్వవతార పురుషుఁడని చెప్పఁబడెను భక్తికర్మాభ్యాస మేకకాలమునఁ జేయవలెనని యీ మతము చెప్పెను ౨ సంసార పరిత్యాగముతోడి సన్న్యాస మీ మత మంగీకరింపదు ౩

భగవంతుని మొదటి ప్రసిద్ధనామము వాసుదేవుఁడు ౪ ' నిత్యుఁడు, ప్రేమనిలయుఁడు, దయాసముద్రుఁడు, అబోధ్యుఁడు నైన దేవుఁడే వాసు

౧ మొదట చిత్రశిఖండులచే స్థాపితమైన పాంచరాత్రమతము నుపరిచరవసువు స్వీకరించెను భగవంతుని సాన్నిధ్యమున నీ తత్త్వమును మొదట ఋషులు ప్రతిపాదించిరి భగవంతుఁడిట్లు చెప్పెను మీరు ఉత్కృష్టములగు లక్ష శ్లోకములను రచించిరి అవి వేదానుకూలములై మానవుల కవసరములగు సర్వనియమములను గలిగియున్నవి కర్మ ధ్యాన మతమార్గముల రెంటి నవి చెప్పును ఈశాస్త్రము గురుశిష్యపరంపరమూల మున బృహస్పతివఱకు వచ్చును బృహస్పతినుండి వసురాజు దీనిని గ్రహించి నా భక్తుఁడగును వసురాజశ్వమేధము చేయగా బృహస్పతి పురోహితుఁడగును ఏకత ద్విత త్రితులు యాగసదస్యులగుదురు అందు పశువధ లేదు దేవుఁడు వసురాజునకే దర్శన మిచ్చి యాతని హోమమును స్వీకరించును బృహస్పతి కోపగించును సద స్యులు దైవకటాక్షము లేనిదే దైవసాక్షాత్కారము లభింపదని చెప్పుదురు అపుడు వారు శ్వేతద్వీపమున చంద్రనిభ కాంతిగల భక్తులు గలరనియు వారి కింద్రియములు లేవనియు వారు నిరాహారులనియు సూర్యతేజోవిరాజితుఁడగు దేవునియందు నిమగ్నులై యున్నారనియు చెప్పిరి తామచటనే భక్తిగలవానికిఁగాని దైవము ప్రత్యక్షముగాఁ దన జ్ఞానమును దెలిసికొనిరనియుఁ దెల్పిరి (చూ. భండార్కరు వైష్ణవమతము)

౨ శాంతిపర్వము ౩౩౪-౩౫౫

౩ ప్రవృత్తి నివృత్తి లక్షణశ్చైవ ధర్మో నారాయణాత్మకః (శాంతిపర్వము ౩౪౭-౮౦ ౮౧)

౪ చూడు భ గీ ౭౩ ౧౯

17

(మం ౧౧౪, ౮) రుద్రుడు, శతరుద్రీయమునందుఁ బశుపతియై నాఁడు బ్రాహ్మణములందు రుద్రునకుఁ బర్యాయపదముగా శివశబ్దము వాడఁబడెను పాశుపతతత్త్వము రుద్ర–శివ సంప్రదాయమైనది

సర్వదర్శనసంగ్రహమందును, [౧] అద్వైతానందునిబ్రహ్మవిద్యాభరణమందును, పాశుపతతత్త్వ వివరణమున్నది తన వేదాంతసూత్ర భాష్యమున శంకరుఁ డీ ద్వైతతత్త్వమును విమర్శించినాఁడు [౨] దీని ముఖ్యములైన పంచప్రమాణములు నిట్లున్నవి (౧) కారణము జగమునకు సృష్టిస్థితిలయకారకుఁడు, శాశ్వత పరిపాలకుఁడు, పతి లేక ప్రభువైనవాఁడు కారణము (౨) కార్యము ఇది కారణముపై నాధారపడినది కార్యమున విద్య, కళలు లేక నింద్రియములు, జీవులు లేక పశువులు నున్నవి సర్వస్థితిజ్ఞానములు, పంచభూతములు, పంచగుణములు, పంచేంద్రియములు, పంచకర్మేంద్రియములు, బుద్ధిచిత్తాహంకారములు పతిపై నాధారపడియున్నవి (౩) యోగము లేక శిక్షణము మానవుఁడు మానసికశిక్షచే దేవుని జేరు విధానము (౪)విధి లేక నియమములు, అనగా ధర్మానుష్ఠానమార్గములు (౫)దుఃఖాంతము దుఃఖనిర్మూలనమగు మోక్షము, పూర్ణజ్ఞాన క్రియాశక్తులు గల స్థితి, మోక్షావస్థయందైనను, జీవి తన ప్రత్యేక వ్యక్తిత్వమును గలిగియే యుండి, స్వేచ్ఛారూపములను బొందుచునే పనినైనను సంకల్పమాత్రమునఁ జేయఁగలిగి యుండును వైశేషికసూత్రములకు మొదటి వ్యాఖ్యాతయైన ప్రశస్తపాదుఁడును, న్యాయభాష్యమునకు టీక వ్రాసిన ఉద్యోతకారుఁడును, పాశుపతతత్త్వవాదులు

౮

వాసుదేవుఁడగు కృష్ణుఁడు

ఇపుడు మనము చర్చించునది మహాభారతమున సుప్రసిద్ధమైన వాసుదేవ కృష్ణతత్త్వము ఇది భగవద్గీతకును, నభినవ వైష్ణవమతము

౧ ౧౬ ౮ అధ్యాయము

౨ శంకరభాష్యము ౨౪ ౨ ౩౮ ౩౯

పదమును జేరుటే ఉపనిషత్కాలమునాఁటి మానవుని ముఖ్యకాంక్ష ౧ వేదములందుఁగూడ దుఃఖసాగరమునుండి మానవు నుద్ధరించు కార్యము విష్ణువున కీయఁబడినది ౨ శతపథబ్రాహ్మణము ౩ నందు మానవులందరు విష్ణువు అని చెప్పఁబడెను ఐతరేయబ్రాహ్మణము ననుసరించి, అసురులతోఁ బోరాటమున దేవతలకు సాహాయ్యము చేసిన మహోపకారి విష్ణువు అసురులనుండి భూమిని తిరిగి దేవతలకొఱకై సంపాదించి యిచ్చుటకు విష్ణువు వామనుఁడై యవతరించెను ౪ నారాయణశబ్దము, విష్ణుసంబంధముగాకున్నను, మొదటిసారి శతపథబ్రాహ్మణమున ౫ బేర్కొనఁబడెను ౬

వాసుదేవ నారాయణ శబ్దములతోఁ గృష్ణునకుఁ గల సంబంధ మెట్టిది? మహాభారతమునం దెప్పుడప్పుడు వీరికి భేదమున్నట్లు చెప్పఁబడెను ౭ కాని వెంటనే యాతఁడు పరమపురుషుఁడుగా నిర్వచింపఁబడెను క్రీ పూ ౩౦౦ లకుఁ జెందిన చంద్రగుప్తుని యాస్థానమునకు రాయబారిగా వచ్చిన మెగస్తనీసు కృష్ణుఁ డానాఁడు మధురలో దేవుఁడుగా నారాధింపఁబడుచున్నాఁడని వ్రాసెను కృష్ణుని పూర్వచరిత్రము మనము గుర్తింపవలయుచో, నాతఁడొక వైదికఋషియనియు,

---

౧ కఠోపనిషత్తు ౧ ౩ ౯ ౨ ఆర్ వి ౬ ౪౯ ౧౩

౩ ౫౮ ౨ ౫ ౨ ౩

౪ శతపథబ్రాహ్మణము ౧౮ ౨ ౧ ౫ తైత్తిరీయబ్రాహ్మణము ౧౪ ౬ ౧ ౫

౫ ౧౨ ౮ ౩, ౪ ౧

౬ తైత్తిరీయారణ్యకమునందు నారాయణుఁడు శాశ్వతపరమదైవమై హరి నామమును బొందెను (౧౦ ౮ ౧ ౧) మహాభారతమునందు నారాయణుఁడొక సనాతన మహర్షి (చూడు ఆర్, వి ౧౦ ౯౦ యమ్ బి ౫౮ ౪౯ ౫౭౨ ౬౮ ౨౦౦ ౪౩) బ్రాహ్మణముల కాలమున నారాయణుఁడు ఎక్కువ ప్రసిద్ధిఁబొంది మహాభారతమునందు విష్ణువుతో నేకమైనాఁడు ఈ విధముగా మహాభారత భీష్మపర్వమునందు నారాయణ వాసుదేవ విష్ణునామములు పర్యాయపదములైనవి (అధ్యాయములు ౫౫ ౫౬)

౭ ౫ ౬౩౪ ౧౭

(మం ౧౧౪, ౮) రుద్రుడు, శతరుద్రీయమునందుఁ బశుపతియై నాఁడు బ్రాహ్మణములందు రుద్రునకుఁ బర్యాయపదముగా శివశబ్దము వాడఁబడెను పాశుపతతత్త్వము రుద్ర-శివ సంప్రదాయమైనది

సర్వదర్శనసంగ్రహమందును, ౧ అద్వైతానందుని బ్రహ్మవిద్యాభరణమందును, పాశుపతతత్త్వ వివరణమున్నది తన వేదాంతసూత్రభాష్యమున శంకరుఁ డీ ద్వైతతత్త్వమును విమర్శించినాఁడు ౨ దీని ముఖ్యములైన పంచప్రమాణములు నిట్లున్నవి (౧) కారణము జగమునకు సృష్టిస్థితిలయకారకుఁడు, శాశ్వత పరిపాలకుఁడు, పతి లేక ప్రభువైనవాఁడు కారణము (౨) కార్యము ఇది కారణముపై నాధారపడినది కార్యమున విద్య, కళలు లేక నింద్రియములు, జీవులు లేక పశువులు నున్నవి సర్వస్థితిజ్ఞానములు, పంచభూతములు, పంచగుణములు, పంచేంద్రియములు, పంచకర్మేంద్రియములు, బుద్ధిచిత్తాహంకారములు పతిపై నాధారపడియున్నవి (౩) యోగము లేక శిక్షణము మానవుఁడు మానసికశిక్షచే దేవుని జేరు విధానము (౪)విధి లేక నియమములు, అనగా ధర్మానుష్ఠానమార్గములు (౫)దుఃఖాంతము దుఃఖనిర్మూలనమగు మోక్షము, పూర్ణజ్ఞాన క్రియాశక్తులు గల స్థితి, మోక్షావస్థయందైనను, జీవి తన ప్రత్యేక వ్యక్తిత్వమును గలిగియే యుండి, స్వేచ్ఛారూపములను బొందుచు నే పనినైనను సంకల్పమాత్రమునఁ జేయఁగలిగి యుండును వైశేషికసూత్రములకు మొదటి వ్యాఖ్యాతయైన ప్రశస్తపాదుఁడును, న్యాయభాష్యమునకు టీక వ్రాసిన ఉద్యోతకారుఁడును, పాశుపతతత్త్వవాదులు

౮

వాసుదేవుఁడగు కృష్ణుఁడు

ఇపుడు మనము చర్చించునది మహాభారతమున సుప్రసిద్ధమైన వాసుదేవ కృష్ణతత్త్వము ఇది భగవద్గీతకును, నవీనవ వైష్ణవమతము

౧ ౧౬. ౮ అధ్యాయము

౨ శంకరభాష్యము ౨౨ ౨ ౩౮ ౪౯

ంచు నాచార మున్నదనియుఁ దెలియుచున్నది ౧ ఇతర ప్రాచ్య విజ్ఞానవేత్తలు, వీబరు, దత్తు మున్నగువారలు, పలువు రొకే భార్యను వివాహమాడు నాచారముగల యనార్యజాతి జనులు పాండవులని తలఁచిరి ఈ జాతులందు కృష్ణమత మున్నదనియు, కృష్ణుని సాహాయ్యమున పాండవులు యుద్ధమున జయమందిరనియు మహాభారతగ్రంథకర్త చూపయత్నించెను బ్రాహ్మణమతమునకు విజాతీయులయిన పాండవులయుద్ధములు గాథలు నొక మతోద్దేశముతో మహాభారతేతిహాసము నందు సంక్రమింప జేసి క్రమముగాఁ బాండవుల నార్యుల నొనర్చి, భారతీయులని నామకరణము చేసిరి బుద్ధునికి రెండువందల సంవత్సరములకు పూర్వము కృష్ణుఁడు జీవించినట్లును, వసుదేవ సుతుఁడనియు, నేకేశ్వరసంబంధమైన తికమతము నాతఁడు స్థాపించెననియుఁ, క్రమముగా నాతఁడు వాసుదేవునిగా భావింపఁబడి పూజింపఁబడెననియు, వాసుదేవ పూజ నాతఁడే స్థాపించెననియు, గార్బే పండితుఁ డభిప్రాయపడుచున్నాఁడు నాటికి నిలిచిన సంప్రదాయములన్నియుఁ గలిసి, మహాభారతమునందుఁ గృష్ణుఁ డనార్య వీరుఁడుగను, దత్త్వదేశికుఁడుగను, స్వజాతిదేవుఁడుగను వర్ణింపఁబడెను

కృష్ణుఁడు పరమేశ్వరుఁడుగా గుర్తింపఁబడిన క్రమ విధానమును మహాభారతము చెప్పుచున్నది కొన్ని చోటులందాతఁడు మహాదేవు నర్చించుచున్నట్లు చెప్పఁబడినది ౨ అతని దైవత్వము లోపించిన కొన్ని సందర్భములు గలవు ౩ సభాపర్వమునందు కృష్ణుని దైవత్వమును శిశుపాలుఁడు నిరసించును, భీష్ముఁడు సమర్థించును "కృష్ణుడు దేవుడు కాఁడని చెప్పువాఁడు మందబుద్ధి' కృష్ణుని దేవునిగా నంగీకరించుటకు వ్యతిరేకు లున్నారని స్పష్టము ద్వారకాపురాధీశుఁడైన యుద్ధనాయకుఁడని కొన్ని చోటుల జెప్పఁబడెను భగవన్నామము గల యేకేశ్వరా రాధన ముపదేశించిన ప్రవక్తగా నప్పుడప్పు డాతఁడు

---

౧ పౌరాణిక భారతవర్షము ౧౮౫

౨ చూడు ద్రోణపర్వము

౩ మూయిర్ ఓ. యస్. ట. ౪ల పుటలు ౧౫౩

(మం ౧౧౪,౮) రుద్రుడు, శతరుద్రీయమునందుఁ బశుపతియై నాఁడు బ్రాహ్మణములందు రుద్రునకుఁ బర్యాయపదముగా శివశబ్దము వాడఁబడెను పాశుపతతత్త్వము రుద్ర–శివ సంప్రదాయమైనది

సర్వదర్శనసంగ్రహమందును, ౧ అద్వైతానందునిబ్రహ్మవిద్యాభరణమందును, పాశుపతతత్త్వ వివరణమున్నది తన వేదాంతసూత్ర భాష్యమున శంకరుఁ డీ ద్వైవతత్త్వమును విమర్శించినాఁడు ౨ దీని ముఖ్యములైన పంచప్రమాణములు నిట్లున్నవి (౧) కారణము జగమునకు సృష్టిస్థితిలయకారకుఁడు, శాశ్వత పరిపాలకుఁడు, పతి లేక ప్రభువైనవాఁడు కారణము (౨) కార్యము ఇది కారణముపై నాధారపడినది కార్యమున విద్య, కళలు లేక నింద్రియములు, జీవులు లేక పశువులు నున్నవి సర్వస్థితిజ్ఞానములు, పంచభూతములు, పంచగుణములు, పంచేంద్రియములు, పంచకర్మేంద్రియములు, బుద్ధిచిత్తాహంకారములు పతిపై నాధారపడియున్నవి (౩) యోగము లేక శిక్షణము మానవుఁడు మానసికశిక్షచే దేవుని జేరు విధానము (౪)విధి లేక నియమములు, అనగా ధర్మానుష్ఠానమార్గములు (౫)దుఃఖాంతము దుఃఖనిర్మూలనమగు మోక్షము, పూర్ణజ్ఞాన క్రియాశక్తులు గల స్థితి, మోక్షావస్థయందైనను, జీవి తన ప్రత్యేక వ్యక్తిత్వమును గలిగియే యుండి, స్వేచ్ఛారూపము లను బొందుచు నే పనినైనను సంకల్పమాత్రమునఁ జేయఁగలిగి యుండును వైశేషికసూత్రములకు మొదటి వ్యాఖ్యాతయైన ప్రశస్తపాదుఁడును, న్యాయభాష్యమునకు టీక వ్రాసిన ఉద్యోతకారుఁడును, పాశుపతతత్త్వవాదులు

౮

వాసుదేవుఁడగు కృష్ణుఁడు

ఇపుడు మనము చర్చించునది మహాభారతమున సుప్రసిద్ధమైన వాసుదేవ కృష్ణతత్త్వము ఇది భగవద్గీతకును, నభినవ వైష్ణవమతము

౧ ౧౬. ౮ అధ్యాయము

౨ శంకరభాష్యము ౨౪ ౨ ౩౭ ౪౯

లైన గోపికలు, లోకసాంగత్య మను మాయావశులై రి కృష్ణుని మురళీ గానము దేవుని ఎలుపు వాని ననుసరించుట, పేరు ప్రఖ్యాతులను త్యజించుట, ఆత్మగౌరవము ప్రత్యేకత్వమును ద్రోసిపుచ్చుట, గృహ బంధుబంధములనుఁ ద్రెంచివైచుట, సాంఘికగౌరవము గృహశాంతి మున్నగువానినిఁ గోరువారు దేవుని యాహ్వానము నాలకింపఁజాలరు దేవుని ప్రేమించుటనగాఁ బ్రజలచే నవమానములను భరించుటే జీవాత్మ యను కన్యక పరమాత్మ యను పెండ్లికుమారుని, అందరకు నొకే వరుఁ డైనను నొక్కొక్కని కొక్కొక్క రూపమున గోచరించు వరుఁడు— ప్రేమించుటనగా గృహము, భర్త మున్నగువానిని విసర్జించుటే ఈ తత్త్వము భారతీయులకే ప్రత్యేకమైనది కాదు అన్నిటిలోఁ బ్రియతమ మైన దానిని త్యజించినఁగాని, దైవప్రీతి కలుగదు వైష్ణవగీతములో నిత్యము మనము వినుచుందుము "నీకొఱకు నేనొక యనాథనైతిని" అనేకజాతులలో నిట్టి కథలున్నవి నీతివిరుద్ధ ప్రవర్తనములును ఆత్మ దైవ సంబంధములుగాఁ జమత్కరింపఁబడినవి కాని మన మెంత సదుద్దేశము గలిగి, అర్థాంతర కల్పనములుచేసి, లోపములను గప్పి పుచ్చుటకుఁ బ్రయత్నించినను, పురాణములలోని కృష్ణుని జీవితవిధా నమును మన మంగీకరింపఁజాలము కృష్ణుని జీవితములో నిట్టి సందర్భములు, నాతని బాల్యక్రీడలు, సురాపానలాలసుఁడైన బల రాముని ప్రవర్తనము, కృష్ణుఁ డనార్యుఁడని విశదపఱచును కృష్ణుఁడు నేఁడు భారతీయులచే నేకగ్రీవముగాఁ బూజింపఁబడుటకు గారణము, భగవద్గీతాకారుఁ డాతని నొక యద్భుతతత్త్వోపదేశకునిగాఁ బ్రదర్శించి యుండుటయే కృష్ణుఁడు దేవుఁడగుటతోఁ గేశవ జనార్దనాదినామములు వాసుదేవుని కొసఁగఁబడెను అతఁడు దేవకీసుతుఁడు మున్నగు గాథ లును మొదటివాఁడైన వాసుదేవునకే చేర్చఁబడెను నేఁటికిని కృష్ణునిఁ గూర్చి పరస్పర విరుద్ధ వర్ణనములున్నవి అతఁ డొక మహాత్ముఁ డనియుఁ నిగూఢతత్త్వజ్ఞాని యనియుఁ గొంత ధర్మలోపమున్నను, ప్రజాభినందన పాత్రుఁడగు వీరుఁడనియు నెన్నో రీతుల వర్ణనము లున్నవి

వాసుదేవ కృష్ణార్చనముతోఁగూడిన భాగవతతత్త్వము పాంచ రాత్రమతమనియుఁ జెప్పఁబడును ఈ నామమున కుత్పత్తి యెట్లో మనకుఁ దెలియదు పద్మతంత్రమునం దిట్లున్నది "దీనితోఁ బోల్చినచో

(మం ౧౧౪, ౮) రుద్రుడు, శతరుద్రీయమునందుఁ బశుపతియై నాఁడు బ్రాహ్మణములందు రుద్రునకుఁ బర్యాయపదముగా శివశబ్దము వాడఁబడెను పాశుపతతత్త్వము రుద్ర-శివ సంప్రదాయమైనది

సర్వదర్శనసంగ్రహమందును, ౧ అద్వైతానందుని బ్రహ్మవిద్యాభరణమందును, పాశుపతతత్త్వ వివరణమున్నది తన వేదాంతసూత్రభాష్యమున శంకరుఁ డీ దైవతత్త్వమును విమర్శించినాఁడు ౨ దీని ముఖ్యములైన పంచప్రమాణములు నిట్లున్నవి (౧) కారణము జగమునకు సృష్టిస్థితిలయకారకుఁడు, శాశ్వత పరిపాలకుఁడు, పతి లేక ప్రభువైనవాఁడు కారణము (౨) కార్యము ఇది కారణముపై నాధారపడినది కార్యమున విద్య, కళలు లేక నింద్రియములు, జీవులు లేక పశువులు నున్నవి సర్వస్థితిజ్ఞానములు, పంచభూతములు, పంచగుణములు, ఎంచేంద్రియములు, పంచకర్మేంద్రియములు, బుద్ధిచిత్తాహంకారములు పతిపై నాధారపడియున్నవి (౩) యోగము లేక శిక్షణము మానవుఁడు మానసికశిక్షచే దేవుని జేరు విధానము (౪)విధి లేక నియమములు, అనగా ధర్మానుష్ఠానమార్గములు (౫)దుఃఖాంతము దుఃఖనిర్మూలనమగు మోక్షము, పూర్ణజ్ఞాన క్రియాశక్తులు గల స్థితి, మోక్షావస్థయందైనను, జీవి తన ప్రత్యేక వ్యక్తిత్వమును గలిగియే యుండి, స్వేచ్ఛారూపము లను బొందుచు నే పనినైనను సంకల్పమాత్రమునఁ జేయఁగలిగి యుండును వైశేషికసూత్రములకు మొదటి వ్యాఖ్యాతయైన ప్రశస్తపాదుఁడును, న్యాయభాష్యమునకు టీక వ్రాసిన ఉద్యోతకారుఁడును, పాశుపతతత్త్వవాదులు

౮

వాసుదేవుఁడగు కృష్ణుఁడు

ఇపుడు మనము చర్చించునది మహాభారతమున సుప్రసిద్ధమైన వాసుదేవ కృష్ణతత్త్వము ఇది భగవద్గీతకును, నవీనవ వైష్ణవమతము

౧ ౧౬ ౮ అధ్యాయము

౨ శంకరభాష్యము ౨౪ ౨ ౩౮ ౪౯

మును ముఖ్యమే "తృణబ్రహ్మ పర్యంతము సర్వము కృష్ణమయిమే ౧ విష్ణుదేవుఁడు తనకుఁగల క్రియాభూతులను శక్తివలన సర్వజగమును సృజించును వస్తుగుణములకుఁగల యవినాభావసంబంధమే పరమేశ్వరునకు శక్తికిఁగల సంబంధము పాంచరాత్ర సిద్ధాంతము ననుసరించి, రామానుజుఁడు బ్రహ్మము జీవులు, ప్రపంచము నున్నవని యంగీకరించును యాగవిధానములు పోయి, దేవతానిలయములలో విగ్రహపూజ లారంభమైనవి మత మావేశపూరిత మగును భక్తి ముఖ్యమని వక్కాణింపఁబడును ఈ తత్త్వము నుండి జనించిన అధునాతనవైష్ణవమతమునకుఁ బ్రధానలక్షణము ప్రపత్తి లేక సంపూర్ణాత్మసమర్పణము అనన్యసక్తులై దేవుని పాదపద్మముల నమ్మినవారిని దేవుఁడు సంరక్షించును ధర్మమూర్తియైన దేవుఁడెట్లు పాపాత్ముల రక్షింపఁగల డను ప్రశ్న యుదయించును ఈ తత్త్వము లక్ష్మీదేవిని మధ్యవర్తిగా నేర్పాటుచేయును దేవుని ధర్మశాసనము లక్ష్మీదేవి దయతో మేళవించును లక్ష్మీదేవి రక్షించు నెరుగదు ౨ మధ్యవర్తి దైవస్వరూపమె భక్తుని వలుపునందుకొని సాయపడును దేవుని కృపకంటె లక్ష్మీకటాక్షమే ప్రధానమైనది పూర్వకర్మదోషములన్నియును క్షమింపఁబడును

జీవాత్మ ముక్తిపొందుటకు ప్రపత్తియే మార్గము ఇది సాంఖ్యయోగిమార్గములవలెనే రక్షింపఁ గలదు ౩ విష్ణుభక్తులలో వర్ణభేదము లేదు జాబాలబ్రాహ్మణ మిట్లు చెప్పును "హూణ కిరాతాదిజాతి జనులును, విష్ణుభక్తుని సాంగత్యముచే సర్వపాపవిముక్తులగుదురు ' స్మార్తులవలె వీరు వర్ణాశ్రమాచార నియమముల నంతగాఁ బాటింప లేదు

పాంచరాత్ర, భాగవత, సాత్వతమతమార్యములమో అనార్యములమో చర్చనీయాంశము దీని పూజావిధాన మవైదిక మగుటచే నిది అనార్యమని కొందరు వాదింతురు ఇది వేదకర్మలనుగాని సంస్కారము

---

౧ అబ్రహ్మస్తంబ పర్యంతము సర్వం కృష్ణశ్చరాచరమ్ (నారద పాంచరాత్రమ్)

౨ ౪౦ ౫ లక్ష్మీతంత్రే

౩ శాండిల్య సూ ౧౮-

(మం ౧౧౪, ౮) రుద్రుడు, శతరుద్రీయమునందుఁ బశుపతియై నాఁడు బ్రాహ్మణములందు రుద్రునకుఁ బర్యాయపదముగా శివశబ్దము వాడఁబడెను పాశుపతతత్త్వము రుద్ర-శివ సంప్రదాయమైనది

సర్వదర్శనసంగ్రహమందును,[౧] అద్వైతానందుని బ్రహ్మవిద్యాభరణమందును, పాశుపతతత్త్వ వివరణమున్నది తన వేదాంతసూత్రభాష్యమున శంకరుఁ డీ ద్వైతతత్త్వమును విమర్శించినాఁడు[౨] దీని ముఖ్యములైన పంచప్రమాణములు నిట్లున్నవి (౧) కారణము జగమునకు సృష్టిస్థితిలయకారకుఁడు, శాశ్వత పరిపాలకుఁడు, పతి లేక ప్రభువైనవాఁడు కారణము (౨) కార్యము ఇది కారణముపై నాధారపడినది కార్యమున విద్య, కళలు లేక నింద్రియములు, జీవులు లేక పశువులున్నవి సర్వస్థితిజ్ఞానములు, పంచభూతములు, పంచగుణములు, పంచేంద్రియములు, పంచకర్మేంద్రియములు, బుద్ధిచిత్తాహంకారములు పతిపై నాధారపడియున్నవి (౩) యోగము లేక శిక్షణము మానవుఁడు మానసికశిక్షచే దేవుని జేరు విధానము (౪) విధి లేక నియమములు, అనగా ధర్మానుష్ఠానమార్గములు (౫) దుఃఖాంతము దుఃఖనిర్మూలనమగు మోక్షము, పూర్ణజ్ఞాన క్రియాశక్తులు గల స్థితి, మోక్షావస్థయందైనను, జీవి తన ప్రత్యేక వ్యక్తిత్వమును గలిగియే యుండి, స్వేచ్ఛారూపములను బొందుచు నే పనినైనను సంకల్పమాత్రమునఁ జేయఁగలిగి యుండును వైశేషికసూత్రములకు మొదటి వ్యాఖ్యాతయైన ప్రశస్తపాదుఁడును, న్యాయభాష్యమునకు టీక వ్రాసిన ఉద్యోతకారుఁడును, పాశుపతతత్త్వవాదులు

౮

వాసుదేవుఁడగు కృష్ణుఁడు

ఇపుడు మనము చర్చించునది మహాభారతమున సుప్రసిద్ధమైన వాసుదేవ కృష్ణతత్త్వము ఇది భగవద్గీతకును, నభినవ వైష్ణవమతము

౧ ౧౬ ౮ అధ్యాయము

౨ శంకరభాష్యము ౨౪ ౨ ౩౮ ౩౯

క్రైస్తవులనుండి గ్రహింపబడెననియుఁ గొందరు వాదించువారు లేక పోలేదు డాక్టరు సీలు పలికినాఁడు, "కొందరు భారతీయవైష్ణవులు, ఈజిప్టు, ఆసియా మైనరుదేశములకు నిజముగాఁ బయనించిన సాక్ష్యములు నారాయణీయప్రకరణమున లభించుచున్నవి భారతీయులకుఁ గల సహజసర్వమతాభిమానాదరదృష్టితో వీరు, కొంతకాలముపోయిన వెనుక గౌతమబుద్ధు నవతారములలోఁ జేర్చినట్లే, క్రీస్తును గూడ నవతారవర్గమునఁ జేర్చి, నారాయణావతారముగాఁ బరిగణింప యత్నించిరని తెలుచున్నది" ౧ వీబరుకూడ నిదే యభిప్రాయము ప్రకటించెను ౨ లాస్సెను వీరితో నేకీభవించెను భారతవర్షమునకుఁ బశ్చిమోత్తర దిశనున్న దేశములలో క్రైస్తవమత మున్నదనితెలిసి కొందరు బ్రాహ్మణు లచటికిఁ బోయి, క్రైస్తవమతభావములను గొన్నిటిని సంపాదించి తెచ్చియుండవచ్చునని యాతఁ డభిప్రాయపడెను కాని వీరేగిన దేశము పార్థియాదేశమనియు, నచట మతప్రచారకుఁడగు థామస్ క్రీస్తునందేశమును ప్రచురించెనను సంప్రదాయము ప్రాచీనమైనదనియు నీతఁడు భావించినాఁడు కాని యేకేశ్వరతత్త్వము వేదములకుఁ దెలియనిది కాదు నారదుఁడు నేర్చుకొనిన శాస్త్రములలో నేకాయన తత్త్వ మొకటి యని ఛాందోగ్యోపనిషత్తు పలుకుచున్నది ౩ భాగవతమతము, భారతీయ మూల తత్త్వభావములకు విరుద్ధములైన భావములను గలిగియుండలేదు "ప్రాచీనభారతీయ విజ్ఞానజీవితముతోఁ బరిచయముగల వ్యక్తికి, భక్తితత్త్వము భారతీయ దృష్టినుండి జనించినదే యని స్పష్టముకాఁగలదు" ౪ గార్బె భావములో "క్రైస్తవమతము నుండి భక్తితత్త్వము గ్రహింపఁబడెనని చెప్పుట కవసరము సాక్ష్యము నేటికి లేశమాత్రమైనను లభించియుండలేదు భక్తిశబ్దార్థము సూచించు తత్త్వము క్రైస్తవమతమున కొక్కదానికే విలక్షణమైనదికాదు ఇతరములైన యేకేశ్వరవాదతత్త్వములలో దేవునియందు భక్తివిశ్వాసములు

---

౧ వైష్ణవ క్రైస్తవమతములు పుట ౩౦

౨ ఐ ఎ ౧౮౭౪ కృష్ణజన్మాష్టమి ఉత్సవోత్పత్తిపరిశోధనము

౩ ౭౧ ౧ ౪

౪ గార్బే ప్రాచీ భారతీయతత్త్వము పుట ౮

(మం ౧౧౪, ౮) రుద్రుడు, శతరుద్రీయమునందు బశుపతియై నాడు బ్రాహ్మణములందు రుద్రునకు బర్యాయపదముగా శివశబ్దము వాడబడెను పాశుపతతత్త్వము రుద్ర-శివ సంప్రదాయమైనది

సర్వదర్శనసంగ్రహమందును, ౧ అద్వైతానందునిబ్రహ్మవిద్యా భరణమందును, బాశుపతతత్త్వ వివరణమున్నది తన వేదాంతసూత్ర భాష్యమున శంకరుడీ ద్వైవతత్త్వమును విమర్శించినాడు ౨ దీని ముఖ్యములైన పంచప్రమాణములు నిట్లున్నవి (౧) కారణము జగమునకు సృష్టిస్థితిలయకారకుడు, శాశ్వత పరిపాలకుడు, పతి లేక ప్రభువైనవాడు కారణము (౨) కార్యము ఇది కారణముపై నాధారపడినది కార్యమున విద్య, కళలు లేక నింద్రియములు, జీవులు లేక పశువులు నున్నవి సర్వస్థితిజ్ఞానములు, పంచభూతములు, పంచగుణములు, పంచేంద్రియములు, పంచకర్మేంద్రియములు, బుద్ధిచిత్తాహంకారములు పతిపై నాధారపడియున్నవి (౩) యోగము లేక శిక్షణము మానవుడు మానసికశిక్షచే దేవుని జేరు విధానము (౪)విధి లేక నియమములు, అనగా ధర్మానుష్ఠానమార్గములు (౫)దుఃఖాంతము దుఃఖనిర్మూలనమగు మోక్షము, పూర్ణజ్ఞాన క్రియాశక్తులు గల స్థితి, మోక్షావస్థయందైనను, జీవి తన ప్రత్యేక వ్యక్తిత్వమును గలిగియే యుండి, స్వేచ్ఛారూపములను బొందుచునే పనినైనను సంకల్పమాత్రమున జేయగలిగి యుండును వైశేషికసూత్రములకు మొదటి వ్యాఖ్యాతయైన ప్రశస్తపాదుడును, న్యాయభాష్యమునకు టీక వ్రాసిన ఉద్యోతకారుడును, పాశుపతతత్త్వవాదులు

౮

వాసుదేవుడగు కృష్ణుడు

ఇపుడు మనము చర్చించునది మహాభారతమున సుప్రసిద్ధమైన వాసుదేవ కృష్ణతత్త్వము ఇది భగవద్గీతకును, నవీనవ వైష్ణవమతము

౧ ౧౬. ౮ అధ్యాయము

౨ శంకరభాష్యము ౨౪ ౨ ౩౭ ౪౧

లోనిదని తెల్పు భూగర్భశాస్త్రపరిశోధనల సాక్ష్యముకూడ నున్నది భాగవతుఁడైన హెలియోదొర వాసుదేవునికిఁ గృతజ్ఞతాపూర్వకముగా నొక ధ్వజస్తంభమును గరుడవిగ్రహముతో స్థాపించెనని క్రీ పూ ౨-వ శతాబ్దికిఁజెందిన బేశనగరశాసనము చెప్పుచున్నది ౧ భగవంతు డైన సంకర్షణవాసుదేవపూజనుగూర్చి ఘోసుండి శాసనము చెప్పు చున్నది క్రీ పూ ప్రథమశతాబ్దికిఁ జెందిన యింకొక శాసనము సంకర్షణ లేక వాసుదేవస్తోత్రమును గలిగియున్నది ఈ సాక్ష్యములను బట్టి చూడగా, భారతవర్షములోని యేకేశ్వరతత్త్వము స్వదేశీయమైన స్వతంత్రతత్త్వమనియు, నది సహజమైన జాతీయ జీవితవిజ్ఞానముల నుండి సముద్భవించినదే యనియు స్పష్టమగుచున్నది

౬

పౌరాణిక ప్రపంచస్వరూపము

యథాస్వరూపముగాఁ గాకున్నను, మహాభారతము సృష్టి క్రమము విషయములో సాంఖ్యసిద్ధాంతము నంగీకరించినది పురు షుఁడు ప్రకృతి బ్రహ్మస్వరూపము అని నిర్ణయింపఁబడెను ప్రపంచము పరబ్రహ్మమునుండి యావిష్కృతమైన దనియు వచింపఁబడెను ఆత్మనుండి ప్రకృతి నిర్మాణము చేసిన గుణములన్నియు సాలెపురుగు నుండి దార ముదయించినట్లు ప్రసృతమైనదని పలుకఁబడెను ౨ ఈ విధముగా బ్రహ్మము సృష్టికారణమని యితరరూపములలోఁ గూడఁ జెప్పఁబడెను సృష్టిచేసిన చతుర్ముఖ బ్రహ్మ, ఒక స్వర్ణాండమునుండి జనించెననియుఁ దీనికిఁ గారకుఁడు పరబ్రహ్మమనియు నా యండ మందే సర్వజీవరాసులు నుండుననియు వచింపఁబడెను బ్రహ్మాండ భాగము నేఁటికిని నిలిచియున్నది సాంఖ్యద్వైతతత్త్వములను గొన్ని తావులందు మహాభారతము స్పష్టముగా వివరించెను ప్రకృతి పురుష నకు వేరైనది కాని పురుషుఁడు సర్వస్వరూప పురుషుఁడు ప్రకృ తియు నొకే తత్త్వమునుండి జనించినవి పురుషాధీనమై ప్రకృతి సృజించును, ౩ లేక ప్రకృతిలోని సృజనశక్తులను పురుషుఁడు ప్రోత్స హించి క్రియాన్వితము లొనర్చును ౪ కాని యితర స్థలములందుఁ,

---

౧ ఎపిగ్రాఫికా ఇండికా వల్యూము ౧౦

౨ ౩౫ ౨౮౫ ౪౦౩ ౬ ౭౨౫ ౧౪ ౧౨

౩ ౧౨౫ ౩౧౯ ౭

గ్రియాశక్తి యంతయుఁ బ్రకృతియందే యున్నదనియుఁ బురుషుఁడే పనియుఁ జేయఁడనియుఁ బురుషుఁడు తాను గర్త యని తలఁచినచో అది భ్రాంతి యనియుఁ జెప్పఁబడెను ౧ సృష్టిలయములు ప్రకృతి కర్మలే యనియుఁ బ్రకృతి పురుషునుండి జనించినదే యనియు, అందుచేఁ బ్రకృతి పురుషునందుఁ గాలాంతరములందుఁ బ్రవేశించుచుండు ననియు నచ్చటచ్చటఁ జెప్పఁబడెను ౨ గూఢముగాఁ దప్ప, మహాభారతమున మాయాసిద్ధాంతము స్పష్టముగాఁ బ్రతిపాదింపఁబడియుండలేదు సాంఖ్యసిద్ధాంతము ననుసరించియే సృష్టి పరిణామక్రమము మహాభారతమున వర్ణింపఁబడెను ౩

ఈ దశలో సాంఖ్యతత్త్వనిర్మాణము జరుగకున్నను, సాంఖ్యభావములు పరిపక్వమందుచున్నవి మహాభారతము నందు గోచరించిన సాంఖ్యతత్త్వముయొక్క ముఖ్యలక్షణముల నిట మనము గ్రహింపవలసియున్నది ఏలన, ననంతరవిజ్ఞానమంతయు నీ సాంఖ్యతత్త్వమును, మతమును నంగీకరింపకున్నను సాంఖ్యమన స్తత్త్వమును సృష్టితత్త్వమును నంగీకరించినవి సాంఖ్య లొసగిన భూతముల సంఖ్యనే మహాభారత మంగీకరించినది ౪ అనుగీత యొసగిన పరిణామక్రమము సాంఖ్యశాస్త్రసిద్ధాంతమునకు సన్నిహితముగానుండును ౫ అవ్యక్తమునుండి మహత్తు, మహత్తునుండి యహంకారము, నందుండి పంచభూతములు, నందుండి శబ్దస్పర్శ రూప రసగంధములును, పంచప్రాణములును, మఱియు నహంకారమునుండి పంచకర్మేంద్రియములు, పంచజ్ఞానేంద్రియములు, మనస్సును నుదయించినవి పదునారు గుణములతోఁ గూడిన పురుషుఁడు పదునేడవ వాఁడని లెక్కింపఁబడెనే కాని, యిరువదియైదు తత్త్వములు లేనందున, సాంఖ్యతత్త్వము

౧ ౧౨౫ ౨౨౨ ౧౬-౧౭ ౨ ౧౨౫ ౩౦౩ ౨౧ చూడు బి జి ౬ ౩

౩ చూడు అశ్వమేధపర్వము ౩౫అ ౧౦-౨౩ ౪౨అ ౧-౧౫

౪ చూడు శాంతిపర్వము ౩౦౩-౩౦౬ అనుగీత ౙఅ ౫౦ ౮ ౧౨అ ౩౦౬ ౙ-౪౦

౫ ౧౪అ ౪౦ ౪౨

పూర్తిగా లభించియుండలేదు మహాభారత మిరువదియైదు తత్త్వములకుఁ బెక్కుతావుల నీశ్వరునిఁ గూడఁ గలిపి యిరువదియారు లెక్కించెను ౧ దీనివలన సాంఖ్యసమస్యల విషయమై ప్రజలు విశేషముగా నాలోచించుచున్న కాలమది యని తెలియుచున్నది

మహాభారతము గుణతత్త్వము నంగీకరించినది సత్త్వరజస్తమో గుణములు ప్రకృతిలక్షణములు భిన్నపరిమాణములలో నీ గుణములు సర్వవస్తువుల యందు నున్నవి జీవులు దేవతలుగాను, మానవులుగాను, జంతువులుగాను, నొక విభాగము, నే గుణ మధికముగా నున్నదో దానినిఁ బట్టి చేసిరి ౨ ఈ మూఁడుగుణములు నాత్మబంధనములు, అవి కలిసి కనిపించును పరస్పరసంబంధము గలిగి, ఒకదానినొకటి యనుసరించును సత్త్వమున్నంతకాలము తమసు నుండు ననుటకు సందేహము లేదు సత్త్వతమము లున్నంతకాలము రజోగుణము నుండును అవి కలిసి యాత్రచేసి, కలిసియే సంచరించును' ౩ దీనిపై వ్యాఖ్యానించుచు నీలకంఠుఁడిట్లు వ్రాసెను "సత్త్వమెంత పెంపొందినను, దానికిఁ దమస్సు నిరోధకమైయుండును ఈ విధముగా నభివృద్ధి నిరోధకశక్తులు మూఁడుగుణములయందు నవిచ్ఛిన్నముగాఁ గలిసి యుండును వానిబలములో భేదమున్నను నవి యెల్లప్పుడును కలిసి యుండును తమస్సుమానవునిలో మాంద్యలక్షణము దాని లక్ష్య మింద్రియసంతృప్తి, సుఖసంపాదనము దాని ప్రవృత్తి అజ్ఞానము దానిని నిగ్రహించు మానవుఁడు సౌమ్యుఁ డనఁబడును రజస్సు ఉద్రేకశక్తి, కోరికల నతిశయింపఁజేయును అది మానవుని కశాంతి నిచ్చి విజయమును, అధికారమును సంపాదించునట్లు చేయును దానిని నిగ్రహించినపు డది మృదువైన ప్రేమ, దయ, కరుణారూపముల గోచరించును అజ్ఞానావృతములకుఁ దోడ్కొనిపోవు తమస్సునకును, సత్యదృష్టినిఁ బెంపొందఁజేయు సత్త్వమునకును మధ్యస్థమైనది రజోగుణము మానవునిలో జ్ఞానభాగము సత్త్వము అది నిశ్చలమైన సచ్ఛీలవికాస మొనర్చి, యోగ్యతను బోషించును మానవులను సక్రమ

౧ శాంతిపర్వమ్ ౩౦౮ మూ. ౩౦౬ శ్లో ౩౧౦ ౧౦

౨ అనుగీత ౧౪౮ ౩౬ ౩౮

౩ అనుగీత ౨౪౮

యుగా నడపు శక్తి సత్త్వగుణమే, దానిధర్మము క్రియాత్మకమైన జ్ఞానము, సక్రమవిధి నిర్వహణము గుణత్రయాధీనుఁడు గానివాఁడు లేఁడు మనస్సు సత్త్వమునకు, జీవితప్రవృత్తికి రజస్సు, దేహమునకుఁ దమస్సు నిలయములు తమస్సు మన భౌతికస్వభావమునందును, రజస్సు చేతన స్వభావమందును, సత్త్వము మానసిక స్వభావమునందు నుచ్చదశలో గోచరించును మన మానసిక నిర్మాణమునందు మూఁడును భిన్నాంశరూపక సంయోగమును గలిగియే యుండును విజ్ఞానజీవితమందలి సంకల్పభాగమును దీసికొన్నచో నెడతెగని కోరికలయొక్కయు వాని ననుభవించుటయొక్కయు బునరావృత్తి గలిగిన క్షుద్రజీవిత ప్రవృత్తిలోఁ దమస్సు బలవత్తరమై యుండును అధికారలాభ జయాదికములైన కామములందు రజోగుణము విజృంభించును రజస్తమములకు సామరస్యము చేకూర్చి, జీవమునకు లోకమున ననుకూల సంబంధమును గలిగించి, ఆంతరంగికసమన్వయమును సాధించునది సత్త్వగుణము ౧ ఈ మూఁడు గుణములు పరస్పరసంయోగముచే మానవుని శీలమును నిర్ణయించును కావున మానవు లందరు సాత్త్వికులు, రాజసికులు, తామసికులుగా వర్గీకరింపఁబడుదురు ద్విజులలో వైశ్యు లధములు స్పర్ధక్రియాపరతంత్రులగు క్షత్రియులు మధ్యములు, బ్రాహ్మణు లుత్తములు ఈ గుణముల ననుసరించి దైవలక్షణములను జెప్పునపుడు, బ్రహ్మవిష్ణుశివులు మూఁడుగుణములకుఁ బ్రతినిధులు దేవునియం దీ మూఁడు గుణములును సామరస్యము నొందియుండుటేకాక, దైవప్రవృత్తి హేతువులై యుండును దేవునియందు సత్త్వము స్వయంజ్యోతి రూపమైన దివ్యకాంతి, రజస్సు సర్వవ్యాపార సంకల్పశక్తి, తమము కర్మనివృత్తిసూచకము ఈ త్రివిధశక్తులు ప్రకృతిలో సర్వవ్యాపారములకుఁ గారణములై యున్నవి ఈ మూఁడు గుణముల వ్యాపారమే లోకనాటకము "గుణములు గుణములనుండి పుట్టి, గుణములలోఁ గలిసిపోవును."౨

---

౧ పోలు ప్లేటో మూఁడుగుణములు కామము క్రియ హేతువు దీని ననుసరించి మూఁడు రీతుల మానవ వర్గీకరణము

౨ శాంతిపర్వమ్ ౩౦౫—౨౩

సాంఖ్యతత్త్వాచార్యులు కపిలుఁడు ఆసురి, పంచశిఖుఁడు నని
చెప్పదురు. కాని పంచశిఖుని తత్త్వమునకు సాంఖ్యతత్త్వమునకు భేదము
లున్నవి ౧ పౌరాణికతత్త్వము వేదాంతతత్త్వమునకును, సాంఖ్యతత్త్వ
మునకును మధ్యమ దశను గల్పించిన దను డ్యూసేను నభిప్రాయ
మును మేమంగీకరింపము పురాణములు రెంటిని స్వీకరించినవి పురా
ణము లలో సాంఖ్యతత్త్వము సమగ్రముగా లేకున్నను, ముఖ్యాంశము
లన్నియు నున్నవి యోగసిద్ధాంతమంతయు స్వీకరింపఁబడును గాని,
పతంజలి యోగశాస్త్రపదములు మాత్రము పూర్తిగా వాడఁబడలేదు ౩

పంచభూతములైన భూమి జలము అగ్ని వాయువు ఆకాశముల
కనుగుణములైన పంచేంద్రియములను, త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణ
ములను మహాభారత మంగీకరించినది ఇంద్రియమున కింద్రియ
విషయ సంయోగమాత్రముచే దర్శనము లభింపదు ఇంద్రియవేదనము ను
మనస్సు స్వీకరించి బుద్ధి కందిచ్చి బుద్ధి, ఆత్మకు సమర్పింపవలెను
మనస్సాహాయ్యములేనిచే నేత్రము చూడఁజాలదు ౪ మనస్సు
వార్తల నందించునదే కావున బుద్ధి నిర్ణయించునది ౫ ఆత్మస్వభావమును
గూర్చి, కొందరు, ప్రకృతికార్యములకు, సాక్షిమాత్రునియు, వేదన
జ్ఞానముల కాధార మనియు, స్వయముగా నచంచలమనియు సాంఖ్యుల
భావములను నమ్మిరి ఆత్మ అణుస్వరూపమను భావమునుగూడ నంగీ
కరించినది జీవాత్మల అస్తిత్వమునే కాక, పరమాత్మ లేక పురుషోత్తముఁ
డున్నాఁ డనియు భారతము విశ్వసించును దేహబద్ధుఁడైన ఆత్మ,
క్షేత్రజ్ఞుఁ డనియు, దేహగుణ శూన్యుఁడగు నప్పు డాత్మయే పర
మాత్మ యనియు భావింపఁబడెను లింగశరీర భావమును భారతము
చెప్పుచున్నది ౭

౧ అనుగీత ౨౨ ౩౧— ౪౬ ౨౫ ౨౧౭ ౧౪
౨ చూ : కీత్ సాంఖ్యతత్త్వ ౨ ప్రకరణ ౬ ౪౦
౩ ౨౨౫ ౨౭ ౬
౪ శాంతిపర్వ ౩౧౧ ౧
౫ శాంతిపర్వ ౨౫౧ ౧౧
౬ చూడు శాంతిపర్వము ౧౮౭-౨౨
౭ వనపర్వము ౨౯౭ ౧౬

18

౧౦

ధర్మశాస్త్రము

సుఖసాధనమైన ధర్మసూత్రమునకు మహాభారత మున్నతస్థానము నిచ్చినది. జీవులందరు దుఃఖనివారణమును సుఖప్రాప్తిని గోరుదురు.[౧] "మనము కోరునది సుఖము ద్వేషించునది దుఃఖము"[౨] ఈ లోకమున సుఖదుఃఖములు రెండును గలిసియున్నవి.[౩] కాని సుఖదుఃఖములు రెండు ననిత్యములే. ఏ స్థితియందుండి సుఖదుఃఖముల రెంటిని నిర్వికారప్రశాంత చిత్తులమై గ్రహింపఁగలమో, ఆ స్థితిని సంపాదించుటే మానవ ప్రవృత్తికిఁ బరమావధి.[౪] మానవునకు సంపూర్ణ సంతృప్తి నొసగుటకు నిశ్చలస్థితిని ధర్మమే ప్రసాదింపఁ గలదు. ఇహలోకమునందు శాంతి సుఖములను ననంతరము మోక్షమును ధర్మ మీయఁ గలదు.

ధర్మము మోక్షము నిచ్చును గాని మోక్షము సిద్ధి, ధర్మము సాధనముగాఁ జెప్పఁబడెను. మానవుని పురుషార్థములైన ధర్మార్థ కామ మోక్షములలో నీ రెంటికి భేదము చూపఁబడినది. మోక్షసాధనసూత్రములు మోక్షధర్మములు. సంకుచితార్థములో ధర్మమనగా నీతిసూత్ర సముచ్చయము. కాని యిందు మోక్షభావముకూడ నిమిడియున్నది.

సార్వజనిక నియమములైన అహింసా సత్యములు గాక ధర్మము సంఘపరిస్థితులపై నాధారపడియుండునది. ధర్మమున కెల్లప్పుడు సంఘసంబంధమున్నది, సంఘము నేకముగా బంధించి చూపునది ధర్మము.[౫] మనము ధర్మమును బోషింపకున్నచో సాంఘికముగా నరాజకము సంభవించి, సంపద కళ నశించును. సమాజ స్థితికి ధర్మ

---

౧ శాంతిపర్వము ౧౯, ౨౧

౨ శాంతిపర్వము ౨౯౫ ౨౭

౩ శాంతిపర్వము ౧౯౦-౧౪ ౨౫ ౨౬ వన పర్వము ౨౬౦ ౪౯

౪ శాంతిపర్వము ౨౫ ౧౬

౫ ధారణాద్ధర్మ మిత్యాహుః ధర్మో ధారయతే ప్రజాః కర్ణపర్వము ౬౯-౫౮

మాధారము ౧ ధర్మమె సర్వసృష్టియొక్క క్షేమమును గూర్చును ౨ "సంఘక్షేమమునకు వ్యతిరేకమైన దానిని దేని నాచరించుటవలన నీవు లజ్జాన్వితుఁడవు కావలసివచ్చునో దానినిఁ జేయకుము ౩ "నీకేది యహితమని దలఁచుచుంటివో దాని నితరులకును జేయుకుము ౪ అను నీసూత్రము సర్వధర్మసారమిమిడియున్న దని మహాభారతము చెప్పుచున్నది వర్ణధర్మములు ధర్మసాధనములుగా శాసింపఁబడినవి తాను ముండితుఁడుగాక, రాజ్యమును తన వీర్యముచే రక్షించుటే క్షత్రియుని ధర్మము ౫ వర్ణధర్మములకంటె సర్వజనసామాన్యములైన నీతిధర్మము లధికములు సత్యము, ఆత్మనిగ్రహము, తపము, ఔదార్యము, అహింస, నియమవ్రతము ఇవియే కార్యసిద్ధిహేతువులు కులవర్ణములుగావు "౬ ప్రాణముకంటెను, మోక్షముకంటెను ధర్మమే అధికమైనది రాజ్యము, పుత్రులు, యశము, సంపద, యివన్నియు సత్యముయొక్క విలువలోఁ బదునారవవంతును గావు "౭ స్త్రీలకు వైదికకర్మాధికారము లేకున్నను, పుణ్యతీర్థయాత్ర పురాణపఠనము భక్తివిశ్వాసములతో దేవుని భజించుట మున్నగునవి చేయవచ్చును ౮

ధర్మమిహలోకసుఖైకసాధనముగా నేర్పాటు చేయఁబడినది కాదు కామసంతృప్తియే దాని లక్షణము గాదు కామానుభవము నిత్యసుఖప్రదము కాదు సుఖకాంక్ష సుఖానుభవము వలనఁ దీరదు "౯ మనకేది ప్రాప్తించినను మన యాశ పెరుగుచునే యుండును జిలుగు పాలెపురుగు తన యైశ్వర్యముచే మరణించుచున్నది "౧౦ అనంతమైన

౧ లోకసంగ్రహము లేక సర్వసాధారణ

౨ సర్వభూతహితమ్

౩ శాంతిపర్వము ౧౨ ౬౬ ౨౬౧ ౯ ౧౦౯ ౧౦

౪ పండిత పత్రిక ౧౮౩౧ పుట ౨౩౭

౫ దం౹ శ్రీ వా రాజేంద్రప్రసాద్ ధర్మో మంతసమ్ శాంతిపర్వము ౨౩ ౬౬

౬ ౩౮ ౧౭౧ ౪౨

౭ ౩౮ ౩౪౫ ౨౨

౮ ౩౮ ౩౭ ౩౩ ౩౮ ౮౪౮౯

౯ న జాతు కామః కామానాముపభోగేన శామ్యతి అదిపర్వము ౫ ౪౯ చూడు మనువు ౨౮ ౯

౧౦ ౧౨౮ ౩౩౦ ౨౯

దానిని గోరు కోర్కెను సొంతమైనదేదియును తృప్తిపఱుపఁజాలదు అవసరమైనచో ధర్మముకొఱకు మనము క్లేశము ననుభవింపవలసి యుండును శాశ్వతానందసంపాదనమునకు దుఃఖానుభవమే మార్గముగ అసంతుష్టి యభ్యుదయమునకు దోహదము ౨ మనము మన మనస్సులను నిగ్రహించి, కామము ఉద్రేకము బొందకుండఁ జూడవలెను మనకుఁ జిత్తశుద్ధి గలిగి, సత్యము లభించినచో, మానవులకుఁ గష్టముగాఁ దోఁచుననిగాని, మనకు శ్రమకలుగునని కాని తలఁచి ధర్మాచరణమును మానము మనస్సంకల్పముల శిక్షణము వలన నిట్టి దృష్టి పెంపొందును కొన్నితావులందుఁ దీవ్రజపము బోధింపఁబడెను సుఖదుఃఖములు మిశ్రమమైయుండుటచే వీని బంధములనుండి విముక్తి నందు మార్గము తృష్ణానాశనమే ౩ సుశిక్షణముచే మనకు లభించు స్థితి కామసంతృప్తి కంటెను, మహేంద్రపదవికంటెను నగణ్యముగా నతిశయమైనది ౪ మహాభారతమునందుఁ దపోయోగములనుగూర్చి సక్రమమైన పద్ధతి యేదియు నిర్వచింపఁబడలేదు ఏకపాదముపై నిలుచు ఋషులను, తమపై వల్మీకములు పెరుగుచున్నను సమాధిగతులై యుండువారిని, ఉగ్రకోపాంధులైన దుర్వాసుడు మున్నగు ఋషులనుగూర్చియు విని యుంటిమి తపోమార్గమునకుఁ బ్రాముఖ్య మీయఁబడినది కాని, దానిని గూర్చి ప్రతిఘటనములును గలవు 'కాషాయాంబరధారణము మౌనవ్రతము, దండత్రియధారణము, కమండులువును స్వీకరించుటయు నివి తప్పుదారిని బట్టించును ఇవి మోక్షసాధనములు గావు' ౫ తక్కిన త్రివిధాశ్రమధర్మములు నిర్వర్తించునందాక లోకమును వీడి సన్న్యసించుట కంగీకరింపఁబడలేదు త్యజించుటకు ముందు లోకమున జీవించి యనుభవమును సంపాదించుటే ప్రధానమను విషయమును దెల్పు గాథ యొకటి మహాభారతమునందుఁ గలదు వివాహముచేసికొనకుండ ముందుగనే సన్న్యసించిన యొకఁడు తిరిగి తిరిగి యొక ఘోరమైన

---

౧ వనపర్వము ౨౩౩ ౬

౨ సభాపర్వము ౫౫ ౧౧ అసంతోషః శ్రియో మూలమ్

౩ శాంతిపర్వము ౨౫ ౨౨ ౧౭౪ ౧౬

౪ శాంతిపర్వము ౧౭౪ ౪౮ ౧౮౦, ౪౯

౫ శాంతిపర్వము ౩౨౧ ౪౭

నరకకూపమును జేరెను అచట నాతఁడు తన తండ్రిని తాతను, నింక నితరతరముల బంధువులను నొకరి వెనుక నొకరు ఘోరాంధతమః కూపమున కున్ముఖులై యున్నవారిని గాంచెను వారందరు పట్టుకొని వ్రేలాడుచున్న త్రాడు నొక కాలశక్తి యను నెలుక నెమ్మదిగాఁ గొరికి వేయుచున్నది చిన్ననాఁడు తాను వినిన జ్ఞాపకముగల వారి కంఠనాదములు ' మమ్ము రక్షింపు మని యఱచుచు వినఁబడినవి వీరందరికి మోక్ష మిచ్చి కాపాడుటకు వారి వంశములో నొక పుత్త్రుఁ డుదయించుటే వలయునది సన్న్యాసి దాని యర్థమును గ్రహించిఁ యింటికిఁ దిరిగి వచ్చి వివాహమాడెను

ఒక సంఘములోని వ్యక్తులపై సంఘమునెడ మన విధ్యుక్తధర్మములను నెఱవేర్పవలయుచో, మన విధు లేవో తెలిసికొను టెట్లు? ఎవి త్రిలు పరిపూర్ణులు వారికి వారే శాసనములు పరిణతి నొందని వారందరు నితరులు కల్పించినట్టియు సంఘ మంగీకరించినట్టియు నియమముల నంగీకరింపవలెను ఆచారము ప్రధానమగు నియమము ౧ నియమములు మనలోని స్వభావదోషములను నిరోధించునవి కావున నవి శాసనరూపములను దాల్చి, బాధించునవిగా గోచరించును ౨ కర్తవ్యములకు వైరుధ్య మేర్పడుచో నప్పుడు మనము మహాత్ముల ననుసరింపవలెను మనల నుత్సాహపఱచి, ధర్మోద్యుక్తులమగునట్లు చేయుట కొక స్ఫూర్తిపాత్రుఁడగు వ్యక్తి యవసరమని గుర్తింపఁబడినది తర్కము స్థిరమైనది కాదు, ధర్మశాస్త్రములు భిన్నభావముల నుపదేశించును ఏ ఋషివాక్యమును నిశ్చయము కాదు ధర్మసూక్ష్మమతి గుప్తమైనది, అందుచే మహానుభావుల దారినిఁ బోవలెను "౩ మహానుభావులనగా నాత్మజ్ఞానులే కొన్నిసామాన్య ధర్మములున్నవి, అతివాదములను విసర్జింపవలెను మున్నగునవి ౪ అతిశయమైన

౧ అనుశాసనపర్వము ౧౦౪ ౧౫౭ మనువు ౧౪ ౧౦౮

౨ చూడు మీమాంసాసూత్రములు ౧౫ ౧ ౩ శాంతిపర్వము ౫౯ ౬ ౫౬

౩ వనపర్వము ౨ ౩౧౨ ౧౧౫

౪ లతి సంస్కృతి వ్యాసాo

ప్రాష్టుతాభావమును దోషమే ౧ సత్యము అహింస ప్రధానధర్మము లని చెప్పినను వానికి సవరణలను మహాభారతము ప్రకటించినది ౨ సత్యము పలుకుటలో స్థిరమైన విలువ లేదు మానవజాతి కల్యాణమే సత్యవచనమునకు ఫలప్రాప్తి ౩ కాని నియమమున కనుబంధముల నంగీకరించుటవలన ప్రమాదములను గుర్తించి, మహాభారతము, సత్యవిరుద్ధముగాఁ బ్రసంగించిన వారికిఁ బ్రాయశ్చిత్తములను నియమించినది ౪

పాపము, పశ్చాత్తాపముతోఁ గూడిన తప్పు నొప్పుకొను భావము నంగీకరింపఁబడెను నిజముగా బశ్చాత్తప్తుఁడైన వాఁడిట్లు చెప్పవలెను 'నేనట్టి తప్పు నికెన్నఁడును జేయను " దేవునియందు నిశ్చలమైన భక్తి ధర్మసంశుద్ధమైన ప్రవర్తనమునకు సాధనము ఎంత పుణ్యకర్మ నొనర్చినను, జ్ఞానము వలనఁ గాని పరమార్థము లభింప దని చెప్పు కొన్ని వాక్యములును గలవు "మోక్షప్రాప్తి కవసరమగు నైరాగ్య భ్యాసము నందున్న పవిత్రత నార్జింపనంతకాలము మనము తిరిగి తిరిగి జన్మించు చుండవలయుననదే "౫

మహాభారతము కర్మకు శక్తి గలదని, మనగాఁ జేసిన కర్మ ననుభవించి తీరవలెనను విషయమును విశ్వసించును సర్వజీవులు కర్మబద్ధులనియు, జ్ఞానమువలనఁ గర్మబంధ విచ్ఛేద మగుననియుఁ జెప్పు నుపనిషద్భావమును మహాభారత మంగీకరించినది ౬ ఎతరుల కర్మఫలము సంతతికిఁగూడఁ బ్రాప్తించుననియుఁ గొన్నితావులఁ జెప్పఁబడెను ౭ వ్యక్తి స్వాతంత్ర్యమునకుఁ గర్మబంధమునకు సామ

౧ వనపర్వమ్ ౨౦౮-౬౮
౨ శాంతిప ర్వ ౧౦౯ ౧౫-౧౬
౩ యద్భూతహితమ్ అత్యంత మేతత్సత్యం మతం మమ శాంతిపర్వము
౩-౯ ౧౩ ౨౮౯ ౧౬
౪ ౮౭ ౧౦౪-౧౦౯
౫ అనుగీత ౩౭ ౨౩
౬ కర్మణా బధ్యతే జంతుః విద్యయాతు ప్రముచ్యతే శాంతిపర్వము ౨౪౦
౭ శాంతిపర్వము ౧ ౯ మనువు ౪౭ ౧౭౦ ఆదిపర్వము ౮౦

రస్యము కల్పించు యత్నములు జరిగినవి కఠోరమైన కర్మనియతితోఁ బాటు వ్యక్తిస్వాతంత్ర్యమున కవకాశముండవలెనను భావమే ప్రధానముగాఁ జెప్పఁబడినను, గొన్ని సవరణలు లేకపోలేదు మానవ ప్రయత్నము కర్మను మార్పుచేయఁగలదు కర్మ అగ్నివంటిది దానిని విసరి జ్వాలగా నొనర్పవచ్చును ఆర్పివేయవచ్చును కర్మ మూడు విధములు, ప్రారబ్ధము, సంచితము, ఆగామి, ఈ దేహ మనుభవింప వలసిన యీ జన్మములోఁ బూర్వజన్మ కర్మ ఫలసంస్కారము లేవి యారంభమగునో యవి ప్రారబ్ధములు, ఇతరపూర్వజన్మవాసనలు సంచితములు, అనఁగా బీజరూపసంస్కారములు ఈ జన్మములోఁ జేసిన కర్మఫలసంస్కారము లాగామికర్మలు, ప్రాయశ్చిత్తములచేతను, జ్ఞానముచేతను, సంచితాగామి కర్మలు నాశనమగునుగాని, ప్రారబ్ధములు పోవు దైవకృపచేఁ గూడ సంచితాగామికర్మలు నశించును ఏదైనకొక కార్యసిద్ధి కర్మవలననేగాక, సముచితయత్నమువలనఁ గూడ నగును కర్మనియమ వ్యాపారము దేవునికధీనమై యున్నది, దేవుని స్వభావ ప్రకటనమే కర్మసూత్రము కర్మసూత్రమును ధరించువాఁడు, ఆధారము, శక్తి యీశ్వరుఁడే ౧

ముందు జన్మమునుగూర్చి మహాభారతములో స్పష్టమైన భావము లేదు ఎత్రుయానదేవయానములు, నరకము నున్నవి అమరత్వమనఁగా, 'నొకచక్రిన త్రివళె నైశ్వర్యము ననుభవించుట కాదు, ఆకలిదప్పులు జరామరణములు మున్నగు దుఃఖములు లేని, పుణ్యలోకమున ననుభవించు నిత్యానందమే అమరత్వము అది మహాయోగికి లభించు బ్రహ్మానందము యోధునకు దేవేంద్రుని స్వర్గము లభించును ఇహలోక దేహములను విడిచిన మునీశ్వరుల యాత్మలే నక్షత్రములని చెప్పఁబడెను యుద్ధరంగమున నసువులఁ గోల్పోయిన వీరుల మూర్తులే నక్షత్రములుగా నర్జునుఁడు గ్రహించినాఁడు దైవముతో నైక్యానుసంధానమే పరమలక్ష్యము ప్రకృతితో సంబంధము లేని పురుషుఁడు తానని మానవుఁడు గుర్తించుటతో సర్వప్రకృతి బంధ

---

౧ మహాభారతము ౮ా౫ ౧౨—

౨ ఃఽ ౬౦ ౧౬

ములనుండి విముక్తి కలుగునని చెప్పిన సాంఖ్యభావమొకొక్కచోఁ బేర్కొనఁబడెను దేహధారియైన జీవుఁడు స్వచ్ఛమైన యాత్మదర్శనము బొందినచో నప్పు డాతనిని శాసించు వాఁడెవఁడును లేఁడు ఆఁడే త్రిలోకాధినేత ఆతఁ డిచ్చవచ్చిన దేహములను బొందఁగలఁడు ఆతఁడు బ్రహ్మైక్యము పొందును ”౧

౧౧

శ్వేతాశ్వతరోపనిషత్తు

అనంతరకాలమునకుఁ జెందిన యుపనిషత్తులీదశకుఁ జెందినవి ఇవి పూర్వోపనిషద్భావములనే పునఃప్రకటన మొనరించును ఇవి కొంత విశేష విజ్ఞానమును బ్రదర్శించును, మధ్యమ కాలమున దేశములోని ప్రజల మనోవికాసమును సూచించును ఇవి యొక మతమునకుఁగాని, యొక శాఖకుఁగాని చెందును కేవల యోగాభ్యాసములను, లేక సాంఖ్యతత్త్వమును, లేక వేదాంతతత్త్వమును గొన్ని కొన్ని యుపనిషత్తులు ప్రత్యేకముగా బోధించును మనము తీవ్రతప మొనర్చి, సర్వకామములను నిర్మూలమొనరింపవలెనని జాబాల్యుపనిషత్తు చెప్పుచున్నది మైత్రీయుపనిషత్తు నిరాశాతత్త్వమునే ప్రదర్శించును ౨ సాంఖ్యయోగసిద్ధాంతముల కిది సామరస్యము కల్పించును సాంఖ్యమతము చెప్పిన యిరువదినాలుగు తత్త్వములు పరబ్రహ్మము నుండి జనించినవని నిరూపించు యత్నము కన్పట్టును మైత్రి, ధ్యానబిందు, యోగతత్త్వోపనిషత్తులు యోగతత్త్వమును గొనియాడును భిన్నప్రదేశము లొకే విశ్వదేశములోని భాగములైనట్లు, జీవులు బ్రహ్మములోని భాగములని అమృత బిందూపనిషత్తు చెప్పుచున్నది ఇది యద్వైతార్థమును బ్రకటించును “విజ్ఞానాతీతమై నిష్కలుషమై భాగములు లేనిదే బ్రహ్మస్వరూపము నేనే బ్రహ్మము నని తెలిసికొన్నవాఁడే, అవినాశి యగును ” ఉపాధికారణముచే నొకటే యనేకముగా గోచరించును చంద్రునివలెను, జలములోఁ జంద్రుని ప్రతిబింబము వలెను

౧ అనుగీత ౪

౨ మైత్రి ౬ ౧౮

బ్రహ్మ మొకటిగాను ననేకము గాను గూడఁ గనఁబడును "౧ మోక్షము నకు సన్న్యాస మొక్కటే మార్గమని కైవల్యోపనిషత్తు చెప్పును ౨ జ్ఞానము ౩ ప్రధానమనిచెప్పి, ఆత్మవస్తువులపై నాధారపడదని వాదించును జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలు మూడింటిలోను, భోక్త, అనుభవము, పదార్థములు వీనినుండి వేఱై నిత్యసచ్చిదానంద సాక్షి మాత్రుఁడనైన వాఁడనే నేను "౪ ధ్యానము, సగుణారాధనము, రూప ధ్యానములను గొన్ని యుపనిషత్తులు చెప్పును విష్ణువు లేక శివుఁడు పరబ్రహ్మ మనియు వానియెడ భక్తిమార్గమును గొన్ని యుపనిషత్తులు బోధించును ఇట్టివే మహానారాయణము, రామతాపనీయము, శ్వేతాశ్వ తరము, కైవల్యము మున్నగు నుపనిషతులు ఈ యుపనిషత్తు లన్నియుఁ జాలవఱకు, సాంఖ్యయోగవేదాంతతత్త్వభావములను సమన్వ యింప యత్నించినవి సాంఖ్యాదిశాస్త్రముల నిర్మాణానంతరమే యీ యుపనిషత్తు లుద్భవించినవి శ్వేతాశ్వతరోపనిషత్సిద్ధాంతముల నిట వివరించుటవసరము, ఏలన భగవద్గీతవలెనే యదియును, భిన్నతత్త్వ ముల సమన్వయమునకై యత్నించినది ఒక భేదము మాత్రముమున్నది దీనికి శివుఁడే పరముడై నమ

సాంఖ్యయోగతత్త్వముల శాస్త్రీయపద పరిచయము జూపెనుగాని, నీ యుపనిషత్తు బౌద్ధయుగోత్తర కాలమునకుఁ జెందినది కపిల నామము నిది యుచ్చరించినది కాని శంకరుఁడీ కపిలనామము హిరణ్యగర్భుని కర్థమని చెప్పినాఁడు త్రివర్ణములు గల౫ అజమును గూర్చియుండుటచే నివి సాంఖ్యగుణత్రయమని కొందరు భావింతురు కాని శంకరుఁడు మూఁడు రంగులు సాంఖ్యగుణములను గాక, ఉపని షత్తులు చెప్పిన మూలభూతములగు భూమిజలాగ్నులను దెల్పునని చెప్పినాఁడు ఇందలి ద్వితీయాధ్యాయము, యోగతత్త్వమును గూర్చి

౧ ౮ ౧౦
౨ కైవల్యోపనిషత్తు ౧౨
౩ ౯ ౧౦
౪ ౧
౫ ౪౮ ౭

విశేషముగా వివరించినది న్యాయశాస్త్రభావములో లింగశబ్ద ముప యోగింపఁబడినది ౧ బౌద్ధభావములైన కాలకర్మస్వభావ పురుషాదులతోఁ బరిచయమును వెలిబుచ్చుచున్నది పరమసత్యమును దెల్పుటకై, యిందు హరుఁడు, రుద్రుఁడు, శివుఁడు మున్నగు నామము లుపయోగింపఁబడెను ౨ బ్రాహ్మణమత సగుణదైవమునకు నిర్గుణబ్రహ్మ లక్షణము లారోపింపఁబడెను

శ్వేతాశ్వతరము "ఆస్తికమతమునకు గొప్ప నిర్మాణ" మని డ్యూసేన్ పండితుఁడు పలికినాఁడు ఏలన సృష్టికర్తయు, పోషకుఁడు ధర్మమూర్తి యైన సగుణదైవము నిది యిచ్చెను జీవులకు, ప్రకృతి పదార్థమునకుఁ బ్రభువు హరుఁడు జగత్కారణము స్వభావ మను భౌతిక, వాదము నిది నిరసించును ౩ వస్తువులకుఁగల గుణముల ననుసరించి, పరస్పర సంయోగము చేతనే జగ ముత్పన్నమైనదని భౌతిక సిద్ధాంత వాదము ఈ సిద్ధాంతమునకు దేవుఁ డవసరము లేదు

ఈశ్వరాస్తిత్వమును దర్కము రుజువుచేయఁజాలదు భక్తి ధ్యానములకే యది సాధ్యమగును ౪ ధ్యానసమాధి గతుఁడైన యోగి, తన ఆత్మయొక్క స్వచ్ఛస్వభావమువలన దివ్యజ్యోతిస్వరూపమైన బ్రహ్మమును దర్శించును అజము,శాశ్వతము, ప్రకృతి స్వభావాతీతము నైన బ్రహ్మమును దర్శించినవాఁడు సర్వబంధ విముక్తుఁడగును "౫ "పరబ్రహ్మమునకు దృశ్యమానమగు రూపము లేదు ఎవఁడును దన నేత్రములతో నాతనిఁ జూడలేఁడు ఎవ రాతఁడు హృత్పద్మముపై నధివసించి యున్నాఁడని యనుభవజ్ఞానముచేఁ దెలిసికొందురో, వారు మృత్యువును జయింతురు "౬ పరమేశ్వరుఁడగు నాతఁడు ప్రకృతికి నాత్మకు నధిపతి బంధమోక్షముల కారణము, సర్వవస్తువులలో నిత్య

౧ ౬౮ ౯
౨ ౧౮ ౧౦ ౩౮ ౪౭ ౪౫ ౦ ౧
౬ ౮ ౧
౪ ౬౮ ౧
౫ ౨౮ ౧౭
౮ ౨౦

మైనవాఁడు, స్వయంభువుఁడు ౧౧ దేవుని యంతర్యామిత్వము నంగీకరింపఁబడెను అతఁడు మానవుని హృదయాంతర్వర్తియై సర్వ జీవులలో నుండువాఁడు "నీవు కాంతవు పురుషుఁడవు నీవు యువకుఁడవు నీవు యువతివి చేతి కఱ్ఱ నూతఁగాఁ గొని వణకుచున్న వృద్ధుఁడవు నీవే, నీవు విశ్వముఖుఁడవు "౨ నిర్గుణబ్రహ్మమె సత్యమనియు నీశ్వరుఁడు లోకము, ఆత్మ దాని లక్షణములే యనియు శ్వేతాశ్వతరోపనిషత్తునకుఁ దెలియును 'ఎచ్చటఁ జీఁకటిలేదో, అచటఁ బగలు రాత్రియు లేవు, అస్తిత్వనాస్తిత్వములు లేవు, అది యేకైక సత్స్వరూపము ౩ అతఁడు నిర్గుణుఁడే, కాని దైవతత్త్వజ్ఞులు నిర్గుణుఁ డనఁగా దోషగుణవర్జితుఁడని యర్థమును జెప్పుదురు ౪ పరిణామకాలగత్తున కతీతుఁడై,౫ దేశాతీతుఁడై ౬ కారణధర్మాతీతుఁడై నిర్వికారుఁడైన పరబ్రహ్మతత్త్వమును శ్వేతాశ్వతర మంగీకరించుననుటకు సందియము లేదు అది శుద్ధమూల విజ్ఞానరూపము దాని కాంతిచేతనె సర్వము ప్రకాశించుచున్నది ౭ "దానికి భాగములు లేవు ఎట్టి వృత్తి లేదు కల్మషము లేదు, అజ్ఞానము కాని దుఃఖముగాని లే ౮ నని వర్ణింపఁబడినది ఈ పరమాత్మనుండి, మూడు రూపము లుదయించినవి, సర్వజ్ఞుఁడైన పరమేశ్వరుఁడు, అపరిపూర్ణమైన ఆత్మ సుఖదుఃఖానుభవసామగ్రితో నిండియుండిన ప్రకృతి ప్రపంచము,౧౦ మూలములో నీ మూడింటికి నెట్టి భేదమును లేదు ఏకబ్రహ్మమునకు మూఁడు రూపములు౧౧

---

౧ ౬౫ ౧౬ ౬౫౩ ౬౫ ౧౩

౨ ౩౫ ౧౧, ౧౪ ౧౬ ౪౫ ౩, చూ మహానారాయణము ౨, ౭ కైవల్యము ౯ ౧౦

౪౫ ౫

౬౫ ౧

౩౫ ౯

౩౫ ౨

౧౫ ౧౩ ౬౪ ౧

౫ ౬౫ ౧౪

౯ ౬౫ ౧౯

౧ ౧౪ ౯

౧౧ ౧౫ ౧౨ త్రిధమ్ బ్రహ్మ ఏతత్ చూ ౧ ౧౫

ఉపనిషత్తుల పరబ్రహ్మము పురుషులందరలోఁ బురుషోత్తముఁడై నాఁడు సగుణదైవమూర్తి, జీవప్రకృతుల కాధారమైన దివ్యస్వరూప ౧ ఆస్తికధర్మము లన్నిటికి నిట్టి వ్యంగ్యార్థమున్నది మానవవిజ్ఞానమునకు,౨ సర్వశరణ్యుఁడు,౩ సర్వార్థప్రదుఁడుఁ మిత్రుఁడు, యోగ్యుఁడునైన పరతత్త్వమూర్తి యుపాసనము నిర్గుణబ్రహ్మారాధనము దుస్తరము కావున, సగుణమూర్తి యొక్క ప్రాధాన్య మెక్కెను ౫ "బ్రహ్మము పూర్ణజ్ఞానమూర్తి అవిభాజ్యుఁడు, అశరీరి, భక్తి సాధనలోనున్న భక్తుని యుపకృతికొఱకు రూపగుణకల్పనము చేయఁబడెను"౬ నిర్గుణసగుణ బ్రహ్మరూపము లొకటే యనియు, సగుణమునకు నిర్గుణమే కారణమనియు శ్వేతాశ్వతరము చెప్పుచున్నది ప్రపంచము నందలి వ్యక్తుల నిమిత్తము నిర్గుణబ్రహ్మము సగుణమూర్తి యగుచున్నది వ్యక్తి తానొక ప్రత్యేకవ్యక్తిత్వమును గలిగియుంటినని యెంత కాలము తలఁచునో, అంతకాలము పరమాత్మ వేఱుగానుండిన కారణమున సగుణమూర్తి కాక తప్పదు తన వ్యక్తిత్వమును మానవుఁడు కేవల భ్రాంతి యని తెలిసికొనఁగానే జీవాత్మ పరమాత్మ లేక మగుదురు

ఇందు మాయాసిద్ధాంతమున్నది మాయ దేవుని స్వాధీనము కొన్ని మార్పులతో సాంఖ్యతత్త్వ మంగీకరింపఁబడినది ప్రకృతి స్వతంత్రమైనదను భావము పోయి, దేవుని స్వరూప మగును ౭ దేవుని యాత్మశక్తివలన లోకము సృజింపఁబడినది ౮ "తన దేహమునుండి వచ్చినదారముతో సాలెపురు గెట్లు తన గూడు కట్టుకొనునో, అట్లే యొకఁడైన దేవుఁడు తనలోని పదార్థమునుండి లోకమును సృజించి, దానిని

౧ సంయుక్త [illegible]
౨ అ ౮
౩ ౬౪ ౩
౪ ౪అ ౧
౫ కైవల్యము ౨
౬ రామతాపనీయోపనిషత్తు౧అ ౨ చూడు కైవల్యము ౧౬
౪అ ౬ ౧౦
౭ ౧అ

తన స్వరూపముచేతనే కప్పినాఁడు "౧ దేవుఁ డొకటి ననేకముగాఁ గల్పించెను ౨ ప్రపంచము మిథ్య యను భావము లేదు మన దృష్టికి గోచరింపకుండ లోకము సత్యము నడ్డుపెట్టుచున్న దని చెప్పఁబడినది ౩ ప్రపంచము మాయయే, ఏలన నిర్గుణ బ్రహ్మమునుండి సగుణదైవమూర్తి, లోకము, జీవులు నెట్లువచ్చినవో మనమెఱుఁగము మాయ దైవశక్తి యనియు నంగీకరింపఁబడెను ఆత్మజ్ఞానమూర్తియైన యీశ్వరుఁడు అనాత్మ శక్తిచే లోకము నంతను గల్పించెను గావునఁ బ్రకృతియు మాయయే మాయ యనగా నవిద్యాభావము నంగీకరింపఁబడెను, ఏలన జగత్ప్రదర్శనము తదంతర్గతసత్యము నాచ్ఛాదించుచున్నది ఈ భిన్నభావములు పరస్పరవిరుద్ధములు గావు కాని వీనిని సరిగా నర్థము చేసికొన కున్నచో ఫలితము సంశయమే యగును

తుదిలేని సంసారభావమునకు, నుపనిషత్తుల సృష్టిసిద్ధాంతమునకు మధ్యేమార్గముగాఁ గల్పసిద్ధాంతము కల్పింపఁబడినది దీని ననుసరించి, ప్రతి జీవితముయొక్క కర్మఫలములు ముందు జీవితములోఁ గలుగుచుండును ప్రతి జీవితము పూర్వజన్మ ఫలిత మగును మొదటి జన్మ మనునది దీనికి విరోధమగును అందుచే, నొకానొక కాలమున సృష్టి యారంభించెనని చెప్ప వీలుండదు కాని సృష్టి ప్రారంభించిన యుగములు, ప్రళయములు క్రమగతి ననుసరించి వచ్చిపోవు చుండు నని చెప్పఁబడెను ఒకసారి జరిగిన సృష్టి ఒక కల్పకాలమునుండి, తరువాతఁ బరమేశ్వరునిలో లయమయి, తిరిగి యావిష్కరణము పొందు చుండును పునస్సృష్టికిఁ గారణము జీవుల కర్మ సంస్కారము లన్నియు మిగిలిపోయి, వాని ననుభవమునకుఁ బునర్జన్మములను గోరును ఈ కల్పసిద్ధాంతమును భగవద్గీతయు, శ్వేతాశ్వతరమును బురాణములు నంగీకరించినవి ౪ "దేవుఁడు సర్వజీవులలోనుండి, లయకాలమందుఁ గ్రోధాగ్నితప్తుఁడై, జగద్వస్తుజాలమునంతను విచ్ఛిన్న

౧ శ్వే అ ౧౦
౨ ఛాం అ ౧ ఏకోరూపం బహుధా యః కరోతి ౩ ౫-౧
౪ భ గీ జ్ఞా ౭ లా అ ౧౨ ౧౯

మొసర్చి వైచును ”౧ “అతఁడొకటి వెనుక నొకటిగా సృష్టియంతయు నాచ్ఛాదనములచేఁ గప్పి, తిరిగి తిరిగి వానినిఁ దనలోనికిఁ దీసికొను చుండును ’౨ మిగిలిన యుపనిషత్తులు దీనికి విశేషార్థము నిచ్చినవి “జగత్ప్రళయము సంభవించినపు డీ పరమేశ్వరుఁడొక్కఁడే సాక్షిమాత్రుఁడై యుండి, తిరిగి తన దివ్యమూర్తి గర్భమునుండి పవిత్రజీవుల నుద్భవింపఁ జేయుచుండును ”౩ ఉపనిషత్తులు చెప్పిన యేకసృష్టికిఁ గాలాంతరసృష్టికల్పనసిద్ధాంత మీ విధముగా జీవుల కర్మఫలాను ఎవము కొఱకు నిర్మింపఁబడినది

ఏకేశ్వరమతమగుటచే దేవునికి జీవాత్మకు భేదము స్వభావములోఁ గాకున్నను, పరిణామములో నున్నదని శ్వేతాశ్వతర ముపదేశించినది ౪ దైవధ్యానారాధములచే నజ్ఞానము నశించును ౫ భక్తిప్రధానమైనది, దైవకృపచే మానవునికి స్వతంత్ర కర్మాధికారమున్నది ౬ కాని భగవంతుఁడు చపలుఁడుగాఁడు, తన కటాక్షమును గొన్ని నియమముల ననుసరించియే చూపును ఆత్మసమర్పణము లేక ప్రపత్తిమార్గము పదేశింపఁబడెను ౭ ధ్యానార్చనములకు విరోధము సూచింపఁబడినది” పరమాత్మ నిత్యుఁడనియు, మన యంతరంగమున వసించుచున్నాఁడనియుఁ, దెలియవలెను ఆతఁడు తప్ప వేరేమియును లేదు, జీవాత్మయే, కర్తృ భోక్తృభోగ, ౮ విశ్వరూపమైన పరమాత్మగా నెఱిఁగినవాఁడు ముక్తిఁబొందును ౯

మరణానంతరజీవి మూఁడు మార్గములలో నొక దారిని నడువవలసియుండును జ్ఞానముచే దేవయానమును, సత్కర్మచే పితృయానమును, పాపకర్మలచే నరకమార్గము పట్టి ఎయునింపవలెను

౧ శ్వేతాశ్వతరము ౩౮ ౨
౨ ౹౮, ౩ ౬౧ ౩ ౪
మైత్రి ౮ ౬౮ ౧
౪ ౪౮ ౬ ౧౮ ౯
౫ ౧౪ ౧౦ ౪౮ ౪ ౬
౬ ౩౮ ౨౨ ౧౮ ౧౬ ౨౨ ౩౧౪ ౬ ౨౧
౬౮ ౧౯
౭ ౧౪ ౧౨

యుండును ౧ జగన్నాథు నెఱింగినచో సర్వబంధవిముక్తి కలుగును ౨ అంతవఱకును తన కామ్యముల ననుసరించి, భిన్న రూపములు గల దేహములను ధరించుచు జన్మించుచుండ వలెను" సర్వజీవాధారము, గతియు నైన యీ బ్రహ్మచక్రమునందు, జీవుఁడను యాత్రికుఁడు, తాను వేఱు దేవుఁడు వేఱను భావ మున్నంతకాలము పరిభ్రమించు చుండవలెను దైవకృపచే నాతఁ డుద్ధరింపఁబడినపుడు మోక్షసిద్ధి నాతఁడు గాంచును' ౩

౧౨

మనుధర్మశాస్త్రము

మనము భగవద్గీతా విచారణము చేయుటకు ముందు స్మృతులలో నత్యుత్తమమైన దని యెంచఁబడిన మనుధర్మశాస్త్రమునుగూర్చి సంగ్రహముగాఁ బరిశీలింతము వేదములలోఁ జెప్పఁబడిన మనువే దీని కర్తయని రుజువు చేయుటకుఁ బ్రయత్నములు చేయఁబడినవి ౪ ఋగ్వేదమునం దాతనిని జనకుఁడైన మనువని పిలచిరి ౫ సాంఘికమైన అగ్నిక్రమమును స్థాపించి, ధర్మనిర్ణయము చేసిన వారిలో మొదటివాఁడు మనువు, మానవజాతి యంతయు మనుసంభూతము ఆతఁడే యేకైక ధర్మకర్త కాకున్నను నతని ధర్మశాస్త్రము విశేషగౌరవముతో నాదరింపఁబడెను "మనువాక్యము లకు విరోధముగాఁ జెప్పిన స్మృతి ప్రమాణము కాదు ౬

మనుధర్మశాస్త్రము క్రీ పూ ౧౨౮౦ నాటికిఁ జెందిన దని సర్ విలియమ్ జోన్సు నిర్ణయించినాఁడు ష్లెగల్ దాని కాలము క్రీ పూ ౧౦౦౦కు తక్కువ కాదనినాఁడు మోనియరు విలియమ్సు క్రీ పూ ౫౦౦అని నిర్ణయించెను ౭ మహాభారతము లోని అధునాతన భాగముల

౧ ౫౦ ౨ ౫౭ ౧౩

౩ ౧౨ ౬ ౪ ఋ వే ౧౫౦ ౨౮

౫ ఋ ౧ ౮౦ ౧౬ ౬ ౧౫౦ ౧౨౪ ౨ ౨౫౦ ౩ ౧౩

చూడు తైత్తిరీయ సంహిత ౨ ౨ ౧౦ ౨ ౩౭ ౧౮ ౪

ఇండియన్ విజ్డమ్ పుట ౨౧౫

కంటె నిటీవలిదని వీబరుపండితుఁ డూహించినాఁడు మనువు వేద సారస్వత పరిచయము గలిగి, పూర్వధర్మకర్తలను, సంప్రదాయికులను స్మరించియున్నాఁడు పూర్వము గద్యములో నున్న గ్రంథమునకుఁ దరువాతఁ జేసిన పద్యరూపమే నేఁటి మనుధర్మశాస్త్రమని, వీబరు, మ్యాక్సుముల్లరు, బర్నెల్ భావించుచున్నారు [౧] ఇది మానవులకు సంబంధించినశాస్త్రము కృష్ణయజుర్వేదశాఖకుఁ జెందిన మైత్రాయణీయ షడ్వర్గములో నొక వర్గమునకు సంబంధించినది ఈ శాఖవారింకను బొంబాయి రాష్ట్రమునఁ గొలఁదిమంది గలరని తెలియుచున్నది ఈభావమును సమర్థించుటకు బర్నెల్ విట్ని వాక్యముల నుదాహరించినాఁడు [౧] భాషాశైలి స్వభావముల ననుసరించి మనుధర్మము పౌరాణిక యుగమునకుఁ జెందినదని కొందరందురు మహాభారతము, తదితర పురాణములవలెనే యిదియు వేదాధికారము లేనివారి కుపకృతి యొనరించు ప్రజాదరపాత్రత గన్న గ్రంథము ధర్మశాసనమునకు మతమునకుఁ గల సంబంధ మిది తెలుపును దాని ప్రధానోద్దేశము తత్త్వశాస్త్రము కాదు అందలి తాత్త్వికభావములు కేవల పరిచయ వాక్యములని మేధాతిథి భావించినాఁడు, ప్రథమద్వితీయాధ్యాయములలోఁ గల తత్త్వభావములు పురాణములలోనివే, పౌరాణికసాంఖ్యము, వేదాంతము మనుధర్మమున సమ్మిశ్రితములైనవని కోల్బ్రూక్ చెప్పినది సత్యము [౨] సృష్టిసిద్ధాంతమును గూర్చి మనువు చెప్పిన దానిలో విశేషమేమియును లేదు [౩] సృష్టినిగూర్చి చెప్పిన ఋగ్వేదమంత్రముపై నదియాధారపడియున్నది పరమసత్యస్వరూపము పరబ్రహ్మము, అతఁడు స్వయంస్థితిగల హిరణ్యగర్భునిగను బంధకాలముగను రెండు రూపముల ద్యోతకమయ్యెను తన శరీరమునుండి యనేకవిధములైన జీవములను సృజింపఁగోరి యాతఁడు మొదట జలమును సృజించి యందు బీజము నుంచెను ఆ బీజము సూర్యసమకాంతి గల యొక హిరణ్మయాండ మయ్యెను ఆ యండము నుండి తానే బ్రహ్మగాఁ బుట్టి

౧ బర్నెల్ మనుస్మృతి ఉపోద్ఘాతము పు ౧౮

౨ వివిధవ్యాసములు, సంపుటము ౧ పుట ౨౪ ౯

౩ ౧౦అ పుట ౨

సృష్టికర్త యయ్యెను ఆ యండమున నున్న యాదైవము దానిని రెండుగా విభజించి, వానినుండి భూలోక స్వర్గలోకములను, వాని మధ్యమం దాకాశమును, అష్టదిశలను, జలమునకు స్థిరనివాసమును గల్పించెను తరువాత నందుండి మనస్సును, అహంకారమును ఆత్మను, సత్త్వరజస్తమో గుణాత్మకములైన సర్వవస్తువులను, విషయములను దర్శించు పంచేంద్రియములను సృజించెను " మనుధర్మశాస్త్రముయొక్క ప్రధానతత్త్వముయొక్క స్వభావ మీ క్రింది వాక్యార్థముపై నాధారపడి యున్నది ఇది అస్పృశ్యమైనట్టియు స్పష్టములైన లక్షణములు లేనిదియు నగు తమోరూపమునుండి, తర్కమున కతీతమై, జ్ఞానమున కందనిదై సుషుప్తమగ్నమైన దానివలె నున్నది'[1] తమస్సనగా సాంఖ్యుల మూలప్రకృతి యని యర్థము, 'తమోభూత మనగా మూల ప్రకృతి మగ్నమైనదని భావము వేదాంతభాష్యకారుఁడగు రాఘవానందుఁడు, తమస్సనగా నవిద్యయని చెప్పినాఁడు వారణ్యగర్భుని కారణ ధర్మ సామర్థ్యముచే నంధకారమునుండి సాంఖ్యతత్త్వ క్రమము ననుసరించి, జగముద్భవించినది ప్రపంచము హిరణ్యగర్భుని శరీర మనియు, జీవు లాతఁడు సృజించిన వనియుఁ జెప్పఁబడెను సృష్టిసిద్ధాంతార్థము విమర్శకుల దృష్టి ననుసరించి భిన్నరూపముల నుండును గుణత్రయ సిద్ధాంతము[2] త్రిమూర్తి భావము[3] సూక్ష్మశరీరతత్త్వము[4] కూడ నిందున్నవి

మనువు రచించిన గ్రంథము ముఖ్యముగా ధర్మశాస్త్రము ఆచారధర్మములను నిరసించుచున్న దినములలో నిది వానిని బోధించెను సంప్రదాయ గౌరవము క్షీణించుటతో శాస్త్ర ధర్మాధికారభావములు క్షీణించినవి నిరంకుశ స్వైర భావప్రచారమునకు సమాధాన మాచార ధర్మమును గౌరవించు నట్లొనర్చుటే గంగానదీతీరముల నున్న హిందూ సంఘములలో నున్న యాచారసంప్రదాయములనే మనువు తన

---

[1] ఆసీదిదమ్ తమోభూతమ్ అప్రజ్ఞాత మలక్షణమ్ అప్రతర్క్యమ్ అవిజ్ఞేయమ్ ప్రసుప్తమివ సర్వతః ౧౫ ౫

[2] ౧౨౫ ౨౪ [3] ౧౫ ౧౦ [4] ౧౨౫ ౧౬-౧౭

శాసనముల కాధారములుగా స్వీకరించెను వైదికయాగములగ న డంగీకరించి, వర్ణధర్మ మీశ్వరకల్పిత మ ని నిశ్చయించును మార్గము నాతఁ డంగీకరించి, ధర్మవిరుద్ధకామములను విసర్జింపు బోధించును ౩ ఇందుఁ గొన్ని లోపము లున్నను, నిరుపమాన ప్రతి పత్తి లిందు గోచరించును "తల్లులగుటకు స్త్రీలును, తండ్రులగుట కు పురుషులును సృజింపఁబడిరి ' ౪ "భార్య, సంతానము తాను గలి వాఁడే పూర్ణపురుషుఁడు ' భార్యాభర్త లేకవ్యక్తి రూపములే గృహస్థ ధర్మాచరణము ప్రథమము ప్రధానముసైన ధర్మ "వేదాధ్యయనము చేయకుండ, వివాహమాడి సంతతిని గొంచకుఁ యజ్ఞకర్మలు నిర్వర్తించకుండ నే ద్విజుఁడు మోక్షము నపేక్షించ యాతఁ డధోగతి నొందును "౬ 'బ్రాహ్మణునకు వేదాధ్యయనదీక్ష తపస్సు క్షత్రియునకు దుర్బలసంరక్షణము, వైశ్యునకు వర్తక వ సాయములు శూద్రున కితరవర్ణముల సేవయుఁ దపస్సులు"

పునర్జన్మావసరము లేకుండఁ జేయునది, సత్త్వగుణాధిక్యము గ ధర్మప్రవర్తనము లో సర్వమును జయించిన వాఁడే ధర్మవీరుఁ పరవశమైనదంతయు దుఃఖము, ఆత్మవశమైన దంతయును సుఖము 'సర్వభూతములలోఁ దన యాత్మను, దన యాత్మలో సర్వభూత లను జూచి, తన యాత్మకే సర్వార్పణ యజ్ఞ మొనర్చువాఁ డాత్మా పతి స్వయంప్రకాశము గలవాఁ డగును ౧౦ మనము చేయు కర్మ భావిజీవితమునం దెట్టి ఫలితముల నిచ్చునో, దానిపై ధర్మ మాధార యున్నది ముందు మంచి జన్మము న నగునది సత్ప్రవర్తనము గీ జన్మము నిచ్చునది నీచకర్మయు నగును కాని యీ రెండును గూ జన్మరాహిత్యమును మోక్షము నిచ్చు కర్మకు న్యూనములే

---

౧ ౩౫ ౪౬ ౨ ౧౫ ౩౧ ౩ ౪౫ ౧౩౬

౪ ౯౫ ౯౬ ౫ ౯౨ ౪౭ ౬ ౬౫ ౨౩

౭ చూడు భగవాన్‌దాసు హిందూసాంఘికవ్యవస్థ ఇంటర్నేషనల్ జర ఆఫ్ ఎథిక్సు అక్టోబరు ౧౯౨౨ హిందూధర్మము

౮ ౧౨ ౫ ౮౯

౯ ౪ ౫ ౧ ౧౬౦ సర్వం పరవశం దుఃఖమ్ సర్వ మాత్మవశం సుఖమ్

౧౦ ౧౨ ౫ ౯ ౧౧౮

సంప్రదాయ సిద్ధ మగు ధర్మమునే మనువు బోధించెననియు మాత్మ వికాసమున కవకాశము నాతఁ డొసగలేదనియు మేము చెప్పఁ జాలము మంచిచెడ్డలను నిర్ణయించుట కాతఁడు నాలుగు మార్గములను జెప్పినాఁడు, శ్రుతి, స్మృతి, ఆచారము, అంత్ర కరణము సాంఘిక వ్యవస్థయొక్క సక్రమగతి మొదటి మూటిపై నాధారపడును, కాని దాని యభ్యుదయము నాల్గవదానిపై నాధారపడును అంతఃకరణవృత్తి కనుగుణముగా మనము ప్రవర్తింపవచ్చును ౧ మనకు సహేతుక మని తోచిన దానినిఁగూడ మనము చేయవచ్చును ౨ అంతరాత్మ ప్రచోదనము లేక అంతర్వాణియే దైవవాణియని మను వంగీకరించి నాఁడు ౩

ఉదాహృతగ్రంథములు

౧ తెలాంగ్ భగవద్గీత, అనుగీత మున్నగునవి యస్ బి ఇ వాల్యుము ౮

౨ హాప్కిన్సు ది గ్రేట్ ఎపిక్ ఆఫ్ ఇండియా ౩వ అధ్యాయము

౩ సి వి వైద్య పౌరాణిక భారతవర్షము ౮౧ ౩

౪ ఆర్ జి భండార్కరు వైష్ణవ, శైవమతములు మున్నగునవి

౫ హేమచంద రే చౌ రి తరుణవైష్ణవచరిత్రము

౬ బూలర్ మనుస్మృతి యస్ బి ఇ వాల్యుము-౨౫

౮ ౧౨ ౨ మ్యాక్సువెల్ ఎనాచరేక్ ౭౮ ౪౬ ౩ ౪౮ ౧౬౧

శాసనములు కాధారములుగా స్వీకరించెను వైదికయాగములను న
డంగీకరించి, వర్ణధర్మ మీశ్వరకల్పితమని నిశ్చయించును
మార్గము నాతఁ డంగీకరించి, ధర్మవిరుద్ధకామములను విసర్జింపు
బోధించును 3 ఇందుఁ గొన్ని లోపము లున్నను, నిరుపమాన ప్రతి
పత్తి లిందు గోచరించును "తల్లులగుటకు స్త్రీలును, తండ్రులగుట
బురుషులును సృజింపఁబడిరి' 4 "భార్య, సంతానము తాను గలి
వాఁడే పూర్ణపురుషుఁడు' భార్యావతర్తి లేకవ్యక్తి రూపముతే
గృహస్థ ధర్మాచరణము ప్రధమము ప్రధానమునై ధర్మ
"వేదాధ్యయనము చేయకుండ, వివాహమాడి సంతతిని గాంచకుఁ
యజ్ఞకర్మలు నిర్వర్తించకుండ నే ద్విజుఁడు మోక్షము అపేక్షించ
యాతఁ డధోగతి నందును" 6 'బ్రాహ్మణునకు వేదాధ్యయనదీక్ష
తపస్సు క్షత్రియునకు దుర్బలసంరక్షణము, వైశ్యునకు వర్తక వ
సాయములు శూద్రుని కితరవర్ణముల సేవయుఁ దపస్సులు"

పునర్జన్మావసరము లేకుండఁ జేయునది, సత్త్వగుణాధిక్యము గ
ధర్మప్రవర్తనము చే సర్వమును జయించిన వాఁడే ధర్మవీరుఁ
పరవశమైనదంతయు దుఃఖము, ఆత్మవశమైన దంతయును సుఖము
"సర్వభూతములలోఁ దన యాత్మను, దన యాత్మలో సర్వభూత
లను జూచి, తన యాత్మకే సర్వార్పణ యజ్ఞ మొనర్చువాఁ డాత్మా
వతి స్వయంప్రకాశము గలవాఁ డగును 10 మనము చేయు కర్మ
భావిజీవితమునం దెట్టి ఫలితముల నిచ్చునో, దానిపై ధర్మ మాధార
యున్నది ముందు మంచి జన్మము న సగునది పత్ప్రవర్తనము గీ
జన్మము నిచ్చునది నీచకర్మయు నగును కాని యీ రెండును గూ
జన్మరాహిత్యమును మోక్షము నిచ్చు కర్మకు న్యూనములే

---

1 3 ౧ 2౨ 2 9 ౧౫ 3౦ 3 4 ౯౦ ౧౬౬
4 ౯౫ ౯౬ 5 ౯ 3 ౪౯ 6 ౬ ౬౫ 3౩
8 చూడు భగవాన్‌దాసు హిందూసాంఘికవ్యవస్థ ఇంటర్నేషనల్ జర
అవ్ ఎథిక్సు అక్టోబరు ౧౯౨౨ హిందూధర్మము
7 ౧౨ ౫ ౨౯
౯ 4 ౫ ౧ ౧౬౦ సర్వం పరవశం దుఃఖమ్ సర్వ మాత్మవ ం సుఖమ్
౧౦ ౧౨ ౯౧ ౯ ౧౧౫

మానవజాతిలో నుత్తముఁడైన నరుఁడు, తన జీవితములో నొక సందిగ్ధ దశలో నున్నప్పుడు కృష్ణుఁ డుపదేశము జేసినాఁడు తాను బూనుకొనిన కార్యము ధర్మమైనదని నిశ్చయించి, శత్రువు నెదిరించుట కర్జునుఁడు రణరంగమున కేతెంచినాఁడు కర్మాచరణ ముహూర్త మేతెంచినప్పు డాతఁడు విధ్యుక్త ధర్మ విముఖుఁడైనాఁడు ఆతని యంతఃకరణము చలించినది హృదయము విషాదపరిప్లుతమైనది "విష్ణమములో మునిఁగిన యల్పరాజ్యము బొందు వేదన" నాతని మనస్సు పొందినది చంపుట పాపమైనచోఁ క్షేమపాత్రులు, పూజ్యులైన వారినిఁ జంపుట దారుణమైన పాపము ప్రపంచరహస్యము నెఱుఁగక, దుర్భరజీవిత భారమును సహింప నసమర్థుఁడైన మానవమూర్తియే యర్జునుఁడు తన కామములు కాంక్షలు సత్యములని తెలిసి ప్రపంచముయొక్క యథార్థస్వరూపము నెఱుఁగఁగల నిశ్చలచిత్త విజ్ఞానము రుకేంద్రము నాతఁ డింకను నంతరంగమున నిర్మించుకొని యుండలేదు అర్జునుని విషాదము కాంక్షావైకల్యముచే దాత్కాలికముగా నుదయించినది కాదు ఒకద్వన్ద్వనిశ్చితవలన జనించు హృదయమునై రాశ్యము, జీవితవ్యర్థత్వ ములవలన నది సంభవించినది అవసరమైనచోఁ దన జీవితమును నిరర్థకముగాఁ బ్రకటించుట కాతఁడు సంసిద్ధుఁడైనాఁడు కాని తాను నిర్వ హింపవలసిన కర్తవ్య మేదో యాతనికిఁ దెలియలేదు ఆతని నగాధమైన వ్యామోహ మెదుర్కొని హృదంతరమున వలింపనలవిగాని విషాదాగ్ని విజృంభించినది ఆతని విషాదము స్పష్టమైనదే కాని, ప్రచండమైనది అది మానవజన్మముయొక్క విషాదమే తాత్కాలిక ప్రవృత్తి నాటకమున కథితమైన దృష్టిగలవారి కిది సువిదితము కాఁగలదు ప్రథమాధ్యాయ ములో నర్జునుఁడు ప్రదర్శించిన విషాదయోగము జీవయాత్రలో నమావాస్యరాత్రి అది పురోగమనమున కవసరమైన దశ యని యోగులు చెప్పుదురు తరువాతఁ గలిగిన జ్ఞానవికాసముతోఁగూడిన ఆత్మ సిద్ధిసకలు సంభాషణములోఁ గ్రమముగాఁ బెంపొందును ద్వితీయాధ్యాయారంభము నుండి తత్త్వపరిశీలన మారంభ మగును మానవునిలోఁ బ్రధానమైనది శరీరము కాని, యింద్రియములు గాని కావు మార్పు లేని యాత్మయే ప్రధానమైనది అర్జునుని మానసమున కొక నూత్నమార్గము చూపఁ బడెను కురుక్షేత్రమే జీవితరంగము కౌరవు లాత్మజ్ఞానవికాసమునకుఁ

ప్రతిబంధకములు మోహముల నణఁచివైచి, కామములను నిగ్రహించి, యింద్రియములపై నాతని ప్రభుత్వము నార్జింప నర్జునుఁడు యత్నించు చును అభ్యుదయమార్గము స్వార్థమును త్యజించు క్లేశకరమైన మార్గము అర్జునుఁ డీ కఠోర క్లేశకరపరిస్థితిమండి, ప్రజ్ఞావాదముల చేతను, దర్కప్రసంగయుక్తులచేతను దప్పించుకొని యత్నించుచును హృదయదౌర్బల్యమున కాహుతి కావలదని యర్జునునికిఁ గృష్ణుఁడు హృది యోత్కంపము కలిగించుదైవవాణీ విలాసముతో నుపదేశించెను మానవ హృదయమునందు మూలమూలల దాగుకొనియుండు క్లిష్టభావములు, స్వార్థప్రేరణములు, తామసిక సంస్కారములు కృష్ణునిదివ్యదృష్టిలో విస్పష్ట ముగాగోచరించినవి కొంత సంభాషణముజరుగునప్పటికి విచిత్రనాటకలక్ష ణము లదృశ్యములైనవి రణరంగ ప్రతిధ్వనులు సమసిపోయి, నరునకు నారాయణ దర్శనమే మిగులును యుద్ధరంగమున కుచితమైన రథమే పరమాత్మ తత్త్వవిచారణమున కనువగు నేకాంత వన గుహాంతర సీమయై తోఁచును ఘోర యుద్ధరంగ భీకరధ్వనులు వారి చెవులనోకవు గీతోపదేశ కుఁడు భారతీయుల కత్యంతప్రియుఁడైన పరమేశ్వరుఁడు, లీలామానుష విగ్రహుఁడైన మానవుఁడు ఆతఁడు పరమశృంగారనిధానము, పావనవరి పూర్ణప్రేమ నిలయుఁడు పక్షి సంఘముల కలనాదములలో, మనోజ్ఞ సుమదళవర్ణ కాంతిలో, సర్వసుందరవస్తు జాలములలో శ్రీకృష్ణుని దివ్యలావణ్యమూర్తి నాతని భక్తులు దర్శింతురు దేవుఁడే తానే లోక మున స్వయముగా నవతరించి యెట్లు మాటాడునో కవి చక్కగా విశద పఱచును కృష్ణుఁడు తానే బ్రహ్మస్వరూపుఁడ నని చేయు ప్రసంగము లను గవి సమర్థతతోఁ బోషించును ఇంద్రుఁడు తానే బ్రహ్మస్వరూప మని చెప్పిన వేదవాక్యమునకు, దేవేంద్రుఁడు తనలోని యాత్మయే బ్రహ్మ మను భావముతోఁ బలికియుండెనని వేదాంతసూత్రము లర్థము చెప్పినవి ౧ 'నన్ను పూజింపు 'మని యింద్రుఁడు చెప్పినదానికి 'నేను బూజించు దేవునిఁ బూజింపు' మనియే యర్థము ఇదే విధముగా వామ దేవుఁడు తాను మనువు, సూర్యుఁడు నని చెప్పినదానికి నర్థము చెప్పఁ బడినది మఱియుఁ గామము భయము నశించి, జ్ఞానాగ్నిచేఁ బవిత్రుఁ డైన వ్యక్తి దేవుఁడే యగు నని గీత బోధించినది, గీతాచార్యుఁడైన

౧ ౧౫ ౧ ౨౦

కృష్ణుఁడు పొంతమైన వానియం దిమిడియున్న యనంతతత్త్వమును, ఆగింద్రియాదులచే నాచ్ఛాదింపఁబడి మానవునిలో డాగి యున్న పరమేశ్వరుఁ డనియు గీత చెప్పుచున్నది

గీతోపదేశము విశ్వజనీనము జనసామాన్యమునకు దెలిపిన హిందూమతమున కాధారభూతమైన తత్త్వము గీతాగ్రంథకర్త మహోత్కృష్ట సంస్కృతి గలిగి, విమర్శలక్షణము కంటె నెక్కుడు విశాలభావము గలవాఁడు, ఆతఁడు కల్పించిన దొక ప్రచారకోద్యమము కాదు, ఆతఁడు సంబోధించిన దొక మతశాఖ కాదు, ఆతఁ డొక తత్త్వనిర్మాణమును జేయఁదలఁచు కొనలేదు, కాని, తన మందిరద్వారమును సర్వతత్త్వభావములకును దెఱచియుంచెను సర్వమతారాధన విధానముల కాతఁ డాదరము చూపి యుండుటచే హిందూమతార్థప్రవచనమున కాతఁ డర్హుఁడని ఋజువుచేసికొని యున్నాఁడు విజ్ఞానము విభాజ్యమనియు, నందుఁ గొన్ని యోగ్యభాగములున్న వనియుఁ, గొన్ని నిరసింపఁదగినవనియు నిట్టి పాక్షికభావ దృక్పథము హిందూతత్త్వమునకు విజాతీయమైనది గీత మనకుఁ దన విజ్ఞానబలముచేతను, మహోన్నతదృక్పథము చేతనే కాక, భక్త్యావేశపారవశ్యముతో ఆత్మజ్ఞానావేశమాధుర్యము గోడను దివ్యోపదేశము చేసినది అమానుషాచారముల నిర్మూలించి, ఉత్తమ దైవారాధన పద్ధతిని నెలకొల్పుటలో గీత చిరస్మరణీయమైన మహోపకారము చేసియున్నను దన అన్యభావనిరసనమున క్లిష్టము లేని దృష్టివలన దుర్మతాచారములను గొన్నిటినిఁ బూర్తిగాఁ దొలగింపలేకపోయినది

గీతాంతర మతివాద ధోరణి కొంత కలిగియున్నది గీతాగ్రంథకర్త తాను తప్పుచేయుట కవకాశము లేదని నమ్మినాఁడు సత్యము నాతఁడు దర్శించిన రీతి నుపదేశించెను, సత్యము నాతఁడు పరిపూర్ణముగాను సర్వతోముఖముగాను దర్శించినాఁడు తాను జూచిన సత్యము రక్షించు శక్తి గలదని యాతఁడు విశ్వసించినాఁడు 'గీతారూపమునఁ బలికినవాఁ డొక ఋషి, తన మనోహృదయములు జ్ఞానావేశములచే

ప్రతిబంధకములు మోహముల నణచివైచి, కామములను నిగ్రహించి, యింద్రియములపై నాతని ప్రభుత్వము నార్జింప నర్జునుడు యత్నించును అభ్యుదయమార్గము స్వార్థమును త్యజించు క్లేశకరమైన మార్గము అర్జునుడీ కఠోర క్లేశకరపరిస్థితియందే, ప్రజ్ఞావాదముల చేతను, తర్క ప్రసంగయుక్తులచేతను తప్పించుకొన యత్నించును హృదయదౌర్బల్యమున కాహుతి కావలదని యర్జునునకు కృష్ణుడు హృదయోత్కంపము కలిగించు దైవవాణీ విలాసముతో నుపదేశించెను మానవ హృదయమునందు మూలమూలల దాగుకొనియుండు క్లిష్టభావములు, స్వార్థప్రేరణములు, తామసిక సంస్కారములు కృష్ణునిదివ్యదృష్టిలో విస్పష్టముగా గోచరించినవి కొంత సంభాషణము జరుగునప్పటికి విచిత్రనాటకలక్షణము లదృశ్యములైనవి రణరంగ ప్రతిధ్వనులు సమసిపోయి, నరునకు నారాయణ దర్శనమే మిగులును యుద్ధరంగమున కుచితమైన రథమే పరమాత్మ తత్త్వవిచారణమున కనువగు నేకాంత వన గుహాంతర సీమయై తోచును ఘోర యుద్ధరంగ భీకరధ్వనులు వారి చెవుల నోకవు గీతోపదేశకుడు భారతీయుల కత్యంతప్రియుడైన పరమేశ్వరుడు, లీలామానుష విగ్రహుడైన మానవుడు ఆతడు పరమశృంగారనిధానము, పావనపరిపూర్ణప్రేమ నిలయుడు పక్షి సంఘముల కలనాదములలో, మనోజ్ఞసుమదళవర్ణ కాంతిలో, సర్వసుందరవస్తు జాలములలో శ్రీకృష్ణుని దివ్యలావణ్యమూర్తి నాతని భక్తులు దర్శింతురు దేవుడే తానే లోకమున స్వయముగా నవతరించి యెట్లు మాటాడునో కవి చక్కగా విశదపఱచును కృష్ణుడు తానే బ్రహ్మస్వరూపుడ నని చేయు ప్రసంగము లను గవి సమర్థతతో బోషించును ఇంద్రుడు తానే బ్రహ్మస్వరూపమని చెప్పిన వేదవాక్యమునకు, దేవేంద్రుడు తనలోని యాత్మయే బ్రహ్మ మను భావముతో బలికియుండెనని వేదాంతసూత్రము అర్థము చెప్పినది ౧ ‘నన్ను పూజింపు’ మని యింద్రుడు చెప్పినదానికి ‘నేను బూజించు దేవుని బూజింపు’ మనియే యర్థము ఇదే విధముగా వామదేవుడు తాను మనువు, సూర్యుడు నని చెప్పినదానికి నర్థము చెప్పబడినది మఱియు గామము భయము నశించి, జ్ఞానాగ్నిచే బవిత్రుడైన వ్యక్తి దేవుడే యగు నని గీత బోధించినది, గీతాచార్యుడైన

౧ ౧౫ ౧ ౨౦

యొండొరుల నెదుర్కొన నుంకించుచున్న యవసరమున, కృష్ణార్జును లొక దీర్ఘమైన తత్త్వచర్చా సంభాషణమునందు బ్రవేశించి, వివిధ మోక్షమార్గములను గూర్చి చర్చించుచుండి రనునది అసంభావ్యముగా గోచరించుచున్న' దని వీఎర్ పండితుఁడు నుడివినాఁడు తెలాంగు నుండి తుఁ డీ భావముతో నేకీభవించుచు, భగవద్గీత యొక స్వతంత్ర గ్రంథ మనియు, దీనిని మహాభారతగ్రంథకర్త తన యుద్దేశముల కనువగు రీతి నుపయోగించుకొనెననియుఁ దెలిపినాఁడు ౧ యుద్ధారంభ కాలమున నొక తత్త్వమును గూర్చి చర్చించుట కారంభించుట సమంజసమైనను, యుద్ధరంగము వంటి విపత్పరిస్థితులలోనే ఆలోచనాపరునకుఁ బరమార్థ సమస్య లుదయించుట కవకాశము గలదు అట్టి సందర్భము లందే, తత్త్వాన్వేషణపరాయణులైన వారు తమ యింద్రియానుభూతుల నధిగమించి, యంతరంగ సత్యదర్శనము చేయుటకు సమయము చిక్కినది. తను బొందుదురు అర్జునునికిఁ దన మిత్రుఁడైన కృష్ణుఁడు సంక్షిప్తముగాఁ జెప్పిన యుపదేశము ననుసరించి, కవి యేడువందల శ్లోకములను గల్పించి యుండవచ్చును మహాభారతగ్రంథకర్త, అవకాశము లభించి నపుడెల్ల ధర్మప్రబోధము సేయఁదలఁచియుండుటచే నిట్టి తరుణమునఁ గూడ నా పనియే చేసియుండనగును

భగవద్గీత నుదాహరించు సాక్ష్యములు మహాభారత గ్రంథ మునే కలవు వీనివలన మహాభారత రచనాకాలమునుండియు, గీత యందొక భాగముగా నమ్మఁబడెనని స్పష్టముగా దెలియుచున్నది ౨ మహా భారతముయొక్కయు, గీతయొక్కయు శైలి సామ్యములు, రెండు నొకే గ్రంథము లోనివని తెలియఁ జేయుచున్నవి ౩ ఇతర మతతత్త్వ ములగూర్చి, రెండును జెప్పు భావములు చాలవఱ కేకీభవించుచున్నవి అకర్మకంటెఁ గర్మ శ్రేష్ఠమని యంగీకరింపఁబడెను ౪ వైదిక యాగము

౧ యస్ బి ఇ వాల్యూము ౮ ఉపోద్ఘాతము పుటలు ౬-౮

౨ ఆదిపర్వము ౨ ౬౯ ౧౬౯ ౨ ౨౪౭

౩ తిలక్ గీతారహస్యము అనుబంధము యస్ బి ఇ వాల్యూము ౮ ఉపోద్ఘాతము

౪ భ గీ ౩౮ వనపర్వము ౩౨ ౮

ప్రతిబంధకములు మోహముల నణఁచివైచి, కామములను నిగ్రహించి, యింద్రియములపై నాతని ప్రభుత్వము నార్జింప నర్జునుఁడు యత్నించును అభ్యుదయమార్గము స్వార్థమును త్యజించు క్లేశకరమైన మార్గము అర్జునుఁ డీ కఠోర క్లేశకరపరిస్థితిమండి, ప్రజ్ఞావాదముల చేతను, తర్క ప్రసంగయుక్తులచేతను తప్పించుకొన యత్నించును హృదయదౌర్బల్యమున కాహుతి కావలదని యర్జునునికిఁ గృష్ణుఁడు హృదయోత్కంపము కలిగించు దైవవాణీ విలాసముతో నుపదేశించెను మానవ హృదయమునందు మూలమూలల దాగుకొనియుండు క్లిష్టభావములు, స్వార్థప్రేరణములు, తామసిక సంస్కారములు కృష్ణునిదివ్యదృష్టిలో విస్పష్టముగాగోచరించినవి కొంత సంభాషణముజరుగునప్పటికి విచిత్రనాటకలక్షణము లదృశ్యములైనవి రణరంగ ప్రతిధ్వనులు సమసిపోయి, నరునకు నారాయణ దర్శనమే మిగులును యుద్ధరంగమున కుచితమైన రథమే పరమాత్మ తత్త్వవిచారణమున కనువగు నేకాంత వన గుహాంతర సీమయైతోఁచును ఘోర యుద్ధరంగ భీకరధ్వనులు వారి చెవులనోకవు గీతోపదేశకుఁడు భారతీయుల కత్యంతప్రియుఁడైన పరమేశ్వరుఁడు, లీలామానుష విగ్రహుఁడైన మానవుఁడు ఆతఁడు పరమశృంగారనిధానము, పావనపరిపూర్ణప్రేమ నిలయుఁడు పక్షి సంఘముల కలనాదములలో, మనోజ్ఞ సుమదళవర్ణ కాంతిలో, సర్వసుందరవస్తు జాలములలో శ్రీకృష్ణుని దివ్యలావణ్యమూర్తి నాతని భక్తులు దర్శింతురు దేవుఁడే తానే లోకమున స్వయముగా నవతరించి యెట్లు మాటాడునో కవి చక్కగా విశదపఱచును కృష్ణుఁడు తానే బ్రహ్మస్వరూపుఁడ నని చేయు ప్రసంగములను గవి సమర్థతతోఁ బోషించును ఇంద్రుఁడు తానే బ్రహ్మస్వరూపమని చెప్పిన వేదవాక్యమునకు, దేవేంద్రుఁడు తనలోని యాత్మయే బ్రహ్మ మను భావముతోఁ బలికియుండెనని వేదాంతసూత్రము అర్థము చెప్పినవి ౧ 'నన్ను పూజింపు 'మని యింద్రుఁడు చెప్పినదానికి 'నేను బూజించు దేవునిఁ బూజింపు మనియే యర్థము ఇదే విధముగా వామదేవుఁడు తాను మనువు, సూర్యుఁడు నని చెప్పినదానికి నర్థము చెప్పఁబడినది మఱియుఁ గామము భయము నశించి, జ్ఞానాగ్నిచేఁ బవిత్రుఁడైన వ్యక్తి దేవుఁడే యగు నని గీత బోధించినది, గీతాచార్యుఁడైన

౧ ౧౫ ౧ ౨౦

రెండవ లేక నాల్గవ శతాబ్ది వాఁడనియుఁ, గొంద రాతఁడు క్రీ పూ రెండవ శతాబ్ది వాఁడనియుఁ జెప్పుచున్నారు మొదటి గణనము ననుసరించి నను, గీత దానికంటెఁ బూర్వగ్రంథమై యుండవలెను బోధాయన గృహ్యసూత్రములకు వాసుదేవారాధనా పరిచయముండుటే కాక భగ వానుని వాక్య మొకటి గీతాశ్లోకమును స్ఫురింపఁజేయుచున్నది ౧ బోధాయనుని పితృమేధ సూత్రములు నిట్టివే ఆపస్తంబుఁడు క్రీ పూ మూడవ శతాబ్దివాఁడైనచో,౨ బోధాయనుఁ డాతనికంటె నొకటి రెండు శతాబ్దులు పూర్వికుఁడు అగుచే క్రీ పూ ౪-౫ శతాబ్ది గీతాకాలముగా నిర్ణయించుచో, మన నిర్ణయము విశేషదోషమున గలిగియుండఁ జాలదు ౩

ఇతర తత్త్వసంబంధము

తన యుగమున నున్న భావము లన్నియు గీతాగ్రంథకర్త హృదయమునఁ బనిచేసినవి, తాను నివసించుచున్న ప్రపంచమునందలి మతసిద్ధాంత కిరణజాలములనొకచో నాతఁడొక దివ్యజ్యోతిగాఁ గేంద్రీ కరించి ప్రదర్శించినాఁడు ఒకవైపున గీతకును, వేఱొకవైపున వేదము లకు, నుపనిషత్తులకు, బౌద్ధమతమునకు, భాగవతమతమునకును, సాంఖ్య యోగ తత్త్వములకును గల సరియగు సంబంధములను మనము తెలిసి కొనవలసిన యవసర మున్నది

గీత వేదప్రమాణమును దిరస్కరింపదు ఒక విజ్ఞానసీమయందున్న ప్రజలకు వేదవిధులు నిస్సంశయముగా సత్యము లని చెప్పవచ్చును వేదోక్త విధి ననుసరింపని వారికి మోక్షము లభింపదని గీత చెప్పు చున్నది క్రతు కర్మలన్నియు నిష్కామముగాఁ జేయవలెను ౪ ఒక

౧ ౨ ౙ శ్లో ౨ ౯ ౙ౭ ౨౬

౨ యస్ బి ఇ వాల్యూము ౨ ఉపోద్ఘాతము పుట ౬౩ శ్లోక్సు వాల్యూము (౧౮ ౬౩)

౩ ధర్మసూత్రములలోని ఉదాహరణములు చూపిస్తుందని తలచినచో గీతా గ్రంథకాల ము క్రీ పూ ౫ ౨ ౮ శతాబ్దియని చెప్పవచ్చును

౪ ౧౮ ౧౨

ప్రతిబంధకములు మోహముల నణఁచివైచి, కామములను నిగ్రహించి, యింద్రియములపై నాతని ప్రభుత్వము నార్జింప నర్జునుఁడు యత్నించును అభ్యుదయమార్గము స్వార్థమును త్యజించు క్లేశకరమైన మార్గము అర్జునుఁ డీ కఠోర క్లేశకరపరిస్థితిమండి, ప్రజ్ఞావాదముల చేతను, దర్క ప్రసంగయుక్తులచేతను దప్పించుకొని యత్నించును హృదయదౌర్బల్యమున కాహుతి కావలదని యర్జునునికిఁ గృష్ణుఁడు హృదయోత్కంపము కలిగించు దైవవాణీ విలాసముతో నుపదేశించెను మానవ హృదయమునందు మూలమూలల దాగుకొనియుండు క్లిష్టభావములు, స్వార్థప్రేరణములు, తామసిక సంస్కారములు కృష్ణునిదివ్యదృష్టిలో విస్పష్టముగా గోచరించినవి కొంత సంభాషణముజరుగుసప్పటికి విచిత్రనాటకలక్షణము లదృశ్యములై నవి రణరంగ ప్రతిధ్వనులు సమసిపోయి, నరునకు నారాయణ దర్శనమే మిగులును యుద్ధరంగమున కుచితమైన రథమే పరమాత్మ తత్త్వవిచారణమున కనువగు నేకాంత వన గుహాంతర సీమయై తోఁచును ఘోర యుద్ధరంగ భీకరధ్వనులు వారి చెవులనోకవు గీతోపదేశకుఁడు భారతీయుల కత్యంతప్రియుఁడైన పరమేశ్వరుఁడు, లీలామానుష విగ్రహుఁడైన మానవుఁడు ఆతఁడు పరమశృంగారనిధానము, పావనవరిపూర్ణప్రేమ నిలయుఁడు పక్షి సంఘముల కలనాదములలో, మనోజ్ఞ సుమదళవర్ణ కాంతిలో, సర్వసుందరవస్తు జాలములలో శ్రీకృష్ణుని దివ్యలావణ్యమూర్తి నాతని భక్తులు దర్శింతురు దేవుఁడే తానే లోకమున స్వయముగా నవతరించి యెట్లు మాటాడునో కవి చక్కగా విశదపఱచును కృష్ణుఁడు తానే బ్రహ్మస్వరూపుఁడ నని చేయు ప్రసంగములను గవి సమర్థతతోఁ బోషించును ఇంద్రుఁడు తానే బ్రహ్మస్వరూపమని చెప్పిన వేదవాక్యమునకు, దేవేంద్రుఁడు తనలోని యాత్మయే బ్రహ్మ మను భావముతోఁ బలికియుండెనని వేదాంతసూత్రము అర్థము చెప్పినవి ౧ 'నన్ను పూజింపు 'మని యింద్రుఁడు చెప్పినదానికి 'నేను బూజించు దేవునిఁ బూజింపు మనియే యర్థము ఇదే విధముగా వామదేవుఁడు తాను మనువు, సూర్యుఁడు నని చెప్పినదానికి నర్థము చెప్పఁబడినది మఱియుఁ గామము భయము నశించి, జ్ఞానాగ్నిచేఁ బవిత్రుఁడైన వ్యక్తి దేవుఁడే యగు నని గీత బోధించినది, గీతాచార్యుఁడైన

౧ ౧౫ ౧ ౭౦

ప్రాచీనతత్త్వమునే తిరిగి యుద్ధరించుచుండెననియు, నూతనతత్త్వము నుపదేశించుట లేదనియు నెఱుఁగును ' ఈయక్షర బ్రహ్మయోగిమును నేను వివస్వంతునకుఁ జెప్పితిని వివస్వంతుఁడు మనువునకు, మనువు ఇక్ష్వాకువునకుఁ జెప్పెను ' దీనినే యిప్పు డర్జునునకుఁ గృష్ణుఁ డుపదేశించెను ౧ దీనివలన గీతారహస్యమును గాయత్రీమంత్ర ద్రష్టయు గూడవ మన్వంతర ఋగ్వేదఋషియునైన విశ్వామిత్రుఁడు మొదట రాముని కుపదేశించెను క్రమముగా నది సూర్యవంశ రాజులైన కృష్ణుఁడు, గౌతముద్ధుఁడు, మున్నగు వారికి లభించెను అధ్యాయాంతమందుఁ జెప్పిన రీతిని గీత యొక్క పూర్తిపేరు భగవద్గీతా నామము గల ఉపనిషత్తు సంప్రదాయము చెప్పు గీతోపనిషత్సంబంధము సువిదితము, "ఉపనిషత్తులు గోవులు, దోగ్ధ కృష్ణుఁడు అర్జునుఁడు వత్స, గీతోపదేశమె అమృతమువంటి క్షీరము "

భాగవతమతమే గీతయందలి సమన్వయ తత్త్వమున కాధారభూతమైనది భాగవతసిద్ధాంతము గీతోపదేశము నొకటే యని సూచింపఁబడినది దీనిని హరిగీత యనియు నందురు ౨ బౌద్ధమతస్మరణము గీతలో లేకున్నను, గీతలోని కొన్ని భావములు బౌద్ధభావముల వలె నున్నవి రెండును వేదముల అప్రతిహత ప్రమాణమును ధిక్కరించును వర్ణవిభాగ కాఠిన్యమును రెండును గొంత సడలించును కర్మమతము నకు నిరసనరూపకము గానే రెండు తత్త్వములు నుదయించినను, గీత, బౌద్ధమతము కంటె నెక్కుడు సంప్రదాయానుగుణ మైనదగుటచే నెక్కువ ప్రతిఘటనము చేయలేక పోయినది మధ్యేమార్గమును బుద్ధుఁడు ప్రకటించెను గాని, తనయుపదేశములలో నాతఁడు స్వీయ నియమాతిక్రమణ మొనర్చెను వివాహమునకు బదులు బ్రహ్మచర్యము, మృష్టాన్నమునకు బదు ఉపవాసమును బోధించుట మధ్యేమార్గము కాఁజాలదు సన్న్యాసుల మతోన్మాదమును, ఆనందమునకు బదులు దుఃఖమును, దినమునకు బదులు నిశాంధకారమును మంచి వని స్వీకరించిన యోగులను గీత నిరసించినది గుహాంతర సీమలందుఁ గుములుట, మృత్యువును గోరుట మున్నగువానితో నిమిత్తము లేని

౧ భ గీ ४७ ౧ ३ ౨ శాంతిపర్వము ३४ ౨

ప్రతిబంధకములు మోహముల నణంచివైచి, కామములను నిగ్రహించి, యింద్రియములపై నాతని ప్రభుత్వము నార్జింప నర్జునుడు యత్నించును అభ్యుదయమార్గము స్వార్థమును త్యజించు క్లేశకరమైన మార్గము అర్జునుడీ కఠోర క్లేశకరపరిస్థితిమండి, ప్రజ్ఞావాదముల చేతను, దర్క ప్రసంగయుక్తులచేతను దప్పించుకొన యత్నించును హృదయదౌర్బల్యమున కాహుతి కావలదని యర్జునునికి గృష్ణుడు హృదయోత్కంపము కలిగించు దైవవాణీ విలాసముతో నుపదేశించెను మానవ హృదయమునందు మూలమూలల దాగుకొనియుండు క్లిష్టభావములు, స్వార్థప్రేరణములు, తామసిక సంస్కారములు కృష్ణునిదివ్యదృష్టిలో విస్పష్టముగాగోచరించినవి కొంత సంభాషణముజరుగునప్పటికి విచిత్రనాటకలక్షణము లదృశ్యములైనవి రణరంగ ప్రతిధ్వనులు సమసిపోయి, నరునకు నారాయణ దర్శనమే మిగులును యుద్ధరంగమున కుచితమైన రథమే పరమాత్మ తత్త్వవిచారణమున కనువగు నేకాంత వన గుహాంతర సీమయై తోచును ఘోర యుద్ధరంగ భీకరధ్వనులు వారి చెవులసోకవు గీతోపదేశకుడు భారతీయుల కత్యంతప్రియుడైన పరమేశ్వరుడు, లీలామానుష విగ్రహుడైన మానవుడు ఆతడు పరమశృంగారనిధానము, పావనపరిపూర్ణప్రేమ నిలయుడు పక్షి సంఘముల కలనాదములలో, మనోజ్ఞ సుమదళవర్ణ కాంతిలో, సర్వసుందరవస్తు జాలములలో శ్రీకృష్ణుని దివ్యలావణ్యమూర్తి నాతని భక్తులు దర్శింతురు దేవుడే తానే లోకమున స్వయముగా నవతరించి యెట్లు మాటాడునో కవి చక్కగా విశదపఱచును కృష్ణుడు తానే బ్రహ్మస్వరూపుడ నని చేయు ప్రసంగములను గవి సమర్థతతో బోషించును ఇంద్రుడు తానే బ్రహ్మస్వరూపమని చెప్పిన వేదవాక్యమునకు, దేవేంద్రుడు తనలోని యాత్మయే బ్రహ్మ మను భావముతో బలికియుండెనని వేదాంతసూత్రము అర్థము చెప్పినవి ౧ 'నన్ను పూజింపు 'మని యింద్రుడు చెప్పినదానికి 'నేను బూజించు దేవుని బూజింపు' మనియే యర్థము ఇదే విధముగా వామదేవుడు తాను మనువు, సూర్యుడు నని చెప్పినదానికి నర్థము చెప్పబడినది మఱియు గామము భయము నశించి, జ్ఞానాగ్నిచే బవిత్రుడైన వ్యక్తి దేవుడే యగు నని గీత బోధించినది, గీతాచార్యుడైన

౧ ౧౫ ౧ ౨౦

మనగా ధ్యానవిధాన మనియు నర్థము గ నెఱిఁయి భగవద్గీత కాలము నందు, సాంఖ్యయోగ శాస్త్రములకు వేదాంతమునకు స్పష్టమైన భేద నిర్వచనము చేయఁబడి యుండలేదు గార్బే పండితు నభిప్రాయమును కట్టి స్పష్టనిర్వచన మవసరమై యున్నది ఉపనిషత్తులందును, భగవద్గీత యందును, తదితర ప్రాచీన వాఙ్మయ గ్రంథములందును అనేక పరిణామములకు లోనైన పెక్కు తత్త్వసిద్ధాంతములు మిశ్రితములై యున్నవి విడఁదీసి వానిని భిన్నశాస్త్రములుగాఁ జెప్పుకొన్నచో, నవి పరస్పర సమన్వయమున కనుకూలములు గావు సాంఖ్యము, వేదాంతము నని అనేకయుగములనుండి మనము వాడుచున్న యీ తత్త్వము లెన్నఁడో చెప్పుటకు శక్యము కాని కాలమున నవి వేఱుగా నిర్ణీతంపఁబడి యుండవలెనని ౧ చెప్పిన ఫ్రాంక్లిన్ ఎడ్జర్టన్ వాదము భావము సత్యదూరము గాదు సాంఖ్య మన స్తత్త్వము, సృష్టి క్రమము గీతచే నంగీకరింపఁ బడెను కాని గీత సాంఖ్యతత్త్వసిద్ధాంతముల నిర్వచనము నంగీకరింప లేదు ౨ కపిలుని పేరు గీతలో నున్నది కాని పతంజలి నామము లేదు గీతలో స్మరింపఁబడిన కపిలుఁడు సాంఖ్యతత్త్వకర్తయైన కపిలుఁడని చెప్పఁజాలము ఒకవేళ నట్లే యైనను సాంఖ్యతత్త్వ విషయములన్నియు స్పష్టముగా నాఁటికి నిర్వచింపఁబడియుండలేదు మనోబుద్ధ్యహంకార శబ్దములు తఱచువాడఁబడినను సాంఖ్యభావములో వాడఁబడియుండ లేదు ౩ ప్రకృతిశబ్దము భిన్నార్థముతోనే వాడఁబడెను ౪ ద్వైతాస్తిత్వ సమస్యను సాంఖ్యము ప్రయత్నపూర్వకముగా నుపేక్షించియుండఁగా గీత దానిని స్థాపింప నధికశ్రద్ధ చూపి యున్నది

ప్రకృతిపురుష భేదమును గుర్తించినను, గీత వానిద్వైతభావ మును సమన్వయించినది పురుషుఁడు స్వతంత్రుఁడుగాఁడు దైవ

---

౧ గీ ౨ శ్లో ౩౩ ౫ ౪–౫ ౮ ౨౪ ౧౮– ౩ ౧౯ సాంఖ్య మనకు వచనమున్నది వ్యాసస్మృతినుండి మధ్వాచార్యుఁడు సాంఖ్యమును స్మరించిన యొక శ్లోకము నుదాహరించె సాంఖ్యముగా ఆత్మతత్త్వవిజ్ఞానము యర్థము చెప్పెను ౨ గీ ౨ ౪ వశ్లోకముపై మాధ్వభాష్యము చూడుఁడు

౨ సాంఖ్యసార ము ఉపోద్ఘాతము పుట ౭

౩ భ గీ ౨ ౧౧–౧౬ ౧౫ ౩౦ ౨ ౨ ౨౫ ౫ ౧౬ ౩ ౪ ౮ ౫

౪ ౭౮ ౪ ౪ ౬ ౭ ౯ ౮ ౧౧ ౩౧ ౧౩ ౨౦ ౧౫ ౪౯

ప్రకృతిలో నొకయంశమే పురుషుఁడు మానసికశక్తి ఉన్నత ప్రకృతి రూపము మనము సాంఖ్యమునుగు ర్చి చర్చించునప్పుడు, ప్రకృతి విషయము లన్నియుఁ బురుషునికొఱకు నిలిచియున్న ప్రదర్శనములని తెలియఁగలము ప్రకృతి అచేతనమైనను, నాత్మకు మోక్షమును జేకూర్చు మహోద్దేశమును గలిగియున్నది ఉద్దేశపూర్వకములైన ప్రకృతి వ్యాపారములవలనఁ, బ్రకృతి యచేతనమైనదని చెప్పుటకు వీలు లేదు గీతలో నీ లోపము తొలఁగింపఁబడినది ప్రకృతి వ్యాపారమున కాధారమై యొక పరమార్థమున్నది సాంఖ్యతత్త్వమువలె నిచటఁ బురుషుఁడు లేక జీవి స్వతంత్రవ్యక్తిగాఁడు పురుషుని స్వభావము ప్రకృతి వ్యాపారమును గుర్తించుట మాత్రమే కాక ఆనందించుటయుఁ గలదు జీవులు నిజముగా వేరువేరుగా నున్నవను భావమును గీత యంగీకరింపదు ౧ ఒక యుత్తమ పురుషుఁడు లేక పరమాత్మ స్వరూపుఁడు గలఁడని గీత చెప్పుచున్నది కాని, జీవాత్మలక్షణములను, జీవాత్మకుఁ బ్రకృతితోఁగల సంబంధమునుబట్టి చూడఁగా సాంఖ్య సిద్ధాంతము కొంతవఱకుఁ దన ప్రభావమును గీతపైఁ జూపినదని చెప్ప వచ్చును ౨ పురుషుఁడు సాక్షియే కాని కర్త కాఁడు ప్రకృతియే సర్వముఁజేయును "నేను చేయుచున్నా" నని తలఁచువాఁడు పొరపడు చున్నాఁడు పురుషునికిఁ బ్రకృతితో సంబంధము లేని తెలియుటే జీవితలక్ష్యము గుణత్రయ సిద్ధాంత మంగీకరింపఁబడెను ప్రకృతిజ మైన గుణత్రయాధీనము కాని వస్తువు లోపమునఁగాని దేవతలకు నిలయ మైన స్వర్గమందుఁగాని యేదియు లేదు ౩ త్రిగుణములే జీవుని బంధించు పాశము గుణత్రయమునకు మన మెంతకాలము బద్ధులమై యుందుమో యంతవఱకు సంసారచక్రమునఁ బరిభ్రమించుచుండ వలెను గుణత్రయాతీతస్థితియే మోక్షము సాంఖ్యసిద్ధాంతము చెప్పినట్లే, యింద్రియములు, వాని గుణములు నిందునుఁ జెప్పఁబడినవి ౪

---

౧ ౨ ౪ ౧౩-౨౦ ౨౨ చూడు వేదాంతసూత్రములు ౨ ౧ ౧ దానిపై శంకరభాష్యము

౨ సాంఖ్యకారికా ౬ భ గీ ౧౩ ౨౪

౩ భ గీ ౧౨-౨౦ ౧౪ ౫ ౪ ౩౭ ౪౦ ౬౨ ౧౩ ౫

యోగాభ్యాసములను గూర్చియు గీత ప్రసంగించినది. చంచల స్వభావము గలిగి దుర్నిగ్రహమైన మనస్సు నెట్లు నిగ్రహింపవలయునని యర్జునుఁ డడుగఁగా, అభ్యాసవైరాగ్యములచే మనోనిగ్రహము సాధ్య మని కృష్ణుఁ డుపదేశించియున్నాఁడు ౧

౪

గీతోపదేశము

మానవుని పరమగతిని గూర్చియుఁ, బరమసత్యమును గూర్చియు గీతాకాలమున ననేకభావములు వ్యాప్తిలో నున్నవి. అనుభవజ్ఞానముచే ఆత్మదర్శనముపై నాధారపడిన ఉపనిషత్సంప్రదాయములు, ప్రకృతి సంబంధమునుండి విముక్తిఁ గాంచుటయే ముక్తి యని చెప్పిన సాంఖ్య తత్త్వభావములు, మన నిత్యనైమిత్తిక కర్మానుష్ఠానమువలననే పరిపూర్ణత సిద్ధించునని చెప్పు పూర్వమీమాంసా ధర్మములు, హృదయమును భక్త్యావేశ పరవశ మొనర్చినచో బ్రహ్మదర్శనానందము లభించునని పలికిన భక్తిమార్గవిధానములు, లోకవస్తుజాలమునుండి మరలి, అంతర్ముఖమైన దృష్టివలనఁ గలిగిన చిత్తశాంతివలననే మోక్షజ్ఞానము చేకూరునని వచించిన యోగతత్త్వసందేశములు, నా కాలమున దేశమునందు వ్యాపించియున్నవి. పరమసత్యమైన సత్పదార్థము నిర్గుణముగాను, సగుణమూర్తిగను గ్రహింపఁబడినది. ఇట్టి భిన్నభావము లన్నిటి నొక సమన్వయతత్త్వములోనికిఁ దెచ్చి, ప్రకటింప గీత యత్నించినది. అందువలననే మోక్షసిద్ధాంతమునుగూర్చియు, సాధనములనుగూర్చియు బాహ్యదృష్టికి విరోధములుగా గోచరించు భావము లతో గీత నిండియున్నది. ఏకైకసిద్ధాంతప్రతిపాదనము గీతయందు గోచరింపని కారణమున గీతాతత్త్వమునుగూర్చి, రచయితలు భిన్నసిద్ధాంతములను నిర్మించిరి. భిన్నశతాబ్దులలో భిన్నవ్యక్తులు గీతాగ్రంథరచనములోఁ బాల్గొనిరని గార్బే, హాప్కిన్సు పండితు లభిప్రాయపడిరి. గీత మూలస్వరూపములో నొక యాస్తికగ్రంథముగా సాంఖ్య

౧ చూడుఁడు భ. గీ. ౬-అ. ౩౩, ౩౪, ౧౦ ౩౬వ శ్లో. న్యాయతత్త్వము స్మరింపఁబడెనని శంకరు లభిప్రాయము. చూ. శంకరగీతాభాష్యము

యోగ తత్త్వముల ననుసరించి క్రీ పూ రెండవశతాబ్దిని రచింపఁబడిన దనియు, ను నిషదద్వైతవాదులు తమ సిద్ధాంతమును సమర్థించుటకు క్రీ పూ రెండవశతాబ్దిలో నందు వేదాంతభావము లను జొప్పించి రనియు గార్బే తలంచినాఁడు "ఈ రెండు సిద్ధాంతములును, ఏక దైవ సర్వదైవతతత్త్వములు రెండును గలిసిపోయినవి రెండు నొకదాని నొకటి యనుసరించి కొన్ని తావుల సంబంధము లేకుండగను, గొన్ని చోటుల దుర్బల సంబంధముతోను గీతలోఁ బ్రదర్శింపఁబడినవి ఇందొకటి బాహ్యమైన మిథ్యాధర్మము గను, రెండవది రహస్యమైన అంతరంగిక ధర్మముగనుగూడఁజెప్పఁబడలేదు పరమసత్యజ్ఞానమును కేకదైవతత్త్వము మార్గదర్శకమగు నారంభదశయని కాని, సర్వము బ్రహ్మమే యను వేదాంతతత్త్వమే తుదిసత్యమని కాని యెచ్చటను జేర్కొనఁబడి యుండ లేదు భాషలోఁగాని, భావములోఁగాని రెంటికి నెట్టి భేదము లేనట్టుగనే గీతలో నన్నిచోటులందుఁ జెప్పఁబడెను "౧ అధునాతనోపనిషద్రూపమున నున్నయొక విష్ణుగీతమే, కృష్ణప్రోక్తమైన గీతగా మారినదని హాప్కిన్సు పలికినాఁడు అది మొదట శ్వేతాశ్వతరమువంటి యొక ఉపనిషత్తేయనియుఁ దరువాత దీనిని కృష్ణమతశాఖవారు తమ కనుగుణముగా మార్చుకొనిరనియు కీత్ పండితుఁడు చెప్పెను ఒక అద్వైత గీతమును విష్ణుభక్తులు తమ కనుగుణమట్లు తీర్చి దిద్దిరని హోల్ట్సుమన్ అభిప్రాయము గీతాగ్రంథకర్త హృదయము బిన్నతత్త్వప్రవాహములచేఁ గలఁతఁబొందెనని బార్నెట్టు తలఁచినాఁడు ఉపనిషత్తుల మహోన్నతమైన అద్వైతశిఖరము నుండి, నిమ్నగమను మొనర్చిన సంకుచితతత్త్వమే గీతయనియు, నేకదైవతత్త్వమునుండి, నాస్తికతత్త్వములు బయలుదేరిన సంధికాలమునకు గీత చెందుననియు డ్యూసీన్ పండితుఁ డూహించినాడు

పై పండితుల భావములను వేనిని మన మంగీకరింప నవసరము లేదు మహాభారతకాలమున బయల్వెడలిన నూతన సందర్భముల కనుగుణముగా రచింపఁబడిన ఉపనిషన్మతమే గీతోపదేశము ఏక దైవతత్త్వాభిమానుల కుపనిషత్తులలోని యుత్కృష్ట తత్త్వమునుండి,

౧ బి ఏ డిసెంబరు ౧౯౧౭

యొక మతానుష్ఠాన నిర్మాణమును గీత కల్పించినది. అంతర్దృష్టిపై నాధారపడి బ్రహ్మతత్త్వమును ప్రకటించిన ఉపనిషత్తులలో నేకేశ్వర భజనముచే లభించు భక్తిభావామృతమునకుఁ గూడఁ దావు గలదని గీత బోధించినది. నిర్గుణ నిరాకారబ్రహ్మము ధ్యాన భక్తిమార్గములలో నున్న వారి కనుగుణముగా గోచరించెను. సిద్ధాంతమునుండి యనుష్ఠానమునకుఁ, దత్త్వమునుండి మతమునకు దృక్పథములోని మార్పు అర్వాచీనోపనిషత్తులందుఁ గానగును. వీనియందు రక్షకుఁ డొకఁడు సగుణరూపములో గుర్తింపఁబడెను. జీవితానుష్ఠానముల కవసరమై, ఉపనిషత్సత్యాధారమైన, తత్త్వసమన్వయమును గీత కల్పించి, భారతీయజీవితరక్తమునందుఁ బ్రసరించునట్లు చేసెను.

వివిధ తత్త్వభావసిద్ధాంతములను సమగ్రమైన యొక పూర్ణ తత్త్వములోనికిఁ దెచ్చి గీత సమన్వయింపఁ గలిగినదా యను విషయమును ముందు మనము చూడఁగలము. సామరస్యమున కవకాశము లేని భిన్నభావములు గీతయందుఁ గలవని భారతీయ సంప్రదాయమే కలదు. దేదీప్యమానములైన కొన్ని భావములు సమన్వయమున కెంత మాత్రము లొంగవని పశ్చిమపండితుఁడు నిశ్చయముగఁ జెప్పుచున్నాఁడు. సామరస్యము మాట నటుంచి, సామరస్యమున కివ వరములగు విషయములనుగూర్చియే మనము తీర్పులు చెప్పనవసరము లేదు.౧ గీతోపదేశ సందర్భమునుబట్టి చూచినచో, జీవితసమస్యను పరిష్కరించి, సత్క్రమకర్మానుష్ఠాన మార్గమును సూచించుటయే ప్రధానోద్దేశమని తెలియఁగలదు. అది ముఖ్యముగా నొక ధర్మ నిర్ణయము లేక

౧ గీతనుగూర్చి అనేక భారతీయ భాష్యము లున్నవి. వృత్తికారుఁడు శంకర రామానుజ మాధ్వుల వల్లభ నింబార్క జ్ఞానేశ్వరులు ముఖ్యులు. వేదాంతసూత్రములకు విశాలవ్యాఖ్య రచించిన వృత్తికారుఁడగు బోధాయనుఁడు గీతపై నొక వృత్తిని రచించెనని ఆనందగిరి వ్రాసినాఁడు (అధ్యా ౧౧, శంకర గీతాభాష్యమున కానందగిరి వ్యాఖ్య చూడుఁడు). గీత జ్ఞాన కర్మ సముచ్చయ మార్గము నుపదేశించునని యాతని యభిప్రాయము. రెంటిలో నే యొకటియు మోక్షమీయఁ జాలదు. జ్ఞానమే పరమసాధనమనియు, జీవబ్రహ్మైకత్వము కేవల మనుభవైకవేద్యమనియు శంకరుఁడు భావించినాఁడు. జగములోని అనేకత్వము మన అసంపూర్ణ జ్ఞానముచే గోచరించుచున్నది. అసత్యమైన ద్వైతముపై నాధారపడినది

యోగశాస్త్రము అని స్పష్టము ధర్మసూత్రములకుఁ బ్రాధాన్య మొసఁగిన కాలమునందు గీత వ్రాయఁబడిన కారణముచే ధర్మప్రాధాన్యమును గీతయును స్వీకరించినది యోగశబ్దమున కెన్ని యర్థము లున్నను, గీత కర్మయోగమునకుఁ బ్రాధాన్య మిచ్చినది ౧ యోగ మనగా

కావున సర్వకర్మలు బంధహేతువులు నిజమైన జ్ఞానము ద్వైతభావము నున్మూలించినప్పుడు ఆత్మసిద్ధి చేకూరును తరువాత నెట్టి కర్మయు నవసరము లేదు అన్యములైన కర్మభక్తియోగములు జ్ఞానసాధనములు (చూడు శంకరగీతాభాష్యము ౩౮ ౧) చిత్ అనగా జీవుఁడు అచిత్ జగత్తు ఈశ్వరుఁడు మూఁడు పదార్థము లున్నవనియు చిదచిత్తు లీశ్వరుని దేహమనియు రామానుజుఁడు పల్కినాఁడు రామానుజతత్త్వము విశిష్టాద్వైతము మతము భక్తిమతము వర్ణవిభాగ ముండవలెనని విశేషముగ నాతఁడు సూచించినాఁడు శంకరరామానుజు లిద్దరు కర్మకు ద్వితీయస్థానమును భిన్నోద్దేశములతో నిచ్చియున్నారు మధ్వుఁడు మాయావాదమును నిరసించి, పరబ్రహ్మము జీవులు శాశ్వతముగా వేరని విధియించెను ఇతఁడును దైవభక్తియే ఉత్తమమో మార్గమని నిశ్చయించెను శుద్ధాద్వైతము బ్రహ్మము నొకటే యని వల్లభుఁడు పలికినను జీవుఁడు బ్రహ్మములో నంశ మని చెప్పెను జగత్తు మాయ కాదు మాయ పరమేశ్వరుని శక్తియే అతని సంకల్పముచే నది వేరైనది అవ్యాజ దైవకృపయే మోక్షకారణము ప్రపంచము జీవులు సూక్ష్మరూపములలో దేవునియందుండె ననియు నిది ద్వైతాద్వైతమనియు నింబార్కు నభిప్రాయము పతంజలియోగమునే గీత బోధించెనని జ్ఞానేశ్వరుని వాదము గీతను గూర్చి సమర్థులైనవా రిన్ని భిన్నభావములను గలిగియుండగా గీతార్థము గ్రహింప యత్నించు వ్యక్తికి విశేష కష్టమున్నది గీత యిచ్చిన సమన్వయములు సామరస్యములు విద్యుత్తరంగములవలెఁ బ్రకాశించును

కాని యెట్లు పరస్పరవిరుద్ధ భావములకు సమన్వయ మేర్పడెనో వివరములు మనకు లభింపవు గీత ఆత్మ జీవితము నుద్ధరించినది మనము మతవిశ్వాసముపై నాధారపడినంతకాలము, మనకది మహోజ్జ్వల కావ్యముగా మనోజ్ఞమైయుండును కాని విమర్శకుఁడు దానిలోని భిన్నాంశములను శ్రద్ధతోఁ బరిశీలించుచున్నచో నిశ్చితమైన తత్త్వమందు గోచరించదు

౧ యోగమభ్యాసము సాంఖ్యము జ్ఞానము చూడు శ్వేతా ౬ సాంఖ్యయోగాధిగమ్యమ్ యోగ మనఁగా గర్మయనియు నర్థమున్నది చూడు గీత ౩ ౭ ౫ ౧ ౬ ౯ ౬౫ ౧౩ ౨౪ యోగ మనగాఁ బరమేశ్వరు నద్భుతశక్తి యనియు నున్నది చూడు ౯ ౫ ౧౦ ౮ ౧౧-౮ లేని విష్ణుప్రోక్తయోగ మనియుఁ గలదు చూడు ౯-౨౨

దేవుని సాన్నిధ్యమునకు బోవుట, సృష్టిని గల్పించిన మూలశక్తితో సంబంధమును సంపాదించుట, పరమాత్మదర్శనము, చిత్తమునస్సంకల్ప శక్తుల నన్నిటిని దేవునికి సమర్పించుటయే కాని యే యింద్రశక్తినో యిచ్చుటకాదు యోగమనగా మానవు డంతరాత్మతోఁ దాదాత్మ్యమును బొందుట, అంతరంగమును సుశిక్షిత మొనర్చి, సుఖాధికాంక్షలను తృణలీల నెరుర్కొని విసర్జించు నిశ్చల చిత్తబలమును సంపాదించవలెను లోకములో మనకు దటస్థించు విపత్ప్రమాదములు మని యాత్మ కంటని రీతిని ప్రవర్తించ గల విధముగా మనము చిత్తశిక్షణాభ్యాసము చేయుటే యోగమని చెప్పవచ్చును యోగ మీ విధముగా మోక్షపాప్తికి బుద్ధిని బలిపన్న మొనర్చి, చిత్తమును విభ్రాంతుల నుండి క్షాళనము చేసి, సత్యదర్శనముచేయుట కనువగు రీతి నాంతరంగిక శిక్షణమునొందుటే పతంజలి యోగవిధానము ఆవేశోద్రేకము లను గుణము నిగ్రహించి, పరమాత్మదర్శనము చేయుటకు దేవున కాత్మ సమర్పణము చేయుటే సాధనము మన జీవితమంతయు నొక యజ్ఞమన్న దైవసేవార్పణముగా నగునట్లుగా మన సంకల్పమును మనము శిక్షింపవచ్చును మన జీవితపవృత్తిలో దేవుని మనము చూడ వచ్చును అది యొక కిరణముగా గోచరించి, క్రమముగా బెంపొంది అనంతజ్యోతియై ప్రకాశించును ఈ వివిధ యోగములన్నియు నీశ్వర సంయోగమునుగూర్చు యోగముగాఁ దుదకు ఫలించును కాని కేవల ధర్మోపదేశము, తత్త్వసిద్ధాంతముల యాధారము లేక నిలువజాలదు అందుచే గీతలోని యోగశాస్త్రము బ్రహ్మవిద్యపై నాధారపడియున్నది ఈ విధముగా గీత జీవితతత్త్వమును, ధర్మసూత్రమును, బుద్ధిగత మైన సత్యాన్వేషణమును, నిత్యానుష్ఠాన రంగమునం బ్రతిఫలించు సత్యమునుగూడనై యున్నది ప్రతి అధ్యాయముతుదను దినినే గీత పేర్కొనిసది బ్రహ్మవిద్యాయామ్, యోగశాస్త్రే అనగా బ్రహ్మవిద్యాను గుణమైన యతశిక్షణ మని యర్థము

౩

పరమసత్యము

ఉపనిషత్తులలోవలెనే పరమసత్యాన్వేషణము బాహ్యాభ్యంతర తత్త్వవిభాగ పరిశీలనముల ననుసరించి చేయఁబడినది ద్వితీయా

ధ్యాయమున దన తత్త్వనిర్మాణసూత్రము నీ విధముగాఁ బ్రకటించుట వలన గ్రంథకర్త తత్త్వాభిలాష ప్రత్యక్షమగుచున్నది, "అసత్యము నందు సత్పదార్థము లేదు, సత్యమునం దసత్పదార్థము లేదు"౧ వస్తువు, ఛాయ, అక్షరము క్షరముల భేదమును నిర్వచించుటతో సత్పదార్థపరిశీలన మారంభమగును "లోకమున నాశనమగు క్షరము, నవినాశమగు నక్షరము నను రెండు స్వరూపము లున్నవి మార్పులేని దక్షరము"౨ ఇచట నక్షరమని చెప్పఁబడినదే పరమాత్మ యనుటకు వీలు లేదు ఏలన దీని తరువాతి శ్లోకమునందే "అన్యుఁడొకఁడు పురుషోత్తముఁడు లేక పరమాత్ముఁడున్నాఁడనియు, వాఁడే మూఁడు లోకములందు వ్యాపించి, వానిని రక్షించుచున్నాఁడనియుఁ, జెప్పఁబడినది గీతాగ్రంథకర్త మొదట సర్వపరిణామములకు మూలమై ఆధారభూతమైన శక్తినిగూర్చి నిర్వచించినాఁడు మన యనుభవములో నున్న యీ దృశ్యమాన ప్రపంచమందే, క్షరాక్షరములైన రెండు లక్షణములున్నవి లోకములోని వికారములతోఁ బోల్చినచోఁ బ్రకృతి యంతకంటె స్థిరమైనదే కాని, ప్రకృతి ఎవనిపై నాధారపడియున్నదో యాపరమేశ్వరునితోఁ బోల్చినచో నదియు ననిత్యమైనదే ఈ యుత్తమ పురుషునందే నిజముగా సమరత్వము నిత్యత్వము నిలిచి యున్నవి రామానుజుఁడు తన సిద్ధాంతమున కనుగుణముగా, క్షరమనగాఁ బ్రకృతి యనియు, నక్షరమనగా జీవాత్మయనియుఁ, బురుషోత్తముఁడనగా నీ రెంటికి నతీతుఁడైన పరమాత్మ యనియు నర్థము చెప్పినాఁడు నిత్యానిత్యములఁగూర్చి మనము చేయు నూహ ప్రసంగములు మాని, పురుషోత్తముఁడనగా సగుణసాకారమూర్తి యని యర్థము చెప్పికొనవచ్చును పరిమితజగత్తున కాధారభూతమైన దని బ్రహ్మమునుగూర్చి చెప్పి, యట్టి బ్రహ్మము నిరాకారనిర్గుణ మని వచించుట సమంజసము కాదు గీత నిత్యానిత్యవస్తువులబేధమును నిర్ణయించును ఏది పరిమితము ననిత్యమో అది సత్యము కాదు పరిణామశీలముగలదంతయు స్వవిరోధలక్షణయుక్తమైనది మార్పునకు లోనైన

౧ అవ్యక్తమైన దింకొక బ్రహ్మస్వరు మున్నది అదినిత్యమై జగత్ప్ర వినాశముతో నది నాశము కాదు (౮ ౨౦)

౨ ౧౫ అ ౧౬ ౩ ౧౫ అ ౧౭ చూడు ౧౫-౨౦

దాత్మ కాదు ఆత్మకు మార్పు లేదు లోకద్రవ్యము అన్నియు దాటు కానిదగుటకు మార్పునొందఁ బరిక్రమించుచున్నవి కావున నవి యెన్నియు ననత్యములే లోకములోని సర్వవస్తువులు అనిత్యతా ముద్రితములు వీని వెనుక మార్పు లేమియు బొందని దేదో యొకటి స్నదని మన యంతర్వాణి చెప్పుచున్నది ఏలన నేదియు శూన్యమునుండి జనింపదు. పరమాత్మ, నిత్యపరిణామవశమగు ప్రకృతికంటెను అది పరబ్రహ్మము ప్రపంచ మనాది ప్రవాహరూపమైనది, పరబ్రహ్మ కూటస్థమైనది ఎవఁడు పరమాత్మ సర్వవస్తువులలోనుండి, అవి నశించినను నశించ కుండనుండునని తెలియునో, యాతఁడే తెలిసినవాఁడు"౩ ఈ పర బ్రహ్మము సర్వస్వరూపమై యుండుటచే వానినుండి గుణరూపము భేదించదు అనంతమైన పరతత్త్వము సర్వలోకవస్తుజాలముల కాధార భూతమై, వాని యునికికిఁ గారణమై, పోషించుచున్న దని గీత భావించెను

జీవాత్మ తన స్థితి నసంతుష్టి నొంది, తన కిప్పుడు లేని పదవిని దేనినో బొందవలెనని తపించుచున్నది అనకుఁ బరిమితత్త్వమున్నదని భావించు జీవుని భావమే, అపరిమితమైన వస్తువున్నదని సూచించు చున్నది తన పరిమితమైన దు స్థితినుండి అతీతమైనస్థితి నార్జించవలెనని యత్నించుచున్న జీవి నియవస్థలో సత్యము గాదు సత్యమైన ఆత్మ అవినాశస్వభావము గలది, జీవాత్మతలో నిత్యమై, ద్రష్టయే కాని దృశ్యము కాని శక్తిని కనుగొన గీత యత్నించినది క్షేత్రమనగా దృశ్యము, క్షేత్రజ్ఞుఁడనగా ద్రష్ట లేక ఆత్మ ౧ మనకు విదితమైన దాత్మ లక్షణము కాదు మానవునియం దంతరంగమున ద్రష్ట యొకఁ డున్నాఁడు మానవుఁ డెన్ని మార్పులఁ బొందినను, ద్రష్ట మారఁడు ఆ ద్రష్ట నిత్యుఁడు, అనంతుఁడు, కాలాతీతస్థితియుఁ గలిగినవాఁడు దేహ మనో బుద్ధ్యాదుల సంపుటిని విడఁదీసి, యెన్నడు మారకుండనుండు లక్షణము నందు గీత కనిపెట్టినది దేహ మంతవంతమైనది కావునను

౧ రాజ ౧,౨౬

క్షణికము గావునను నది యనిత్యము ౧ ఇంద్రియజీవితము నాశ స్వభావముగలదియు క్షణికమును గూడనై యున్నది ౨ మానసము విద్యుచ్చంచలము, ఇవన్నియు నొక ద్రష్టకు దృశ్యములు, ఆత్మ కుప కరణములు, ఇవి స్వయంస్థితి గలవి కావు, సర్వజ్ఞానములకును మూలా ధారమైన శక్తి "ఇంద్రియమనోబుద్ధుల కతీతమైన" దని గీత చెప్పినది ఇది సర్వశక్తులను మేళవించి, సుషుప్త్యాది సర్వావస్థలలో నుండునది ఈ మేళవించు సంయోగశక్తి, యింద్రియములకుఁ గాని మనస్సునకుఁ గాని, బుద్ధికిఁగాని, వీని యన్నిటికిఁ గలిపికాని లేదు ౩ దృశ్యమైన ప్రపంచమునకును, జీవాత్మకునుగూడ ద్రష్టయైనట్టియు నాధారభూత మైనట్టియు నొక శక్తి యున్నదనునదే ప్రధానవిషయము ద్రష్ట లేనిచో దృశ్యమును లేదు కాని దృశ్యము లేకున్నను, ద్రష్ట యెప్పుడు నుండును అమరమైన యీ శక్తినిగూర్చి గీత మహోజ్జ్వల వర్ణనము లిచ్చినది అది దేహమున కధిపతి 'అతఁడు జన్మించలేదు, మర ణించఁడు ఇంతవరకునుండి యిఁక ముందుండనివాఁడును గాఁడు, అజుఁడు, నిత్యుఁడు, శాశ్వతుడు పురాణపురుషుఁడు, శరీరము నశించు నపు డాతఁడు నశించఁడు' ౪ "ఆయుధము లాతని స్పృశింపవు అగ్ని యాతనినిఁ గాల్పలేదు, వాయువు శుష్కింపఁజేయలేదు జల మాతనిఁ దడుపలేదు, అతఁడచ్ఛేద్యుఁడు, అదాహ్యుఁడు అవిచ్ఛిన్నుఁడు, సర్వవ్యాపి, స్థాణువు, అచంచలుఁడు, పురాతనుఁడు ౬

పరమాత్మస్వరూపమునుగూర్చి గీత చెప్పినది శంకావహముగ నున్నది "అచ్యుతమైన యీపరమాత్మ, శరీరమం దధివసించియున్నను ననాదియైనది, నిర్గుణమైనదియు నగుటచే, నే కర్మయుఁ జేయుదు ఏ కర్మయు దాని నంటదు"౭ పరమాత్మ సాక్షి మాత్రమని యభి ప్రాయము ఆత్మ కర్త గాదు పరిణామ జగన్నాటకమంతయు దృశ్యమునకుఁ జెందినదే ఇంద్రియ మనోబుద్ధులు అచేతనప్రకృతి నుండి జనించినవి అచేతన ప్రకృతినుండి చేతనలక్షణములు గల

---

౧ ౨౮ ౧౩ ౧౧ ౧౭ — ౨ ౨౫ ౧౪

౩ ౩౮ ౪౨ — ౪ ౭ ౮ ౬ — ౫ ౨౮ ౦

౬ ౨౮ ౨౨ ౨౪ — ౧౩ ౩౧

యివన్నియు వెనకనున్న ఆత్మశక్తి వలన సాధ్యమగుచున్నవి మనలో నున్న దృష్టియైన యాత్మ, సమతాప్రసన్నతలు గలిగి బాహ్య ప్రపంచమున కాధారము సంతర్యామియునై, వానిచే నంక్తమై యున్నది

లోకములో జీవించుచున్న జీవులలో విషయావిషయ ములు లేక ఆత్మానాత్మలు గలిసియున్నవి జీవాత్మలనగా బహిర్కృత్యావరణము లోనున్న పరమాత్మయే ప్రపంచమున విషయావిషయము లెప్పుడును గలిసియే గోచరించును దృశ్యము మాత్రము పరమసత్యస్థితి లేనిది దృశ్యముకంటె నధికమైన దృష్టిపై దృశ్యమాధారపడియున్నది 'బహురూపాత్మకమైన జగత్తు తనలో నున్నట్లును, తనలో నుండియే జనించినట్లును దెలిసికొనువాఁడు పరబ్రహ్మైక్యమును బొందును" విషయ సాంగత్యము వలన జనించిన అజ్ఞానము నశించుటవలనఁ బ్రతివ్యక్తిలో నున్న ఆత్మయు నొకటే యని తెలియఁగలదు మరణించు వారికొఱకు దుఃఖింప నవసరము లేదని యర్జునునకుఁ గృష్ణుఁ డుపదేశించిన వ్వాతని యభిప్రాయములో మరణ మనగా నాశనము గాదు దేహరూపములు మారును గాని దేహి మారఁడు పరిపూర్ణత లభించు వఱకు వ్యక్తిత్వ ముండును ఎన్ని పర్యాయములు శరీరములు నశించినను, లోనున్న ఆత్మ తన వ్యక్తిత్వమును నిలుపుకొని, నూతన శరీరములను ధరించుచుండును ఈ విశ్వాసముచే ధైర్యము బొంది, మానవుఁడు బ్రహ్మజ్ఞానము నార్జింప యత్నింపవలెను ఎన నిత్యత్వము మన అవినాశత్వము చేతను పరిపూర్ణత్వముచేతను స్థాపితమగుచున్నది మనలో గర్భితమైయున్న అనంతశక్తి యావిష్కరణ మందుచున్నది ఆత్మయొక్క అస్తిత్వము నీ విధముగా నిశ్చయించుట చేతను, ఉపనిషత్తుల అనుభవజ్ఞానమును సమర్థించుట చేతను, శరీరము భస్మమునఁ గలిసిపోయినను, ఆత్మకు నాశము లేదని యుపదేశించి కృష్ణు డర్జునుని మానసికాందోళనమును శాంతింపఁజేసెను

౧౩-౨ ౨ ౧౩-౨౭ ౨-౨౦

౧౩-౩౧

ఆత్మయెన్నఁడును పుట్టియుండలేదు, ఆత్మ యెన్నడు లేకుండ నుండదు. అది లేని కాలము లేదు, ఆత్మ కాద్యంతములు లేవు, జన్మరహితము, మరణరహితము, పరివర్తనశూన్యమునై ఆత్మ యెల్లప్పుడుండును ఆత్మకు నిలయమైన దేహము నశించినను, మృత్యువాత్మ నెన్నఁడు నంటఁజాలదు[1]

ఆత్మయే బ్రహ్మము, బ్రహ్మయే ఆత్మ యని యుపనిషత్తుల వలెనే గీతయు నుద్బోధించినది నశ్వరములగు నింద్రియములకు మనస్సునకు వెనుక ఆత్మ యున్నది నశ్వరములైన లోకవస్తుజాలము వెనుక బ్రహ్మ మున్నది, రెండు నొకే స్వభావముగలవి కావున రెండు నొకటే దీని సత్యమును బ్రతివ్యక్తియుఁ దనయనుభవములోఁ దెలిసి, నమ్మవలసినదే మార్పులేని దానిని మార్పుగల దానిఁగా నిర్వచింప యత్నించుట వ్యర్థమగును కాని అనుభవైకవేద్యమగు పరబ్రహ్మము, తార్కికముగా లోకమునకు మూలాధార మను భావమును గీత చెప్పుటకు యత్నించియుండలేదు కాని యీ భావము గీతలో నిమిడియున్నది లోక మర్థరహితప్రదర్శనము కాకుండ సక్రమానుభవయోగ్యము కావలసియున్నచో దాని కాధారముగ సర్వావస్థాతీతమగు పరబ్రహ్మ మవసరమైయున్నది కాని యీ నిత్యానిత్యవస్తువులు పరస్పరము వేరైనవి కావని స్పష్టముగా గుర్తింపవలెను అట్లు గుర్తింపకున్నచో నిత్యవస్తువును గూర్చి మనకపార్థము కలుగును మనకు మొదట క్షణికమైన అనిత్యపదార్థమును, నిత్యమైన వస్తువును వేరుగాఁదోచును, కాని యిదియే పరమసత్యమైనచో, ననంతమైన నిత్యవస్తువు పరిమితమై అనిత్యవస్తువుగా మారవలసి వచ్చును పరిచ్ఛిన్న పదార్థమునుండి యవిచ్ఛిన్నపదార్థము సంపాదింపఁబడినదని తలంచుట యుక్తము కాఁజాలదు నిత్యపదార్థమే అనిత్య పదార్థములోని సద్భాగము అనంతపదార్థము సాంతపదార్థమునకు వేఱుగా నొకచో నిలిచియుండలేదు పరిమిత వస్తువులోని యనంతశక్తిని మనము గమనింపనిచో, సంసార మొక యంతములేని ప్రవాహమై మనకు లభించును ఈ సంసారముయొక్క అనంతత్వమే, అనిత్యపదార్థములో నిత్యపదార్థ

౧ సర్ ఎడ్విన్ ఆర్నాల్డు అనువాదము

మున్నదని సూచించుచున్నది అనిత్యవస్తువు, అనిత్యవస్తురూపముల నున్న నిత్యవస్తువును ప్రకటించును రెంటికి భేదమును జూచు దృష్టి వివేకశాలమైనది నిజముచే ననంతవస్తు వొకటి యున్నది దానిని మనము ప్రకృతిబంధములచే ననిత్యము నల్పమునైన దానినిగాం జూచుచున్నాము అతీతత్వము, అంతర్యామిత్వము మున్నగు పద ములే దోషార్థముల నిచ్చు నేలన, పరమాత్మకు 'వేరైన పదార్థమున్న ట్లుగా నివి సూచించును పరమాత్మను దెలుపుటకు కే బుద్ధిప్రమాణమును సరిపోదు అందుచే పరము రూ, స్థితి గలదని కాని లేనిదని కాని, వ్యక్త మని కాని అవ్యక్తమని కాని, చెప్పవీలుపడదు ఆ దేశకాల నిమిత్తాత్మకమై జగత్తునకాధారభూతమై, అవినాశమై స్వయంస్థితి గల శక్తియే సత్య వస్తు వని ఉపనిషత్తులు చెప్పిన భావమునే గీ యు నుద్ధరించినది

అద్వైతతత్త్వమునే గీత ప్రతిపాదించినది అవినాశమైన సం మాత్రస్వరూపమే పరబ్రహ్మము వేదాంతులు ఏర్పరించిన యా బ్రహ్మ మును తపోనిధులు పొందుదురు జీవాత్మ పొందనగు సుత్కృష్ట పదవి ఈ పదవి క్రొత్తగా నార్జింపబడదు అదివఱకే జీవునిలో నిత్యమై, ప్రకాశించుచున్నది అట్టి పరబ్రహ్మమందే చరాచరజగ త్తంతయు నిమిడియున్నది పరబ్రహ్మమువలననే చరాచరములన్నియు నున్నవి, అది లేనిదే యివియు నుండజాలవు కాని పరబ్రహ్మ దేని కిని గారణము కాదు, ఎమియుం జే యదు, దేనిని సంకల్పించదు ప్రపంచ మును జగత్తును లక్షణములలో వేరుగా నున్నటులు తోచును సంసార మసత్యమని మనము నిరసించి గూఢి ఛాయామాత్రి మనిసను, నది యొక సత్పదార్థమునొక్క ఛాయ సంసార మనిత్యమని, తా త్పరితమైన స్థితికి బోవలయునన్న కాంక్ష కోఁజేయు నాందోళనము వలననే తెలియుచున్నది కాని పరబ్రహ్మమున కట్టి దోషమేదియును లేదు పరిణామప్రపంచము పరబ్రహ్మాధారమైన కారణముచే నది నిత్యా నిత్యలక్షణములు గలదని చెప్పఁబడినది సంసారములో నున్న అపార మైరుద్ధ్యములు, భేదములు, భేదవైరుద్ధ్యములు లేని దివ్యపదవి పైపు మానవ మానసము నాకర్షించుట కొఱకే యున్నవనియు,

మన్నతజ్ఞానసన్నిధిలో నివన్నియు సదృశ్యము లగుననియుఁ జెప్పఁబడెను సర్వభేదసంబంధములు పరబ్రహ్మపై నాధారపడినను నవి వానికి వ్యతిరేకములు గావు ఏలన వీని కన్నిటికి మూలతత్త్వమే పరబ్రహ్మము, సంసారజగత్తు పరబ్రహ్మముపై నెట్లాధారపడినదో మనకుఁ దెలియదు కాని యాధారపడినమాట నిజము ఏలన, నది లేనిదే యిది యుండఁజాలదు ప్రశాంత సుషుప్తి నొందు మన్న వ్యక్తియు, గంభీరఘోషావృతసాగరమును గూడ నున్నవి రెంటికిఁగల సరియైన సంబంధమును మన మెఱుఁగము మన అజ్ఞానమును మాయాశబ్దముచే వెలిబుచ్చుచున్నాము రెండు నొకటే, కాని యవి వేరుగానున్నట్లు తోఁచుచున్నది ఈ వేరుగాఁ దోచుటయే మాయ లోకాతీతమైన సత్యము, మార్పులు లేనిదైనను, మార్పులు దాని వలననే కలుగుచున్నవి తాత్త్వికముగా మన జ్ఞాన మింతటితో సరి "దీనిని ప్రత్యక్షముగా నెవఁడు చూడఁగలఁడు ఈ సృష్టిహేతువైన యా సత్యము నెవఁడు వాకొనఁగలఁడు? బహుళమైన యీ సృష్టి యేల యున్నదో యెవఁడు నిర్ణయింపఁగలఁడు?"౧

దీనినే జీవాత్మ సమస్యగాఁ జూచినప్పుడు, విషయీ విషయ సమస్య యగును నిత్యసాక్షిరూపమైన పరమాత్మకును నిత్యప్రవాహ రూపమైన లోకమునకు నెట్టి సంబంధమున్నదో మనకుఁ దెలియదు ఈ సమస్యాపరిష్కారమునకు శంకరుఁ డధ్యాస కారణమును జెప్పినాఁడు విషయీవిషయములకు సంయోగము వర్తింప దేలన, విషయియందు భాగములు లేవు, సమవాయసంబంధమును వర్తింప దేలనఁ గారణకార్య సంబంధ మీ రెంటికిని లేదు అందుచే శంకరుఁ డిట్లు నిర్ణయించినాఁడు, "రజ్జు సర్పభ్రాంతివలెను, ముత్తెపుచిప్పను జూచి వెండియను భ్రాంతి యునువలెనే, వివేకము లోపించుటచేత, నొక దాని లక్షణము లొకదాని కున్నవను నధ్యాస మనకుఁ గలుగుచున్నది ఆత్మానాత్మలు కలిసి యున్నవను మిథ్యాజ్ఞానము సక్రమజ్ఞానప్రాప్తిచే నశించి, దానితోఁ బాటు పరబ్రహ్మ మొక్కటే దర్శింపఁబడును"౨ ఈ సిద్ధాంతము

౧ తైత్తిరీయ బ్రాహ్మణము ౧౫ ౮ ౯

౨ శంకర గీతాభాష్య ౫ ౧౩ ౨౬

గీతలో నిర్వచింపఁబడలేదు కాని యందు గర్భితమై యున్నదని వాదించువారు గలరు

ఉపనిషత్తులందలి తత్త్వజ్ఞానమును గీత యేకేశ్వరమతముగాఁ గల్పించి, భక్తిశ్రద్ధాప్రార్థనముల కవకాశమును గల్పించెను మనకు నిర్గుణ బ్రహ్మజ్ఞానము లేనంతకాలము, మనము పరిణామజగత్తుతోఁ బనిచేయుచున్నంతకాలము, పురుషోత్తముఁ డొకఁడు జగత్కారణుఁడని విశ్వసింపక గత్యంతరము లేదు పరమాత్మయొక్క నిర్గుణనిరాకార రూప మొక్కటే మానవుఁ డూహించి యూరకుండనక్కరలేదు ఉపనిష త్సిద్ధాంతమును మానవకోటి నిత్యజీవితములో ననుష్ఠానయోగ్యమగు నట్లుగాఁ జేయ నుద్యమించిన గీత యొక పరమపురుషుని వ్యాపారముచే లోకము నడచుచున్నదని నిర్ణయించెను మానవవ్యక్తిత్వమున కంతటికిఁ బూర్ణతృప్తి నిచ్చు దైవమును గల్పించి, యిట్టి దైవలక్షణము కేవల నిర్గుణాత్మయును గాదు కేవల జగత్తును గాదనియు, రెంటికి నతీతమైనదనియు నిరూపించెను సర్వప్రాణి లోకము నావరించియున్న పరమాత్మయే జగత్కారణము మూలమునై యున్నది తత్త్వలక్షణములతో ధర్మలక్షణములు కూర్పఁబడెను [౧] విభాగము అనగా సంబంధ మేమియు లేక వేరైనవను నర్థమునకు గీత గురి కాకుండ, విజ్ఞానమునకొఱకుఁ జేయఁబడిన విభాగముల నన్నిటిని సమన్వయ మొనర్చును భేదములను గల్పించి, సమన్వయించు లక్షణము లేనిదే విజ్ఞానముండఁజాలదు మనము నిర్గుణపరబ్రహ్మము గూర్చి యాలోచించిన క్షణమందే, అనుభవజ్ఞానమును బుద్ధి జ్ఞానముగా మార్చి వేయుచున్నాము, అనగా మన బుద్ధి జ్ఞానమున కందనిది కావున నిర్గుణ బ్రహ్మము పోయి, శూన్యము లభించినది నిర్గుణబ్రహ్మము సర్వత్ర యున్నదే కావున, నిర్గుణపరమాత్మయు శూన్యమును మనకు మిగిలినవి ఈ యాత్మానాత్మైకత్వము, మన బుద్ధిజ్ఞానమెంత సత్యమో అంతే సత్యము నిర్గుణపరమాత్మయైన పరబ్రహ్మము విశ్వమును సృజించి కాపాడు పరమేశ్వరుఁ డెట్లయ్యెనో గీత మనకు వివరించియుండలేదు ఈ సమస్యకు మన బుద్ధిపరిష్కారమును నిర్మింపఁజాలదు మన మను

౧ భ గీ ౭ అ, ౧౩

భవన్తులికిఁ బోయినపుడు, యుద్ధికల్పితసమస్యాకరిస్యము అన్నియు
సదృశ్యము లగును నిర్గుణపరబ్రహ్మము సగుణమూర్తియైన విషయము
రహస్యము లేక మూడు జగత్తు పరబ్రహ్మమంత సత్యము గాదనియు
మాయాశక్తివలన యర్థము

పరబ్రహ్మ జగత్సంబంధమును మనము తర్కశక్తిచే నర్థముచేసి
కొన యత్నించితిమేని, బ్రహ్మమున కొక శక్తి యున్నదని మనము
చెప్పుకొందుము నిర్గుణనిష్క్రియాత్మకమును, ఏ దృశ్య సంబంధము
లేనిదియు నగు బ్రహ్మము, తర్కముచే, ప్రకృతి సంబంధమునుండి,
శక్తివంతుఁడై సృష్టియుఁ, గ్రియాత్మకుఁడై సద్ధియు సగుణమూర్తిగాఁ
గల్పింపఁబడినది, జలముపైఁ దనోనుగుప్తుడైన నారాయణుఁడు
మనకు గిలఁడు శాశ్వతమైన 'నేను' మిథ్యారూపమైన "నేమకు" దమ
దాని నెదుర్కొని యాతఁడు తపించుచుండెను అనాది యనంగాఁ
బ్రకృతి, ఇదియె మిథ్యాహేతువు ఇదియే మానవసృష్టినుండి సత్య
మును మఱుఁగుపఱచును బ్రపంచమునకుఁ బురుషోత్తమునితో నభినా
భావ సంబంధ మున్నది పురుషోత్తముఁడు మొదలిడి, సర్వవస్తువుల
కాత్మానాత్మసంబంధ మున్నది మన మనాత్మతత్త్వము నాకడాగిని పర
బ్రహ్మముతోఁ బ్రవేశింపఁజేసి, అందు గర్భితమైయున్న రూపమును
బ్రకృతిపరిణామరూపమున బహిర్గతమగు నట్లూహించుచున్నాము పురు
షోత్తముని హృదయ మందొక ప్రవృత్తికాంక్ష నుదయింపఁజేసి,
త్రికాలముల రూపము లాతనియందుఁగలవని తలఁచి యాతఁడే యీశ్వ
రుఁడని భావించుచున్నాము విశ్వరూపము నొక్క దృశ్యముగా నర్జు
నునకుఁ గృష్ణుఁడు చూపినాఁడు ఆ యీశ్వరుని శాశ్వతదివ్యతేజో
రాశియం దర్జునుఁడు బ్రహ్మాండగోళములు, అనంతవస్తురూపములు
దర్శించెను అభ్యుదయమునకు వైరుద్ధ్యమే ముఖ్యాధారము దేవుని
యందుఁగూడ నతని ప్రాదీన మందున్నను, మాయాశక్తియున్నది
పరమేశ్వరుఁడు తన ప్రకృతినుండి జీవులను సృజించును జీవులు తమ
స్వభావముల ననుసరించి, తమ కుచితదశల నందుచుండును ఇదం
తయుఁ బరమేశ్వరుఁడు తన స్వీయశక్తిచే ననిత్యప్రపంచమునఁ

బనిచేయుచున్నను, దేనితో సంబంధము లేని యింకొక ప్రకృతి యాతని కున్నది అతఁడు నిర్గుణపరబ్రహ్మమును సర్వాంతర్యామియైన సంకల్పమును గూడనై యున్నాఁడు అతఁ డనిమిత్తకారణుఁడు అచలుఁడై సర్వమును జనింపఁజేయువాఁడు

'అతడు సర్వవస్తువులకు లోపల, వెలుపల నున్నాఁడు అచలుఁడు కాని చలింపఁజేయువాఁడు అతఁ డతి సూక్ష్మబుద్ధికి సర్వత్ర యెల్లప్పుడు గోచరించును అందరకు నతిసమీపమున నుండియు నతిదూరస్థుఁడు అతఁ డద్వితీయుఁడై నను, సర్వస్థుఁడు అన్ని వెలుఁగులకు నాతఁడే వెలుఁగు నిచ్చువాఁడు అంధకారగర్భమునఁ నున్నవాఁడు శాశ్వత స్వయంప్రకాశస్వరూపి "౧ లోకమునఁ జేతనాచేతన రూపములు వలెనే భగవానుఁడు పరాపరరూపములు గలవాఁడు అతనిలోని అపర ప్రకృతి, సర్వజగత్పరిణామ భేదములకుఁ గారణము అతని పర ప్రకృతి చేతనాత్మక జీవకోటికిఁ గారణము రెండు ప్రకృతులు నొకే బ్రహ్మరూపములు మధ్వాచార్యుఁ డీ యర్థము నిచ్చు నొక శ్లోకము నుదాహరించినాఁడు దేవునికి జడాజడప్రకృతులు రెండు గలవు జడప్రకృతి, అవ్యక్తప్రకృతి జడప్రకృతి యనగా జడప్రకృతిని పోషించు శ్రీశక్తి, శ్రీదేవి నారాయణుని రాణి, హరి, యీ రెండు ప్రకృతులచే లోకమును గల్పించును "౨ అవ్యక్తజడపదార్థమునుండి, భిన్న రూపములతోఁగూడిన లోక ముద్భవించిన దని సాంఖ్యతత్త్వనిర్ణయము మును గీతయు నంగీకరించును, పురుషుని సాన్నిధ్యముచే నిట్టి సృష్టివ్యాపారము నడచుచున్నదని సాంఖ్యతత్త్వము చెప్పఁగాఁ బురుషప్రకృతుల సమ్మేళనముచేతనే యట్టి సృష్టి జరుగుచున్న దనియుఁ దృష్టులలోఁ జేతనత్వము, జడములలో నచేతనత్వము నధికముగా గోచరించుచున్నదనియు గీత చెప్పుచున్నది రెండు నొకే పరమేశ్వరుని దివ్యరూపములు జగన్నిర్మాణ మూలశక్తులు ౩

౧ శ్రీ ౧౩ ౧౭ సర్ ఎడ్విన్ ఆర్నాల్డు అనువాదము

౨ ఈ శ్లోకముపై వ్యాఖ్యానము

౩ రామానుజుఁ డిట్లు చెప్పెనాఁడు జడప్రకృతికిని నందుబంధించబడిన చేతన బీజములకును గల్గి సంయుక్తముచే దే లు మొదలు జడపదార్థములవరకు గల వస్తుజాల ములు సృజింపఁబడి " (రామానుజగీతాభాష్యము ౧౩)

అందుచేతనే పరమేశ్వరుఁడు సర్వజగదాధారమును, సర్వజీవాంతరంగ జ్యోతియు నని చెప్పఁబడెను పరమేశ్వరునికిఁ గల యీ రెండు ప్రకృతులలో నొకటి మొదట జడపదార్థమై, దానినుండి యీ వెనుక జీవరూప ముద్భవించి, జగత్పరిణామములో రెండు నన్యోన్యమై రుధ్యము గలిగి యెట్లు ప్రవర్తించుట సాధ్యమైనదో వివరము లేమియు గీత మనకుఁ జెప్పియుండలేదు ౧

మానవు నంతరంగమందును, ప్రకృతియందును నివసించియు రెంటికి నతీతమై భగవానుఁడు వర్తించును అఖండమైన బ్రహ్మాండ మనంతాకాశము నాక్రమించి భగవానుని యందు విశ్రమించియున్నది కాని భగవానుఁ డందు లేఁడు దేవుని బాహ్యరూపము మారవచ్చును గాని, యాతనిలో నొక మూల సత్తా, సర్వపరివర్తనముల కాధారమై మార్పు లేనిదై యున్నది నానాత్వముతోఁగూడిన జగత్తాతని యేకత్వ మున కే లోపమును గలిగింపఁజాలదు ౨

"వాయువు సర్వగతమై, ఆకాశము నాధారముగాఁ జేసికొని యున్నట్లే, సర్వరూపములు నాయందున్నవి ' చలించు వాయువులు లేకున్నను, నాకాశ మున్నట్లే, సృష్టిపరిణామ పరివర్తనము లంటక, భగవానుఁడు నిత్యశుద్ధుఁడై యుండును భగవంతునిచేఁ బ్రకటింపఁబడిన సృష్టి యాతని స్వయం సంపూర్ణతకు లోపమును గలిగింపదు కాని యాతని సృష్టి ద్వారమునఁగాక, భగవంతుని స్వరూపమును మన మెఱుఁగఁజాలము జీవపరిణామ జ్ఞానాభ్యుదయ సంకలితమైన జగత్తును భగవానునుండి తీసివేసినచో మిగులు దేవుని

కాని జీవులీశ్వరునుండి వేరగు స్వతంత్రస్థితి గలవని రామానుజుఁడు వాదించి నాఁడు కాని గీత లవ్యక్తబ్రహ్మయి యిదముగా నవరిచ్ఛిన్నమనియు వ్యక్త మువలె గోచరించు నని స్పష్టముగాఁ బల్కినది (విలక్షణము ౧-౧౮)

౧ పురుషోత్తమునిగూర్చిన భావమును బెర్గ్సన్ చెప్పిన నవ్య స్ఫుర్తిభావములతోఁ బోల్చుటకు వీలులేదు పురుషప్రకృతులను గూర్చిన గీతాభాగమును బెర్గ్సన్ చెప్పిన చేతన జడపదార్థములతోడను బోల్చుటకు సాధ్యముకాదు

౨ మహాభారత శాంతిపర్వము ౩౫౨-౩౫౪

స్వస్వరూపము మన జ్ఞానమునం కతీతమైనది కావచ్చును మన మీ జగత్ప్రదర్శని మందు సుగ్నులమై యున్నచో, సునము సత్యమును జూడలేక పోవచ్చును దృశ్యములతో సంబంధము లేని భగవాను డెట్లుండునో, తాను గారణమైన సర్వవస్తుపరిణామముల మధ్యమందుం దన స్వస్వరూపమున మార్పు లేకుండ నెట్లు నిలుచునో, మనము తెలిసి కొనవలసియున్నది వస్తుసంబంధము లున్నంతమాత్రమున, ద్రష్ట యొక్క యేకత్వము చెడునని మనము తలంప నవసరము లేదు పర మాత్మ ప్రదర్శించు జగద్రూపమే పరమాత్మ యని భ్రమించినచో గీతోపదేశము జగద్బ్రహ్మవాద మగును గీతాకారుం డట్టి భావములను స్పష్టముగా నిరసించినాడు బ్రహ్మాండ మంతయు నాతని యేకాంశ ముచేం బోషింపఁబడుచున్నది ౧ దశమాధ్యాయమునం దనవిభూ తిలో శాక యంశమునే ప్రదర్శించినానా నని కృష్ణుఁడు వచించినాఁడు నిర్గుణబ్రహ్మముయొక్క అవినాశిత్వము, సగుణమూర్తియగు నీశ్వరుని క్రియాశక్తియుం గలఁ పురుషోత్తముం డైనాఁడు

సుతానుస్థానదృష్టి ననుసరించి, విషయావిషయ సంబంధములకు సంబంధము లేని నిర్గుణబ్రహ్మముకంటె, సాకార సగుణమూర్తియైన పురుషోత్తముం డధికుఁడు అతఁడు పక్షపాతములు లేని ధర్మమూర్తి అర్థం‌రయ్యుఁడు అతఁడు కొందరను గొన్ని సమయములలో దండించి నంతమాత్రమున నాతఁడు నిర్దయుఁడని మన మూహింప రాదు శ్రీధరుం డొక శ్లోకము నుదాహరించినాఁడు "తన బిడ్డ నాదరించినను, మందలించినను, తల్లినిర్దయురాలు కానట్లే, మంచి చెడ్డలు నిర్ణయించు నీశ్వరుఁడు నిర్దయుఁడుగాఁడు" — మతానుస్థానాఖ్యానముల నిమిత్తము నిర్గుణ నిరాకార బ్రహ్మము సగుణ సాకార పురుషోత్తముం డుగా స్వీకరింపఁబడెను దుర్బలుఁడైన మానవుఁడు పురుషోత్తము భావము, నెఱుంగక స్వీకరించి ఆత్మవంచన చేసికొనలేదు హేతుజ్ఞాన దీపమును సత్యము నిర్గుణాత్మకముగా గోచరించినను, సగుణవజ్ఞాన జ్యోతిలో సగుణనిర్గుణోభయాత్మకుఁడైన యీశ్వరుఁడు ప్రకాశించును

వీని సామరస్యవిధాన ముపనిషత్తులందుఁగలదు ఈశోపనిషత్తు ననుస రించి, సత్పదార్థము చల స్థిరస్వభావములు రెండును గలది ఒకటి విడిచి రెండవదానిని వేరుగాఁ దెలియ యత్నించుట అజ్ఞానతిమిర మందుఁ బ్రవేశించుటే అవినాశమైన పరమాత్మను, ననిత్యమైన జగ మును సమన్వయింప గీత యత్నించినది సర్వశక్తియుక్తుఁడైన అధ్యాత్మమూర్తియే పురుషోత్తముఁడు అతఁడే నిత్యనిష్క్రియుఁ డైనప్పుడు నిర్గుణబ్రహ్మము శంకరానందుఁ డుదాహరించిన శ్లోక మిట్లు వచించును వ్యక్తావ్యక్తరూపములు రెండు వాసుదేవునికిఁ గలవు అవ్యక్తము పరబ్రహ్మము చరాచరాత్మక ప్రపంచ మంతయు నాతని వ్యక్త రూపము ”౧ ఒకే పరబ్రహ్మమునకు వ్యక్తావ్యక్తములగు రెండు లక్షణము లున్నవి, ప్రకృతిలక్షణమును జెప్పునప్పుడు వ్యక్తమునకుఁ బ్రాముఖ్యము నిచ్చి జీవ మందొక యంశమని చెప్పఁబడును ”౨ ఈ యభిప్రాయమునే కృష్ణుఁడిట్లు చెప్పెను “ఎచ్చటెచ్చట విభూతి, సత్త్వము, సంపద, ఊర్జితము నుండునో అవి యన్నియు నా తేజోంశసంభవములని యెఱుఁగుఁడు ”౩ మన మాతని భక్తులము కావలయునని, కృష్ణుఁ డుద్బోధించు నప్పుడును, విశ్వరూపమును బ్రదర్శించునపుడును, నేను కర్తృత్వపదము నుచ్చరించినపుడును, నివియన్నియు నిర్గుణబ్రహ్మము యొక్క వ్యక్తస్వరూపమునకుఁ జెందినవి ఇట్టి వ్యక్తబ్రహ్మమే, సృష్టివ్యాపారహేతువై, కాల చక్రమునందును, బరిణామప్రవాహతరంగములందును వ్యవహరించును దీని కతీతమైనది నిర్గుణ నిష్క్రియాత్మక పరబ్రహ్మరూపము దీనిపై నింకేదియును లేదు రెండును గలసి పురుషోత్తముఁ డయ్యెను సగుణ మూర్తియైన యీశ్వరుఁడే పరమతత్త్వ సత్యమని తలఁచినచో మనకు దోషము పట్టును “ఏది అనాద్యంతమో, ఏది యున్నదని, లేదని చెప్పఁజాలమో దేని నెఱిఁగి, మనము మోక్షము నార్జింతుమో అట్టి స్వచ్ఛమైన బ్రహ్మమే నేను చెప్పఁబోవు జ్ఞానవిషయము” ౪ వ్యక్తి స్వరూపమంతయు నీశ్వరుఁడు తన యోగమాయచే స్వయముగాఁ

---

౧ భ గీ ౪ ౮ పైభాష్యము ౨ భ గీ ౪ ౧౧ పైభాష్యము

౩ ౧౦, ౪౧ ౨, ౯ ౩౪ ౧౪ ౨ ౧౭, ౬

౪ రామానుజగీతాభాష్య ౫ ౧౩ ౧

బ్రిదర్శించెనని గీతాకారుఁడు పెక్కుమారులు వచించియున్నాఁడు ౧ వివేకహీనులు, నాయొక్క తరుగులేని అతీతస్వభావము నెఱుఁగక, నా స్వస్వరూపమును దర్శింపఁజాలనివారై, నేను బూర్ణదర్శనమిచ్చితి నని తలంతురు" ౨ సరియైన తాత్త్వికదృష్టిలో నిర్గుణబ్రహ్మము పురుషోత్తమ కృతిఁదాల్చుట సత్యమునకుఁ గొంత కొఱతయే యగును అందుచే నీశ్వరుఁడే నిర్గుణబ్రహ్మముకంటె నుత్కృష్టుఁడని గీతా తాత్పర్యముగా వాదించుట తప్పు మతాభ్యాసావసరములకొఱకు, సగుణమూర్తియైన పరమేశ్వరుఁడు పరిపూర్ణ దైవమని గీత బోధించిన విషయము వేఱు

మనము గీత చెప్పిన సృష్టిస్వభావమును గూర్చి ప్రసంగించుటకు ముందుఁ బురుషోత్తమునికిఁ గృష్ణునికిఁ గల సంబంధమును గూర్చి చర్చింపము ఇం దవతార సమస్య యిమిడియున్నది

పురుషోత్తముఁడే కృష్ణుఁడై జన్మించెనా, లేక కృష్ణుఁడు పురుషోత్తమ సంతావతారమా యను విషయములో భేదాభిప్రాయము లున్నవి అవతార సిద్ధాంతము గీతలో నున్నది "నే నజుఁడను, అవ్యయాత్ముఁడను, సర్వజీవాధిపతిని నైనను, నా ప్రకృతి నధిష్ఠించి, నా మాయాశక్తివలన నేనే జన్మించుచున్నాను" ౩ అవతారములు సామాన్యముగా భగవానుని పరిమితస్వరూపములు కాని యొక్క కృష్ణుఁడు మాత్రము పూర్ణావతారమని భాగవతము చెప్పుచున్నది "కృష్ణ స్తు భగవాన్ స్వయమ్" కృష్ణుని స్వరూపమే యాతని సర్వతోముఖపరిపూర్ణతను సూచించును అతఁడు శిరస్సున ధరించిన నెమలి ఎంచములోని రంగులు మానవుని నేత్రములకు మిఱుమిట్లు గొల్పును ఆతని శరీరవర్ణము నీలాకాశవర్ణము, అతఁడు ధరించిన పుష్పమాల, గ్రహనక్షత్రజాల కాంతిపుంజముల సూచించును, అతఁడు గాన మాలపించు మురళి యాతని దివ్యసందేశము నిచ్చును, అతఁడు ధరించిన పీతాంబరము, విశ్వాకాశతేజోరూపము, ఆతని యురమందలి

మచ్చ, తన భక్తులు తనకుఁ జూపు భక్తిచిహ్నము, భక్తులయెడఁ దనకు గల యాదరభావమును సూచించును, అతఁడు భక్తుల హృదయముల నివసించును ఆతని కృప అపారమైన దగుటచే నొక పాదముపై నింకొక పాదమును మోపి, తన పూర్ణకటాక్షమును బ్రసాదించు సూచనగా నిలఁబడినాఁడు శంకరుఁడు, ఆనందగిరియుఁ గృష్ణుఁడు పరమేశ్వరు నంశావతార మనియే చెప్పిరి [౧] గీతాకారు నభిప్రాయములో గృష్ణుఁడు సాక్షాత్పురుషోత్తముఁడనియే "నేను మనుజదేహము ధరించినందున, సర్వజీవాధిపతినైన నన్నెఱుఁగక, మూర్ఖులు న న్నల్పునిగాఁ దలఁచుచున్నారు [౨]

అవతార సిద్ధాంతము మానవజాతికొక నూత్నతత్త్వ సందేశము నిచ్చుచున్నది అవతారములలో భగవానుఁడు యోధాగ్రణియై పాపకాలుష్య మృత్యునాశనములతోఁ బోరుచున్నాఁడు "ఎప్పుడెపుడు ధర్మగ్లానియు, నధర్మవృద్ధియు నగునో, నే నప్పుడు నన్ను నేనే సృజించుకొనుచుందును దుష్టశిక్షణము కొఱకు, శిష్టసంరక్షణమునకు, ధర్మసంస్థాపనము నిమిత్తము ప్రతియుగమందు నేను జన్మించుచుందును"[౩] ఈ వాక్యములు ప్రపంచమందు దైవశాసన మెట్లు ప్రవర్తించునో రసస్ఫూర్తితో వర్ణించుచున్నవి దేవుఁడు మానవుని రక్షకుఁడుగాఁ జెప్పఁబడినప్పుడు మానవలోకములో నధర్మశక్తులు విజృంభించి, మానవాభ్యుదయమున కాటంకము కల్గించినపుడు, తానవతరించి ధర్మమును రక్షింపవలెను హిందువుల పురాణముల ననుసరించి, తామసికశక్తులు లోకములోఁ బెచ్చు పెరిగినపు డొక రావణుఁడో, కంసుఁడో ప్రజలను బీడించినపుడు, భూదేవితోఁ గలిసి బ్రహ్మేంద్రాదులందరు వైకుంఠమునకుఁ బోయి, మొఱపెట్టుకొందురు పరమేశ్వరునకు లోకసంరక్షణము నిత్యకర్తవ్యమే యైనను, గొన్నిసమయములలో నాతఁ డెక్కువ తొందరగా రక్షింపవలసిన యవసరమేర్పడు

---

౧ అంశేన సంబభూవ ౹ శంకరుఁడు దీనిపై వ్యాఖ్యానించుచు నానందగిరి స్వేచ్ఛానిర్మితేన మాయామయేన స్వరూపేణ యని వ్రాసెను

౨ ౯ ౧౧ ౩ ౪౮ చూడు తేజ్జసుత్తము మహార్ణవ ౧౮౧౩ ౪౮

చుండును లోకమున నధర్మ మధికముగాఁ బ్రబలి హద్దులుమీరినపుడు, సహజమైన దేవునిశక్తి ప్రదర్శనము చాలక, ప్రత్యేకశక్తి నాతఁడు ప్రకటింపఁదలచినప్పుడు దేవుఁడప్పుడు మానవునిలోఁ బ్రవేశించుటే యవతారము, మానవుఁడు దేవుఁడగుట కాదు ప్రతిమానవుఁడట్టి దైవావతారమే యైనను, నిచటి దైవశక్తి యాచ్ఛాదితమై యున్నది ఆత్మజ్ఞానపూర్ణుఁడైన యీశ్వరావతారమునకును, నజ్ఞానావృతుఁడైన మానవాంతర్గతదైవమునకును భేదమున్నది మానవుఁడైనను మాయాతీతుఁడై, తన యజ్ఞానమును నిర్మూలించుచో, నతఁడు నవతారసముఁడగును సృష్టికర్తయైన పురుషోత్తముఁడు తాను సృజించిన జీవులకు వేరుగా లేఁడు, లోకమున నాతని కర్తవ్యములను నెఱవేర్చుచునే యున్నాఁడు తనలోనున్న దైవత్వము నావిష్కరించుకొన్నచో మానవుఁడు పూర్ణజ్ఞానియగు దేవుఁడే యగును అందుచే దేవుఁడు మానవుఁడుగాఁ బరిచ్ఛిన్నుఁడగుచున్నాఁ డని చెప్పినను, మానవుఁడు తన స్వస్వరూపమైన దైవత్వమున కవరోహణముచేయుచున్నాఁ డని చెప్పినను భేదముండదు కాని, సామాన్యముగా నవతారమనఁగా, భగవానుఁ డొక మహోద్దేశమును నిర్వర్తింప భూమిపై జన్మించి తన సంకుచితరూపమందైనను, బూర్ణజ్ఞానమును గలిగి యుండెననియే భావింపఁబడెను

తాత్త్వికబుద్ధి అవతారములను, లేక పరిపూర్ణతారూపములను, లోకపరిణామాభ్యుదయ శిఖరములుగా నన్వయించును మహాత్ములైన వారా యా యుగధర్మప్రతినిధులై, విలక్షణమైన దైవశక్తిని తమ జీవితములలోఁ బ్రతిబింబించిరి పూర్ణనిగ్రహసమర్థులై, తమయందణఁగియున్న దైవాంశము నావిష్కరించి, ప్రదర్శించిన మహాత్ముల జీవితములే, సాధకులైనవారి కెక్కువ ప్రోత్సాహజనకములై యుండును వారిని స్మరించి మానవులు దైవ్యముగొని వారివలె మున్నత పరిణతినొంద యత్నింతురు జిజ్ఞాసువులైన మానవు లట్టి మహాత్ముల యడుగుజాడల నడచి, దైవసాన్నిధ్యము నొంద యత్నింతురు మానవమాత్రుఁడైన యొకఁడు క్రీస్తుగా బుద్ధుఁడుగాఁ బెంపొందినట్లే, ప్రతి మానవుడు పెంపొందవచ్చును భూమిపై నున జన్మమును

పవిత్రి మొనర్చుకొని నిరంతరకృషి కాని లేక, మనలో దైవమును మూర్తీభవింపజేసికొను యత్నముకాని వివిధదశాపరిణామములతోఁ గూడియున్నది విష్ణుమూర్తి దశావతారములు దశ పరిణామావస్థలను దెల్పును అమానుషావస్థలో, నవగాఁ బహుజన్మమునకుఁ బ్రతినిధులుగా మత్స్య, కూర్మ, వరాహములు చెప్పఁబడినవి నృసింహావతారము, పశు మానవ దశా సంధిని దెల్పును వామనావతారమున మానవత్వ వికాసము పూర్తిగా చెందలేదు మానవత్వములో మొదటి ఘట్టమునకు ప్రతినిధి అనాగరికకౌద్ధత్యము క్రోధావేశమును బ్రదర్శించిన పరశు రాముఁడు, లోకమునంతను నిర్మూలన మొనర్చెను తరువాత నాత్మ జ్ఞానపూర్ణుఁడై, కుటుంబమును, జీవితమును, బంధుప్రేమను త్యాగ మొనర్చిన రామావతారము, నావెనుక, జీవితరణరంగమునఁ బ్రవే శింపుమని యుద్ఘోషించిన కృష్ణావతారమును, ననంతరము, సర్వజీవ రాశియెడ నపారమైన యనుకంపగలిగి మానవజాత్యుద్ధరణకై తన జీవితమును సమర్పించిన బుద్ధభగవానుఁడు, నుదయించిరి దశమ మైన కల్క్యవతార మింకను రావలసియున్నది, ఇతఁడు కృపాణ హస్తుఁడై, ధర్మద్వేషులను, దోషములను నాశ మొనర్చును మాఁవా భ్యుదయమునందు, విషమపరిస్థితు లేర్పడిన ఘట్టముల కీ యుపాతారి ములు సంబంధించియున్నవి

౬-పరిణామప్రపంచము

గీత మాయాసిద్ధాంతమున కెట్టి స్థాన మిచ్చినదో తెలిసికొనుటకు, ఎందు మాయాశబ్ద మే యర్థములలో నువయోగింపఁబడినదో, గీతా తత్త్వమునకు వానికి నెట్టి సంబంధ మున్నదో మనము పరిశీలింప వలసి యున్నది

౧ జగద్వ్యవహారములతోఁ బరబ్రహ్మమునకు సంబంధము లేనిచో నివన్నియు నెచటనుండి యుదయించిన వను విషయము నిర్వచనము నకు సాధ్యము కాని రహస్య మగును ఈ యర్థములో గీతాకారుఁడు మాయాశబ్దము నువయోగించి యుండలేదు, ఈ భావ మాతని యుక్తి

ప్రాయములో గర్భితమై యున్నదేమో మొదలు లేనట్టియు, నిజము కానట్టియు నవిద్య జగన్మిథ్యాత్వహేతు వను భావము గీతా గ్రంథ కర్తకు మనస్సులో లేదు

౨ సగుణసాకారమూర్తియైన యీశ్వరునియందే పరా, అపరా ప్రకృతులు రెండు నిమిడియున్నవి ౧ అసద్రూపమును ప్రదర్శించున దాతని మాయాశక్తి, లేక ఆత్మవిభూతి ఈ యర్థములో నీశ్వరుఁడును మాయయుఁ బరస్పరాధారభూతములై, రెండును మొదలు లేనివై యున్నవి ౨ ఈశ్వరుని యీ శక్తియే మాయ యని గీతార్థము ౩

౩ ఈశ్వరుఁడు తనకుఁ గల ప్రకృతి పురుషశక్తుల రెంటిచేతను లోకమును సృజించియున్నాఁడు కావున నవి దేవునిమాయా స్వరూపములని చెప్పఁబడెను ఆ క్రమముగా మాయయనగా జడప్రకృతియని యర్థము సంభవించినది భగవానుఁడు పురుషుఁడను బీజమును ప్రకృతి గర్భమందుంచి, దానివలన లోకము నావిర్భవింపఁజేసినాఁడు

౪ వ్యక్తప్రపంచము, మానవులదృష్టినుండి సత్యమును మఱుగుపఱచును గావున, నది మాయాలక్షణము గలదని చెప్పఁబడెను ౪ ప్రపంచము మిథ్యకాదు అది దేవునితో సంబంధము లేని యచేతనరూప మని మనము భావించినచో నందుఁ గల దైవత్వమును మనము గోల్పోవుదుము అందుచే నది భ్రాంతిజనక మగును దైవ మాయయే అవిద్యామాయ యగును అజ్ఞానదశలోనుండి, సత్యదర్శనము లేనికారణమున నది మనకే యట్లగపడును దీనినంతయు నెఱిఁగి, తన స్వాధీనములో నుంచుకొనును గాన నిది దేవునికి "విద్యామాయ" యే యగును మానవునకు మాయ దుర్భర దుస్థితి హేతువు, ఏలన

---

౧ ౯ ౧౯

౨ చూ॥ శాండిల్యసూత్రములు ౨౮ ౧౩ ౧౪

౩ ౧౮ ౬ ౪ ౬ ౪ ౪ ౧౬ ౫ ౧౪ ౨౫

నది పూర్ణసత్యమును జూచుటకు శక్తిలేని యల్పజ్ఞానమునే మానవుని కిచ్చును భగవానుఁ డప్రమేయమగు మాయాకోశముచేఁ గప్పఁబడి నాఁడు ౧

౬. ఈశ్వరుఁడు కర్త, జగత్తు కార్యము, కార్యమునకంటెఁ గర్త లేక కారణమెల్లప్పుడు నధికమైనదే, అందుచే, జగము దేవునికంటెఁ దక్కువ సత్యమైనది ప్రపంచముయొక్క యిట్టి అసత్యస్వరూపము, ఆత్మవిరుద్ధ స్వభావముగల ప్రపంచపరిణామ లక్షణమునే సూచించుచున్నది వ్యవహారప్రపంచమునఁ జేతన జడపదార్థముల కన్యోన్య విరోధ మున్నది పరమసత్యము వీని కతీతమైనది ౨

కాని, లోకమందలి పరిణామము లన్నియు సత్యము లని గీత సూచించియుండలేదు ౩ శంకరాద్వైతముకూడ లోకపరిణామములు నిజముగా జరుగుచున్న వనియే చెప్పెను, బ్రహ్మము నుండి మొట్ట మొదట జగదుత్పత్తియే వివర్తమని యాతఁడు వాదించెను ప్రపంచము పురుషోత్తమునుండి నిజముగా జనించినది కాని పరమార్థదృష్టిలో నది నిజము కాదు ఏలన, నది స్వవిరుద్ధప్రదర్శనము "ప్రపంచము మిథ్య, దాని కొక స్థిరమైన యాధార మేదియును లేదు, దాని కొక నాథుఁడు లేఁడు, శుక్లశోణితసాంగత్యము చేతనే లోక ముదయించిన" దను ౪ భావమును గీత నిరసించును ఈశ్వరాధిష్ఠితమై లోకము నిజముగా నభివృద్ధి నొందుచున్నది మనము జీవించి యున్నంతకాలము మాత్రమే లోకము నిజమని గీత చెప్పియుండలేదు దేవుని భుజము లపై గోచరించు, స్వప్నతుల్యమైన అసత్యరూపమే లోకమనియు గీత వచించియుండలేదు పరిణామజగత్తులోనుండియు, నిత్యమైన అమృతత్త్వమును బొందవచ్చునని గీతోపదేశము దీనికి లోకమందుండియు నిస్సంగుఁడై పనిచేసిన పురుషోత్తముఁడే మన కుత్తమమైన యుదా

అవిద్యాహేతువు కాని మాయ సాత్త్విక మాయ యనఁబడును లది శుద్ధ [illegible] మైనవు డవిద్య నుదయింపఁజేయును సాత్త్విక మాయలోఁ బ్రతిఫలించిన వాఁ డీశ్వరుఁడు తామసిక మాయలోఁ బ్రతిఫలించువాఁడు జీవుఁడు ఇది అర్వాచీన వేదాంతము చూడు పంచదశి ౧౼౧౫ ౧౭ ఈ భావము గీతలో లేదు

౨ ౨ ౬౮ ౭ ౨ ౩ ౩ ౨౦ ౪ ౬ ౩ ౧౪ ౯౪ ౨౩

౮ ౧ ౪

హరణము మనము మాయాతీతుల మైనంతనే దేశకాలనిమిత్తములు నశించిపోవు, ప్రపంచ మదృశ్యము కాదు, దాని సరియైన యర్థము నీకు గోచరించును

పురుషోత్తముఁ డనగా నెవరి కందుబాటులో లేని అతీతస్థితికాదు పురుషోత్తమ స్థితి, ప్రతిపదార్థమునందును, ప్రతివ్యక్తియందును, గర్భితమైయున్నది సర్వవస్తుజీవస్థితుల కాతఁ డాధారము జడపదార్థ జీవములతోఁగూడిన ప్రపంచము పరమేశ్వరుని స్వభావజము భగవానుఁడు లోకమును శూన్యమునుండి సృష్టింపలేదు, లోక మాతని స్వరూపములోనిదే ప్రళయకాలమందు, సర్వజీవరాశితో నిండిన ప్రపంచ మంతయు సూక్ష్మరూపములో దేవుని గర్భమం దుండును వ్యక్తి స్వరూపములో నీ జీవులన్నియుఁ దాము వేఱనియు, దేవునితో సంబంధము లేదనియు నజ్ఞానవశులై భావించును ౧ది దేవుని రాజయోగము ప్రపంచమూర్ధ్వమూలము, నధశ్శాఖము నని వర్ణింపఁబడినది ౧ ప్రకృతి యనగా జగత్సామాన్యలక్షణము అనంతములైన పరస్పర విరోధ రూపములు, పరస్పరాహారజీవవ్యాపారములు, పరిణామ, భేద, నిర్మాణ నాశప్రవృత్తు లన్నియుఁ బ్రకృతి కర్మలు "భూమి వాయుజలాకాశాగ్నులును, మనోబుద్ధ్యహంకారములును గూడిన నా ప్రకృతి అష్టభాగములు గలది' ఇది దేవుని అపరరూపము లేక ప్రకృతి దీనిని చైతన్యవంత మొనర్చి, పోషించున దాతని పరరూపము లేక పర ప్రకృతి ౨ రామానుజుఁడు వచించినాఁడు "ప్రకృతి లేక జడాత్మకమైనలోకము, భోగద్రవ్యము, దీని కన్యమై, జీవముగలదింకొక వర్గమునకుఁ జెందినది ఇవి భోగద్రవ్యము ననుభవించు జ్ఞానము గల జీవులు " కొన్ని యద్వైతభావములను విడిచిపెట్టి, జీవ, పదార్థములను వాని కధీశ్వరుఁడైన పురుషోత్తమునిఁ దీసికొన్నచో గీత రామానుజ మతమును సమర్థించునదిగానున్నది కారణకార్యములగు రెండు రూపములలోను నున్న చేతనాచేతనవస్తుజాలమంతయు నాదేహము సర్వవస్తువులు, జీవులు హారములోని మణిగణముల వలెనున్నవి వానిలో

౧ ౧౫ ౧

౨ ౬ ౪ రామానుజ గీతాభాష్యము ౭ ౬ ౫

నుండి బంధించు సూత్రమును నేనే యను నీ మణిగణసూత్రోదా
రణము రామానుజుని సిద్ధాంతమును బలపఱచునని యాతఁడు చె
నాఁడు ౧

జీవాత్మ భగవానునిలో నొక యంశ మని చెప్పఁబడెను. "మ
వాంశః"౨ ఇచట 'అంశ" యనగా నజ్ఞానదృష్టిలో గోచరించు "భా
మను నర్థమేకాని సత్య మని యర్థము లేదని వాదించుటలో శంకరు
గీతా గ్రంథకర్త యుద్దేశమునకు వ్యతిరేకమైన యర్థమును గల్పిం
నాఁడు జీవాత్మ పురుషోత్తముని నిజమైనయంశ, బ్రహ్మ మువిశ
మను భావములో శంకరుఁడు చెప్పినది సహేతుకమైనదే, కాని ఉపప
పురుషోత్తముఁడును గల్పితభావమే, ఏలన నాతనియందు సగు
లక్షణము కూడనున్నది మానవుఁడు కర్త పరిశుద్ధాత్మస్వరూపి గాఁ
జీవాత్మ, యనగా దైవాంశస్వరూపము, దేహమనో బుద్ధీంద్రియము
బద్ధమైన కారణమున జీవాత్మ యంశగాఁ జెప్పఁబడినది పరిచ్ఛి
గాలము, చలనము, వ్యాప్తియు నున్నట్లే, పురుషునికి విజ్ఞానమ
వ్యాప్తియున్నది పరమాత్మ ప్రాణమయాన్నమయ విజ్ఞానమయ
కల్పితమగు నుపాధిచేఁ బరిమితుఁడై నాఁడు, "పురుషుఁడు ప్రకృతి
గలిసి, ప్రకృతి సంజాత ద్రవ్యముల ననుభవించును సదసద్
జన్మమున కిదియే కారణమై, గుణసంబంధము కలిగియుండును."౩

౭

జీవాత్మ

జీవులందరు బాహ్యదూపాకృష్టులై, మాయకు వ
యున్నారు ౪ సంసారమందు జన్మమున కవిద్య కారణము సత
నెఱుఁగ నంతకాలము, సంసారచక్రమునందు జననమరణములు వా
చుండుట తప్పదు మనము మాయ నధిగమించి, మన స్వస్వరూ
నెఱిఁగినప్పుడు మన జీవప్రత్యేకత్వము నశించును ఈ అభిప్రా

౧ రామానుజగీతాభాష్యము ౭ ౭ ౨ -
౩ ౧౩ ౨ ౪ ౭ ౧౩ ౨౬ ౨౮

రూపము ధరించినను నది యదృశ్యము గాక తప్పదు జీవుఁడు తాను గాని దేదియో కావలెనని నిత్యము యత్నించుచున్నాఁడు కాని యీ ఉపాధి గత జీవితములోఁ బూర్ణాత్మస్వరూపము వ్యక్తము కాదు పరిణామము తుదముట్టి జీవాత్మ పరమాత్మలో లీనమగువఱకు నీ ప్రయత్నము సాగుచునేయుండును ఈ ప్రకృతి ప్రపంచము తుది లేని పరిణామము గలిగి, అనంతత్వమును బొందు అవకాశమున్నదై, అవిచ్ఛిన్నముగాఁ బెంపొందుచున్న లక్ష్యమును సాధించు ననవరత సాధనముతోఁ గూడినదై యున్నది అనగాఁ బరిణామముపై నాధారపడిన భేదము లన్నియుఁ బ్రకృతితోఁ గల సంబంధము లన్నియు ననిత్యములని స్పష్టమగుచున్నది పురుషోత్తమ భావవిజ్ఞానదశలోఁ బురుషుల నిత్యత్వము, ననేకత్వమును గీత యంగీకరించినది కావున జీవులనఁగా బురుషోత్తమునంశలే మూర్తిమంతములైనవి పరబ్రహ్మ, సత్యదృక్పథము నుండి చూచినచో, జీవుల స్థితి దృశ్యములపై నాధారపడియున్నది ఈ లోకమునందైనను, ప్రత్యేక జీవవ్యక్తిత్వముల సూచించు వ్యాపారములు, నిష్క్రియాత్మకమైన పరబ్రహ్మ కర్మలుగాక, ప్రకృతికార్యములే, "ప్రకృతిజములైన గుణములే ప్రతివ్యక్తిచేఁ గర్మల జేయించును"[౧] పురుషులు నిత్యులైనచో వారు వేర్వేరు కర్త లనుట దోషము కాదు గీత యిట్లనుచున్నది 'ప్రకృతిగుణములచే జరుగుచున్న కర్మలకు, అహంకార భ్రాంతిమగ్నుఁడైన మనుజుఁడు తానే కర్త నని తలఁచుచున్నాఁడు "గుణములు గుణములందుఁ జరించుచున్నవి"[౨] దృశ్యసంబంధము జీవునికిఁ బ్రత్యేకవ్యక్తిత్వ భ్రాంతిని గలుగఁ జేయుచున్నది అనాత్మయే యీ భేదబుద్ధికిఁ గారణము నిజముగా మనయందరలో నున్నట్టి యాత్మయు నొక్కటే శ్వానములో నున్నను శ్వపాకునిలో నున్నను,[౩] భేదము లేదు ఇట్టి వాక్యము లన్నిటి నద్వైతపరముగా నన్వయించుట శంకరున కతి సులభము శంకరుఁడు చెప్పినాఁడు, "జీవు లంత్యవిశేషములనగాఁ సత్యముగా వేరైయున్నవని బుజువుచేయు సాక్ష్యములును మనకు లేవు కావునఁ బరబ్రహ్మము, ఏకము నవిభక్తము"[౪] ప్రత్యేక

౧ ౩ ౫ ౨ ౪ ౨౩ ౨౮

౩ ౫ ౧౦ ౧౩ ౨ ౨౨ ౪ శంకరగీతాభాష్యము ౫ ౧౮

జీవులకు నిర్వచించరాని ప్రత్యేకలక్షణములు లేవని చెప్పనవసరము లేదు ఈ పాధిగతములైనవి కనుక జీవులు వేఱని చెప్పవచ్చును మహాభారత మిట్లు చెప్పుచున్నది ' గుణబద్ధుఁడై నవాఁడు జీవాత్మ, గుణవిముక్తుఁడై నవాఁడే పరమాత్మ ' ౧ జీవబ్రహ్మైకత్వమును దెలుపు వాక్యములకు రామానుజుఁ డీ రీతిగా నర్థము చెప్పును బ్రహ్మమున కనంతములైన బాహువులు పాదములు నున్నవను దానికి రామానుజుఁ డిట్లు వ్రాసెను, ' పరిశుద్ధమైన ఆత్మ, అనగా దేహేంద్రియాద్యుపాధి రహితమైనవాఁడు, సర్వవ్యాపకత్వము గలిగియున్నదని భావము ''౨ మఱియు సందరలో నున్న పురుషుఁడు ''సాక్షి పోషకుఁడు, భర్త, సర్వాధిపతి, పరమాత్మ' యని గీత చెప్పుచున్నదానికి రామానుజుఁ డుద్విగ్నమనస్కుఁడై, వ్రాసెను "అట్టి పురుషుఁడు, తనకుఁ గల ప్రకృతి గుణసంబంధముచేత, శరీరమును బరిపాలించు ప్రభువయ్యెను, పరమాత్మ యన్నను, దన దేహాధిపత్యమునే సూచించును ' ౩

అచ్చటచ్చట నుదాహరింపఁబడిన యోతివచన బహువచన రూపములనుబట్టి, జీవుని యథార్థరూప మిది యని నిశ్చయింపఁజాలము వ్యవహారప్రపంచదృష్టితో బహువచనము చెప్పఁబడెను "నే నెప్పుడు నభావమును బొందలేదు నీవు కాని యీ రాజన్యులు కాని యెన్నఁడును లేనివారు కారు మనలో నెవ్వరమును ముందుండనివారము గాఁజాలము ' ౪ దీనినిబట్టి శాశ్వతమైన అనేక జీవసిద్ధాంతమును బోషింపవచ్చును, రామానుజుఁడిట్లు భావించెను "జీవులు వేరని, దేవుఁడు జీవుల నుండి వేరని, భగవానుఁడే ప్రకటించినాఁడు" దీనికి వ్యతిరేకముగా శంకరుఁడిట్లు రచించినాఁడు, "మన మాత్మస్వరూపులముగా నిత్యులము భూతవర్తమాన భావికాలములం దెల్లప్పుడు నుందుము '

భిన్నోపాధుల ననుసరించి, భిన్నరూపములుగా జీవులు గోచరింతురని గీత బహువచనము నుపయోగించినదని శంకరుఁ డూహించె

౧ శాంకరభాష్యము ౧౨౭౮-౨౪ ౨ రామానుజగీతాభాష్యము ౧౨-౧౩

౩ రామానుజ గీతాభాష్యము ౧౩ ౨౩ ౧౩ ౩౩

౪ రామానుజగీతాభాష్యము శంకరభాష్యము ౨ ౧౨

నాఁడు అది సత్యమని తరువాత శ్లోకమె చెప్పుచున్నది అందుఁ బునర్జన్మము స్మరింపఁబడినది కావునఁ బరమార్థదృష్టిలో నాత్మ యొక్కటే ౧

బ్రహ్మైక్యము లభించువఱకుఁ బునర్జన్మము తప్పదని గీత చెప్పినది మన యజ్ఞానమువలన జన్మము, దానివలన మరణము తిరిగి తిరిగి సంభవించును బాల్య కౌమార యౌవన వార్ధక దశలవలెనే, జనన మరణ దశలును గలుగుచుండును

"చినిఁగిన వస్త్రములను బారవైచి, నూతనవస్త్రములను ధరించు రీతినే, ఆత్మ జీర్ణ దేహమును విసర్జించి నూతనశరీరమును దాల్చుచుండును" ౨

మరణము నివాసమును మాత్రమే మార్చును ఆటలాడు నాఁడు తానాడుట కుపయోగించు నుపకరణమును సరియైన స్థితిలో నుంచు కొనును వార్ధక్యమునఁ గ్రమముగా దుర్బలములగు శక్తులు రోగము లచేఁ దాత్కాలికముగాఁ గలుగు నీరసము, స్థూలశరీరమునకు సంబంధించిన వైనను, మానసికావస్థపైఁ దమ ప్రభావమును జూపును శరీరము మృతి నొందినప్పు డొక నూతనోపకరణ మీయఁబడును శరీర మృతితో జీవము మృతి నొందదు ఒక దేహము పోయిన నింకొక దేహము వచ్చును మనకు లభింపఁబోవు జన్మము మన శీలముపై నాధారపడియుండును మన ప్రవర్తనమునందు సత్త్వరజస్తమోగుణ ముల పరిమాణము ననుసరించి, మనకు దేవ మనుష్య పశు పక్ష్యాది జన్మములు లభించును మనము ముందుకు వేసిన ప్రతి పదము మనకు సంరక్షింపఁబడును ఈ జన్మములో యోగసిద్ధి పొందలేని వారి గతి యేమగునని యర్జునుఁ డడిగినప్పుడు, సత్క్రియాపరుఁ డెన్నఁడు నశింపఁడనియుఁ, "దాను పూర్వజన్మములోఁ జేసి విడిచిన జ్ఞానకృషిని గలిగి, తిరిగి జన్మించి, మోక్షము పొందువఱకు నున్నతాభ్యాసము

౧ ౮ ౪ ౧౩ ౩౧
౨ ౨ ౨౨ సర్ ఎడ్విన్ ఆర్నాల్డు అనువాదము చూ ౨ ౧౩ ౨ ౨౩

చేయు నవకాశము లభించుచుండుననియుఁ గృష్ణుఁడు బదులు చెప్పె నాఁడు ౧ కర్మఫలము లెల్లప్పుడును గాపాడఁబడుచునే యుండును దైవమార్గమునుబట్టి నడచువాఁ డెన్నఁడు నసమార్గమునకుఁ బోఁడు మోక్షసిద్ధి లభించువఱకు బునర్జన్మము కలుగుచుండును ౨ మనోబుద్ధీంద్రియాదులతోఁగూడిన సూక్ష్మశరీరము, స్థూలదేహము నశించిన వెనుక పూర్వజన్మసంస్కారములను భరించి, దేహాంతరప్రాప్తి నొందును ౩ మనము పరిపూర్ణుల మగుటకుఁ బునర్జన్మము శిక్షణోపాయము సన్న్యాసులకు లభించు దేవయానమునుగూడ గీత చెప్పియున్నది ౪ పాపులు బోవు మూఁడవ మార్గమును బ్రకటింపఁ బడినది ౫

౮-ధర్మశాస్త్రము

జీవులు వేఱువేఱుగా గోచరించుట, వాని యల్పత్వము, ప్రత్యేక వ్యక్తిత్వము, నివి కారణాంతరసంభవములే కాని, స్థిర సత్యములు గావు తాను స్వతంత్రవ్యక్తిని, సంపూర్ణుఁడ నను భావము పూర్తిగా నశించినఁగాని, నిశ్చలశాంతి నిత్యత్వములు లభింపవు మోక్షమనగా మహోన్నత జీవాతీతస్థితి లేక బ్రహ్మైక్యము, ఇది జ్ఞాన, భక్తి, తపస్సాధనములచే లభించును మన లక్ష్యము బ్రహ్మసంపూర్ణము లేక బ్రహ్మములో నేకమగుట ఇదియే నిజముగా సాధింపఁదగినది పాపమును బరిహరించి, దేహజములైన కల్మషముల భస్మ మొనర్చి, మనలోని క్షుద్ర ప్రకృతిని జయించి కామబంధములనుండి యింద్రియముల విడిపించి ముందుకుఁబోవు నవకాశ మందరకుఁ గలదు సాధకుఁడైన ప్రతి వ్యక్తియుఁ దన నేత్రములతో సత్యమును దర్శించి, తన బుద్ధితో దానిని నిర్ణయించి, తన హృదయముతో దాని నర్చింపవలెను ఇతరులు చెప్పిన పూర్ణసత్యమును వినుటకంటె, మనము స్వయంకృషిచే నార్జించిన సత్యాంశమైనను నధికమైన విలువ గలది ౬

౧ ఛా. ౪౪-౪౫ ౨ ౩ ౧౮
౩ ౧౫ ౮. ౪ ౮ ౨౩-౨౫
౫ ౯. ౧౨ ౧౬ ౧౮ ౨౧
౬ ౬ ౨౧, ౨౩ ౨౪ ౨౮

బుద్ధిసంకల్పహృదయముల సంపుటియే మానవుఁ డగుటచే, నాతఁడు సర్వతోముఖ సంతృప్తి నందఁగోరును పరమాత్మ జ్ఞానముచేఁ గాని, పురుషోత్తమునందలి పరిశుద్ధ భక్తిసేవాదికములచేఁగాని, తన సంకల్పమును దైవసంకల్పమున కర్పించుటవలనఁ గాని మోక్షము లభించును ఈ మార్గము లన్నిటిలోను, దన యల్పమగు నహం భావము నతిక్రమించి, పురోగమనము చేయు ననివార్యమైన కాంక్ష ప్రతిజీవియందుఁ గలదు మన మేమార్గమును బట్టి పోయినను మనము చేరు పరమావధి యొకటే ఈ భిన్నశక్తిసమన్వయ సామర్థ్యమువలననే సత్య శ్రేయస్సౌందర్యములు మనకు లభించును ఇందే భాగము నుపేక్షింపఁదగదని గీత స్పష్టముగా వక్కాణించినది సర్వతోముఖ దైవపరత్వము వలన సమన్వయి జీవిత మేర్పడును భగవానుఁడును సచ్చిదానంద స్వరూపుఁడు పరబ్రహ్మము జ్ఞానులకు మధ్యాహ్నవేళ వెలుగొందు సూర్యునివలె, లేశమాత్రము నంధకారము లేకుండ, దివ్య తేజోరాశియై ప్రకాశించును ధర్మతత్పరులగు వారికిఁ బక్షపాతము లేని స్థిరమైన ధర్మమూర్తిగా గోచరించును ప్రేమోన్మాదులకుఁ బరమపావన మైన శాశ్వతప్రేమ సౌందర్య నిధానమై ప్రత్యక్ష మగును భగవానుఁ డెట్లు తనలో సత్తును, చిత్తును, ఆనందమును సమన్వయించెనో, అట్లే మానవులును దమ జీవితములో సమన్వయానుష్ఠానమును జూపవలెను మనము గమ్యస్థానమును జేరినవెనుక, మార్గమధ్యమునమున్న యవ రోధములు మనకు వర్తింపవు సాధకుఁడైన వానికి, ధ్యానకర్మలు విరోధములుగాఁ దోఁచవచ్చును ఇట్లు తోచుట మన అసంపూర్ణజ్ఞాన చిహ్నము భిన్నమార్గములలో ననుసరింపఁదగిన దేది యని యర్జునుఁ డడిగినప్పు డీ సమస్యను గూర్చి మనము తాపత్రయ పడ నవసరము లేదని స్పష్టముగాఁ గృష్ణుడు చెప్పినాఁడు, ఏలన, నీ భిన్న మార్గములు తుదియందు వేరుగావనియు నివి మధ్యకాలమున నొకటితో నొకటి కలియుట విడిపోవుట జరిగినను, జివర కన్నియు నొకేచోటఁ జేరుననియు వక్కాణించినాఁడు మానవుఁడు తాను విభాగములై పని చేయఁడు అభ్యుదయ మనగా భిన్నలక్షణ వికాససామరస్యము కాని, సంబంధములేని భిన్నాంశముల పెంపుగాదు జ్ఞానసంకల్ప నిశ్చయము లొక్కే ఆత్మవికాసములోని యంశములు

గీత, తన కాలమందున్న భిన్నభావములను, నిర్దుష్టములొనర్చి సమన్వయింపఁ జూచినది జ్ఞానపరిశీలనము, సంపూర్ణస్వార్థత్యాగము, ఉజ్జ్వలభక్తిభావము, యోగాభ్యాసము, వైదికకర్మాచరణము, దైవప్రీతి సాధనములని యానాఁడు విశ్వసింపఁబడెను ౧ యథోచితస్థానముల నిచ్చి వీని నన్నిటిని గీత సమన్వయించినది అన్నిటిని మేళవించి జీవితరంగమున రణమొనర్చుట సత్వరమోక్షసాధనమని గీత విశ్వసించి నది పురుషోత్తమాధిష్ఠితమైన యీ విశ్వమునందు సర్వసాధన సమ్మిళిత మార్గమువలన, సాధకుఁడమోఘ బలసంపన్నుఁడై, చరింపఁ గలఁడు

కర్మ, ఉపాసనము, జ్ఞానము నను నుపనిషత్ప్రతిపాదితము లైన మూఁడు మార్గములను గీత బోధించిన దనియు, నొక మార్గము ం కొక్కు చొప్పునఁ బదునెన్మిదధ్యాయములు రచించెననియు మధుసూదన సరస్వతి తలఁచినాఁడు సత్యమేదియైనను, విజ్ఞానజీవితము త్రిపద ములుగా విభజింపఁబడినది పరమాత్మ సాక్షాత్కారమునకు భిన్న వ్యక్తులు భిన్నపద్ధతులలో బయనించి రనియు, ధర్మసూక్ష్మరహస్య సమస్యావిచారమునఁ గొందరు, తార్కికసంశయ నివారణ విధానముచేఁ గొందరు, భక్త్యావేశ పరవశత్వముచేఁ గొందరు తత్సిద్ధిని గాంచిరని గీత యంగీకరించినది

౯—జ్ఞానమార్గము

తార్కికమానసము, పాక్షికదృష్టితో సంతృప్తిఁ బొందక వస్తు సంపూర్ణ జ్ఞానసంపాదనమునకై యత్నించి, సత్యదర్శన మగువఱకు విశ్రాంతిగాంచనేరదు పరమసత్య సాక్షాత్కారము తనకు సాధ్య మను వ్రతిలేని విశ్వాసముచే నది ధైర్యమును గాంచును ౨ గీత రెండు

౧ పోల్చు ప్లాటినస్ ఆత్మజ్ఞానము నందుటకు భిన్న మార్గము లున్నవి విషన్నత ప్రతిభఁ గొని గోవు సౌందర్యపేమ ఏకేశ్వరు వర్ణించు భక్తి తత్త్వవేత్త కోర్కె దీర్చు శాస్త్రాభ్యుదయము పరమపావనమైన విశ్వాసముతో గూడిన భక్తిప్రార్థనములు ఇవి పరిపూరకములగుమనుఁ బ్రిలేక వ త్తి మునకు నతీతమైన పరిపూర్ణసత్యమునకుఁ దోడ్కొనిపోవు రాజమార్గములు

౨ ఆనందము దేవునిఁ బ్రేమించుటలో నున్నది ప్రేమ జ్ఞానము వ లన చును (స్పైనోజా) కొంతమందికి దైవానుభవమునకు ముఖ్యమార్గము లోకము సర్వము చేకొను బుద్ధి ప్రయత్నమునందే యున్నది (బ్రాడ్లే)

విధములగు జ్ఞానముల నంగీకరించినది ఒకటి బుద్ధిచే బాహ్యప్రపంచ స్వరూపము నర్థము చేసికొనునది రెండవది ప్రకృత్యభ్యంతరము సర్వ దృశ్యముల కాధారమైయున్న పరమసత్యము ననుభవముచేఁ దెలియు నది బుద్ధి తర్కమునకు వశమైనప్పుడు మానవునిశక్తి ప్రకృతియందు లగ్నమై, ప్రకృతివ్యాపారములతోఁ దాదాత్మ్యమును బొందును. పరమసత్యస్వరూపముయొక్క స్వస్థితి నంతరంగమందుఁ దిలకించుటకుఁ, దానుగాని వానితో సంబంధములను మానవుఁడు విసర్జింపవలెను జగద్వ్యాపారవిస్తరములను బుద్ధిచే గ్రహించుట విజ్ఞానమనియుఁ సర్వవస్తు సర్వతోముఖజ్ఞానమున కది వేరైనదనియుఁ జెప్పఁబడెను విజ్ఞాన, జ్ఞానములు రెండు నొకే వృత్తియొక్క ద్వివిధరూపములు, సర్వజ్ఞానము దైవజ్ఞానమే భౌతికశాస్త్రము, తత్త్వశాస్త్రము రెండును పూర్ణ సత్యస్వరూపము నాత్మరంగమునఁ జూడయత్నించునవే శాస్త్ర జ్ఞానము రజోగుణాధిక్యముచేతను, తత్త్వజ్ఞానము సత్త్వగుణాధిక్యము చేతను ప్రకాశించును భౌతికశాస్త్రము లొసగు సత్యాంశములు, తత్త్వశాస్త్రమొసగు పూర్ణసత్యములని భ్రమించినచోఁ, తమోగుణప్రధానమైన క్షుద్రజ్ఞానమే మనకు లభించును ౧ మనము శాస్త్రజ్ఞానరంగమున నున్నంతకాలము, సత్యము మన కొక కల్పితభావమే అనంతపరిణామము, సత్పదార్థమును గప్పివేయును మనస్సునకు దుర్భరముగానున్న యంధకారమును శాస్త్రము దొలగించును తాను నిర్మించిన ప్రపంచ మసంపూర్ణమైనదని ప్రకటించును దీని నతిక్రమింపవలయునని యుద్బోధించును శాస్త్రము పూర్ణజ్ఞాన మీయదు గావున, వినయసంపత్తి నిచ్చును, గతమును గూర్చిన మఱపు, అనాగతమునుగూర్చిన యజ్ఞానము రెండు ప్రక్కలనుండి మన కుత్తలపాటును కలిగించును వస్తువుల ప్రథమకారణములను దెలిసి, మానవజాతి పరమలక్ష్యమును గాంచుటకు శాస్త్ర ముప్విళులూరుట నిరర్థకకాంక్ష యని శాస్త్రమే యంగీకరించుచున్నది పరమసత్యము నెఱుఁగుటకు శాస్త్రమున కింకొకవిధమైన శిక్షణ మవసరమైయున్నది పరిప్రశ్నతో సేవను మేళవింపవలెనని గీత చెప్పుచున్నది ౨ మనస్సునకుఁ గల సహజవిలోకనము నింకొక

౧ ౧౮ ౨౧ ౨ ౨ ౪ ౩౪

౨'

వైపునకుఁ ద్రిప్పి, అంతర్ముఖత్వమును వికసింపఁజేయవలెను తన చర్మచక్షువులతో నర్జునుఁడు సత్యమును దర్శింపలేక, దివ్యదృష్టి నొసగుమని కృష్ణుని కోరి యున్నాఁడు ౧ ఈశ్వరదర్శనానుభవముచేఁ దనలో సర్వవస్తువులను జూచుటే విశ్వరూపసందర్శనము, కవి దీని నతిశయోక్తిగా వర్ణించినాఁడు ఇట్టి సాక్షాత్కారము లభింపవలెననినచో, మానవుఁడు తన మానసమును లోనికిఁ జొప్పించి, యీశ్వరునిపైఁ గేంద్రీకరింపవలె నని గీత చెప్పినది మనకు సత్యమును గోచరింపకుండఁ జేయునది కేవల బుద్ధిలోపము మాత్రమే కాక, స్వార్థపరతాహంకారము గూడ నై యున్నది అజ్ఞాన మనగా బుద్ధిలోపమే కాదు, ఆత్మదర్శనము లేని యంధత్వము దీనినిఁ దొలఁగించుటకు, మనయాత్మకు దేహేంద్రియాదుల సాంగత్యముచేఁ గలిగిన కలుషములను క్షాళన మొనర్చి, వస్తువుల నొక నూతన దృక్పథములోఁ దిలకించు నాత్మదృష్టిని వికసింపఁజేయవలెను కామాగ్నిజ్వాలల నార్పివైచి, తృష్ణయొక్క విజృంభణము నణఁచివేయవలెను ౨ అస్థిరము, చపలము నైన మనస్సు నొక ప్రసన్నకాసారమువలెఁ జేసినందున నందు సత్యమను రవిబింబము చక్కగాఁ ప్రతిఫలించును వివేకనిర్ణయశక్తి గల బుద్ధియు సుశిక్షితము కావలెను ౩ బుద్ధిపూర్వకర్మముల ననుసరించి పనిచేయును దానిని సుశిక్షిత మొనర్చి, ఆత్మదృష్టిగల దానినిగాఁ జేయవలెను

చిత్తశిక్షణసాధనముగా యోగపద్ధతిని గీత స్వీకరించినది మన పరిమిత జీవితమున కతీతమైన యే స్థితినుండి, సర్వవస్తు సంబంధముల మూలరహస్యముల నెఱుఁగఁగలమో, యట్టి స్థితినిఁ బొందుటకు వలయు సాధనములను యోగశాస్త్ర మిచ్చును యోగశిక్షణమందలి

౧ పౌల్సు ప్రవక్తమాటలు ఓ భగవాన్ అంటు చూడఁగుటకు నా నేత్రముల విప్పుము

౨ ౪ ౩౯ ౩ ౨ ౪౬

ముఖ్యఘట్టములు (౧) భగవానుఁడు వచ్చి నివసించుటకు వలయు నంత పరిశుద్ధిని మనశ్శరీరేంద్రియములకు సంపాదించుట, (౨)విషయములపైఁ బరుగిడు చిత్తమును నిగ్రహించి, అంతర్ముఖ మొనర్చి, యేకాగ్రితతో భగవానునిపై నిలుచునట్లుచేయుట, (౩) సమాధ్యవస్థలో దేవునితో నేకమగుట ౧అంజలియోగములోవలె గీత సూత్రముల నన్నిటిని విశదముగాఁ జెప్పలేదు కాని, వివిధసాధనముల నుదాహరించినది ౧

భిన్నభావములు గల వైజ్ఞానికుల కందర కంగీకార యోగ్యము లైన కొన్ని సర్వసామాన్య ధర్మములను గీత మన కిచ్చినది మనము శ్రద్ధ ౨ నభ్యసించి, యింద్రియ విజృంభణము నరికట్టి, దేవునిపై మనస్సును లగ్న మొనర్పవలెను నిశ్చల శాంతి ప్రసన్నత లాత్మ దృష్టికి ముఖ్యావసరములు ఇంద్రియ నిగ్రహముచే లభించు ప్రశాంత చిత్తమున నంతరాత్మయొక్క వాణి వినఁబడును స్వచ్ఛమైన యోగ మనఁగా సమత్వము ౩ "కుంభగత దీపశిఖవలె నెచట మనస్సు చలింపకుండునో ఆత్మదర్శనముచే నాత్మ యెచట సంతృప్తిగాంచునో, ఇంద్రియముల కందని యే స్థితియందు నిలిచిన, బ్రహ్మానందాను భవము గలిగి, సత్యమునుండి మానవుడు చలింపఁడో, యే స్థితికి మించిన దేదియు లేదని తెలియునో, యెచటనుండినచో ఘోరవిపత్తు లైనను బాధింపఁజాలవో, అట్టి దుఃఖరహితమైన స్థితియే యోగము" ౪ ఆత్మదృష్టికొఱకుఁ బ్రతివ్యక్తియు యోగాభ్యాసము చేయ నవసరము లేదు వసిష్ఠవాక్యమును మధుసూదన సరస్వతి యిట్లుదాహరించినాఁడు "అహంకార సమన్వితమైన మనస్సును నిగ్రహించుటకు, యోగము, జ్ఞానము నను రెండు పద్ధతు లున్నవి యోగ మనఁగాఁ జిత్తవృత్తి నిరోధము, జ్ఞానమనగా సమ్యగవేక్షణము కొందరకు యోగాభ్యాసము సాధ్యము కాదు, కొందరకు జ్ఞానమార్గ మలవడదు ' ౫ అనుభవజ్ఞానము కర్మోపాసనములచేఁ గూడ లభించున ౬ కొందరకు యోగాభ్యాస

౧ ౬-౨౭ ౨ ౪ ౩౯ ౩ ౪౮
౪ ౬ ౧౯-౨౨ ౫ గీతాభాష్యము ౬, ౩౯ ౬ ౪౬-౨

ముచే నాత్మదర్శన లాభ ముండునని గీత యంగీకరించినను, గీత యోగవిధానము నందలి ప్రమాదముల నెఱుఁగనిది కాదు ౧ తపోపవాసాదికములచే, నింద్రియశక్తులు పటుత్వమును గోల్పోయి, నీరసించినను, విషయకాంక్షాబలము తరుగకయే యుండును ముఖ్యమైన దింద్రియనిగ్రహము, విషయముల యెడ నౌదాసీన్యమును ఇది జ్ఞానమువలన లభించును

అనుభవజ్ఞానము ప్రత్యక్షరూపమైన దగుటచే నది హేతుర నాత నిశ్చయము కాదు శాస్త్రనిర్ణయము దానికిఁ బోషకమైనది దీక్ష, తీవ్ర పిపాసలతోఁగూడిన జ్ఞాన మిది, అచట సంశయలేశమునకును దావు లేని పూర్ణానుభవము, ఆ స్థితిలో మనకు నిశ్చలవిశ్రాంతియు నాత్మ శాంతియు లభించును ౩

పూర్ణమైన అనుభవజ్ఞానము సిద్ధించుటతో, మన సంకల్పావేశములు కూడ నందుఁ బాల్గొనును ఆత్మప్రకాశముతో నిండిన యీశ్వర సాక్షాత్కార మానందామృతరసఝరీపరంపరల నుదయింపఁజేయును పరమేశ్వరారాధనమే యెడ తెగని సర్వజీవితాశయ మగును బ్రహ్మ జ్ఞాని భక్తుఁడే కాక భక్తాగ్రగణ్యుఁడు ౪ "నన్నెఱిఁగినవాఁడు నన్నారాధించును " ౫ భగవాను నెఱుఁగుటనగా, మన హృదయముల నాతని కర్పించుటయు నాతని సర్చించుటయును ౬ మన మాత్మస్వస్వరూపము నెంత పూర్ణముగా నెఱిఁగిన, నితరుల యవసరముల నంత యధిక వివేకముతో గుర్తింతుము "శ్రేయి పవిత్రమైనది జ్ఞానమునకు మూలాధారమైన శిలవంటిదేకాక, సచ్ఛీలమునకు ధ్రువతారవంటిది కూడ నగు నని సుప్రసిద్ధుఁడైన నేటిల్ షిప్పు పండితుని వాక్యము నలుబది యేండ్ల కాలమును మానవోపదేశోద్ధరణములకై ప్రేమతో సమర్పించిన యుత్తమజ్ఞానమూర్తియైన గౌతమ బుద్ధుని జీవితమే దీని కుదాహరణము

౧ — ౫–౬౧ ౨ గీ ౯–౨ ప్రత్యక్షావగమమ్
౩ ౪ ౩౫ ౫ ౧౫–౨౧
౪ ౧౨ ౫ ౧౫ ౬ ౬

జ్ఞానము ధర్మము నెడ శ్రద్ధ చూపదని కొందరు వాదించిరి ప్రవర్తనమునకు జ్ఞానము ముఖ్యావసరమును గాదనిరి బుద్ధివలన మన నిర్ణయిములలో దోషము లుండవచ్చును, ధర్మానుష్ఠానలోప ముచే బ్రిబలదోషము లుండును బుద్ధి స్వతః మంచిది కాదు, చెడ్డ దియును గాదు దానిని మనము సచ్చీల నిర్మాణ నిర్మూలనముల రెంటికి నుపయోగింప వచ్చును విభాగపరిశీలనోపలక్షితమైన బుద్ధి కిది యంతయు సక్రమమైనదిగానే తోఁచవచ్చును గీత యుపదే శించిన జ్ఞానము, మనల నసను ౹ృ భావములనుండియు, సంకుచితదృక్ప థములనుండియు నతీతమైన స్థితికిఁ దోడ్కొనిపోయి, సర్వాంగపరి పూర్ణమైన సత్యమును జూపి, మానవులకుఁగల భేదములు శాశ్వతములు గావనియు, నట్టి యసత్యభేదములపై నాధారపడిన ప్రవర్తనము యోగ్యమైనది కాఁజాల దనియుఁ దెలియఁజేయును సర్వమానవ జీవి తములకు మూల మొకటే యనియు, సర్వజీవులయందు దాకే స్వయం స్థితిగల శాశ్వతబ్రహ్మశక్తి పనిచేయుచున్నదనియు మనము గ్రహిం తుము ఈ రహస్యమును మన మెఱిఁగినపుడు, మన యింద్రియ వ్యామోహములు, అహంకారకాలుష్యములు తొలఁగిపోవును ౧

౧౦ — భక్తిమార్గము

మానవుని హృదయావేశముయొక్క సక్రమవ్యాపార ధర్మమును దెల్పునదే భక్తిమార్గము భక్తి, జ్ఞానమునకును గర్మకును వేరైన ఆవేశ సాంగత్యమును జూపును ౨ వ్యక్తుల మధ్యమందుండు సజీవ సంబంధమును జూపున దావేశము మానవుని దేవుని బంధించు మతాను ష్ఠానమును ప్రకటించునపు డది శక్తివంతమై యుండును మనము ప్రేమించి యారాధించు టెఱుఁగనిచో, మన మహంకార కారాగృహమున బద్ధులమై యుందుము ఈ మార్గము సక్రమానుష్ఠానముచే నీశ్వర దర్శన ప్రాప్తి హేతువగును దుర్బలులకు నల్పులకు బామరులకు నజ్ఞానులకు, నందర కిది యిందుబాటులో నున్న మార్గమును, నత్యంత సులభమార్గమును నై యున్నది ౩ ప్రేమార్పణము, మన సంకల్ప

౧ ౨ ౫౮ ౨ శాండిల్యసూత్రములు ౧ ౪ ౧ ,

౩ ౬ ౭౨ ౧౧ ౪౩ ౪౪

మును ద్వైవోద్దేశమునకు స్వాధీన మొనర్చుట, అంతశ్శిక్షణము, అధిక క్లేశముతోఁగూడిన బుద్ధిప్రవృత్తి మున్నగువాని యంత కష్టమైనది కాదు కాని అన్యమార్గముల వలని ఫలితము దీనికిని లభించుటేకాక, దీని కితరమార్గముల కంటె నాధిక్యము గూడఁ గలదని చెప్పుదురు, ఎలన, భక్తియే ఫలస్వరూపము, అన్యములు ఫలసాధనములు

భక్తి మార్గమున కాది యెప్పు డనుస దత్యంతపురాతన కాలాంధ కారగర్భమునఁ బడిపోయినది ఉపనిషత్తుల యుపాసన మార్గము, భాగవతుల భక్తిమార్గము గీతాగ్రంథకర్తకుఁ బ్రేరణ హేతువులైనవి ఉపనిషత్తులు విస్పష్టముగా నిర్వచింపని కొన్ని భక్తిభావముల నుప నిషద్భావపరిణతితోఁ దుల్యమగు రీతినిఁ బ్రకటింప గీతాగ్రంథకర్త యత్నించినాఁడు నిర్గుణ బ్రహ్మము గీతయందు "జ్ఞానుల జ్ఞానము గాను, బ్రహ్మర్షుల తేజస్సు"[౧] గాను, మనుజులకును దేవతలకు నాది పురుషునిగను, బ్రహ్మర్షుల కగ్రగణ్యునిగను, సర్వభక్షకుఁడైన మృత్యుస్వరూపునిగాను వర్ణింపఁబడెను[౨] అవ్యక్త బ్రహ్మారాధనము మోక్షసిద్ధి నిచ్చునని యంగీకరించి, అది క్లేశతరమని గీతాకారుఁడు వచించినాఁడు[౩] జ్ఞానమార్గమునఁ గాలు నిలుపు స్థలమును సామాన్య మానవుఁడు గాంచనేరఁడు ఒక వస్తువునకు మనయందుఁగల ప్రేమలో భేదబుద్ధి కొంత యున్నది ప్రేమ యెంత సన్నిహితసంయోగకారణ మైనను, ప్రేమించు వ్యక్తియుఁ బ్రేమపాత్రుఁడైన వ్యక్తియు వేరుగా నుండక తీరదు విజ్ఞానమునందు వలెనే వక్తియందువలెనే మనము ద్వైతముతోఁ దృప్తి బొందవలెను కాని ద్వైతము నధిగమించు నద్వైతము దీనికంటెఁ గ్రిందిమెట్టని వర్ణించుట సమంజసము కాదు పరిపూర్ణానంద సౌందర్యమూర్తి యగు నొక సగుణదైవము భక్తిమార్గ మున కవసరము మన మనఃప్రతిబింబమును మన మారాధింపఁ జాలము వ్యక్తిత్వ మనఁగా మిత్రత్వమునకు, లేక సాంగత్య సంయోగ ముల కనువగు నొక మూర్తి కావలెను సాకారులమైన మనకు సాయ పడు సాకారమూర్తి యుండవలెను అందుచే, నే దేవునియందు మన

౧ ౪ ౧౦ ౨ ౧౦ ౨౦-౨ ౩ ౪ ౩ ౬ ౫

ప్రేమాన్విత హృదయము ప్రవేశించునో, యిట్టివాఁడు, రక్తపాతమును విలాసముగఁగొని వినోదించు నాతఁడుగాని, దుఃఖభారములను వహింపఁజాలక మొఱవెట్టు దీనుల యార్తనాదములను వినకుండ, సుఖసుషుప్తి గాంచు నాతఁడు కాని కాఁజాలఁడు ప్రేమయే దేవుఁడు ౧ ఎవఁడు తన సర్వస్వమును దేవుని కర్పించి, దేవుని పాదపద్మములఁ బట్టుకొనునో, యాతని కీశ్వరనివాసద్వారములు తెఱువఁబడి యుండును దైవవాణి యిట్లు పలికినది, 'నాభక్తున కెన్నఁడును నాశనము లేదని నేను ప్రతిజ్ఞ చేయుచున్నాను ౨

ఇచ్చిపుచ్చుకొను కరినసూత్రముచే దేవుఁడు లోకమునకు బద్ధుఁడు కాలేదు కర్మఫలితములు దైవభక్తిచే నశించిపోవును, ఇది కర్మసూత్రోల్లంఘనము కాదు, ఏలన దైవభక్తి యను కర్మకును ఫలితముండవలెను కృష్ణుఁడిట్లు వచించినాఁడు, "దుష్ప్రవర్తనము గల పాపియైనను, ననన్యభక్తితో నన్నుపాసించినయెడల, నాతని నేను బాపమునుండి విముక్తు నొనర్తును" ఏలన నాతఁడు నిశ్చయసంకల్పముతో దైవోన్ముఖుఁడై, ధర్మతత్పరుఁడైనాఁడు దేవుఁడు స్వయముగా నెవని పుణ్యపాపములను భరింపఁడు ౩ కాని ప్రతికర్మయు దాని కుచితమైన ఫలితము నిచ్చు రీతినే యాతఁడు జగద్ధర్మనిర్మాణము చేసినాఁడు ఒకవిధముగా భగవానుఁడే అందరు చేయు యజ్ఞములను దపములను సంతోషముతో స్వీకరించును "నాకిష్టులు, ననిష్టులు నెవరును లేరు" "నా భక్తులు నాకుఁ బ్రియులు" ౪ మున్నగు వాక్యములలోని పరస్పరవిరుద్ధభావముల నీ రీతిని సమన్వయించుకొనవలెను

'మూగవాఁడు తా ననుభవించు రుచినిఁ జెప్పఁజాలనట్లే భక్తియొక్క స్వభావమును వర్ణించుట సాధ్యము కాదు ౫ కాని యీ భక్త్యై

---

౧ శరణాగతవత్సలు ౨ గీ ౯ ౩౧

౩ గీ అ ౫-౧౫

౪ గీ ౯-౨౯ ౧౪ ౨౦ ౧౬ ౧౭

౫ నారదభక్తిసూత్రములు ౫౧-౫౨

వేశముయొక్క ప్రధానలక్షణములను గొన్నిటిని మనము చెప్పవచ్చును సర్వాంగపరిపూర్ణమైన యొక వస్తు వారాధింపఁబడుచున్నది లక్ష్యము పరిపూర్ణము కావున, నపరి పూర్ణమైన దేదియు నారాధ్యము కాదు నారదుఁడు తన భక్తిసూత్రములలో మానవప్రేమ ౧ సామ్యమును జెప్పెను సామాన్య మానవుఁడుకూడఁ గన ప్రేమపరిణామములోఁ దన్నే తా నతిక్రమించి, యొక లక్ష్యమును జేర యత్నించును లక్ష్యమే తన స్వరూపము నాచరణమందుఁ బ్రదర్శించును భక్తికి లక్ష్యమైన యాతఁడు పురుషోత్తముఁడు అతఁడు సర్వాత్మాంతరజ్యోతియుఁ సర్వసృష్టికాధారమగు చైతన్యకాంతియు నై యున్నాఁడు కృత్రిమ దృష్టికి సత్యములుగా గోచరించు పంచభూత లక్షణములుగా గాని, మీమాంసకులు తలంచు రీతిని యజ్ఞభోక్త కాని దేవుఁడు కాఁడు, ప్రకృతి శక్తులకు మానవుఁడు కల్పించిన మూర్తిస్వరూపుఁడు నాతఁడు గాఁడు అతఁడు సాంఖ్యపురుషుఁడును గాఁడు అవన్నియు నాతఁడే కాని, వీని కంటె నతీతుఁడు ౨ దేవుఁడెట్లు సర్వజీవాంతర్వర్తియై యున్నాఁడో గీతా గ్రంథకర్త విశదముగా నుద్ఘాటించియున్నాఁడు, పరమేశ్వరుఁడు జీవాత్మకు విజాతీయుఁడైనచో, నాతఁ డారాధింపఁదగినవాఁడు కాఁజా లఁడు జీవాత్మకు దేవునకు భేదము లేశమాత్రమును లేకున్నచో నప్పు డారాధనమే యవసరము లేదు దేవుఁడు కొన్ని జీవలక్షణములు కలిగి కొన్ని విశేషలక్షణములను కలిగియున్నాఁడు కాంక్షింపఁదగిన సర్వైశ్వర్య నిధానమైన ప్రకృతి లేక లక్ష్మీనాథుఁడైన పరమేశ్వరుఁ డాతఁడు అతనితోడి సంయోగావకాశమును ప్రమోదభరితమైన దృష్టి నొసఁగును "నీ మనస్సును నాయందు లగ్న మొనర్పుము, నీ బుద్ధిని నాయందుఁ జొప్పింపుము, అట్లు చేయుటచే నీవు నాతోఁ గలిసి, యూపైని జీవింపఁగలవు" ౩ ఇట్టి పరమోత్కృష్టమైన ప్రేమకుఁ దదితరప్రేమరూపము లన్నియు న్యూనములైనవి వానికోమున్న నిత్యదైవలక్షణము వలన నితరవస్తువులు మనకుఁ బ్రియములగు చున్నవి భక్తుఁ డత్యంతవినయపరిపూర్ణుఁడు తాఁబర్చించు దేవుని

---

౧ నా భ సూ ౨౨

౨ గీ ౧౨ ౮

యెదుటం దానుభూతుండని యాతండు తలంచును అట్టి సంపూర్ణ మైన ఆత్మసమర్పణము నిజమైన భక్తికి ముఖ్యలక్షణము దేవుఁడు నిన్నుమతను గోరును ౧ దైవకటాక్షము లేని తన బ్రతుకు వ్యర్థమని భక్తుఁడు నమ్మును ఆతని భక్తి దేవునియందుఁ బ్రీతిగనో, దైవ సందర్శనము లేని దుఃఖమును దెల్పు విరహముగనో పరిణమించును తా నారాధించుచున్న దైవముయొక్క అనుగ్రహము సందలి విలువను గుర్తించు భక్తుఁడు తన జీవితమును తృణప్రాయముగాఁ జూచుటలో నాశ్చర్యము లేదు దైవానుగ్రహముపై నాతఁడు పూర్తిగా నాధార పడును సంపూర్ణసమర్పణమే దీనికి మార్గము "నీ మనస్సును నా యందు లగ్నమొనర్పుము నా భక్తుఁడవు కమ్ము నా పాదపద్మ ముల నాశ్రయింపుము, అపుడు నీవు నాయందుఁ జేరఁగలవు నీవు నాకుఁ బ్రియతముఁడ వని నేను ప్రతిజ్ఞ చేయుచున్నాను సర్వధర్మ ములను బరిత్యజించి, నన్నే శరణుపొందుము, దుఃఖింపకుము నిన్ను సర్వపాపములనుండి విముక్తునిఁ జేయుదును ౨ మనమండి భగ వానుఁ డేకాగ్రభక్తినిఁ గోరును మన జ్ఞానాజ్ఞానములను మన యిల్లు త్వముల నాతఁడు తొలఁగించి, మన జీవితముల నాతఁడు దివ్యతేజో మయములుగను, లోకకల్యాణప్రదము అగుటకు వలయు పావనమూర్తు లుగను మార్చెద నని యభయహస్త మిచ్చినాఁడు మఱియుఁ బర మేశ్వరుని సేవ నెల్లప్పుడు చేయు కోరిక యుండును, భక్తుఁడు తన కత్యంతప్రియుఁడగు దేవునే దర్శింపఁగోరును మాటాడఁగోరును తలంపఁగోరును ౩ ఆతఁ డే కర్మచేసినను దైవప్రీత్యర్థమే చేయును ఫలాసక్తి లేని నిష్కామకర్మయే యాతఁడు చేయును అది భగవంతు నికి నిర్విశేషమైన ఆత్మార్పణము ౪ భక్తుఁడు తాను దైవాధీన సర్వ స్వుఁ డైనప్పు డది కేవల మంధవిశ్వాసావేశము కాదు అది అకలుషిత మైన ప్రత్యక్షసమర్పణము ఇందు జీవితమంతయు మహదావేశపుల కితమైనది ఆతని హృదయమును సంపూర్ణముగా నీశ్వరాధీన మొనర్చి నాఁడు ఆతని కే కోర్కియును లేదు దుఃఖమును లేదు, సమాధి గతుఁడై యాత డఖండ శాంత్యానందముల ననుభవించును ౫

౧ నా భ సూ ౨౮ దైవప్రియత్వమ్ ౨ గీ ౧౮ ౬౬

౩ నా భ సూ ౬౧ ౪ భ గీ ౯ ౨౭

౫ నా భ సూ ౪ మత్తో స్తబ్ధ, ఆత్మారామః

దేవుని నమ్మి, ప్రేమించి, యర్చించి, యాతనియందుఁ బ్రవేశించుటయే సద్భక్తి యని గీత వచించినది అట్టి భక్తికి భక్తియే ఫలితము

సద్భక్తికి ముఖ్యలక్షణము శ్రద్ధ పరమేశ్వరుని మనము ముందు విశ్వసింపవలెను, తరువాతఁ గ్రమముగా భక్తుని మానసకాసారమునఁ బ్రతిఫలించును ౧ శ్రద్ధ ముఖ్యమైనది కావునఁ గొందరు దేవతలను నమ్మినచో నా దేవత లంగీకరింపఁబడిరి మానవుల అభ్యాసములందు, మనఃపరివృత్తులందు ననంతభేదము లుండుట కవకాశమున్నది కావున, నుపాసనమునందు, భావమునందు వ్యక్తులకు స్వాతంత్ర్య మొసఁగఁబడినది అసలు లేకుండుటకంటె నేదో యొక విధమైన ప్రేమ యుండుట మంచిది ఏలన మనము ప్రేమ లేనిచో, స్వార్థపరుల మగుదుము పరమేశ్వరుఁడు భిన్నవ్యక్తులకు భిన్నరూపములలో దర్శనమిచ్చును దేవత లాతని యంశస్వరూపులే పురుషోత్తమునికంటె నవతారములు న్యూనములని గీతాభావము బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, సృష్టి స్థితి లయకారకులు గాకున్నచో, వారును బురుషోత్తముని కంటె నల్పులే ౨ వైదిక దేవతోపాసన మంగీకరింపఁబడెను ౩ గీత కజ్ఞానులయందుఁగల కృపచే, క్షుద్రదేవతార్చనములు నంగీకరింపఁబడినవి భక్తితో నే దేవత నర్చించినను, చిత్తశుద్ధి గలిగి, యున్నతసత్యము నెఱుఁగు నవకాశము నిచ్చును ౪

ఇట్టి వివిధభక్తిభావములకుఁ దాత్త్వికాధారములు వివరింపఁబడకున్నను, సూచింపఁబడినవి ఎట్లు భావించునో మానవుఁ డట్టి వాఁడగును ఎవఁడు దేని నర్చించునో దానినే పొందును ప్రపంచము మహోద్దేశ కల్పితమగు ధర్మవ్యవస్థ, అం దెవఁ డేది కోరునో యదియే యాతనికి లభించును 'దేవవ్రతముగల వారు దేవతలనే పొందుదురు పితృవ్రతము గలవారు పితృదేవతలనే పొందుదురు' ౫ ఎవఁ డే దేవత నెట్టి భక్తితో నర్చించునో, ఆతని కట్టి భక్తి యా రూపమందు నిశ్చల మగునట్లు నేను జేయుదును అట్టి భక్తితో నాతఁడు తా నర్చిం

౧ ౪ ౪౦   ౨ ౧౧ ౩౭   ౩ ౯ ౨౩
౪ ౭ ౨౧ ౨౨   ౫ ౯ ౨౫ ౧౭ ౩

చిని దేవతనుండి కాంక్షితార్థములఁ బొందును నిజమునకా యర్థముల నేనే యిచ్చుచున్నాను ౧ రామానుజుఁడిట్లు చెప్పెను, "తృణబ్రహ్మ పర్యంతము సర్వజీవులు కర్మవలన జన్మమరణముల నొందుచున్నవి అందుచే నవి ధ్యానయోగ్యములు గావు" నిజముగా సత్యమూర్తి యగు పురుషోత్తముఁ డొక్కఁడే పూజ్యుఁడు న్యాయమార్గము లన్నియు ను త్తమమైన భక్తికి సోపానములే దశమాధ్యాయమునందు, విశేష బలకాంతులను ప్రదర్శించు వస్తువులపై మనము మన దృష్టిని గేంద్రీక రించు నభ్యాసము చేయవలయునని గీత బోధించియున్నది దీనినే ప్రతీకోపాసన మందురు ఏకాదశాధ్యాయమునందు, విశ్వమంతయు దేవునిరూప మని చెప్పఁబడినది ద్వాదశాధ్యాయమున సర్వలోక ప్రభు వగు దేవుని వర్ణనమును గాంతుము సర్వోత్కృష్టుఁడగు దేవుఁడే మనకు ముక్తి నీయఁగలఁడు అన్యదేవతారాధకు లల్పఫలములను, పరమేశ్వరోపాసకులు మోక్షమును బొందుదురు ౨

భగవంతుని శక్తి జ్ఞానకల్యాణ గుణములను ధ్యానించుట, భక్తిహృదయముతో నాతనిని నిత్యస్మరణ చేయుట, భక్తబృందముతో నాతని గోష్ఠి సలుపుట తోడి మిత్రులఁ గలిసి యాతని సంకీర్తనము చేయుట, సర్వకర్మ లీశ్వర సమర్పణబుద్ధితో జేయుట మున్నగునవి భక్తియొక్క భిన్నరూపములు ౩ దీనికి నిశ్చిత సూత్రము లెవ్వి యును లేవు ఈ భిన్నపద్ధతులచే మానవుఁడు దేవుని సామీప్యమును గాంచును అనేకవిధములగు శిక్షణములు, రూప కల్పనములు మన స్సును దేవునియెడఁ ద్రిప్పుటకుఁ గల్పింపఁబడినవి ఇంద్రియవిషయ వాంఛలను మనము పూర్తిగాఁ ద్యజించినఁగాని, పరిశుద్ధ భక్తి సాధ్యము కాదు అందుచె నొకప్పుడు యోగాభ్యాస మంగీకరింపఁ

---

౧ ౭ ౨౦–౨౧

౨ అంతో బ్రహ్మాదిభక్తానామ్ పద్భక్తానామనంతతా ధ్వభాష్యము

గీత ౭ ౨౧ ౩ నా భ సూ ౧౬ ౮

ఎడెను ౧ మన యుత్సాహ మే రూపమునైనఁ గొనవచ్చును ప్రతీకోపాసనముతో నారంభించి, మన తాపత్రయములను దొలఁగింపు మని ప్రార్థించుటవఱకుఁ బోవచ్చును సర్వవిషయములను విడిచి, దేవు నొక్కనే ధ్యానింపు మని యుప్పుడప్పుడు గీత చెప్పెను ఇది వ్యతిరేకమార్గము ౨ విశ్వమంతయు జగదీశ్వరుని అనంత దివ్య రూపముగాఁ బ్రార్థింపు మని యొకచోటఁ గలదు ౩ అంతరంగ మందును, బాహ్యప్రకృతియందుఁగూడ మనము దేవునిఁ జూడవలెను, అట్లు చూచి మన ప్రవర్తనములో మనలో నున్న దైవత్వము నావిష్కరింపవలెను భక్తిప్రపత్తు లొకే పద్ధతియొక్క రెండు రూపములు అనంతరూపుఁడైన దేవు నే రూపములో నైన నే పద్ధతిలో నైన సర్చింపవచ్చును అట్టి సహనశీలము వలననే వాందూమత మనేకారాధనానుభవముల సమన్వయ స్వరూపమై, భిన్నమతశాఖావిశ్వాసముల సామరస్యమై, ఒకే సత్య మనంతముఖములు గల దను సూత్రముపై నాధారపడిన ఆత్మసాధన విధానమై ప్రకాశించినది

భక్తియొక్క మహోచ్చస్థితిలో దైవానుగ్రహ ప్రసాదములను గూర్చి మనకు నిశ్చయధైర్యము లేర్పడును అట్టి యనుభవము స్వయంసంతృప్తి హేతువగును, అది స్వయంప్రమాణ శీలము గలది తార్కికచర్చలు నిరర్థకములు దేవునిఁగూర్చి, నిరర్థకవాదములను భక్తుఁడు గణింపఁడు ౪ ఇది ఉత్కృష్టమైన భక్తి, దీనిపై నింకొక మెట్టు లేదు ఇది నిరంతర నిర్హేతుకభక్తి ౫ ఇట్టి నిర్హేతుక భక్తుల సంఖ్య యత్యల్పము దేవుని యందు భక్తికిఁ బ్రాధాన్యమిచ్చి, జ్ఞానసంకల్పములను నిరసించు నావేశమత విధానముల దౌర్బల్యము నకు గీత వశము కాలేదు దేవునికి భక్తు లందఱును ప్రియులే కాని, జ్ఞాని యగు భక్తుఁ డాతనికిఁ బ్రియతముఁడు ౬ మిగిలిన త్రివిధ భక్తులును, ఆర్తుఁడు, జిజ్ఞాసువు, అర్థార్థియు తమ వాంఛాసిద్ధికై,

౧ నా భ యా ౪౩ ౬౮ ౨ గీత ౭ ౧ ౬
౪ నా భ సూ ౭౮ ౫
౫ భ గీ ౭ ౧౮౧౭ ౮ ౧౪ ౨౨ భా ఎత ము ౩౫ ౨౮ ౧౨
౬ ౧

దేవునిఁ బ్రేమించి, అవసరము తీరిన వెంటనే మానివేయుదురు కాని జ్ఞాని, పరిశుద్ధాత్ముఁడై యెల్లప్పు డాతని నర్చించును ౧ అట్టి స్థితిలోని భక్తి లేక తీవ్రప్రేమ జాజ్వల్యమానాగ్నియై పరిమితోపాధి ఇంధనము లను గాల్చి భస్మ మొనర్చును సత్య మపుడు సాక్షాత్కరించును ఇట్టి తత్త్వజ్ఞానసహితమైన గీతామతము కేవల ముద్రేకమతమై, భక్తి కేవల మావేశోత్సాహప్రదర్శనమై యుండెడిది

ప్రశాంతమైన ప్రార్థనతో నారంభించిన భక్తి, క్రమముగా నీశ్వరసాక్షాత్కారకాంక్షయై, దుద కమోఘమైన యానందప్రేమ రసోన్మాదముగఁ బరిణమించును ఇందు భక్తుఁడు భగవానుఁడు నేక మగుదురు "వాసుదేవ స్సర్వమితి" యను వాక్యార్థ మాతని యను భవములో రుజు వగును ప్రపంచములోఁ దాను వేరైన యొక నిరర్థక వ్యక్తి యను భావము నశించిపోయి జగత్కళ్యాణసంధాతయైన భగ వానునికిఁ దానొక ప్రతినిధినని గ్రహించును ౨ మానవజాతిలో మహోత్కృష్టుఁడైనవాని వ్యక్తిత్వ మా దైవస్వరూపములోని యంశ మాత్రమే ప్రతిమానవుని నిజమైన స్వరూపము దేశకాలములం దావి ష్కృత మగుచున్న పరమాత్మయే జ్ఞానభక్తులు పరస్పరాధార భూత ములు ౩ యథార్థమైన భక్తి సచ్ఛీలమున గోచరించును భక్తుఁడు, సర్వజీవకోటియెడ ననవరతజ్వాలారూపమై ప్రకాశించు పరమ కృపాం తరంగము గలిగి, పొంగి పొరలుచున్న తన కృపారసమునకుఁ బ్రతి ఫల మపేక్షింపఁడు అది దేవుని ప్రేమ వంటిదే, దేవుఁడు ప్రపంచమును సృజించి, పోషించి, తిరిగి దానినిఁ దన్నుఁజేరున ట్లుద్ధరించుచున్నాఁడు భక్తుఁడేమియుఁ జేయఁడు, దైవశక్తియే యాతనిలోనుండి లోక హితార్థము పనిచేయును తన జీవితమును దేవుని కర్పించి దైవార్పణ బుద్ధి సర్వకర్మలు చేయునాతఁడే యుత్తమభక్తుఁడు అట్టి భక్తునియం దుత్తమతత్త్వజ్ఞానమును, పరిపూర్ణపరిణతి నందిన మానవశక్తియు నుండును కొందరు భక్తులు భక్త్యావేశపరవశులై, లోకవ్యవహారజ్ఞులలో

---

౧ ౧౮ ౫৩ ౨ భ గీ ౧౭-౬౬ ౧౮ ౮ ౫

౩ నా సూ ౩ ౨౮

జోక్యము కలిగించుకొనకున్నను, గీత ననుసరించి, పరిశుద్ధభక్తుఁడైన వానియందు భక్తి, జ్ఞానజ్యోతిచేఁ గాంతిమంతమై, మానవకళ్యాణము కొఱకుఁ దాను స్వయముగాఁ గ్లేశ మనుభవింపఁ దీవ్రనిశ్చయముతో సంసిద్ధుఁ డగును తిలక్పండితుఁడు విష్ణుపురాణమునుండి యీ శ్లోకము నుదాహరించెను, "ఎవరు తమ కర్తవ్యములను నిర్వహించుట మాని కృష్ణస్మరణము చేయుచుఁ గూర్చుందురో, వారు నిజముగా దైవద్రోహులు, పాపులు పరమేశ్వరుడు కూడ ధర్మసంరక్షణ కొఱకు మనుష్యుఁడై జన్మించినాఁడు "౧

భక్తియే ఆత్మసాధనలో నుత్తమమైనదని తలఁచువారికి నిర్గుణబ్రహ్మైక్యప్రాప్తికాక, సగుణసాకారమూర్తియగు పురుషోత్తమునితో నైక్యము లభించును కాని నిర్గుణభక్తియే సర్వవిధభక్తులలో నుత్తమ భక్తి యని గీత వక్కాణించినది అప్పుడు నిర్గుణబ్రహ్మమే పరమ ప్రమాణ మగును ౨ భక్తి, పూర్ణపరిణతి నందినప్పుడు భక్తుఁడును భగవంతుఁడు నేక బ్రహ్మానందరసమగ్నులై, యొకే జీవితము యొక్క రెండు రూపములుగా గోచరింతురు ద్వైతముతో నారంభమై పెంపొందిన భక్తి మతమున కద్వైతతత్త్వమే సంపూర్ణత నిచ్చును

౧౧ – కర్మమార్గము

ఈశ్వరసేవ లేక కర్మమార్గమువలనఁగూడ మనకు మోక్షము లభించును దేనివలన నిర్గుణమైనది సగుణమగునో యది కర్మ యనఁ బడును ౩ కర్మ కారంభకాలము లేదు, ఏ విధానముచే జగత్కార్య, మారంభమై, నడచుచున్నదో తెలియుటకు దురూహ్యమైనది ౪ జగత్ప్రళయకాలమున సూక్ష్మకర్మ బీజరూపమున నుండి, పునస్సృష్టి కాలమున నంకురించునని చెప్పఁబడినది ౫ సృష్టిక్రమ మంతయు నీశ్వరునిపై నాధారపడియున్నది కావున, భగవానుఁడే కర్మాధ్యక్షుఁడని చెప్పవచ్చును ౬ మన కేదో యొక కర్మబాధ్యత యొసఁగఁబడును

---

౧ భ గీ ౯ ౩౦ పోల్చు జాన్ ౨ ౯ ౧౧ ౧౮-౨౦
౨ భాగవతము, ౩- ౨౯ ౩౧
౩ ౩-౨౪ ౨౫ ౪ ౪ ౧౬
౫ ౮ ౧౪ ౬ ౩ ౨-౧౫

మన ప్రవర్తనము ధర్మపోషక మగునట్లుగను, నొకే సమయమున నాత్మ శాంతియుఁ దృప్తియు నొసఁగునదిగను నుండు టవసరము సేవాసక్తచిత్తుఁడైన మానవుఁడు తరించు ప్రవర్తనావిధానము కర్మ మార్గము

గీతాకాలమున సత్కర్మనుగూర్చి యనేక భావము లున్నవి యాగాదిక కర్మల నుపదేశించిన వైదిక సిద్ధాంతము, సత్యాన్వేషణ కర్మ నుపదేశించిన యుపనిషద్విధానము, సర్వకర్మలను నిరసించిన బౌద్ధమార్గము దైవసేవారూపమగు కర్మను బోధించిన ఆస్తికవాదము మున్నగునవి కలవు వీని యన్నిటి నుండియు నొక సమన్వయతత్త్వ మును గీత నిర్మించినది

కర్మవలననే మనకు లోకముతో సంబంధ మేర్పడిన దను విష యమును గీత గుర్తించినది మానవజాతి యందే ధర్మ మర్థవంత మగుచున్నది జగద్వస్తుజాలమునందు బాధ్యతను గుర్తించిన వస్తువు మానవుని ఆత్మ యొక్కటే మానవుఁ డాత్మసుఖమును వాంఛిం చును గాని, దాని నాతఁడు భౌతికపదార్థములలోఁ గనుఁగొన నేరఁడు మానవుఁడు కోరు సుఖము బహురూపమైనది విభ్రాంతచిత్తమువల నను, అక్రమాశాకాంక్షల వలనను లభించు సుఖము తమోగుణాధిక్యము గలది, ఇంద్రియములవలని సుఖము రజోగుణాధిక్యము గలది ఆత్మజ్ఞానసంభవమైన సుఖము సత్త్వసంశుద్ధమైనది ౧ భగవానుఁడే తన యపారకృపావిశేషముచే ప్రపంచమును నడపుచున్నాఁడనియు, తాను స్వతంత్ర కర్తను గాననియు విశ్వసించినప్పుడే మానవున కుత్కృష్టానందము లభించును మానవుని యాత్మ సర్వజగద్వ్యాప్తవంత ర్వర్తియై యున్న ఆత్మను దర్శించినప్పుడే తృప్తిగాంచును ౨ మానవునికి బంధవిముక్తి నొసఁగునది, ఆత్మపరిపూర్ణతను జేకూర్చ నది సత్కర్మ యనఁబడును

[illegible]

౨ ప్లేటో రిపబ్లిక్ ౯

దేవునితో మానవకోటితోఁ, బ్రకృతితో యథార్థమైన యేకత్వము ను బ్రదర్శించునదే ఎక్రమప్రవర్తనము, ఇట్టి ప్రధానమైన లక్షణము లోపించుటయే దుష్ప్రవర్తనము, జగము యొక్క ఏకత్వము మూలసూత్రము, పరపూర్ణతను సమీపింపఁజేయునదే మంచిది, తద్విరుద్ధమైన దెల్ల చెడ్డదే బౌద్ధగీతామతముల కిదియే ముఖ్యమైన భేదము ఉత్తమజీవితమునకు ధర్మమునే బౌద్ధమతము కేంద్రముగాఁ జేసినది కాని ధర్మశీలమునకు, నాత్మసిద్ధికిఁగాని, జగత్కల్పనోద్దేశమునకుఁ గాని గల సంబంధము నుగ్గడింపలేదు మన కృష్ణలో మనము సిద్ధిగాంచకున్నను, ప్రధానమైన దేవుని మహోద్దేశము చెడదని గీత వచించినది సర్వాంతర్యామియైన ఆత్మ, బాహ్యదోషము లెన్ని గోచరించినను, తన స్వచ్ఛతను గోల్పోవఁజాలదు దేవుని సంకల్పము నెఱిఁగి, తన కర్తృత్వమునందు లయ మొనర్చిన కొలఁదియు మానవుఁడు తన పరమార్థమును సాధించును

పరిచ్ఛిన్నులగు జీవు లందరును, దా మవిభక్తమగు నొక శక్తికిఁజెందిన వారమని యెఱిఁగి, సర్వజీవక్షేమము కొఱకై ప్రవర్తింపవలెను తాను సర్వస్వతంత్రుఁడ నను భావమును, దాను జీవానేకత్వముచే బద్ధుఁడ నను భావమును మానవుఁడు త్యజింపవలెను లోకసంగ్రహమే నిజమగు లక్ష్యము సృష్టిశక్తియే లోకమునందుఁ బని చేయును సత్పురుషుఁడై నవాఁడు, దానికి సహకారియై, విశ్వక్షేమంకరప్రవర్తనమును జూపవలెను ఆ జీవుల స్వతంత్రవ్యక్తిత్వమును గీత నిరసించినది అత్యుత్తము లైన వా రత్యున్నత భావములను వహింపవలసినవారే పరిచ్ఛిన్న జీవుల ప్రయత్నములు, దోషపూరితము లగుటచే శుద్ధిని గోరును పాపములను నధర్మములను నిర్మూలించుటకు మను ముపేక్షి చూపరాదు యశోవాంఛతోఁగాని, రాజ్యలోభముచేఁగాని, కాక, ధర్మరక్షణ పరత్వముతో యుద్ధము చేయుమని కృష్ణుఁ డర్జునునకుపదేశించినాఁడు కాని మన మధర్మనాశనమునకై పోరాడునపుడు, దుఃఖవ్యాకులత్వమునకుఁ గారణభూతము లగు రాగద్వేషములు విడిచి,

జ్ఞానులమై సర్వజీవదయాభావముతో యుద్ధ మొనర్పవలెను ౧

ఇంద్రియనిగ్రహము సత్పురుష లక్షణము కామము ఆత్మస్వరూపమును బంధించును వివేకము నది మందగింపఁజేసి హేతువిచారణము నాచ్ఛాదించును నిగ్రహింపని యుద్రేకములకు స్వేచ్ఛ నిచ్చినచో, దేహాంతర్వర్తియైన యాత్మను బానిసగా నొనర్చును ౨ కర్మఫలకాంక్ష లేని నిశ్చలచిత్తమును సమత్వము నలవఱచుకొమ్మని గీత యుపదేశించినది ౩ ఇదియే నిజమైన సన్న్యాసము అజ్ఞానముచేఁ జేయు కర్మత్యాగము తామసకత్యాగము శరీరక్లేశాది భీతివలనఁ జేయు కర్మత్యాగము రాజసకత్యాగము అసక్తచిత్తముతో, ఫలితమువలన భయము లేని చిత్తముతోఁ జేసిన కర్మ, సత్త్వసంపన్నమై ఉత్తమ కర్మ యగును ౪

కర్మ విషయములో సరియగు గీతాభావమును మనము గ్రహింపవలె నను సన్న్యాస ధర్మము నది యంగీకరించదు బౌద్ధుల కర్మనిరసన సిద్ధాంతమును గీత అర్థవంత మొనర్చెను కర్మత్యాగ మనఁగాఁ గర్మఫలత్యాగము, కర్మస్వభావమును శోధించి, బాహ్యకర్మస్వరూపమునకు వెనుకనున్న మానసిక సంస్కారములను వెలువఱచి, స్వార్థనివృత్తిచే వానిని గ్రహింపుమని గీత బోధించినది ౫ కర్మ మానుట లేక నైష్కర్మ్యము నిజమైన ధర్మసూత్రము కాదు నిష్కామకర్మ చేయుటే కర్మయోగము ౬ నరకద్వారములైన కామక్రోధాసూయలను నిగ్రహింపవలెను ౭ కామము లన్నియు దోషములు గావు ధర్మాచరణ కాంక్ష దైవప్రీతికరము ౮ కామముల నున్మూలించుట కాక వానిని శుద్ధి చేయుటే గీతోద్దేశము అన్నమయప్రాణమయ కోశములను శుద్ధిచేసి మనోమయ విజ్ఞానమయ కోశములను నిర్మల మొనర్పవలెను అప్పుడు మనలో నాత్మస్వభావము సంతృప్తిఁగాంచును ౯ కర్మ

౧ ౨ ౫౫ — ౨ ౬ ౪౬ ౭ ౨౮
౩ ౬ ౪౬ ౭-౨౩ — ౪ ౧౩ ౭౮ ౧౧౦౨
౫ ౧౮ ౧౮ — ౬ ౫ ౩ ౧౮ ౪౯
౭ ౨ ౬-౨ ౬౩ ౧౬, ౨౧ — ౮ ౧౧
౯ ప్రాణమునకు బుద్ధి జ్ఞానమునకు దృష్టి ఆత్మకు శాంతి లభించును

స్వాతంత్ర్య మనఁగా కర్మ మానుట కాదు " దేహధారు లొక క్షణమైనను కర్మ చేయకుండ నుండఁజాలరు ౧

"నేత్రము చూడకుండ నుండఁజాలదు,
వినవలదని శ్రోత్రము నాజ్ఞాపింపఁజాలము,
మన కిష్టమున్నను లేకున్నను, మన దేహము
లకు స్పృశించు లక్షణము పోదు "౨

మనకు భూమిపై విశ్రాంతి యెన్నఁడును లేదు, నిత్యక్రియాత్మకమే జీవితము కర్మయే జగచ్చక్రమును నడపుచున్నది, ప్రతి జీవియు నందుఁ దన శక్తి ననుసరించి పాల్గొనక తప్పదు ౩ గీత బయలుదేరిన ప్రకరణమంతయుఁ గర్మోపదేశమునే సూచించును మనకు మోక్షము లభించునందాక కర్మ తప్పదు మనము మోక్షము కొఱకుఁ గర్మ చేయవలెను, మోక్షము పొందిన వెనుక మన మీశ్వర కర్మయందుఁ బాల్గొనవలెను అప్పుడు, చిత్తశుద్ధి, శిక్షణముల కవసరములగు కర్మలు చేయనక్కఱలేదు. సిద్ధపురుషులకు విధినిషేధములు లేవు, వారి విలాసము ననుసరించి వారు ప్రవర్తింతురు కాని ముఖ్య విషయ మేమనఁగా వారేదో యొక కర్మ చేయుదురు ౪

కర్మ యెట్లు చేసిన బంధింపదో యట్టి కర్మ చేయు మని గీతోపదేశము లోకసంగ్రహార్థము పరమేశ్వరుఁడును కర్మచేయుచున్నాఁడు నిర్గుణబ్రహ్మభావము ననుసరించి, భగవానుఁడు స్వయంసంపూర్ణుఁడు నందుచే వాంఛాతీతుఁడు, కాని ప్రపంచక్రమము నాతఁడు నడపుచుండక తప్పదు అట్లే యర్జునుఁడును యుద్ధరూపకమైన కర్మ చేయక తప్పదు ముక్తపురుషులైనను దమవలెనే యితరులు ముక్తిఁ గాంచుటకు సాయపడవలెను మానవసేవయే భగవత్సేవ ౫ లోకహితార్థమును, దైవప్రీత్యర్థమును స్వార్థరహితుఁడై, ఎవఁడు నిష్కామకర్మ చేయునో యాతనినిఁ గర్మ బంధింపదు "కర్మసంగము లేని యున్నత జ్ఞానపీఠమునందున్న నన్ను నే కర్మలు బంధింపవు ౬ ' సన్న్యాస

౧ ౧౮ ౧౧ — ౨ ఎడ్విన్‌వర్డ్సు ౨ — ౩ ౩ ౧౦ ౯౬
౪ బృహదారణ్యకోపనిషత్తు ౬ ౪ ౨౨ శంకరగీతాభాష్యము ౩ ౩౭
౫ ౧౮ ౪౬ — ౬ ౯ ౯ ౪ ౧౩ ౧౪

త్యాగములకు భేదమును గీత యిట్లు చెప్పినది "కామ్యకర్మలు విసర్జించుట సన్న్యాసము సర్వకర్మఫలత్యాగము త్యాగము" ౧ సన్న్యాసముకంటె త్యాగము శ్రేష్ఠతరము మన నిత్యజీవిత వ్యాపారమును మానుకొమ్మని గీత చెప్పలేదు, స్వార్థకాంక్షల నణంచి వేయుమనియే బోధించినది ప్రవృత్తి నివృత్తి సమన్వయ మార్గమునే గీత బోధించినది కేవల నివృత్తి సన్న్యాసము కాంజాలదు హస్తములు పనిచేయుచుండవచ్చునుగాని, మనస్సులోని కాంక్షలు కలంత పెట్టుచునేయుండును బంధించునది కర్మ కాదు కర్మోద్దేశము కర్మను విడచిన అజ్ఞానులు నిజముగాం గర్మ చేయుచునేయున్నారు, జ్ఞాని చేయు కర్మ నిజముగా నకర్మయే" ౨ అంతరంగమున జ్ఞానము, బాహ్యమునం గర్మప్రవృత్తియు నన్యోన్యవిరుద్ధములు గావు గీత ఉపనిషద్భావముతో నీ రెంటిని సమన్వయించినది గీత చెప్పినది నైపుణ్యము గల కర్మ "యోగః కర్మసు కౌశలమ్" ౩

మనము బాహ్యశాసనములకు లొంగి కాక, అంతర్వాణీనినాదాజ్ఞ ననుసరించి కర్మచేయవలెను ఇదియే ఉత్తమకర్మ ఆరిస్టోట లిట్లు పలికినాండు, 'స్వీయాంతరంగ నిశ్చయము ననుసరించి కర్మచేయు నాతం డుత్తముండు, ఇతరులు చెప్పిన ప్రకారంచి చేయువాండు మధ్యముండు" ౪ సంస్కారము లేని వారికి శాస్త్రములే ప్రమాణములు వేదములు చెప్పు విధులు బాహ్యములే, ఆత్మజ్ఞానముచే నుత్తీర్ణులమైనప్పుడు మన మంతస్సాక్షి ననుసరించి కర్మలు చేయునపుడు, వేద విధి మనకు వర్తింపదు

పరిశుద్ధమైన యుద్దేశముతో మనము సర్వకర్మలను జేయవలెను స్వార్థపరత్వముయొక్క సూక్ష్మతరచ్ఛాయలను మనము నుండి తొలగించి, యిష్టానిష్టకర్మలను మమకారమును త్యజించి, కీర్త్యభినందన కాంక్షలను నిర్మూలింపవలెను మనము జ్ఞానము నపేక్షించుచో నిట్టి

౧ ౧౮ ౨ ౨ అష్టావక్రగీత ౧౮ ౬౧

౩ ౨ ౦ ౫౮ ౩ ౩ ౪ ౪ ౨ ౬ ౩౩ ౬

౪ ధర్మశాస్త్రము ౧౪ ౪౩

సత్కర్మచేఁ జిత్తశుద్ధిని సాధింపవలెను స్వార్థపరుఁడు నహంకార మూఢుఁడు నగు వాఁడు తానే లోకమునకుఁ బ్రభుఁవని తలఁచి యింద్రియవిషయములలోఁ బడినవాఁడై పరిభ్రమించు రాక్షసుఁడై, నాస్తికవాదమే తత్త్వార్థముగను, నింద్రియసుఖమే ధర్మముగను నిర్ణయించును ౧.

గీతాధర్మమునందు, గుణత్రయసిద్ధాంతము ప్రముఖస్థానము చూపఁబడినది. ఆ గుణములను మానవుఁడు బద్ధుఁడగుటచేఁ బరిచ్ఛిన్నత్వము కలిగినది. మానసికములైన బంధముల నాత్మ కంటగట్టుట తటస్థించినది. సత్త్వసంశుద్ధమైన ధర్మము కర్మయని చెప్పఁగను, నదియు బంధించును, ఏలన, సుఖసంగాంక్ష సాత్త్వికాహంకారము నుద్భవింపఁజేయును. మోక్షప్రాప్తి కన్నిరకముల బంధనములను నశింపవలెను. ఎంత సాత్త్వికమైనదైన నహంకారము విరోధమై, ఆత్మను జ్ఞానానందములకు బంధించును. సర్వగుణముల కతీతుఁడై, నిర్గుణబ్రహ్మస్థితి నార్జించుటే, మానవుని కర్తవ్యము ౩.

వైదికయజ్ఞ కర్మభావమును మార్చి, తత్త్వజ్ఞానముతో గీత సమన్వయించి, దివ్యక్రియలు యజ్ఞభావమునే సూచించును. ఇంద్రియ నిగ్రహమును, ఆత్మార్పణమును చెప్పు ప్రయత్నములే ఇంద్రియసుఖకాంక్షలను త్యాగము చేయుటే నిజమైన యజ్ఞము. ఎవని నుద్దేశించి యజ్ఞములు చేయుచున్నామో, యాతఁడు సర్వవ్యాపకుఁడైన యజ్ఞపురుషుఁడు. ఈ లోకములోని సర్వవస్తువులును, ఆత్మోద్ధార సాధనము నిమిత్త మీశ్వరుఁడు నిర్మించెనని యెఱిఁగి, నిష్కల్మష బుద్ధితో సర్వకర్మలను చేయవలెను. దానిని ధరించియు, త్యాగము నేమి చేసినను సర్వేశ్వరార్పణముగాఁ జేయుటను యోగమని యుండుండి పనిచేయును, కావున నాఁడే సన్న్యాసియగు నాతఁడై కర్మయోగి ౬.

మానవప్రవర్తనమును గూర్చిన కొన్ని సామాన్యధర్మసూత్రము లను గీత ప్రపంచించినది కొన్నివాక్యములలో నదియు గ్రంథము బోధించి

౧ ౧౬-౮, ४౨ ౨ ౧४.౬ ౩ ౧౮-౨౩
౧४ ౧౮ ౫ ౬ ౨४, ౨ ౬ ४ ౩

నది [౧] గీత వర్ణాశ్రమధర్మముల సంగీకరించినది హీనస్థితిలోనున్న వారొక్కసారిగా నుత్తమస్థితిని బొందఁజాలరు జీవితాభ్యాసములు పరివర్తన మందుటకుఁ జాల కాలము పట్టును, జన్మాంతరములు కూడఁబట్టవచ్చును ఊర్ధ్వగమనమున కవసరమగు చతురాశ్రమముల కనుగుణముగాఁ జతుర్వర్ణవిభాగమును గీత చేసినది వర్ణము గుణప్రధానవని [౨] చెప్పి యే వర్ణమునకుఁ జెందిన వ్యక్తి తా నా వర్ణధర్మము నాచరింపవలెనని బోధించినది [౩] స్వధర్మమనగాఁ దన వర్ణమున కనుగుణమైన ధర్మము నియత ధర్మాచరణమే యీశ్వరారాధనము [౪] సమాజక్షేమమునకై, ప్రతి మానవుఁడు కొంత కర్మను చేయుట దైవోద్దిష్టము వర్ణాశ్రమధర్మ సంకలితమైన జాతి యీశ్వరకల్పితమని గీత నిర్ణయించినది ప్లేటో యిట్టి భావమునే సమర్థించినాఁడు "జగత్పరిపాలకుఁడైన యీశ్వరుఁడు సర్వవస్తువులను, సర్వజీవసంరక్షణమునకును, సర్వజీవోద్ధరణమునకును గల్పించినాఁడు అందుఁ బ్రతిజీవికి సముచితమైన కర్మయుఁ గాలము నున్నది ప్రతి వైద్యుఁడు ప్రతినిపుణకళాకోవిదుఁడు, సర్వజీవసుఖము నిమిత్తమై తన తన పనినిఁ జేయుచున్నాఁడు వ్యష్టి, సమష్టిక్షేమము కొఱకై పనిచేయవలయునే కానిఁ వ్యష్టికొఱకు సమష్టి పనిచేయుదు" [౫] ఆరంభములోఁ గుణప్రధానమైనను, దరువాతఁ గ్రమముగా వర్ణము జన్మ ప్రధానమైనది ఎవని కెట్టి గుణము లున్నవో నిర్ణయించుట సుసాధ్యము కాదు దీనిని నిర్ణయించుటకు జన్మ మొక్కటే సాధనము జన్మగుణ మిశ్రమముచే, వర్ణముయొక్క పరమార్థభావము నశించినది ఒక వర్ణములో జనించిన వారి కా లక్షణములే యెల్లప్పు డుండుననుట కవకాశము లేదు వర్ణవిభాగతత్త్వమునకును, వ్యవహార సత్యమునకును, భేదముండుటచేఁ గ్రమముగా వర్ణవ్యవస్థ శిథిలము కాఁజొచ్చినది నేఁటి మన విజ్ఞానము ననుసరించి, వర్ణవ్యవస్థను నిరసించుట సులభమే కాని, పరస్పర సహకార సద్భావములతోఁ గూడిన యొక సంఘమును

---

౧ ౬, ౬ ౧౨ ౨ ౪ ౧౩

౩ ౨ ౩౧ ౪ ౧౮ ౪౬-౪౮

౫ ధర్మములు ౧౦ అ ౭౦ బి జో పెటర్ వెర్షన్ ౨ ౪౪ ౩ ౨౪౧ ౧౫

నిర్మించి, యందు ద్వేషస్పర్ధల కవకాశము లేకుండఁజేయుటకై చేయఁ బడిన యత్నము వ్యర్థమైనదనుటకు సంది యము లేదు ధనమునకుఁ బ్రాధాన్య మొసఁగక, వర్ణవ్యవస్థ జ్ఞానమునకుఁ బ్రాధాన్య మిచ్చినది ఈ నిర్ణయము పూజ్యమైనదే

ఆశ్రమ చతుష్టయములో నాల్గవది సన్న్యాసము ఇందు మాని వుఁడు జీవిత వ్యాపారమునుండి విరతి పొంద నాహ్వానింపఁబడినాఁడు ౧ వార్ధకమునందు, దేహము కృశించి కర్మచేయుటకు సామర్థ్యము తగ్గి పోయినపుడే యాశ్రమము స్వీకరింపఁదగినదని కొన్ని తావులఁ జెప్పఁ బడినది ౨ స్వార్థవాంఛలను విడిచిపెట్టుటే నిజమగు సన్న్యాసము, ఈ పని గృహస్థులును జేయవచ్చును ౩ సన్న్యసించవలెనని మోక్షము లేదను భావమును గీత యుపదేశించినదని చెప్పుట సత్యము గాదు గీత చెప్పిన పద్ధతిలోఁ జేసిన కర్మవలన జ్ఞానము సిద్ధించును ౪ అహం భావము తొలఁగి, యీశ్వర కర్తృత్వభావము పెంపొందును సిద్ధ సంకల్పమును మన మనుసరించినచో ని ర్ధాంతము బోధపడును ఈ యవస్థలోఁ బూర్ణవై పథ క్తియు నుండును కర్మమార్గమం దీ విధముగా భక్తి జ్ఞానసంకల్పములు మూడును గలవు

మనము పేర్కొనిన భావముల ననుసరించి, సేవామార్గము మోక్షప్రాప్తి యున్నది, కాని పూర్వమీమాంసార్థములోఁ గర్మ కాదు వైదికయాగనిర్వహణము మోక్షము నీయదు అవి సాధనమాత్రములే ఉన్నతజ్ఞానమునకు యజ్ఞములు సోపానములు కాని దైవార్పణ బుద్ధితోడను, స్వార్థరహితముగను నిష్కామముగను చేయు కర్మ, స్వతంత్రముగా మోక్షము నీయఁగలదు, దీనిని జ్ఞానాంగముగా శంక రుఁడు ప్రకటించుటయు, భక్త్యంగముగ రామానుజుఁడు ఎల్కొటయు ననుచితమే వారి సిద్ధాంతములను సమర్థించుకొనుటకే, శంకర రామా నుజాదులు, కర్మమార్గము గన్యంతరమార్గ మని యర్జునుని కుపదేశించు

౧ మనువు ౬ ౮౭ ౨౨ మహాభారతము శాంతిపర్వము

౨ మనువు ౬ ౪౪ ౨ మహాభారతము ఉద్యోగపర్వము ౩౬

౩ భ గీ ౫ ౭ ౩ ౪ ౪౭

టలో, నాతనిని రణోన్ముఖుని చేయుటకై కృష్ణుఁడు ప్రయసంభాషణ చేసెనే కాని, కృష్ణుని యుద్దేశ మది కాదని వాదించిరి ౧ కృష్ణుఁడసత్యబోధనముచే నర్జునునిచే యుద్ధము చేయింపఁబూనెనని మే మంగీకరింపఁజాలము చిత్తశుద్ధికై కర్మచేయువలయునను నజ్ఞానమునందు నర్జునుఁడు లేఁడు జనకుఁడు మున్నగువారు జ్ఞానలోపముచేఁ గర్మలోపములను జేసిన వారనియు మేము భావింపఁజాలము మోక్షసిద్ధ్యనంతరము కర్మకవకాశము లేదని తలఁచుటకును సాధ్యము కాదు జ్ఞానాగ్నిచే స్వార్థకాంక్షలను గాల్చి, కర్మచేయుటే శ్రేష్ఠ మను మతము తనకు బోధింపఁబడిన దని జనకుఁడు చెప్పినాఁడు జ్ఞానసిద్ధి కలిగిన తరువాతఁగూడ దేహపోషణావసర కర్మలు మిగిలియుండు నని శంకరుఁడు నంగీకరించినాఁడు ౨ కొన్నికర్మ లంగీకరించినపుడు ముక్తపురుషుఁ డెంత కర్మ చేయు ననునది నిర్ణయింపఁజాలము ముక్తపురుషుఁడు తిరిగి కర్మ చేయుటవలనఁ గర్మబంధ మేర్పడునని భయపడి మానివేసినయెడల యాతని జ్ఞాన మసంపూర్ణమైన దని చెప్పవలెను ౩ బ్రహ్మపదార్థమునకుఁ బ్రపంచముతో నిమిత్తము లేనట్లే ఆత్మకు దేహముతో నిమిత్తము లేదని యంగీకరించినను, దేహము కర్మాచరణము చేయుట కాటంక మేమి యున్నది? ౪ మానవ ప్రకృతిలో భిన్నత్వము గలదనియుఁ, గొందఱకు నివృత్తి, కొందఱకుఁ బ్రవృత్తి రుచించును గావున, వారి వారి స్వధర్మముల ననుసరించి వారు కృషిచేయ నగుననియు గీత యంగీకరించినది ౫

ఈ ప్రకరణమును ముగించుటకుఁ బూర్వము, మానవునకుఁ గర్మస్వాతంత్ర్యమును గూర్చి గీతాభావములను దెలిసికొన వలసి యున్నది పూర్వజన్మ కర్మ, వంశలక్షణము, శిక్షణము, ప్రస్తుతోపాధులు, మానవుని సంకల్పమును నిర్ణయించును విశ్వమంతయు నొక వ్యక్తిలోఁ బ్రతిఫలించును పరోక్షముగాఁ, బ్రకృతి కల్పించు బంధము దైవశాసనము కాదు "సర్వవస్తువులును దను ప్రకృతి ననుస

౧ శంకరగీతాభాష్యము ౩ ౬ శ్లో, ౬ ౧౨ ౨ ౧౭-౧౧ రామానుజగీతాభాష్యము
౫ ౧ ౩ ౧ ౨ ౩ ౮
౩ ౧౮ ౩ ౩ ౬ ౪ ౪ ౨౧ ౫ ౧౨
౫ మహాభారతము శాంతిపర్వము ౩౩౬-౩౪౦

రించుచున్నవి నిగ్రహ మెట్లు సాధ్యమగును?" ౧ సృష్టి యను తెం
వెనుకనుండి యంత్రకారుని వలె దేవుడు జీవుల నందరను బొమ్మలవలె
నాడించుచుండగా మానవ ప్రయత్నము వ్యర్థ మని తోచును ఈ
సంకల్పము ప్రకృతి బద్ధ మైనచొ మానవున కే స్వాతంత్ర్యము లేదు
బౌద్ధు లాత్మయే లేదనియు గర్మయే పనిచేయుచున్నదనియు చెప్పు
చున్నారు ప్రకృతి పరీతమైన సంకల్పమున కతీతమగు నాత్మ యొక
టున్న దని గీత చెప్పుచున్నది ప్రకృతి యెట్లు బంధించినను, ధర్మ
రంగమున సంకల్పమునకు నిర్ణయస్వాతంత్ర్య మున్నది, మానవునకు
గర్మస్వతంత్రత గల దని గీత విశ్వసించినది తాను జేయ దలచిన
తత్త్వబోధ పూర్తియైన వెనుక, కృష్ణు డర్జునునితో, నీ యిచ్ఛ వచ్చిన
రీతిని జేయు" మని చెప్పెను ౩ ప్రకృతి కాత్మపై నధికారము గల
శక్తి లేదు ప్రకృతినియమములను మనము పాటించితీరవలె నను
నియమము లేదు మన సంకల్ప వికల్పములే ఆత్మవికాసనిరోధకము
లని చెప్పబడెను ప్రకృతిలో మనము నిరోధింపజాలని శక్తులు
కొన్నియు, నిరోధింపగలవి కొన్ని చంచలప్రసరణములు నున్నవని
చెప్పబడెను దృఢచిత్తులు గానివారినే ప్రకృతి చలింపజేయును
విజ్ఞానవిలసితులగు మానవుని ప్రకృతినియమముల నతిక్రమింప
గలరు విజ్ఞానమయమైన సంకల్పముచే వారు సర్వమును నిర్ణయిం
తురు పరిశీలన లేని పశుజీవితమును వారు గడపరు, " ఒక రహస్య
మైన శక్తి పంటిది మానవునిచే బాపము చేయించునదేదియో
యున్నదా ?" దీనికి జవాబు, "కామమే యట్లు పాపములను జేయ
బ్రోత్సహించుచున్నది కామమే మానవుని భూలోక శత్రువు " ౪
కామమును నిగ్రహించి, జ్ఞానముచే శీలమును దిద్దుకొనుటకు
మానవున కవకాశమున్నది శంకరు డిట్లు వ్రాసి యున్నాడు
" శబ్దాదికములైన యింద్రియవిషయములలో, నొక్కొక్క యింద్రి
యమున కిష్టపదార్థ శక్తియు, నవిష్టపదార్థ విరక్తియు జనించును
ఈ సందర్భములో నెచట మానవుని కర్మాధికారమునకును, శాస్త్రోప
దేశమునకును దావున్నదో నేను జెప్పుచున్నాను శాస్త్రోపదేశము నను

---

౧ గీత ౩౮ ౬౦ ౩ ౩౩ ౩౬ ౨ ౧ ౬౧
౨ యథేచ్ఛసి తథా కురు ౧౮ ౬౩ ౪ ౩ ౩౬ ౬ ౩౭ ౬

పరింపఁదలచు నాతఁడు ప్రీతిపూర్వకముగ నాచరింపవలె నను నిష్టానిష్టములను బరిత్యజింప వలెను "౧ కర్మ యొక్క దశయే కాని, పరమావధి కాదు కర్మ నైదు భాగము లొనర్చి యుందదృష్ట మొక భాగమని చెప్పిన గీతావాక్యము వలన నిది స్పష్టమగుచున్నది, అధిష్ఠానము, కర్త, కరణము, చేష్ట, దైవము పంచలక్షణములు ప్రతి కర్మకుఁ గలవు తుదిదైన దైవలక్ష ణమే, అతి మానుషమైన శక్తియు, సృష్టిలోని సర్వజీవుల కర్మల నుచితరీతిని మార్చి, ఫలితము లీయఁ గలదియు నైనది

౧౨ - మోక్షము

జ్ఞాన భక్తి కర్మ మార్గములలో మనము దేని ననుసరించినను, జీవబ్రహ్మైక్యానుసంధానమే అన్నిటికి నేక లక్ష్యమై యున్నది చిత్తము శుద్ధియై, అహంకరము నశించిన యెడల నాత్మ పరమాత్మతో నైక్యమగును మనము మానవసేవతో నారంభించిన యెడలఁ గర్మా నుభవములందే కాక, ప్రాణిజీవములందుఁ గూడ మనము పరమాత్మ సాయుజ్యమును బొందుటతో మన యాత్ర పూర్తి యగును భక్తివలన నానందసమాధి లభించి యందు బ్రహ్మైక్యము తటస్థించును వి భాటను బట్టి పోయినను, తుద కీశ్వరదర్శనానుభవ సాయుజ్య ప్రాప్తి నిశ్చ యము ఇదియే ఉత్తమమైన మతము, ఆత్మజీవితము, లేక పూర్ణ జ్ఞానావస్థ యని చెప్పవచ్చును

సిద్ధావస్థలోఁగలుగు ననుభవజ్ఞానము నెద్దని చేకూర్చు జ్ఞానము వేఱు, మోక్షము లేక యాశ్వరసాక్షాత్కారము భక్తిఫలము కాని, కర్మఫలము కానియెంత సాన్నిధ్యమునకుఁదోడ్కొనిపోఁగల్గినను, జ్ఞానము కానేఁజా లదని శంకరుఁడు చెప్పినది యథార్థము అది అనుభవజ్ఞానము లేక ప్రత్యక్షదర్శనము ఇట్టి ప్రత్యక్షానుభవమునకే భిన్నమార్గములు కల్పిం పఁబడినవి సాక్షాత్కారసిద్ధి నొసగు భిన్నమార్గముల విలువను గీత సరిగా నిర్ణయింపలేదు 'నన్నుఁదెలిసికొనుటకు యత్నింపుము నన్ను ధ్యానింపలేకున్నచో యోగము సభ్యసింపుము ఇట్టి యభ్యాసమున కసమర్థుఁడ వగుదేని, నీవు చేసిన సర్వకర్మములను నా కర్పించి, నన్ను

౧ శంకరగీతాభాష్యము ౩ ౪

సేవింపుము ఇదియు నీవు చేయలేకున్నచో, ఫలాసక్తిని విడిచి, నీ స్వధర్మము నాచరింపుము ' ౧ మఱియు ' నిరతాభ్యాసము కంటె జ్ఞాన ముత్కృష్టతరమైనది, ధ్యానము జ్ఞానము కంటె శ్రేష్ఠతరము, ధ్యానముకంటెఁ, గర్మఫలత్యాగము శ్రేష్ఠతరము, త్యాగముచే శాంతి లభించును "౨ ప్రతి మార్గ మొకప్పుడు శ్రేష్ఠతర మని చెప్పఁ బడెను ౩ గీతాకారు నభిప్రాయములో నే మార్గమైనను బనికివచ్చును! ఎవని కే మార్గము మంచిదో, గీత నిర్ణయింపక, వ్యక్తులకే విడిచి పెట్టెను కొందరు ధ్యానముచేతను, గొందరు తత్త్వవిచారణచేతను, గొందరు కర్మచేతను, గొందరు సేవచేతను, మృత్యువును దరింతురు " ౪

మోక్షమే పరమగతి జ్ఞానము, మోక్షము, మోక్షమార్గముకూడ నను నర్థములో వాడఁబడినది జ్ఞానశబ్దమున కీ ట్లర్థద్వయి మున్నదను సంగతి నెఱుఁగక కొందరు, జ్ఞానమార్గ మితర మార్గములకంటె శ్రేష్ఠతర మైనదనియు, సమాధ్యవస్థలో బ్రహ్మానుభవజ్ఞానమే మిగిలి, భక్తి కర్మ లదృశ్యము లగుననియు వాదించిరి ఈ వాదమునకు సమర్థనీయ మగు నాధారము లేదు

మోక్ష మనగాఁ బరమాత్మతో నైక్యము, దీనికే, ముక్తి బ్రాహ్మీ స్థితి, నైష్కర్మ్యసిద్ధి, నిస్త్రైగుణ్యపదవి, కైవల్యము, బ్రహ్మభావము మున్నగు నామము లుపయోగింపఁబడినవి అట్టి బ్రహ్మానుభవ స్థితిలో సర్వైకత్వభావము కలుగును ఆత్మలో సర్వజీవులు నున్నవి సర్వజీవులలో నాత్మయున్నది ' ౫ వైదిక కర్మాచరణము, యజ్ఞ కలాప నిర్వహణము, మున్నగు సత్క్రియాజాలమువలన లభించు ఫలము మోక్షఫలముతో సరిపోదు ౬

సిద్ధావస్థలోఁ గర్మ కెట్టి స్థానమున్న దను విషయములలో భిన్నాభి ప్రాయము లున్నవి అట్టి స్థితి ప్రజ్ఞావస్థలో జీవుని ప్రత్యేక వ్యక్తి త్వము నిలిచియుండునో లేదో సుస్పష్టముగా వచించి యుండలేదు

[illegible]
[illegible]

గీత, మోక్షావస్థనే, సిద్ధి యనియు పరాసిద్ధి పరాంగతి 'పదమనామయమ్', 'శాంతి', 'శాశ్వతం పదమవ్యయమ్' మున్నగు మాటలతోఁ జెప్పెను ౧ ఈ నామముల వలన నా స్థితిలో వ్య_క్తిత్వ మున్నదో లేదో స్పష్టము కాలేదు ము_క్తపురుషులకు వ్యవహారప్రపంచ వ్యాపారములతో నిమి_త్తముండ దని చెప్పు వాక్యములు కొన్ని కలవు వారికిఁ బ్రత్యేక వ్య_క్తిత్వమే లేదు గనుక కర్మావకాశమును లేదని చెప్పుదురు ద్వైతమదృశ్య మగుటచేఁ గర్మ కవకాశమె పోయినది ము_క్తపురుషుఁడు నిర్గుణుఁడు అతఁడు పరమాత్మతో నేకాత్ముఁ డగును ౨ ప్రకృతియే కర్మ చేయుచున్నదనియుఁ, బరమాత్మకుఁ బ్రకృతి పరిణామ కర్మలతో సంబంధము లేదనియు మనము నిశ్చయించినచో నప్పుడు సిద్ధావస్థలో నహంకారము కాని, సంకల్పము కాని, వాంఛ కాని లేదని చెప్పవచ్చును సిద్ధావస్థ గుణరూపాతీతమైనదనియుఁ, బూర్ణశాంతి స్వాతంత్ర్యములు గలదియు నగును అది కేవలము మృత్యువును జయించునదే కాదు ఏ స్థితియందాత్మ తనకు జన్మమృత్యువులు లేవనియుఁ, బరిణామ *శల కతీతమైన, అనంత శాశ్వతబ్రహ్మాత్మభావము లభించిన దనియు, నెఱుఁగునో యా బ్రాహ్మీస్థితి నద్ధించును శంకరుఁ డిట్టి వాక్యములను గైకొని, గీతలోని మోక్షమును సాంఖ్యుల కైవల్యావస్థతో సమానమైనదిగాఁ బ్రకటించినాఁడు ము_క్తి హొందిన వెనుక మనకింకను దేహము నిలిచియున్నచోఁ, బక్వఫలముయొక్క డొలక రాలిపోవునట్లు, దేహము పతన మగువఱకుఁ బ్రకృతియే దానియందుఁ బని చేయుచుండును అప్పుడు సద్ధాత్మ దేహకర్మలతో నెట్టి సంగము లేక యుండును దేహమున్నంతకాలము, కర్మవ్యాపార ముండునని శంకరుఁడు నంగీకరించెను ప్రకృతి కల్పితోపకరణములనుండి మనము విడివడఁజాలము జీవన్ము_క్తుఁడు సదేహుఁడై, బాహ్యప్రపంచ పరిణామముల నెఱిఁగియు నందుఁ జిక్కుపడఁడు, కాని ము_క్తపురుషుని స్వరూపము పూర్ణదైవస్వరూపముగా మార్పు నొందునను సూచన గీత యిచ్చి యుండలేదు ఆత్మ శరీరములు పూర్ణసామ్యము లేని భిన్న

---

౧ [illegible]

[illegible]

౩ ఆత్మైవ ... మద్భావం యాతి ... [illegible]

స్వరూపములు, దేహాభిమాన నాశనముతో నాత్మ పరిపూర్ణత నందును ఈ భావములో, నిర్గుణ బ్రహ్మవస్థకుఁ గర్తృత్వమును బ్రహ్మ మాపాదింపఁ గాలము,ఏలన, సర్వకర్మ పరివృత్తికి హేతుభూతమైన అహంకారము, సగుణ వ్యక్తిత్వము నిచట నశించినది అహంకార పూర్ణనాశనముతో నభ్యుదయమునకుఁ జరమదశ బాప్తించును కాని నిర్గుణ బ్రహ్మ వస్థను గూర్చిన మన భావములు పూర్ణములు గావని శంకరుఁడు స్పష్ట పఱిచెను మనుజజ్ఞానదృక్పథము నుండి పూర్ణ బ్రహ్మవస్థను గనుము గ్రహింపఁజాలము ఈ యుద్దేశముతో, జీవానేరత్వమును జప్పు గీతా శ్లోకములు నిర్గుణబ్రహ్మవస్థను వర్ణించునవి కావని యాతఁడు నిశ్చయించెను

సిద్ధపురుషులకును గర్మావకాశ మున్నదని చెప్పు కొన్ని శ్లోకములు గలవు పూర్ణజ్ఞానులైన మహాత్ము లీశ్వరుని పలెనే, తాయిను లోకమునఁ గర్మచేయుదురు ౧ సిద్ధాంస్థ, బ్రహ్మమందు లయమగుట కాదు, ప్రత్యేక వ్యక్తిత్వముండును ముక్తాత్మ, పరమాత్మస్థుఁడయ్యు, సందేహాంశమాత్రవ్యక్తిత్వమును గలిగియుండును సర్వసృష్టి వస్తుజాల మందు నిండి యుండినను, పురుషోత్తముఁ డెట్లు కర్మ చేయుచున్నాఁడో అటులే, ముక్తపురుషులును చేయవలెను ఉత్తమగతి పురుషోత్తమ సాయుజ్యమే ౨ ఈ గతిని బొందినవానికిఁ బునర్జన్మము లేదు వాఁ డీశ్వర సదృశుఁ డగును ౩ మోక్షమనఁగా, జీవ శాశ్వత నాశనము గాదు, దేవుని సాన్నిధ్యమునందుండి స్వేచ్ఛానందము ననుభవించు స్థితియే 'నా భక్తులు నన్నుఁ జేరుదురు ४ మోక్షమునందుఁగూడ, జ్ఞాని ప్రత్యేకవ్యక్తిత్వమును గలిగి యుండునని గీతాకారు నభిప్రాయము ఈశ్వరసారూప్యము ౫ కలుగునని చెప్పిన గీతావాక్యములు కొన్ని యున్నవి మోక్షము దేవునితో సమానత్వము గాక, సదృశ్యమే అమృతత్వ మనఁగా దేవుని దివ్యకాంతిలో నుండఁగలుగుట ముక్తా వస్థలో మనము వేఱుగానే యుందుము, కాని కాలసర్వకిల్బిషులమై,

౧ ४ ౧౪-౧౫ ౨ నివసిష్యసి మయ్యేవ
౩ ౧౪ ౧ ४ ౦ మద్భావ మాగతాః ४ ౭ ౨౩ ౮ ౫ ౯
౫ ౧౪ ౨ మమ సాధర్మ్యమాగతాః

సర్వసంగ సర్వసంశయబంధవిచ్ఛేదముచేసి స్వాధీనాత్ములమై జగత్కల్యాణక్రియాపరతంత్రులమై యుందుము మన మపుడు నిర్గుణులము కాము రజస్తమముల నడఁచి, సత్త్వగుణైకదీప్తులమై యుందుము ౧ రామానుజుఁ డీ భావమును సమర్థించి, ముక్తపురుషుఁడు దైవముతో నిత్యయుక్తుఁడై, తన జీవితమునం దట్టి మహామను బ్రదర్శించునని వాదించినాఁడు అతని దివ్యతేజమునుండి జ్ఞానము ప్రవహించును దేవునియందలి భక్తి ప్రేమలలో నాతఁడు నిమగ్నుఁడై పోవును ఇచట సిద్ధావస్థలో మన మున్నతము, సంశుద్ధమునైన ప్రకృతిలక్షణములను గలిగియుందుము మనము దేవుని యందుండి, దేవునియందుఁ బని చేయుదుము అనగా, కర్మకేంద్రము, జీవక్షేత్రమునుండి దైవక్షేత్రమునకు మాఱును దైవశక్తి, సర్వవస్తురూపములు ధరించి, వానిలో స్పందించుచున్నట్లు మనకు గోచరించును ప్రతి జీవియుఁ దన కేంద్రావధులు నీశ్వరుని యందున్న వని యెఱుఁగును బ్రహ్మానుభవస్థితిలోఁ గూడ జీవికిఁ బరిశుద్ధాత్మ వ్యక్తిత్వ మున్నదని రామానుజసిద్ధాంతము

ముక్తపురుషుఁడు నిర్గుణబ్రహ్మమందు లయమొంది, ప్రపంచ ఘోషాతీతమైన శాంతిని బొందునని యొక భావమును, ఈశ్వరసాన్నిధ్యమును మా తమే పొంది క్షుద్రకాంక్షలచే జనించు దురంతదుఃఖముల కతీతమైన నిత్యసుఖప్రాప్తి గలిగి శుద్ధాత్ములమై యుందు మని యింకొక భావము నితరేతర విరోధములై యున్నవి గీత మతగ్రంథ మగుటచే సగుణదైవమూర్తి తత్త్వము నంగీకరించి పోషించినది, మానవునిలోని యాత్మ, జ్ఞానశక్తులు, ప్రేమౌదార్యములు పూర్తిగాఁ గలదైవ సదృశస్థితి నందుట కర్తవ్య మని యుపదేశించినది దీనిని బట్టి గీతాతత్త్వము ఉపనిషద్విరుద్ధమని తలఁపరాదు ఇందలి విరుద్ధమైన దొక్క యంశమును గూర్చి మాత్రమే, నిర్గుణబ్రహ్మమా సగుణదైవమా పరమసత్య మనునది గీతాతత్త్వచర్చా సందర్భములో గీత ఉపనిషత్ప్రతిపాదితమైన నిర్గుణ నిరాకార బ్రహ్మభావమునకు వ్యతిరేకము గాదనియు, మన మతానుష్ఠానదృక్పథము ననుసరించి, నిర్గుణ బ్రహ్మమే సగుణమైన పురుషోత్తమ రూపమున గోచరించుననియుఁ

౧ శాంతరజసమ్ ౬. ౨

జెప్పియున్నారము. పరిమితమైన మానవబుద్ధి కింకొక యుపాయము లేదు అందుచే నీ రెండు భావములును, నిర్గుణబ్రహ్మమును గూర్చిన బుద్ధి, జ్ఞాన, అనుభవజ్ఞానములచే గల్పితములైన ద్వివిధరూపములని మనము చెప్పుకొనవచ్చును. మన అజ్ఞానదృష్టికి నిర్గుణబ్రహ్మము నిష్క్రియాత్మకమైన లోకసంబంధము లేని యొక అతత్త్వముగ నుండి, కర్మ కవకాశము లేనట్లు తోచును. మానవదృక్పథమునుండి మనము దానిని గ్రహింపవలయు నన్నచో రామానుజుని తత్త్వమే తప్ప గత్యం తరము లేదు. నిర్గుణ సగుణ బ్రహ్మ లొకటే యని చెప్పుటకు గీత, పూర్ణా నుభవావస్థలో మాత్రమే యట్టి యేకత్వము గోచరించుననియు నది యెట్లో చెప్పుట సాధ్యము కాదనియుఁ జెప్పినది. నిర్గుణబ్రహ్మము వలెనే ముక్తపురుషులు నిర్గుణత్వము నొందినను, సగుణుడై వమువలెనే, వ్యక్తిత్వము కలిగి ప్రత్యేక వ్యక్తిత్వములను బ్రవర్తింతురు. ఈ విధముగా గీత నిరా కార నిర్గుణ శాంతబ్రహ్మ భావమును, సాకార సగుణ క్రియాత్మకశక్తిరూప పురుషోత్తముని భావమును సమన్వయించినది.

మరణానంతరము ముక్తజీవావస్థ యెట్టిదైనను, దేహావసాన పర్యం తము ముక్తపురుషుఁ డేదో కొంత కర్మ చేయవలయు నన్నది. ఈ కర్మ ప్రకృతియే చేయునని శంకరాచార్యుఁడును, దేవుఁడే చేయునని రామానుజుఁడును జెప్పిరి. కర్తృత్వాహంకార రహితమైన కర్మ నిట్లు రెండు విధములుగాఁ జెప్పిరి. విశృంఖలమైన స్వేచ్ఛతో, సంతరంగ మున నానందము, శాంతియు వెల్లివిరియుచుండఁ, దానుజేయు కర్మకు బాహ్యోపకరణములపై నాధారపడక, ముక్తపురుషుఁడు తన కర్మను నిర్విఘ్నముగాఁ గొనసాగించును. ముక్తపురుషులకు సంశయ సంజాతక్లేశభారం మిసుమంతయు నుండదు. వారి ముఖవిలాసములో సిజ్ఞానాంధకార లేశమునకుఁ దావుండదు. వారు తమ జ్యోతిర్మయావలోక నములచే, నిశ్చయ గంభీరకంఠధ్వనిచే, వారి యనుభవ విశ్వాసము లమోఘము లని స్ఫురింపఁజేయుదురు. దేహావసరములు కాని, కామ ములు కాని, వారిని స్వాధీన మొనర్చు కొనఁజాలవు. సంపద్విపత్తులు వారికి నిర్వదైన్యముల నొసఁగవు. చిత్తచాంచల్య భయ క్రోధములు వారెఱుఁగరు. వారు నిత్య ప్రసన్నమనస్కులై, స్వచ్ఛబాల్యముఖ

సరోజవిరాజమానులై యుందురు ౧

ముక్తజీవి పుణ్యపాపముల కతీతుఁడు, పరిపూర్ణతచే ధర్మము నాతఁ డతిక్రమించినాఁడు అతఁ డాత్మజ్ఞాన పరిపూర్ణతచే విశ్వవిశాల మగు సౌందర్యము, సామర్థ్యము, తేజము కలిగి, నీతి సూత్రముల కతీతుఁడై ప్రవర్తించుచు పునర్జన్మ హేతువగు నేదేని పాపకర్మ నాతఁ డాచరించినను దానివలన నాతఁడు బద్ధుఁడు కాఁడు సామాన్య మానవసమాజమును బంధించు నియమము లాతనికి వర్తింపవు ముక్త పురుషుఁడు, పూర్ణనిరంకుశవ్యక్తిత్వమును గలిగియుండునని గీత భావించినది నీట్షే తత్త్వజ్ఞుఁడు ప్రకటించిన మానవాతీత పురుషుని వలె (Super man) దుష్టులు, నల్పులు, నసమర్థులునగు వారియెడ నోర్పు చూపఁజాలని ప్రవర్తనము నీ ముక్తపురుషులు లోకములో బ్రదర్శించిన యెడల దీని సిద్ధాంతము ప్రమాద సంభరితమైనదగును గీత చెప్పు ముక్తపురుషులు సాంఘిక నియమములను బాటింపకున్నను నవి గౌరవింపఁదగిన వని నిస్సంశయముగాఁ బ్రకటించిరి ముక్తు లైన మహాత్ములు తాము క్లేశము నొందకుండుటే కాక, యితరులకు నే క్లేశములను గలిగింపరు ఆ లోకహితార్థము జీవించుటే వారి ప్రకృతిగా నుండును లోకములోని సర్వజీవులయెడల ని మహాత్ములగు ముక్తపురుషులు సమత్వమును గలిగి యుందురు వారు సజీవమగు నాత్మజ్ఞానచేతస్కులై, సాంఘిక నియమానుష్ఠానముచే మానవు లాత్మ వికాసపరిపూర్ణత సంపాదించవలెనని బోధింపఁ జూతురు వారిలో దైవసంకల్ప మెట్లు గోచరించిన నట్లు నిర్మల కర్మాచరణ మొనర్చుచుందుర

గీత యొక్క నైతికసమాజము సంగీకరించినను, ధర్మాతీత సమాజము నొకటిఁ బ్రకటించెను సంఘముతో సంబంధము లేని అనంతా భ్యుదయావకాశము వ్యక్తికిఁ గలదని గీత బోధించెను బ్రాహ్మణ సంఘ వర్ణ ధర్మము లన్నిటికి నతీతుఁడు ఇది మానవుఁడు సంపాదింపఁగల మహోత్కృష్టపదవి భార్యాసుతాదికసర్వబాహ్యసంబంధములను విస

౧ బాలభావస్తథా భావో నిర్భింతో యోగ ఉచ్యతే జ్ఞానంం కలిసి తంలేము

౨ ౨౨ ౧౫

ర్జించి. తాను దన యీశ్వరుఁడు గలిసి, వనగుహాంతరమున నేకాంత వాసియై, సంపూర్ణసంతుష్ట నొందగల శక్తి మానవున కిచ్చున దీ సన్న్యాసి ధర్మము ఇది సంసారమునుండి పలాయనధర్మము కాదు, అతఁడు సంఘమునకు దూరస్థుఁడై యున్నను, సర్వజీవకృపాపరతంత్రుఁడై జీవించును కైలాసశిఖరముపై ధ్యానగతుఁడై యున్న పరిపూర్ణ సన్న్యాస చక్రవర్తియగు శివునివలె, లోకకల్యాణము కొఱకు విషమైనఁ ద్రాగును

పరిశీలిత గ్రంథములు

౧ తెలాంగ్, భగవద్గీత, యస్ బీ ఇ వాల్యుము ౮

౨ తిలక్ గీతారహస్యము

౩ అరవిందఘోషు! గీతారహస్యములు

భారతీయ తత్త్వశాస్త్రము

దశమాధ్యాయము

బౌద్ధమత స్వరూపము

౧

బౌద్ధమతశాఖలు

బుద్ధుని జీవితకాలమునందే, అనుచరులలో ౧ భేదాభిప్రాయము లుద్భవించినవి కాని, యాతని మహత్తర వ్యక్తిత్వ ప్రభావముచే వృద్ధి నొందఁజాలక పోయినవి ఆతని మరణానంతర మా భేదములు బహిర్గత ములైనవి రాజగృహమందు మొట్టమొదట సంకలనము చేయఁబడిన వియు, నేఁటికిని సిలోనునందు నిలిచి యున్నట్టివియు త్రిపిరములు ధేరవాదములోని వని హీనయాన శాఖస్థులు నమ్ముదురు ఈ ప్రథమ సంఘ సమావేశము, విశేష ప్రతిఘటన మున్నప్పటికిని, సన్న్యాస ధర్మకాఠిన్యమును గొంత సడలింప యత్నించినది దీని యనంతర మొక నూఱేండ్లకు వైశాలియందు రెండవ సంఘ సమావేశము జరిగి నది ఈ సభయందు వినయ సిద్ధాంతాచరణములు పరిశీలింపఁబడిఁ నియమాతిక్రమణాచారముల నేమైన నంగీకరింప వలెనా లేదా యను విషయము చర్చింపఁబడెను తీవ్రవివాదమైన వెనుక, సంప్రదాయవాదు లైన స్థవిరులు౨ లేక వృద్ధులు, నియమోల్లంఘనములను నిరసింపఁ

౧ దేవదత్తుని యత్నములు నవలోకింపుఁడు ౨ పాళీభాషలో థేరులు

24

గల్గిరి. అభ్యుదయపక్షమైన మహాసాంఘికులు, సభలోఁ దా మోటుపడి నను, నధికసంఖ్యాకమైన యనుచరవర్గమును గలిగియుండిరి. వీరంద ఱును గలిసి మహాసంగీతి యను నొక సభ నడిపిరి. ఈ సభాంశావర్ణ నము, సనాతనుల దృక్పథమునుండి రచింపఁబడినది దీపవంశ గ్రంథ మునఁ గలదు [1]. ఈ సభ మతమును ధ్వంస మొనర్చెననియుఁ, బూర్వమతగ్రంథములను విచ్ఛేద మొనర్చెననియు, నికాయములందలి సిద్ధాంత ప్రవచనములను దాఱుమాఱొనర్చెననియు, బుద్ధోపదేశమందలి యుద్దేశమును నాశ మొనర్చెననియు వర్ణింపఁబడినది. సనాతనాభ్యు దయ వర్గముల మధ్యమందు వివాదాంశములలో ముఖ్యమైనది బుద్ధత్వ ప్రాప్తివిషయము. వినయధర్మముల మార్పు లేని సత్ప్రసూనుష్ఠా ముపై నది యాధారపడియున్న దని స్థవిరులు వాదించిరి. బుద్ధపదవి ప్రతిమానవుని యం దంతర్నిహితముగా నున్న దనియు దానిని సక్రమా విష్కరణము చేయుటచేఁ, బ్రతివ్యక్తియుఁ దథాగతస్థితిని బొందవచ్చు ననియు నభ్యుదయ వర్గీయులు వాదించిరి. స్థవిరవాదము పరంపరగ వచ్చిన నేఁటి సిలోను బౌద్ధుల ధర్మమని చెప్పుదురు. బౌద్ధమతము క్రీ. పూ. రెండవశతాబ్దియందే, పదునెనిమిది శాఖలుగాఁ జీలి ప్రతిశాఖయుఁ దనదే సరియైన ప్రాచీనబౌద్ధమని సమర్థించెను. తరువాత నశోకుని కాలము వఱకు బౌద్ధమత మెట్లు నడచినదో మనకుఁ దెలియదు. బుద్ధునికి రెండు న్నర శతాబ్దుల యనంతరము, మౌర్యచక్రవర్తియైన అశోకుఁ డీ మతమును స్వీకరించుటతో నిది విశేషవ్యాప్తి నొంద నారంభించెను. బుద్ధుని మరణానంతరము మూఁడుశతాబ్దులవఱకు, నాఁటి హిందూమత శాఖగానున్న బౌద్ధమతము, ముఖ్యముగా నశోకచక్రవర్తి కృషివలనఁ బ్రపంచమతమై విలసిల్లినది. ఆ కాబూలు ప్రాంతమునుండి గంగా నదీముఖ ప్రదేశము వఱకును, హిమాలయముల నుండి వింధ్యపర్వత శ్రేణివఱకును వ్యాపించిన తన రాజ్యమునందంతటను, శాశ్వతములై యుండఁగల స్థూపములను నిర్మింప నశోకుఁ డాజ్ఞాపించెను. కాశ్మీరము

[1] ... బుద్ధుని మరణానంతర మొకటి న్నర శతాబ్దుల కాలమందు బౌద్ధమత మెట్లు నడచినదో చెప్పుట కాధారములు ... రైస్ డేవిడ్సు బౌద్ధభారతవర్షము ... చూడుఁడు ...

నుండి సిలోనువఱకుఁగల దేశములోని వివిధభాగములకును, దన రాజ్యములో లేని యితర ప్రాంతములకును, నాతఁడు మతప్రచారకుల నంపెను మతప్రచారకుల నాతఁడు సిరియాప్రభువు రెండవ ఆంటియోకస్ వద్దకును, ఈజిప్టుపరిపాలకుఁడగు రెండవ టోలెమీ వద్దకును, మాసిడోనియా చక్రవర్తి ఆంటిగోనస్ గోమటోస్‌వద్దకును, సైరిన్ రాజగు మాగస్ వద్దకును, ఎపిరస్ సార్వభౌముడగు రెండవ అలెగ్జాండరు వద్దకును బంపెనని పదుమూడవశాసనము చెప్పుచున్నది క్రీ పూ ౩వ శతాబ్దిని బౌద్ధమతము కాశ్మీరము సిలోనులందుఁ బ్రవేశించి, క్రమముగా నేపాళము టిబెట్టు, చైనా, జపాన్, మంగోలియా దేశములలో వ్యాపించెను అశోకపుత్రుఁడగు మహేంద్రుఁడు, సిలోనునందలి బౌద్ధమఠాధిపతిగాఁ జేయఁబడెను బౌద్ధ మతమునఁ దలలెత్తుచున్న నూత్న భావములను జూచి, అశోకుఁడు బౌద్ధమతములోని ధర్మము నెక్కుడుగాఁ బ్రచారము చేసెను ౧ బౌద్ధమత సన్న్యాసులకుఁ గల్గిన గౌరవప్రతిష్ఠలఁ జూచి, సంశయశీలురు పెక్కురందుఁ జేరిరి మహావంశగ్రంథము చెప్పిన రీతిని, ' మతద్రోహులు స్వార్థప్రయోజనము లాశించి, కాషాయాంబరముల ధరించి తమకుఁ దోచిన భావములనే బౌద్ధమతధర్మము లని ప్రకటించి, తమకుఁ గలిగిన సంకల్పమే ధర్మమని ప్రచురించిరి "అమొగ్గలి పుత్రుఁడైన టిస్సా అధ్యక్షతక్రింద మూఁడవమత మహాసభ, మతమును శుద్ధిచేసి కాపాడు నిమిత్తము పాటలీపుత్రమందు సమావేశమయ్యెను

చాలవఱకు దేశాంతరులై భారతవర్షమును బరిపాలించుచున్న యవనులు, శాకులు క్షాత్రప, శాతవాహన పహ్లవ కుషాణాదులు వెంటనే బౌద్ధమతావలంబులైరి దక్షిణ పశ్చిమదిశ లందు బ్రాహ్మణమత ప్రతినిధులగు భూపాలురు గొంచయున్నను, నధిక సంఖ్యాకులు బౌద్ధులైరి

---

౧ అశోకుఁడు తం శాసనములలో నొకదానియందు కనకముని స్తూపమును రెండవమారు స్థాపింపుమని యాజ్ఞాపించినట్లు చెప్పినాఁడు స్తూపనిర్మాణములు తీర్థయాత్రలు మున్నగువానికిఁ బ్రజ లలవాటుపడియున్నట్లు తెలియుచున్నది కనకముని పూర్వబుద్ధుఁడను విశ్వాసమువలన బుద్ధపరంపరయందుఁ బ్రజలకప్పుడే విశ్వాస మేర్పడియుండెనని స్పష్టము

క్రీ. పె. ప్రథమ శతాబ్దిలో రాజ్యము చేసిన గుప్తులకాలమున బ్రాహ్మణ మతము పునరుజ్జీవిత మైనది. చంద్రగుప్తుని మధురశాసనములు స్కందగుప్తుని బీహారు శాసనములు సముద్రగుప్తుఁ డొనర్చిన అశ్వ మేధమును వర్ణించినవి బ్రాహ్మణమత పునర్విజృంభణమును దెల్పు నితరాధారము లనేకము లున్నవి. శివ విష్ణుమతశాఖలు జనసామాన్య ములో వ్యాపించినవి. వాసవదత్తలో సుబంధుకవి, జైమిని శిష్యులు బౌద్ధసిద్ధాంతమును ఖండించిరని వ్రాసియున్నాఁడు. బౌద్ధుల ముఖ్యభాషయగు ప్రాకృతము, సంస్కృతభాషచే నతిక్రమింపఁబడె నని నాఁటి బౌద్ధసంస్కృతశాసనములే తెల్పుచున్నవి. బ్రాహ్మణ మతము ననుకరించి, బౌద్ధమతము బుద్ధునే దేవునిగాఁ జేసి, బుద్ధుని విగ్రహములను స్థాపించి, సగుణమూర్తి కారాధనములు జరుపు దేరి, కనిష్కుని సమకాలికుఁడగు నాగార్జునుఁ డిట్టి విధానమునకు రూప మొసఁగి మహాయాన బౌద్ధశాఖను స్థాపించెను. తనికిఁ బూర్వమే యిట్టి పూజాపద్ధతులు పెంపొందియున్నవి. దేరవాదులనుండి ... సాంఘికులు చీలిపోయిన యుద్యమము మహాయానబౌద్ధశాఖగాఁ బరిణ మించినది. పూర్వ బౌద్ధక్షీణదశ, మహాయానశాఖావిర్భావము, బ్రాహ్మణమతపునర్వికాసము నేకకాలమునందే జరిగినవి. కనిష్కుని కాలమున పంజాబులోని జలంధరునగరమున జరిగిన సభలోని సిద్ధాం తములను మహాయాన మనుసరించును. మూలసిద్ధాంతమును విస్తరించి నూత్నభావములను జేర్చి, జనసామాన్యుల మూర్ఖవిశ్వాసవైచిత్ర్యము లింటు విశేషముగాఁ గల్పించియున్నారు. హీనయానము పాళిభాషా న్వితమైన పూర్వశాఖ, మహాయానము సంస్కృతభాషాంచితమైన నూతనశాఖ. అది బౌద్ధమతము యొక్క మూలరూపమును, బుద్ధుఁ డుపదేశించిన వైజ్ఞానిక, సన్న్యాస, పవిత్రధర్మములను, తాను రక్షించు, పోషించుచుంటినని హీనయానము చెప్పును. మహాయానము యోగ, దైవ, భక్తి తత్త్వముల నభివృద్ధిచేసెను. సిలోను బర్మాలలో హీన యానము తన యౌన్నత్యము నిలుపుకొనఁగా, మహాయానము నేపాళ

౧ ... కీ పూ
౨ సేబిష్ట ... ...

చైనా దేశములం దభివృద్ధిపొందెను బాహ్యచ్ఛిపంచముతో సంబంధము లేని యాంతరంగికదృష్టి హీనయానమునకును, లోకపరిస్థితుల ననుస రించి, వ్యవహారదృష్టిగల మహాయానమునకును నిట్టి భేదము, బౌద్ధ మతచరిత్రములోఁ దుదివఱకుఁ గోచరించును మహాయానము సర్వ జనోపకారియైన మార్గము, హీనయానము కొలఁదిమందికే పొంద సాధ్యమగు సల్పమార్గము హీనయానమును ముఖ్యమతముగా నంగీక రించిన దక్షిణాపథము కనిష్కుని పథ సంగీకరింపలేదు దక్షిణమున సిలోను మున్నగు చోటులందు వ్యాప్తిగాంచిన కారణమున హీనయా నము దక్షిణ బౌద్ధమనియు, నుత్తరదేశములందు మహాయానము టిబెట్టు, చైనా, మంగోలియా, కొరియా, జపాన్, మున్నగు చోటు లందు వ్యాపించిన కారణముచే మత్తర బౌద్ధమనియుఁ బిలువఁబడెను కాని యీ విభాగము స్థిరమైనది కాదు రైస్‌డేవిడ్సు ఇట్లు ప్రకటించి నాఁడు "దక్షిణోత్తర బౌద్ధశాఖ లనఁబడు వానియందు, నేఁడుకాని, పూర్వముకాని, భాషయందుఁగాని, భావములందుఁగాని యెట్టి ఆంత రంగిక పమన్వయము లేదు"[౧] బౌద్ధ వాఙ్మయ మంతయు నుత్తిం దేశముననే జన్మించెననియు, రెండు శాఖలు నెట్టి సంబంధము లేని ప్రత్యేకమతములు గావనియు, వీని కన్యోన్యభావ సంక్రమణ మున్న దనియు మనము గుర్తించినచో వీనికి దక్షిణోత్తర శాఖానామము లనవసరములని బోధపడును కాని హీనయాన మహాయానములకుఁ గొంత భేదము క్రీ పె ౪-వ శతాబ్దికి బూర్వమే ప్రబలియుండెను పాహియాన్, యువాన్‌చ్వాంగులు హీనయానమును స్మరించిరి లలితవిస్తారమునందు నిది పేర్కొనఁబడినది

హీనయానము పాళీమతగ్రంథముపై నాధారపడి యున్నది, బౌద్ధమతసంస్కృత గ్రంథములన్నియు మహాయానమునకుఁ జెంది నవి మహాయానమతమును కొక ప్రత్యేక మతగ్రంథము లేదు, ఏలన నది యొక ప్రత్యేకశాఖాభావములను గలిగియుండలేదు[౨]

---

౧ బౌద్ధభారతవర్షము పుట ౨౬౩

౨ మహాయానశాఖకు ముఖ్యగ్రంథము లీ దిగున తొమ్మిదియునై యున్నవి (౧) అష్టసాహస్రికా ప్రజ్ఞాపారమితము (౨) గండవ్యూహము

౨ — హీనయాన బౌద్ధమతము

మతగ్రంథసిద్ధాంతముల కనుగుణమైన వికాసమే హీనయాన బౌద్ధము వీనియందుఁ బ్రకటింపఁబడినవి శాస్త్ర పద్ధతి లేని భావములు, మిళిందమునందును గోచరించును, అనంతరము వీని నభిధర్మములుగా వైభాషికులు లేక సర్వాస్తివాదులును, బుద్ధఘోషుఁడు తన గ్రంథము లందును, అభిధర్మసంగ్రహమునందును విస్తరించిరి హీనయానము.

(౧) దశభూమీశ్వరము
(౨) లంకావతారము
(౩) తథాగతగుహ్యకము
(౪) సమాధిరాజము
(౫) సద్ధర్మపుండరీకము
(౬) లలితవిస్తారము

(౭) సువర్ణప్రభాసము క్రీ పూ 200 లకుఁ జెందిన ప్రజ్ఞాపారమితము బోధిసత్త్వుని అట్టి సిద్ధినుగూర్చియు, నందు ముఖ్యముగా నుత్కృష్టమైన శూన్యసిద్ధాంతజ్ఞానమును గూర్చియుఁ జెప్పినది దీని సంగ్రహరూపమే తన మాధ్యమిక సూత్రముల కనుగుణముగా నాగార్జునుఁడు రచించెనని వాడుకగల మహాయాన సూత్రములు గండవ్యూహము బోధిసత్త్వమంజుశ్రీస్తవమును శూన్యత ధర్మకాయము బోధిసత్త్వులచే లోకసంరక్షణము నను మూడు సిద్ధాంతములను ప్రకటించును దశభూమీశ్వరము (క్రీ పూ ౪౦౦) బుద్ధత్వసిద్ధికిఁగల పది దశలను వర్ణించును బోధిసత్త్వుఁ డుత్తమస్థితినెట్లొందు ధ్యానదశావిశేషములను వర్ణించునది సమాధిరాజము లంకావతారసూత్రములు [క్రీ పూ ౪౦౦] యోగాచారలక్షణముల వర్ణించును సద్ధర్మపుండరీకము (క్రీ పూ ౨౫౦) బుద్ధుని సర్వదేవతాధిపతి నొనర్చి, యాతఁడు పూర్వయుగ సహస్రములందుండె ననియు ముందెల్లప్పుడుండుననియు రచించెను ఈ గ్రంథము ననుసరించి బుద్ధోపదేశముల విని, సత్కర్మాచరణ మొనర్చినచోఁ బ్రతిమానవుఁడు బుద్ధుఁడు కాఁగలఁడు బుద్ధస్మరణ చిహ్నములైన స్తూపాదికములు నిర్మించినవారు ఉత్తమ స్థితిఁ బొందుదురు లలితవిస్తారము బుద్ధలీలలను వర్ణించును బుద్ధుని జీవితకర్మ పరలోకేశ్వరలీలగాఁ జెప్పును దీని ననుసరించియే ఎడ్విన్ ఆర్నాల్డు ఆసియా కాంతి గ్రంథము రచించెను సువర్ణప్రభాసమందలి విషయములు కొన్ని తాత్త్వికములు కొన్నిగాథలు ఇందుఁ దాంత్రిక ప్రక్రియ గలదు సుఖావతీ వ్యూహము అమితాయుర్ధ్యానసూత్రము, వజ్రచ్ఛేదకము జపానులో విశేష ప్రచారమును గల్గియున్నవి సుఖావతీవ్యూహము (క్రీ పూ ౧౦౦) స్వర్గమును వర్ణించి అమితాభుని స్తుతించెను పాండూపురాణ సామ్యముగల కారండవ్యూహము అవలోకితేశ్వరుని స్తుతించును ఈశ్వరుఁడధోముఖుఁడై జీవలోకమునందనంత కృపాపూర్ణుఁడై, సర్వప్రాణులు మోక్షము పొందువఱకు దానిని పొందననియుండువాఁడు సర్వజీవులు మోక్షముపొందవలెనను తీవ్రకాంక్షయందు గోచరించును మహావస్తువు హీనయానగ్రంథమందును

ననుసరించి, సర్వ వస్తువులు క్షణికములు ౧ స్థిరమైనవని చెప్పఁబడిన దేశము, నిర్వాణము నిజముగా లేని వస్తువులు అవి కేవల నాస్తిక భావనామములు, క్షణికములైన ధర్మములు వస్తుస్వరూపము వ్యక్తి లేని భావములు, కర్త లేని యూహలునున్నవి ఈ తత్త్వము వ్యక్తులు కాని వస్తువులు కాని లేవను క్షణికదశాప్రదర్శనవాదము ౨ అల్పములు క్షణికములునగు ధర్మములే, కారణకార్యములుగాఁ గలిసి, నామమాత్రములగు నసత్యద్రవ్యములను బ్రదర్శించుచున్నవి

జీవితముయొక్క లక్ష్యము నిర్వాణము లేక జీవనాశనము మన జీవన మంతయును నేదో యొక కోరిక కలది, అందుచే బంధము,౩ నిర్వాణము ప్రాప్తించిన వెనుక మిగులునదేమైన నున్నదా యను విషయములో హీనయాన మాలోచింపదు

హీనయానమునకుఁ బ్రధానమైనది అర్హతాదర్శము ఈ పదవి స్వయంకృషివలన లభించునని హీనయానసిద్ధాంతము సత్యచతుష్టయమును గూర్చి తపోధ్యానములే సాధనములు ౪ అర్హత్స్థితి నందిన వారికి బుద్ధత్వము లభించునా యను విషయమునుగూర్చి హీనయానము మౌనము వహించినది ప్రతిప్రాణికిని బుద్ధత్వము ప్రాప్తించునా యను విషయమును గూర్చియు నది స్పష్టముగాఁ జెప్పియుండలేదు అర్హత్త పదవియే లక్ష్యముగాఁగల కేవలస్వార్థపరమైన యీ యాదర్శము, కృపాకారుణ్యసముద్రుఁడైన బుద్ధుని యాదర్శమునకు విరుద్ధమును, నిరుపయోగమునైనది మఱియు హీనయానము బుద్ధుఁడే

బుద్ధుని లోకోత్తర పురుషునిగా వర్ణించు మతవిరోధులైన లోకోత్తరవాదుల గ్రంథమిది ఇందు మహాయాన సిద్ధాంతము లనేకము లున్నవి అశ్వఘోషుని బుద్ధచరితము (క్రీ శ ౧౦౦) మహాయాన మహాగ్రంథములలో నొకటి సౌందరనందకావ్యము నితఁడే వ్రాసెను వజ్రసూచియు నితని గ్రంథ మందురు ఆర్యశూరుఁడను కవి (క్రీ శ ౪౦౦) సుప్రసిద్ధజాతకమాలా గ్రంథమును రచించెను శాంతిదేవుని (క్రీ శ ౭౦౦) శిక్షాసముచ్చయము మహాయాన సిద్ధాంతగ్రంథము బోధిచర్యావతార ముత్కృష్ట మతగ్రంథము ఇంకను వివరములకు చూడు—సంస్కృతబౌద్ధ సాహిత్యచరిత్ర—నారిమన్ రాజేంద్రలాల్ మైత్రా నేపాల్ బౌద్ధసాహిత్యము ఇచట నిచ్చిన రేఖలూహింపబడినవి

౧ యస్ ఎస్ బెల్ టికమ్ ౨ పుద్గలనైరాత్మ్యమ్

౩ ప్లిస్లియు టి ఒ పుట ౧౬౨ ౪ దర్శనభావన ఎలా

రక్షకుఁడను విశ్వాసమును గలిగియున్నది ఈ విశ్వాసము బంధిద కావచ్చును గాని, అసలు బుద్ధుని యుపదేశమునకు విరుద్ధమైనది ఇట్టేను వాక్యములలో హీనయాన బౌద్ధమతము నిట్లు సంగ్రహింప వచ్చును, "ప్రపంచచరిత్ర మంతయు కాక మహావిధ్వంసక కార్యమని తోఁచు క్షణములు గలవు, కావున నాకటే నిధాన విషయము, ప్రతి వ్యక్తియుఁ దన్నుఁ దాను గాపాడుకొనుటే"

అర్హతపదవియే మహోత్కృష్టపదవి అచటఁ గామాగ్ని చల్లారి, పునర్జన్మబంధ హేతువగు కర్మ లేకుండును దాని యుపదేశారంభకాల మున బుద్ధుఁడిట్టి పదవిని బొందెను భూమిపై నాత్మనిగ్రహముచే నిర్వాణము నార్జించుట కే మానవాతీత శక్తియు నవసరము లేదు జీవకోటిలో నుత్తమోత్తముఁడగు బుద్ధుని మనము గౌరవించుటకుఁ గారణమాతఁ డిట్టి స్థితిని బొందిన మార్గదర్శి తత్సాధనవిధానము నుప దేశించినవాఁడు అంతకంటె విశేష మేమియును లేదు మానవప్రవృత్తి కలాపమునకు దూరమైన, యేకాంతగు శాంతముఖులందు ధ్యానయోగ ముచే నిర్వాణము నార్జింప హీనయానులు ప్రయత్నింతురు భగ్గి విపాణసు త్తమందు సంసారనమాజ సంబంధ ములు పూర్తిగా నిషేధింపఁ బడినవి "సంఘజీవితము సల్పుటానికి బహుకాల ముదయించును, దానివలన దుఃఖము సిద్ధించును" హీనయాన బౌద్ధానుచరులు రాజమార్గములఁ బోవునపుడు, బాహ్యసౌందర్యములచేఁ ద మార్పబడులు గాకుండ ముకుళితనేత్రులై బోవలయునని నియమము గిలదు విపేర వంతుఁడు "మండుచున్న అగ్ని కణములను గె దాంపత్యజీవితమును విసర్జింపవలెను"

"ప్రపంచసంగము వలన మనఃక్లేశ ముదయించును

గృహస్థజీవనములోఁ జిత్తవిక్షేపకారణ పాంసు పటలి వ్యాపించును

గృహ బంధుమిత్రాది బంధనిర్ముక్తమైన స్థితియే, సన్యాసం

నిత్యముఁ గోరు నేకై కపదవి"

[illegible] సుత్తనిపాతములోని [illegible] ఎందు ఉదాహ్యాలు [illegible]

విశుద్ధి మగ్గము ననుసరించి నిర్వాణము పొందఁగోరు నాతఁడు, మహత్తర ధర్మబోధకసారశాల యనఁదగు శ్మశాన వాటికకుఁ బోయి, ప్రపంచము, జీవుఁడు నివన్నియు నసత్యము లని యిది బోధించు నుపదేశమును వినవలెను మమకార క్రియాన్వితమైన జీవితమువలని మానము లక్ష్యమును సాధింపఁజాలము కామప్రేమలు లేని ఆర్థతాదర్శ ముత్సాహజనకమైనదికాదు పరిధియైన సంఘనిర్మాణము లేని యీ దిన ములలో నీ భావముల కెక్కుడు ప్రాధాన్య ముండి యుండవచ్చును కాని ప్రపంచ మొక మఠముగా మాఱఁజాలదు బలవంతముగా నాబాల గోపాలమును, శాసనముచే సన్న్యాసులను జేయఁజాలము మానవ జీవితము, జీవితమునందు జుగుప్సాభావ మొక్కదానితో నిండినది కాదు నిజమగు సన్న్యాసము ప్రపంచదుఃఖముల యెడ నౌదాసీన్యము వహించుట కాదు ఘోరప్రవృత్తి రంగమధ్యమున నిశ్చంచలమై యుండఁగల యొక ప్రశాంత కేంద్రమును నిర్మించుకొనుటే కఠోర ప్రపంచనినాదముల మధ్యమందు, సన్న్యాసి యేకాంతమందిరమునందే కాకుండ, మన మచంచల స్థిరచిత్తమును గల్గి ప్రవర్తించుశక్తిని బొందియుండఁ గలుగుటే నిజమగు వేదాంతము మూలబౌద్ధము, హీన యానమువలెఁగాక, దుఃఖితదుఃఖహతుల నివాసములందును, నిరంతర ప్రవృత్తిలంపటులైన జనసమూహములందును, సేవావకాశముల సంపాదింపుమని బోధించినది ౧

జనసామాన్యము నమ్మిన బహుదేవతారాధనముపై నాధారపడిన యొక విధమగు మనుష్యధర్మ రక్షితమైన దైవభావమును, నుపదేవతా భావమును హీనయానము పెంపొందించెను ఈ దేవతలు సర్వజ్ఞత్వ సర్వవ్యాపకత్వములు లేనివారు, శిక్షణమునకు ధ్యాన మొక ముఖ్యాం గము కావున నీ దేవతలను గల్పించిరి చారిత్రకవ్యక్తియైన బుద్ధుని మహామాన్వితునిఁ జేసి, దైవముగా నొనర్చి, యుపాస్యదేవతల కవసర మున్నదని నిశ్చయించిరి బుద్ధుని జన్మమరణకాలములందు దేవతలు వచ్చి, బుద్ధుని స్తవ మొనర్చిరి బుద్ధుఁడు దేవతలకు దేవుఁడు జ్ఞానము, శక్తి పూర్ణముగాఁ గలవాఁడు కాని, ఉపాస్యోపాసక సంబంధము స్పష్ట

౧ సుత్తనిపాతములోని మహాసుత్తము ౧౪ ౧౨ మిళిందమూలందు ఉదాహృతము ४ ७ ३०

పటుపలేదు అసలు, బుద్ధుఁ డొక మతప్రవక్త, మార్గదర్శకుఁడును అతఁడు దేవుఁడును గాఁడు, మానవాతీతుఁడును గాఁడు బుద్ధుఁడు బోధి జ్ఞానము నందిన యితర సిద్ధులవంటివాఁడుకాఁడు అతఁడు మోక్ష మార్గముఁ గనుఁగొనుటయే కాక, లోకమునకుఁ బ్రకటించెను ప్రాచీన హీనయానమ నసుసరించి బుద్ధుఁడు మనుజులలో నొక మనుజుఁడు, సామాన్యులకంటె నధికమైన జ్ఞానశక్తులు కలవాఁడు బుద్ధునిఁ బూజించు టాతని స్మరణము కొఱకే ఈ మతములోని కొందరు పూర్వసంప్రదాయ వాదులు, మనము బుద్ధు ననుకరింపవచ్చును, కాని బుద్ధుని పరిపూర్ణం మన కసాధ్యమని చెప్పుదురు ౧ అందుచే వారు మరణించిన వెనుక నే పుణ్యలోకమునందో జనించి, యా జన్మమందు బోధి నడవిఁ బొందుట కింకొక యాత్ర చేసి ముగింతురని విశ్వసించిరి ఇంద్రియాతీత విషయ ములనుగూర్చి తెలిసికొన యత్నింపవలదని గౌతముఁడు చెప్పిన యుపదేశమును హీనయానస్థులు పూర్తిగా విస్మరించి రని స్పష్టముగు చున్నది మొదట బుద్ధు నంగీకరించి, బుద్ధత్వమార్గమున నీ మునులు ప్రవేశించి, తరువాత హిందూదేవతల నారాధించు నీ విధానము బహు దేవతారాధన మగును తాత్త్వికముగా క్షణికవాదము, ఆచరణమందు బహుదేవతారాధనము నల్పాధికతారతమ్యము నిందు గోచరించు చున్నవి సిద్ధాంతమునందు దేవుఁడు లేఁడని చెప్పి, ఆచరణమునందు బుద్ధోపాసన మంగీకరించు విస్పష్టతత్త్వము లేని మతమే హీనయానము, సజీవద్వైతము సంగీకరించు భక్తి కిందు స్థానము లేదు హీనయాన బౌద్ధమతము నిర్వాణమార్గము నొకటి చెప్పునదికాదు, పరమవిఖ్యాతు లైన మునీశ్వరుల కటాక్షమున బ్రహ్మలోకములో వసించు మార్గము నిది యుపదేశించును స్వర్గనరకము లున్నవి హీనయాన మతభావ మంతములేని పరిణామ కోలాహలము వలని జుగుప్స, అలసటలచేతను, ప్రవృత్తివిరమణమువలని విశ్రాంతిచేతను బయలుదేఱినది ఇది దృఢ మనస్సంజాతమైన మతము కాదు ఒకవిధమైన లోకద్వేషమే యీ మతమునకు ముఖ్యోద్దేశము ఈ మతము తాత్త్వికముగా నాస్తికము నిస్సంశయమునగు నిర్వచనమును గోరును, మహాయానము ఆస్తిక

౧ హీనయానములలో నొకశాఖయగు లోకోత్తరవాదులు బుద్ధుఁడు లోకోత్తరుఁడనియు నవుడపుడు లోకకల్యాణము గొఱకవతరించి బోధించుచుండుననియు ప్రచారము చేసిరి

మత వికాసములను గోరును మహాయానముకంటె హీనము విశేష విశ్వాసముతో బుద్ధుని చారిత్రికసంప్రదాయములను బోధించినది మహాయానము ప్రజాసామాన్యహృదయావసరముల కనుకూలమత మును గల్పించి, సంతోషపెట్టఁజూచును నాస్తికములు సూహకల్పిత ములు నగు భావములచే హీనయానము నిర్జీవవిజ్ఞానమున కవతారమై యాత్మబంధన హేతువైనది మన మనుష్ఠించుట కొక నిశ్చయవిశ్వా సముగాని, సాధించుట కొక లక్ష్యమునుగాని హీనయాన మొసఁగి యుండలేదు

3—మహాయానము

బౌద్ధమతారంభకాలము మొదలు, అశోకునికాలము వఱకునుగల సిద్ధాంతములు పూర్వబౌద్ధమును దెలివనచో, నశోకునికాలమందలి భావ ములు హీనయానసిద్ధాంతమును బ్రకటించును అశోకుఁడు మొదలు కనిష్కుని కాలమువఱకు నున్నట్టియుఁ దరువాతఁ బెంపొందినట్టియు భావములు మహాయాన మతమునకుఁ జెందినవని చెప్పవచ్చును మతాచరణములేని, నిరుత్సాహజనకమగు తత్త్వసిద్ధాంతము చిరకాల ముత్సాహ సంతోషములను లోకుల కుదయింపఁ జేయఁజాలదు హీన యానము మానవుని పరచింతాపరత్వమును గణింపక ఆధ్యాత్మిక దృష్టి కవకృతి యొసఁగినది హీనయానముయొక్క నాస్తికత్వము పెట్టెలోఁబెట్టిన యుగ్రపంజరమువలె, సుందర కుసుమమందున్న రోగ గ్రస్త కీటకమువలె నుండెను అపకృతినందిన మానవుని కాంక్షలు జేకెత్తి, చెలరేగి, హీనయాన నిరుత్సాహత్త్వమును ప్రచండప్రతి ఘటనముతో డీకొని, పోరాడెను సముచిత జ్ఞానాహారము లేక కృశించు చున్న జీవాత్మ, నాఁటి ప్రజాబాహుళ్యమతములోని, భావస్ఫూర్తి నిచ్చు సాంకేతికత్త్వము లందుండి పోషణము నన్వేషింప యత్నిం చినది బుద్ధుని జీవిత ముద్రికము నుదయింపఁజేయఁగలదు అందుచే బుద్ధుఁడొక దేవుఁడుగా నిశ్చయింపఁబడెను ధర్మానుష్ఠానసిద్ధికి మూర్తియు, ధర్మావతారముసై యాతఁడు గోచరించెను తత్త్వదృష్టి గల హీనయానమతస్థుఁడు బుద్ధోపదేశమందలి గౌరవముచే, బుద్ధు నవ తారముగాఁ దలఁచుటకు సంశయించి, హృదయ దౌర్బల్య మను యువ

నికను జించివైచి, బుద్ధుఁడు నరకమాఁవుఁడే యని ప్రకటించి యుండును కాని, భక్తిత్వాలను బగుల్కొల్పఁగాలని యత్నిం, మార్గ నైనఁ బొందవలెను లేదా మరణమునైన ననుభవింపవలెను

ధర్మరంగమునందు, లోకసంబంధము లేకుండుట వలనఁ గలుగు దుష్ఫలితములతోఁగూడిన సన్న్యాసమువలన, మానవుని యుత్కృష్టమైన వాంఛాసుఖములను బలవంతముగా నణఁచి వేయు విధానము, ప్రకృతి స్వభావమును రూపుమాపఁగోరు నిరర్థక ప్రయత్నము, గృహవాసంబంధ ప్రవృత్తి హేతువులైనవి మానవుఁ డీప్రపంచమునుండి పలాయనము చేయవలెనని తలఁచెనో దానికి బంధింపఁబడియున్నాఁడు అట్టిదానిదానికి దాస్యము నుండి విముక్తి యనఁగా నాత్మనాశనమే యైనచో, మరణమే యనఁగఁ బరమలక్ష్యమగును మోక్షమనఁగా, నాత్మోద్ధరణమును బొందుచుట గాని, యాత్మ నాశనమని బుద్ధుని భావము కాదు మహాయాన మతస్థులు బుద్ధుఁడు తపోవిధానము నుపదేశింప లేదందురు బుద్ధుఁడు నిర్వాణము పొంది, కన్నులు మూసికొని కూర్చుండక గేయ జ్ఞానవిజ్ఞానములతో నాతఁడు లోకమునుజూచి లోకము ముక్తి మార్గమును బట్టు త్రోవదీప మును జూపినాఁడు "సిద్ధి పొందని వారికి నేను రక్షకుఁడను, ముక్తి మార్గమున యాత్రచేయు వానికి నేను మార్గదర్శకుఁడను, ..., వినిర్మలకాసారమును, సంసారసాగరము దాటఁగోరువారికి సేతుబంధనమును అంధులకు నేత్ర దివ్వెను, అజ్ఞులకు నేను విజ్ఞానమిచ్చు పొన్నును, నాసేవను గోరువారికి నేను బానిసను" (౧) నిర్వాణ మనగా జీవనాశనమని హీనయాన మతస్థులు చేసిన నాశము మును లక్ష్యముగాఁగొని కౌఁగిలించుకొను స్వభావము మహాయాన లక్షణము గాదు

హీనయానసాంప్రదాయతత్త్వము ... ... బౌద్ధమతము విశ్వవ్యాప్తమై, ... హీనయానము నిష్ప్రయోజనమైనది హీనయానమునకంటె సుందర మైనది, బలవత్సన్న్యాసము నుపదేశించనిది యగు ...

(౧) గోపచర్యావతారము

కావలసివచ్చినది బౌద్ధమతము దేశమం దెల్లెడలను, దేశాంతరము లందును వ్యాపించినప్పుడది దేశమున లేని సనాతన మతమునకు విరోధమును విడిచిపెట్టి, అనేక నూత్నరూపములను ధరించినది మహాయాన బౌద్ధ మతారంభ కాలమునందు, విదేశములనుండి, అనాగరిక జాతులు దేశమందుఁ బ్రవేశించి, నూతనోద్యమ హేతువు లయ్యెను అల్ప నాగరికతగల జాతులు పంజాబులోఁ గొంతభాగమును, కాశ్మీరము నాక్రమించెను ౧ ఈ దేశాంతరులలోఁ బెక్కుమంది, తాము జయించిన బౌద్ధుల సంస్కృతి విజ్ఞానములను, భాషామత నాగరికతలను స్వీకరించిరి నాఁటి రాజులలో నగ్రగణ్యుఁడగు కనిష్కుఁడు బౌద్ధుఁడయ్యెను అధికారకేంద్రము తూర్పుభాగమునుండి పశ్చిమమునకు మారెను పాళీభాషస్థానమును సంస్కృత మాక్రమించెను నాగరికతాశూన్యులైన జాతులు బౌద్ధమతస్వరూపమును దమకు నచ్చిన రీతిని మార్చుకొని యంగీకరించిరి ఉత్కృష్టమైన బౌద్ధమతమును, వారి లమ్ముప్రజ్ఞా సీమకు సరిపోవునట్లు కల్పించుకొనిరి మహాయాన బౌద్ధమునకు బ్రాహ్మణ మతమునకు సిద్ధాంతములలో విశేషభేదములున్నను మహాయానమతము దాల్చిన రూపము ప్రజ లిదివఱకు వినినది కనినది కాదు పూర్వబౌద్ధము ప్రకటించిన కొన్ని నిరుత్సాహకరభావములను విసర్జించి, ప్రజాహృదయము నాకర్షించు మతతత్త్వమును బ్రదర్శింపకున్నచోఁ దాను జయప్రదము కాఁజాలదని మహాయానము నిశ్చయించెను హిందూమతమునకుఁ జెందిన యోగతత్త్వము, ఉపనిషత్తత్త్వము, భగవద్గీతాతత్త్వము, నెట్లు పురాణ నవీనభావ సామరస్యములను గల్పించి ప్రజాహృదయమును జూఱఁగొనినవో, యట్లే తానును జేయుట యుక్తమని మహాయానము విశ్వసించెను

దేవునిఁగూర్చియు, నాత్మనుగూర్చియు, మానవుని పరమార్థమునుగూర్చియు మహాయానమతము కొన్ని సుప్రసిద్ధ భావముల నిచ్చినది "పూర్వబౌద్ధమైన హీనయానముకంటె నధికతరమైనదని చెప్పుటకు మహాయానమని తదనుచరులు నామకరణ మొనర్చిరి జ్ఞాన భక్తి

౧ చైనాదేశమున వ్యాపించినది మొదట హీనయానమో మహాయానమో నిర్ణయింపఁబడలేదు కాని క్రమముగా మహాయాన మ ప్రజాదరణమంది నేఁటికి నచ్చటస్థాన మాక్రమించియున్నది

విశ్వాసముల వలన సర్వలోక సర్వజీవులకు మహాయానము ముక్తి మార్గమును జూపును దుర్వారసంసారమున కవ్వలియొడ్డున నున్న నిర్వాణము బాహ్యమతసాహాయ్యముగాని, ఉపాసనాదికమొపఁగు మనశ్శాంతికాని యవసరములేని కొలఁదిమంది ధీరులైనవారికే సాధ్య మని హీనయానోపదేశము యొక్క సారాంశము నియత మార్గము లేని నిర్గుణబ్రహ్మోపాసనమువలె హీనయానము దుస్సాధ్యమైనది, మహాయానము సులభమార్గము మానవు లందఱు వెంటనే సంసార మును, లోకబంధుత్వమును విచ్ఛేదమొనర్చుకొని సన్న్యసింప నవ సరములేదు బుద్ధిని లోకసంతానమున కవసరమైన రీతిని ధర్మకాయ మును మార్చినదని మహాయానము చెప్పనది, ఆత్మ సాధనమునందు వృద్ధులైనవారికే హీనయాన ముపకరించును మోక్షజ్ఞానము ప్రధాన మైనదనియు, నాత్మసాధనము వ్యక్తిగత మనియు హీనయానాభి ప్రాయము, నిర్వాణ రహస్యస్వరూపమునుగూర్చి యది ప్రసంగింపఁ దలఁచుకొనలేదు మహాయానము భక్తి కెక్కువ ప్రాముఖ్యము నిచ్చి, సర్వజీవకోటికి నిర్వాణముపొందుట కవకాశ మున్నదనియు, నిర్వాణ మనఁగా నేకైక సత్స్వరూపమనియు, నది మన వ్యవహారానుభవములో గల జీవాత్మకుండు నే లక్షణములును లేని శూన్యగుణరూప మనియు వక్కాణించినది "౧ పవిత్రమైన బుద్ధోపదేశమును లోకావసరముల నిమిత్తమై మహాయానము కలుషిత మొనర్చినదని హీనయానము భావించినది ఎట్లైనను, పరమార్థసాధనమునకు జ్ఞాన ముత్తమమార్గ మని లోకమునకు హీనయానము బోధింపఁగా, మహాయానము, మనము లోకమునందు సత్కర్మానుష్ఠానముచే నూత్నసాంఘిక మతా దర్శములను ప్రకటింపవలెనని యుపదేశించినది ప్రకృత్యతీతమైన దేదియును లేకుండుట, ఊహాసంతృప్తి కవకాశము లోపించుట, జీవిత ముఖ్యసమస్యలను నిరాశాతత్త్వముతో సవరింపఁజూచుట, నిర్వాణ మనఁగా నాశనమని యుపదేశించుట, ధర్మజీవన మనఁగాఁ కేవల మర వైరాగ్యమనుట, వీనివలన హీనయానము కొలఁదిమంది ప్రజ్ఞాన్వితు లకే యుపయోగించు మతమైనకారణముచే, భక్త్యుపాసనాపరతంత్రుల సంతృప్తికై, యొక నూతనోద్యమ ముదయించుట కవకాశమేర్పడెను

౧ ఆనందకుమారస్వామి బుద్ధుఁడు బుద్ధధర్మ పుటలు ౨౮౯ ౨౯౦

४—మహాయానతత్త్వము

ముందు మనము మహాయాన సామాన్యతాత్త్విక సిద్ధాంతములను గూర్చి వివరించి, తదంతర్గతములైన శూన్యవాదమనఁగా సర్వము శూన్య మను వాదమును, విజ్ఞానవాద మనఁగా విజ్ఞానేతరప్రపంచము శూన్య మను వాదమును వాని వివరములను భావిప్రకరణమందుఁ బరిశీలింతము హీనయాన, మాత్ర్యమనఁగా క్షణికదశానముచ్చయము లేక స్కంధసమూహ మని చెప్పఁగా, నీ స్కంధములు నసత్యములే యని మహాయానము వచించును దీని యర్థము సత్యమైన దేదియు లేదని కాదు మూలాధారమైన సత్పదార్థ మొకటున్నదని యంగీక రింపఁ బడెను దీనికే 'భూతతథతా లేక సత్సారమని పేరు దీని మత సూత్రములకు ధర్మకాయ మని నామము గలదు అన్ని పరస్పర విరుద్ధ భావముల సమున్నత సమన్వయరూపమే యిది విచ్ఛిన్న హృదయుల కిది యనంతశాంతి నిచ్చునది కావున నిర్వాణ మనియుఁ బిలువఁబడెను ఇదియే బోధి లేక జ్ఞానము ఇదియే ప్రపంచకర్మమును నడపి, సర్వరూపకారణ మగుచున్నది మహాయానతత్త్వమున కద్వైత సామ్యము కలదు సర్వజగద్వస్తువు లొకే సత్పదార్థ స్వరూపములు సత్పదార్థస్వరూపము భాషాతీతము ననిర్వచనీయమునై యున్నది "వస్తువులు స్వస్వరూపములు, జ్ఞానమున కందుబాటులో లేనివి ఏ వాగూపములు వానిని వర్ణింపఁజాలవు అవి ధర్మనాతీతములు గుణా తీతములు అవి పూర్ణసమానత్వము గలవి, వానికిఁ బరిణామనాశనములు లేవు ఇవన్నియు నొకే యాత్మస్వరూపములు అట్టి సత్తునకే 'తథత యను నామాంతరమున్నది"౧ అపుడు వాక్కుగాని వాచ్యవిష యము గాని లేదు భావము కాని, భావింపఁబడునది కాని లేదు తథతా జ్ఞానము కలిగి, 'అహం భావమును సంపూర్ణముగా నశింపఁజేసికొన్నచో నీ కపు డంతర్దృష్టి కలిగినదని చెప్పవచ్చును"౨ సత్పదార్థము సంబంధమునకు, నహంకారమునకు నవస్థలకు నతీతమైనది అది స్వయంస్థితిగలిగి, సర్వాధారమైయున్నది అది "సర్వజ్ఞాన జ్యోతి

౧ సుజు యనువాద ॥ భక్తిదా ॥ పుట ౫౬

౨ సుజకి పుట ౧౨౫

స్వరూపము, బ్రహ్మాండదీపము, సమగ్ర యథార్థజ్ఞానము, పరమ పావనమైన శుద్ధ చిత్తస్వరూపము నిత్యము, ఆనందరూపము పవిత్రము, స్వయంప్రభుత గలది, అవినాశము, నిత్యముక్తము నైనది ౧

వ్యవహారజగత్తు సత్యము కాదు బుద్ధికల్పితమే అది స్వప్నము వంటిదే కాని అర్థరహితము కాదు జగము మాయ, మరుమరీచిక, విద్యుల్లత, బుద్బుదము వంటిదని మహాయానబౌద్ధులు చెప్పుదురు ౨ ప్రపంచములోని సర్వవస్తువులకును మూడు లక్షణము లున్నవి (౧) మూలసారము (౨) గుణములు (౩) కర్మలు మృణ్మయపాత్ర లోని మృత్తు మూలసారము, గుణము పాత్రరూపము, కర్మ జలమును నిలుపుట గుణకర్మలు జన్మమరణములకు వశమైనవి, మూలసార మవినాశము సముద్రమందలి తరంగములు పెద్దవి, చిన్నవి కావ చ్చునుగాని, సముద్రజలపరిమాణము పెరుగదు, తరుగదు ప్రపంచ మంతటికి నిత్యానిత్య లక్షణము లున్నవి నిత్యము భూతతథత, ఇది సర్వకాలసర్వదేశములందుండి సర్వాధారమై, నిత్యమై వెలయు చుండును నిత్యమై సర్వాంతర్గతమైయున్న యీ నిత్యపదార్థ ము-ప నిషత్తులలోని బ్రహ్మపదార్థమే ౩ ఇది తప్ప వేఱొక్క పరమార్థము లేదు కాని తాత్కాలికసత్యమైన సంస్కృతి లేక జగత్తునందు, ఏకమైన సత్ప దార్థ మనేకమై నామరూపములు దాల్చినది సత్పదార్థమవస్థాతీతము, నవస్థాంతర్గతమునైన రెండు రూపములను గలిగి యున్నది ప్రపంచ స్థితినిగూర్చి మహాయానము మధ్యేమార్గము నవలంబించినది జగత్తు సత్యమును గా దసత్యమును గాదు అనుభవములో లోకము నిజముగా నున్నది కాని, పరమార్థమున లేదు తరంగములున్నవి, నిత్యములు గావు ప్రపంచమొక యనిత్యదృశ్యము, పరిణామవశమైనది సత్ప

౧ జాగృతి పుట ౨౮ ౨ లలితవిస్తారము

౩ మహాయాన మతస్థులు తమ భావములు శున్యవాదములతో ... సామ్య ... నెటిగియున్నట్లుతోచును లంకావతారసూత్రమిట్లుచెప్పినది ఆత్మసిద్ధాంతమున దు ... సూపవిశ్వాసము గల వారిని మన మతమున కాకర్షించు నిమిత్తము పరమసత్యము తథాగత గర్భమందున్నదను భావము ... లింపబడినది

దార్థము సర్వాంతర్గతమై యున్నకారణమునఁ, బ్రతివస్తువు, వస్తుతః పూర్ణవస్తువే, మతభాషలోఁ బ్రతివ్యక్తియు స్వస్వరూపమున బుద్ధుఁడే అవతంసకసూత్రమిట్లు చెప్పుచున్నది 'ప్రతిప్రాణియందును తథాగతుని పూర్ణజ్ఞాన మిమిడియున్నది అజ్ఞానభావములవలనను, మమకారములవలనను దీనిని జీవుఁడు తెలిసికొన లేకున్నాఁడు" పరమాత్మ యొక్క వివిధరూపములే జీవులు, తరంగముల మూలద్రవ్యము జలమైనరీతిని జీవుల స్వస్వరూపము తథత, జన్మపరంపరలకు వశమైన దహంకారము, ఇది అవినాశమైన యాత్మ గాదు అనిత్యమైన జీవాత్మలో సత్స్వరూప మున్నది అట్లే సృష్టిలోని సర్వద్రవ్యములందు జననమరణాతీతమైన సత్స్వరూప మున్నది "ఒక జీవమునందే, ముక్తాత్మయు, సంసారగతాత్మయు నున్నవి రెండు నవినాభావ సంబంధము గలిగి, విడిగా నుండఁజాలవు"[1]

ప్రపంచోత్పత్తి మామూలుగా నుపమానములచే జెప్పఁబడెను ప్రపంచమునకుఁ గారణ మవిద్య మన యహంభావజన్యమైన యవివేకముచే సర్వవస్తువులు వ్యక్తిత్వమును గలిగియున్నవను భ్రాంతి జనించుచున్నది మన అహంభావము నశించినచో, లోకములోని వ్యక్తిత్వలక్షణము లన్నియు నదృశ్యము లగును అపుడు వస్తురూపమునఁగల లోకము నదృశ్య మగును[2] వస్తుతః శుద్ధముక్తస్వరూపములైన జీవమానస మజ్ఞానవాతోపహతిచేఁ జలించి, భిన్న మానస రూపములు దర్శింపఁబడుచున్నవి మనస్సు, అజ్ఞానము, భిన్నవ్యక్తిత్వ భ్రాంతియు నిత్యపదార్థములు గావు[3] జీవత్వము కాని బాహ్య ప్రపంచము కాని సత్యములు గావు అహం' భావము నిర్మూలింపఁబడినప్పుడు, మన మేకము నద్వితీయమునగు నాత్మ నిత్యమై, శాశ్వతమై, అవినాశమై, సర్వవస్తుమూలరూపములను దనయందుఁ గలిగి, ప్రకా

౧ సుజుకి భక్తిశాస్త్రత పు ౨ ౫

౨ సుజుకి భక్తిశాస్త్రతి పుట ౫౬

౩ సుజు పుట ౬౭

శించుటఁ గాననగును ” ౧ ప్రపంచము నిజముగా లేదు, అజ్ఞానముచే నది చూపట్టుచున్నది అభావరూపమైన యీ యజ్ఞాన మెచటనుండి జనించినది? దీనికి సమాధానము లేదు అది యెట్లో యున్నది, శాంత స్వరూపమైన సత్పదార్థమును జలింపఁజేసినది, ఏకసత్పదార్థము నేకమై, సంసారచక్రము తిరుగుట కారంభమైనది ఈ యవిద్యాశక్తి, సత్పదార్థమందున్నదని భ్రాంతివశులమై యూహించినాము వ్యవహార జగత్తు, ఆత్మ, అవిద్యావశమున గోచరించిన రూపము అవిద్య అనిత్యమైనదైనను, నేదో రూపమున తథతయం దుండవలెను అవిద్య, అగాధమైన సత్పదార్థగర్భాంతమందలి యొక నెరసుగా నశ్వఘోషుఁడు వచించినాఁడు అదియే విజ్ఞాన మని యాతఁ డూహించెను ఈ విజ్ఞానజాగృతియే స్వయంపూర్ణమైన తథతనుండి ప్రపంచోత్పత్తి కారంభమైన ప్రథమసోపానము అప్పుడు విషయి విషయభేదము లుదయించినవి మూలసత్పదార్థ మొక్కటే, అందు ద్రష్ట, దృశ్యము నేకమైనవి అది శూన్యము మాత్రము కాదు కాని, తర్కబుద్ధి దానిని వర్ణింపఁజాలదు బోధిదశనుండి మనము బయటకు వచ్చినంతనే వైవిధ్య వైరుధ్యము లతోఁగూడిన లోకము తిరిగి గోచరించును అవిద్యయే ప్రపంచోత్పత్తి కారంభకారణము మన బుద్ధిశక్తి ననుసరించి అభావ స్వరూపమైన అవిద్య సత్పదార్థ గర్భమందున్న దని చెప్పవలెను ఎందుచేత? అట్లున్నది గనుక, మణి పద్మమునందున్నది, ౨ స్వయంసృజనశక్తి సత్పదార్థమునందున్నది పారమార్థికముగా సత్యాసత్యము లొకటే అవియొకే వస్తువుయొక్క రెండు ముఖములు ప్రపంచము సత్పదార్థము యొక్క రూపాంతరముగాకున్నయెడల, నది పూర్తిగా నర్థరహితము, నసత్యము నగును జన్మ మృత్యు ప్రదర్శన రంగము సత్పదార్థము

౧ సద్దావస్థలో సర్వవస్తువులోనే సత్యస్వరూపములను దర్శింతుము అశ్వఘోషుఁ డిట్లు వ్రాసినాఁడు మిథ్యారూపము లన్నియు సృష్ట్యాదినుండియు నట్లే యున్నవి వాని మూలశక్తి ఆత్మయే అజ్ఞానులు వస్తుసంగదోషముచే సర్వవస్తువుల పరమార్థ రూపములను తెలియలేకున్నారు బుద్ధతథాగతులు నిస్సంగు లగుటచే వస్తుస్వరూపము లను దిలకించి అహంకారనాశన మొనర్చి సర్వజ్ఞత్వముఁ బొందుదురు (సుజూకి భక్తిజాగృతి పుటలు ౬౦ ౭౨)

౨ ఓమ్ మణిపద్మే హుమ్

యొక్క బాహ్యప్రకటనము సత్పదార్థము దేశకాలములలో దృశ్యమాన మగుచున్న ప్రపంచరూపము పరమసత్యమైనది సర్వసత్త్వము లేక సర్వాత్మస్వరూపము, "ఈశుద్ధరూపము, జననమరణాత్మక సంసారమై, సత్త్వము,గుణము కర్మరూపమున మహాయానము లేక మహాసత్య మగుచున్నది (౧) మొదటిది సత్త్వముయొక్క మహత్త్వము మహాయానముయొక్క మూలసత్త్వము, పరిశుద్ధాత్మరూపమున సర్వవస్తువులలోనుండి, పవిత్రులలోను, నపవిత్రులలోనుండియు మార్పులేనిదై వృద్ధిక్షైణ్యములు లేక, భేదాతీతమైయున్నది (౨) రెండవది గుణ మహత్త్వము ఇది తథాగతుని గర్భకోశము ఇం దగణ్యపుణ్యముల రాశి, సద్గుణరూపమున నున్నది (౩) మూడవది కర్మమహత్త్వము ఇది లోక సంబంధ లోకాతీత సత్కర్మాచరణ హేతువైనది ౧

౨౩ — మహాయానమతము

మానవుఁడు తన స్వభావమును చిరకాలము పరిశీలించు కాలమందు వివేకదృష్టియొక్క నిర్నిరోధగమనమార్గమునకు, మానవుని హృదయావసరము అవరోధములై నిలుచును మతగ్రంథము లందే, మానవహృదయమునకు సంతుష్టి నొసఁగు వాక్యము లనేకములు గలవు మజ్ఝిమనికాయము (౨౨) నందు " మార్గములందుఁ బ్రవేశింపని వారికిని", ' నా యందు భక్తిశ్రద్ధలు చూపినచో " స్వర్గము లభింపఁగలదని చెప్పఁబడెను ఇది గీతాభక్తిమార్గమునకుఁ బ్రతిధ్వనియై యున్నది మహాయాన మీట్టి వాక్యముల నాధారముగాఁ జేసికొని, రక్షకుఁడైన దేవుఁడున్నాఁ డని విశ్వసించును మహాయాన మతములో నేకత్వము లేదు మతసంబంధ మూర్ఖవిశ్వాసముల నది సహించినది ఇది యెచ్చట వ్యాపించినను ఇండియా చైనా, కొరియా, సయామ్, బర్మా జపాన్ దేశములలో నచటి జాతి మత ములను సహించి, ప్రజలకు జీవితము నెడ నొక నూత్న గౌరవము, పశుపక్ష్యాదులందు దయ, దైవార్పణ బుద్ధియు ముఖ్యములని బోధించి నది ప్రజలు నైతికసూత్రముల నంగీకరించి సన్న్యాసవర్గమువరి గౌరవము చూపినయెడల వారి పురాతనుతాచారములను, బౌద్ధబోధకులు

౧ సుజుకి భక్తిజాగృతి పుటలు ౫౩ ౫

ఖండింప నవసరము లేకపోయెడిది. నీవు సత్పురుషుఁడవై యున్నంత కాలము నీ వే దేవతారాధనము చేసిన నిబ్బంది లేదు. ఎచట వ్యాపించి నను మహాయానమతము పుష్టి కలిగి వర్ధిల్లుట కిదియే కారణము. అది ప్రవేశించిన ప్రతిదేశమందును, నొక విశిష్టచరిత్రము, నూత్న సిద్ధాంతాభివృద్ధియుఁ గలిగినవి.

భారతదేశావరణములఁ దాఁటి దేశాంతరవ్యాప్తిఁ గాంచిన బౌద్ధ మత చరిత్రము లెట్టివో వర్ణించుట మనకుఁ బ్రస్తుతాంశము కాదు. బౌద్ధ మతము తీవ్రము, లోకవిముఖము, నాత్మనిగ్రహమునైన నియమ సంపుటితో నారంభమై, ఆలయశాసనమందిరములు శిథిలములై, కూలి, నశించుటతో నంతమొందుటఁ జూడఁగా దాని సహనశీలము వ్యక్త మగుచున్నది. నాగరికత సంస్కృతియు లేని జాతులు తమ పద్ధతు లను జొప్పింపకుండ బౌద్ధమతమును స్వీకరించి యాదరించుట దుస్సా ధ్యము. మతవిషయమున వ్యక్తిస్వాతంత్ర్యము నాదరించుట మహాయాన తత్త్వమునకు సముచితమైనదే. నానామతములు నొకే ధర్మకాయము యొక్క భిన్నరూపములై, ఒకే సత్యమును దెలుపును. ధర్మము సర్వ వ్యాప్తమైనట్టియు, జీవిత పరమార్థరహస్యరూపమైనట్టియు నఖండ శక్తి. ధర్మము మూర్తిభవించు ప్రయత్నములో మొదటి రూపము "ఆదిబుద్ధ" రూపము, లేక ప్రథమకారణము. శాశ్వతమైన పరమేశ్వర స్వరూపము, ప్రథమబుద్ధరూపము, నిస్తులము, నిరుపమానము నైనది ౧. ఈ యాది బుద్ధస్వరూపమైనను, జీవితానుభవములతో సంబంధము కాని, తాను సృజించిన లోకముతో సంబంధము కాని కలిగి నదికాదు. మహోత్కృష్టజ్ఞానప్రేమసాగరులగు బుద్ధులే లోకసంరక్షకులు. గతములో నిట్టి బుద్ధుల సంఖ్య గణనాతీతము. అట్లే భావికాలమునను వీ రగణితసంఖ్యాకులై వెలయుదురు. ప్రతిమానవునకు బుద్ధత్వమే లక్ష్యము గాన బుద్ధు లనేకు లుండుట కవకాశమున్నది. వీరు తమ మోక్ష సిద్ధి హస్తగతమై యున్నదని యెఱిఁగి లోకసేవ చేయుటకొఱకు

౧ సూత్రాలంకారుఁ డాదిబుద్ధసిద్ధాంతమును ఖండించినాఁడు. విశేషపుణ్యజ్ఞాన సంభారము నార్జించినగాని బుద్ధత్వము ప్రాప్తింపదనియు, నందుచేఁ జాలకాలము గతించినఁగాని ఆదిబుద్ధుఁడుండుట సాధ్యము కాదనియు విమర్శింపఁబడెను.

సిద్ధి బొందకుందురు. ఈ బుద్ధరూపము లన్నియు తాత్త్వికములైన యేక ముఖ్యార్థముయొక్క భిన్నరూపములు. గౌతమబుద్ధుఁ డట్టి పరమేశ్వరావతారములలో నొకఁడైన ధర్మావతారము. అతఁ డేకమై, అద్వితీయమైన సత్స్వరూపుఁడు గాఁడు. అనేకదేవతాస్వరూపులలో నాతఁ డొకఁడు. అమృతాభుఁడొక వైపునను, ఒక కటాక్షముచే భక్తుల రక్షించుచున్న అవలోకితేశ్వరుఁ డింకొక వైపునను గూర్చుండి యున్నారు. ౧ పరమేశ్వరుఁడు భిన్నమానవుల కవసరమగు భిన్నరూపములలో గోచరించును. "జీవుల భిన్నదశలను వాని ప్రవృత్తులను స్వభావముల ననుసరించి, ధర్మమును నే ననంతరూపములలోఁ బ్రదర్శించుచున్నాను". ౨ వైదికదేవతలు చాలమంది పరమేశ్వరుని భిన్నరూపము లగుదురు. నాగార్జునుఁ డుపదేశానుష్ఠానములచే హిందూదేవతలైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, కాళికాదేవియు హిందూశాస్త్రములలోఁ జెప్పిన గుణములను గలిగియున్నవి, కావునఁ బూజింపదగినవని యుపదేశించెను. సంప్రదాయసిద్ధములైన హిందూదేవతల నొక నూతనవ్యాఖ్యలలోఁ జేర్చి, వారికి నిర్ణీతస్థానములు, నధికారములు నిచ్చిరి ౩ అనేకసంఖ్యగల బోధిసత్త్వులను, దేవతాశ్రేష్ఠులను, మునివర్గములను గలిగియుండుటచే నీ మతమును మహాయానమని పిలిచిరి. వీరిలోఁ జాలమంది వైదికార్యదేవతలే, స్వల్ప నామభేదములతో బౌద్ధదేవతలైరి. భక్తిమార్గమున కున్నతస్థాన మిచ్చియుండుటచే,

---

౧ అశ్వఘోషుఁడు సుఖావతీ వ్యూహము భక్తిమార్గము పుట ౬౭

౨ పోల్చు భగవద్గీత ౫-౮ సద్ధర్మపుండరీకము ౨౫

౩ ఇంద్రుఁడు శతమన్యువు వజ్రపాణియునై స్వకీయమైన త్రయస్త్రింశల్లోకాధిపతి యయ్యెను. బ్రహ్మ మంజుశ్రీయై జ్ఞానజ్యోతిగా మారెను. సరస్వతి యాతని భార్యలలో నొకతెగానే యున్నది. లక్ష్మి యింకొక భార్య. అవలోకితేశ్వరుఁడు లేక పద్మపాణి విష్ణువు లేక పద్మనాభుని గుణములను గలిగియుండెను. విరూపాక్షనామము శివనామములలో నొకటి కాని బౌద్ధపురాణములో నాతఁడు నల్గురు చక్రవర్తులలో నొకఁడు. గణేశుని వినాయకునిగాను రాక్షసుఁడైన వినాయకుని గాను గూడఁ దీసికొనిరి. సప్తర్షులు సప్తతథాగతులు. అజితుఁడు అవలోకితేశ్వరుఁడు శాక్యమునియుఁ గలిసి దేవతాత్రయ మయ్యెను.

యోగ తంత్ర విధానములు విశేషముగా నందుఁ జేరుట కవకాశ మేర్పడెను ౧

మహాయానాద్వైతతత్త్వము, బహుదేవతారాధనమునకుఁ దావిచ్చినది కాని, దేవతావర్గమంతయు నేక పరమేశ్వరుని భిన్నరూపము లని స్పష్టపఱచిన విషయమును మనము మఱువరాదు ఈ దేవతల యేకత్వము మహాయానస్థుల త్రికాయసిద్ధాంతముతోఁ గలిపినచో మనకు విషయము సువిదిత మగును కాలావస్థాతీతమైన యాత్మతత్త్వ ధర్మమే ధర్మకాయము ఏకైకచారిత్రపురుషుఁ డగు బుద్ధునిగా గోచరించినది సగుణవ్యక్తిత్వము గల యీశ్వరుఁడు గాఁడు, సర్వాంతర్గతమైన మూలాధారశక్తి, యెట్టి మార్పుమలేకుండ బహురూపముల ధరించినది ధర్మకాయ ముపనిషత్తుల నిర్గుణబ్రహ్మమునకు సరిపోవును అది కేవల ధర్మశరీరము కాదు, సర్వస్థితిమూలమైన అనంతసత్పదార్థము ౨ ఇది నామరూపములను ధరించ సంభోగకాయమైనది ఇందలి మార్పు లేని సత్పదార్థము భోగకర్త యైనది నిర్గుణబ్రహ్మ యీశ్వరుఁడుగా మాఱెను అతఁడు స్వర్గాధిపతియు నామరూపధారియు నగు దేవుఁడు, సర్వజ్ఞుఁడు, సర్వస్వరూపి, సర్వశక్తిమంతుఁడు, సర్వబుద్ధుల కగ్రగణ్యుఁడైన యాదిబుద్ధమూర్తి మనము నిర్మాణకాయమున కేతెంచు నప్పటికి, నేకైకక్రియాశక్తియొక్క రూపములుగా నవతారములను గాంతుము

ప్రతి బుద్ధుఁడు త్రికాయస్వభావమును గలిగియుండును బుద్ధుని సహజస్వభావము బోధి లేక జ్ఞానజ్యోతి కాని యాతఁడు పూర్ణనిర్వాణము నొందువఱకు బోధిసత్త్వరూపమున సంభోగకాయమును గలిగి కర్మఫలముల ననుభవించు చుండును చరిత్రలోఁ జూపట్టిన బుద్ధులు, నిజముగానున్న బుద్ధులే, స్వర్గలోకాధిపతులై, మానవకోటిని రక్షించు నిమిత్తము భూలోకమున నుదయించిరి 'బుద్ధపరంపరలో

౧ పోల్సు కల్నల్ వాడెల్ వర్ణనము మహాయా బౌద్ధము యోగతంత్రము నాస్తికతర్కము నని చెప్పెను

౨ దీని నామాంతరముల వలన నిది స్పష్టమగుచున్నది స్వభావకాయము తత్త్వము శూన్యము నిర్వాణము సమాధికాయము

నేనొకఁడను నాకు బూర్వము చాలమంది యుండిరి, ముందు ననేకులు జన్మింతురు, దౌష్ట్యదౌర్జన్యములు లోకమున మితిమీఱినపుడు, భూమిపై ధర్మరాజ్య సంస్థాపనార్థము బుద్ధుఁ డుదయించును ”౧ “ఓ జనులకు మోక్ష మిప్పించుటకును, సుఖప్రాప్తి లభింపఁజేయుటకు, లోకులపై సమితకృపచె, మానవకోటికిని దేవతావర్గమునకు నానందప్రదాతయు, మోక్షాశీర్వచన వదాన్యశేఖరుఁడునై మహత్త్వ సంపన్నుఁడగు బుద్ధుఁ డుదయించును ”౨

మహాయాన మతవిధానములను బరిశీలించినచో, భగవద్గీతా మతమునకును దీనికిని భేద మేమియును గోచరింపదు సర్వోత్కృష్టమైన ధర్మకాయతత్త్వము, గీతయొక్క బ్రహ్మతత్త్వమునకు సరిపోవును కృష్ణుఁడు తాను బరదైవతమని చెప్పుకొనినట్లే, బుద్ధుఁడు నద్వితీయబ్రహ్మ మని చెప్పఁబడెను బుద్ధుఁడొక సామాన్యదేవుఁడు కాఁడు, దేవాతిదేవుఁడు ౩ బోధిసత్త్వులందరి నాతఁడే సృజించును, ౪ గయాక్షేత్రమందు బుద్ధుఁడు బోధిజ్ఞానము పొందెనని తలఁచువా రజ్ఞానులు “నేను స్వయంసంభూతుఁడ నగు జగత్పితను మూర్ఖతచే నజ్ఞానులగు వారు దీని నెఱుఁగరు కావున నేను మృత్యువశుఁడనై నట్లు నటింతును ”౫ బుద్ధుఁడనాది పురుషుఁడు దహ్యమానమగుచున్న గృహోపమానముచే మానవకోటియం దాతనికిఁ గల యనంతప్రేమ నిరూపింపఁబడును ౬ సర్వజీవరాశియు నాతని సంతతి ౭ “ లోకత్రయము నగ్నిజ్వాలయందు వికసించి నట్లైకాంతసీమ తథాగతుఁడు ప్రశాంతచిత్తుఁడై యుండి, ‘మూడు లోకములు నా రాజ్యము సర్వజీవులు నా బిడ్డలు, ప్రపంచ మంతయు దుర్భరదుఃఖాలయమై యున్నది వారి మోక్షము కొఱకు నేనే ప్రయత్నించి సాధింతునని

---

౧ బోల్చ గీత ౬ ౭
౨ అంగుత్తర నికాయము
౩ సద్ధర్మపుండరీకము ౭౨ ౩౧
సద్ధర్మపుండరీకము ౧౪౮
సద్ధర్మపుండరీకము ౧౫ ౨౧ భ గీ ౪ ౯
౪ పద్మము ౩౮ మహావగ్గము ౧౫ ౨౧
౫ పద్మము పుట ౮౯

తలంచుచుండును. " నన్ను నమ్మినవారికి శ్రేయఃప్రదుండను, శరణుఁజొచ్చిన వారందఱు నా మిత్రులు. "౧.

కాయత్రియ సిద్ధాంతమునకు వ్యక్తిగతార్థము చెప్పఁ సర్వజీవులందు ధర్మకాయ మున్నది, దానిపై సంభోగకాయము అనగా నాత్మ అహంకార వ్యక్తిత్వమును బొందినది; రూపము మూఢవద్దైన నిర్మాణకాయము.

౬ - ధర్మశాస్త్రము

హీనయానమున కర్హతపదవివలె, మహాయానమునందు బో పదవి నార్జించుటే ధర్మలక్ష్యము. బోధిసత్త్వుఁ డనఁగా "స సత్త్వము గలవాఁడని" యర్థము. దాని వారిత్రికముగా "సార్ధ పొందుమార్గమున నున్న వాఁడనియును, ... అర్థము గని నర్థము. గౌతమబుద్ధుఁడు సత్యాన్వేషుఁడై యున్నప్పుడీ పదము నిరి సారి వాడఁబడినది. కాఁబట్టి యీ పదమునకుఁ గాని బోధిసత్త్వునకు గాని బుద్ధపదార్హత గలవానికి పట్టము అర్థించును. నిర్వాణ భూలోకసంబంధము పూర్తిగా నశించును. బోధిసత్త్వుఁడు దుః మగ్నమైన మానవజాతిని ... నిర్వాణమునందుట కిచ్ఛగింపఁడు. దుర్బలమానవుఁడు, దుఃఖహతుల యొక మార్గదర్శకునిఁ గోరును; నిర్వాణమార్గము ... మహాత్ములు, మానవులను నిర్వాణమార్గమునకు నడిపింతురు. హీన దర్శమైన పూర్ణనివృత్తి లేక అర్హతత్త్వము, నిస్సహాయుఁడై రిగా నిర్వాణమునకుఁ జేయు ప్రయాణము. దీనివలనఁ గలుగు దము, మహాయానము ననుసరించి, ప్రాణులకు మాదుఃఖ ... నాకర్షణమని చెప్పబడెను.౨.

౧ లలితవిస్తరము, ...

౨. అష్టసాహస్రికా ప్రజ్ఞాపారమిత ... వాక్యములలోఁ జెప్పుకొనినచో, సృష్టిలోని ... గొద్దింక, అసంఖ్యాక ప్రాణులు ... అర్హతుఁడు తన ధ్యానమునుండి ...

బుద్ధత్వము గాంక్షించు కోరిక గలవాని జీవితము పూర్వబౌద్ధము నందు నష్టవిధమార్గముగా వివరించియుండఁగా నిందు దశభూములు లేక ఘట్టములుగా వర్ణింపఁబడెను బోధి లభించునను భావమునుండి ఉదయించిన ప్రమోదాతాభావము మొదటి ఘట్టము ౧ ఈ ఘట్టమునందే బోధిసత్త్వుఁడు, తన భావి గమనమును నిర్ణయించు నమోఘప్రతిజ్ఞలను లేక ప్రణిధానముల నొసర్చును భూలోకమందున్న సూక్ష్మతమ రజోలేశము కూడ ముక్తిపొందనిదే నేను నిర్వాణమును బొందనని చేయు నవలోకితేశ్వరుని ఘోరప్రతిజ్ఞ యిట్టిదే హృదయము శుద్ధమై జీవక్షాంతి నశించిన చిత్తమునకు లభించు నంతర్దృష్టి క్రమముగా వికసించును వస్తువుల అనిత్యత్వమును గుర్తించుటవలన జిజ్ఞాసువు యొక్క భూతదయ పెంపొంది హృదయనైర్మల్యము సిద్ధించును ఈ దశలో ధర్మాచరణము, విచక్షణశక్తియు వృద్ధిపొందును తరువాత ఘట్టములో బోధిసత్త్వుఁడు, క్రోధద్వేషవిపర్యయాదులనశింపఁజేయు వివిధభావనములందు నిష్ణాతుఁడై భక్తి, దయ, దానము, నిష్కామత్వములను బెంపొందించుకొనును ఇది ప్రభాకారి యను మూఁడవ ఘట్టము, ఇందు జిజ్ఞాసువు సహనశీలప్రకాశమును గలిగి వర్తించును బోధిసత్త్వుఁడిపట, నహంకారాంకురము లన్నియు నశించుకొఱకు, సత్క్రియాచరణమునందు సుశిక్షితుఁడై, బోధిపక్షధర్మములను సంపాదించును ఇది నాల్గవదియైన అర్చిష్మద్దశ ఇఁక నాతఁడు సత్యచతుష్టయమును సక్రమరీతి నర్థము చేసికొనుటకై, ప్రవిణమననములందుఁ గృషిచేయును ఇది పంచమ సుదుర్జయఘట్టము ధ్యానసమాధులిందు ముఖ్యములు ధర్మాచరణ ధ్యానముల ఫలితముగా బోధిసత్త్వుఁడు ప్రపంచోత్పత్తి లక్ష్యారి శూన్యత్వములను గ్రహించును ఇది అభిముఖీ ఘట్టము ఇచ్చట ప్రజ్ఞ ప్రధానము కాని యింక నాతఁడు నిష్కాముఁడు కాలేదు తాను బుద్ధుఁడు గాఁదలెసనియు, మానవకోటిని రక్షింపవలెననియుఁ గోర్కెలు గలిగియుండును సర్వజీవ మోక్షమును సాధింపఁగల జ్ఞానసంపాదనమున కాతఁడు కృషిచేయును ఇది సప్తమమైన దూరంగమ ఘట్టము ఆతఁడు ప్రత్యేకకాంక్షలను విడచుటచే, వస్తువ్యామోహము నశించి, అచలుఁడగును ఇదియే అష్టమ ఘట్టము

౧ ఉల్లోకాంత్యదము

ఇందాతఁడు 'అనుత్పత్తిక ధర్మచక్షువై తథతాగర్భస్థములై సర్వవస్తువులు నున్నవని దర్శించును ఇచట బోధిసత్త్వుని ప్రవృత్తి స్వార్థరహితము, ద్వంద్వ శూన్యము నగును, ప్రశాంతచిత్తుఁడై యుండుట కంగీకరింపక, ధర్మబోధప్రవృత్తి నిమగ్నుఁడగును, ఇది సాధుమతీ మార్గమైన నవమ ఘట్టము ఇందాతఁడు పూర్ణనిష్కాముఁడై పని చేయును గౌతమబుద్ధునిగూర్చి యిట్లు చెప్పఁబడినది ఈ యిహలోకమున నేదో యొక జన్మమునఁ బరోపకారార్థమై తన ప్రాణపరిత్యాగము చేయుటకై బుద్ధుఁడు సంసిద్ధుఁడు కాని ప్రదేశ మొక యంగుళమైనను లేదు మహాయాన బోధిసత్త్వుఁ డుపనిషత్తులు చెప్పు జ్ఞాని, క్రైస్తవమతములోని రక్షకుఁడు, నీట్షే చెప్పిన లోకోత్తరమానవుడు ఏలన, స్వశక్తివలనఁ దరింపలేని లోకము నాతఁడు తరింపఁ జేయఁగలఁడు దశమ ఘట్టములో బోధిసత్త్వుఁడు తథాగతుఁ డగును తథాగతుఁడనఁగా ధర్మమేఘము నిర్వాణమనగా ధర్మజీవనము ప్రాణికోటియెడ నిరుపమాన దయాదాక్షిణ్యములు చూపుటే ధర్మజీవనము మహాయాన మతము ననుసరించి, అర్హత్త్వమునకుఁ బైని రెండు ఘట్టము లున్నవి, అవి బోధిసత్త్వ బుద్ధఘట్టములు మహాయానమునందు బోధిసత్త్వ సిద్ధాంతమున కుత్కృష్ట ప్రాముఖ్య మిచ్చియుండుటచేఁ గొందరు దీనిని బోధిసత్త్వయాన మని యెలుతురు

దాన వీర్య, శీల, క్షాంతి, ధ్యాన, ప్రజ్ఞలు ధర్మజీవన నియమములు మరజీవన కాఠిన్యము సడలింపఁబడినది ఒక వ్యక్తి సన్న్యాసి యగుట ఆతని స్వభావశీలములపై నాధారపడి యున్నది వివాహితుఁ డయ్యు మోక్షము సాధింప వీలున్నది సన్న్యాసదారిద్ర్యములు హీనయానమునందుఁ బ్రధానములే కాని, యిం దప్రధానములు, బుద్ధు నుపదేశముల ననుసరించిన మోక్షము లభించును దైవవిశ్వాసము భక్తియుఁగూడ ముఖ్యములే ప్రజ్ఞాపారమితవ్యాఖ్యానములో నాగార్జునుఁ డిట్లు వ్రాసెను బుద్ధుని ధర్మసాగరమునకు విశ్వాసమే ద్వారము ఆ సాగరమును దరించుటకు జ్ఞానమే తరణి " మానవుఁడు ఆత్మశక్తిచే మోక్షముఁ బొందు నవకాశ మున్నదని మహాయానము నమ్మదు క రక్షకుని సాహాయ్య మవసరము మనము సిద్ధిపొందిన వెనుక కాకున్నను

మార్గమున యాత్రికులమై యున్నంతకాలము పూజా ప్రార్థనాదిక మవసరము పుణ్యపాపానుభవరూపమైన కర్మసిద్ధాంతము, విశ్వాసముచే మోక్షము లభించు విధానములోఁ గొంత దయాన్వితమై నడచినది శ్రావకులు లేక వినువారు, ప్రత్యేకబుద్ధులు, బోధిసత్త్వులు నని మూడు రకములవా రంగీకరింపఁబడిరి శ్రావకులు ధర్మమును, ప్రత్యేక బుద్ధులు జ్ఞానమును, బోధిసత్త్వులు భక్తి ని స్వీకరించిరి ౧

సన్న్యాసమార్గముసఁ గొలఁదిమందికే నిర్వాణప్రాప్తి యున్నదని హీనయానము చెప్పఁగా, బుద్ధుని యందు భక్తి గలిగి, ధర్మాచరణము చేసిన ప్రతిమానవుఁడు, హీనకులజుఁ డై నను బోధిసత్త్వుఁడు కాఁగలఁడని మహాయానము బోధించినది మహాయానము బోధించు విశ్వజనీనమైన ధర్మమార్గము పూర్వబౌద్ధపద్ధతి కనుగుణమై యున్నది సర్వమానవ కోటికి నిర్వాణసుఖ ప్రదాన మొనఁగుటయే బుద్ధుని ప్రధానోద్దేశము "ఓ భిక్షుకులారా, మీరు పోయి అనేకుల కుపకృతి యొనర్చి, అప్ర మేయ కారుణ్యముతో మానవసేవ చేయుఁడు వాగర్థముల నమూల్యమై, ఆదిమధ్యాంతములం దేకమాధుర్యరస విలసితమై ప్రకాశించు దివ్యోప దేశమును లోకు లందరకును బోధింపుఁడు హీనయానస్థులచు ధర్మ మనఁగాఁ, జిత్తమును ప్రాపంచిక సుఖకాంక్షలనుండి శుద్ధియొనర్చి నిర్మలముగా నుంచుటే కాని బోధిసత్త్వానర్మ మున్నతభావ సమన్విత మైనది ధర్మాచరణఫలితమైన పుణ్యమును పరోపకారార్థము దానమొన ర్చుట యను నీ పరివర్త నసిద్ధాంతము ముఖ్యమైనది జీవై కత్వముపై నాధారపడిన పరుల పాపములు హరించుట యను సిద్ధాంతము దీనివలన స్ఫురింపఁబడుచున్నది ఏ మానవుఁడును దన కొఱకే జీవించుట లేదు ఒకని గుణదోషఫలితములు సర్వ జీవకోటికిఁ జెందును

భూమిపై నేదియు సత్యము కాదను తత్త్వసిద్ధాంతమును పరోప కారము నిమిత్తమే మనము జీవింపవలె నను ధర్మసూత్రము నెట్లు సమన్వయించుటో యనునది మాధ్యమిక తత్త్వసమస్యయై యున్నది మహాయానమందలి బోధిసత్త్వుఁడు, లోకమును దాను రక్షింపవలె నను వ్యామోహ బద్ధుఁడై యున్నాఁడు

అంగుత్తరనికాయము ౨౹౫ ౨౫౫

మహాయానమునందు నిర్వాణమునకంటె, బోధిజ్ఞాన విలసితమైన మునీశ్వరత్వమునకెక్కువ ప్రాముఖ్య మీయఁబడినది నిర్వాణమాత్మ మోక్షము, శాశ్వతత్వముపైఁ గేంద్రీకృతమైన సుఖస్థితి యని క్రమముగా నర్థము మాఱినది మరణాతీతమైన శాశ్వతానందమును గోరు మానవహృదయమున కుపశాంతి నిచ్చు నిమిత్తము బ్రాహ్మణమతగ్రంథములందుపలెనే క్రమముక్తి విధానము బోధింపఁబడినది బుద్ధుఁ డిహలోకయాత్ర ముగించిన వెనుకఁగూడ నుండు రని యంగీకరింపఁబడెను నరకమునకు వ్యతిరేకమైన స్వర్గలోకము నిర్వాణమునకు బదులుగా నిర్మింపఁబడినది బోధిసత్త్వావస్థ ప్రాప్తించులోపుల నూర్ధ్వలోకాంతరములలో ననేక జన్మము లంగీకరింపఁబడినవి మహాయానము వీని కతిశయము ప్రాముఖ్యము నిచ్చి, నిర్వాణప్రాప్తిని కట్టగడకుఁ ద్రోసివైచినది కాని తదవస్థాస్వరూపమును వర్ణింపు మనినప్పుడు, ఎంగ్రిదాయు బౌద్ధమతసమాధానములనే యిచ్చినది నిర్వాణము [illegible] బుసర్జన్మరాహిత్యము [illegible] పరంపరాపాశములు ఛేదించుట [illegible] కామద్వేషాజ్ఞానములను నిర్మూలించుట లేక సర్వావస్థారహిత [illegible] ని చెప్పఁబడెను మన జీవితము లవస్థాబద్ధములు గావున నిర్వాణ [illegible] తీతమైనది కాని యిది స్థిత్యభావముకాదు, అజ్ఞాన [illegible] బోనడిన మోక్షపదవియే, బోధిసత్త్వుఁడు బుద్ధుఁడైనవు డేమి [illegible] అందు నిర్గుణ సత్పదార్థమం [illegible] పోవునా? లేక [illegible] వ్యక్తిత్వమును వేఱుగా నిలుపుకొనునా? దీని [illegible] యానము స్పష్టముగాఁ జెప్పియుండలేదని, [illegible] విశేషముగాఁ బోధించినది బుద్ధుఁ డగుట యనఁగ [illegible]

౧ [illegible] బుద్ధుని [illegible]

౨ [illegible]

౩ [illegible]

౪ [illegible]

[illegible]

ఖావము

మగుటయే పూర్ణసిద్ధి నెల్వ ఘోషుం డిట్లు వర్ణించినాఁడు, "అది శూన్య ప్రదేశము వంటిది, దర్పణము యొక్క మెఱుఁగువంటిది అనఁగా నిత్యము, సత్యము, సుత్కృష్టము నైనది, సర్వవస్తువులకుఁ బరిపూర్ణత నిచ్చునది అవినాశ మైనది, ప్రపంచములోని సర్వజీవదశల నందుఁ బ్రతిఫలించును దానిలో నేదియుఁ బ్రవేశింపదు దానినుండి పోవున దేదియును లేదు, అం దేదియు నశింపదు అదియు నేకము నద్వితీయమునై న నిత్యాత్మస్వరూపము, ఏ కల్మషములు దానినిఁ గలుష మొనర్పఁ జాలవు, అది ప్రజ్ఞాసారము " నిర్వాణ మనఁగా మహాత్మ లేక పరమాత్మతో నైక్యభావ మని యసంగుఁడు చెప్పినాఁడు నిర్వాణము నాశనము గాదని మహాయానసుతస్థులు సమర్థింప మాత్రము చూపిరి

౩

భారతభూమిలో బౌద్ధమత పతనము

బౌద్ధమతము భారతభూమిలో నదృశ్యమై పోవుటకు ముఖ్య కారణ , మై ష్టవమై నతాంత్రిక వాందూమత శాఖలతో దీనికిఁ గల భేదము ప్రజలకు గోచరించకుండుటే తన మనోజ్ఞత్వముచేఁ బ్రజాహృదయము నకు సంతృప్తి నొసఁగఁగల యింకొక మతశాఖ దేశములో విస్తరించి యున్నది దేవుఁడు లేఁడనియు, మానవుని కమృతత్వము పొందు నవ కాశము లేదనియు జీవిత మంతయు దుఃఖమయ మనియు జీవిత కాంక్షయే ఘోరదోష మనియు, మరణ మనఁగా సంపూర్ణజీవనాశన మనియు, బోధించిన పూర్వబౌద్ధమతము, తన ప్రభావమును గోల్పోయి నది మహాయానమతము పూర్వబౌద్ధమతప్రఖ్యాతిని తిరిగి యార్జింపలేక పోయినది, అందుచే బ్రాహ్మణ మతముతోఁ దనకుఁ గలిగిన పోరాటము లలో దుర్బలమై సంశయావస్థకుఁ బాల్పడినది మఱియు దాని వ్యాప్తి అధికమైన కొలఁదియు దౌర్బల్యమును బెంపొందినది మోక్షవిశ్వాస ముల నతివిస్తారముగాఁ బెంపొందించుటచే వీనియెడ లోకుల కసంతృప్తి జనించెను తాను వ్యాపించిన చోట లందెల్ల మహాయానము పరమత ముల నడఁచివేయుటకు యత్నింపక, తన ధర్మపరిచారము ను వాని యిందుఁ జొప్పింపఁ జూచెను అన్ని దేశములం దన్ని రకముల మను

జుల నది సంతృప్తిపఱుపఁజూచిన కారణముచే నూతన స్వర్గములను మూఢవిశ్వాసములను విశేషముగాఁ గల్పింపవలసి వచ్చినది. పరమత ములతోఁ బొత్తుచేయఁజూచుట మహాయానమున కొక విధముగా బలము నిచ్చి, యింకొక విధముగా దుర్బలత్వ మాపాదించెను. అశోకుని పది రెండవ శాసనములోఁ జెప్పిన, ‘ఆత్మమత స్తవము, పరమతనిందయుఁ బనికిరాదు. పైగా, నితరమతముల కే కారణముచే గౌరవ మున్నను మనము దానిని గుర్తించి గౌరవింపవలెను.’ ఈ యుదారభావము మహాయానమత ప్రధానలక్షణమైనది. యూదులకు యూదుఁడై, ఏ మతము వారికా మతస్థుఁడై, కొలఁదిమందినైనను దిన మతమున కాకర్షింపవలెనని యత్నించిన సెయింట్‌పాల్ యుక్తిని మహాయాన మవలంబించినది. మహాయానము దేశమున కొక రూపమును ధరించి నది.౧ భక్తిమోక్షములకు కది స్థానమిచ్చుటతో మూఢవిశ్వాసముల కన్నిటికిఁ దావిచ్చినది. క్షుద్రారాధన విధానముల నెన్నిటినో కుయుక్తు లతో సమర్థింపవలసి వచ్చినది. క్షుద్రయోగప్రక్రియలు పవిత్రమైన బుద్ధుని మహోపదేశములోఁ బ్రవేశమును గాంచినవి. అద్భుతములను జూపుట, దూరశ్రవణము, భూతపిశాచాదికముల సృష్టించుట మున్నగు విధానముల కాశ్రయ మిచ్చి, మహాయానము నీరసించినది. ఏకాకియై నిర్మలినాత్ముఁడై, నిరాడంబర కాషాయాంబరధారియై, రక్షాశూన్య పాదములతో, వినమ్రశిరస్కుఁడై కాశీనగరమునకుఁ బోవుచున్న యా బుద్ధుని దివ్యవిగ్రహముచుట్టును, గాఢప్రదర్శనముల నాధారము చేసి కొనిన శిష్యవర్గము చేరినది. బుద్ధుని వ్యక్తిత్వము నెడ లోకమునకు గౌరవము కలిగించుటకు నిర్మల నియమ జీవనులగు బౌద్ధమత ప్రచార కులు తమ గురూత్తముని భావములకు విరుద్ధమైన చరిత్రమును గల్పించుటకుఁ గారకులైరి. బుద్ధుఁ డొక మనుష్యమాతృని పుత్ర రత్న మని నమ్ముటకు దుస్సాధ్య మయ్యెను. ఆతనిని దేవునిఁ జేయు టకై పుక్కిటి గాథలు కల్పింపఁబడినవి. ‘అనారోగ్యములైన వీరి యూహాకల్పనముల మఱుఁగున గౌతమబుద్ధుని మహనీయ ధర్మోప

౧ బౌద్ధమతమును గూర్చి హాక్నస్ చిన్న గ్రంథములో మహాయాన భిన్న రూపములు వర్ణింపఁబడినవి. బౌద్ధపరిభాషాదులు అవలంబించి డాక్టర్, మంత్రా ను చైనీయుల టెంటైశాఖను జపానీయుల నిచిరెన్ శాఖను గూడ స్వీకరింపవలెను

దేశము లాచ్ఛాదితములైనవి క్రొత్త సిద్ధాంతముల సంఖ్య పెరిగినది కల్పితమైన యొక భావమును సమర్థించుట కింకొక భావమును గల్పింపవలసి వచ్చినది బౌద్ధమతాకాశమంతయుఁ జోరబుద్ధికల్పనము లతో నిండిపోయినది మెఱుఁగులు తీర్చిన అసత్యగాథాకల్పనముల కడుగునబడి పరమపావనములు, సమున్నతములు నైన బుద్ధుని పుణ్యోప దేశము లదృశ్యము లైనవి "౧ బౌద్ధసన్న్యాసులు తమ పూర్వ ప్రబోధా వేశములను గోల్పోయిరి బౌద్ధమఠ సన్న్యాసివర్గము, అవినీతికరమైన పరివర్తనమునకు లోనైన పురోహితబృందము ననుకరించినది పవిత్ర జీవితదీక్షాబద్ధులైన నిరాడంబర సన్న్యాసులు కారు, రాజప్రాసాదముల వంటి మఠములు, భోగపుష్టి గల యతులు, ప్రజల ధార్మికాధ్యాత్మికచింత నుత్సాహపఱచు నిర్మలోపదేశములు కావు శిక్షణము, తత్త్వములను గూర్చిన కుయుక్తి ప్రసంగములు గలిగి బౌద్ధ మీ స్థితికి వచ్చినది "౨ మూఢవిశ్వాస, స్వార్థపరతా, భోగలాలసత్వములు బౌద్ధమతజీవిత కంఠ పాశము లైనవి యువాన్‌చ్వాంగు భారతవర్షమునకు యాత్రికుఁడై యేతెంచి నపు డాతఁడు పూర్వబౌద్ధధర్మ మసత్య గాథాకల్పనము లను మలిన యదార్థముచేఁ గప్పఁబడిపోయి యుండుటఁ గాంచెను అశోకుని కాలమునందు సముజ్జ్వలమతమై కనిష్కుని కాలమున నణకైన నుత్సాహ జనకమైయుండి, తరువాత నసంతబుద్ధుల సిద్ధాంతము వారి అయోనిజత్వ తత్త్వములు మున్నగు వైచిత్ర్యములతోఁ గల్పితమైన కీకారణ్యములఁ బడి యదృశ్య మైనది

బౌద్ధమతము స్వీయదోషములచే క్షీణించుచుండఁగా దేశమున ప్రాచీనమైన మతమూలము దృఢముగనే నిలిచియున్నది ప్రజా సామాన్యజీవితము బ్రాహ్మణమత ప్రభావమునకు వశమై యున్నది పూర్వబౌద్ధమతమున బ్రహ్మేంద్రాది దేవతలు గలరు బౌద్ధమతము లో నవీనముగాఁ జేరినవారు తమ దేవతలయెడ గౌరవభావమును గూడఁ దోడ్కొనిపోయిరి హీనయానము బ్రహ్మ, విష్ణు నారాయణు లను నామముల తోడనే స్వీకరించెను మహాయానము, హిందూ

౧ వైన్‌దెల్ప హాద్దను ...

౨ హా వ్రి

సిద్ధాంతాచారముల నెన్ని డెదుర్కొనియుండలేదు దేవతావర్గమును, వారి యల్పాధికతారతమ్యముల నంగీకరించి, మహాయాన మాది బుద్ధుని సర్వదేవతాధిపతిగాఁ జేసినది బ్రాహ్మణులు బుద్ధుని విష్ణ్వవతారముగా గౌరవింపఁగా, బోధిసత్త్వ పద్మపాణి యగు నవలోకితేశ్వరుఁడే విష్ణు వని బౌద్ధులు గౌరవించిరి మతము వ్యక్తివ్యాపారమైనది బ్రాహ్మణమతసన్న్యాసులు బౌద్ధశ్రమణుల పోగరులే యని భావింపఁ బడిరి బ్రాహ్మణమతము, మహాయానమతము నొకే మతతత్త్వసిద్ధాంతముల నంగీకరించెను భారతీయమానసికసహజమైన యభినివేశ లక్షణముచేఁ, దాత్త్వికముగా నద్వైతము నంగీకరించి వ్యక్తిగతముగా నిష్టదేవతారాధనా స్వాతంత్ర్యము నిచ్చెను మహాయాన తత్త్వమతములు, అద్వైతతత్త్వమును సన్మతమగు నేకేశ్వరారాధనమునకును సరిపోవును బహుళసంఖ్యాకమైన ప్రజాసామాన్యముయొక్క అవసరముల కనుగుణముగా బోధింపవలసివచ్చుటచే మహాయానమత ప్రచారము గీతయొక్క హీనప్రతిహాకృతి వహించెను క్రమముగా మహాయానభావము లన్నియు వాందూతత్త్వమునందు లయమై యుపసరోచిత పరివర్తనము లంది, కొంతకాలమునకు మహాయాన మనఁగ వైష్ణవమతములోని శాఖాంతరమని తలఁపఁబడెను ౧ సన్న్యాసివర్గము నధిక ప్రాముఖ్య మొసఁగిన హీనయానము శైవమత శాఖాంతరముగా భావింపఁబడెను బౌద్ధమతమునకుఁ దాను ప్రత్యేకముగా బోధింపవలసిన దేదియు లేకుండెను సర్వభూతదయ, ధైర్యక్తిముఖ్యము లనియు, బుద్ధుఁడు విష్ణ్వవతారములలో నొక యవతార మనియు బ్రాహ్మణమతము ప్రచారము చేయ నారంభించుటతో భారతవర్షమున బౌద్ధమతమృతికి ఘంటానాదము మ్రోగింపఁబడెను బౌద్ధమతము వాందూమతమునందలి గుణదోషము లెంటిని స్వీకరించి ప్రచురించెను భారతవర్షీయానంతకాల సంప్రదాయశక్తి, తన మహావిశ్వాసభాగము

౧ బౌద్ధమతము వైష్ణవమతముగా మారి పద్ధతి యరిస్సాలోని పూరిక్షేత్రము నందు గాఢముగ నచట మొదట గల బుద్ధుని యొక్క దంతము జగన్నాథ దేవాలయమునందిపుడు జగన్నాథరూపమున కృష్ణుఁ డున్నాఁడు అలయములో ఎచితమైన యన్నము వర్ణబలభేదము లేక జగన్నాథ ప్రసాదముగా స్వీకరించుటనాచారము పూర్వబౌద్ధాచారమే.

అతోఁ దిరిగి ప్రాబల్యమును స్వవశము చేసికొనెను బౌద్ధమతవు హిందూమతగర్భమునఁ జేరి జీర్ణమై, యదృశ్య మయ్యెను

బౌద్ధమతము భారతభూమిలో సహజమృతి సందెను[౧] మతాభి నివేశముగల పురోహితవ్యూహము దౌర్జన్యముఁ జూపి, పోరాడి బౌద్ధమతమును నాశన మొనర్చెనని స్వార్థభావపరులు చెప్పు విషయము కుమారిలుఁడు, శంకరుఁడు బౌద్ధమతసిద్ధాంతము లను ఖండించిన మాట నిజమే కాని, బ్రాహ్మణమతము బౌద్ధమతము నెడఁ జూపిన ప్రతిఘటనము, ప్రాచీనమతము తనయం దుద్భవించిన యొక శాఖ, నిజముగా లేని నూత్నత్వమును దన సిద్ధాంతముల కున్నదని ప్రచురించినప్పుడు సహజముగాఁ జూపు ప్రతిఘటనము వంటిదే భారతదేశము నుండి బౌద్ధమతము దౌర్జన్యముగా నశింపఁజేయఁబడినదని చెప్పు ప్రచార మాధారము లేని గాథయే బౌద్ధబ్రాహ్మణమతములు పరస్పరము సన్నిహితములై కలిసి, కొంతకాల మేదేదియో తెలియకుండునట్లు నడచి, తుద కేక మైనవి బౌద్ధమత పతనమునకుఁ గారణములు క్రమజీర్ణము, శాంతియు, నౌదాసీన్యములే కాని పురోహిత బృందకార్కశ్యము గాని, నిర్మూలన కార్యక్రమ ఫలితము గాని కాదు

జీవితముయొక్క ఒకానొక క్లిష్టసమస్య విషయములో బౌద్ధమత చరిత్రము సునిశ్చితమైనది సముచిత తత్త్వాధారములు లేకుండఁ బరిశుద్ధ ధర్మస్థాపనము చేయువలయు దుస్సాధ్యవిధానము నది ప్రకటించినది బౌద్ధమతము నిరాడంబర నిర్మల ధర్మము సమిత్రప్రభావముతోఁ బ్రచురించినను, భారతదేశమున కది నిజమైన యాధ్యాత్మిక విమోచనము నొసంగఁజాల దయ్యెను పూర్వబౌద్ధము ప్రాచీన సంప్రదాయ లోపములను బ్రతిఘటించువారి కందఱకును నివాసకేంద్రము నొసఁగినది హీనయానము, తన అతిశయవాదములచే, బౌద్ధమత మందలి ప్రధానలోపములను బయటపెట్టినది హీనయానము ప్రదర్శించిన దోషములను సవరించు నుద్దేశముతో మహాయానము మఱియొక వక్రమార్గమును ద్రొక్కి, నిర్మలాధ్యాత్మికజీవితము పేర మూఢవిశ్వాసములకుఁ దావొసఁగి, తన్మూలమున బుద్ధుని మహత్తరాశయములనే

---

౧ మోనియర్ విల్లియమ్సు బౌద్ధమత ౧౭-వ అధ్యాయము

రూపుమాపెను ధర్మాచరణసూత్రము నెడ నిర్దుష్టమైన దృఢదీక్షయే బౌద్ధమతరహస్యబలమైయుండగా జీవిత తాత్త్విక పరమార్థలక్ష్యము నది గుర్తింపని కారణమున నది విఫలమైపోయెను

౭–భారతీయవిజ్ఞానము–బౌద్ధమతప్రభావము

బౌద్ధమతము భారతీయ సంస్కృతిపై నొక శాశ్వతమైన ముద్రను లిఖించి పోయినది దాని ప్రభావము సర్వరంగములందును గోచరించును బౌద్ధ ధర్మములో నుత్తమభాగమును హిందూమతము జీర్ణించుకొన్నది జీవితమునందొక నూత్నగౌరవము, జంతుసంతానమందు దయ, బాధ్యతగల ప్రవర్తనము, పరజీవిత లక్ష్యసాధనమునందుత్సాహము ప్రజ్వలితము లయ్యెను బ్రాహ్మణ మతతత్త్వములు, బౌద్ధమతప్రభావముచే మానవకోటి క్షేమమునకు, హేతువునకు విరుద్ధముగా నున్న కొన్నిభావముల నుద్ఘాటించుట మానుకొనెను ౧ బౌద్ధమతములోని సద్భావములు మహాభారతమునందుఁ బ్రతిధ్వనించెను "యుద్ధములో జయించుటవలన ద్వేష మతిశయించును ద్వేషమువలన ద్వేషము నశింపదు." ౨ బౌద్ధమతానంతరము, ప్రపంచమునుగూర్చి భారతీయ విజ్ఞానమున కుత్సాహము కలిగియుండుట దుస్సాధ్యముగాఁ గన్పట్టెను నాఁటి వఱకు మానవులకు సంతుష్టి నొసఁగిన ప్రమాణములు సమర్థించుట కష్టమయ్యెను మానవజీవితము దోషకలుషితము ముక్తియే కలుషాపహర మైనది అర్వాచీన తత్త్వము లన్నియు దీని నంగీకరించినవి జన్మము, ప్రవృత్తియు దోషము అని న్యాయశాస్త్ర మంగీకరించి

౧ శంకరుఁ డను నొకనిచే రచితమైన ఆచారమయూఖ మను గ్రంథమున నీదిగువ చెప్పఁబడిన పంచదోషములు నిషేధింపఁబడెను

౧ అగ్నికి హోమములు ౨ యజ్ఞములందు గోవధ ౩ శరీరకార్శ్యముతోఁగూడిన జపతపాదులు ౪ పితృదేవతాయజ్ఞసంతర్పణములలో మాంసభోజనము ౫ సోదరుని మరణానంతరము అతని భార్యను వివాహ మాడుట

అగ్నిహోత్రమ్ గవాలంభమ్ సదా భమ్ పలపైతృకమ్ దేవ రేణ సుతోత్పత్తిః కలౌ పంచ వివర్జయేత్ చూ॥ నిర్ణయసింధువు ౩౬ అగ్నిహోత్రములకు బదులు అశ్వాలంభమను పాఠాంతరము

౨ ఉద్యోగపర్వము ౩౯ ౫౮ ౬౩

నది ౧ పుణ్యపాపములు రెండును పునర్జన్మ హేతువులు కావున వాంఛిత ములు కావు మన మిహలోకమునకు దిరిగి జన్మించి, పుణ్య మనుభవించుటో, పాపమునకు శిక్ష ననుభవించుటో జరుగును జన్మించుట మరణించుట కొఱకే జన్మరాహిత్యమే సుఖము బుద్ధుని కాలమునుండి, భారతీయవిజ్ఞాన చరిత్రములో నాత్మ ప్రకృతిని ప్రతిఘటించు తత్త్వము వృద్ధిపొందెను బుద్ధుని యనంతరము వచ్చిన వైజ్ఞానికు లందఱు వైరాగ్యచ్ఛాయలందు జీవించిరి కాషాయాంబర ధారణమె జీవితచరమ దశాలక్షణము కామదోష మతిశయోక్తిగా వర్ణింపఁబడెను ౨ ప్రపంచము తృష్ణాబద్ధమైనది ౩ జీవితముయొక్క అస్థిరత్వము, ప్రపంచము యొక్క అనిత్యత్వము బుద్ధుని యుపదేశములు ఈ భావములను భారతీయ విజ్ఞానము గుర్తింపక తప్పనిసరి యైనది కొన్ని బుద్ధునికిఁ గలిగిన అపార్థములు, కొన్ని యాతని మహోజ్జ్వలభావములు అర్వాచీన విజ్ఞాన ప్రవాహగమనమును మార్పఁగలిగినవి ప్రపంచములో నుత్తమ వస్తువులు తిరిగి జన్మించుటకు ముందు నశింపవలసియున్నట్లుగనే, పరిశుద్ధబ్రాహ్మణ మతరూపమునఁ దిరిగి జన్మించుటకు ముందు బౌద్ధమతము మరణింపవలసివచ్చినది పూర్వసంప్రదాయములను విసర్జింపని భారతీయులలో నేఁడును బుద్ధుఁడు జీవించియే యున్నాఁడు బుద్ధుని ప్రభావ మన్ని రంగములందు నవ్యాహతముగా నిలిచియున్నది సర్వజనులచే దేవుఁడుగాఁ బూజింపఁబడుచుఁ బౌరాణికప్రపంచమున నాతఁ డుత్కృష్టస్థానము నాక్రమించినాఁడు నవనాగరికతా వాతోపహతమై పౌరాణికసంప్రదాయము నశింపకుండ సజీవమై యుండునంత కాలము, హిందువు లర్చించు దేవతలలో నొకఁడైన బుద్ధుఁడు భారతదేశమునఁ బ్రకాశింపఁగలఁడు బుద్ధుని జీవితము, సందేశములు సర్వమానవ సమాజముచే గౌరవింపఁబడి దుఃఖోపహతుల కుపశాంతి నొసఁగి నిర్మలినాత్ముల కాహ్లాదకమై, జనసామాన్యమున కుత్సాహప్రదమై విలసిల్లును

౧ న్యాయసూత్రములు ౧౹౧ ౨ ౹ ౧౫

౨ జన్మదుఃఖమ్ జరాదుఃఖమ్ జాయాదుఃఖమ్ పునః పునః ఆశయాః పరమం దుఃఖమ్ నిరాశాః పరమం సుఖమ్

౩ ఆశయా బద్ధతే లోకో